# Kutub ṣāhilā āsthānanlō telugu kavulu - sāhitīsēva

**A Thesis submitted to the University of Hyderabad in partial Fulfillment of the requirement for the award of**

**Doctor of Philosophy**

**In**

**Telugu**


**Researcher**

**BATTU VIJAY KUMAR**

**(Reg No: 20HTPH11)**

**Supervisor**

**PROF. M. GONA NAIK**

**Department of Telugu**

**School of Humanities**

**University Of Hyderabad**

**Hyderabad-500046**


**April -2024**

# కుతుబ్ షాహీల ఆస్థానంలో తెలుగు కవులు – సాహితీసేవ

పిహెచ్.డి., పట్టా కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధనా సిద్ధాంత గ్రంథం


పరిశోధకుడు

**బట్టు విజయ్ కుమార్**

20HTPH11

పర్యవేక్షకులు

**ఆచార్య ఎం. గోనా నాయక్**

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు –500046


ఏప్రిల్ – 2024

# DECLARATION

I, BATTU VIJAY KUMAR hereby declare that this thesis entitled *Kutub ṣāhilā āsthānanlō telugu kavulu – sāhitīsēva*. Submitted by me under the guidance and supervision of Prof. M. Gonanaik is my confide research work. I also declare that it has not been submitted previously in part or in full to this university or any other university or institution for the award of any degree or diploma. I hereby agree that this thesis can be deposited in Shodhganga/INFLIBNET.

Date:

Signature of the Student

Name: BATTU VIJAY KUMAR

Regd. No: 20HTPH11.

## CERTIFICATE

This is to certify the thesis entitled **"*Kutub ṣāhilā āsthānanlō telugu kavulu - sāhitīsēva*"** submitted by **Mr. BATTU VIJAY KUMAR** bearing **Regd. No. 20HTPH11** in partial fulfillment of the requirements for the award of award of Doctor of Philosophy in the school of Humanities, Department of Telugu is a bonafide work carried out by his under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this university or any other university or institution for the award of any degree or diploma.

**A. Published in the following publications:** Parts of this thesis have been: (NOT EXACT PARTS) Issues discussed in the following papers have been presented elaborately in the chapter 2, 3 and 4 of the thesis.)

1. *"**kutub sahila asthanamlo telugu kavulu – sahithiseva**"* (ISSN: 2457-0796), Pg. No.07-10, Vol.27 issue. December 2023, Musi magazine.

2. "***kutub sahila asthanamlo telugu kavula sahithyam***" (ISSN: 2320-2882), Pg.No. j233-j240, Vol.12. issue. April 2024, International Journal of Creative Research Thoughts.

Further, the student has passed the following courses towards fulfillment of course work requirement for Ph.D. Telugu (recommended by doctoral committee) courses passed during Ph.D. programme.

+

Sl No. 68726

Notification No. 1

हैदराबाद विश्वविद्यालय

# UNIVERSITY OF HYDERABAD

(A Central University Established by an Act of Parliament)

P.O. CENTRAL UNIVERSITY, GACHIBOWLI, HYDERABAD - 500 046 (INDIA)

**REGULAR EXAMINATION**

## SEMESTER GRADE TRANSCRIPT

| | |
|---|---|
| REG. NO. | 20HTPH11 |
| NAME OF THE STUDENT | BATTU VIJAY KUMAR |
| MONTH AND YEAR OF | JUN 2022 |
| COURSE | Ph.D. TELUGU |
| PARENT'S NAME | BATTU HARICHANDU / BATTU MANGAVVA |

SEMESTER 2

| COURSE NO | TITLE OF THE COURSE | CREDITS | RESULTS |
|---|---|---|---|
| HT709 | RESEARCH AND PUBLICATION ETHICS | 4 | PASS |
| HT700 | RESEARCH METHODOLOGY | 4 | PASS |
| HT701 | HISTORY OF TELUGU RESEARCH | 4 | PASS |
| HT709 | RESEARCH AND PUBLICATION ETHICS | 4 | PASS |

SEMESTER GRADE POINT AVERAGE (SGPA) :**10.0**

**(In words) :TEN POINT ZERO**

**DEPUTY REGISTRAR**
**(ACAD & EXAMS)**

Date Of Result Notification : **Apr 29, 2022**

Date Of Download : **Apr 15, 2024**

This is system generated certificate issued by O/o The Controller of Examinations, University of Hyderabad

Prof. M. GONA NAIK

Research Supervisor

Prof. Darla Venkateswara Rao

Head, Department of Telugu

Prof. V. Krishna

Dean, School of Humanities

# విషయసూచిక


కృతజ్ఞతలు

**ప్రస్తావన** iii-vi

I) పరిశోధన అధ్యయన క్షేత్రం

II) పరిశోధన సమస్య

III) పరిశోధనాంశ వివరణ

IV) పరిశోధన పరిధి

V) ఊహా పరికల్పన సిద్ధాంతం

VI) పూర్వ పరిశోధనల సమీక్ష

VII) పరిశోధన ఆవశ్యకత

VIII) పరిశోధన పద్ధతులు

IX) పరిశోధన లక్ష్యాలు

X) పరిశోధన పరిమితులు

సంకేతాక్షర వివరాలు vii

మొదటి అధ్యాయం

**కుతుబ్‌షాహీల ఆస్థాన చారిత్రక ప్రస్తావన** 1- 46

1.1 పరిచయం

1.2 సంస్థానం నిర్వచనం

1.3 ఆస్థాన నిర్వచనం

1.4 ఆస్థానం – సంస్థానం

1.4.1 నిఘంటువు అర్థాలు

1.5 ప్రధాన సంస్థానాలు

1.6 తెలుగు రాష్ట్రంలోని సంస్థానాలు

1.7 కుతుబ్ షాహీలు

1.8 గోల్కొండను కేంద్రంగా చేసుకుని పాలించిన రాజులు

1.9 సుల్తాన్ కులీ – కుతుబ్‌షా – ఉల్ – ముల్క్

1.10 జంషీద్ – కులీకుతుబ్‌షా

1.11 సుభాన్ – కులీ

1.12 ఇబ్రహీం – కులీ – కుతుబ్‌షా

1.13 మహమ్మద్ – కులీ – కుతుబ్‌షా
1.14 మహమ్మద్ – కుతుబ్‌షా
1.15 అబ్దుల్లా – కుతుబ్‌షా
1.16 అబుల్‌హసన్ తానీషా
1.17 వాగ్గేయకారులు
1.18 కుతుబ్‌షషాహీ పోషణలో కూచిపూడి
1.19 కుతుబ్ షాహీల పరిపాలన
1.20 సమాజం
1.21 మతం
1.22 విద్య– వైద్యం
1.23 ఆర్థిక వ్యవస్థ
1.24 సైనిక పాలన
1.25 న్యాయ పాలన
1.26 వాస్తు– కట్టడాలు
1.26.1 హైదరాబాద్ నగరం
1.26.2 గోల్కొండ కోట
1.26.3 చార్‌మినార్
1.26.4 మక్కా మసీద్
1.26.5 పురానాపూల్
1.26.6 హుస్సేన్ సాగర్
1.26.7 సమాధులు
1.27 సాహిత్య వికాసము
1.28 పర్షియన్ సాహిత్యం
1.29 అరబ్బీ సాహిత్యం
1.30 ఉర్దూ సాహిత్యం
1.31 కుతుబ్‌షాహీల పోషణలో తెలుగు భాషా వికాసం
1.32 కుతుబ్‌షాహీ కవి రాజులు
1.32.1 జంషీద్ కుతుబ్‌షా
1.32.2 మహమ్మద్ కులీకుతుబ్‌షా
1.32.3 లౌకికవాద కవిత్వం
1.32.4 సుల్తాన్ మహ్మద్ కుతుబ్‌షా

1.33 చాటువులు

1.33.1 చాటు పద్యాలు - నిర్వచనం

1.33.2 వర్గీకరణ

1.33.3 ఆకరాలు

1.33.4 లక్షణాలు

1.33.5 చాటువుల లక్షణాలు

1.34 సాహిత్యం

1.35 గోల్కొండ కుతుబ్‌షాహీ రాజ్య పతనం

1.36 తెలంగాణలో పర్యాటక రంగం

రెండవ అధ్యాయం

**కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు - పరిచయం** 47-89

2.1 పరిచయం

2.2 ఉర్దూ భాషా వికాసము

2.3 తెలుగు సాహిత్యం

2.4 అద్దంకి గంగాధరుడు

2.4.1 సత్కవులపై ఆదరణ

2.4.2 కుకవులు

2.4.3 సత్కవిత

2.4.4 పాండిత్యం

2.4.5 సంగీత పాండిత్యం

2.5 పొన్నగంటి తెలగన్న

2.5.1 కృతిభర్త కోరిక

2.5.2 పురవర్ణన

2.5.3 ఉద్యానవన వర్ణన

2.6 ఇబ్రహీంషా ప్రశస్తి

2.7 అమీన్‌ఖాన్ ప్రశస్తి

2.8 సారంగ తమ్మయ

2.8.1 దేవదేవి సవాలు

2.8.2 విప్రనారాయణుడు

2.8.3 దేవదేవి విన్నపం

2.8.4 విప్రుని అందోళన

2.8.5 విరహ బాధ
2.8.6 శ్రీ వైష్ణవుల హేళన
2.8.7 సారంగు చరిత్ర
2.9 జీవన విధానం
2.10 కందుకూరు రుద్రకవి
2.10.1 మంగలికి కృతజ్ఞత
2.10.2 అనుగ్రహం
2.10.3 రాజుగారి సందేహం
2.10.4 నిరంకుశుని భార్య
2.10.5 తల్లి హితం
2.10.6 శ్రీరామ విరహం
2.10.7 రాముడే దేవుడు
2.10.8 మధురభావాలు
2.11 యక్షగాన వాఙ్మయ వైశిష్టత
2.12 నిర్వచనం
2.13 లక్షణాలు
2.14 యక్షగానాల వ్యాప్తి
2.15 తొలి యక్షగానం
2.16 మరింగంటి సింగరాచార్యులు
2.16.1 కృష్ణమంత్రి స్తుతి
2.16.2 నిరోష్ఠ్య కవిత
2.16.3 సీతా కల్యాణం
2.16.4 వంశం గూర్చి
2.17 దశరథ రాజనందన చరిత్ర కృతి వైశిష్ట్యం
2.18 దశరథ రాజనందన చరిత్ర గద్యపద్య వివరాలు
2.19 నిరోష్ఠ్య రచనా సంప్రదాయం

మూడవ అధ్యాయం

**కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవుల రచనలు – వస్తు రూప పరిశీలన** 90–131
3.1 పరిచయం
3.2 వస్తు స్థానభ్రంశం
3.3 వస్తువు నిర్వచనాలు

3.4 వస్తువు లక్షణాలు
3.5 వస్తువు సమన్వయం
3.6 వస్తు తత్త్వం
3.7 వస్తు రూపాలు
3.8 వస్తువు– ఇతివృత్తం
3.9 వస్తువు– తెలుగు సాహిత్యం
3.10 నిర్వచనాలు
3.11 వస్తువును బట్టి కావ్యాలు
3.12 అద్దంకి గంగాధరుడు – తపతీసంవరణోపాఖ్యానం
3.13 మూలకథ
3.14 గంగాధరకవి చేసిన కల్పనలు
3.15 పొన్నగంటి తెలగన్న– యయాతి చరిత్ర మూలకథ
3.16 యయాతి చరిత్ర
3.17 కందుకూరు రుద్రకవి
3.17.1 సుగ్రీవ విజయం
3.17.2 సుగ్రీవ విజయం కథాంశం
3.17.3 నిరంకుశోపాఖ్యానం
3.17.4 కథా సంగ్రహం
3.17.5 జనార్ధనాష్టకం
3.18 సారంగు తమ్మయ్య – వైజయంతీ విలాసము
3.18.1 కావ్య నామ సార్థకం
3.18.2 విప్రనారాయణుని ఆరామం
3.18.3 విప్రనారాయణ వర్ణన
3.18.4 దేవదేవి నిరసన భావం
3.18.5 అక్క చెల్లెల పందెం
3.18.6 దేవదేవి దాసరి వేషం
3.18.7 వేశ్యాపుత్రి కపట వైరాగ్యం
3.18.8 బ్రాహ్మణుని అంగీకారం
3.18.9 దేవదేవి ఆకర్షణం
3.18.10 వర్ష ఋతువు వర్ణన
3.18.11 విప్రుని పతనం

3.18.12 వేశ్య వాటికా వృత్తం
3.18.13 పండుగ తగవు
3.18.14 బంగారు పాత్రతో రంగని రాక
3.18.15 స్వర్ణకారుని రాక
3.18.16 విటుని పునరాగమనం
3.18.17 విప్రనారాయణుని విచారణ
3.18.18 స్వామి వరం
3.19 వైజయంతీ విలాసం – కావ్య విశ్లేషణ
3.20 మరింగంటి సింగరాచార్యులు
3.20.1 దశరథ రాజనందన చరిత్ర
3.20.2 శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకల్యాణం
3.20.3 కవితా శైలి

నాలుగవ అధ్యాయం

**కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – సాహితీసేవ** 132–198

4.1 పరిచయం
4.2 ప్రబంధ లక్షణాలు
4.3 తపతీ సంవరణోపాఖ్యానంపై ప్రబంధాల ప్రభావం
4.4 తపతీ సంవరణోపాఖ్యానంపై పారిజాతాపహరణ ప్రబంధ ప్రభావం
4.5 తపతీ సంవరణోపాఖ్యానంపై వసుచరిత్ర ప్రభావం
4.6 తపతీ సంవరణోపాఖ్యానంపై హరిచంద్రనలోపాఖ్యాన ప్రభావం
4.6.1 కాల నిర్ణయం
4.6.2 చిలుక రాయబారం
4.6.3 ఇతర కల్పనలు
4.6.4 చెలికత్తెల ప్రసక్తి
4.6.5 వర్ణన వైదుష్యం
4.6.6 గంగాధరుని వర్ణనలు
4.6.7 ఉద్యానవన వర్ణనలు
4.6.8 ఋతు వర్ణన
4.6.9 చంద్రోదయ వర్ణన
4.6.10 విరహ వర్ణన
4.6.11 నాయక విరహ వర్ణన

4.6.12 నాయికా విరహ వర్ణన
4.6.13 వివాహ వర్ణన
4.7 పొన్నగంటి తెలగన్న
4.8 తెలగన్న కవితా చిత్రణ
4.9 పాత్రోచిత భాష
4.10 వర్ణనలు
4.11 స్త్రీ వర్ణన
4.12 రస చిత్రణ
4.13 అలంకార చిత్రణ
4.14 వివాహ వ్యవస్థ
4.15 ప్రధాన పాత్రలు
4.16 తెలగన్న కథాకథన శిల్పం
4.17 కావ్య ప్రయోజనాలు
4.18 సామాజిక జీవన చిత్రణ
4.19 జలక్రీడలు
4.20 వనకేళి
4.21 అలంకారాలు
4.22 కామపు వర్ణన
4.23 గురుశిష్య సంబంధాలు
4.24 సంజీవని విద్య
4.25 తెలుగుపై దక్కని ప్రభావం
4.26 సారంగు తమ్మయ్య – వైజయంతీ విలాసము
4.26.1 వైజయంతీ విలాసము కుటుంబ వ్యవస్థ
4.26.2 మతం
4.26.3 దైవారాధన
4.26.4 శ్రీరంగేశుని మహాత్మ్యం
4.26.5 మోక్షం
4.26.6 దేవాలయ వ్యవస్థ
4.26.7 వర్ణ వ్యవస్థ
4.26.8 దేవదేవి
4.26.9 రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులు
4.27 కందుకూరు రుద్రకవి

4.27.1 తాళం

4.27.2 క్రియలు రకాలు

4.27.3 ఝంపె తాళం

4.27.4 త్రిపుటతాళం

4.27.5 అటతాళం

4.27.6 ఏకతాళం

4.27.7 అర్ధచంద్రికలు

4.27.8 ఏలలు

4.28 దశరథ రాజనందన చరిత్ర – కృతి వైశిష్ట్యం

4.29 దశరథ రాజనందన చరిత్రలో నిరోష్ఠ్య నియమం

4.30 తెలుగు సాహిత్యంలో నిరోష్ఠ్య రచన

4.31 నిరోష్ఠ్య జానకి కల్యాణం

4.32 నిరోష్ఠ్య చరిత్ర

4.33 శుద్ధాంధ్ర నిరోష్ఠ్య రచనలు

4.34 కల్యాణంలో పాటించిన నియమం

ఐదవ అధ్యాయం

**కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – ఛందోరీతులు** 199–236

5.1 పరిచయం

5.2 అద్దంకి గంగాధరుడు

5.3 పొన్నగంటి తెలగన్న

5.4 వైచిత్యం

5.5 కందుకూరు – జనార్ధనాష్టకం

5.6 సుగ్రీవ విజయం – యక్షగానం

5.7 సారంగు తమ్మయ్య

5.8 అలంకారాలు

5.9 వృత్త్యానుప్రాస

5.10 లాటాను ప్రాస

5.11 ఛేకానుప్రాస

5.12 యమకాలంకారం

5.13 ఉపమాలంకారం

5.14 రూపకాలంకారం
5.15 ఉల్లేఖం
5.16 ఉత్ప్రేక్షాలంకారం
5.17 ముక్తపదగ్రస్తం
5.18 సారాలంకారం
5.19 జాతీయాలు
5.20 ఛందో విన్యాసం
5.21 యతులు
5.21.1 బిందు యతి
5.21.2 అనునాసిక యతి
5.21.3 భిన్నయతి
5.21.4 అభేద విరతి
5.21.5 నిత్య సమాస యతి
5.22 ప్రాస
5.22.1 ద్వంద్వ ప్రాస
5.22.2 త్ర్యక్షర ప్రాస
5.22.3 చతురాక్షర ప్రాస
5.22.4 పంచమాక్షర ప్రాస
5.22.5 మధ్యప్రాస
5.22.6 అంత్య ప్రాస
5.22.7 వాక్య ప్రాస
5.23 ప్రత్యేక పద్యపాదాలు
5.24 నిరోష్ఠ్య
5.24.1 ఓష్ఠ్యములు
5.24.2 నిరోష్ఠ్యములు
5.25 నిరోష్ఠ్యంగా మార్చిన పేర్లు
కవుల పట్టిక 237
సింహావలోకనం 238-240
ఉపయుక్త గ్రంథ సూచి 241-243
అనుబంధం - 1
అనుబంధం - 2
అనుబంధం - 3

# కృతజ్ఞతలు

నన్ను కడుపులో తొమ్మిది నెలలు మోసిన తల్లి. నా చిట్టి వేళ్ళను పట్టుకుని నడిపి బరువు, బాధ్యతలను తమ భుజాలకు వేసుకున్న తండ్రి. నా ఆశల కిరణాలను మట్టి పరిమళాలుగా మలిచి, నా ఎదుగుదల కోసం చెమట చుక్కలనే రాల్చిన తల్లిదండ్రులకు పాదాభివందనాలు.

ఈ "కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవులు – సాహితీసేవ" అనే అంశాన్ని ఎంచుకోగానే ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే ఒప్పుకుని, తమ విలువైన సలహా, సూచనలు, మెళకువలను అందిస్తూ ఈ పరిశోధనకు అన్ని విధాల సహకరించిన పర్యవేక్షకులు ఆచార్య ఎం. గోనా నాయక్ గురువర్యులకు హృదయపూర్వక నమస్కారాలు…

తమ విలువైన సూచనలు చెప్పి నా పరిశోధనను ప్రోత్సహించిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుగారికి, ఆచార్య పిల్లలమర్రి రాములుగారికి, ఆచార్య అరుణకుమారి మేడం(విశ్రాంతాచార్యులు)గారికి, కీ॥శే॥ ఆచార్య ఎండ్లూరి సుధాకర్‌గారికి, ఆచార్య పమ్మి పవన్ కుమార్‌గారికి, ఆచార్య డి. విజయలక్ష్మిగారికి, ఆచార్య. త్రివేణిమేడంగారికి, ఆచార్య. వారిజారాణిమేడంగారికి, డా॥ భూక్యా. తిరుపతిగారికి, డా॥ బాణాల భుజంగరెడ్డిగారికి, డా॥ విజయకుమార్ గారికి, డా॥ బాసెట్టి లత, డా॥ డి. విజయకుమారిగారికి హృదయపూర్వకంగా నమస్కరిస్తున్నాను.

మనసు మురిసినప్పుడు, ఏదో మరిచినట్టు అయినప్పుడు ఆమాంతంగా ఆకర్షించేది మా ఇందిరాగాంధీ మెమోరియల్ గ్రంథాలయం. అందులో అనేక పుస్తకాల నడుమ మస్తకాలతో ముచ్చటించడానికి ఆహ్వానించేది. విలువైన వాక్యాలు, వ్యాసాలు, సృజనాత్మకత వివిధ పాత్ర పోషించింది. పరిశోధనకు కావలసిన పుస్తకాలను ఇచ్చి, మచ్చిక చేసుకున్న మా గ్రంథాలయం. అందులో పనిచేసే సిబ్బందికి నా హృదయపూర్వక నమస్కారాలు…

అన్నప్రాసలోనే ఆవకాయ అన్నట్టు చదువుకునే రోజుల నుంచే ఛందో ముద్దలు పెట్టి, పదాలకు ప్రాణం పోసి పద్యాలుగా మలిచే విద్యను నేర్పిన గురువర్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీరామ చక్రవర్తి గురువర్యులకు నా కైమోడ్పులు…

పాటల పూదోటలో నన్ను తుమ్మెదగా మలిచి జానపదగేయాల మకరందాన్ని గ్రోలె విద్యను క్షేత్ర పర్యాటనతో నేర్పిన డా॥ కె. ముత్యం గురువులకు నా గిడిగిళ్ళు…

పాఠశాల స్థాయిలో నన్ను మంచి స్థాయిలో చూడాలని కలలు కని, విశ్వవిద్యాలయ స్థాయికి ఎదిగిన నన్ను చూసి సంతోషపడిన నా గురువులు దత్తాద్రి, రాజారాం, శ్రీనివాస్‌గార్లకు నమసుమాంజలి.

విశ్వవిద్యాలయంలో ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు నన్ను తమ నీడగా భావించి, నా తోడుగా ఉంటూ నా భావాలను, బాధలను పంచుకుంటున్న మిత్రులు అలిశెట్టి మధు, సారిపల్లి

నాగరాజు, బి. మహేష్, బి. మదన్, పడకంటి మహేష్ (మామా), ఘనపురం సుదర్శన్‌లకు నా హృదయాంజలిలు...

నేను చేసే పరిశోధనకు ఊతం ఇచ్చిన చెల్లెలు సుజాత, బావ సుభాష్, సరిత, తమ్ముడు రాజేష్, భార్య లలితలకు నా గీతాంజలిలు... నా కడుపులో పుట్టి నన్నే ఓ ఆటబొమ్మను చేసిన కూతురు మహతికి ఆశీస్సులు.

నాకు ఎల్లవేళల ధైర్యం ఇస్తూ ముందుకు నడిపే అమ్మమ్మ హిరి, తాత భూమ్య, మామ బాలు, అత్త లావణ్య, పిన్ని లలితకు నా నమస్సులు.

అన్ని వేళల అభిమానించే మిత్రులు వై. శివకుమార్, రమేష్ అన్న, వాసుదేవ్ అన్న, కాశీరాం అన్న, వెంకటేష్‌లకు, పిహెచ్.డి., మిత్రులందరికీ కృతజ్ఞతలు.

తెలుగు శాఖ బోధనేతర సిబ్బంది సంజీవయ్య, మధు అన్న, నరేష్, దయాకర్‌గార్ల సహాయ సహకారాలకు ధన్యవాదాలు.

నా ఎదుగుదలకు తోడ్పడిన మనషులకు, నా అభివృద్ధిని కాంక్షంచే హృదయాలకు సహస్ర వందనాలు.

మీ

బట్టు విజయ్ కుమార్

# ప్రస్తావన

## I) పరిశోధన అధ్యయన క్షేత్రం

తెలుగు సాహిత్యం ముందు మౌఖిక రూపంలో ఉంది. తరువాత లిఖితరూపం దాల్చి అనేక రాజులతో ఆదరించబడింది. ఆయా రాజాస్థానాల్లో పోషించబడింది. తెలుగు సాహిత్యాన్ని అనేక మంది కవులు తమ తమ కోణాల్లో చూసి రచనలు చేశారు. దేవుళ్ళకు, రాజులకు అంకితం ఇచ్చే సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. వస్తువుకి, రూపానికి సమప్రాధాన్యం ఇచ్చారు. సాహిత్యాన్ని ఏ రాజులు వచ్చిన ఆదరణ మాత్రం తగ్గలేదు. ఈ రచనలో ఆ కాలంలో జరిగిన సంఘటనలను చూడవచ్చు. కవులు సాహిత్యానికి పామరుల నుండి పండితులదాకా తీసుకుపోయారు.

ఎందరో రాజులు తెలుగు భాషను మెచ్చుకున్నారు. విదేశీ యాత్రికులు కొనియాడారు. కాలం మారుతున్న కొద్ది రాజ్యాలు, చక్రవర్తులు మారారు. కానీ, తెలుగుకు ఉన్న ఆదరణ ఏ మాత్రం తగ్గలేదు. కుతుబ్‌షాహీల కాలంలో కూడా ఉర్దూ, పారశీకం సాహిత్యాలతో పాటు తెలుగు సాహిత్యం కూడా నిలిచింది. కుతుబ్‌షాహీ రాజులు స్వయాన కవులు కావడం వల్ల, వారి రాజ్యంలో అధిక సంఖ్యకులు తెలుగువారు కావడం వల్ల తెలుగుభాషను, దానిలో ఉన్న సాహిత్యాన్ని ప్రోత్సహించారు. కొన్ని రచనలను అంకితం తీసుకున్నారు. వారిపై అనేక చాటుపద్యాలు కూడా అల్లుకున్నారు.

ఈ కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవులు కూడా పోషించబడ్డారు. వీరి కాలంలోనే అచ్చ తెలుగులో వచ్చిన యయాతి చరిత్ర, మొదటి యక్షగానం సుగ్రీవ విజయం, ప్రయోగాత్మక నిరోష్ఠ్య రచన దశరథ రాజనందన చరిత్ర కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. తెలుగు సాహిత్యంపై ఈ ఉర్దూ, పారశీక పదాల ప్రభావం కనిపించకపోవడం మరో విశేషం.

అందువల్ల ఈ కుతుబ్‌షాహీల కాలాన్ని నా పరిశోధన క్షేత్రంగా తీసుకున్నాను. ఆ తెలుగు రచనలో గల విశేషాన్ని గుర్తించే ప్రయత్నం చేశాను. ఆ రచనలపై ఏ యుగ ప్రభావం ఉందో గమనించడానికి కుతుబ్‌షాహీల కాలాన్ని నా పరిశోధన క్షేత్రంగా తీసుకున్నాను.

## II) పరిశోధన సమస్య

ఈ కుతుబ్‌షాహీల కాలంలో తెలుగు సాహిత్యం జనాదరణతోపాటు రాజాదరణ కూడా పొందింది. ఆ కాలంలో రాజభాషగా పారశీక భాష ఉండేది. తెలుగుభాషలో వచ్చిన సాహిత్యం, చారిత్రక విషయాలు చాలా తక్కువ. చరిత్ర విభాగంలో, ఉర్దూ విభాగంలో పరిశోధనలు జరిగాయి. అవి తెలుగులో తర్జుమా తక్కువగా జరిగాయి. వాటిని చదివి అర్థం చేసుకుని తెలుగులో అనువదించాలి.

ఈ చారిత్రక విషయాలు తెలిపేవారు ఉన్నారు. వారి దగ్గరికి వెళ్ళి ఆనాటి విషయాలను

సేకరించాలి.

## III) పరిశోధనాంశ వివరణ

ఈ కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవులు చేసిన సాహితీ సేవను ప్రధానంగా ఐదు అధ్యాయాలుగా విభజించాను. మొదటి అధ్యాయంలో "కుతుబ్‌షాహీల ఆస్థాన చారిత్రక ప్రస్తావన" ఇందులో కుతుబ్‌షాహీ ఆస్థానంలో ఉన్న తెలుగు కవులు, ఉర్దూ కవులు, చారిత్రక అంశాలను గురించి ప్రస్తావించాను. రెండవ అధ్యాయంలో "కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – పరిచయం" ఇందులో కుతుబ్‌షషాహీల కాలంలో ఉన్న తెలుగు కవులను, వారి రచనలను వివరించాను. మూడవ అధ్యాయంలో "కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవుల – వస్తు రూప పరిశీలన" కుతుబ్‌షాహీల కాలంలో వచ్చిన రచనలు, వాటిలో తీసుకున్న వస్తురూపాలను వివరించడం జరిగింది. నాలుగవ అధ్యాయంలో "కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – సాహితీసేవ" కుతుబ్‌షాహీల కాలంలోని కవులు అనేకమైన రచనలు చేశారు. వివిధ ప్రక్రియలను ప్రయోగాత్మకంగా ప్రయోగించారు. వారి రచనలో సామాజిక వ్యవస్థ, సాంస్కృతిక అంశాలను విశదీకరించాను. వారు చేసిన సాహితీ సేవను, ఆ రచనలపై ప్రభావం చూపిన విషయాలను తెలిపాను. ఐదవ అధ్యాయంలో "కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవుల – ఛందోరీతులు" ఇందులో ఆనాటి కవులు వర్ణించిన వర్ణనలు, తీర్చిదిద్దిన పాత్రలు, ఉపయోగించిన ఛందోవైవిధ్యం, అలంకారాలు తెలియజేశాను.

## IV) పరిశోధన పరిధి

కుతుబ్‌షాహీల కాలంలో ఉర్దూ, సంస్కృత కవులు ఉన్నారు. వారితోపాటు తెలుగు కవులు కూడా ఉన్నారు. వారు చేసిన రచనలు, వాటిలో ఉన్న వస్తువు, దానిలో వివరించిన విషయాలను దృష్టిలో పెట్టుకుని తెలిపే ప్రయత్నం చేశాను. ఈ రచనలలో కొత్తగా తొక్కిన మార్గాలు ఉన్నాయి. కుతుబ్‌షాహీల కాలంలో కొత్త రచన ప్రయోగాలు రావడానికి గల కారణాలను తెలియజేశాను. ముస్లీం రాజ్యంలో ఆ భాష ప్రభావం ఏ మాత్రం లేకుండా తెలుగు కవులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. వాటిలో గల విషయాలను పరిగణలోకి తీసుకున్నాను. నా పరిశోధన కుతుబ్‌షాహీల కాలం వరకు మాత్రమే పరిమితం చేసుకుని ఈ పరిశోధన కొనసాగిస్తున్నాను. నా పరిధి కుతుబ్‌షాహీ ఆస్థాన తెలుగు కవుల వరకు తీసుకుని పరిశోధన చేశాను.

## V) ఊహాపరికల్పన సిద్ధాంతం

సాధారణంగా సంప్రదాయ సాహిత్యంపై ఇతర భాషల ప్రభావం ఉంటుంది. కానీ, ఈ కుతుబ్‌షాహీల కాలంలో తెలుగు సాహిత్యం ఏ మాత్రం తగ్గకుండా కొత్త పుంతలు తొక్కింది. మరింత జనరంజకంగా మారింది. అందువల్ల దానికి ప్రత్యేకత ఏర్పడింది. ఈ కాలంలో వచ్చిన రచనలు చూసినట్లయితే అన్నీ ప్రయోగకరమైనవిగా కనిపిస్తాయి. ఆ సాహిత్యంపై ఏ కవుల ప్రభావం ఉందా? వేరే యుగ ప్రభావం ఉందా అని చూడడం. ఏదేని రచనల ప్రభావం ఉందా పోల్చి

చూడడం.

అందువల్ల ఈ పరిశోధనలో కుతుబ్‌షాహీ రాజు అయినా ఇబ్రహీం కుతుబ్‌షా విజయనగరంలో తలదాచుకున్నాడు. అక్కడ కవులను పోషించడం చూసి తన ఆస్థానంలో కూడా పోషించడానికి కారణం అయింది. ఈ రెండు యుగాలలో వచ్చిన రచనలు తరచి చూడడం. ఈ పరిశోధనను ఈ కింది అధ్యయాలుగా విభజించాను.

1. కుతుబ్‌షాహీల ఆస్థాన చారిత్రక ప్రస్తావన
2. కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – పరిచయం
3. కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – వస్తు రూప పరిశీలన
4. కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – సాహితీ సేవ
5. కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – ఛందోరీతులు

## VI) పూర్వ పరిశోధనల సమీక్ష

ఈ పరిశోధనాంశానికి సంబంధించి సాహిత్యంలో కొంత వరకు రచనలు వచ్చాయి. కానీ కుతుబ్‌షాహీలపై, తెలుగు రచనలపై ప్రత్యేకంగా వచ్చినటువంటివి చాలా అరుదు. అలాంటి వాటిని కొన్ని పరిశీలించి ఈ చారిత్రకమైన పుస్తకాలను కొన్నింటిని పశీలించాను.

అవి

1. హనుమంతరావు, దండా. వైజయంతీ విలాసము కావ్యానుశీలనము, నరసరావుపేట, 1986.
2. రంగాచార్యులు, మాడభూషి. ఆసూరి మరింగంటి వేంకటనరసింహాచార్యుల రచనల సమగ్ర పరిశీలన, శ్రీరామకృష్ణ ప్రింటర్స్, మిర్యాలగూడ, 1988.
3. రామరాజు, బిరుదురాజు. చరిత్రకెక్కని చరితార్థులు, పుష్పా ప్రింటర్స్, హైదరాబాద్, 1985.
4. రుద్రకవి, కందుకూరు. నిరంకుశోపాఖ్యానము, ఆంధ్రశిల్పకళా పరిషత్తు, నాగార్జున ప్రెస్, నిడుబ్రోలు, 1951.
5. దొణప్ప, తూమాటి. ఆంధ్ర సంస్థానములు: సాహిత్య పోషణము, ఆంధ్ర విశ్వకళా పరిషత్, ఆంధ్రప్రదేశ్, 1969.
6. నరసింహాచార్యులు, తిరుమల పెద్దింటి. వైజయంతీ విలాసము ఒక పరిశీలన, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, 1990.
7. నరసింహశాస్త్రి, నోరి. సారస్వత వ్యాసములు, ఎమెస్కో బుక్స్, హైదరాబాద్, 2019.

ఈ పైన పేర్కొన్న వాటిని పరిశీలించాను.

## VII) పరిశోధన ఆవశ్యకత

ఉర్దూ, పారశీక భాషల ప్రభావాన్ని తట్టుకుని కొన్ని రచనలు కుతుబ్‌షాహీల కాలంలో నిలిచాయి. అవి నిలవడానికి గల కారణాలు ఏమి అని ప్రశ్నించుకోవడం వల్ల కొన్ని విషయాలు వ్యక్తీకరణాలు హృదయాన్ని ప్రగాఢంగా తాకుతాయి. మహమ్మదీయుల పాలనలో కూడా ఇతిహాసాలకు

సంబంధించిన రచనలే ఎక్కువగా రావడం. దానిపై ఆ భాషల ప్రభావం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. వాటిని పరిశీలించి, పరిశోధించే అవశ్యకత ఎంతైన ఉంది. ఈ రచనలను లోతుగా పరిశీలించడం వల్ల సాహిత్య సౌందర్యాన్ని గుర్తించవచ్చు. భాష సంపదను పెంపొందించుకోవచ్చు. ఇది ఒక బృహత్తర పరిశోధన. దీనిలో భాగంగా క్షేత్రపర్యటన చేసి చారిత్రక విషయాలను సేకరించి భద్రపరచాలి. దీని వలన సాహిత్య, శాస్త్ర సంపద విస్తృతమవుతుంది. అందువలన పరిశోధన చేయడం అవశ్యకత ఎంతైన ఉంది.

## VIII) పరిశోధన పద్ధతులు

ఈ పిహెచ్.డి., అంశం "కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవులు – సాహితీసేవ"లో భాగంగా ప్రముఖ విశ్వవిద్యాలయాలైన ఉసస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయాలను సందర్శించాను. విలువైన పుస్తకాలను సేకరించాను. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటిలో జరిగిన సెమినార్‌లో సంస్థానాలపై పరిశోధన చేస్తున్న కందుకూరి యాదవరాజుగారిని, ఉర్దూ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగంలో పని చేస్తున్న డా॥ షేఖ్ మహమ్మద్ బాషాగారిని కలిసి కొన్ని విషయాలు తెలుసుకున్నాను. విలువైన సమాచారం పొందగలిగాను. ఈ పరిశోధనని చారిత్రక పద్ధతి ద్వారా పరిశీలించాను.

## IX) పరిశోధన లక్ష్యాలు

ఈ తెలుగు సాహిత్యం చాలా విశాలమైంది. ఈ సాహిత్యం ఒక మహా సముద్రంలాంటిది. ఈ సాహిత్యాన్ని సామాన్య జనాల వరకు తీసుకెళ్ళవచ్చు. ఈ కుతుబ్‌షాహీల కాలంలో వచ్చిన సాహిత్యంపై ప్రబంధయుగ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. దానిలో సాహిత్యాన్ని దగ్గర చూసి అందులో అందచందాలను, ఛందోవైవిధ్యాలను చూడడం. ఈ సాహిత్యానికి నిక్షిప్తమైన సాహిత్యం ఉందని వివరించడమే ఇందులో ప్రధానోద్దేశ్యం.

## X) పరిశోధన పరిమితులు

ఇది పిహెచ్.డి., కోర్సులో భాగంగా తీసుకున్న అంశం. ఇది ఐదు సంవత్సర కాలంలో క్లాసులు వింటూ, విషయ సేకరణ చేసి పొందుపరచడం జరిగింది.

## సంకేతాక్షర వివరాలు

| | | |
|---|---|---|
| చాటు.మణి | – | చాటు మణిమంజరి |
| తపతీ | – | తపతీ సంవరణోపాఖ్యానం |
| యయాతి | – | యయాతి చరిత్ర |
| వైజయ | – | వైజయంతీ విలాసము |
| వైజయ, అవ | – | వైజయంతీ విలాసము అవతారిక |
| నిరంకుశ | – | నిరంకుశోపాఖ్యానం |
| సుగ్రీవ | – | సుగ్రీవ విజయం |
| ద.రా.చ | – | దశరథ రాజనందన చరిత్ర |
| దశరథ | – | దశరథ రాజనందన చరిత్ర |
| సీతా | – | సీతా కల్యాణం |
| లక్ష్మీ విలా | – | లక్ష్మీ విలాసము |

# మొదటి అధ్యాయం

## మొదటి అధ్యాయం

# కుతుబ్‌షాహీల ఆస్థాన చారిత్రక ప్రస్తావన

### 1.1. పరిచయం

దక్షిణ భారతదేశానికి కుతుబ్‌షాహీల కాలానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆంధ్రదేశానికి ఏకచ్ఛత్రాధిపత్యం కిందకు తెచ్చిన ఘనత ఈ సుల్తానులదే. కుతుబ్‌షాహీలు పాలకులైనప్పటికి ఎక్కువ మంది హిందువుల మత సంప్రదాయాలను ఆచార, వ్యవహారాలను, భాషా సాహిత్యాలను గౌరవించారు. ఆంధ్రాభిమానులుగా, ఆంధ్ర సుల్తానులుగా కీర్తించబడ్డారు.

క్రీ.శ. 1323లో కాకతీయ సామ్రాజ్యం పతనమై ఆంధ్రదేశంలో ముస్లిం రాజుల పాలన ప్రారంభమైంది.

### 1.2. సంస్థానం నిర్వచనం

రాజు యుద్ధాలు చేసి రాజ్యాలను తన పరిధిలో ఎంత వరకు ఆక్రమించాడో దానిని సంస్థానం అనవచ్చు. రాజు ఏర్పరచిన సరిహద్దును సంస్థానం అనవచ్చు.

### 1.3 ఆస్థాన నిర్వచనం

రాజు తన చుట్టు ఉన్న పరిధిని ఆస్థానం అంటారు. అంటే ప్రభువు నివసించే చోటు, సభలను ఏర్పాటు చేసే చోటునే ఆస్థానం అనవచ్చు.

### 1.4 ఆస్థానం – సంస్థానం

ఆస్థానం, సంస్థానం గురించి తెలుగు నిఘంటువులు ఇచ్చే అర్థాలు చూద్దాం.

#### 1.4.1. నిఘంటువు అర్థాలు

**ఆస్థానము –** కొలువు, కొలువు కూటము, దర్బారు, రచ్చ, సంస్థానము (పర్యాయపద నిఘంటువు, పుట: 131)

**సంస్థానము–** జమీందారుల ఆధికారములో ఉండు దేశము, చోటు, ప్రదేశం (శ్రీహరి నిఘంటువు, పుట:872).

### 1.5 ప్రధాన సంస్థానాలు

దక్షిణ భారతదేశంలో క్రీ.శ. 1500 ప్రాంతంలో బహమనీ రాజ్యము చీలిపోయిన తరువాత ఐదు స్వతంత్ర రాజ్యాలు ఏర్పడినవి. అవి 1. అహమద్ నగర్ 2. బీజాపుర్ 3. బీరారు 4. బీదరు 5. గోల్కొండ రాజ్యాలు. ఇందులో ప్రధానంగా రెండు సంస్థానాలు ఉండేవి. వీరు గోల్కొండ, బీజాపూరు సంస్థానాలు. అవి ఢిల్లీ పాదుషా ప్రతినిధులుగా పని చేసేవారు.

తెలంగాణలోని సంస్థానాలన్ని నిజాం సర్కారుకు సామంత రాజ్యాలు. వీటిలో కొన్ని బహమనీ సుల్తానుల కాలంలో, కొన్ని గోలకొండ – బిజాపూర్ సుల్తానుల కాలంలో మరికొన్ని మొగల్ పాదుషాల పాలనలో ఉండేవి. తక్కినవి నిజాం హయాంలో పెంపొందినవి. ఇవన్నీ నిజాం ప్రభువుకు కప్పం చెల్లిస్తున్న అధీన రాజ్యాలు. వీనిలో కొన్నింటికి సివిల్, క్రిమినల్ అధికారంలో, సొంతంగా నాణెములను ముద్రించుకునే అధికారం ఉన్నవి. కొన్ని సంస్థానాలు నడుమనే అంతరించినవి. మిగిలినవి పోలీసుచర్య తరువాత జరిగిన ఒప్పందంతో హైదరాబాదు రాష్ట్రము ఐక్యమైంది (తుమాటి దోణప్ప: ఆంధ్ర సంస్థానములు సాహిత్య పోషణ పుట, 10)

## 1.6 తెలుగు రాష్ట్రంలోని సంస్థానాలు

అవి ఆత్మకూరు, గాద్వాల, జటప్రోలు, దోమకొండ, పాపన్నపేట, బొబ్బిలి, ముత్యాలపాడు, సాలూరు. ఇవన్నీ కుతుబ్‌షాహిల ఆస్థానానికి సామంతాలు. కుతుబ్‌షాహిల మాదిరిగానే ఇవి కూడా సాహిత్యాన్ని, సంగీతాన్ని పోషించడంలో ప్రధాన పాత్ర పోషించాయి. అనేక గ్రంథాలు, కావ్యాలు రావడానికి కారణభూతంగా నిలిచాయి. వీరు అనేక మంది కవులను, కళాకారులను పోషించారు. అనేక కావ్యాలను అంకితం పుచ్చుకున్నారు. గద్వాల సంస్థాన వాగ్గేయకారులుగా హనుమద్దాసు, కె.వి.యన్. శాస్త్రిలు ఉన్నారు.

## 1.7 కుతుబ్ షాహీలు

తెలుగు దేశానికి అనేక మంది రాజులు పరిపాలించారు. కుతుబ్‌షాహీలు పరిపాలనకు రాకముందు బహమని సుల్తానులు రాజ్యపాలన చేసేవారు. బహమని సామ్రాజ్య చివరి పాలకుడు మహమ్మద్‌షా.

నేడు తెలంగాణ రాజధానిగా ఉన్న హైదరాబాదు పూర్వనామం భాగ్యనగరం. ఈ నగరాన్ని మహానగరంలా తీర్చిదిద్దినవాళ్ళు కులీ కుతుబ్‌షాహీ వంశస్తులు. పర్షియా దేశంలోని రాజవంశంలో జన్మించి మధ్య – ఆసియాలోని తబ్రీజ్, హందం నగరాలను పాలించి శత్రువుల చేత పరాజితులైన కులీవంశస్తులు జీవనోపాధి కోసం క్రీ.శ. 15వ శతాబ్దం చివర్లో భారతదేశానికి వలసవచ్చారు.

సుమారు 50 ఏండ్లకు పైగా గోల్కొండ రాజధానిగా యావత్ ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించిన కుతుబ్‌షాహీ వంశస్థాపకుడు సుల్తాన్ కులీ. అతడు తురుష్క తెగ ఖారా కుయునులుకు చెందినవాడు. ఆ వంశానికి చెందిన ఖారా ముహమ్మద్ ఆర్మీనియా, అజర్ బైజాన్ ప్రాంత పాలకుడు. క్రీ.శ. 1387లో అతని కొడుకు ఖారా యూసుఫ్ రాజ్యానికి వచ్చాడు. అయితే, తైమూరులో జరిగిన యుద్ధంలో ఓడిపోయి ఈజిప్టుకు పారిపోయాడు. క్రీ.శ. 1405లో తైమూరు చనిపోయాక, ఖారాయూసుఫ్ తన దేశానికి తిరిగి వచ్చి, తైమూరు వంశస్థుల నుండి అజర్ బైజాన్, హమదాన్, ఇస్ఫాహాన్, ఖజ్‌వన్‌లను హస్తగతం చేసుకున్నాడు.

తబ్రీబ్ రాజధానిగా పాలించాడు. క్రీ.శ. 1420లో అతను చనిపోయాక, అతని కొడుకు

అమీర్ ఇస్కంద్ రాజ్యానికి వచ్చాడు. క్రీ.శ. 1438లో అమీర్ ఇస్కందర్ కూడా చనిపోయాడు. అప్పుడతని పినతండ్రి జహాషా రాజ్యాన్ని తన అధీనంలో తీసుకున్నాడు. ఫార్స్, కిర్మాన్, ఖురాసాన్ వరకు రాజ్యాన్ని విస్తరింపజేశాడు. హీరాత్‌ను జహా షాను హత్యచేసి అతని రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నాడు. అఖ్ కుయునులకు, ఖారా కుయునులకు నిరంతర శత్రుత్వం ఉండేది. అఖ్ కుయునులు సున్నీలయితే, ఖారా కుయునులు షియాలు. హసన్ బేగ్ ఖారా కుయునులనందరిని చంపాలని తలచాడు. ఇస్కందర్ మనుమడు పీర్‌కులీ ప్రశాంతజీవితం గడిపే మనిషనీ, తన పైతృక సంపత్తి కోసం యుద్ధం చేసేవాడు కాదనీ తెలుసుకున్నాడు పీర్‌కులీ, ఉవైన్ కులీ. ఈ ఉవైస్ కులీ పుత్రుడే గోల్కొండలో కుతుబ్‌షాహీ వంశస్థాపకుడయిన సుల్తాన్ కులీ.

## 1.8 గోల్కొండను కేంద్రంగా చేసుకుని పాలించిన రాజులు

ఈ కుతుబ్‌షాహీలు గోల్కొండను కేంద్ర బిందువుగా చేసుకుని పాలించారు. వీరు గోల్కొండను క్రీ.శ. 1512 నుంచి క్రీ.శ. 1687 వరకు పాలించారు. వారు

1. కులీ – కుతుబ్ – ఉల్ – ముల్క్ (క్రీ.శ. 1518 – 1543)
2. జంషీద్ – కులీ (క్రీ.శ. 1543 – 1550)
3. సుభాన్ – కులీ (క్రీ.శ.1550 – 1550)
4. ఇబ్రహీం – కులీ – కుతుబ్‌షా (క్రీ.శ. 1550 – 1580)
5. మహమ్మద్ – కులీ – కుతుబ్‌షా (క్రీ.శ. 1580 – 1612)
6. మహమ్మద్ – కుతుబ్‌షా (క్రీ.శ. 1612 – 1626)
7. అబ్దుల్లా – కుతుబ్‌షా (క్రీ.శ. 1626 – 1676)
8. అబుల్‌హసన్ తానీషా (క్రీ.శ. 1672 – 1687)

## 1.9 సుల్తాన్ కులీ – కుతుబ్‌షా – ఉల్ – ముల్క్ (క్రీ.శ. 1518 – 1543)

గోల్కొండను స్వతంత్రంగా ప్రకటించి రాజ్య స్థాపన చేశాడు సుల్తాన్‌కులీ – కుతుబ్ – ఉల్ – ముల్క్. ఇతడు మొఘల్ వంశస్థాపకుడైన బాబర్‌కు, చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీంలోడికి, శ్రీ కృష్ణదేవరాయలకు, మహమ్మద్‌షాకు, యూసఫ్ ఆదిల్‌షాకి సమకాలికుడు.

ఇతని పూర్వీకులు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. ఇతడు క్రీ.శ. 1451లో హందంలో జన్మించాడు. తల్లి మాలిక్‌స్వాలె, తండ్రి షేక్‌కులీ. వీరు 'తుర్కమాస్'లోని 'కారాకునీల్' తెగకు చెందినవారు. మధ్య ఆసియాలో రాజకీయ ప్రాబల్యం కోసం క్రీ.శ. 1463కి ముందే వీరికి మరో తెగ 'ఆకునేవ్'తో పోరాడారు. ఓటమి పాలైన ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి యువకుడైన కులీ – కుతుబ్ – ఉల్ – ముల్క్ భారతదేశానికి వచ్చారు.

ఇతడు అతని పినతండ్రితో కలిసి దక్కన్‌లోని బహమనీ రాజ్య కేంద్రమైన గుల్బర్గాకు వచ్చారు. వేటలో అతని ప్రావీణ్యాన్ని గమనించిన సుల్తాన్ హర్షాతిరేకంతో అతనికి ఖవాస్ ఖాన్ అన్న

బిరుదును, అతని ఖర్చులకోసం కురంగల్ జాగీరును ప్రసాదించాడు (తారీఖె మహమ్మద్ కుతుబ్ షా చరిత్ర గ్రంథం).

బహమనీ సుల్తానులు వీరికి ఆశ్రయం కల్పించారు. క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని, కుతుబ్ – ఉల్ – ముల్క్ అనే బిరుదు ఇచ్చి, తెలుగు దేశంపైన అధికారిగా నియమించాడు. గోల్కొండ 'తరఫ్‌దార్'గా సుల్తాన్ కులీ పరిపాలించాడు. క్రీ.శ. 1518లో బహమనీ ప్రభువు మహమ్మదుషా మరణించే వరకు సామంతుడుగానే సేవించాడు. ఆ తరువాత 'కుతుబ్‌షా' అనే బిరుదును పొంది స్వతంత్రుడయ్యాడు.

సుల్తాన్ కులీ కుతుబ్‌షా క్రీ.శ. 1543 వరకు పాలించాడు. తెలుగుదేశంలో తన నివాసం ఏర్పరచుకున్నాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు వరకే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ. 1543 నాటికి మచిలీపట్నం దాకా విస్తరించాడు. గోల్కొండను కేంద్ర బిందువుగా చేసుకున్నాడు. గోల్కొండకు పూర్వం కొంత చరిత్ర కనిపిస్తుంది. అది గొల్లలకొండ. ఆ పాత కాలంలో గొల్లలు తమ గొర్రెలను, మేకలను ఆ పర్వత సానువుల్లో మేపుకునేవారు. అందుకే ఆ కొండకు గోల్కొండ అన్న పేరు వచ్చింది. తన రాజ్యంలోని ప్రజలు ఎక్కువ శాతం హిందువులే ఉన్నారు. వాళ్ళ హృదయాలను గెలుచుకుంటే కానీ, తెలుగు దేశంలో తన రాజ్యాన్ని సుస్థిరం చేయలేనని సుల్తాన్ కులీ తెలుసుకున్నాడు. తాను పరదేశీయుడనీ, ఇతర మతం వాడనే భేదాభిప్రాయాలు రాకుండా ప్రజలను అనురాగంతో చూసుకున్నాడు.

గోల్కొండ రాజ్యస్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. వీరు హైదర అలీ, కుతుబుద్దీన్, జంషీద్ కులీ, అబ్దుల్ కరీం, దౌలత్‌కులీ, ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

జాతి మత భేదాలు పాటించకుండా, అర్హత కలిగిన తెలుగు వాళ్ళను గొప్ప అధికారాలు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చాడు. కృష్ణదేవరాయల అల్లుడైన అరవీటి రామరాయలు సుల్తాన్ కులీ దగ్గర కొలువుకు కుదిరినవాడే. ఇటువంటి తెలుగు సర్దార్ల సహాయంతో కులీ కుతుబ్‌షా తెలుగు దేశమంతటిని ఒక రాజ్యం కిందికి తీసుకువచ్చి జాతీయ ఐక్యతకు అకురార్పణ చేశాడు.

సుల్తాన్ కులీ గోల్కొండ రాజ్యాన్ని, కోటను సుస్థిరం, బలోపేతం చేయడానికి కృషిచేశాడు. గోల్కొండ కోటలో అనేక రాజప్రసాదాలు, భవనాలు, తోటలు, మసీదులు కట్టించాడు. గోల్కొండ కోట పరిసరాల్లో మహమ్మద్‌నగర్ అనే పేరుతో కొత్త నగరాన్ని నిర్మించాడు. శ్రీకృష్ణదేవరాయల మరణానంతరం కులీ కుతుబ్‌షా విజయనగర సేనలను ఓడించాడు. క్రీ.శ. 1518 – 1543 మధ్య కాలంలో ఇతడు చేసిన యుద్ధాల వల్ల సాధించిన సైనిక విజయాలతో, గోల్కొండ రాజ్యం తెలంగాణాలోని కోహిర్, వరంగల్, నల్గొండ నుంచి తీరాంధ్రలోని మచిలీపట్నం వరకు విస్తరించింది. సుల్తాన్ కులీ స్థానిక ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. క్రీ.వ. 1543లో 99వ ఏట నమ్మకద్రోహి, అధికార పిపాసి అయిన సొంత కొడుకైన జంషీద్ – కులీ పన్నిన కుట్రలో భాగంగా గోల్కొండ కోట మసీదులో హత్యకు గురయ్యాడు.

## 1.10 జంషీద్ - కులీ - కుతుబ్‌షా (క్రీ.శ. 1543-1550)

జంషీద్ అధికార దాహంతో కన్న తండ్రిని చంపి సింహాసనం అధిష్టించాడు. ఇతడు సుల్తాన్ కులీకి మూడవ కుమారుడు. గోల్కొండ రాజ్యాన్ని ఏడేళ్ళపాటు ఏలాడు. ఇతని పరిపాలనా కాలంలో రాజ్యంలో అంతఃపురంలో అంతరంగగిక తగాదాలు చెలరేగాయి. ప్రజలు, సర్దారులు ఇతడ్ని పితృహంతకునిగా, స్వార్థపరుడిగా భావించారు. గోల్కొండ రాజ్య భూభాగాలపై అహ్మద్‌నగర్, బీజాపూర్ సుల్తానులు, విజయనగర రాజులు దండెత్తారు. కుతుబ్‌షాహీ సేనలు కొన్ని యుద్ధాల్లో పరాజయం పొందాయి. ఇతని స్వల్ప పరిపాలనలో సమర్ధవంతమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పాటుకు నాంది పడింది. ఇతని మంత్రుల్లో కమాలుద్దీన్ అర్ధిస్థానీ ముఖ్యుడు. ఇతనికే ముస్తఫాఖాన్ అనే మరోపేరు. కేంద్ర ప్రభుత్వానికి సుల్తాన్ అధినేతగా మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేశాడు. వీరిలో వకీల్, పీష్వా, మీర్ –జుమ్లా ముఖ్యులు. క్రీ.శ. 1550లో జంషీద్ క్షయ వ్యాధిగ్రస్థుడై చనిపోయాడు.

## 1.11 సుభాన్- కులీ

జంషీద్ మరణానంతరం అతని ఏడేళ్ళ కుమారుడైన సుభాన్‌కులీని సుల్తాన్‌గా ప్రకటించి, అతని తల్లి, కొందరు సర్దారులు ఏడు నెలల పాటు రాజ్యాధికారాన్ని చెలాయించారు. గోల్కొండ రాజ్యంలో రాజకీయ అస్థిరత నెలకొని ఉంది.

## 1.12 ఇబ్రహీం - కులీ - కుతుబ్‌షా (క్రీ.శ.1550 - 1580)

తెలంగాణ చరిత్రలో ఇబ్రహీం కుతుబ్ షా పాలన చాలా విషయాల్లో అద్వితీయమైంది. ఇబ్రహీం క్రీ.శ.1530 మే 29న జన్మించాడు. సుల్తాన్ కులీ సంతానంలో చివరివాడు. అన్న జంషీద్‌కు భయపడి విజయనగరం పారిపోయినప్పుడు అతని వయసు సుమారు పద్నాలుగు సంవత్సరాలు.

ఇబ్రహీం తిరిగి క్రీ.శ.1550 జూలై 27న గోల్కొండలో కాలు పెట్టాడు. అళియరామరాయల మద్దతుతో గోల్కొండ చేరి శత్రువులను ఓడించి సింహాసనాన్ని అధిష్టించాడు. ప్రముఖ చరిత్రకారుడు హరున్‌ఖాన్ షేర్వాని తన ప్రసిద్ధ రచన "హిస్టరీ - ఆఫ్ - కుతుబ్‌షాహి డైనాస్టీ"లో ఇబ్రహీం పరిపాలనా కాలాన్ని 'ది కింగ్‌డం ఎట్ ఇట్స్ హైట్' అనే పుస్తకంలో చర్చించాడు. అతను అక్కడికి రావటం. అక్కడ తన బాల్య జీవితం, తండ్రి జ్ఞాపకాలు చుట్టుకొనగ అతని కళ్లంబట నీళ్ళు తిరిగాయి. రెండు రోజులు విచారగ్రస్తంగా ఉండిపోయాడు. మూడో రోజు తండ్రి ఆత్మశాంతికోసం అతని సమాధి వద్ద ప్రార్థనలు జరిపాడు. పేద ప్రజలకు రెండువేల హూణాల ధనాన్ని పంచిపెట్టాడు. ఆ తరువాత అతడు సింహాసనంపై అభిషిక్తుడయ్యాడు. తండ్రి నుండి అతనికి సంక్రమించిన రాజ్యం చాలా పెద్దది కోహిర్ నుండి మచిలీపట్నం వరకు విస్తరించి ఉన్నది.

## 1.13 మహమ్మద్ - కులీ - కుతుబ్‌షా (క్రీ.శ.1580-1612)

గోల్కొండను ఏలిన కుతుబ్‌షాహీ సుల్తానుల్లో ఇబ్రహీం కులీ కుతుబ్‌షా మూడో కుమారుడైన మహమ్మద్ కులీ కుతుబ్‌షా గొప్ప కళాభిమాని. ఇతడే నేటి హైదరాబాద్ నగర నిర్మాత. తండ్రి మరణించేనాటికి ఇతని వయస్సు పదునాలుగేండ్లు. ఇబ్రహీం కుతుబ్‌షా మరణించడానికి ముందే ఇతన్ని తన వారసుడిగా ప్రకటించాడని కొందరి అభిప్రాయం. గోల్కొండ సింహాసనం అధిష్టించేనాటికి యువకుడైన మహమ్మద్ కులీ కుతుబ్‌షా రాజ్య నిర్వహణ వ్యవహారాల్లోనూ, సైన్యాలను నడపడంలోనూ మంచి శిక్షణ, అనుభవం పొందాడు. ఇతను గొప్ప సాహిత్యాభిమాని. దక్కనీ, ఉర్దూ భాషల్లో దిట్ట. తెలుగు భాషలో కూడా మంచి పాండిత్యం కలవాడని కొందరు పేర్కొన్నారు.

మహమ్మద్ కులీ కుతుబ్‌షా 14 ఏళ్ళ చిన్న వయస్సులో సింహాసనమధీష్టించాడు. తన సోదరి చాంద్ సుల్తానాను బీజాపూర్ సుల్తాన్ ఇబ్రహీం ఆదిల్షాకిచ్చి వివాహం జరిపించి, బీజాపూర్‌తో స్నేహబంధాన్ని బలోపేతం చేసాడు. మొఘల్ చక్రవర్తి అక్బర్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న అహమ్మద్ నగర్ పాలకురాలు చాంద్‌బీబికి సహాయంగా తాహీరాఖాన్ ఆధ్వర్యంలో మహమ్మద్ కులీ సైన్యాన్ని పంపించాడు. (భర్త మరణానంతరం బీజాపూర్ సుల్తాన్ ఆలీఆదిల్‌షా భార్యయైన చాంద్‌బీబి, తిరిగి అహమ్మద్ నగర్‌కు వెళ్ళిపోయి పాలకురాలైంది). ఈమె అక్బర్‌తో వీరోచితంగా పోరాడి ఆత్మహత్య చేసుకుంది. 1591లో అక్బర్ చక్రవర్తి తన సార్వభౌమాధికారాన్ని అంగీకరించమని నాలుగు దక్కనీ రాజ్యాలకు నలుగురు దూతలను పంపించాడు. షేక్ ఫైజీ ఖాందేషు, రాజ అమీరుద్దీన్ అహమ్మద్ నగరు, మీర్ మహమ్మద్ అమీర్ బక్షీ బీజాపూర్‌కు మరియు మీర్జా మసూద్‌బేగ్ గోల్కొండ రాజ్యానికి దూతలుగా వచ్చారు. ఖాందేష్ రాజ్యం మాత్రమే అక్బర్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించగా, గోల్కొండతో సహా మిగతా రాజ్యాలు తిరస్కరించాయి.

1591లో మహమ్మద్ కులీ హైదరాబాద్ నగరాన్ని నిర్మించాడు. ఫెరిస్తా కథనం ప్రకారం సుల్తాన్‌కు భాగమతి అనే హిందూ ప్రేయసి ఉండేది. ఈమె ముచికుంద (మూసి) నదికి మరొకవైపుకు ఉన్న చించలం గ్రామంలో నివసించేది. ఇబ్రహీం కుతుబ్‌షానే స్వయంగా తన కుమారుడు మహమ్మద్ కులీ చించలం గ్రామం చేరుకోవడానికి మూసి నదిపైన పురానాపూల్ వంతెన నిర్మించాడని చెప్పబడింది. మహమ్మద్ కులీ సుల్తాన్ అయిన తర్వాత తన ప్రేయసి పేరుతో చించలం గ్రామం వద్ద భాగ్యనగర్ అనే నగరాన్ని నిర్మించాడు. తర్వాత కాలంలో భాగమతికి 'హైదర్ మహల్' అనే బిరుదునిచ్చి, భాగ్యనగర్‌ను హైదరాబాద్ పేరు మార్చాడు. టావెర్నియర్ మాత్రము ఈ నగరంలో 'బాగ్‌లు' (ఉద్యానవనాలు) అనేకం ఉండటము వలన దీనికి బాగ్‌నగర్ అని పిలిచారని తెలియజేసాడు. థెవనాట్ ప్రకారం పార్శీమతస్థులు దీనిని హైదరాబాద్ అని సామాన్య ప్రజలు బాగ్‌నగర్ అని పిలిచేవారు. విదేశీయాత్రికులు హైదరాబాద్ నగరాన్ని భాగ్యనగర్ అని కాకుండా బాగ్‌నగర్ అని

పిలవడము విశేషము. 16వ శతాబ్దానికి చెందిన “తారీఖ్-ఎ-కుతుబ్షాహీ” అనే గ్రంథము హైదరాబాద్ నగరాన్ని భూతల స్వర్గంగా వర్ణిస్తుంది. ఈ గ్రంథ రచయిత గురించి సమాచారం లేదు.

8 ఫిబ్రవరి, 1591న సుల్తాన్ మహమ్మద్ కులీ హైదరాబాద్‌లో చార్మినార్‌కు శంకుస్థాపన చేసాడు. ఒక సాంప్రదాయం ప్రకారం ప్లేగు వ్యాధితో మరణించిన ప్రజల జ్ఞాపకార్థం దీనిని నిర్మించారు. చార్మినార్‌కు నలువైపుల చార్‌కమాన్ అనే నాలుగు ద్వారాలను కూడా నిర్మించారు. ఇతను చార్మినార్‌కు సమీపంలో 1598లో జామా మసీదును, అందులో ఒక మదర్సాను నిర్మించాడు. 1595లో సుల్తాన్ మహమ్మద్ కులీ దారుల్‌షిఫ అనే యునాని హాస్పిటల్‌ను కూడా ఏర్పాటు చేసాడు. ఇతను ఇబ్న్-ఎ-భాతున్‌ను తన రాయబారిగా ఇరాన్‌కు పంపించాడు. సుల్తాన్ మహమ్మద్ కులీ అనుమతితో డచ్ వర్తకులు 1605లో ఆంగ్లేయులు 1611లో తమ వర్తక స్థావరాలను మచిలీపట్నంలో ఏర్పాటు చేసుకున్నారు. 1611 ఆంగ్లేయులు కెప్టెన్ హిప్పన్ నాయకత్వంలో గ్లోబ్ అనే నౌకలో మచిలీపట్నం చేరుకొని వ్యాపార స్థావరాన్ని స్థాపించారు.

ఇరాన్ నుండి వలస వచ్చిన మీర్ మహమ్మద్ మోమీన్ ఆస్త్రాబాద్ 1585 నుండి 1626 వరకు ప్రధానమంత్రి (పీష్వా)గా పనిచేసాడు. ఇతను హైదరాబాద్ నగరానికి మరియు చార్మినార్‌కు ప్రధాన రూపకర్త (chief architect) హైదరాబాద్‌లోని ఇతని సమాధి ప్రాంతాన్ని ‘దాయిరా మీర్ మోమిన్’ అంటారు

## 1.14 మహమ్మద్ - కుతుబ్‌షా (క్రీ.శ. 1612 - 1626)

గోల్కొండ సుల్తానుల్లో విశేష కీర్తి గడించిన మహమ్మద్ కులీ - కుతుబ్‌షా క్రీ.శ.1612లో చనిపోయాడు. ఇతని అన్నగారైన మీర్జా - మహమ్మద్ అమీన్ కుమారుడి అల్లుడైన సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా సింహాసనం అధిష్టించాడు. ఇతడు పద్నాలుగేండ్లు పరిపాలించాడు. ఇతని కాలంలో మొఘల్ - కుతుబ్‌షాహీ రాజ్యాల మధ్యగతంలో ఉన్న స్నేహ దౌత్య సంబంధాలు క్షీణించాయి. జహంగీర్ కాలంలో గోల్కొండ రాజ్యంపై మొఘల్ సేనలు దాడిచేశాయి.

## 1.15 అబ్దుల్లా - కుతుబ్‌షా (క్రీ.శ. 1626 - 1676)

అబ్దుల్లా కుతుబ్‌షా తన తండ్రి మరణానంతరం పన్నెండేళ్ళ వయస్సులో గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతని తల్లి హయత్ బక్షిబేగం సంరక్షణలో ఇతడి పరిపాలన కొంత కాలం కొనసాగింది. ఇతని కాలంలోనే గోల్కొండ రాజ్యంపై షాజహాన్, ఔరంగజేబ్‌లు నిరంతర దండయాత్రలు జరిపారు. గోల్కొండ రాజ్యం రాజకీయంగా, సైనికంగా, ఆర్థికంగా ఇతని కాలంలో బలహీనమైంది. ప్రసిద్ధ మరాఠా చరిత్రకారుడైన జె.ఎన్. సర్కార్ ప్రకారం, అబ్దుల్లా కతుబ్‌షా అసమర్థుడు, విలాస ప్రియుడు.

## 1.16 అబుల్‌హసన్ తానీషా (క్రీ.శ. 1672 – 1687)

గోల్కొండ కుతుబ్‌షాహీ పాలకుల్లో అబుల్‌హసన్ తానీషా చివరివాడు. ఇతడు మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుబ్‌కు, మరాఠ యోధులడైన శివాజీకి సమకాలికుడు. ఇతని కాలంలో గోల్కొండ రాజ్యంలో అనేక పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఔరంగజేబ్ దాడులకు గోల్కొండ సుల్తాన్ పరాజితుడై గోల్కొండ రాజ్యం మొఘల్ సామ్రాజ్యంలో అంతర్భాగమైంది. ఇతని కాలంలోనే స్వరాజ్య స్థాపకులు శివాజీ ఔరంగజేబ్‌ల దాడులను ఎదుర్కొన్నాడు.

అబుల్‌హసన్ తానీషా, అబ్దుల్లా కుతుబ్‌షా మూడో అల్లుడు. తన పదిహేనేళ్ళ పరిపాలనా కాలంలో అబుల్‌హసన్ తానీషా సమర్ధవంతంగా రాజ్యాధికారాన్ని చెలాయించడానికి కృషిచేశాడు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ జరిపిన దండయాత్రను చివరి వరకు ధైర్యంగా ఎదిరించాడు. పరమత సహనం కలవాడు. అక్కన్న, మాదన్న, కంచర్ల గోపన్న మొదలైన వారు ఇతని అధికారులుగా పనిచేశారు. తన ప్రజల రక్షణ కోసం చివరివరకు పోరాడాడు. ఇతని కాలంలోనే గోల్కొండ రాజ్య అర్థిక వ్యవస్థ క్షీణించింది. మొఘల్ సేనలను సుమారుగా 18నెలల పాటు ధైర్యంగా ఎదిరించిన ధీశాలి అబుల్‌హసన్ తానీషా. ఇతడు మరాఠ చక్రవర్తి శివాజీకి సమకాలికుడు. వీరి మధ్య స్నేహ సంబంధాలు ఉన్నాయి.

## 1.17 వాగ్గేయకారులు

వరదయ్య పదకవితాదీక్షతో బయలుదేరాడు. అతని తొలిమజిలీ గోల్కొండ. అది పదునేడవ శతాబ్దం, అబ్దుల్లా కుతుబ్షాహయాం నృత్యగీతాది లలితకళలమీద నవాబుకు అపారమైన మోజు. అతని ఆస్థానంలో మేధావులైన బ్రాహ్మణులెందఱో ఉన్నత పదవుల్లో వున్నారు. వారిలో కొందఱితో వరదయ్యకు చుట్టరికం కూడా వుంది. అందుచేత వారి సహాయ సంపత్తితో వరదయ్యకు నవాబుతో పరిచయం ఇట్టే లభించింది. గోల్కొండ దర్బారు పటాటోపంచూసి వరదయ్య చకితుడయ్యాడు. అతను నవాబును సన్నుతిస్తూ కొన్ని పదాలు చెప్పాడు. నవాబు సంప్రీతుడై వరదయ్యను బాగా ఆదరించాడు.

నవాబు ఆస్థానంలో కమల రాజనర్తకి. వరదయ్య స్ఫురద్రూపి. అదీకాక అతను నిండుయౌవనంలో మిసమిసలాడుతూ వున్నాడు. తొలిచూపులోనే ఆమె అతన్ని వలచింది. అతన్ని తనవశం చేసుకోవాలని యెన్నోయెత్తులు వేసింది. కాని వరదయ్య చలించలేదు. ఇప్పుడాతని దృక్పథం వేఱు. తన పదాలద్వారా మువ్వగోపాలుని మహిమను దేశమంతటా చాటుతూ తన జీవితశేషాన్ని గడపాలనే ఉదాత్తాశయంతో బయలుదేరాడు. తాను భౌతిక జీవితమే అఖిలషిస్తే మోహనకంటె తగిన జీవిత భాగస్వామిని తనకు ఇంకెవ్వరు లభింపరు. ఏవంకా పెట్టడానికి వీలులేని అందాలరాశి ఆమె. తన ఆశయాలకు ఔన్నత్యమూ దివ్యత్వమూ కల్పించుకుని తుదకు మువ్వ గోపాలునితో ఐక్యం కావడమే అతని లక్ష్యం. అంచేతనే అతను కమల ప్రలోభానికి అణుమాత్రంకూడా చలించలేదు.

క్షేత్రయ్య గోల్కొండ కుతుబ్‌షాహీల కాలంలో వచ్చినట్టు, ఎన్నో కీర్తనలు పాడినట్టు తెలుస్తుంది. క్షేత్రయ్య తంజనగరంలో ఉండగా ఒక రోజున ఒక వార్తాహరుడు గోల్కొండలో ఉన్న అబ్దుల్లా కుతుబ్‌షా నుండి ఒక ఆహ్వానం తెచ్చాడు. అందులో పాదుషా వారు క్షేత్రయ్య గురించి వినినట్లు, వారి దర్బారులోని వాగ్గేయకారుడు మూర్తితో నా కవితా వాదనను వినాలని వారు ముచ్చట పడుతున్నట్లు ఉంది. వారి దర్బారును అలంకరించిన తారామతి, ప్రేమావతి సోదరీ మణులు ఆ వాదులో పాల్గొంటారని తెలియబరచారు. విజయ రాఘవ నాయకులు ఆహ్వానం అందించారు. ఆ మహమ్మదీయ ప్రభువు దర్బారును దర్శించాలని వేడుకున్నారు.

క్షేత్రయ్య గోల్కొండకు చేరారు. కళా ప్రదర్శన సభను తారామతి, ప్రేమావతుల మందిరంలోనే ఏర్పాటు చేశారు. అదొక అత్యంత రమణీయ ప్రదేశం. గోల్కొండ కోటకు వెలుపల విడిగా ఒక ఎత్తు ప్రదేశంలో దాన్ని నిర్మించారు. భేరీ 'అల్గోజా' వాద్యం సంగీతం ఆలపిస్తుండగా ప్రభువులు, కవులు సభలోనికి ప్రవేశించారు. అందరూ ఆసీనులైన తరువాత సోదరీలిద్దరూ మేలి ముసుగులు ధరించి వచ్చి ఒక పక్కగా కూర్చున్నారు. అతిలోకసుందరులు. అపురూపము వారి అవయవ సౌష్ఠవము. బ్రహ్మ దేవుడు తన అర్ధాంగి సంతోషంగా ముచ్చటలాడుతున్న సమయంలో ఈ సౌందర్యాన్ని కొన్ని క్షణాలు వారినే తిలకిస్తూ వుండిపోయారు.

పదకవితను ప్రారంభించమని పాదుషావారు అడగారు. చందనం, అత్తరులతో సంపూర్ణ తాంబూలమిచ్చారు. "ఏమిటి సెలవు?' అన్నట్లు పాదుషా వారిని చూశారు. పాదుషా వారు ఆస్థాన వాగ్గేయకారులైన తులసి మూర్తిని చూచారు.

తులసి మూర్తి గారు యిలా అన్నారు –

"క్షేత్రయ్య గారూ.. మీరు పదకవితా రచనలో ప్రసిద్ధులని ప్రభువులవారు విన్నారు. ఒక వినూత్న పద్ధతిలో, సంగీత ఫణితిలో గానం చేయడానికి, అభినయించడానికి అనువైన పదములను మీరు రచించినట్లు తంజపురి, మధుర ప్రభువులు తెల్పినారు. మీ రాక మాకెంతో ఆనందదాయకమైనది. ఈ రోజు మీరు శుద్ధ ఆంగికాన్ని ప్రదర్శించడానికి అనువైన ఒక పదాన్ని ఆలపించాలని మా కోరిక." క్షణకాలం ఆ అక్క చెల్లెళ్ల అపురూప సౌందర్యాన్ని తిలకించారు. మేలిముసుగు తొలగించుకొని వారు ఒకరినొకరు చూచుకొని కళ్ళతోనే మాట్లాడుకొన్నారు. క్షేత్రయ్య సభను ఒక్కసారి తిలకించారు. సౌరాష్ట్ర రాగంలో, చాపు తాళంలో పదాన్ని అందుకొన్నారు.

ఏ తీరున రమణిని గెలిచి నీ – వెట్లు రూపొదువో?
చూతము రారా! మదన ! నీ చేతి బలిమి మా చెలియ బలిమి

॥ఏ తీరున॥

రాతిరనే యేనుగ నెక్కి రాకా చంద్రుడు
గొడుగు గాను లేత తెమ్మర మొదలైన

బలముల చేత గెలిచెద నంటివా? పోతు
టేనుగు కుంభములే– పాలతిగుబ్బలు
మోము చంద్రుడు నాతి ప్రాణములె చలువ
తెమ్మెర జాతి వారిలో పగలు గలదా!

॥ఏ తీరున॥

ఇంతవరకు మీ పద వాణి పలుకగా నాట్యవాణి అభినయించింది. ఇక అలా కాకుండా ఏదైనా ఒక పదం పల్లవి ఒక రాగంలో ఆలపించండి. ఆ రాగానికి అంబరమంత వైశాల్యం ఉండాలి. ఇక సాత్విక భావమంటారా? తమరు యిక్కడ వున్నన్ని నాళ్ళూ మా సోదరి ఊహించి సంచారులు గుప్పించాలి. అటుపై ఆ భావాలన్నింటినీ చేర్చి తమరు ఒక పదంగా అల్లాలి. అది కళాలోకంలో మీ, మా కానుకగా చిరస్థాయి కావాలి. ఇది మా సోదరి ప్రేమావతి తన కోరికగా తమకు వినికిడి చేయమంటున్నది" అన్నది తారామతి. క్షేత్రయ్య తనలో తాను నవ్వుకున్నారు. అంబరం దిక్కు చూచారు. 'నీలాంబరి' నా కనుల ముందు దర్శనమిచ్చి 'క్షేత్రయ్యా... నన్ను ఉపయోగించుకో. ఆకాశపుటంచులు తెల్పుతూ విన్యాసాలు చేసే శక్తి నీకొక్కడికే వుంది' అని నా చెవులలో ధ్వనించింది.

ఇతని కాలంలోనే కంచర్ల గోపన్న (రామదాసు) ఉండేవాడు. ఇతని ఆస్థాన కవి కాదు కాని వారి సమకాలికులు. భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన ఇతని అసలు పేరు కంచర్ల గోపన్న. 1620లో, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో లింగన్నమూర్తి, కామాంబ దంపతులకు జన్మించాడు. వీరి భార్య కమలమ్మ. ఈయన శ్రీరాముని కొలిచి, కీర్తించి, భక్త రామదాసుగా సుప్రసిద్ధుడైనాడు. భద్రాచల దేవస్థానంలో ఇతని జీవిత కథకు అవినాభావ సంబంధం ఉంది. తెలుగులో కీర్తనలకు ఆద్యుడు. దాశరథీ శతకం, ఎన్నో రామ సంకీర్తనలు, భద్రాచలం దేవస్థానం – ఇవన్నీ రామదాసు నుండి తెలుగు వారికి సంక్రమించిన పెన్నిధులు. ఇతని గురువు శ్రీ రఘునాథ భట్టాచార్యులు. (కబీర్ దాసు గారు రామదాసునకు తారక మంత్రముపదేశించిరని కూడా ఒక కథ ఉన్నది).

ఉద్యోగమునకై మేనమామల సహాయం గోపన్న మేనమామ మాదన్న అప్పటి గోల్కొండ నవాబు తానీషాగారి కొలువులో పెద్ద ఉద్యోగి. మేనమామ సిఫారసుతో గోపన్నకు పాల్వంచ పరగణా తహసిల్దారు పనిలభించింది. గోదావరి తీరంలోని భద్రాచల గ్రామం ఈ పరగణాలోనిదే. వనవాసకాలమున సీతాలక్ష్మణులతో శ్రీరాముడు ఇక్కడే పర్ణశాలలో నివసించారనీ, భక్తురాలైన శబరి ఆతిథ్యం స్వీకరించారనీ స్థలపురాణాలు చెబుతున్నాయి.

పోకల దమ్మక్క అనే భక్తురాలు అక్కడి జీర్ణదశలోనున్న మందిరాన్ని పునరుద్ధరించాలని గోపన్నను కోరగా, స్వతహాగా హరి భక్తుడైన గోపన్న అందుకు అంగీకరించాడు. ఆలయనిర్మాణానికి ధనం సేకరించాడు గాని, అది చాలలేదు. జనులు తమ పంటలు పండగానే మరింత విరాళాలు

ఇచ్చెదమని, గుడి కట్టే పని ఆపవద్దనీ కోరినారు. అప్పుడు అతను తాను వసూలు చేసిన శిస్తు నుండి కొంతసొమ్ము మందిర నిర్మాణ కార్యం వినియోగించాడు.

శ్రీ రాముని సేవలో, సంకీర్తనలో రామదాసు తమ శేషజీవితం గడిపాడు. త్యాగరాజాదులకు ఇతను ఆద్యుడు, పూజ్యుడు. త్యాగరాజు కీర్తన – "ధీరుడౌ రామదాసుని బంధము దీర్చినది విన్నానురా రామా?" – ఇంకా ప్రహ్లాదవిజయములో "కలియుగమున వర భద్రాచలమున నెలకొన్న రామచంద్రుని పాదభక్తులకెల్ల వరుడనందగి వెలసిన శ్రీరామదాసు వినుతింతు మదిన్" – అన్నాడు.

## 1.18 కుతుబ్ షాహీపోషణలో కూచిపూడి

మఱికొన్ని రాజాస్థానాలను పుణ్యక్షేత్రాలను దర్శించాలని అతని అకాంక్ష. అంచేత అతను గోల్కొండ విడిచి వెళ్లడానికి నిశ్చయించుకున్నాడు. ఎంతగానో తనను ఆదరించిన నవాబును విడిచివెళ్ళడానికి వరదయ్యకు కష్టంగానే వుంది. ఎందుకంటే కుతుబ్షా చాలా సహృదయుడు. భరతనాట్యానికి నిలయమైన కూచిపూడి అతని ఏలుబడిలోనిదే. కూచిపూడిని భరతనాట్య కళా కేంద్రంగా తీర్చిదిద్దిన సిద్ధేంద్రయోగి అభ్యర్థనపై నవాబు అక్కడి భాగవతులకు కూచిపూడిని అగ్రహారంగా ఇచ్చి తన కళాప్రియత్వానికి దీర్ఘాయువు పోశాడు. వరదయ్య నృత్యసంగీతాలు అభ్యసించింది అక్కడే. అంచేత వరదయ్య మొట్టమొదట గోల్కొండ రావడంలో అదికూడా ఒక కారణం.

## 1.19 కుతుబ్‌షాహీల పరిపాలన

దక్కన్ గోల్కొండ కేంద్రంగా క్రీ.శ. 1518 నుంచి క్రీ.శ.1687 వరకు పరిపాలించిన కుతుబ్‌షాహీలు గతంలో భారతదేశాన్ని ఢిల్లీ కేంద్రంగా పరిపాలించిన ఢిల్లీ సుల్తానుల కంటే, గుల్బర్గా కేంద్రంగా పరిపాలించిన బహమనీ సుల్తానుల కంటే సమర్థవంతమైన, ప్రజానురంజకమైన పరిపాలనా వ్యవస్థను రూపొందించారు. తెలుగు ప్రజల విశ్వాసాన్ని, ప్రేమను గెలిచి నేటి తరానికి చెందిన పాలకులకు మార్గదర్శకంగా నిలిచారు.

వీరి కాలంలో సుల్తాన్‌నే రాజ్యానికి రాజు. కుతుబ్‌షాహీ సుల్తానులు మహాబలవంతులు. విశేష అధికారాలు కలవారు. అతని మాటే శాసనం, అతడే సర్వసేనాధిపతి. ప్రజలు కుతుబ్‌షాహీలను దైవాంశ సంభూతులుగా భావించేవారు. ప్రధానమంత్రిని వీరు పీష్వాగా పిలిచేవారు. సుల్తాన్ తరువాత శక్తివంతమైన మంత్రి పీష్వా/ దివాన్.

ఆర్థికశాఖ మంత్రిని మీర్‌జుమ్లా అని పిలిచేవారు. కుతుబ్‌షాహీల కాలంలో కేంద్ర పరిపాలనా వ్యవస్థలో పీష్వా తరవాత ముఖ్యమైన హెూదా, అధికారం మీర్ జుమ్లాదే. ఇతడు రాజ్య ఆర్థిక వ్యవహారాలను పరిశీలించేవాడు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో సైన్య వ్యవహారాలను చూసే మంత్రిని 'ఐయిన్ – ఉల్ – ముల్క్' అనేవారు. సేనల నియమాకం, శిక్షణ, యుద్ధ వ్యూహాల రచన, దుర్గాధిపతుల నియమాకం ఇతని పని.

సామ్రాజ్యంలోని ప్రజల్లో నీతి, నియమాలనూ, సుల్తాన్ పట్ల భక్తిని, గౌరవాన్ని, శాసనాలపట్ల గౌరవాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించేవాడిని నజీర్ అని అంటారు.

రాజ్య ఆదాయ, వ్యయాలన్నింటినీ తనిఖీచేసే మంత్రిని ముజుందార్ అని పిలుస్తారు. ఇతడు కార్యాలయం ఉద్యోగులు ప్రతి శాఖ జమా, ఖర్చులను లెక్కించేవారు. హిందువులనే ఈ పదవిలో నియమించారు.

కార్యాలయానికి 'దీవానె– ఇన్షా'గా వ్యవహరించేవారు దబీర్. సుల్తాన్ తరపున తరఫ్‌దార్లకు, ఇతర శాఖలకు ఫర్మానాలను పంపడం, అనువాదం చేయించడం ఇతని విధి.

పోలీస్‌శాఖకు పెద్దగా వ్యవహరించేవాడిని కొత్వాల్ అని పిలుస్తారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ ఇతని విధి.

కేంద్రస్థాయి మంత్రుల్లో సర్‌ఖేల్ ఒకడు. సర్‌ఖేల్ అంటే గ్రూపు నాయకుడు. ఇతడు రాజధానిలో రెవిన్యూ అధికారి

ప్రభుత్వ భాండాగారాలను, గుర్రాలు, ఏనుగు శాలలను నిర్వహించే వ్యక్తిని హవాల్‌దార్ అని పిలిచేవారు.

## 1.20 సమాజం

సమాజ ప్రగతి, తమజ్ఞానాన్ని ముందు తరాల కందించటంలో ఉంది. హిందువులకు ముసల్మానులలో పరిచయం ఏర్పడింది. ఒకరి ఆచార వ్యవహారాలు మరొకరికి కొత్తవి. ఒక సమాజంలో బతకవలసివచ్చినప్పుడు, క్రమపరిణతి పెరిగినప్పుడు ఒకరిపట్ల ఒకరికి గౌరవాభిమానాలు మిత్రత్వం పెరగటం సహజం.

కుతుబ్‌షాహీల కాలంలో కూడా తెలంగాణాలోని జనాభాలో ఎక్కువ మంది హిందువులే. పాలకులు మాత్రం ముస్లింలు, షియాలు. సమకాలీన చరిత్రకారులు, రచయితలు, విదేశీ బాటసారులు ఆనాటి సమాజ స్థితిగతులను, ప్రజల మత విశ్వాసాలను తమ రచనల్లో వర్ణించారు. హిందు– ముస్లిం సఖ్యతకు కుతుబ్‌షాహీలు కృషిచేశారు. స్థానిక ప్రజల సామాజిక వ్యవస్థను, మత ఆచారాలను వారు గౌరవించారు. ఈ అంశమే వారి విజయానికి, ఖ్యాతికి కారణమైందని పండితుల అభిప్రాయం.

ఆనాటి పురోహితుడెలా ఉండేవాడో సురవరం ప్రతాపరెడ్డి తన ఆంధ్రుల సాంఘికచరిత్రలో ఇలా వివరించాడు. "భుజముపై మూడుతరాల నుండి భద్రముగా వస్తూ వచ్చిన ధావళి (మడిపంచె) మరియు అసిమిసంచి, ముతక నీర్కావి ధోవతి, తలచుట్టుకున్న చింపుల బైరవాసము (వస్త్రము), చెమటచే గరగెడు సేనబొట్టు, మారేడు బుర్రలో మంత్రాక్షతలును, ఒకచేత పంచాంగము, పొడుపు వ్రేల (చూపుడువ్రేల) వెండియుంగరము, మెడలో మురికిజందెములు కలిగి, హరేకృష్ణ, హరేరామా అంటూ వెళ్ళినాడు" బ్రాహ్మణ స్త్రీ పసుపుబొట్టు పెట్టుకుని, కాసెకట్టి చీరె ధరించేది.

సంఘంలో శూద్రుల స్థితి దీనంగా ఉండేది. వీరు గ్రామాల్లో వ్యవస్యాయం చేసేవారు.

గ్రామాల్లో రెడ్డి, కరణం, వైశ్య మొదలైనవారికి సేవలు, కూలీ చేసేవారు. నగరాల్లో ప్రభువులకు, ఉన్నతాధికారులకు నౌకర్లుగా పనిచేసేవారు. సైన్యంలో వీరే ఎక్కువగా ఉండేవారు.

ఆనాటి సమాజంలో హిందువుల్లో, ముస్లింల్లోనూ మూఢ విశ్వాసాలు అనేకం ఉండేవి. జాతకాలు చెప్పించుకొనేవారు. స్త్రీలు, వృద్ధులు తిరునాళ్ళు, ఉత్సవాలకు హాజరయ్యేవారు.

కుతుబ్‌షాహీ సుల్తానులు స్థానిక ప్రజల సామాజిక, మత విశ్వాసాల్లో, ఆచారాల్లో జోక్యం చేసుకోలేదు.

## 1.21 మతం

కుతుబ్‌షాహీలు ఎంత మతసహనం పాటించినా, హిందూమత పోషణకు పాటుపడినా వారి ప్రథమ్యం మాత్రం ఇస్లామే. వినుకొండ, కంబం, శ్రీకాకుళం, హైదరాబాదు, మెదకు, ఆపైన నెల్లూరు జిల్లాలోని రెండు గ్రామాలలోను మసీదులు కట్టించారు. భూములు, ఇళ్ళపై వచ్చే ఆదాయం దుకాణాల కిరాయి వీటి నిర్వహణ కోసం ఖర్చుపెట్టేవారు. నేక్‌నామ్‌ఖాన్ సమాధికి అనుబంధంగా నిర్మించిన భిక్షాగృహ నిర్వహణ, దీపాలంకరణ, కురాన్ పఠనానికి హస్నాబాదు అనే గ్రామ ఆదాయాన్ని అబుల్ హసన్ కేటాయించాడు. కర్ణాటక బలగా సేనాని మాలిక్ మిష్క్ అలాంటి గౌరవాన్నే చూపాడు.

ఆనాటి కాలంలో ఎంతో ప్రాచుర్యం పొందిన సూఫీ ఉద్యమం భిన్న మతానుయాయుల మధ్య అనుసంధానంగా పనిచేసింది. అసమానతలను, వివక్షలను తొలగించాన్నది సూఫీ ఆదర్శం. సూఫీ మతదృష్టిలో అందరూ సమానులే. ధనికులు – పేదలు, హిందువులు – ముస్లింలు, స్వేచ్ఛాకై పాటుపడడం, అణగారిన వర్గాల ఉద్ధరణ దాని ఆదర్శం.

"భారత దేశాన్ని పాలించిన అన్ని మహమ్మదీయ వంశాలలోనే, గోల్కొండ కుతుబ్‌షాహీలు అధిక జ్ఞాన సంపన్నులు. నిజమే దండయాత్రల సందర్భంలో శత్రుభూభాగంలోని హిందూదేవాలయాలను గొల్లగొట్టారు. ధ్వంసం చేశారు. అయితే వారి రాజ్యంలో మాత్రం మరే మహమ్మదీయ రాజ్యాలలోను ఎరగనంతటి మతపర స్వేచ్ఛను హిందువులు అనుభవించారు" అని నేలటూరి వెంకటరమణయ్య రాశారు.

## 1.22 విద్య – వైద్యం

హిందూ సంస్కృతి, విద్యకు ఆలవాలమయిన దేవాలయాలు, మఠాలు, అగ్రహారాలు మొదటి బహమనీరాజులు, తరువాత కుతుబ్‌షాహీల కాలంలో ఆగ్రహానికి, నిర్లక్ష్యానికి గురయ్యాయి. క్రీ.శ. 1565లో జరిగిన రక్కసి – తంగడి యుద్ధం హిందూ సంస్థలు గ్రహణం పట్టిపోవటానికి కారణమైంది. ఆలయాల పతనంలో పాటు ఆ ఆలయాలకు అనుబంధంగా పనిచేసిన మఠాలు కూడా అదే పరిస్థితికి గురయ్యాయి. ఇలా హిందూ విద్య జరిపే సంస్థలు మూతపడడంతో హిందూ విద్యావ్యాప్తి కుంటుపడింది.

భారతదేశంలో ముస్లిం విద్యకు పునాది వేసినవాడు ముహమ్మద్ ఘోరీ (క్రీ.శ.1191–92). ముస్లిం విద్యావిధానం ప్రాథమికంగా అరేబియా – పర్షియా ఇస్లాం నుండి ప్రభవించింది. అరేబియాలో తండ్రి ఇస్లాం బోధ చేసేవాడు. ఏ మధ్యయుగ ప్రభుత్వము విద్యాశాఖనొకటి ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యలేదు. కొంతమంది పాలకులు విద్యావ్యాప్తి పట్ల ఎంతో ఉత్సుకత చూపారు. వారు విద్యాలయాలు, గ్రంథాలయాలు స్థాపించారు. సాహితీకేంద్రాల నేర్పాటుచేశారు. ఇల్త్‌మష్ (క్రీ.శ.1211–36) ఢిల్లీలో ఓ మదర్సా స్థాపించాడు. సుల్తానా రజియా బేగం క్రీ.శ. (1236–40) ముజ్జా కళాశాల ఏర్పాటు చేసింది. విద్యాలయాలు ఏర్పాటుతో చరిత్ర రచనకు ఎంతో ప్రోత్సాహం లభించింది. మొగలులు విద్యకెంతో ప్రాధాన్యమిచ్చారు. ప్రతి మసీదుకు అనుబంధంగా ఒక మక్తబ్‌ను ఏర్పాటు చేశారు.

## 1.23 ఆర్థిక వ్యవస్థ

మధ్యయుగంలోని అన్ని రాజ్యాల్లో మాదిరిగానే, కుతుబ్‌షాహీల గోల్కొండ రాజ్యంలో కూడా వ్యవసాయం ప్రధాన జీవనాధారం, సర్కారు ఖజానాకు భూమిశిస్తు ముఖ్య వనరు. తెలంగాణా కేంద్రంగా తెలుగు వారిని సమారు 2 శతాబ్దాలపాటు పరిపాలించిన కుతుబ్‌షాహీలు అనేక విధాలుగా వ్యవసాయాభివృద్ధికి కృషిచేశారు. కాకతీయుల తరవాత తెలంగాణా ప్రాంతంలో వీరి ప్రోత్సహంతో వ్యవసాయదారులు సుఖశాంతులతో జీవించారు. సమకాలీన రచనల్లో, విదేశీ రచనలలో గోల్కొండ రాజ్య సిరిసంపదలను గూర్చిన వివరణలు కలవు. ముస్లిం భూమి రికార్డుల్లో భూమిసాగు చేసే వ్యక్తిని రయ్యత్ అని పేర్కొంటారు. రయ్యత్ నుంచే రైతు అనే పదం ఏర్పడిందని కొందరి అభిప్రాయం. ఏ ముస్లిం పాలకులు కూడా రైతు సంపూర్ణ హక్కును భూమిపై గుర్తించలేదు. ఒక మాలిక్ అంబర్ మాత్రమే తన రాజ్యంలో 'మిరాశీ' హక్కును గుర్తించాడు.

ముస్లింలలో రెండు రకాల వర్గాలున్నాయి. ఒక వర్గం వ్యాపారులు. వీరు దేశ, విదేశ వ్యాపారాలను నిర్వహించేవారు. వారు వడ్డీవ్యాపారం కూడా నిర్వహించేవారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ, జీతాలు పొందుతుండేవారు. వారి జీవితం బాగానే గడిచేది కానీ ఆదాయవనరు మాత్రం తక్కువే. వీరికి రెండు రకాలైన భూములు ఉండేవి. ఒకదాన్ని 'మదర్ – మాష్' (ఆర్థిక సాయం) అనేవారు. మరొకటి సైనిక సేవకుగాను లభించేది. రెండోరకంగా లభించిన జాగీరులు వీరికి పెద్ద ఆదాయ వనరులు. చట్టం కోరిన విధంగా ఈ జాగీరు పొందిన వ్యక్తి షరతులను పూర్తిచేసేవాడు కాదు. అందువల్ల వాళ్ళకు ఎంతో ధనం మిగిలేది. రాజాజీవితాలను గడిపేవాడు. మధ్య తరగతి వాళ్ళల్లోను ముస్లింలు, హిందువులు ఉన్నారు.

హిందువుల జనాభాలో మూడు రకాలవారు ఉండేవారు. ప్రభుత్వోద్యోగులు, రైతులు, వ్యాపారులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో వారి సంఖ్య పరిమితమే అయినా స్థానిక, గ్రామిణ పరిపాలనలో

హిందువులదే అధిక్యం. జిల్లా ప్రతినిధులుగా, 'ముస్తజిర్' (కాంట్రాక్టర్లు)గా వారే పనిచేసేవారు. జిల్లాలను పాడుకున్నాక, సుల్తానుకు నిర్ధారిత మొత్తం చెల్లించి మిగతాది తామనుభవించేవారు. వీరి శిస్తు వసూలు కింద ఉన్న గ్రామాలపై ఎన్నో అధికారాలు ఉండేవి. వ్యాపారం, గనులలోనూ వీరిదే ప్రాబల్యం. ఇంక చివరి తరగతిలో ఉన్న రైతులు, రైతుకూలీలు. మిగతా కార్మికవర్గం బతుకింత బాగా ఉన్నదని చెప్పలేం. అబుల్‌హసన్ కాలం వరకు 'ముస్తజిర్' వ్యవస్థ అమలులో ఉండడంతో ఈ వర్గపు జనాలు ఎంతో బాధలుపడ్డారు. రైతులయితే రాజప్రతినిధులు, ముస్తజిర్‌ల దబాయింపు, డబ్బు గుంజుకోటాలు భరించలేక తమ డబ్బును దాచుకునేవారు. తమ దొడ్లలో గొయ్యితవ్వి పాతిపెట్టుకునేవారు.

## 1.24 సైనిక పాలన

బహమనీ రాజ్య శిథిలాలపై దక్కన్‌లో గోల్కొండ కేంద్రంగా అవతరించిన కుతుబ్‌షాహీలు బహమనీల సైనిక వ్యవస్థనే కొద్దిపాటి మార్పులతో ఆచరించారు. వీరు భారీ సైన్యాలను పోషించారనీ సమకాలీన చరిత్రకారులు, విదేశీ బాటసారులు పేర్కొన్నారు. సుల్తాన్ ప్రత్యక్ష ఆధీనంలో సిద్ధ సైన్యం రాజధానిలో ఉండేది. రాష్ట్రాల్లో ప్రత్యేక సైనిక దళాలు ఉండేది. సమకాలీన దక్కన్ సుల్తానులతో విజయనగర రాజులతో, మొఘల్ చక్రవర్తుల సేనలతో పోరాడి అనేక విజయాలు సాధించిన కుతుబ్‌షాహీ సేనల శక్తి అపారమైనదే. సమర్థులైన సేనాధిపతులు గోల్కొండ రాజ్య సైన్యాన్ని తీర్చిదిద్దారు. తరఫ్‌దార్ల పోషణలో ఉన్న సేనల కోసం సుల్తాన్ జాగీర్లు ఇచ్చాడు. సుల్తాన్ కులీ రాజ్యస్థాపన తొలి రోజుల్లోనే రాజ్య పటిష్ఠతకు బలోపేతమైన, సువిశాల సైన్యం రూపొందించాడు. యుద్ధకాలంలో సైన్యాధ్యక్షుడు లేదా సిఫ:సలార్ లేదా సర్‌లష్కర్ సేనలను నడిపించేవాడు.

కుతుబ్‌షాహీల సేనలో హిందూ – ముస్లిం, ఇరానీలు ఉన్నారు. సైనికశాఖకు అధిపతిని 'ఐయిన్ ఉల్ ముల్క్' అనేవారు. కుతుబ్‌షాహీల ఆదాయంలో ఎక్కువ భాగం సైన్యాల పోషణకు, సైనికుల జీతభత్యాలకే సరిపోయింది. అబుల్‌హసన్ కాలంలో సైనికుల జీతభత్యాలకు ఏడాదికి 8 లక్షల, 84 వేల, 4 వందల డెబ్బైఏడు హొూన్నులు ఖర్చు అయ్యేది. ఫ్రెంచి బాటసారి అయిన థీవ్‌నాట్ సైనికుల జీతాల వివరాలను కింది విధంగా పేర్కొన్నాడు. మహమ్మదీయ సైనికుని నెల జీతం పది హొూన్నులు. నిర్దిష్టమైన యూనిఫాం, తలపాగాలు, కవచం, శిరాస్త్రాణం, అంగీలు ధరించేవారు. కోటల్లో సైనికులు ఉండేవారు.

## 1.25 న్యాయ పాలన

కుతుబ్‌షాహీ సుల్తానులు న్యాయ నిర్వహణలో స్థానిక హిందూ ధర్మ సూత్రాలను, న్యాయకోవిదుల (హిందు పండితుల) సలహాలు, సూచనలు తీసుకుని న్యాయపాలన చేశారు. గ్రామస్థాయి నుంచి సివిల్, క్రిమినల్ వివాదాల పరిష్కారానికి ఏర్పాట్లు చేశారు. ముస్లిం మత

పెద్దలు ఖాజీలు, మౌల్వీలు, పండితులు కూడా న్యాయ నిర్వహణలో కీలకపాత్ర నిర్వహించారు. న్యాయస్థానాలను ఏర్పాటు చేశారు. వారానికి ఒకసారి సుల్తాన్ ప్రత్యేకంగా నిర్మించిన ఈ న్యాయస్థానాల్లో సమావేశమై వివిధ రకాల కేసులు విని, విచారించి తీర్పు చెప్పేవారని ఫ్రెంచి బాటసారి టావెర్నియర్ పేర్కొన్నాడు. బసాతిన్ – సలాతిన్ గ్రంథంలో మీర్జా ఇబ్రహీంజుబేరి న్యాయ నిర్వహణలో సుల్తాన్ పాటించాల్సిన నియమాలను గోల్కొండ సుల్తానులు ఆచరించారు. విదేశీ వర్తకుల సరుకుల రక్షణకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. థీవ్‌నాట్ అనే ఫ్రెంచి బాటసారి అబ్దుల్లాకుతుబ్‌షా ఎంతో న్యాయవంతుడనీ, న్యాయాధికారులు, రాష్ట్రాల పాలకులు ఎవరివద్ద అయినా బలవంతంగా, అన్యాయంగా ధనాన్ని తీసుకొంటే దాన్ని తిరిగి ఇప్పించాడని పేర్కొన్నాడు.

## 1.26 వాస్తు – కట్టడాలు

కుతుబ్‌షాహీ సుల్తానులు గొప్ప వాస్తు కళాభిమానులు. వీరు సమకాలీన మొఘల్ చక్రవర్తుల లాగా తమ రాజ్యంలోని వివిధ ప్రాంతాల్లో అద్భుతమైన నిర్మాణాలు చేశారు. వీటిలో నగరాలు, సమాధులు, రాజప్రసాదాలు, కోటలు, దవాఖానాలు, ఆశుర్‌ఖానాలు, మసీదులు, సరాయిలు, చెరువులు మొదలైనవి ఉండేవి. వీరి నిర్మాణాల్లో ప్రధానమైనవి హైదరాబాద్ నగరం, గోల్కొండ కోట, చార్‌మినార్, మక్కామసీద్, టోలీ మసీద్, తారమతీ బారాదరీ, పురానాపూల్, హుస్సేన్‌సాగర్, సమాధులు.

### 1.26.1 హైదరాబాద్‌నగరం

గోల్కొండ సుల్తానుల్లో మహమ్మద్ కులీ కుతుబ్‌షా అతని మానసపుత్రిక హైదరాబాద్ నగరాన్ని క్రీ.శ. 1590–91లో నిర్మించడం ఆరంభించాడు. ఈ సుందర నగర నిర్మాణంలో సుల్తాన్‌కు అన్ని విధాల సహకరించిన మహావ్యక్తి మీర్ మొమీన్ మహమ్మద్ అస్ట్రాబాదీ. ఇతడు క్రీ.శ. 1581లో ఇరాన్ నుంచి దక్కన్ వలస వచ్చాడు. మంచి రచయిత, పాలనావేత్త, ఆధ్యాత్మికవేత్త, సూఫీ సిద్ధాంతాలను జీర్ణించుకొన్న మేధావి. తన తెలివితేటలతో కొత్త నగరం మూసీనదికి దక్షిణాన నిర్మించాలన్న ఆలోచన వచ్చింది. ఇప్పటికి నిలిచి ఉన్న కొన్ని ప్రముఖ భవంతులు అతడి ఆలోచనాజనితాలే. ఇరాన్‌లోని ఇస్ఫాహన్ నగరం అతని నమూనా. కొత్త నగరాన్ని 'సఫాహున్ – ఏ – నవీ' గా ప్రణాళికా రచన చేశాడు.

హైదరాబాద్ నగరం ఇరాన్ పట్టణం నమూనాలో కట్టాలనీ ప్రణాళిక చేశాడు. దీనికి సుల్తాన్ సమ్మతించగా దాని నిర్మాణానికి ప్రపంచం నలుమూలల నుండి వాస్తు నిర్మాణంలో దిట్టలైన మేస్త్రీలను ఆహ్వానించాడు. అద్భుతంగా కట్టాడు. నేడు ఈ నేల భూమిపై ఇదొక స్వర్గసీమ అని ప్రశంసలు అందుకుంది.

### 1.26.2 గోల్కొండ కోట

మధ్యయుగంలో వరంగల్ కేంద్రంగా పరిపాలించిన కాకతీయుల కాలంలోనే గోల్కొండ కోట నిర్మానం జరిగిందని చరిత్రకారుల అభిప్రాయం. కుతుబ్‌షాహీ సుల్తానుల సార్వభౌమాధికారానికీ, రాజసానికీ ఈ కోటలో వారు కట్టించారు. ఇందులో రాజప్రసాదాలు, భవనాలు, మసీదులు నిలువెత్తు అద్దం పడుతున్నాయి. దీన్నే వారు ముహమ్మద్ నగరం అని పిలిచేవారు.

### 1.26.3 చార్‌మినార్

నాలుగు మినార్ల కట్టడం కనుక దీన్ని చార్మినార్ అన్నారు. ఇందులో 60 చదరం, నాలుగు ఆర్చీలు 36 వైశాల్యం కలిగి, పీఠపు మట్టం నుండి 60లో ఎత్తు ఉంటుంది. ప్రతి మినారుకు నాలుగంతస్తులున్నాయి. భవంతి కప్పునుండి 80 ఎత్తులో పీఠం ఉంటుంది. దీనిని గోల్కొండ రాజ్యంలో మశూచి వ్యాధి వ్యాపించినప్పుడు దానిని రూపుమాపడానికి గుర్తుగా నిర్మించారని చరిత్ర చెబుతుంది.

### 1.26.4 మక్కామసీద్

గోల్కొండ కుతుబ్‌షాహీలు హైదరాబాద్ నగరంలో నిర్మించిన అద్భుత భారీ కట్టడాల్లో చార్మినార్‌కు అతి దగ్గరలో ముస్లింల ప్రార్థన కోసం నిర్మించిన మసీదే మక్కామసీద్.

### 1.26.5. పురానాపూల్

హైదరాబాద్ నగర నిర్మాణానికి ముందే ఇబ్రహీం– కులీ– కుతుబ్‌షా కాలంలో మూసీనదిపై వంతెన నిర్మాణం జరిగింది. ఇది పటిష్టమైన కట్టడం. దీని పొడవు ఆరువందల గజాలు, 35 అడుగుల వెడల్పు. నదీ తీరం నుంచి 54 అడుగుల ఎత్తున నిర్మించబడింది. దీనికి 22 కమానులు (అర్చ్‌లు) స్తంభాలుగా నిలబడి ఉన్నాయి. ప్రసిద్ధ ఫ్రెంచి నగలవ్యాపారి టావెర్నియర్ క్రీ.శ. 1676లో హైదరాబాద్‌ను సందర్శించినప్పుడు ఈ బ్రిడ్జి చూసి దీన్ని "ప్రేమ వంతెన" (బ్రిడ్జ్ ఆఫ్ లవ్)గా వర్ణించాడు. అతడు పురానాపూల్‌ను పారిస్‌లోని Pont Neuf అందంతో పోల్చాడు.

### 1.26.6. హుస్సేన్‌సాగర్

గోల్కొండ రాజ్యాన్ని ఇబ్రహీం కులీ కుతుబ్‌షా అల్లుడైన హుస్సేన్ –షా –వలీ క్రీ.శ. 1562లో నిర్మించాడు. ఈ నిర్మాణమే నేటి ట్యాంక్‌బండ్, హైదరాబాద్– సికింద్రాబాద్‌లను కలిపే వారధి. దీని పొడవు 1 1/2 మైళ్ళు. విస్తీర్ణం 8 చదరపు మైళ్ళు. హుస్సేన్‌సాగర్‌లోకి నీరు 'బలక్‌పూర్ నది' నుంచి వచ్చి చేరేవి.

### 1.26.7. సమాధులు

గోల్కొండ సుల్తానులు నిర్మించిన సమాధులు గొప్ప వాస్తు కట్టడాలుగా పేరుపొందాయి. ఇవి గోల్కొండ కోటకు ఒక మీటరు దూరానా బంజారా దర్వాజ వద్ద నిర్మించబడ్డాయి. వీటితో సుల్తాన్ కులీ కుతుబ్‌షా సమాధి, జంషీద్ సమాధిలున్నాయి. ఇబ్రహీం కులీ కుతుబ్‌షా సమాధి భారీ

నిర్మాణంలో ఉంది. ఇవి అద్భుతమైన వాస్తు నిర్మాణాలు. ఈ సమాధులు గొప్ప చారిత్రక వారసత్వ సంపదగా మిగిలాయి. నేటికీ ప్రతిరోజు అనేక మంది పర్యాటకులు ఈ సమాధుల అందచందాలను, వాస్తు నిర్మాణ వైభవాన్ని చూసి ముగ్ధులవుతున్నారు. ఫ్రెంచి బాటసారి టావెర్నియర్ ఈసమాధులను సందర్శించినప్పుడు, ఈ సమాధుల వద్ద ప్రతిరోజు సాయంకాలం నాలుగు గంటల సమయంలో పేదలకు అన్నదానం నిర్వహించబడేదని పేర్కొన్నారు.

## 1.27 సాహిత్య వికాసము

కుతుబ్‌షాహీ వంశస్థుల ఉదారభావాలు, పరమత సహనం, భాష, సాహిత్యరంగాల్లో కూడా వీరిసేవ ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. పారశీక లేదా పర్షియన్ లేదా పార్సీ భాష అధికార భాషగా కొనసాగినా కుతుబ్‌షాహీలు తెలుగు, ఉర్దూ భాషలను అభిమానించి ఈ భాషల్లో సాహిత్యాన్ని పోషించారు.

## 1.28 పర్షియన్ సాహిత్యం

కుతుబ్‌షాహీల అధికార భాషగా పర్షియన్ భాష ఆదరించబడింది. ఈ కాలం నాటి పర్షియన్ భాషలోకి ప్రముఖ రచనలను ఈ క్రింద ఇవ్వడమైనది.

1. మహమ్మద్ కులీ కుతుబ్‌షా స్వయంగా పర్షియన్ భాషలో గొప్ప పండితుడు. జిల్లుల్లా అనే కలం పేరుతో అనేక రచనలు చేసాడు. ఇతని పీష్వా మీర్ మొమిన్ అస్త్రాబాదీ తూనికలు, కొలతల పైన రిసాలమిక్టరియా మరియు మహమ్మద్ ప్రవక్త సాంప్రదాయాలపైన కితాబ్–ఎ–రజత్ అనే గ్రంథాలను రచించాడు.

2. హకీం తకీఉద్దీన్ రాసిన 'మిజనతుల్ తబాయ్ కుతుబ్‌షాహీ' మరియు మీర్ మోమిన్ యాజ్ఞ రాసిన 'ఇల్తియానత్ కుతుబ్షాహీ' అనే వైద్య గ్రంథాలు చాలా సుప్రసిద్ధమైనవి.

3. హుస్సేన్ బిన్ అల్బుర్సీ రచించిన నసబ్నామ కుతుబ్షాహీ మరియు అబ్దుల్లా నిషాపురి రచించిన మాథీర్–ఎ–కుతుబ్షాహీ అనే చారిత్రక గ్రంథాలు కుతుబ్షాహీ చరిత్రను తెలియజేస్తాయి.

4. అబ్దుల్లా కుతుబ్షా కాలంలో ఇబ్నె ఖాతున్ 'జామియే అబ్బాసి' మరియు ఇతని శిష్యుడు అలీ బిన్ బుస్తామి హదయికస్ సలాతీన్ అనే గ్రంథాలు రచించాడు.

## 1.29 అరబ్బీ సాహిత్యం

బీదర్‌లోని గవాన్ మదరసా అరబ్బీ పండితులకు కేంద్రంగా కొనసాగింది. కుతుబ్‌షాహీల కాలంలో మహమ్మద్ ఆలీ కర్బలాయ్ అనే అరబ్బీ పండితుడు హదీయ కుతుబ్‌షాహీ రచించాడు. మజాహరుద్దీన్ అహమ్మద్ అనే ఇంకొక పండితుడు తుఫ్సిర్–ఉల్–ఖురాన్ అనే అరబ్బీ గ్రంథాన్ని రచించాడు.

## 1.30 ఉర్దూ సాహిత్యం

పర్షియన్ మరియు భారతీయ భాషల సమ్మేళనంతో 14వ శతాబ్దంలో దక్కన్లో ఆవిర్భవించిన ఉర్దూను కుతుబ్‌షాహీలు ఎంతగానో ఆదరించారు. వీరి ఆదరణలో దక్కనీ ఉర్దూ ప్రగతి సాధించింది. కుతుబ్‌షాహీ పాలకుల్లో చాలామంది ఉర్దూలో పండితులు కావడం గమనార్హం. ఆ కాలం నాటి ముఖ్యమైన ఉర్దూ కవులను మరియు వారి రచనలను క్లుప్తంగా చర్చించడమైనది.

1. ఇబ్రహీం కుతుబ్షా ఆషురఖానాలో ఉర్దూ కవితా గోష్టిలను నిర్వహించేవాడు. ఇతని ఆస్థానంలోని ఫిరోజ్ అనే ఉర్దూ కవి తెసల్నామాను రచించాడు. ఇంకొక కవి ఇబ్న్ నిషాతి 'పూల్బన్' అనే కావ్యాన్ని రచించాడు.

2. సుల్తాన్ మహమ్మద్ కులీ కుతుబ్షా ఉర్దూ భాషలో గొప్ప పండితుడు. 'మాని' అనే కలం పేరుతో ఉర్దూ కవితలు రచించాడు. ఇతని కవితలు కులీయత్ కులీ అనే పేరుతో సంకలనం చెయ్యబడ్డాయి. 'దివాన్' అనే పేరుతో కూడా ఇతని కవితలు సుప్రసిద్ధం. ఇతని కాలంలో అలీపుర్సి నసబ్నామ అనే గ్రంథాన్ని రచించగా, మీర్జామహమ్మద్ అమీన్ లైలామజ్ను, ఖుస్రూషరీఫ్, మత్మహుల్ అంజార్ మరియు ఫలకులబుర్జ్ అనే ఉర్దూ కావ్యాలు రచించారు.

3. అబ్దుల్లా కుతుబ్‌షా కూడా ఉర్దూలో జిల్లుల్లా అనే కలం పేరుతో గజల్స్ (ఉర్దూ కవితలు) రచించాడు. ఇతని ఆస్థానకవి గవ్వాసి తోతెనామాను ఉర్దూలో రచించాడు. (చింతామణిభట్ సంస్కృతంలో రాసిన శుకసప్తతిని తుగ్లక్ కాలంలో జియానకాబి పర్షియన్ భాషలో 'తోతెనామ' అనే పేరుతో అనువదించాడు. (ఇది ఒక చిలుక రాణి గారికి చెప్పే చిన్నకథల సంకలనము).

4. అబుల్ హసన్ తానీషా గురువైన షారాజు కట్టల్ సుహగన్నామాను రచించాడు. తానీషా ఆస్థానంలోని గులాంఅలీ పద్మావత్ ను ఉర్దూలో అనువదించి, జంగ్నామ అనే కావ్యాన్ని కూడా రచించాడు. (15వ శతాబ్దంలో మాలిక్ మహమ్మద్ జైసీ హిందీలో పద్మావత్ అనే కావ్యాన్ని రచించాడు).

## 1.31 కుతుబ్‌షాహీల పోషణలో తెలుగు భాషా వికాసం

గోల్కొండ కేంద్రంగా తెలుగు ప్రజలను సుమారుగా రెండు శతాబ్దాలపాటు పరిపాలించిన కుతుబ్‌షాహీ సుల్తానులు స్థానిక ప్రజల మాతృభాష తెలుగును ఆదరించారు. వీరిలో కొందరు తెలుగు భాషలో పట్టుసాధించారు. వీరి పోషణలో రాజ్య ఆదరణ పర్షియన్, అరబిక్, ఉర్దూ భాషలకు లభించింది. అనేక తెలుగు కవులను, పండితులను వీరు ఆదరించారు. పరమతస్థులైనప్పటికీ కాకతీయ, విజయనగర రాజుల మాదిరిగా కుతుబ్‌షాహీలు తెలుగు భాషా వికాసానికి కృషిచేశారు. మధ్యయుగ దక్కన్ చరిత్రలో ముస్లిం పాలకులు ఈ రకమైన ఔదార్యాన్ని ప్రదర్శించలేదు. ముఖ్యంగా ఇబ్రహీం– కులీ – కుతుబ్‌షా కాలంలో గోల్కొండ సుల్తాన్ పోషణ అందుకొన్నాడు. ఈ కవి తన రచన 'తపతీ సంవరణోపాఖ్యానాన్ని' సుల్తాన్‌కు అంకితమిచ్చాడు. రుద్రకవి పాండిత్యం వల్ల

ప్రభావితుడైన సుల్తాన్ సేవల వల్ల ప్రభావితులయ్యారు. 'పఠాన్ చెరువు' ప్రాంతానికి అధికారిగా ఉన్న అమీన్‌ఖాన్ పొన్నగంటి తెలగనార్యుణ్ణి ఆదరించారు. కవి తన గ్రంథం 'యయాతి చరిత్ర'ను అమీన్‌ఖాన్‌కు అంకితమిచ్చాడు. అచ్చ తెలుగులో రాసిన మొట్టమొదటి తెలుగు గ్రంథం యయాతి చరిత్ర.

## 1.32 కుతుబ్‌షాహీ కవి రాజులు

ఈ కుతుబ్‌షాహీలు స్వయంగా కవులు కావడం వల్ల ఇతర భాషల కవులను, రచనలను అభిమానించారు. ఆదరించారు. వీరు అనేక కవితలు, గజల్స్, రుబాయిలు వ్రాశారు. దివాన్ అనే కవిత సంపుటి కూడా వెలువరించారు.

### 1.32.1 జంషీద్ కుతుబ్షా

జంషీద్ స్వయంగా కవి. గజళ్ళు, గేయాలు రాసినాడు. వీళ్ళవారసత్వం వల్లనేమో తరువాత వచ్చిన మిగతా కుతుబ్‌షాహీ రాజులు కూడా కవిపండితుల్ని పోషించారు. రచనలు చేశారు. ఇతని కొన్ని గేయాల్ని చూద్దాం..

1. ప్రథమ దర్శనము చేత ప్రేమాంకురమయ్యే నాకు
కవిత చెప్పగ యిట్టి పట్టణముపైన నాకు
కొన్ని ప్రేమమూర్తులీనగరమున గలవు **జంషీద్**
ఇతర పదములు నా జిహ్వ కింకరావు

2. అచ్చరలు ఈ వీట వీధుల తిరుగుచుంద్రు
మనసు తమవైపు లాగి బాధించుచుంద్రు
తను మనంబుల నెట్లు – విడుతు నీ వీటినింక
వచనములు లేవు వర్ణించబోకుమింక

3. ఎంత చక్కని విగ్రహములవి
ఎంత గొప్ప సోయగములవి
ప్రేమ నిండెను **జంషీద్**
హృదయకుహరంబునందు

4. దిక్కుతోచని ప్రేమ దృక్కులు కలిగియుండు
కష్టమును పొంది రక్తపుచుక్కలను రాల్చుమింక

జీవయాత్రను గడుపుచున్నారు మీరు
మిమ్ముచూచెడి దృక్కుల జలములూరు

5. రక్తపాతము లేక
కష్టమనునది లేక
ఇతర శక్తుల నెదిరించి
యుండుడింక

జంషీద్ రాసినవి రుబాయిలు. ఇవి నాలుగు పాదాలతో నడుస్తాయి. ఇందులో 1,2,4 పాదాలలో అంత్యప్రాస నడుస్తుంది. కవినామ ముద్ర ఉంటుంది. ఈ రుబాయిలో జంషీద్ అనే కవినామ ముద్ర కనిపిస్తుంది.

## 1.32.2 మహమ్మద్ కులీకుతుబ్ షా

కులీకుతుబ్‌షా గోల్కొండ రాజు, కవిపోషకుడు. ఈయన స్వయంగా కవి. ఈయన తొలి ఉర్దూ రాజకవి. ఉర్దూ కవిత్వ బాల్యదశలోనే అనేక రంగులు అద్దినవాడు. మల్కిభరాముడని తెలుగుకవులచే పిలిపించుకున్న ఇబ్రహీం కుతుబ్‌షా భగీరథిలకు జన్మించినవాడే మహమ్మద్ కులీకుతుబ్‌షా. పర్షియా నుంచి వచ్చిన 'మీర్జా మహమ్మద్ అమీన్', 'ముల్లా మూమిన్ మిసాక్', 'సుబాజ్ వలి' అనే ఫార్సీ కవుల్ని ఆదరించాడు. సారంగుతమ్మయ్య, కామారెడ్డిలను సన్మానించి 'వజాహి', 'గవాస్సీ' అనే ప్రముఖ ఉర్దూకవులకు ఆశ్రయమిచ్చిన కవిత్వ పిపాసి. తన ప్రేయసి భాగమతి పేరుమీద భాగ్యనగరం నిర్మించిన గొప్ప ప్రేమికుడు. ఇతని ఆస్థానంలో గణేశ పండితుడు కూడా ఉన్నాడు. కాని అతని రచనలు తెలియడం లేదు.

కవి, గ్రంథకర్త, ఫారసీ కవితా సంకలనకర్త అయిన 'అలామ మీర్ మోమిన్' ఇతని కాలంలో పీష్వాపదవిని అలంకరించాడు. ఇతని ఆస్థాన కవి వజాహి 'కుతుబ్ మిస్తరి' అనే పద్య కవిత, సబ్రస్ అనే వచన కవితలు, హాస్యరస ప్రధానమైన కథా సంపుటాలు వెలువరించాడు. మరోక ఆస్థాన కవి అహమద్ 'లైలామజ్నూ' గ్రంథాన్ని రచించాడు.

ఉర్దూ కవులలో ఇతడు ప్రథముడు కాకపోయినా ఒక సంపుటంగా పుస్తక రూపంలో వెలువడడం ఉర్దూలో ఈయనతోనే మొదలైంది. ఇతడు ఫార్సీ, తెలుగులో కూడా కవిత్వం రాశాడంటారు కాని అవి దొరకలేదు. ఇతని కవితలసంకలనాన్ని 'దివాన్' పేరుతో ఇతని అల్లుడు సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా వెలువరించాడు. ఈ 'దివాన్' లక్షకు పైగా పంక్తులు గల బృహత్తర గ్రంథం. డా॥ జురే 1940లో తొలిసారిగా కులీ కవితలన్నింటిని తన వ్యాఖ్యానంతో సంకలనం చేసినాడు.

ఋతువులు, ఫలపుష్పాలు, ఉద్యానవనాలు, ఆచారాలు, పండుగలు, మద్యపానం, శృంగారం, స్వేచ్ఛ, వినోదం, వేడుక, రాజభవనాల సౌందర్యం, ఇతని కవితా వస్తువులు. ఒక్కమాటలో చెప్పాలంటే తన కళ్ళముందు జరిగిన ఘటనలే తన అనుభవాలే ఆయన కవిత్వానికి ముడిపదార్థాలు. పర్షియన్

భారతీయ సంస్కృతుల, మతాల సమ్మేళనం అతని కవిత్వంలో కనబడుతుంది. ఇతని కవితల్లో తెలుగు పదాలు, ఆచార వ్యవహారాలు, హెూళీ, బతుకమ్మ పండుగల ప్రస్తావన ఉన్నది. ఆయన గజల్‌తో పాటు ఉర్దూ కవిత్వంలోని మర్సియా, ఖసీదా, రుబాయి, మస్నవి, రెక్తి, చార్–దార్–బార్ వంటి ప్రక్రియలలో కూడ మంచి నైపుణ్యం ప్రదర్శించాడు. శబ్దాలంకారాల పట్ల ప్రీతి కలిగినవాడు. ఇతనిది ప్రధానంగా నాటి తెలుగు కవిత్వంలాగే ఉర్దూ కవిత్వంలాగే శృంగార కవిత్వం. నాటి భోగలాలసతకు దర్పణం.

అంతవరకూ మతసంబంధంగా ఉండే ఉర్దూ కవిత్వంలో లౌకిక భావన ప్రవేశపెట్టిన కవులలో కులీ మొదటివాడు. ఈయన కవిత ఇది.

### 1.32.3 లౌకిక వాద కవిత్వం

ముస్లిం దారి, కాఫిర్ దారి
ఎరుగను నేనెవ్వరి తీరు
జగతిన ఈ యిరు తెరువులు వీడి
రావలె గద నీ దారికి వీరు

కాఫీరైనాముస్లిందైనా
ఎవరిది ఏమయినా రీతి
అన్ని రీతులలో అందరు వొకటే
రహస్య రాగపు రసగీతి

కాబా ఎరుగను ఆలయమెరుగను
ఎరుగను నేనే మధుశాల
నీ వదనంలో మెరిసే స్వచ్ఛత
కనరాదెచ్చట అదియేల!

వెన్నంటి నీ వెనుకె ఉంటా ప్రియా
అన్యులతొ యిక నాకు లేదే పని
మజ్జిదొ మందిరమొ నాకేమి చింత
పట్టించుకో బోను నే వాటిని

**మర్సియా (స్మృతిగీతం)**

రండి అందరం కలిసిచేద్దాం
ఈ శోకదిన రక్త రోదనం
మన ఇమాములను గుర్తుచేసుకొని
గుండెలు పగిలే స్మృతి నివేదనం

**ఖసీదా (స్తుతిగీతం)**

తాజా కమలాలు, కన్నె మొగ్గలు
ఏతెంచామ్ ఈ 'నవరోజ్' నాడు
మహాప్రవక్తకు ధన్యవాదాలు
కలిసి మనం వున్నందుకు నేడు

**రుబాయి**

అల్లనల్లన వెళ్లి ఆమె చెవిలో
పలుకు పవనమా నా మర్మ వాంఛ గూర్చి
మెల్లమెల్లగ పలుకు కుసుమ పేశల భాష
చెలిమితో గద్దించి అనబోకు స్వరం మార్చి

**రేక్తి**

ఇది గజల్‌కు వ్యతిరేక రూపం, గజల్‌లో పురుషులు స్త్రీలతో మాట్లాడితే 'రేక్తి'లో స్త్రీలు మాత్రమే మాట్లాడతారు.

ఎవరితో గడిపావు గతరేయి సొంతం
నీ రెండు కళ్లలో జాగరణ ఛాయ
దాచజాలపు యెంత దాచాలనున్నా
ఇవిగివిగో చిహ్నాలు సాగదిక మాయ

**చార్ – దార్ – చార్ (చతురస్రం)**

| | | | |
|---|---|---|---|
| లోకంలో | నినుబోలిన | నెలతల | నే చూడలేదు |
| నినుబోలిన | సొగసువరుల | కెచటిదిల | రంగేళీ |
| నెలతల | కెచటిదిలే | రాశిపడిన | నీ రమ్యత |
| నే చూడలేదు | రంగేళీ | నీ రమ్యత | ఎవరిలో |

**స్వీయస్తుతి**

పండితులేం నేర్పగలరు
అక్షరాలు తప్ప
నా యెడదకు తెలుసు
పూర్తి పద్యంలో గొప్ప
మహమ్మద్ షా
ఈ యుగపు కవి పాదుషా

**వర్షఋతువు**

మృగశిర నాహ్వానించారు దేవదూతలు
గగనాన ముత్యాల చినుకులు పొంగిపొరలి వర్షించాయి
పుడమి ముత్యాల తలపాగ, స్ఫటిక వర్ణపు పరికిణీ ధరించింది
ఎక్కడ చూసినా ఎర్ర ముఖమల్ రంగు పురుగులే
హరిత వనంలో మయూరాలు పాడుతున్నాయి
వివిధ వర్ణ శోభితమయిన పక్షులు ఆనందగానం ఆలపిస్తున్నాయి
అడవిలో మీకు కన్పిస్తున్నది ముదురెరుపు పూలు కాదు
మంచులో తడిసిన నూనెలో మండుతున్న కొవ్వొత్తులు
తాజాదనంతో తళుకులీనుతున్న రుతువును చూసి
అందగత్తెలు అందమయిన దుస్తులు ధరించి
హొయలు ఒలికిస్తూ ఠీవిగా నడుస్తున్నారు.

వారి స్తనాలు అమృత జలంలా స్వచ్ఛంగా ఉన్నాయి
ఆ వక్షోజాల మీది నల్లటి చూచుకాలు నిర్మలయిన ఆకాశంలో
రెండు నీలమేఘ శకలాల్లా వున్నాయి
రుతువులోని ఆనందాన్ని అనుభవించడానికి
ఆ సుందరాంగులు మధువు సేవించారు

మల్లెపూల మధ్య మల్‌హార్ రాగాలు ఆలపిస్తూ భ్రమరాలు తిరుగుతున్నాయి
ఆ నల్లని భ్రమరాలు ఆ అమ్మాయిల మల్లెమొగ్గల వంటి
తెల్లటి చుబుకాల మీది (పులిపిరి) పుట్టుమచ్చల్లా ఉన్నాయి
ఆ కాంతలు ఆపాదమస్తకం ధరించిన జిగులుమనే వస్త్రాలు
కాలి అందియల ఘల్లు ఘల్లు శబ్దాలూ
నామనసును దోచుకున్నాయి
నాకు మనశ్శాంతి లేకుండా చేశాయి
నేను ఒడ్డున పడిన చేపలా అల్లాడుతున్నాను

**వసంతోత్సవం**

వసంతమాడుదాము రావోయి ప్రియతమా
నే తారకగా నువు జాబిలిగా..... అని
కాళ్ళావేళ్ళా పడి ప్రియుణ్ణి పిలుచుకొచ్చిందా
ప్రియ సమాగమంతో పులకించిన వసంతమా

యవ్వనపుస్నానపు తొట్టి ప్రేమతో పొంగిపొరలగా
రంగునీటిలో స్నానించే శరీరమా
తడిసిన రవికలో నల్లటి చనుమొనలు
సూర్యబింబం మధ్య బంధిత రాత్రిలా ఉన్నాయి
ప్రవక్త దయతో వసంతమాడగా కుతుబ్‌షా
శోభాయమానమయ్యాయి త్రిలోకాలూ

### 1.32.4 సుల్తాన్ మహ్మద్ కుతుబ్‌షా

ఇతడు కులీకుతుబ్‌షా బిడ్డను పెండ్లి చేసుకొని కుతుబ్‌షాహీ రాజ్యవారసుడైయ్యాడు. తన పూర్వీకులలాగ ఇతడు కూడ కవి పండితులను పోషించాడు. ఇతని ఆస్థాన కవి మీర్మోమెన్. ఇతని ఆస్థానంలో ఇంకా సయ్యద్ మీర్ కుతుబుద్దీన్, సయ్యద్ కమాలుద్దీన్, మాజ్ సదరానీవంటి పండితులుండే వారు. సుల్తాన్ కవితలు ఫారసీ భాషలో "జుల్ అల్లా" పేరుతో వెలువడేవి. 'రుహల్ ఖద్దస్', 'బఫరుల్ ఖలూబ్', 'ఖుదరత్‌నామా'లాంటివి తొమ్మిది రచనలు చేశాడు. కొన్ని కవితలు చూద్దాం

1. దయామయుడా! ప్రతి శరీరములో నీ దయయున్నది
ఓ వైకుంఠవాసా! నీవన్ని జీవులలో ఉన్నావు
నియామకము – నిర్ణయము పోషకము
ఆపద పొందించుట నీలో వేరు కాదు
నియామకపు – నిర్ణయము రెండూ
సమానముగ నీలోనే యున్నవి. ఆజ్ఞతో ఒకే రాచరికములో
ప్రతి ప్రవక్తలో ఋషులలో నీ పరిపాలనము నిండియున్నది

2. ఎల్లెడల దేవతానిర్మితములనదగిన రాజవీధులు గలవు
పైగంబరు తరువాత ఈ ఆలీని చెప్పవచ్చును
భగవాన్ ఈ విపన్నుల గాపుము ధరలో
ముస్తఫా ప్రశంస తదుపరి ఈ పిచ్చిరాజుది వచ్చును
స్వయము భగవానుని నిత్యశూరులతో చేర్చుము

3. మనసులో దారిలేక కరిగిపోయినవి
చుట్టు ప్రేమ, హితులు, ధనము ఉన్నది వీరు నాకు
ధైర్యమిచ్చువారు కారు
నీ దయ లేక నేనిక నిలువలేను నీ దయను నేనెల్లప్పుడు
కోరినాను

4. అన్నింట నా మొర విను భగవాన్ ప్రతిరోజు నాచే మంచి
పనులు చేయించుము
ఎంతో కాలము నుండి నిన్ను వేడుచున్న నా పై నీ దయారసము
వెదజల్లి కాపాడుము
మొహఱ్ఱం రాకడ మనసుకు చింత రాకడ
నా మనసుకిదొక భూకంపతుల్యము
మొహఱ్ఱం నెల నాకు చింతించు కాలము
ఆహారముల అలజడి కది నిలయము
ఓ దీపికా! నన్ను చింత నుండి రక్షించుము
చింతను తొలగించి ఆనందమార్గము చూపించుము
ప్రతి నోట హాహాకార శబ్దము లీ చింతాకాలమున
నా ప్రభుత్వకాలములో చింత అనుమాట మరపింపుము
చింతను పోనీ అలజడి పోనీ ప్రజలందరిని శాంతముగ నుండనీ

ఆదిరాజు వీరభద్రరావుగారు రాసిన ఒక వ్యాసాన్నిబట్టి ప్రసిద్ధ వాగ్గేయకారుడుక్షేత్రయ్య సుల్తాన్ అబ్దుల్లా కులీ కుతుబ్‌షాను కాక ప్రస్తుత సుల్తాన్‌ను దర్శించి 1100 పదాలు పాడినట్టు తెలుస్తుంది (ముంగిలి- నారాయణరెడ్డి, సుంకిరెడ్డి; పుట 255, 290, 324).

## 1.33 చాటువులు

చాటు రచనలు ఒక్కొసారి కావ్యాలను, గ్రంథాలను సైతం మించి ఉంటాయి. ఈ చాటు రచనలలో ఆనాటి సాంఘిక వ్యవస్థ కనబడుతుంది. ఆనాటి సమాజం కనిపిస్తుంది. ప్రజలలో ఎదుర్కుంటున్న సమస్యలు, సంఘటనలు మొదలగునవి తెలుసుకోవచ్చు. పూర్వ కవులు తమ గ్రంథాలలో తమ వంశచరిత్ర, రచనలు మొదలగునవి పేర్కొనేవారు. ఈ చాటు రచనలు మొదటగా ఆంధ్ర కవీశ్వరులు రచించిన చాటుపద్యాము ఎన్నో ఉన్నాయి.

నన్నయకి పూర్వం నుండి చాటుపద్యాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఈ లేఖన పద్ధతి లేనప్పుడు సాహిత్యం మొత్తం మౌఖికంగానే సాగింది. ఆనాటి కవులు ప్రజలకు అర్థమైన రీతిలో చాటుపద్యాలను చెప్పారు. ఈ చాటుపద్యాలు అప్పటికప్పుడు చెప్పడం వలన వీటిని ఎవరు గ్రంథస్తం చెయ్యలేదు. దానివల్ల అవి చాలా వరకు అంతరించాయి.

ఈనాడు లభిస్తున్న చాటువులు సి.పి. బ్రౌన్, శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి (చాటు పద్య మణి మంజరి), దీపాల పిచ్చయ్య శాస్త్రి (చాటుపద్య రత్నాకరం)గార్ల కృషిఫలితమే. వారు ఎన్నో అష్టకష్టాలను ఓర్చి చాటుపద్యాలను సేకరించారు. వాటిని పుస్తకంగా వెలువరించారు. ఆ సంపదను తెలుగు ప్రజలకు అందించారు.

### 1.33.1 చాటుపద్యాలు – నిర్వచనం

చాటువు అనే పదం 'చాటు' అనే సంస్కృత ధాతువు నుండి వచ్చింది. చాటు ధాతువుకు తత్సమ రూపమే చాటువు. చాటువు అనే మాటకు ప్రియమైన మాట, ఇచ్చకపు మాట, స్తుతివాక్యం, ప్రియమైనమాట. దీనికి రాజాది స్తుతి వాక్యం, మిథ్యా ప్రియవాక్యం మొదలైన అర్థవిశేషాలున్నాయి. కవులు ఒకానొక సందర్భంలో ఆశువుగా, చమత్కార జనకంగ, మనో రంజకంగ, ముక్తక రూపంలో చెప్పితే అది ఆనోట ఈనోట పరం పరాగతంగ నిలిచివున్న పద్యం చాటువుగ చెలామణి అవుతున్నది. చాటు పద్యాలలో చమత్కార జనకత్వం ముఖ్యలక్షణం. చాటువు అనే మాటకు ఆచార్య సి. నారాయణరెడ్డిగారు "చాటువు అంటే ప్రియమైన మాట. ఇది అచ్చమైన సంస్కృత శబ్దం. మనవాళ్ళలో కొందరు ఈ శబ్దాన్ని చదర, చాప అన్న ధోరణిలో ముచ్చటగా ఉచ్చరిస్తుంటారు. ఈ శబ్దం తెలుగు భాషలో ఎంత బాగా జీర్ణమై పోయిందో దీనిని బట్టి తెలుస్తుంది. చాటుపద్యమంటే కవి సరదాగా చెప్పిన పద్యమన్నమాట. ఒక భోగిచేత సత్కరింపబడినప్పుడో, ఒక లోభిచేత సత్కరింపబడినప్పుడో, అందమైన దృశ్యం కనబడినప్పుడో, డెందం గాయపడినప్పుడో, అనిష్టం తొంగి చూసినప్పుడో, హాస్యంలాస్యం చేసినప్పుడో అనేక సందర్భాల్లో చిత్రమైన చిత్తవృత్తుల్లో ఛందోరూపంలో జుమ్మని చిమ్ముకొని వచ్చే కవితారూపాలే చాటు పద్యాలు.

దీనిని బట్టి చాటువులు ప్రణాళికాబద్ధమైన రచన కాదని, సందర్భానుగుణంగా కవి హృదయం గాయపడినప్పుడో, సత్కారించబడినప్పుడో, ఆనందం పొంగినప్పుడో మనసు నుండి వెలువడే భావాల తరంగాలను అక్షరరూపంగా మలిచినప్పుడు అది చాటువు అవుతుంది.

చాటువులు గత చరిత్రకు ప్రతిబింబాలు కొంత అతిశయోక్తి ఉన్నా, కొన్ని చారిత్రక విషయాలను వీటి ఆధారంగ తెలుసుకోవచ్చు. సాంఘిక చరిత్ర, సమాజ స్థితిగతులను ఊహించడానికి ఈ చాటువులు తోడ్పడుతాయి. చాటువుల వలన నాటి మనుషుల ప్రవర్తనలు, కవుల తత్వాలు, రాజుల మనస్తత్వాలు తెలుస్తాయి. చరిత్రలో కాలనిర్ణయానికి చాటువులు దోహదపడతాయి. ఉదాహరణకు వేములవాడ భీమకవి నన్నయ, నన్నెచోదుని కంటే ముందరి వాడే అనడానికి శ్రీనాథుని "వచియించు వేముల వాడ భీమన భంగి, ఉద్దండలీల నొక్కొక్క మాటు" అనే చాటుపద్యాన్ని చూస్తే తెలుస్తుంది. రచనల, రచయితల ఉనికిని తెలుసుకొనుటకు చాటువులే ముఖ్య ఆధారం.

ఈ కాలంలో ప్రజల కాలక్షేపానికి సినిమాలు, టి.వీ.లు, రేడియోలుమరింకా పలురకాలైన ఆధునిక సాధనాలున్నవి. పూర్వం ఇవేవీలేని కాలంలో నాగరకులు సాయంవేళల్లో, ఉద్యానవన వాటికల్లోనో, సంపన్న గృహస్థుల ఇండ్లలోనో చేరి మధుమైరేయాదులను సేవిస్తూ సంగీత సాహిత్యగోష్ఠితో కాలక్షేపం చేసేవారు. అక్కడ ప్రహేళికా, మాత్రాచ్యుతక, బిందుచ్యుతక సమస్యా పూరణకాలనే కావ్య వినోదాలు జరిగేవి. రాజసభల్లో కావ్యగోష్ఠులు జనరంజకంగ ఉండేవి. భోజరాజు సభలో దండి కాళిదాసాది కవీశ్వరులు పోటీలతో ఆశు, చిత్రకవితలల్లి ఆ ప్రభువతంసుని మెప్పించి

అక్షర లక్షలు, అగ్రహారాలు అందుకున్నట్లు చరిత్ర చెప్పుతుంది. ఇలా రాజసన్మానితులు, రాజపూజితులు అయిన కవి పండితులు దేశంలో సుప్రసిద్ధులు కావడమన్నది మన దేశంలో అనాదిగ చాటువులు వెలువడుతు వచ్చాయి.

1. చాటువుల్లో వినటానికి, చదవటానికి ఇంపు పుట్టించే చిత్ర విచిత్రాలు, సరసాలు, వివిధ వర్ణనలు అనేకం ఉన్నాయి. విజ్ఞాన దాయకాలు, నీతి ధైర్యోత్సాహ సంధాయకాలు, భక్తి జ్ఞాన వైరాగ్య బోధకాలు అయిన బాటువులే కాక, వ్యక్తుల పరస్పర స్పర్ధలు, ఈర్ష్యాసూయలు, నిందా శాపాలతో కూడిన చాటువులు ఎన్నో ఉన్నాయి. మచ్చుకు సంస్కృత చాటువులు మూడింటిని ఉదాహరిస్తాను. చమత్కారంగా చెప్పడం చాటువు ప్రధానగుణం.

సంసారంలో మామగారి గృహం తప్ప తక్కినదంతా అసారమట అందుచేతనే హరిహరులు మామగారి ఇండ్లలోనే కాపురం పెట్టారు.

అసారే ఖలు సంసారే
సారం శ్వశుర మందిరమ్
హిమాలయే హరశ్శేతే
హరిశ్శేత మహొూదధౌ.

హాస్యం చాటువుకు జీవం. మహాప్రాణాక్షరాల ఉచ్చారణలో తడబడేవాళ్లను ఉద్దేశించి, పరిహసిస్తూ చెప్పిన చాటువు.

## 1.33.2 వర్గీకరణ

తెలుగులో లభిస్తున్న వేలాది చాటువులు వివిధ విషయ ప్రధానాలు. వీటిలో స్తుతి, నిందా రూపంలోనివి మాత్రమే కాకుండా రాజుల చరిత్రలు, మంత్రుల తంత్రాలు, కవుల వివాదాలు, శృంగార ఘట్టాలు, హాస్య ప్రసంగాలు, ఊళ్ళునాళ్ళు, చలి, పొగాకు, నస్యం, నల్లి మొదలైన సామాన్య విషయాలను పురస్కరించుకొని చెప్పిన చాటువులు చాలా ఉన్నాయి. వీటి వింగడింపు కొంత కష్టమైనదే. అయినప్పటికీ తెలుగు చాటువులకు స్థూలంగ ఈ క్రింది విధంగ వర్గీకరింపవచ్చు.

1. భూషణ (స్తుతి) చాటువులు.
2. దూషణ (తిట్టు) చాటువులు.
3. వర్ణనాత్మక చాటువులు
4. పాండితీ ప్రదర్శక చాటువులు.
5. సమస్య పూరణ చాటువులు.
6. శృంగార హాస్యరసస్ఫోరక చాటువులు.
7. చమత్కార చాటువులు.
8. చిత్ర కవితా విలసిత చాటువులు.

9. సాహితీ విమర్శనాత్మక చాటువులు.

10. సంవాదాత్మక చాటువులు.

11. ఆర్జీలు–విన్నపాలు

12. నీతి, తాత్త్విక చింతనతోకూడిన చాటువులు.

13. కథలు చిత్ర ప్రశ్నలు.

14. సంకీర్ణ చాటువులు.

15. భారతాది పౌరాణిక గాథలు.

16. స్మృతి చాటువులు.

17. పొడుపు

ప్రస్తుతం ఈ వివిధ చాటువుల తెలుగు సాహిత్యంలో ఉన్నాయి.

సాహిత్యం జీవితానికొక మహాభాష్యం వంటిదని పెద్దలు పేర్కొన్నారు. సాహిత్యానికి సంఘానికి గల బింబప్రతిబింబ భావాలు సహృదయక హృదయంపై దర్శనమిస్తాయి.

తెలియచెప్పు – చరిత తేదీలు మాత్రమే!
చెప్పలేదు గుండె విప్పిచూపి
పెద్ద పెద్ద నిలువుటద్దాల మేడయై
వాఙ్మయమ్మె – చరిత ప్రతిఫలించు

–అన్నారు డా॥ నండూరి రామకృష్ణమాచార్యగారు. సాహిత్యంలో ఒక ప్రక్రియ అయిన చాటువులు గతించిన ఆంధ్రుల జీవన విధానానికి కరదీపికలు. సాంఘిక చరిత్ర అంటే ఆ ప్రజల చరిత్ర. ఆది సామాన్యుల సొంతకథ. మన పూర్వుల తిండి తీర్థాలు, కట్టుబొట్లు, ఇండ్లు వాకిండ్లు, ఆటపాటలు, ఆచార వ్యవహారాలు, వృత్తివ్యాపారాలు, అలంకార ఆభరణాలు, చదువుసంధ్యలు, పండగలు పబ్బాలు, పల్లెలు పట్టణాలు, వారు పడిన పాట్లు, ముందు తరాలవాళ్లు వెనుక తరాల వారికి మిగిల్చిపోయిన మంచి చెడ్డలు, ఇవన్నీ తెలుసుకోవడమే సాంఘిక చరిత్ర.

అంబరచుంబిత భవనాలను, పట్టు పీతాంబరాలను, ఇష్టమృష్టాన్నాలను, గంధర్వగానాలను, హంసతూలికాతల్పాలను చిగురాకు పాన్పులను, విరహ గీతాలను తెలుగు కావ్యప్రబంధాలు చిత్రించాయి. కాని ప్రజా జీవనాన్ని ప్రదర్శింపలేదు అన్న విమర్శ ఉన్నది. ప్రాచీన తెలుగు సాహిత్యంలో సాంఘిక చరిత్ర సంబంధి రచనలు లేవన్న కొరతను కొంతవరకు తెలుగు చాటువులు తీర్చాయి. చాటుకవులు ప్రజాజీవనాన్ని చిత్రించిన ప్రజాకవులు.

### 1.33.3 ఆకరాలు

తెలుగులో చాటువులు ఆదికాలంనుండి (11వ.) ఉన్నట్లు తెలుస్తున్నది. కాని 12వ శతాబ్దినుండే వేములవాడ భీమన చాటువులు లభిస్తున్నాయి. సుప్రసిద్ధ కవులందరు ఎప్పుడో ఒకప్పుడు

ఒకటో, రెండో చాటువులు చెప్పినవారే. చాటువులు చెప్పిన కవయిత్రులు కూడ ఉన్నారు. కాని ప్రతి శతాబ్దంలో అందరూ చెప్పిన అన్ని చాటువులు లభించడంలేదు. గ్రంథస్థమైన సాహిత్యాన్నే మనం రక్షించుకోలేదు. ముఖస్థమై లోకుల నాల్కలపై నిలిచిన చాటువులు నశించడంలో ఆశ్చర్యం లేదు. అందుచేత ఈ చాటువుల ఆధారంగా సాంఘిక జీవనాన్ని పునర్నిర్మింపదలచినపుడు ఆయా శతాబ్దాలకు చెందిన సామాజిక పరిస్థితుల్ని ప్రత్యేకంగా పేర్కొనడం సాధ్యపడదు. సమిష్టిగా 12 నుంచి 20వ శతాబ్ది వరకుగల ఆంధ్రుల సమాజ ప్రతిబింబాన్ని స్థూలంగా ప్రదర్శింపవచ్చు. ప్రధానంగా 14 నుంచి 19వ శతాబ్దుల మధ్యకాలంలోని సాంఘిక వ్యవస్థను స్పష్టంగా చూడవచ్చు.

ఆంధ్ర వాఙ్మయంలో కేవలం చాటువులవల్లే ఇంతకాలం ఊపిరి పోసుకొని నిలిచివున్న కవి భీమన. భీమన పేర చెలామణిలో వున్న చాటువుల్లో ఒక్కొక్కటి ఒక్కొక్క చారిత్రక వృత్తాంతానికి, ఒక గుప్త సత్యానికి గవాక్షాలు తెరుస్తుంది. శ్రీనాథుని చాటువులు సమకాలీన సాంఘిక జీవనానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. తెనాలి రామలింగడు, ఆడిదము సూరకవి, పిండిప్రోలు లక్ష్మణకవి, శిష్టు కృష్ణమూర్తి, తిరుపతి వేంకటకవులు. కొప్పరపు సోదరులు మొదలైనవారి చాటువులు ఆనాటి సంఘ జీవితాన్ని ప్రతిఫలిస్తున్నాయి.

భట్టుమూర్తి, కందుకూరి రుద్రకవి తప్ప ప్రాచీన చాటుకవులు అగ్రవర్ణాలవారు. అయినా వీరి చాటువుల్లో ఆనాటి సామాజిక వ్యవస్థ, వివిధ వర్గాలవారి వృత్తులు, వారి దైనందిన జీవిత విశేషాలు కొంతవరకు తిలకించవచ్చు.

### 1.33.4 లక్షణాలు

చాటుకవిత్వానికి ప్రాచీన కాలం నుండి ఆదరణ ఎక్కువే. కవులలో పలువురు తాము చాటుకవులమని చెప్పుకొన్నారు. శ్రీనాథుడు, కూచిమంచి జగ్గకవి, పింగళి సూరన మొదలగువారు ఇందుకు ఉదాహరణ. లాక్షిణికులు పలువురు లక్షణ గ్రంథాలలో ప్రామాణికత కొరకు చాటువులను ఉదహరించారు. సకలనీతిసమ్మతం, ప్రబంధమణిభూషణం వంటి సంకలన గ్రంథాలలోనూ చాటువులు ఉన్నాయి. విన్నకోట పెద్దన 'కావ్యాలంకార చూడామణి'లో చాటు ప్రబంధాలను ముక్తకాలుగా పేర్కొన్నాడు.

కం॥ ఇటువలెనే ముక్తాకది
స్ఫుటతర చాటుప్రబంధముల లక్షణముల్
బటుమతి నెఱుగుట సుయశో
ఘటనంబులకెల్ల గుదురు కవి నృపతులకున్

ముక్తకం అనగా ముందు, తరువాత పద్యాలతో సంబంధం లేక స్వతంత్ర అర్థం కలిగిన పద్యం. శతక పద్యాలు కూడా ఈ ముక్తక లక్షణానికి కలిగి ఉంటాయి. చాటువులు ఈ ముక్తక లక్షణం కలిగి ఉంటాయని పెద్దన పేర్కొన్నాడు.

కవియిత్రి మొల్ల తన రామాయణంలో “శయ్యలు రీతులుఁ జాటు ప్రబంధములు” తనకు తెలియదని చెప్పింది. పింగళి సూరన ‘రాఘవ పాండవీయం’లో తాను “చాటుప్రబంధ రచనాపాటవ కలికితుడ”నని చెప్పుకొన్నాడు. కూచిమంచి జగ్గకవి తన ‘చంద్రరేఖావిలాపము’లో “ఉచ్చరించితిని విద్వచ్చయంబునుతింపఁ జాటు ప్రబంధముల్, శతకములును” అని చెప్పుకున్నాడు.

ఈ కవులందరు ప్రబంధాలు, శతకాలవలె చాటువులను ఒక రకమైన కావ్యాలుగా పేర్కొన్నారు. ఈనాడు చాటువులుగా చెప్పుకుంటున్న వాటికి, ప్రాచీన కావ్యాలలోని చాటు ప్రబంధాలకు భేదం ఉందని స్పష్టంగా తెలుస్తుంది. ఆధునిక కాలంలో చాటుపద్యాలు అనగా సందర్భాన్ని బట్టి అప్పటికప్పుడు చెప్పేవి. సందర్భాన్ని బట్టి చెప్పేవి. అవి కావ్యాలలాగా ప్రణాళికా బద్ధమైనవి కావు. డా. సంగనభట్ల సరసయ్యగారు ‘తెలుగులో చాటుకవిత్వం’ అనే గ్రంథంలో చాటువుల లక్షణాలను ఈ విధంగా రాశారు.

### 1.33.5 చాటువుల లక్షణాలు

1. ముక్తకలక్షణాన్ని కలిగి ఉంటాయి.
2. ఆశుకవితలు.
3. సందర్భాని బట్టి పుడతాయి.
4. లఘురూపంలో ఉంటాయి.
5. కర్తృత్వ నిర్ధారణ కష్టం.
6. కర్త జీవిత అనుభవాలను వెల్లడిస్తాయి.

చాటుకవిగా, తిట్టుకవిగా పేరొందిన వేములవాడ భీమకవి నన్నయ కాలం వాడు. ఇతని రచనలేవీ లభించడం లేదు. ఇతనివిగా చెబుతున్న చాటువుల వలననే ఇతను తెలుగు సాహిత్యంలో జీవించి ఉన్నాడు. ఇతని చాటువుల వలన ఇతను ఉగ్రకోపి, శాపానుగ్రహ శక్తి కలవాడని తెలుస్తుంది. ఇతని చాటువులు నాటి సామాజిక పరిస్థితులకు ప్రతిబింబాలు.

చాటుపద్యాలు సందర్భాన్ని బట్టి కవులు అశువుగా చెప్పినవి. వీటి ద్వారా ఆయా కాలాల సాంఘిక, ఆర్థిక, రాజకీయ వివరాలు తెలుసుకోవచ్చు. నాటి మత పరిస్థితులను మన కళ్ళముందు ఉంచుతాయి. సామాన్య ప్రజల జీవన విధానం, వృత్తులు, పండగలు, ఆచార వ్యవహారాల గురించి సమాచారం అందిస్తాయి. నాటి ప్రభువుల కళాపోషణ, దానగుణం, ఔదార్యములను తెలియజేస్తాయి.

చాటుపద్యాలను పరిశీలనాత్మక దృష్టితో చూస్తే అనేక నూతన చారిత్రకాంశాలను తెలుసుకోవచ్చు. శ్రీనాథుడు అటు విజయనగరం నుండి ఇటు గంజాం వరకు, రాచకొండ మొదలుకొని తమిళదేశం వరకు సంచరించి, ఆయా ప్రాంతాలలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను తన చాటుపద్యాలలో పేర్కొన్నాడు. వాటిని విశ్లేషిస్తే మన చరిత్రలోని అనేకాంశాల వాస్తవికతను నిర్ధారించవచ్చు. అదేవిధంగా చరిత్ర పునర్నిర్మాణానికి కూడా చాటుపద్యాలు దోహదం చేస్తాయి.

ఆంధ్రదేశాన వేములవాడ భీమకవి మొదలు ఆధునిక కవుల వరకు తమ చాటుపద్యాలతో తెలుగు సాహిత్యాన్ని రసరంజకంగా చేశారు. వారి చాటువుల వలన ఆంధ్రదేశ సామాజిక పరిస్థితులు తెలుసుకోవచ్చు. వాటిని ప్రస్తుత కాలంతో పోల్చవచ్చు. మార్పులకు దారితీసిన పరిస్థితులను అంచనావేయవచ్చు. మన సంస్కృతిని సంస్కరించుకొని, పరిరక్షించుకోవడానికి చాటువులు దోహదపడతాయి.

ఇబ్రహీం- కులీ- కుతుబ్‌షా ఔదార్యాన్ని, పాండిత్యాన్ని పొగుడుతూ అనేక కవులు చాటువులు రాశారు. ఈ తురష్క ప్రభువు ఆంధ్రదేశాన్ని పరిపాలన ప్రారంభించినప్పుడు తన విజయాలను కవులు అనేక చాటువుల ద్వార తెలియజేశారు.

ఉ॥ ధాటిగ నేగి యుద్ధగిరి దార్కొని వేంకటరాజు దోలి ముం
గోటల లగ్గపట్టి వినుకొండయు బెల్లముకొండ తంగెడల్
పాటిమెయిన్ హరించి మఱి బల్మిని గైకొనె గొండవీడు గ
ర్ణాటక రాజధాని యిభరాముడు బాహుబలంబు మీఅగన్

(చాటుపద్య మణిమంజరి; 2 భాగం-199)

తన బలంతో యుద్ధంలో వేంకటరాజును ఓడించి వినుకొండ, బెల్లముకొండ, కొండవీడులను జయించి కర్ణాటక రాజధానిగా చేసుకున్నాడని చెప్పారు.

కవీశ్వరుల గోష్ఠి పట్ల ఇతనికి కుతూహలం ఎక్కువ. ఒకప్పుడు మల్కిభరామ్ ప్రభువు తన ఆస్థానంలో పెమ్మసాని తిమ్మానాయని, అనంతపురపు హండెయప్పను, మట్ల అనంతరాజును, బంగారేచమనాయని, పేరమల్లారెడ్డిని, వారివారి కవీశ్వరులతో పిలిపించి, వారిని పొగడిన పొగడ్తలు వినిపించమని ఆయా కవీశ్వరులకు కోరెనట. ఆ కవీశ్వరులు పొగడిన పద్యం-

ఉ॥ చాలు గుఱాలు మాళిగడిసంగడిరాజులు గొల్వరండహొా
హాలహలోగ్రఫాలదహనాక్షునియంతటి ధాటివాడు నా
యేలిక వేంకటాద్రిధరణీశుని తిమ్మడు పెమ్మసాని భూ
పాలుడు హెచ్చు ధాత్రిగల పార్థివులెల్లరులొచ్చు వానికిన్

(చాటుపద్య మణిమంజరి; 2 భాగం-200)

ఈ ఇబ్రహీం కుతుబ్‌షాని పొగిడితే ఏం ఏం ఇస్తారో కవులు చెప్పుకున్నారు.

ఉ॥ మట్టక రాడు బెట్టుటికి మన్నెకుమారులసీమ ధూళిగా
గొట్టక మానడే కద యకుంఠితసింహతలాటరాయ డీ
పెట్టినదండు దీడు రణభీష్ముడు హండియయప్ప శౌరికిన్
బెట్టుడు వేగ దండములు బింకము లేటికి శత్రుభూపతుల్ (చాటు.మ.201)

ఉ॥ కొద్దిని రాదు దిండుటికి కోటలుకొమ్ములు గొన్నశూరుడా
గద్దటి గబ్బిరాచపులి గండరబాలుడు మట్లనంతుడే
ప్రొద్దును వైరిభూభుజులపొంకమడంపనె పుట్టినాడు మీ
పెద్దటికాలు సాగవిక బ్రేలకుడీ గడిమన్నెభూపతుల్! (చాటు.మణి.202)

ఈ ఇబ్రహీం కుతుబ్‌షా ముందు ఏ సామంత రాజుల ఆటలు సాగవని చెప్పుతున్నారు.

ఉ॥ టెక్కున గొండతో దగరు డీకొని తాకినజోకగాక యీ
బిక్కపకీరుమన్నె సరిబేసిదొరల్ మొనలందు నిల్వనా!
నిక్కము బంగరేచనృప! నీవు రణస్థలి మోహరించినన్
బక్కున లోకముల్ పగిలి పాఱవె కూలవె దిగ్గజంబులున్ (చాటు. మణి-203)

ఈ కుతుబ్‌షాహీం ఒక్కసారిగా రణరంగంలో దూకితే పొగరుతో కొండతో ఢీ కొట్టినట్టు సామంతులు చతికిలపడతారు. వారి గర్వం అణచబడుతుంది.

చం॥ బలరిపుభోగ కృష్ణనరపాలుని పేరకుమారమల్ల! మీ
కలితయశః ప్రభావములు కల్గొనలేకల కట్టుమన్నె మూ
కలు తలలొల్లరో బిరుదుగద్దియముల్ చదివించుకొందు రౌ
కొలది యెఱుంగనేరకల కుక్కలు చుక్కలజూచి కూయవే (చాటు. మణి-204)

పేరమల్లారెడ్డి పొగడ్తకు తక్కినరాజులందరు కోపంతో యుద్ధానికి సన్నద్ధులయిరట! అంతలో మల్కిభరామ్ ప్రభువు “ఈ పొగడ్తవలన పొగడినవారికి న్యూనత యేర్పడును గాని మీ కేమి కొరత కల్గింద”ని చెప్పి వారిని శాంతింపచేసెనట! ఇంకొన్ని చాటువులు-

సీ॥ నవ్వెనా సంగీతనాదభేదవిధిజ్ఞ
ధీరాత్ములకు బదినూఱులిచ్చు
రమ్మనెనా సభాప్రౌఢసత్కవివర
జాలములకు బదివేలు నిచ్చు
కూర్చుండుమనియె నా గురతర శాస్త్రజ్ఞ
లక్షణవిదులకు లక్ష యిచ్చు
సాబాసురా యన్న సకలాశ్రితానేక
కోవిదులకు మెచ్చి కోటి యిచ్చు

గీ॥ బళిర! చతురబ్ధిమేఖలా కలితధాత్రి
చక్రనిర్వక్రపాలనా చారుకీర్తి
రమ్యముక్తాతపత్రరారాజితుండు
చారుతరమూర్తి! యిభరాముచక్రవర్తి! (చాటు. మణి-205)

సీ॥ కర్ణాటకాధీశు కంఠమాలికమీద
గురురాజుముత్యాల గొడుగుమీద
వింధ్యదేశాధీశు వెల్లవల్వలమీద
గౌళేశువజ్రాల గద్దెమీద
పాంచాలభూమీశు పట్టుపల్లముమీద
బాంఢ్యభూపతి వెండిబరణిమీద
బంగాళజననాథు పాంచజన్యముమీద
గుకురేంద్రుధవళ గోళకముమీద
గీ॥ ఆడిపాడించు నటియించు నవఘళించు
మెచ్చి కుప్పించు గెరలించు మేబళించు
సంతసంబున నీ కీర్తి జలజనేత్ర
మానవోపేంద్ర! యిభరాము మండలేంద్ర! (చాటు. మణి-206)

ఈ ఇబ్రహీం చుట్టూ ఉన్న రాజుల గద్దెల మీద, వారు వేసుకునే వస్త్రాల మీద, వారు ఏలుతున్న కోటమీద ఇబ్రహీం కీర్తి ఉన్నది.

ఉ॥ రా యిటు భట్ట! యేమి కవిరత్నమ పిచ్చితి, వీవి పద్యముల్
ఏ యవనీశుపై, నృపకులేశ్వరుడౌ నిభరాముశాహిపై,
నాయతపుణ్యమూర్తి యతడర్థులు వేడిన నిచ్చు, నిచ్చునా
వేయును రెండువేలు పదివేలును లక్షలుగోట్లు నిచ్చు. నౌ!
(చాటు. మణి-207)

కవిత్వం నేర్చినవారికి మల్కిభరామ్ ప్రభువు సమ్మానము చేసేవాడు కాదట. ఒకప్పుడు కవిత్వం నేర్వని చతుర కల్గినవారు “కరయుగమును”, “యరలవమదనస” అనే కందపద్యాలను తలలు మార్చి మల్కిభరాము ప్రభువుకు అన్వయించునట్లు చదివి పెద్దగా సమ్మానం పొందిరట.

కం॥ కరయుగమును జరణంబులు
నురము లలాటస్థలంబు నున్నతభుజముల్
సరి ధరణి మోపి మ్రొక్కిరి
మఱి మఱి నీ శత్రులెల్ల మల్కిభరామా! (చాటు. మణి-208)

కం॥ యరలవమదనస యనుచును
బరువడి నీ యక్షరములు భయనయతతులన్
నిరతమును వ్రాయనేర్చిరి
మఱిమఱి నీ పుత్రులెల్ల మల్కిభరామా! (చాటు. మణి-209)

ఉ॥ ఏడు కులాద్రులెక్కి వెసనేడు పయోధులు దాటి లీలమై
నేడవు దీవులందిరిగి యేడుగడన్ విహరించి కీర్తి యీ
రేడు జగమ్ములన్ వెలయు నేచినమల్కిభరామచంద్రుడే
యేడవచక్రవర్తి పదునేడవరాజు ధరాతలమ్మునన్ (చాటు. మణి-210)

ఈ మల్కిభ రామచంద్రుడు ఈ భూమి మీద ఏడవ చక్రవర్తి అని చెప్పారు.

ఉ॥ రాజును రాజుగాడతడు రాహుముఖంబునజిక్కె వాహినీ
రాజును రాజుగాడతడు రామశరాహతిదులె, దేవతా
రాజును రాజుగాడతడు రావణసూతికి నోడె, నాజిలో
రాజన రాజు మల్కి యిభరాముఉడె రాజు ధరాతలంబునన్
(చాటు. మణి-211)

చంద్రుడి నెలరాజు అంటారు. కానీ, అతడు రాహువు నోటిలో చిక్కాడు. కాబట్టి అతడు రాజు కాదు. రావణాసురున్ని రాజు అంటారు కానీ, అతడు రామ బాణానికి పడిపోయాడు. ఇంద్రున్ని దేవతల రాజు అంటారు. కానీ, రాక్షసుల చేతిలో ఓడిపోయాడు. కానీ భూతలంపై ఎవరు ఎదురు నిలిచిన గెలిచే రాజు ఒకే ఒక్కడు అదే ఇబ్రహీం కుతుబ్‌షా.

ఉ॥ రాముడు దుక్కిముచ్చు రఘురాముడు క్రోతులరాజు, రేణుకా
రాముడు పోటుబంటు, పటురాగసమంచితుడైన గోపికా.
రాముడు వెట్టిగొల్లడిక రాష్ట్రములందు సమానులేదయా
రాముల నెంచి చూడ నిభరామ మహీధవ! భవ్యవైభవా! (చాటు. మణి-212)

బలరాముడు వ్యవసాయదారుడు, రఘురాముడు కోతుల రాజు, పరశురాముడు పోటుబంటు, కృష్ణుడు గొల్లలకు రాజు కానీ ఈ భూమిపై సరిరాని రాజు మాత్రం ఇభరాముడు.

చ॥ మలికిభ రామభూప! మహిమండలరాజకులప్రదీప! నీ
పలుకు శిలాక్షరంబితర పార్థివకోటుల పల్కులన్నియున్
జలలిపులెండమావులు ( ) బూడిదపొల్లు నీరుబు
గ్గలు వడగళ్ళు ( ) శారదమేఘజాలముల్ (చాటు. మణి-213)

ఉ॥ రార విధాత! యోరి వినరా! తగురా! తలకొట్లమారి! ని
స్సారపులోభి రాజులను జంపక మల్కిభరామ భూపరున్
జారుయశోధనున్ సుగుణి జంపితివర్థులకేమి దిక్కురా
చేరిక నింతరాజును సృజింపగ నీ తరమా వసుంధరన్. (చాటు. మణి-214)

ఇబ్రహీం కులీ కుతుబ్‌షా వారసుడైన మహమ్మద్ కులీ కుతుబ్‌షా కాలంలో తెలుగు భాష

మరింత వికాసం పొందింది. ఇతని ఆస్థానకవి గణేశ పండితుడు. సారంగతమ్మయ్య మహమ్మద్ – కులీ – కుతుబ్‌షా ఆస్థానానికి చెందిన మరో తెలుగు కవి. ఇతని రచన వైజయంతీ విలాసం. సారంగ తమ్మయ్య గోల్కొండ రెవిన్యూ అధికారిగా (కరణం) పనిచేశాడు. ఇదే యుగానికి చెందిన క్షేత్రయ్య గొప్ప తెలుగు పదకవిత కర్త. ఇతడు అబ్దుల్లా – కుతుబ్‌షాకు సమకాలికుడు. సుల్తాన్ ఆస్థానాన్ని సందర్శించిన క్షేత్రయ్య అతనిపై వేయికి పైగా పదకీర్తనలు పాడాడు.

కృష్ణా జిల్లాలోని మొవ్వ క్షేత్రయ్య జన్మస్థానం. అతని పదాలు యావత్ ఆంధ్రదేశంలో అపార ప్రజాదరణ పొందాయి. అబుల్‌హసన్ తానీషా కాలంలో జటప్రోలు, గద్వాల సంస్థానాధిపతులు తెలుగు కవులను, పండితులను ఆదరించారు. సుల్తాన్ రెవిన్యూ అధికారిగా (తహసిల్దార్) ఖమ్మం ప్రాంతానికి విధులు నిర్వహించిన కంచర్ల గోపన్న భద్రాచలంలో రామాలయాన్ని నిర్మించాడు. సుల్తాన్ బందిగా ఉన్న గోపన్న శ్రీరాముడ్ని ఉద్దేశించి పాడిన సంకీర్తనలు ప్రజల అభిమానాన్ని పొందాయి. కంచర్ల గోపన్న భక్తరామదాసుగా కీర్తిపొందాడు. భక్తరామదాసు రచన 'దాశరథీ శతకం' తెలుగు సాహిత్యంలో శాశ్వత కీర్తిని పొందింది.

ప్రజాకవి వేమన ఈ యుగానికి చెందినవాడని పండితుల అభిప్రాయం. వేయన తన పద్యాల్లో నాటి సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాలను, మతపరమైన లోపాలను, అర్థహీనమైన ఆచార, సంప్రదాయాలను ఖండించాడు. గోల్కొండ సుల్తానులు విజయనగర సామ్రాజ్య పతనానంతరం తెలుగు భాషా వికాసానికి విశేషకృషి చేసారని చరిత్ర చెబుతుంది.

## 1.34. సాహిత్యం

కుతుబ్‌షాల కాలంలో సాహిత్యానికి చాలా ఆదరణ లభించింది. తెలుగు, దక్కనీ (ఉర్దూ), ఫారసీ, అరబ్బీలు సుల్తానుల అభిమానం పొందారు.

తెలుగు– కవులకు మడులూ, మాన్యాలూ ఇవ్వటం కుతుబ్‌షాహీలలో మొదటినుండీ ఉన్నది.

**రాయసం వేంకటపతి**

ఈతని కృతి లక్ష్మీవిలాస. వేంకటేశ్వరాంకితం. అతని స్వప్నవృత్తాంతంలో ఇట్లా కలదు.

మ॥ అలఘుప్రాభవగర్వభాక్కుతుపశాహామేయ సైన్యంబున
గ్గలికం బంపులచేత గెల్చి బిరుదున్ గైకొన్న శ్రీరంగరా
యల చిత్తం బిగురింప రాయసము వ్రాయంజాలితౌ నౌ సుధీ
తిలకుండక్కయమంత్రివేంకటపతీదీవ్యత్కళావాక్పతీ.(లక్ష్మీవిలా; 1–19)

ఇందులో శ్రీరంగరాయలు కుతుబ్షాను జయించినట్లుకలదు. అతడు మొదటి శ్రీరంగరాయలు. రాజ్యకాలం 1572–85 అని కలదు. అప్పటి కుతుబ్షా మన్మథోషా ఇబ్రహీం కుతుబ్షా సంవత్సరం (1550–1580.) అతన్ని శ్రీరంగరాయలు జయించిన కాలం 1579. లక్ష్మీవిలాసం రచనాకాలం

1580వ సంవత్సరం కావచ్చు.

నేడు ఆంధ్రుల రాజధాని హైదరాబాదు నగరం దీనిని నిర్మించి మహానగరంగా రూపొందించినవాళ్ళు కులీ కుతుబ్షాహీ వంశీయులు. ఎక్కడో పర్షియా దేశంలోని రాజవంశంలో జన్మించి మధ్య ఆసియాలోని తబ్రీజ్, హందం నగరాలను పాలించి శత్రువుల చేత పరాజితులైన కులీవంశీయులు జీవనోపాధి కోసం క్రీ.శ.15వ శతాబ్ది చివరి పాదంలో భారతదేశానికి వచ్చారు. బహమనీ సుల్తానులను క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని, కుతుబ్ ఉల్ ముల్క్ అనే బిరుదు ఇచ్చి, తెలుగుదేశంపైన అధికారిగా నియమించాడు. సుల్తాన్ కులీ 1518లో బహమనీ ప్రభువు మహమ్మదుషా మరణించే దాకా అతణ్ణి చాలా వినయవిధేయతలతో సామంతుడుగానే సేవించాడు. ఆ తరువాత కుతుబ్షా అనే బిరుదాన్ని గ్రహించి స్వతంత్రుడయ్యాడు. ఆశ్రయించారు.

సుల్తాన్ కులీ కుతుబ్షా క్రీ.శ. 1543దాకా పాలించాడు. అర్థ శతాబ్దం పైగా అతడు తెలుగుదేశంలోనే ఉండి దానినే తన నిజనివాసం చేసుకొన్నాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు పరిసరాలకు మాత్రమే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ.1543 నాటికి మచిలీపట్టణం దాకా విస్తరించాడు. గోల్కొండను కేంద్రం చేశాడు. తన రాజ్యంలోని ప్రజలు ముప్పాతికమూడు వంతులు హిందువులే కాబట్టి వాళ్ళ హృదయాలను చూరగొంటే తప్ప సుస్థిరంగా రాజ్యం చేయలేమని సుల్తాన్ కులీ గుర్తించాడు. తాను పరదేశీయుడనీ, ఇతర మతంవాడనీ ప్రజలు మరచిపోయేటంత అనురాగంతో అతడు పరిపాలన చేశాడు. జాతిమత భేదాలను పాటించకుండా, అర్హత ఉన్నవాళ్ళకు గొప్ప ఉద్యోగాలిచ్చాడు. కృష్ణదేవరాయలవారి అల్లుడైన ఆరవీటి రామరాయలు మొదట ఈ సుల్తాన్ కులీ కొలువులో ఉన్నవాడే. ఇటువంటి తెలుగు సర్దార్ల సహాయంతో కులీ కుతుబ్షా ఆంధ్రదేశమంతటినీ ఒక రాజ్యం క్రిందికి తీసుకువచ్చి జాతీయ ఐక్యతకు అంకురార్పణ చేశాడు. కుతుబ్షాలు తాము వ్రాయించే నదులు పార్సీలో వ్రాయించి ఇచ్చినా ఆ విషయాలనే తెలుగులో కూడా వ్రాసి ఇచ్చేవారు. తెలుగు మండలంలో తెలుగు ద్వారానే రాజవ్యవహారాలు జరిపించారు.

సుల్తాన్ కులీ సుదీర్ఘకాలం పరిపాలన చేశాడు. తొంభయి సంవత్సరాల వయసులో సైతం రాజ్యమేలాడు. అతనికి నలుగురు కుమారులు. పెద్దవాడు హైదర్కులీ తండ్రి జీవితకాలంలోనే మరణించాడు. రెండవవాడు కుత్తీద్దీన్. ఇతణ్ణి కులీ కుతుబ్షా తన తరువాత రాజ్యానికి వారసునిగా ప్రకటించాడు. అయితే మూడవ కుమారుడు జంషీదు దురాశాపరుడై తండ్రిని చంపించి, అన్న కళ్ళు పీకించి అధికారంలోకి వచ్చాడు. ఈ దుర్మార్గాలు చూసి సుల్తాన్ కులీ నాలుగవ కుమారుడు పారిపోయి విజయనగరంలో తలదాచుకొన్నాడు. అతనికి అళియ రామరాయలు ఆశ్రయమిచ్చాడు.

1. అయ్యంకి వెంకటరమణయ్య గారి సన్మాన సంచికలో 'ఖుతుబ్ షాహీల ఆంధ్రభాషాపోషణం' – సురవరం ప్రతాపరెడ్డిగారు.

అప్పటికి విజయనగరంలో అంతఃకలహాలు సర్దుకున్నాయి. కృష్ణదేవరాయల తరవాత రాజ్యం

కోసం సవతి తమ్ముడు అచ్యుత దేవరాయలూ, అల్లుడు అరవీటి (ఆశీయ) రామరాయలూ పెనుగులాడారు. అచ్యుతరాయలు మొదట బిర్ర బిగిసినా రామరాయలతో రాజీపడి కొంత అధికారం వదలుకొన్నాడు. క్రీ.శ.1542లో అచ్యుతరాయలు మరణించాడు. ఆ తరువాత ఆ ఒక్క ఏడాదైనా తిరక్కుండానే రామరాయలు రాజ్యమంతటినీ కైవసం చేసుకొన్నాడు. కృష్ణదేవరాయల సోదరులలో ఒకడైన సదాశివరాయలకు పట్టంకట్టి అతని పేరుమీద రాజ్యమేలాడు. ఎన్నో యుద్ధాలు చేశాడు. దక్షిణాన కన్యాకుమారి దాకా తన అధికారాన్ని విస్తరింపజేశాడు. భారతదేశాన్ని పాలించిన మహారాజులలో అళియ రామరాయలు చాలా మంచి ప్రభువని చెప్పాలి. అతడు ఎంతటి యోధుడో అంతటి శాంతికాముడు.

మహమ్మదీయులకు కూడ ఈ భారతదేశమే స్వదేశమని గుర్తించాడు. సుల్తాన్ కులీ ఎలాగైతే హిందూ సర్దార్లను నమ్మి పెద్ద పదవులలో నెలకొల్పాడో అలాగే రామరాయలూ మహమ్మదీయ యోధులకు ఉద్యోగాలిచ్చాడు. సైన్యంలో వేలకువేల ముసల్మానులు చేరారు. వాళ్లలో ప్రముఖులకు గొప్ప ఉద్యోగాలిచ్చి సామ్రాజ్యంలోని అంతరంగిక రహస్యాలను సైతం వాళ్లకు తెలియనిచ్చేవాడు. వాళ్ళను బాధ్యతాయుతమైన కార్యాలలో వినియోగించేవాడు. ఈ తురక సర్దార్లు చాలామంది విశ్వాసపాత్రంగా కొలుచుకున్నారు. ఇటువంటివారినే పోషించిన రామరాయలు తన మాజీ ఏలిక కుమారుడు ఇబ్రహీంకు ఆశ్రయమివ్వడంలో ఆశ్చర్యం లేదు.

ఇబ్రహీం విజయనగరంలో ఏడేళ్ళపాటు తలదాచుకొన్నాడు. రాజ్యాంగ తంత్ర నైపుణ్యాన్ని అలవరచుకున్నాడు. తెలుగు సాహిత్యమంటే అభిరుచి కలిగింది. క్రీ.శ.1550లో జంషీదు మరణించాడు. గోల్కొండ సింహాసనం ఇబ్రహీంను ఆహ్వానించింది. విజయనగరం నుంచి గోలకొండ దాకా ప్రజలు అతనికి స్వాగతం చెప్పారు. పట్టం కట్టుకొన్నాక ఇబ్రహీం ఎన్నో ప్రజోపయోగ కార్యాలు చేశాడు. దొంగల బాధ లేకుండా రాకపోకలు సురక్షితంగా ఉండేటట్టు చేశాడు. వర్తకం అభివృద్ధి చేశాడు. చెరువులు తవ్వించాడు. నగరాలు నిర్మించాడు. తోటలు వేయించాడు. కవులను, పండితులను పోషించి తెలుగు కృతులు అంకితం పుచ్చుకొన్నాడు. 'తపతీ సంవరణోపాఖ్యానం' వ్రాసి అద్దంకి గంగాధరకవి ఇతనికే అంకితమిచ్చాడు. తెలుగుకవుల పద్యాలలో ఇబ్రహీం ఇభరాముడయ్యాడు. ప్రభువు మహమ్మదీయుడైనా అతణ్ణి 'హైందవ దేవతలు రక్షింతురుగాక' అని కవులు దీవించారు. గంగాధరుడు తన కావ్యంలో మంగళాచరణం ఇలా చేశాడు

ఉ. శ్రీసతి మించుగాగ తులసీదళమాలిక కౌస్తుభోజ్వలం
బై సురచాపలీల జెలువందగ వేణురవంబు గర్జితం
బై సొబగొంద శౌరి ఘనుడై కరుణారసవృష్టిచే నిరా
యాసత బ్రోచుగావుత నృపాగ్రణి మల్కిభరాము శాంతిపున్ (తపతీ, 1-1)

ఈ ఇభరాముడు ఎప్పుడూ 'భారతీయక్షీరమయసింధు బంధు మద్యల పుణ్యకథాసుధాలహరి'లో

తేలుతూ ఉండేవాడని గంగాధరుడు చెప్పాడు. ఇభరామ కొలువులో సకలవేదపురాణశాస్త్రపారంగులైన ఒంటరి విద్వాంసులు ఒక ప్రక్కా, అష్టభాషలలో, ఆంధ్యం లేని హూంతకారి రవీంద్రులు సంప్రదాయం ప్రకారం మనకు షట్చక్రవర్తులూ, షోడశ మహారాజులూ ఉన్నారు. కార్తవీర్యార్జునుడు, హరిశ్చంద్రుడు, నలుడు, కోవలో ఇభరాముణ్ణి పండితులు కలిపారు. ఇతణ్ణి ఏడవ చక్రవర్తిగా, పదిహేన మహారాజుగా కీర్తించారు. (రామరాజు, బిరుదురాజు. ఖుతుబ్షాహీసుల్తానులు – ఆంధ్ర సంస్కృతి', పుట 74–75)

ఇంతటితో ఊరుకోలేదు. మన పురాణాలలోని ఏ రాముడూ ఈ ఇభరాముడితో సమానం కాదన్నారు.

ఉ. రాముడు దుక్కిముచ్చు రఘురాముడు క్రోతుల రాజు, రేణుకా
రాముడు పోటుబంటు, పటురాగసమంచితుడైన గోపికా
రాముడు వెర్రిగొల్ల డిక రాష్ట్రములందు సమాను లేరయా
రాముల నెంచిచూడ నిభరామ మహీధవభవ్యవైభవా! (చాటు. మణి–212)

ఈ సాటిలేని ఇభరాముడు తెలుగు ముషైరాలు నడిపేవాడు. తన ఆశ్రితులను వాళ్ల వాళ్ల కవులతో కొలువు కూటానికి పిలిపించుకొని ఆయా సామంతుల మీద ఆ కవులు చెప్పిన అతిశయోక్తులు విని ఆనందించేవాడు.

ప్రభువు ఇలాగ సంగీతసాహిత్యాలను పోషిస్తూ ఉంటే రాజోద్యోగులు కూడ తమ –హతుకు తగినట్లు తామూ సాహిత్య పోషణ చేశారు. ఇభరాముని ఆస్థానంలో జుమ్లా పదవిని వహించిన అమీరాఖాన్ కూడ ఒక తెలుగు కావ్యాన్ని అంకితం చ్చుకొన్నాడు. గోలుకొండ సామ్రాజ్యం పోషణలో తపతీ సంవరణోపాఖ్యానం పైన అద్దంకి గంగాధరుడు, యయాతి చరిత్ర రచించిన పొన్నికంటి తెలగన్న, వైజయంతీ విలాసం వ్రాసిన సారంగు తమ్మయ్య, సుగ్రీవ విజయం, నిరంకుశోపాఖ్యానం చెప్పిన కందుకూరి రుద్రకవి, నిరోష్ఠ్యరామాయణం అనే పేరుతో దశరథరాజనందన చరిత్ర రచించిన మరింగంటి సింగనాచార్యుడు, రాజనీతి రత్నాకరం అనే పేరుతో వైష్ణవ ప్రబంధంగా పంచతంత్రాన్ని రూపొందించిన కృష్ణయామాత్యుడు మొదలైన కవులు ఉండేవారు. ఈ కవులలో కొందరికి పాదుషాలు మడులూ మాన్యాలూ ఇచ్చారు. కుతుబ్షా వంశాన్ని స్థాపించిన సుల్తాన్ కులీ ఈ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టాడు. 'చతురవచో రచనాతి ప్రతిభాసుకవిత్వతత్వపారీణుడైన ఈడూరి ఎల్లనామాత్యునికి 'సుల్తాన్ కులీ 'కోర్కొలను' గ్రామంపై అధికారాన్ని ఇచ్చాడు. ఈ ఎల్లనార్యుడే శంకరకవి వ్రాసిన హరిశ్చంద్రోపాఖ్యానం కృతిభర్త. సుల్తాన్ కులీకి, ఈడూరి ఎల్లన్నకూ గల సంబంధం ఈ క్రింది పద్యం వల్ల తెలుస్తుంది.

కం. అలఘుప్రతాపకుతుబ్
మలకేంద్రకృపాసమగ్రమహిమాన్విత కో
ర్కొలని గ్రామనికేతన

జలసీమారక్షణైక చాతుర్యనిధీ! (చాటు, 5-243)

తండ్రి ప్రవేశపెట్టిన సత్సంప్రదాయాలను మల్కిభరాం చక్కగా అనుసరించాడు. కందుకూరి రుద్రకవిలాంటి కవులకు మాన్యాలిచ్చాడు. తెలుగు కావ్యకన్యకలనే కాక తెలుగు కన్యకలను కూడ స్వీకరించాడు. భాగీరథి అనే ఆటవెలది ఇతని ప్రియురాలు. గోలుకొండ నగరానికి ఈమె పేరునే పెట్టి ఇభరాముడు దానిని 'భాగీరథీపట్టణ'మని పిలువసాగాడు. వైజయంతీ విలాసంలో సారంగు తమ్మయ్య తాను గోల్కొండ కరణాన్నని చెప్పుకొన్నాడు.

చం. ఇనసమతేజులౌ నృపుల నెల్ల మహమ్మదుశాహి యేలు నీ
యెనుబదినాల్గు దుర్గముల నేలిన యేలిక గోలుకొండ ద
దన నగరస్థలి గరణికం బొనరించెడు దమ్మమంత్రి యా
జనపతి రమ్ముపొమ్మన బ్రజల్‌జయవెట్ట గృహస్తులౌనన్ (వైజయంతి,1-31)

ఇదే సారంగు తమ్మయ్య తాను భాగీరథీపట్టణానికి మంత్రినని 'భక్తిసంజీవని' అనే వ్యాఖ్యాన గ్రంథంలో సంస్కృతంలో ఇలా చెప్పుకొన్నాడు

యస్యాదార్య మివాకలయ్య సతతం కుర్వంతి వాసం దీవి స్వర్ధేసుప్రముఖా పదాన్యమణయో పృద్యాపి నేహాగతాః శ్లాఘ్య స్సాధుగుణాన్వితో బుధజనై ర్భాగీరథీపట్టణే సోయం మంత్రిధురంధరో విజయతే సారంగుతమ్మ ప్రభుః వైజయంతీవిలాసంలో తాను గోలుకొండ కరణాన్నని చెప్పుకొన్న సారంగు తమ్మయ్య హరిభక్తిసుధోదయ వ్యాఖ్యానంలో భాగీరథీ పట్టణాన్ని పేర్కొనడం వల్లొ్ఇబ్రహీం కుత్తుబ్షా భాగీరథి అనే తన భార్య పేరు గోలకొండకు పెట్టిన తరువాత దానిని 7. 'మాహమ్నా' అనే పారసీ గ్రంథంలో భాగీరథి ప్రసక్తి ఉండదని బిరుదురాజు రామరాజుగారు 'భాగీరథీ పట్టణము - భాగ్యనగరం' అనే వ్యాసంలో తెలియజేశారు (రామరాజు, బిరుదురాజు. ఖుతుబ్షాహీసుల్తానులు - ఆంధ్ర సంస్కృతి', పుట 74-75)

ఇబ్రహీం కుతుబ్షాకు ఎంతమంది భార్యలో తెలియదుగాని ముప్పయి మంది సంతానం ఉన్నారు. వీళ్లలో ఆరుగురు పుత్రులు, ముగ్గురు పుత్రికలు అతని మరణకాలందాకా బతికి ఉన్నారు. ఈ ఆరుగురు పుత్రులలో భాగీరథికి పుట్టిన మహమ్మద్ కులీయే ఇబ్రహీం తరువాత రాజయ్యాడు. ఇతడు కూడ తండ్రిలాగే తెలుగు వెలదిని చేపట్టాడు. ఆమె పేరు భాగమతి, మహమ్మదు కులీ యువరాజుగా ఉంటున్నప్పుడే భాగమతిని ప్రేమించాడు. ఆమెను కలుసుకొనడానికి రోజూ మూసీనది దాటివెళ్లేవాడు. వాన వచ్చినా వరదలు వచ్చినా లక్ష్యపెట్టేవాడు కాదు. ఒకనాడు మూసీనది పొంగి ముంచెత్తుతున్నది. యువరాజు సాహసం చేసి ప్రియురాలిని కలుసుకొనడానికి వెళ్లడం ఇబ్రహీం చెవిని పడింది. మరునాడే నదిమీద కొత్త వంతెన నిర్మించమని రాజు ఆజ్ఞాపించాడు. అదే ఈనాటి 'పురానాపూల్' వంతెన.

కొడుకు క్షేమం కోసం ఇంత అల్లాడిన తండ్రిప్రాణం తనకు తండ్రిలాగ ఆశ్రయమిచ్చిన

అళియ రామరాయల పట్ల మాత్రం కృతజ్ఞత ప్రకటించలేదు. రాజ్యానికి వచ్చిన కొత్తలో మాత్రం ఇబ్రహీం విజయనగర సామ్రాజ్యమంటే ఆదరాభిమానాలతో ఉండేవాడు. అళియ రామరాయలు కూడా దక్కనులో ఉండే రాజ్యాలన్నీ సఖ్యంగా ఉండాలని కలలు కన్నాడు. క్రీ.శ. 1557లో అహమ్మదు నగరం, గోల్కొండ రాజ్యాల ఏలికలు కలిసికట్టుగా బిజాపురం రాజ్యంపై ముట్టడి చేస్తే రామరాయలు శాంతిస్థాపన చేశాడు. కృష్ణా, భాగిరథీ సంగమస్థానంలో ఈ ముగ్గురు పాదుషాలనూ సమావేశపరచి ఒక ఒప్పందాన్ని కుదిర్చాడు. తమ నాలుగు రాజ్యాల్లో ఎవరైనా మరొకరిమీద అక్రమంగా కయ్యానికి కాలుదువ్వితే మిగతావాళ్లు ఏకమై, అక్రమ యుద్ధం చేసేవానిపై యుద్ధం చేయాలన్నదే ఆ ఒడంబడిక. దీనిననుసరించే దక్కను ముస్లిం రాజులతో రామరాయలు ఎన్నో యుద్ధాలు చేయవలసి వచ్చింది. పాల్గొన్న ప్రతి సమరంలోనూ విజయం చేపట్టాడు. రామరాయల ప్రతాపం చూశాక మూడిళ్ల తురకలకు కన్నుకుట్టింది. ముగ్గురూ ఏకమై కుట్రలు పన్ని చివరకు క్రీ.శ. 1565లో రాక్షస-తంగడి యుద్ధంలో కపటోపాయాలతో అళియ రామరాయలును చంపారు. రాజ్యం కోసం తండ్రినే చంపే పాడుకాలంలో తండ్రిలాంటివాడిని చంపడం ఒక లెక్కా! గోల్కొండ నవాబులు తమ రాజ్యంలో ప్రజలను ఎంత మతసహనంతో పరిపాలించినా శత్రురాజ్యాలలోని ప్రజలన్నా వాళ్ళ ఆస్తిపాస్తులన్నా దేవాలయాలన్నా ఏ మాత్రం జాలి చూపేవారు కాదు. ఆశ్రితమందారుడని పేరు పొందిన ఇబ్రహీం కుతుబ్షా విజయనగరం సామ్రాజ్యంలోని దేవాలయాలను కొల్లగొట్టించాడు. నవాబు తరువాతా అంత అధికారమున్న మురహరిరావు అనే మహారాష్ట్ర బ్రాహ్మణుడు స్వయంగా అహోబలంలోని నరసింహస్వామి దేవాలయాన్ని దోచుకున్నాడు. గ్రామీణులను నానా హింసలు పెట్టి, చేనులు నిర్ధూమధామం చేసి దేవాలయాలలోని మణిమయ విగ్రహాలను కొల్లగొట్టాడు. ఇది క్రీ.శ. 1578-79లో జరిగింది. ఈ విధ్వంసక విద్రోహాలు, అపచారాల నవాబుల యుగం రమారమి నూరేళ్లపాటు సాగుతూనే ఉన్నాయి.

క్రీ.శ. 1657లో సుల్తాను అబ్దుల్లా కుతుబ్షా దండనాయకుడు మీర్ జుమ్లా ముహమ్మద్ సయ్యద్ గండికోటలోని రాగి కంచు విగ్రహాలు దోచుకున్నాడు. వాటిని కరిగించి ఫిరంగులు చేయించుకొన్నాడు. ఇతర రాజ్యాలలో ఉన్న సాటి ప్రజలపై ఇన్ని అత్యాచారాలు చేసినా, గోలకొండ రాజ్యంలోని కవులూ, పండితులూ, నవాబులనూ, ఆశ్రితులనూ ఆకాశానికి ఎత్తుతూ వచ్చారు. హిందూ దైవాలు ఆ నవాబులను రక్షిస్తూ ఉండాలని ఆశీర్వదించారు. తెలుగు సర్దార్లు ఈ నవాబుల కోసం ప్రాణాలు కూడా ఇచ్చారు. నూజవీటి సంస్థానాధిపతి విజయం అప్పారావుగారు క్రీ.శ. 1597లో మహమ్మద్ కులీ కుతుబ్షా కోసం గోదావరీతీరాన (సోనపుత్ర) యుద్ధంలో పోరాడి వీరస్వర్గం అలంకరించారు. నేటి రేపల్లె జమీందారుల మూల- పురుషుడు మాణిక్యరాయనింగారు క్రీ.శ. 1575 ప్రాంతాలలో "సన్మానాలు పొందారు. ముర్తుజా అనే తురక సరదారు లొంగిరాకపోతే మాణిక్యరాయనిగారు అణిచారట. అందుచేత తెలనిశాన, నగరా, ప్రదీప్తధవళ చామరద్వందము

జగజంపుగొడుగు, పంచఘంటా తలాటం భద్రగజం మొదలైన రాజచిహ్నాలను పాదుషా ఈయనకు ఇచ్చాడు. ఏలినవాడు ఏమతంవాడైనాసరే అతడు చెయ్యమన్నది ఏమైనా సరే చేయడమే నేర్చుకొన్న విశ్వాసపాత్రులు ఆనాటివాళ్లు. అహోబల విగ్రహాలు తన మంత్రి పెకలించుకొని వచ్చినందుకు ఇబ్రహీం బాధపడి మంచాన పడ్డాడనీ ఆ దిగులుతోనే చచ్చిపోయాడనీ చెప్పుకుంటారు.

అతడు పోయినప్పుడు తెలుగు కవులు బ్రహ్మను ఇలా తిట్టారు–

ఉ. రార! విధాత! యోరి! వినరా! తగురా? తలకొట్లమారి! ని
స్సారపు లోభిరాజులను జంపక మల్కిభరామ భూవరున్
జారుయశోధనుండు సుగుణి జంపితి, వర్థులకేమి దిక్కురా
చేరిన నింతరాజును సృజింపగ నీతరమా వసుంధరన్?

(చాటు. మణి–214)

ఇబ్రహీంలాంటి రాజును నిజంగానే బ్రహ్మ మళ్లీ సృష్టించలేదనుకోవాలి. క్రీ.శ. 1580లో ఇబ్రహీం మరణించాడు. అతని తరువాత మహమ్మదు కులీ రాజ్యానికి వచ్చాడు. ఇతడు తండ్రిలాగే సాహిత్యపోషకుడు. సారంగు తమ్మయ్యలాంటి కవులకు ఆశ్రయమిచ్చాడు. మహమ్మదు కులీ ఆస్థానంలో శివధర్మోత్తరం, పద్మపురాణం మొదలైనవి వ్రాసిన రాజమల్లారెడ్డివంటి కవులు ఉన్నారు. ఈ మల్లారెడ్డి తన సమకాలికుడైన యింకొక కవిని ఇలా పేర్కొన్నాడు.

"శ్రీనిధి సాహితీయుతు ప్రతీతయశుజు కుతుపావనీశ్వరాస్థానమహాకవీంద్రు నిజదర్శన కౌతుకవైభవాగతు శ్రీనరసింహపండితవరేణ్య కుమారు గణేశధీరు సన్మానంలో ఎదుర్కొని నమస్కృతి చేసి వసింపజేయుచున్.('ఖుతుబ్షాహీ సుల్తానులు– ఆంధ్రసంస్కృతి'లో నిడుదవోలు శివసుందరేశ్వరరావుగారి వ్యాసం. కుతుబ్షాహీలు సంస్థానీధీశులు' పుట 85). 'ఖుతుబ్షాహీల ఆంధ్రభాషాపోషణము' అనే వ్యాసంలో సురవరం ప్రతాపరెడ్డిగా ఉదాహరించారు).

ఈ పద్యంవల్ల తెలియవచ్చే మహాకవీంద్రుడు ఏమి వ్రాశాడో మాత్రం తెలియదు. ఇతడు కుతుబ్షా ఆస్థానకవి అని తెలియడం సంతోషకరమైన విషయమే. ఇలాంటి తెలుగు కవుల సాహచర్యంవల్ల ప్రభువు కూడా తెలుగు పద్యాలు అల్లితే అదేం వింతకాదు. నిజానికి మహమ్మదు కులీ తెలుగులో స్వచ్ఛమైన కవిత్వం చ్పెపగలవాడట. దురదృష్టవశాత్తూ అతని ఆంధ్ర రచనలేమీ మనకు దక్కలేదు. అతడు పార్సీ, ఉర్దూ భాషల్లో చెప్పిన కావ్యాలు లభ్యమవుతున్నాయి. తమ రచనలను 'దివా' అనే సంకలనాలుగా సేకరించిన ఉర్దూ కవులలో మహమ్మద్ కులీ ప్రప్రథముడు. ఇతడు తన ప్రియురాలు భాగమతిపై చక్కని కవిత్వం చెప్పాడు. ఇతని గుప్తనామం 'మాని' అనే పదం, ఇతని దివాలు 1800 పేజీల గ్రంథమట. ఇందులో 50 వేల పంక్తులున్నాయట. దసరా, విజయదశమి మొదలైన పండుగలను సైతం వర్ణించాడట. ఇతని కవిత్వంలో ఎక్కువగా తెలుగు పదాలు ఉంటాయట, అయితేకాలంలో పుట్టిన తెలుగు గ్రంథాలలో ఎక్కువ ఉర్దూ పదాలు చోటు

చేసుకొన్నాయి. ఒక్క నవాబుల ఆస్థాన కవులేకాక ఇతర రాజ్యాలలోని కవులు కూడా ఈ అన్యదేశ్యాలను యథేచ్ఛగా వాడారు. నవాబుల పోషణలోని కవులు చేసినదానికన్న ఎక్కువగానే ఇతర ప్రాంతాల కవులు సాహిత్యాన్ని శ్రీమంతం చేశారు. వాస్తవానికి ఈ యుగంలోని ప్రముఖ కవులు ఆరవీటిరాజులకూ, ఆ ప్రభువుల ఆశ్రితులకూ అంకితాలు ఇచ్చినవాళ్ళే. తెనాలి రామకృష్ణుడు, పింగళి సూరన్న, రామరాజభూషణుడు మొదలైన ఆజానుబాహులు ఈ యుగంలోనివారే. మొల్ల బైచరాజు వెంకటనాథుడువంటి సత్కవులు కూడా ఈ కాలం లోనివారే. ఇటువంటి ప్రసిద్ధుల ముందు కొందరు మరుగునపడ్డా ఈ యుగంలో నవాబుల పోషణలో వర్ధిల్లిన కవులను గురించి తెలుసుకొనడం అవసరం.

మహ్మద్ కులీ 1580 నుంచి 1612 దాకా పాలించాడు. రాజ్యానికి వచ్చాక తన -యసి భాగమతికి హైదర్మహల్ అనే బిరుదు ఇచ్చాడు. ఆమె పేరు మీదుగా హైదరాబాద్ అనే పెద్ద నగరం కట్టించాడు. ఈ నిర్మాణం 1591లో జరిగింది. శాస్త్రీయ నిర్మాణ పద్ధతులలో, కళాదృష్టితో ఆనాడు కట్టిన నగరమే నేడు రాజధాని అయింది. ఆనాడు వేసిన సాహిత్యవీధులు ఉత్తరోత్తరా ఘంటాపథంగా కనిపిస్తున్నాయి.

**1.35 గోల్కొండ కుతుబ్‌షాహీ రాజ్యపతనం**

గోల్కొండ వైభవాన్ని చూసి కన్నుకుట్టిన మొగలాపాదుషా ఔరంగజేబు క్రీ.శ. 1887లో దీనిని ముట్టడించి స్వాధీనం చేసికున్నాడు. తానీషాను, అక్కన్న మాదనలను బంధించి కొంతకాలానికి చంపించాడు. ఔరంగాబాదు రాజధానిగా ఈ ప్రాంతంలో పాలించడానికి సుబేదారులను నియమించాడు. క్రీ.శ. 1885లో అట్లా సుబేదారుగా నియమింపబడిన వ్యక్తి కమ్రుద్దీన్ నిజాం ఉల్-ముల్క్-ఆసిఫ్ అనేవాడు. ఈతడు క్రమంగా బలపడి మొగల్ సామ్రాజ్య ప్రక్షీణదశలో స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. క్రీ.శ. 1846లో దక్కన రాజాధీనేతగా సింహాలను అధిష్టించాడు. మహారాష్ట్రవీరుల దాడులధాటికి భయపడి రాజధానిని ఔరంగాబాదు నుండి హైదరాబాదుకు మార్చుకున్నాడు. ఇంతటితో హైదరాబాదు సంస్థానం ఏర్పడి నిజాం నవాబుల పరిపాలన ప్రారంభమయ్యింది. ఆసఫ్‌జాహీ వంశంవారు నిజాం అనే బిరుదును ధరించి హైదరాబాదును పాలించిన నిజాం నవాబుల వరుస క్రమమిది.

హైదరాబాదు సంస్థానం- నిజాం నవాబుల పరిపాలన క్రమం

1. కమ్రుద్దీన్ నిజాం-ఉల్-ముల్క్-ఆసఫ్ ఝా క్రీ.శ. 1724-1748
2. నిజాం ఆలీఖాన్ క్రీ.శ. 1761-1803
3. నిజాం సికిందర్ ఝా క్రీ.శ. 1803-1829
4. నిజాం నాసిరుద్దౌలా క్రీ.శ. 1829-1887
5. నిజాం అఫ్జల్ ఉద్దౌలా క్రీ.శ. 1857-1869

6. నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ క్రీ.శ. 1869–1911

7. నిజాం మీర్ ఉస్మానాలీఖాన్ క్రీ.శ. 1911–1948

మొదటి నిజాం మరణించిన తరువాత వారసత్వానికై జరిగిన పెనుగులాటలో నాసిర్‌జంగ్, ముజఫర్ జంగ్, సలాబత్ ఖాన్‌లు వరుసగా ఒక్కొక్కరు తలా కొన్ని సంవత్సరాల చొప్పున గద్దెనెక్కారు.

క్రీ.శ. 1924 నుండి 1948 వరకు సుదీర్ఘ కాలం ముస్లిముల ఏలుబడిలోనున్న ప్రాంతమిది. దక్షిణభారతానికి ఇంతకాలం ముస్లింలక్రింద నలిగిన ప్రాంతం మరొకటి లేదు. ఇందులో మొదటగా ఫారశీ రాజభాషగా అధికారం చలాయించింది. తరువాత ఉర్దూ రాజభాషగా అయింది. ఆరవ నిజాం మీర్ మహబూబ్ ఆలీఖాన్ క్రీ.శ. 1883 పారసీ స్థానంలో ఉర్దూను రాజభాష చేశాడు. ఈ క్రొత్త అధికార భాషను అతివేగంగా మిక్కిలి బలాత్కారంగా ప్రజలపై రుద్దడం తండ్రీ కొడుకులైన చివరి ఇద్దరు నిజాం నవాబులు మహ బూబ్లీఖాన్, ఉస్మానాలీఖాన్లు చేసిన ప్రయత్నంలో తెలుగు పూర్తిగా అణగారి పోయినది.

గోల్కొండ సుల్తానుల కాలంలో వేసిన తెలుగుభాషా సాహిత్య లతలు నిజాం నవాబుల కాలంలో క్రమంగా వాడి చివరికి ఎండిపోయినదన్న నతిశ యోక్తికాదు. అక్కన్న మాదన్నల కాలంలో తెనాలి రామలింగడు అనే కవి ఉన్నాడు. అతని తరువాత హైదరాబాదు నగరంలో దాదాపు రెండువందల సంవత్సరాల కాలం కవిశబ్దవాచ్యుడైన తెలుగువాడు కలికమునకైన కనిపించలేదు. విషయం పూర్వోక్తం, పందొమ్మిదవ శతాబ్ది తొలిపాదంనుండి కొందరు ఉద్భవించారు. వారిలో ఒక్కరు కూడా నిజాం మన్ననలు పొందలేదు. నిజాం ప్రభువుల పోషణకు నోచుకోలేదు. వారు నిజాం దురాగతాలను ప్రతిఘటించడానికి ప్రతిక్రియాత్మకంగా బయలుదేరిన మహనీయులే. ఆ మాటకొచ్చిన నవాబులు ఉర్దూ కవులను సైతం పోషించినట్టు కనబడలేదు. వీరు ఔరంగజేబు వారసులమని పేర్కొన్నారు.

## 1.36 తెలంగాణలో పర్యాటక రంగం

గోల్కొండ కోటకు సంబంధించి పర్యాటక దృష్టితో చెప్పుకోదగ్గ విశేషాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ భూభాగమంతా శిలామయం. అందుకే దీన్ని దక్కన్ పీఠభూమి అంటారు. దక్షిణ బాలాఘాట్ గుట్టలమీద గోల్కొండ రాజ్యం వెలిసింది. 120 మీటర్ల ఎత్తున్న నల్లని కొండ మీద గోలకొండ కోట నిర్మాణం జరిగింది. పట్టణమంటే గోల్కొండ పట్టణమనే దక్షిణభారతంలో ప్రఖ్యాతి పొందిందని సుప్రసిద్ధ చరిత్రకారులు ఆదిరాజు వీరభద్రరావుగారు పేర్కొన్నారు.

గోల్కొండ కోట మూడు కోటల సముదాయం. 87 బురుజులతో 8 దర్వాజాలతో ఏడున్నర కిలోమీటర్లమేర వైశాల్యం కలిగివున్న కోట ఇది. ఫతేదర్వాజా, బహమనీ దర్వాజా, మక్కా దర్వాజా, బంజారా దర్వాజా, పటాన్ చెర్వు దర్వాజా, జమాలీ దర్వాజా, నయాఖిలా దర్వాజా, మోతీ దర్వాజా అన్నవి ఈ ఎనిమిది దర్వాజాలు. గిరుల సముదాయం ఉన్నందుకు ఇది గిరి దుర్గం. రాతి కట్టడం

కూడా. చుట్టూ బ్రహ్మాండమైన కందకాలుండటం వల్ల, మూసీనదికి వరదలు వచ్చినప్పుడు పూర్తిగా నిండిపోయే అవకాశం ఉన్నందున ఇది జలదుర్గం కూడా. ఈ కోటలోని పట్టణ నిర్మాణానికి ప్రణాళిక రచించినవాడు ఆజంఖాన్ అనే ఇంజినీరు. అప్పుడాయన దీనిని అనేక మొహల్లాలుగా విభజించాడట. హక్షీ కమాన్, 'దికాబ్‌ంజ్', కటోర హవుజ్, మీర్ జుమ్లా మొహల్లా, మాదన్నా మొహల్లా వంటివి కొన్ని మొహల్లాలు. అప్పట్లో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు వేల సంఖ్యలో తిరగాడేవి. కనుక వీధులు విశాలంగా ఉండేవి. పడమటి దిక్కులో రాజభవనాలుండేవి. తూర్పు, దక్షిణ, ఉత్తర ప్రాంతాలలో ప్రజలు నివసించేవారు.

ఇబ్రాహీం కుతుబ్‌షా సౌందర్యదృష్టి కలవాడు. కోటలోపల అందమైన మేడలు నిర్మించుకొని ఉండవలసిందిగా అతడు ధనవంతులను, సర్దార్లను ఆదేశించటంతో, వారు పోటీలు పడి భవనాలను నిర్మించుకున్నారు. క్రమంగా కచేరీ భవనాలు, దేవాలయాలు, మసీదులు, ధర్మశాలలు, భిక్షుక గృహాలు, అందమైన తోటలు, పాఠశాలలు, స్నానమందిరాలు నిర్మించబడ్డాయి. అప్పటి చరిత్రకారులు 'నగీనాబాగ్'ను అత్యంత సుందరమైన ఉద్యానవనంగా వర్ణించారు. అందాన్ని భద్రతను దృష్టిలో ఉంచుకొని రాజులకోసం నిర్మించిన భవనాల వరుసను షాహీమహల్ అంటారు. వీటిలో 'దిలఖుషా మహల్' అత్యంత సుందరమైంది. ఇందులో పారశీక దేశపు రాయబారికి నివాసం ఏర్పరచటం జరిగింది.

యుద్ధ భటులకు ప్రత్యేకంగా రెండు బారకాసులుండేవి. ఆ రోజుల్లోనే ఇప్పుడు మనం వింటున్న Roof Gardens పెంచేవారు. మేడల పైభాగంలో సారవంతమైన మట్టిని పరిచి పెంచిన అందమైన ఉద్యానవనాలు కన్నుల పండుగ చేసేవి. ఇంతపైభాగానికి నీళ్ళను పంప్ చేసే విధానం అప్పటి ఇంజినీర్ల ప్రతిభకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. ఇట్లాంటి ఏర్పాటు ఒక బాబిలోనియాలో ఉండేదని ఆ తర్వాత మనదేశం మొత్తం మీద కేవలం గోలకొండలో మాత్రమే ఉండేదని ఆదిరాజు వీరభద్రరావుగారు పేర్కొన్నారు.

మజ్నూ అనే బురుజు సమీపంలో 'బొలబోవా' అనే మహావృక్షం ఒకటి ఉండేదట. దాని మొదలు చుట్టు కొలత 80 అడుగులుండేదని చెప్పుకుంటారు. కటోరా హౌజ్ అనే జలాశయం కూడా ఉండేది. ఎండాకాలం ధనవంతుల విహార స్థలంగా ఇది ఉండేది. మొత్తం మీద చివరి సుల్తాన్ కాలం నాటికి గోలకొండలో 40 వేల ఇండ్లు ఉండి ఉంటాయని, సుమారు రెండు లక్షల ప్రజలు ఉండివుంటారని ఊహించవచ్చు. మంచినీటికి ఏ మాత్రం కొరత ఉండేది కాదు. కోట కోసం సమీపంలో ప్రత్యేకంగా ఒక చెరువును త్రవ్వించటం జరిగింది. ఆ చెరువులోని నీళ్ళు మట్టిపైపుల ద్వారా కటోరా హౌజ్లోనికి వచ్చి పడేవి. అక్కడినుండి భిన్న ప్రాంతాలలో ఉన్న హౌజులకు వాటి నుండి నివాస స్థానాలకు వీధులకు సరఫరా అయ్యేవి.

తూర్పువైపు ఉన్న బాల హిస్సార్ దర్వాజా రాకపోకలకు ప్రధానమైనది. విశాలమైన ఈ

ద్వారం గుండా లోనికి ప్రవేశించిన తర్వాత చప్పట్లు చరిస్తే, దీని ప్రతిధ్వని 450 మెట్లపైభాగంలో ఉండే బారాదరీలో వినిపిస్తుంది. శతాబ్దాలు గడిచినా పాడుకాని పద్ధతిలో ధ్వనిశాస్త్ర నిపుణులు దీన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన ద్వారం దగ్గర చీమ చిటుక్కుమన్నా తెలుసుకునే పద్ధతిగా దీన్ని అర్థం చేసుకోవలసివుంది.

రాజుగారి భవనం అత్యంత భద్రతావలయంలో ఉండేది. 12 ద్వారాలు దాటితే గాని ఈ భవనం చేరగలిగేవారు కాదు. విదేశీ వర్తక వ్యాపారాల ద్వారా ఖజానా నిండుగా ఉండేటట్లు ప్రతి సుల్తాను చూసేవాడు. గోల్కొండ వజ్ర వైఢూర్యాలకు పుట్టినిల్లు కోహినూర్ వజ్రమే కాక, హెరీప్ డైమండ్, నసాక్ డైమండ్ వంటి అనేక వజ్రాలు గోలకొండ గనుల్లో లభ్యమయ్యాయి. కోహినూర్ వజ్రం అనేకసార్లు చేతులు మారి ప్రస్తుతం బ్రిటిష్ మహారాణి కిరీటంలో పొదుగబడి ఉంది. సందర్శకులను ఆకర్షించే అనేక నిర్మాణాలు ఈ కోటలో ఉన్నాయి. రెండంతస్తుల ఆయుధాగారం కొంత శిథిలావస్థలో ఉన్నా ఆకర్షణీయంగానే వుంది.

పై భాగంలో రెండస్తుల భవనంలో దివానే ఆమ్ ఉంది. ఈ ప్రాంగణం నుండి కోట బయటి భాగంలో జరిగే వ్యవహారాలను, ముఖ్యంగా శత్రువుల జాడను కనిపెట్టవచ్చు. రాణిమహల్గా చెప్పుకునే ప్రాంతంలో ముఖ్యమంత్రిగారు 15 ఆగస్టునాడు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్నారు. ప్రజలు ఆసక్తితో చూసే వాటిల్లో 'రామదాసు చెరసాల' ఒకటి. ఈ చెరసాలలో 12 సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉన్న రామదాసు సీతారామలక్ష్మణుల విగ్రహాలను చెక్కి వాటికి పూజలు చేశాడు. వాళ్ళను ఉద్దేశించే కొన్ని వందల కీర్తనలను గానం చేశాడు. తానీషా నమ్మిన బంటు, రాజభక్తుడైన అబ్దుల్ రజాక్ లారీ ఔరంగాజేబు సైనికులతో ప్రాణాలకు తెగించి పోరాటం చేశాడు. 72 కత్తిగాట్ల మూలంగా అతడు యుద్ధ భూమిలో పడిపోయిన చోటును కూడా సందర్శకులకు చూపిస్తారు. ఇది నగీనాబాగ్ దగ్గర ఉంది. అతడు చావలేదు. ఆ తర్వాత అయిష్టంగా ఔరంగాజేబు దర్బారులో కొంతకాలం ఉద్యోగిగా ఉన్నాడు.

కిలోమీటర్ దూరంలో కుతుబ్షాహీ సమాధులు ఉన్నాయి. తానీషా సమాధి తప్ప తక్కిన సుల్తాన్ల సమాధులన్నీ హుందాగా నిర్మించబడ్డాయి. నిర్మాణపరంగా ఎంతో ప్రసిద్ధికెక్కిన గోలకొండ, చరిత్ర సంస్కృతులకు సాహితీ గరిమకు కూడా ప్రసిద్ధి చెందింది. కోహినూర్ వజ్రం కన్నా విలువైన మత సామరస్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన రాజ్యంగా కూడా గోలకొండ చరిత్రలో నిలిచివుంటుంది. (అమ్మంగి వేణుగోపాల్, ఆకాశవాణి నిర్వహించిన 'పర్యాటక తెలంగాణ'లో ప్రసారిత వ్యాసం, 2017)

కుతుబ్షాహీల యుగం వచ్చినప్పటికి హిందువులను ఆదరించి మంచి మంచి పదవులు ఇచ్చారు. వారి ఆస్థానంలో కవులను పోషించారు. వారిపైన అనేక మంది కవులు ఎన్నో చాటుపద్యాలు చెప్పారు.

# రెండవ అధ్యాయం

## రెండవ అధ్యాయనం

# కుతుబ్ షాహీల ఆస్థాన తెలుగు కవులు - పరిచయం

### 2.1. పరిచయం

కుతుబ్షాహీ సుల్తానులు స్వయంగా కవులు, పండితులు, కవి పండిత పోషకులు. వీరి కాలంలో పారశీక, ఉర్దూ, తెలుగు భాషా సాహిత్యాలు ఆదరింపబడినవి. విదేశీయులైనప్పటికీ వారు తమ రాజ్యంలో అధిక సంఖ్యాకులైన ప్రజలు వ్యవహరించే తెలుగు భాషను అలక్ష్యం చేయలేదు. రాజాజ్ఞలను పారశీక భాషలో జారీచేసినా వాటి తెలుగు అనువాదాలు కూడ తయారు చేయించేవారు.

ఇబ్రహీం కుతుబ్షాకు తెలుగు భాషా సాహిత్యాలతో మంచి పరిచయం ఉన్నది. ఈయన అనేకమంది తెలుగు కవులను పోషించి, వారిచేత 'మల్కిభరాముడు'గా పేరు పొందాడు. మహమ్మద్ కులీకుతుబ్షాకు కూడ తెలుగులో చక్కని పరిచయం ఉన్నది. ఈయన రచించిన ఉర్దూ కవితలో అనేక తెలుగు పదాలు చోటు చేసుకొన్నాయి. "ఈయన మాతృభాష తెలుగేమో అన్నంతగా దక్కనీ ఉర్దూలో కవితలు అల్లుతూ అనేక తెలుగు పదాలను ఉపయోగించాడు" అని షెర్వారీ పేర్కొన్నాడు.

కుతుబ్షాహీల ఆస్థానంలో తెలుగు కవులు – 1. అద్దంకి గంగాధరుడు 2. పొన్నికంటి తెలగన్న 3. సారంగ తమ్మయ్య 4. కందుకూరి రుద్రకవి 5. నేబతి కృష్ణమంత్రి 6. గణేశుడు

ఉర్దూ కవులు – తబయా, జుహరీ, నుస్రతీ, ముల్లాఖియా, ఫిరోజ్

సంస్కృత కవులు – గణేశన్

### 2.2 ఉర్దూ భాషా వికాసం

ఉర్దూ భాషా చరిత్రలో కుతుబ్షాహీల కాలానికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఉర్దూ భాషకు పుట్టినిల్లు ఉత్తర భారతదేశం అయినప్పటికీ దక్కను ప్రాంతంలోనే అభివృద్ధి పొందినది. దక్కనును పాలించిన అదిల్ షాహీలు, కుతుబ్షాహీలు ఉర్దూ భాషా వికాసానికి ఎనలేని సేవ చేశారు. దక్కను ప్రాంతంలోని ఉర్దూ 'దక్కనీ ఉర్దూ'గా పేరు పొందినది. ఇబ్రహీం కుతుబ్షా కాలంలో అనేకమంది ఉర్దూ కవులు ఉండేవారు. వీరిలో ఫెరోజ్ 'తేసల్ నామా' అనే కావ్యాన్ని రచించాడు. ఆలీపుర్సీ అనే కవి ఉర్దూలో 'సనల్ నామా కుతుబ్షా హే' అనే గ్రంథాన్ని రచించాడు. మహమ్మద్ కులీ కుతుబ్షా కాలంలో సాహిత్యం ఉచ్ఛ స్థితికి చేరుకున్నది. మహమ్మద్ కులీకుతుబ్షా స్వయంగా గొప్పకవి. ఇతడు 'మాని' అనే కలం పేరుతో ఉర్దూ, పారశీక భాషలలో అనేక కవితలను రచించాడు. ఈయన ఆస్థానంలోని వజ్ అనే కవి 'కుతుబ్–ఎ–ముస్తరి', 'లైలామజ్నూ' అనే కావ్యాలను రచించాడు. ఉర్దూ భాషకు సుల్తాను కులీ ఛాసర్ వంటివాడని షెర్వానీ అభిప్రాయం.

అబ్దుల్లా కుతుబ్షా స్వయంగా గొప్పకవి. ఈయన ఆస్థానంలోని సుప్రసిద్ధ ఉర్దూ కవులైన

'గవాసీ' 'తూత్నామా' అనే గ్రంథాన్ని, ఇబ్నె నిషాతి 'ఫూల్ బన్' అనే గ్రంథాన్ని రచించారు. ఇందులో 'తూతానామా' సంస్కృత శుకసప్తశతికి ఉర్దూ అనువాదం. 'ఫూల్బన్' కుతుబ్షాషాహీ యుగంలో వెలువడిన కావ్యాల్లో విశిష్టమైనదిగా పండితులచే గుర్తింపబడినది.

కుతుబ్షాహీ సుల్తానులలో చివరివాడైన అబుల్ హసన్ ఉర్దూ, పారశీక భాషలలో గొప్పకవి. ఈయన ఆస్థానంలోని ఉర్దూ కవులలో షాకులీఖాన్, గులాం ఆలీ ముఖ్యులు. జాయేసే రచనయైన పద్మావతీ కావ్యాన్ని గులాం అలీ ఉర్దూ భాషలోకి అనువదించాడు.

కుతుబ్ షాహీ కాలంలో పారశీక భాషకు కూడ మంచి ఆదరణ లభించినది. ఈ కాలంలో వెలువడిన పారశీక సాహిత్యంలో 'ఖుర్షా' వ్రాసిన 'తారీఖ్ ఎల్చి నిజాంషా', అలీచిన్ తైఫూర్ రచించిన 'హద్దై ఖుల్ సలాతిన్' అనే గ్రంథాలు ప్రధానమైనవి.

## 2.3 తెలుగు సాహిత్యం

మల్కిభరాం ఆస్థానంలో అష్టదిగ్గజాలు ఉండేవారట. వారెవరెవరో తెలియదు. ఏమి వ్రాసిరో? తెలియదు. వారు పేర్లు పొన్నగంటి తెలగన్న, అప్పలాచార్యులు, అద్దంకి గంగాధరుడు, గణేశుడు (సంస్కృతకవి), మరింగంటి సింగరాచార్యులు మొదలగు వారు ఉండవచ్చు. గోలకొండ సామ్రాజ్యం విజయనగర సామ్రాజ్యానికి రాజకీయంగా అయినప్పటికి (1550 తరువాత) కొంత వారి ఇరువురి రాజ్యాల మధ్య వైర్యం పెరగినప్పటికి సాహిత్య విషయంలో మాత్రం కవులు పరస్పరం కలుసుకునే సాంప్రదాయం ఉండవచ్చు. రాజులు రాజ్యాల కోసం, పదవుల కోసం యుద్ధాలు చేస్తూ ఉన్న విద్యాధికులు, కవులు, పండితులు, సామాన్య ప్రజానీకం మాత్రం ఆ కాలంలో కలసిమెలసి ఉండెవారు. రాజులు అధికార దాహం కొరకే కత్తులు పట్టుకున్నారు. కాని దానిని కవితారంగంలో వినియోగించలేదు. ఈ విషయం నిజమవడానికి నాటి సాహిత్యం వారిలో పోటిపడి చేసిన రచనలు ఆధారాలు. అప్పటికే విద్యానగరమైన విద్యానగర రాజవీధులలో శ్లేష,ద్వ్యర్థి రచనలు ప్రకాశమానంగా వెలుగుతున్నవి. రామరాజ భూషణుడు, పింగళి సూరన ప్రఖ్యాతులైనారు. ఈ విషయాలు గ్రహించి గోల్కొండ కవులు నూత్నమార్గాలలో రచనలు చేయడానికి ప్రయత్నించారు. సాహిత్యంలో నూతనత్వమన్నది ఒక విధంగా చిత్రకవితా పదాలకే చేరుతుంది.

కుతుబ్షాహీలు తెలుగు సాహిత్యాన్ని కూడ పోషించారు. కవులను, పండితులను ఆదరించి వారికి మణి మాన్యాలను దానం చేసి 'ఆంధ్ర సుల్తానులు'గా పేరు పొందారు.

'మల్కిభరాం'గా పేరుపొందిన ఇబ్రహీం కుతుబ్షా ఉర్దూ ముషైరాల (కవి సమ్మేళనాల) వలె తెలుగు ముషైరాలను ఏర్పాటుచేసి కవులను, పండితులను సత్కరించేవాడు. 'నిరంకుశోపాఖ్యానము', సుగ్రీవ విజయం (యక్షగానం) 'జనార్ధనాష్టకము'లను రచించిన కందుకూరి రుద్రకవికి ఇబ్రహీం కుతుబ్షా నెల్లూరు జిల్లాలోని రెంటచింతల/ చింతలపాలెం గ్రామాన్ని దానం చేశాడు. అద్దంకి గంగాధర కవి 'తపతీ సంవరణోపాఖ్యానం' అనే గ్రంథాన్ని ఇబ్రహీం కుతుబ్షాకు అంకితం ఇచ్చాడు.

కుతుబ్షాహీ సుల్తానులవలెనే వారి సర్దారులు కూడ తెలుగు భాషను ఆదరించారు. ఇబ్రహీం సర్దారులో ఒకడైన అమీర్ ఖాన్ 'యయాతి చరిత్ర' రచించిన పొన్నగంటి తెలగన్నను ఆదరించాడు. 'యయాతి చరిత్ర' తెలుగులో మొట్టమొదటి అచ్చ తెనుగు కావ్యము. మహమ్మద్ కుతుబ్షా కాలానికి చెందిన సారంగు తమ్మయ 'వైజయంతి విలాసం' అనే శృంగార కావ్యాన్ని రచించాడు. 'శివధర్మోత్తరం', 'పద్మపురాణం', 'షట్చక్రవర్తి చరిత్ర' అనే గ్రంథాలను రచించిన మల్లారెడ్డి మహమ్మద్ షా రాజ్యంలోని ఒక జాగీర్దారు.

'దశరథ రాజనందన చరిత్ర' రచించిన మరిగంటి సింగనార్యుడు, 'రాజ నీతి రత్నాకరం' వ్రాసిన నేబతి కృష్ణయామాత్యుడు కుతుబ్షాహీ కాలంనాటి సుప్రసిద్ధకవులు. పద కవితా పితామహుడైన క్షేత్రయ్య అబ్దుల్లా కుతుబ్షా చేత సత్కరింపబడినాడు. భద్రాచల రామదాసుగా ప్రసిద్ధిచెందిన కంచర్ల గోపన్న రచించిన 'దాశరథి శతకం' 'భద్రాద్రి రామదాసు కీర్తనలు' నేటికీ తెలుగు వారికి సుపరిచితములు, కుతుబ్షాహీల కాలంలో తెలుగుపై పారశీక, ఉర్దూ భాషల ప్రభావం అధికమైంది. ప్రాచీన కాలంలో అరుదుగా కనిపించే అన్యదేశీయాలను ఈ కాలంనాటి కవులు విరివిగా వాడసాగారు. పాలవేకరి కదిరీపతి రచించిన 'శుకసప్తతి'లో పారశీక ఉర్దూ పదాలేకాక వాక్యాలు కూడ సందర్భోచితంగా వాడబడినవి.

## 2.4 అద్దంకి గంగాధరుడు

అద్దంకి గంగాధరుడు సుమారు క్రీ.శ. 1550 ఉండేవాడు. తాను వ్రాసిన 'తపతీసంవరణోపాఖ్యానా"న్ని మల్కిభరాంకు అంకితమిచ్చాడు. మల్కిభరాం మొట్టమొదటి తెలుగు కావ్యాన్ని అంకితం పుచ్చుకున్న ముస్లిం ప్రభువు. ఈ కావ్యంలోని కథాభాగం చాలా చిన్నది. మహాభారతము నుండి గ్రహించబడింది. తపతి సూర్యుని కుమార్తె. సంవరుణుడనే రాజు ఆమెను చూసి మోజుపడి, పెండ్లిమాట చెప్పేలోగానే ఆమె అదృశ్యమైపోయింది. పట్టువీడని సంవరణుడు వసిష్ట మహర్షిని సూర్యునివద్దకు రాయబారానికి పంపి చివరకు పెండ్లి చేసుకుంటాడు.

### 2.4.1 సత్కవులపై ఆదరణ

కందం. మొన్నటి సంస్కృత కవులను
విన్నాణిపు దెలుగు కవుల వేడుక మీరన్
సన్నుతులొనర్చి యధునీ
కోన్నత సత్కవుల కరుణ నూర్జితమతినై (తపతీ,1-8)

### 2.4.2 కుకవులు

కందం. లండ కుకవులును కొందరు
పండిత మానీంద్రులగుచు పలికిన నేమీ

మొండేమి యనక వారికి
దండము లొనగూర్చిరేని ధన్యులు సుకవుల్ (తపతీ, 1-8)

### 2.4.3 సత్కవిత

కందం. తిన్నని పదముల నడవడి
జెన్నయి పలుకులను రసము చిప్పిలు చుండున్
సన్నపు వార్త నటించగ,
నన్నువ సతివోలె గలిత యమరగవలదే? (తపతీ,1-17)

### 2.4.4 పాండిత్యం

తే.గీ. నాకముననున్న దేవతా నీకమెల్ల
జంద్రబింబాస్య పూర్వపక్షంబు జేర్చి
పిదపవారల ముఖచంద్ర బింబములను
నవరపక్షంబు జేసె నత్యద్భుతముగ (తపతీ, 2-65)

### 2.4.5 సంగీత పాండిత్యం

తే.గీ. భాస్వరంబైన మదకోకిల స్వరంబు
పంచమంబని పెద్దలు పల్క విందు
మీ మధుర భాషికీ మధ్య సీమకెల్ల
మద్యముగ బౌట యాశ్చర్యమహిమ యెపుడు (తపతీ, 4-61)

గోల్కొండ రాజైన మల్కిభరాముడు అని పిలవబడిన ఇబ్రహీం కుతుబ్‌షా వద్ద ఆస్థాన కవిగా ఉన్నాడు. ఇతను 'తపతీసంవరణోపాఖ్యానం' అనే శృంగార ప్రబంధం రచించాడు. ఈ శృంగార ప్రబంధాన్ని ఇబ్రహీం కుతుబ్‌షాకి అంకితమిచ్చాడు.

సీ॥ సకలవేదపురాణశాస్త్ర పారగులైన
యొంటరి విద్వాంసు లొక్కచోట
నష్టభాషలయందు నాంధ్యంబు లేకుండు
హెుంతకారికవీంద్రు లొక్కవంక
గజపతి నరపతి క్ష్మా భర్త లంపిన
యెడికంపురాయబార్లొక్కదండ
మేరుమందరముల మించ గల్గినమన్ని
యులు దండనాథు లొక్కొక్కయెడల
తే.గీ. జేరికొల్వ భద్రాసనాసీనుడగుచు
రమ్యగుణహారి మల్కిభరామశౌరి

భారతక్షీరమయసింధుబంధమధ్య
లలిత పుణ్యకథాసుధాలహరి దేలి. (తపతీ, 1-14)

దక్షిణ హిందూదేశంలో భామినీవంశీయ తురుష్కులు చివరిదశలో స్వతంత్రులైనారు. ఐదుగురు మహమ్మదీయ ప్రభువులలో నొకడైన గోలకొండ రాజ్యసంస్థాపకుడై క్రీ.శ. 1512వ సంవత్సరంలో మొదలు 1543సం॥ రాజ్యాలు చేసిన కుతుబ్‌షాహీ ఇబ్రహీం నాలుగవ పుత్రుడు. గోలకొండ రాజ్యస్థాపకుడైన కుతుబ్‌షా హిందువులను మాత్రమేకాక మహమ్మదీయులను హితమనేకులను జయించి తన రాజ్యాన్ని వ్యాపింపచేశారు. అతని విజయాలను గూర్చి తపతీసంవరణంలోని ఈ క్రింది పద్యము కొంత వివరించుచున్నది-

సీ॥ పడమటను సవాయి బసవని గాజేసి
యచట గొయ్యలకొండ నావరించె
దమదిమల్లాఖాను దక్షిణంబున గొట్టి
హరియించె బానుగ ల్లాదిగిరుల
నుత్తురంబున బరీదోడి పాఱగదోలి
మెతుకుదుర్గం బాక్రమించి మించె
బ్రథమదిక్కున నొడ్డి పాత్రసామంతుల
ధట్టించి కంబముమెట్ట గొనియె
తే.గీ. నతనిబొగడంగ దగదె యాచతురసీతి
రూఢిగిరిదుర్గలుంతనప్రౌఢ తేజు
వాహశిఖరాధిరోహ రేవంతమూర్తి
కుతుబుశాహినిక్ష్మాపాలు గుణవిశాలు (తపతీ, 1-24)

ఆంధ్రసాహిత్యాన్ని ఎంతగానో ఆదరించి, తెనుగు కవులను పోషించి మల్కిభరాంపాదుషా ఎన్నో కృతులను అంకితం పుచ్చుకొన్నాడు. అందులో చెప్పుకోదగ్గది 'తపతీసంవరణోపాఖ్యానం'. ఇది అద్దంకి గంగాధరకవి రచించాడు. ఇతడు మహమ్మదీయ ప్రభువులకు కావ్యాలను అంకితం చేసినవాళ్ళలో మొదటివాడని ప్రతీతి. అయితే తపతీసంవరణోపాఖ్యానాన్ని అంకితం పుచ్చుకొనడానికి ముందు మల్కిభరాం ఎన్నో కావ్యాలను అందుకొన్నాడు. ఈ సంగతి కవే తన కృతిలో చెప్పుకున్నాడు అతనితో మల్కిభరాం ఇలా అన్నాడట-

ఉ. పెక్కుకృతుల్ చమత్కృతులు పెంపుగ నందితిగాని నీదు ప
ద్యక్కృతికన్యపై గల మమత్వము వర్తిల దందు లెక్కకుం
బెక్కువగాగ గోపికలు మించి వసించిన నేమి రాధపై
మక్కువ యెక్కువై మిగుల మన్ననపేయడె శౌరి వేడుకన్? ((తపతీ,1-18)

తనను శ్రీకృష్ణునితోనూ, గంగాధరకవి కావ్యకన్యను రాధతోనూ పోల్చుకొన్న మల్కిభరాముడే 'భారతాఖ్యానమందు గలుగు తాపత్యచరితంబు' ఘనత మెరిసేటట్టు 'వివిధ శృంగారమహిమల'తో విస్తరిస్తూ తన పేర చెప్పమని కవిని పురమాయించాడు. (తపతీ. 1–19) తపతీసంవరణోపాఖ్యానం మహాభారతంలోని ఆదిపర్వంలో ఉన్నది. దానిని నన్నయ్యగారు 23 గద్యపద్యాలలో వ్రాశారు. (ఆది. 7:68–90). దీనినే గంగాధరుడు పెంచి, అష్టాదశవర్ణనలు చొప్పించి ఐదాశ్వాసాల కావ్యంగా వ్రాశాడు.

మహాభారతంలోని కథ చాలా చిన్నది. సూర్యునికి తపతి అనే ఒక కుమార్తె ఉంది. ఆమెను ఎవరి కిచ్చి వివాహం చేద్దామా అని ఆడపిల్లలను కన్న ప్రతితండ్రికి ఈ ఆలోచన ఉంటుంది. అలాగే సూర్యుడుకూడా ఆలోచించాడు. చివరికి భూమిమీద తనలాగా వెలిగే సంవరణునికిచ్చి పెళ్ళిచేద్దామని నిశ్చయించాడు. సంవరణుడు ఒకనాడు వేటకు వెళ్ళి ఒక కొండకోనలో ఒక అమ్మాయిని చూసి ముగ్ధుడై మోహించాడు. అంతలో ఆ పిల్ల అదృశ్యమైంది. నేలమీదపడి విలపించాడు. ఆమె దయతలచి కనబడింది. తనను గాంధర్వరీత్యా వివాహము చేసుకొమ్మన్నాడు. ఆ చిన్నది తాను తండ్రి చాటు బిడ్డనని చెప్పింది. మా నాన్న అడగండన్నది. ఇంతకూ ఆ పిల్లదాని తండ్రి సూర్యుడే. అయితే తనకా పిల్లనిద్దామని సూర్యుడు నిశ్చయించుకొన్నట్లు సంవరణునికి తెలియదు. తపస్సు చేసి ఎలాగైనా సూర్యుణ్ని మెప్పించి, అతనికి అల్లుడవుదామని రాజు దీక్ష తీసుకొన్నాడు. ఆ తపస్సుతో చిక్కి సగమయ్యాడు. ఇది అతని కులగురువు వసిష్ఠుడు చూశాడు. వెంటనే సూర్యలోకానికి వెళ్ళి చెప్పవలసిన నాలుగు మాటలు చెప్పి పెళ్ళికూతుర్ని వెంటబెట్టుకొని చక్కా వచ్చాడు. లక్షణంగా పెళ్ళి జరిగింది.

భారతంలోని ఈ కథను ప్రబంధంగా మార్చడంలో గంగాధరకవి చాలా మార్పులు చేశాడు. తపతికి సరియైన పెళ్ళికొడుకును వెదికే బాధ్యతను ఇంకెవరూ లేనట్టి ఆమె పెంపుడు చిలుక బుజాన వేసుకొని ఊరూరూ తిరుగుతుంది. హస్తినాపురం పాలించే సంవరణుని తోటలో ఆగి పనికట్టుకొని ఆ రాజుముందు తపతి అందాన్ని వర్ణిస్తుంది. ఆ అందాన్ని వినగానే అతడు మరులుకొన్నాడు. మన్మథావస్థల్లో పడ్డాడు. తపస్సుచేసి మెప్పిస్తే తప కూతుర్ని ఇవ్వకపోతాడా అని సూర్యుణ్ణి గురించి తపస్సు చేశాడు. సూర్యుడు ప్రత్యక్షమై మాటయిచ్చాడు. ఈ లోగా చిలుక తపతి వద్దకు వెళ్ళి సంవరణుని చక్కదనాన్ని వర్ణించింది. ఆ వివరాలు విని తపతి అతణ్ణి ప్రేమించింది. ఆమెకూడా సహజంగా మన్మథావస్థలకు లోనై మహాచెడ్డవిరహం అనుభవించసాగింది. తదుపరి సంవరణుడు వేటకు వెళ్ళాడు. తపతిని కలుసుకొన్నాడు. మూలంలోలాగ కొంత కథ నడిచింది. పెళ్ళిని కవి విపులంగా వర్ణించాడు. సంవరణ చరిత్రను తెలుగులో ఇంకొక కవికూడ రచించాడు. చదలువాడ మల్లన్న చేత విప్రనారాయణచరిత్రను అంకితంపుచ్చుకొన్న మాకరాజు తిమ్మరాజుకు లక్ష్మీపతిరాజు అనే తమ్ముడున్నాడు. అతణ్ణిగురించి మల్లనమూర్తి యిలా చెప్పాడు.

తే.గీ. పెక్కుమారులు పార్వతీప్రియరమాధి
పులకు జేయించెనపలక్షపూజనములు
వరుస జెప్పించికొనియె సంవరణచరిత
మెలమి మాకయలక్ష్మీ పతీశ్వరుండు (1-46)

మాకరాజు లక్ష్మీపతి చెప్పించుకొన్న 'సంవరణచరిత్ర'ను బహుశా చదలువాడ మల్లన్నే రచించి ఉంటాడని కొందరు పరిశోధకులు భావిస్తున్నారు. ఈ కథను సంస్కృతంలో పదవ శతాబ్దంలోనే నాటకంగా రచించినవారు లేకపోలేదు. క్రీ.శ. 935-955లమధ్య కేరళదేశాన్ని పాలించిన కులశేఖర పార్యలో వర్మ దీనిని ఆరంకాల దృశ్యకావ్యంగా రచించాడు. ఉర్దూ కవులపై కూడ ఈ సంవరణోపాఖ్యానపు ప్రభావం ఉందట. ఖులీఖుతుబ్షా ఆస్థానకవి 'వఝిహే' వ్రాసిన 'ఖుతముష్తరీ' అనే ప్రబంధంపై తపతీసంవరణపు ప్రభావమున్నదని డాక్టరు బిరుదురాజు రామరాజుగారు చెప్తున్నారు. నిజానికి మల్కిభరాముని ప్రణయగాథకూడ గంగాధరకవి వ్రాసిన ప్రబంధంలో సూచితమైందని వారి ఉద్దేశ్యం.

సమకాలిక ప్రణయ సన్నివేశాల నుండి కథకు కావలసిన సందర్భాలు అనేకం చేదుకొన్నాడో, లేదోగాని గంగాధరుడు తాను జీవిస్తున్న నాగరికతలోని యాంత్రిక సదుపాయాలను సమకూరుస్తున్న సాంకేతిక పరిజ్ఞాన విధాలను కొన్ని కొన్ని సూర్యుడు చోట్ల తెలియజేశాడు. సంవరణుని చూసిన చిలుక అతనితో ఇలా అంటుంది. "భవద్దర్శన ఘటీ యంత్రంబు మదీయమనఃకూప కథారసంబుల వెడలించుచున్న యది" ఆనాటి గోల్కొండ ఖిల్లాలో నూతులలోని నీళ్ళను ఘటీయంత్రాలు వెడలిస్తూ ఉండేవన్నమాట. ఇప్పటికీ, పాడుపడ్డ గోలుకొండ కోటలో నీటిసరఫరా కోసం ఏర్పాటు చేసిన మట్టిగొట్టాల అవశేషాలు గోడలపై భాగంలో కనబడుతూ ఉంటాయి. గంగాధరుడు ఇటువంటి సమకాలిక వర్ణనలు ఇతోధికంగా చేయలేదే అన్నదే విచారం.

కవికి తన ఏలిక సరదాలేమిటో తెలుసు. వాటిని తీర్చడానికే ప్రయత్నం ప్రభావితుడై యత్నించాడు. "నూతనాసక్తుమేగారె తలంప నెట్టి యెడలన్ సర్వంసహా ధీశ్వరులొ? అని ఒక అర్థాంతరన్యాసంలో గంగాధరుడు ప్రశ్నించాడు. (1-86). ఏలిక ఆసక్తి మేరకు, ఆనాటి సాహిత్య లోకపు "ఫ్యాషన్"లకు లోబడి వసుచరిత్రమూపులోనిదా అనిపించేటట్టు ఈ కావ్యాన్ని రచించాడు. అందుకే సాహిత్య చరిత్రకారులూ, విమర్శకులూ, కొన్ని కొన్ని అభిప్రాయాలకు వచ్చారు.

"తపతీసంవరణము సరసమయినదై మంచికల్పనలు గలిగి దాదాపుగా వసుచరిత్రమును బోలి వరలుచున్నది.'' అని కందుకూరి వీరేశలింగముగారు వ్రాశారు. అయితే పూండ్ల రామకృష్ణయ్యగారు తమ అముద్రితగ్రంథ చింతామణిలో దీనిని ఖండిస్తూ "వసుచరిత్రమునకు వసుచరిత్రమే సాటిగాని మరియొక గ్రంథము మన భాషలోనిప్పటికి లేదు" అన్నారు. పాటిబండ మాధవశర్మగారు తాము పరిష్కరించిన తపతీ సంవరణము పీఠికలో రెండుకావ్యాల సంవాదముల

కొన్ని చూపించి సముచిత చర్చ చేశారు. 'తపతీసంవరణము 1550 ప్రాంతమున సంకల్పింపబడి, రచింపబడి 1565 ప్రాంతమున ఇభరామునకు కూడా అంకితము చేయబడినది. వసుచరిత్రము 1570 తరువాత తిరుమలరాయలకు అంకితం చేయబడింది. ఎప్పుడు సంకల్పింపబడినదో, రచింపబడినదే చెప్పలేము. 1550కి పూర్వమే రచింపబడిందనడానికి చాలా దూరం కనిపిస్తుంది.' ఇంతటి దృఢనిశ్చయానికి వచ్చారు. కనుక మాధవ శర్మగారు. కచ్చితంగా ఒక విషయం ఆదిలోనే చెప్పారు. 'ముందువచ్చిన చెవులకన్న వెనుక వచ్చిన కొమ్ములువాడి' అన్నట్లు తపతీసంవరణమే ముందు పుట్టినా, తరువాత పుట్టిన వసుచరిత్రానికి ముందు ప్రచారం లభించింది. వసుచరిత్ర పద్యాలు ముందుగా చదివి ఉన్నవారు తపతీసంవరణ పద్యాలు వదిలి గంగాధరుడు, రామరాజభూషణుని అనుసరించెననుట సహజము. సాహిత్యచరిత్రకారులకు, విమర్శకులకు భ్రమలుగాని, అభిమాన, దురభిమానాలుగాని ఉండకూడదు. గంగాధరుడు తాను ఎవరెవరివల్ల ప్రభావితుడైనది ఒకపద్యంలో చెప్పాడు.

కం॥ మున్నటి సంస్కృత కవులను
విన్నాణపు దెలుగు గవుల వేడుక మీఁజన్
సన్నతులొనర్చి, యాధుని
కోన్నత సత్కవుల కరుణ నూర్జిత మతివై (తపతీ, 1-8)

మనం అరగండికి అంతుండదు. గంగాధరమని సమకాలికులే కొందరు లేనిపోని ఈ పద్యంలో చెప్పిన ఆధునికోన్నత సత్కవుల పేర్లు తెలియవు వీరేశలింగ సామ్యాలు తెచ్చారేమో కవి ఇలా అంటున్నాడు.

కం॥ లందరి కుకవులు కొందఱు
పండిత మావీంద్రులగుచు బలికిన నేమిన్
యెందేమి యనక వారికి
దండములోన గూర్చిరేని ధన్యులు సుకవుల్ ((తపతీ, 1-9)

గంగాధరుడు ధన్యుడే. తన విషయములోనేకాదు, తనకవిత విషయంలో తన ఇభరాము కూడా సత్ప్రవర్తనను వాంఛిస్తాడు.

కం॥ తిన్నని పదముల నడపడి
జెన్నయి పలుకులను రసము చిప్పిలు చుండన్
సన్నపు వార్త నటించగ,
వన్నవ పతివోలె గవిత యమరగవలదే! (తపతీ, 1-17)

సతివంటి కవితలు చెప్పిన గంగాధరుడు సత్కవే. ఇతని కావ్యం వందకు రసబంధురమే. "ముక్తమైన జలాశయంబు చందంబున" కనబడే కావ్యంలా వెతికితే వసుచరిత్రలాగే కొన్ని గడుసు పోకడలు కనబడతాయి.

రామరాజభూషణునిలాగ అద్దంకి గంగాధరుడు కూడ అక్కడక్కడ తన వైదుష్యాన్ని ప్రదర్శించుకొన్నాడు. అసంభవమైనదానిని ఆకాశపుష్ప మనడం పరిపాటి. ఆడవాళ్ళ నడుమును ఆకాశంతో పోల్చినప్పుడు వాళ్ళ సీతము మిక్కిలిని పొన్న పువ్వుతో పోల్చి కవి ఆకాశపుష్పాన్ని సాధించాడు. నభః కుసుమ మాలికా వికాసంబులాశ్రయా సిద్ధంబులను నైయాయిక సిద్ధాంతంబు ప్రత్యక్ష ప్రమాణంబున బూర్వపక్షంబు గావింపంజాలిని నెన్నడిమిపొక్కిలి పొన్నపూవుల వలనను. అంటూ హస్తినాపురంలోని వర్ణించే సుదీర్ఘవచనంలో చెప్పాడు.

మన ప్రబంధాల్లో కవులు సంగీతజ్ఞానాన్ని ఏదో ఒకకల్పంలో చూపించడం పరిపాటి. కృతిపతి ఇభరాముడు సంగీత రసైకలోలుడు అద్దంకి గంగాధరుడు కూడ తన నైపుణ్యం ఇలా వెల్లడిస్తున్నారు. వెలుభాస్వరంబైన మదకోకిల స్వరంబు పంచమంబ పెద్దలు పల్కువిందు మీ మధుర భాషికీ మధ్య సీమకెల్ల మధ్యమం చౌట యాశ్చర్యమహిమ యెపుడు గంగాధరుని నాయక విషయంలోనేకాదు. కవిత్వం లోకూడ 'మధ్యమ అనువైన మాటేమో! ఈ సంగతిని శ్రీమతి వసుమతిగారు మొదట చెప్పారు. (ఖుతుబ్షా సుల్తాయిలు ఆంధ్రసంస్కృతి, పుట 67).

## 2.5 పొన్నగంటి తెలగన్న

పొన్నగంటి తెలగన్న సుమారు క్రీ.శ. 1575 గోలుకొండ ప్రాంతంలో నివసించాడు. ఈయన వ్రాసిన యయాతి చరిత్రను అమీరాఖాన్ అనే వజీరుకు అంకితమిచ్చాడు.

### 2.5.1 కృతిభర్త కోరిక

ఆ.వె. పిలిచి పొన్నిగంటి తెలుగన్న! నీ చేయు
నచ్చ తెలుగు గబ్బమన్నియెడల
మించివెలయగా నమీనుఖానునకిచ్చి
పుడమిలోన సిరుల బొగడు గనుము (యయాతి, 1-10)

కం. మున్నెవరు నొడవని యా
తెన్నిడి కడుమీరి యచ్చ తెనుగుంగబ్బం
బెన్నికమీరగ జెప్పిన
నిన్నుల బొగడంగ గలడె వెలతాలయినన్ (యయాతి, 1-11)

### 2.5.2 పురవర్ణన

కం. అగడితలో గెందామర
మొగడలు గనుపట్టె జాలమూకై చూడం
దగి మున్నీటం దేలుచు
బెగడని పూర్వంపు టగ్గిపిల్లలు వోలెన్ (యయాతి, 1-80)

### 2.5.3 ఉద్యానవన వర్ణన

ఆ.వె. ఏచి ననిచి పూచి కాచి పండిన యమీన్
పురము మేలితోట లరసికాంచు
ముసలివారికైన పసిబిడ్డలకునైన
బండ్లు వచ్చు నలరు బ్రాయ మొదవి (యయాతి, 1-37)

పొన్నగంటి అన్నది కవిగారి ఇంటిపేరు. సాధారణంగా తెలుగువారి ఇంటి పేర్లు చాలా వరకు గ్రామనామాలే. పొన్నకల్లు గ్రామ వాచకం. పొన్నకంటి, నెమలికంటి, మరింగంటి, రావికంటి మొదలగునవి. ఇలా కంటి "కల్లు" అనే శిలా వాచకంగా కనిపిస్తుంది.

ఈతని కృతి 'యయాతి చరిత్ర'. అచ్చతెనుగు కావ్యము. మల్కిభరాముడని ప్రసిద్ధి గాంచిన గోల్కొండ సుల్తాను ఇబ్రహీంకుతుబ్షా ఉద్యోగి అయినా అమీర్ఖానుకు అంకితం చేశాడు. అమీరుఖాను రెండవ కుమారుడు సాజిల్కాను.

ఈ పొన్నగంటి తెలగన్న అచ్చతెనుగు గ్రంథము వ్రాసిన వారిలో మొదటివాడు. ఇతడు వియోగి బ్రాహ్మణుడు. అవస్తంబసూత్రుడు భావనార్యుని పుత్రుడు అచ్చతెనుగులో గ్రంథము రాయటం చాలా కష్టం. ఇతనికి పూర్వము ఎవ్వరు ఈ పని చేయలేదు. ఈయనకు పూర్వము ఉన్న కవులు కొందరు తమ కృతులలో అక్కడక్కడ ఒక్కొక్క అచ్చతెలుగు పద్యములు రాయడం కనబడుతుంది.

ఇది మొట్టమొదటి అచ్చతెలుగు కావ్యము. అచ్చతెలుగు సంస్కృతసమేతరమైన ఆంధ్రభాష, ప్రాకృతసమములు, సంస్కృతప్రాకృతభవములు, దేశ్యములు, అన్యదేశ్యములు అచ్చతెలుగులే. కావ్యము మొత్తము మీద ఒకటి రెండు అచ్చతెనుగు పద్యములుండుట అపూర్వము కాదుగాని, కావ్యమంతటా అచ్చతెనుగు పద్యములై ఉండుట అపూర్వమే. 'యయాతి చరిత్ర'లో శ్రీకారం పద్యం మొదలు చిట్టచివరి వరకు ఆశ్వాస్యాంత పద్యములు, షష్ఠ్యంత పద్యములు మొదలైనవన్ని పద్యాలు ఉండడం విశేషం.

ఆ పద్యం చూసి ప్రజలు ఆశ్చర్యపడుతుంటారు. 'యాయాతి చరిత్ర'లో పీఠికలో క్రింది పద్యము చెప్పబడింది-

ఉ॥ అచ్చ తెనుంగుపద్దె మొకటైనను గబ్బములోన నుండినన్
హెచ్చుని యాడుచుందు రదియెన్నుచు బెద్దలు పొత్తమెల్ల ని
ట్లచ్చతెనుంగున న్నొడువ నందులచంద మెఱుంగువారు నిన్
మెచ్చురొ యబ్బురం బనరొ మేలనరో కొనియాడరో నినున్(యయాతి,1-12)

ఈ కవి తన గ్రంథాన్ని ఆమీనుఖానుకు కృతిని అంకితం ఇచ్చాడు. ఈ 'యయాతి చరిత్రము'గాక ఇంకొక తెలుగు గ్రంథంలో మాత్రం మహమ్మదీయ ప్రభువుకు అంకితం చేయబడింది. అమీనుఖాను ఇబ్రహీం కొలువులో ఉన్నట్టు యయాతి చరిత్రలోని ఈ క్రిందిపద్యము వలన తెలుస్తుంది.

సీ॥ తెలివి సింగంపుగద్దియలరా తెఱగంటి
దొరలెల్ల మోడ్పు చేతుల నెకొల్వ
బూనియేబదియాఱుమానిసి నెలవుల
పుడిమితేండ్లూడిగంబులకు జొరగ
ఠీవి మున్నీటిలో దీవు లన్నియు నేలు
మన్నీలు మెట్టదామరల కెరగ
దనతేజు సుడిగట్టు వెనుక చీకటి నెల్ల
విరియించు తమ్ములవిందుగాగ
తే.గీ. వెలయు మలికిభరాముశా గొలిచిమనుచు
కలన దనచెయ్యి మీదుగా గడిమి మెఱసి
మేలుసిరులందునట్టి యమీనుఖాన
యొడయ డొకనాడు నిండు పేరోలగమున (యయాతి, 1-6)

ఇబ్రహీం మనవారు గ్రంథంలో ఇభరామని పిలిచినారు. ఈతని పేరుతో కృష్ణామండలంలో ఇభరామపురమని ఒక ఊరు కట్టబడింది. ఈతని పూర్తిపేరు ఇబ్రహీమ్ కుతుబ్షా. ఇతడు కుతుబ్షా వంశీయులైన గోలకొండ నవాబులో మూడవవాడు.

యయాతి చరిత్రలో ఈ క్రింది పద్యంలో అమీనుఖానుని కొడుకైన ఫాజిలఖా విజయనగరపు రాజైన శ్రీరంగరాయని గోలకొండకు తీసుకుని వచ్చి మైత్రిచేసినట్టు చెప్పబడింది-

చం॥ కని తను రాజు లెన్నుకొనగా బెనుపౌజులతో సిరంగరా
యనికడ కేగి మాటలనె యాయన దేటిచి తెచ్చి మల్కకున్
మనుకువ నంటుచేసి యొరిమం దగ మెచ్చులుగొన్నమేటి నే
మని పొగడంగవచ్చు నవునౌ నిక పాజిలఖానరాయనిన్ (యయాతి,1-51)

దీనివల్ల శ్రీరంగరాయని రాజ్యంలో 'యయాతి చరిత్ర' రచించబడినట్టు స్పష్టమౌచున్నది. తిరుమలదేవరాయని పుత్రుడైన శ్రీరంగరాయడు క్రీ॥శ॥1574వ సంవత్సరము మొదలుకొని 1585వ సంవత్సరం వరకు రాజ్యాన్ని పాలించినట్టు తెలుస్తుంది.

యయాతి చరిత్ర కృతిసమర్పణకు మధ్యవర్తి అయిన మఱింగంటి అప్పన నోట పొన్నకంటి తెలగన్న పలికించిన పద్యమిది.

కం॥ మున్నెవ్వరు నొడువని యా
తెన్నిడి కడు మీఱి యచ్చతెనుగుం గబ్బం
బెన్నిక మీఱగ జెప్పిన
నిన్నుం బొగడంగ గలదె నెలతాల్పయినన్ (యయాతి, 1-11)

తెలగన్న స్వయంగా తెలిపిన విషయమిది–

కం॥ తెనుగునను మాఱు పెళ్లిడి
పెనచిన విన గూడదనుచు బిరుదులు బేళ్లన్
మును వేల్పుబాస వెంబడి
ననిచెద గాదనకుడయ్య యుల్లము లందున్ (భారతం, 1–34)

యయాతిచరిత్ర మహాభారతంలోనిది. అందు యయాతి దేవయానియందు యదుతుర్వసులను, శర్మిష్ఠయందు కలదు. ఇంకను రామాయణ సంగ్రహము కలదు. యయాతి వేట చాలించి జాబాలిని సందర్శించిన అతడు యయాతి వేట మంచిది కాదనుటకు రామాయణ కథాసంగ్రహాన్ని చెప్పును. అది శ్రీనాథుడు హరవిలాసంలో కుమారసంభవకథను శివునితో, పార్వతితో గాక తారకాసురునితో మొదలు పెట్టుటలాంటిది కాదు. ఆ ప్రారంభం హరవిలాస కావ్యానుగుణము. ఈ ప్రారంభము యయాతి చరిత్రకావ్యానుగుణము కాదు. రంభారావణుల వలరాచ పనికి మాత్రమే ఉపయోగము. రామావతారమునకు కారణమని జాబిలి కథనం. యయాతి చరిత్రము యయాతితో ప్రారంభమగుట వలన, కచదేవయాని వృత్తాంతము శుక్రుడు వృషపర్వునికి చెప్పుట. దేవయానీ శర్మిష్ఠల వృత్తాంతము ఘూర్ణిక యయాతికి చెప్పుట (51–100వ.3ఆ.) యయాతి చరిత్రకావ్యానుగుణంగా అందు అనౌచిత్యం కలదు.

ఉ॥ అక్కురులా మొగంబుచెలు వా కనుదమ్ముల సోయగంబు నా
యక్కును జేతులా నడుము నా పిఱుదా తొడలా యొయారపుం
బిక్కలు మెట్టు దమ్ములును బ్రేముడి నా మది బాయకుండగా
నక్కచు నెట్లుగా మఱతు నాఅడి దయ్యమ! యింత చేసితే (యయాతి, 3–5)

ఇది శుక్రుడు వృషపర్వునికి చెప్పుట. అది ఘూర్ణిక యయాతికి చెప్పుట అనౌచిత్యపరంపర. 'అతిలోకోత్తరుడైన యాంగిరసుడను నన్నయ పద్యానికి విద్దెను అనుకరణం. యయాతిదేవయానుల వృత్తాంతం ఒక విశ్వాసం. యయాతి శర్మిష్ఠల వృత్తాంతం ఒక ఆశ్వాసం. అచ్చతెనుగు కావ్యమైనను వర్ణనలకు కొదువలేదు పురవర్ణన, నాయకవర్ణన, వేటవర్తన, నదీవర్ణన, ఆశ్రమవర్ణన సూర్యాస్తమయవర్ణన, నక్షత్రవర్ణన, చంద్రోదయవర్ణన, చంద్రికావర్ణన కలవు.

పూర్వకవుల మాదిరిగానే పొన్నగంటి తెలగన్న కూడా తన రచనలో కృతిభర్తను, ఆనాటి రాజులను వారి ఉదార స్వభావాన్ని పొగిడారు.

### 2.6 ఇబ్రహీంషా ప్రశస్తి

కం. ఆవీడేలున్ సొబగుల
పూవిల్తుఁడు, నిచ్చ చాగపుంబులి యనఁగా
దీవులకుఁ బాదుసాలకు

దేవర యిభరాముశాహు తే జడరంగన్ (యయాతి, 1-4)

ఆ పట్టణం అందంలో మన్మధుడు, బలమునందు పులి అనదగిన ఇబ్రహీం పాదుషా దీవులకు, వానిని పాలించు సామంతులందరికి ప్రభువై ఎల్లప్పుడు పాలిస్తూ ఉన్నాడు.

శౌర్య పరాక్రమాలకు హిందులు సింహమని పేరు పెట్టుకొగా మహమ్మదీయులు షేర్షా, షేర్‌ఖాన్ అని పెద్దపులి పేరుపెట్టుకుంటారు. దర్గాలు మొదలైన వారి కట్టడములపై కూడ పులి బొమ్మలే ఎక్కువగా దర్శనమిస్తాయి. ఈ పద్యంలో ఇబ్రహీం బాదుషాను "చాగపుంబులి" అని విశ్లేషించించాడు.

చం॥ దురమున నోడిపోయి మఱి త్రోవలుగానక మార్తురెంత నే
ర్పరు లిభరాము శాహువు తిరంబగునండను జేరి తొంటియ
చ్చెరు వగు సొమ్ము రాకొమరుచే గడు మ్రొక్కులఁ గాంతురౌఁ గదా
వెరవకులైన వారలకు వింతయె యాసిరు లెందు నుండినన్

ఔరా! ఇబ్రహీం పాదుషా యొక్క శత్రువులు ఎంత నేర్పరులు. వారు యుద్ధరంగంలో నోడిపోయి తమకు ఇంకొక రక్షణమార్గమేది కనబడనప్పుడు అతనిని చేరి నమస్కరించి కాపాడుమని ప్రార్థించి ఆ రాకుమారునితో మరల తమ మొదటి ఐశ్వర్యాన్ని పొందుతారు. ఉపాయశాలులైన వారికి ఎక్కడున్న అస్వతంత్రంగా ఉన్న, మరి ఒకరికి సామంతులుగా ఉన్న, తామెప్పటి వలె సిరులు పొందుతుంటామని అనుకోవడం ఇది ఏమి చిత్రము!

దిగ్విజయ యాత్రలో ప్రభువులు తాము జయించిన వారు ఆశ్రయించినప్పుడు సామంతులుగా జేసుకొని పూర్వవైభవమును మరల అదే స్థానంలో నిలుపుట ఆచారం. కనుక ఇభరాము పాదుషా కూడా యుద్ధంలో తమను ఆశ్రయించిన వారిని జయించిన సంపదనంతా తిరిగియిచ్చి వారిని అదే స్థానంలో ఎప్పటిలాగానే నిలుపుతాడని ఈ పద్యం ద్వారా తెలుస్తుంది.

సీ. తెలివి సింగంపు గద్దియల రాతెఱంగంటి
దొరలెల్ల మోడ్పుఁ జేతులనె కొల్వఁ
బూని యేఁబదియాఱు మానిసి నెలవుల
పుడమితేండ్లాడిగంబులకుఁ జొరఁగ
ఠీవి మున్నీటిలో దీవులన్నియు నేలు
మున్నీలు మెట్టఁ దామర కెరఁగఁ
దనతేజు సుడిగట్టు వెనుక చీఁకటినెల్ల
విరియించు తమ్ముల తవిందు గాఁగ

తే॥ వెలయు మలికిభరామును గొలిచి మనుచుఁ
గలనఁ దనచెయ్యి మీఁదుగాఁ గడిమి మెఱసి

మేలు సిరులందు నట్టి యమీను ఖాన
యొదయఁ డొకనాఁడు నిండు పేరోలగమున (యయాతి:1-6)

మల్కిభరాముని తేజం చక్రవాళ పర్వతం వెనుకగల చీకటిని సూర్యుడై తొలగిస్తున్నాడు. శోభలు చిందే సింహాసనంపై కూర్చుండె ప్రభువులందరు ఇతనిని చేతులు కట్టుకొని సేవ చేస్తారు. 56 దేశాల సామంతులందరు ఇతనిని కావాలని ఊడిగం చేస్తుంటారు. సముద్రంలో ద్వీపాన్ని ఏలే ప్రభువులందరు మెట్ట తామరల వలె ఉన్న ఆ మహారాజు పాదాలకు మ్రొక్కుతారు. అటువంటి మల్కిబ్రహీం ప్రభువును అమీను ఖాను అను రాజు సేవించి జీవిస్తున్నాడు. యుద్ధరంగంలో చేయి మించిన వాడని పేరంటి ఆ మహారాజు అనుగ్రహ సిరులు పొందుతున్నాడు.

## 2.7 అమీనుఖాను ప్రశస్తి

సీ. పట్టంగ నీడు సంబళికలు కలని లో
జేరవచ్చిన మార్తు చేతఁ గాని
పూసనీ డడపంబు పొగరుతో బవరంబు
సేయవచ్చిన వాని చేతఁ గాని
తేనీడు గొడుగు మత్తిల్లి యాలంబులో
జేపడ్డ మన్నీని చేతఁ గాని
తాల్పంగనీడు కుందనపు ఝారీ చివ్వ
జెనక వచ్చిన తేని చేతఁ గాని
తే.గీ. యతనిఁ గొనియాడ నలవియే, యైదుతలల
వేల్పురాయని కైనను, వేయితలల
ప్రోడకేనియు, ననివాలఁ బొగడ నెగడె
నిండు వేడ్కి నమీను ఖానుండు పుడమి (యయాతి, 1-27)

అమీనుఖానుకు తనపై యుద్ధం చేయవచ్చి ఓడినవారు జీతగాళ్ళుగా మారారు. పొగరుతో నోడించి వచ్చిన వారోడిపోయి వక్కలపెట్టెను మోశారు. మదించి వచ్చి యుద్ధంలో చేతికి చిక్కినవారు గొడుగు పట్టువారైరి. యుద్ధంలో ఒక పట్టుపట్టి చూద్దామని వచ్చినవారు ఝారీ చెంబు పట్టుకొనవలసిన వారైరి కాబట్టి అతన్ని బ్రహ్మకైన, శివునికైన, ఆదిశేషునికైన, పొగడ వశమా అన్నట్లు పరాక్రమంలో, వైభవంలో అతడు భూమిపై జన్మించాడు.

ఉ. మించి యమీనుఖానుఁ డెలమిం గలబట్లకు నల్లె నిచ్చె బ
ట్టంచుల పచ్చడాలు వరహాలు సరాలు గుఱాలు పల్లకీల్
కుంచెలుయందలాలు గొడుగుల్ పడగల్, కడుఁ దొరహత్తుగా
నెంచఁగ నెవ్వరీ దతని కీగిపసం బరికించి చూచినన్ (యయాతి, 1-28)

అమీనుఖానుడు తన ఆస్థానంలో గల భట్రాజులకందరికి – పట్టంచు శాలువాలు, బంగారు నాణేలు, హారాలు, అశ్వాలు, పల్లకీలు, మేనాలు, చామరములు, గొడుగులు, టెక్కములు మిక్కిలిగా బహుకరించెను. కావున దాన విషయంలో అతని కెవరు సాటిరారు.

సీ. పలపలనై మ్రానుపడి పండ్లు చూపెడు
పుడుకుఁ జెట్లను వేఁడబోవ నేల?
మించు చూపుచునె నమ్మించి నిల్కడ యేది
వినమొసంగెడు మబ్బుఁ గొసరనేల?
యొలివోయి యాలేక యొక పూఁట వెట్టెడు
తామర – చలిపటిఁ దడవ నేల?
పొరలంగ బడుచుఁ దాఁ దెరమఱుంగున నుండి
కసరెడు మున్నీటిఁ బొసఁగ నేల?
తే.గీ. తెలివి గురికొల్పి నిచ్చలు పలుకుఁ దియ్యఁ
దనము గాన్పింప నొసగెడు దారిచేత
మిగులఁ బొలుపొందునట్టి యనుమీఖాన
యొదయఁ దొప్పులకుప్పయై యొనరుచుండ (యయాతి చరిత్ర, 1– 29)

భూలోకంలో తెలివితో మెలిగి ప్రియవాక్కులతో దానం చేయు మార్గంలో యమీనుఖాను ప్రభువు వర్తించుచుండగా యాచకులకు ఇక కల్పవృక్షంలో వేడడం, కర్ణుని పొగడడం, మేఘాన్ని దానపరుడని చెప్పడం సముద్రుని దానపరుడని చెప్పడం ఎందుకు.

ఈ పద్యంలో కల్పవృక్షాదులందొక్కదానియందొక దోషం చూపడం జరిగింది. కల్పవృక్షం అర్థిని చూడగనే వెలవెలబారి మ్రాన్పడి పండ్లు చూపుతుంది. మేఘం మించుచూపుతునే ఆమించున నిల్కడలేక వర్షిస్తుంది. కర్ణుడు బోసివోయి ఒక నియమం పెట్టి దానం చెయ్యడం. సముద్రుడు పొరలబడి అలల చాటున నుండి కసరుకోవడం. ఈ లక్షణాలు ఏవికూడా యమీనుఖానుకు లేవు అతడు ప్రియవాక్కులతో దానం చేసేవాడు. ప్రియవాదిత్వముతోడి దాన మరుదు. కాన వానికన్న అమీనుఖాను గొప్పవాడని నిష్కృష్టార్థము.

సీ. దురములో వ్రేఁచారు తునకులుగా వ్రేయు
నట్టి రౌతులకెల్ల నాటపట్టు
తొడరి బెబ్బులినైనఁ బెడకేల బడఁ ద్రోయు
పూపు గల్గిన బంట్ల పుట్టి నిల్లు
వట్టి మ్రాకుఁల నిగుర్వెట్టెడు పాటలఁ
బాటిల్లుగాణల పట్టుఁ గొమ్మ

పుట్ట బుట్టిన ప్రౌఢ పొల్పునఁ జెప్పగాఁ
గలుగు జాణల మొత్తములకు నెలవు
తే.గీ. నైన తనపేరఁ గల్గు నమీనుపురము
నందు మున్నీటి జోక చేయంగ జాలు
చెఱువు త్రవ్వించి మిగుల నచ్చెరువుగాఁగ
నిందు వేడ్క నమీను ఖానుండు మెఱసి (యయాతి చరిత్ర 1-30)

ఆ అమీనుఖాను యుద్ధంలో శత్రువులను ఒక వ్రేటున ఆరు తునకలుగా చేయగల యోధులకు ప్రయత్నించిన వారిపై బెబ్బులినైన ఎడమ చేతనే కింద పడవేయగల బంట్లకు, ఎండిన చెట్లలైన చిగురించునట్లు పాడగల పాటకత్తెలకు, వాల్మీకివలె కవిత్వం చెప్పగలిగిన కవులకు నిలయమై తన పేర గలుగు నమీను పురం సముద్రానికి సాటి రాగల చెఱువును మహా సంతోషంతో చూసేవాళ్ళు ఆశ్చర్యపోయేట్టు తవ్వించాడు.

ఉ. తామర తంపరై సిరులఁ దార్కొను కాసల నాఁట, సత్యచిం
తామణి పొట్లచెర్లను, సతంబగు చుండ నమీనుఖానుఁ, డిం
పామతి లంగ నిల్ప, బొడవై బెడఁగైన మసీదుఁ గాంచి యం
దేమను వెండికొండ పయి కేఁగ దలంపక బేసికంటియున్
(యయాతి,1-31)

ఐశ్వర్యంతో తామర తంపరై వర్ధిల్లుతున్న కాసల నాటిలో సత్య చింతామణి అగు పొట్ల చెరువులో (నేటి పఠాన్‌చెరువు) అమీనుఖాను శాశ్వతంగా ఎత్తయిన మసీదును నిల్పగా దానిని చూసి ముక్కంటి కైలాసం వెళ్ళకుండానికిష్టపడక దానిలోనే నివసిస్తాడు.

కాసల నాడు- ఇది హైదరాబాదు వరంగల్లు జిల్లాలకు ఉత్తరంలో గల సీమ. నేటి మెదకు కరీంనగరాల జిల్లాలలోని కొంత కొంత భాగము ఆనాడు కాసల నాటికి చెందుతున్నది. దీనికి దక్షిణ కోసల అని, శాసనంలో కుసలనాడని వ్యవహారంలో వచ్చింది. శ్రీరాముని తల్లియగు కౌసల్యాదేవి ఈ దేశానికి చెందిన మహారాజు కూతురే అని పరిశోధకులు భావిస్తారు. హిందువుల ఆలయంలో బైరాగులు, తురకల మసీదులలో పకీరులు వచ్చి మొక్కడం ఆనాటి నుండి నేటి వరకు సాగుచున్నది. ముక్కంటి శివరూపంలో యింటికి వచ్చి భిక్షమడిగితే లేదనే వారికి ముక్తి ఎక్కడిదని తిక్కయ్యగారితత్వంలో భిక్షుకులందరు శివస్వరూపులే అని అతని నమ్మకం.

చం॥ పొడవుల కెల్లనుం బొడవు ప్రోడలు, నెమ్మది లోనఁ గాంచుని
ల్కడ కడలేని తేజున జగంబున కన్వలయైన వెల్గునె
య్యడలను బొందువారలకు, నెక్కఁగ నిచ్చెన యా మసీదునిం
పడర నమీను ఖానయొడయందు తిరంబుగ నిల్పెఁ బొల్పుగన్(య 1- 32)

ఒక సందర్భంలో పోతనగారు భాగవతంలో ఇట్లా అంటారు.

కం॥ లోకంబులు లోకేశులు,
లోకస్థులు తెగిన తుది నలోకం బగు పెం:
జీకవ్వల నెప్పుడు, నే
కాకృతి తోడ వెలుగు .......

ఆ వెల్లును ఎప్పుడైన, పొందినవారికి దరికి చేరువారికి ఎక్కగ నిచ్చెన అధిరోహించుటకై నిశ్రేణి అవుతుంది. మసీదు, ఇంపదర అందములు ఉన్నట్లు అమీనుఖాను ఒడలో అమీఖాను అను ప్రభువు పాల్పుగ ఒప్పునట్లుగా, తిరంబుగ శాశ్వత మగునట్లు నిలిపాడు.

అమీనుఖాను పొట్లచెఱువులో ఉన్నతంలోకెల్ల ఉన్నతమైనది. జ్ఞానులెల్లప్పుడు తమ శాంతమైన మనసును చూచునట్టి నిల్కడయైనది, అంతంలేని తేజస్సుతో ఈ లోకమంతా ప్రకాశిస్తున్నది. వెలుగును పొందాలనుకునే వారు నిచ్చెన అయినటువంటి మసీదును సొగసు చిందునట్లుగా శాశ్వతం అయ్యేవిధంగా తీర్చిదిద్దారు.

ఈ విధంగా పొన్నకంటి తెలగన్న 'యయాతి చరిత్రము' అచ్చతెనుగు కావ్యాలు లభ్యరచనాలు. ఆదర్శప్రాయమేగాక అగ్రేసరమైనది. ఒజ్జబంతియేగాక మేలుబంతి. సంస్కృతంలో రెండవశతాబ్దినే తెలుగు భాషయందు తేజరిల్లి, పదునాఱవ శతాబ్దికి తెలుగు పదమై బిల్లగపోయింది. తెలగన్న వెలివేయుటకు హేతువు. పారుష్యంలేని పాదుషాల భాష కోరిన విపో కావచ్చు. పరభాష వలన స్వభాషాభిమానం కావచ్చు.

## 2.8 సారంగ తమ్మయ

సుమారు క్రీ.శ. 1580 ప్రాంతాలలో గోల్కొండను మహమ్మద్ కులీ కుతుబ్షా పాలించే రోజుల్లో సారంగు తమ్మయ్య కరణంగా పనిచేసేవాడు. అతడి వంశస్థులంతా గణితశాస్త్ర ప్రవీణులు. ఇతడు "వైజయంతీవిలాస"మనే కావ్యాన్ని వ్రాసి శ్రీరామునికి అంకితం చేశాడు. విప్రనారాయణ చరిత్ర ఇందులో ముఖ్యాంశం. శ్రీమహా విష్ణువు మెడలోని వైజయంతీ మాలయే విప్రనారాయణుడిగా అవతరించి వైష్ణవ ప్రభావాన్ని ప్రచారం చేశాడు.

చం. ఇనసమతేజులౌ నృపులనెల్ల మహమ్మదుశాహి యేలు నీ
యెనుబది నాల్గు దుర్గముల నేలిన యేలిక గోలకొండ ద
ర్ఘనగరస్థలిన్ గరణికం బొనరించెడు దమ్మమంత్రి యా
జనపతి రమ్ము పొమ్మన ప్రజల్జయలెట్ట గృహస్థు లౌనన్ (వైజయ,అవ, 30)

### 2.8.1 దేవదేవి సవాలు

చం. ప్రకటిజితేంద్రియుల్ ధరబరాశరకౌశికులంతవారు స్త్రీ
లకు వశులంతకంటె మిగులం దృఢమై మగకచ్చ బిగ్గ గ

ట్టుకొనగ నీతడెంత శుకుడో హనుమంతుడో భీష్ముడో వినా
యకుడొ తలంచుమా సరసిజాయత లోచన! నెమ్మనంబునన్ (వైజయ,2-16)

### 2.8.2 విప్రనారాయణుడు

ఉ. కాకులు రాలిపండ్లు దిని క్రక్క శిలామయదేవమందిరా
నీకములందు రావులు జనించును సజ్జనచిత్తవృత్తియు
వ్యాకుల లీల రాతియెద వంటిది లోకములోన వేశ్యలుం
గాకులవంటి వారలటుగాన బ్రమాదము చేరనిచ్చినన్ (వైజయ,2-98)

### 2.8.3 దేవదేవి విన్నపం

కం. వినవే సామెత మును తన
మనసు పదిలమైన లంజమందిరముననై
నను గాపుర ముండనగుచు
ననగను నిట్లాడ నీకు నగునె మహాత్మా! (వైజయ,2-103)

### 2.8.4 విప్రుని ఆందోళన

శా. ఆ విప్రోత్తము వజ్రపంజరనిభంబై నిశ్చలంబైన స
ద్భావం బంగన సాహచర్యగుణసంపర్కంబునన్ లోహమై
గ్రావంబై దృఢదారువై తరుణవృక్షంబై ఫలప్రాయమై
పూవై తన్మకరందమై కరిగె బోబో నీళ్ళకుం బల్చమై (వైజయ,2-139)

### 2.8.5 విరహ బాధ

చం. తలచిన నిద్రరాదు చలిదార్యాను మోసల బేరవ్వనిం
చిలిచిన గుండె జల్లుమను బేర్చు మనఃపరితాప వేదన
ల్నిలిచిన చోట నిల్వధృతి నెక్కొన దక్కట! రంగరంగ! తా
వలచిన యింతి బాయువగ వద్దు సుమీ పగవానికేనియున్ (వైజయ,3-115)

### 2.8.6 శ్రీ వైష్ణవుల హేళన

ఉ. చోరుడనంగరా దొరల ససొమ్ములు ముచ్చిలినం బ్రసన్నునిన్
జారుడనంగరాదు పెలుచం బరకాంతలగూడ వీడనా
చారుడనంగ గూడ దనిశంబును వేశ్యలతో రమించినం
బోరన మీరలీతనికి బూనడు బ్రహ్మరథంబు వైష్ణవుల్ (వైజయ,4-101)

### 2.8.7 సారంగు చరిత్ర

ఈ ప్రాంతంలో సారంగువారు సాధారణంగా మాధ్యులుగా ఉన్నారు. తన వంశాన్ని వర్ణించాడు.

ఉ॥ తమ్మనయంబు బ్రోచుటకు ధారుణిబంధులు బంధుపారిజా
తమ్మన రామభక్తిగల తార్కికు లెల్లను వీనిదొర చి
త్తమ్మన జూపులం దనిసి ధార్మికు లీతని దెంతమంచివృ
త్తమ్మన నాగిరిప్రభుని తమ్మన మించె నుదంచితస్థితిన్
(వైజయ, అవ-22)

ఆ.వె॥ తమ్మమంత్రి గాంచె దిమ్మాయియందు నం
దనుల శౌర్యసింహ నారసింహ
జతురబుద్ధిచంద్రు సత్కళాగుణచంద్రు
గిరిచమూవరేంద్రు గీర్తిసాంద్రు (వైజయ, అవ-23)

తన తాతను రామభక్తునిగా చెప్పడం వల్ల అతని భార్యను తిమ్మాయి అని చెప్పట వల్ల కూడ ఇతడు మాధ్వవంశజుడేమో అని ఊహించవచ్చు.

కం॥ సారమతి యాన్నృసింహుడు
వారాశిగభీరుడతుల వైభవమున గౌ
రీరమణి నీశుడుంబల్
నారూఢాన్వయ వరించె నక్కమసాధ్విన్ (వైజయ, అవ-27)

తన తల్లిదండ్రులను పార్వతీ పరమేశ్వరులతో పోల్చడం వల్ల తన పూర్వుల అమాత్యాదిపదములను చేర్చి వచ్చుట వల్ల కవి నియోగిబ్రాహ్మణుడని తెలుస్తున్నది. ఇతడాపస్తంబ సూత్రుడు భారద్వాజగోత్రుడు నరసింహమంత్రి పుత్రుడు సారంగు తమ్మయామాత్యుడు. ఈ కవి 'వైజయంతీవిలాసమ'ను నాలుగాశ్వాసముల పద్యకావ్యం రచించాడు. ఇందులో విప్రనారాయణుడు అనే ఆళ్వారుచరిత్రం వర్ణింపబడింది. దీనికి 'విప్రనారాయణ చరిత్రమ'ని మరో పేరుగలదు. ఈ విప్రనారాయణునికే తొండరడిప్పొడి ఆళ్వారని పేరు. ఈ పుస్తకంలో కవిత్వం మనోహరంగానే ఉండునుగాని అందందు కవిత్రయం వారి ప్రయోగాలకు విరుద్ధమైన ప్రయోగాలు కాన్పిస్తున్నవి. కథ మిక్కిలి యింపుగా ఉంటుంది. విప్రనారాయణుడను వైష్ణవ బ్రహ్మచారి కావేరీతీరంలో శ్రీరంగ క్షేత్రంలో నివసించి మాధుకర వృత్తిచే జీవించు భక్తితో శ్రీరంగనాయకునకు తులసిమాలల సమర్పించు కాలము గడపుతుండేవాడు.

శా॥ స్వాధ్యాయంబు బఠించు సాంగకముగా సంధ్యాద్యనుష్ఠానముల్
విధ్యుక్తక్రియ నాచరించు దటితో వ్రేల్చుం బ్రపూతాత్ముడై
మధ్యేరంగశయానమూర్తి కిడు సమ్యద్భక్తి దోమాలికల్
మధ్యాహ్నంబున గుక్షి బిక్ష దనుపు న్మాధూకర ప్రక్రియన్ (వైజయ, 1-49)

ప్రక్రియ ఇట్లుండగా మధురవాణీ, దేవదేవి అను వేశ్యలు అక్కచెల్లెలు దేవాలయంలో చూచి

ఆతని నిష్ఠకు అబ్బురపడి భక్తితో మ్రొక్కగా అతడు వారిమొక్క గైగొనకపోయెను. అప్పుడు దేవదేవి యరిగి అప్పతో-

ఉ॥ మ్రొక్కిన నెవ్వరే మనదు మోమటువెట్టుక చక్కబోయె నీ
దిక్కును జూడడాయె నొకదీవనమాటయు నాడడాయె వీ
డెక్కడి వైష్ణవుండు? మన మేటికి మ్రొక్కితిమమ్మ? యక్కటా!
నెక్కొని వెఱ్ఱిబుద్ధియయి నిద్దురవోయినవానికాళ్ళకున్ (వైజయ, 2-10)

అతని నిరాకరించి పలికెను. మధురవాణి చెల్లెలి ఊరార్చుచు,

ఉ॥ చూచిన నేమి? నీవలను చూడకయుండిన నేమి? పూజ్యులం
జూచిన భక్తి మ్రొక్కుటయె శోభన మీతడు బ్రాహ్మణుండు ధా
త్రీచరులందు బ్రాహ్మణుడు దేవుడు దేవుడు నీవు మ్రొక్కినన్
జూచునొ? పల్కునో? యటుల సుమ్మితడు సరసీరుహానానా! (వైజయ, 2-12)

శాంతచిత్తను చేసి అతని వైరాగ్యాన్ని కొంత ప్రశంసించాడు. అప్పుడప్పమాటలు అంగీకరింపక,

చ॥ ప్రకటజితేంద్రియుల్ ధర బరాశరకౌశికులంతవారు స్త్రీ
లకు వశు, లంతకంటె మిగులన్ దృఢమౌమగకచ్చబిగ్గ గ
ట్టుకొనగ నీతడెంత? శుకుడో? హనుమంతుడా? భీష్ముడో? వినా
యకుడొ? తలంచుకో సరసిజాయతలోచన నెమ్మనంబునన్
(వైజయ, 2-116)

క॥ ఈ నిష్ఠ లింతతారస
మైనందాకానేసూ! సదాచారి యటం
టే, నబ్బినదాకనె యగు?
మౌనిజనవిడంబనములు మన మెఱుగనివే? (వైజయ, 2-17)

ఈ నిష్ఠగరిష్ఠుడైన విటుని నా వశం చేసుకుంటానని పలికింది.

క॥ ఇటువంటయ్యలె కారా
చిటుకు మనకయుండ సందెచీకటివేళన్
ఘటచేటీవిటులై యీ
కటకంబున దిరుగువారు? కంజదళాక్షీ (వైజయ, 2-18)

ఇలాంటి విటులను ఎందరినో చుట్టూ తిప్పుకున్నాను. ఇలాంటి వారు ఎంత అని పలికింది.

ఆ.వె॥ నిర్జితేంద్రియుండు నిష్పాపరుం డంచు
నప్పు సారెసారె జెప్పెదీవు
వీనిం బ్రతినచెఱిచి విటుజేసి తెచ్చిన
గలదె పందె మనిన గాంతపలికె (వైజయ, 2-26)

ఈ బ్రాహ్మనుని విటునిగా చేసి తీసుకువస్తాను పందెం ఏమని అడిగింది.

క॥ నీ వీవైష్ణవు విటునిం
గావించిన, లంజెతనపుగడ నే విడుతున్
గావింప లేకయుండిన
నీవు న్విడిచెద వెయనిన నెలతుక యొప్పెన్ (వైజయ, 2-30)

తాను వేశ్యావృత్తిని వైష్ణవబ్రహ్మాచారిని విటుడు చేయవచ్చు అతనినట్లు చేసిన విడుస్తాను వివాదపడిన మీదట దేవదేవి ఆ విటుని చేస్తానని పంతం పట్టింది. యింటికి తేలేకపోయిన తాను వేశ్యావృత్తిని తన రత్నాభరణాలను, కస్తూరితిలకాన్ని తీసి తులసి పూసల పేరులను తిరుమణినామాలకు చేసి సాని వేషము తీసి దాసరిసాని అవుతాను. ధనుగా విప్రనారాయణుడున్న ఆరామానికి పోయి ఆతనికి నమస్కారం చేసి హేయభోజ సమయంలో వేశ్యావృత్తిపై విరక్తి పొడమినట్టు నటించింది.

ఉ॥ ఒక్కనిబిల్వనంపి, మఱియొక్కనిచేత బసిండిపట్టి, వే
ఱొక్కనియింటి కేగుచు, మఱొక్కని నానడుచక్కి నొక్కచో
బొక్కి కలంచి చూడ భ్రమబొంది విటులైలియంగ లేరుగా
కెక్కడిసత్య మేడవల పెక్కడినేమము వారకాంతకున్? (వైజయ, 2-77)

ఒకరిని దగ్గర పిలిచి, మరొక్కరితో బంగారు తెప్పించి, వేరే వారి ఇంటికి వెళ్తుంది. విటుల దగ్గర దోచుకోవడమే తెలుసు కానీ, సత్యం ఎక్కడుంది ఈ వేశ్యలకని అంటాడు.

తే.గీ. అనఘ వేశ్యావిడంబవర్తనము లెన్న
నిసుకపాతఱ యీజోలి యేల త్రవ్వ?
నప్పుడుపుగూటిపై నసహ్యత జనించి
నామనసు రోసినట్టిచందంబు వినుము (వైజయ, 2-87)

తే.గీ. వారసతులైన యీసీమవారివలెనె
మోడిమానిసినైన నేగోడు నెఱుగ
జిహ్వ నాల్గచ్చురాలు నేర్చినకతాన
బడుపుగూటికి మనసు గొల్పక నిటైతి (వైజయ, 2-95)

అని వేశ్యావృత్తిని నిందించి తియ్యని మాటలుచెప్పి ఈతని చెంతకు చేరి పరిచర్యచేయుచు దాస్యమిషంలో మెల్లమెల్లగా ఆతని మనసులో కలంప చేరింది. ఇట్లా కొంతకాలం దాసురాలిపొత్తు

గలుగునప్పటికి–

శా॥ ఆ విప్రోత్తమువజ్రపంజరనిభంబై నిశ్చలంబైన స
ద్భావం బంగనసాహచర్యగుణసంపర్కంబునన్ లోహమై,
గ్రావంబై, దృఢధారువై, తరుణవృక్షంబై ఫలప్రాయమై,
పూవై, తన్మకరందమై, కరగె బోబో నీళ్ళకుం బల్చనై (వైజయ, 2–139)

విప్రనారాయణుని వజ్రకఠినమైన హృదయం దినదినక్రమంలో కరగి నీటికంటే పలుచనై దేవదేవి మనస్సులో ఐక్యమయ్యెను. అంతట గురువే దాసురాలికి దాసుడై పరిచర్యచేయడానికి ఆపేక్షించి వేడుకొనగా మొట్టమొదట నాటక్కరివారాంగన–

ఆ.వె. నిడుదపట్టె తిరుమణియె వైష్ణవముగాని
మీర లాడుమాటతీరు చూడ
ననఘ నొసలు బత్తుడును నోరు తోడేల
టన్నరీతి తోచుచునున్న దిపుడు (వైజయ, 3–18)

నీతులు చెప్పి, ఒప్పించింది. మీరు మానవ రూపంలో ఉన్న వైష్ణవునిలా కనిపిస్తున్నారు. మీ సేవ చేసుకుని కొంత పాపాన్ని తీర్చుకుంటాను.

కం. ఓ సతి భగవత్సేవకు?
వాసి గణింపంగ భాగవత సేవయ త
ద్దాసుల కైంకర్యము గృప
జేసిన రంగేశ్వరునకు జేయు టెసుమ్మీ (వైజయ, 3–23)

అని అతనితో బతిమాలించుకొని భాగవత కైంకర్యం అంగీకరించి చివరికి అతని ఇంటి బంటునుచేసి తన యింటికే తీసుకువచ్చి పందెం గెలిచింది. ఇట్లా ఆ వైష్ణవవటుని విటునిచేసి తెచ్చి ఇల్లు చేర్చిన తరువాత వేశ్యమాత తగులుకొని–

కం. నవమదనునైన మెచ్చవు
తవిలితి వీయఱవ బోడితలకు వలచితో?
ధవళాక్షి వీనివ్రేలుం
జెవులకు వలచితివొ? పిల్లసిగకు వలచితో? (వైజయ, 3–91)

అని కూతునకు బుద్ధిచెప్ప మొదలుపెట్టెను. తాను పట్టిన ప్రతిజ్ఞ నెఱవేఱింది.

కం. పెదయప్పయు నేనును బ
న్నిదమాడినపనికి నీతనిం దెచ్చితి నా
కొదవ యిటదీఱె నిక నీ
కొదవయె యున్నదన దల్లి కూతునకనియెన్

కూతురు తల్లిమాటలకు సంతోషించి కొత్తఅల్లుని ఇంటి నుంచి బయటికి పంపించడానికి పురికొల్పింది.

సీ॥ నీ పట్టెతిరుమణి నీ తిరుచూర్ణంబు
గణికకు వెండిబంగారులౌనె?
నీ పుట్టగోచియు నీ కావివేష్టముల్
వారకాంతకు బట్టుచీరలౌనె?
నీ ముష్టిగూడయు నీ తులసిసరులు
వేశ్యకు బందుగ పేట లౌనె?
నీ వేదశాస్త్రముల్ నీ జపసంధ్యలు
లంజెసానికి బౌజులగము లౌనె?
తే.గీ. పెట్టనోపితివా యెప్పటట్టె యుండు
పెట్టలేకున్న విచ్చేయు పెందలకడ
మొదల రోయింతులకు నొక్కముడుపె కాక
నీ సదాచార మేలయ్య! దాసరయ్య! (వైజయ, 3-103)

కసరి సాగనంపగా ఆ భాగవతోత్తముడు వేశ్యాగృహం విడిచి తన కుటీరానికి చేరాడు. తన హృదయేశ్వరిని తలచి చింతించుతున్నాడు.

తే.గీ. అతివ వైష్ణవమతరహస్యముల జాల
బరిచయము గన్నయట్టిప్రసన్నురాలు
శూద్రసంపర్కమున కేల చొచ్చుమరల?
నిచ్చటికి నెంతప్రొద్దైన వచ్చుగాక (వైజయ, 3-118)

అని ప్రియురాలి గుణసంపత్తిని ప్రశంసించి అడిఆశ పడుతున్నాడు.

ఆ.వె॥ తమకు నేమిత్రవ్వి తల కెత్తిరమరు లీ
యుర్వీమనుజు లేమి యొసగరైరి?
నింగివారసతుల నిర్మాతృకలజేసి
పుడమి మాతృభూతముల సృజించే (వైజయ, 3-122)

భూలోకంలో వేశ్యలకు తల్లులను సృష్టించినందుకు బ్రహ్మదేవుని నిందించి పరితపిస్తున్నాడు. వేశ్యాసంపర్కాల వల్ల ఎలాంటి దృఢమనస్కులకు అయినా అనర్థాలు వస్తాయని చూపించడానికి కల్పించిన కథ యిది. నీతిబోధకంగానే తరువాతి కథ మాత్రం నీతిబాహ్యంగా ఉన్నది. భక్తుడట్లు పరితపించి ఉన్నదికాని భక్తజనార్తిహరుడగు రంగేశుడు శిష్యరూపం ధరించాడు.

కం. సారమణిఖచిత మగు బం
గారపుదనగిన్నె వారకామిని కొసగన్
శ్రీరంగదివ్యధామవి
పోరుడు స్వయమర్థచోరుడై కొనిపోయెన్ (వైజయ, 3-137)

తన గుడిలోని బంగారపుగిన్నెను తీసుకునిపోయి తన గురువైన విప్రనారాయణుడు పంపినట్లుగా వేశ్యమాతకు సమర్పించి తన భక్తునకు మరల వేశ్యతోడి పొత్తు సమకూర్చేనట!

చ॥ సతతము బ్రహ్మరుద్రసురసంయమిముఖ్యుల నాత్మమాయ మో
హితులుగ జేయుసామి వెలయింతిని మోహిత జేయలేక ప్రా
కృతజనునట్ల తాను దనగిన్నెనొసంగెను బంటుకోసమై
మతకరి వేశ్యమాత వెడమాయ లజేయులు విష్ణుమాయకున్ (వైజయ, 4-5)

వేశ్యమాయలు, విష్ణుమాయను సహితము మించినవట! దేవాలయంలోని స్వర్ణ పాత్ర మాయం కావడానికి కనుకొన్న జియ్యరు రాజభటులు వెదికారు. వారు వేశ్యయింట ఆ గిన్నెపట్టుకొని విప్రనారాయణుని దొంగగా గుర్తించారు. అతనికి శిక్ష వేయడానికి తీసుకువచ్చినప్పుడు గుడి వెడల నడవబోవుచుండగా శ్రీరంగేశుడు సాక్షాత్కరించి భక్తప్రమోద సంధానం కొరకు తానే ఆ గిన్నెను వేశ్యకిచ్చానని చెప్పి రాజభటులు పట్టుకొన్న స్వర్ణపాత్రాన్ని మరల వేశ్యకిప్పించి భక్తుడిని బ్రహ్మరథం పట్టించి జీవన్ముక్తి కల్గించాడు.

తే.గీ. బ్రహ్మసభయెల్ల భక్తి నప్పరమవైష్ణ
వోత్తముని బ్రహ్మరథమున నునిచి పట్ట
ణమున నేగించి రధికసంభ్రమముమీఱ
జియ్య ముందటికొమ్మునజేరి మోవ (వైజయ, 4-128)

ఆహా! ఏమి యీ బ్రాహ్మణోత్తముని భాగ్యము!

ఉ॥ చోరు దనంగ రా దొరులసొమ్ములు ముచ్చిలినం బ్రపన్నునిన్
జారుదనంగ రాదు పెలుచం బరకాంతల గూడిన దురా
చారుదనంగ రాద యనిశంబును వేశ్యలతో రమించినన్
బోరున మీర లాతనికి బూనుడు బ్రహ్మరథంబు వైష్ణవుల్ (వైజయ, 4-101)

ఇటువంటి సిద్ధాంతాలే మనదేశంలో నీతికి మతానికి కూడ అమితమైన చెఱుపును కలిగిస్తున్నవి.

నీతిని విడిచిన మతమెప్పుడు దేవునికి ప్రీతికరమైనవి కావు.

చ॥ ఇనసమతేజులౌన్నృపులనెల్ల మహమ్మదుశాహియేలు నీ
యెనుబదినాల్గుదుర్గముల నేలినయేలిక గోలకొండ ద
ధ్ధననగరస్థలం గరణికం బొనరించుచు దమ్మమంత్రి యా
జనపతి రమ్ము పొమ్మన బ్రజ ల్జయవెట్ట గృహస్థు లౌనన్ (వైజయ, అవ-30)

పద్యాన్ని బట్టి ఈ తమ్మకవి మహమ్మదుశాహి గోలకొండ నవాబుగా ఉన్న 1581వ సంవత్సరానికి 1611వ సంవత్సరానికి మధ్యకాలంలో వైజయంతీవిలాసము రచియించినట్లు తెలుస్తుంది. అది వరకే తెనాలి రామకృష్ణకవి చరిత్రలో తెలిపినాడు. పై పద్యలవలననే కవి కవిత్వరీతి తేటపడుతుంది.

1. మహమ్మదుశాహిని మహమ్మదు కులీకుతుబ్‌షాగారులలో విప్రనారాయణుడు ఒకడు. ఇతడు విష్ణుమూర్తిమెడలో వుండే 'వైజయంతి' అనే మాలిక అవతారం. అందుకే కవి ఈ కావ్యానికి ఆ పేరు పెట్టాడు.

శ్రీరంగంలో ఒక విప్రుని ఇంట నారాయణుడనే బిడ్డ లేకలేక పుట్టాడు. అతడు పెరిగి పెద్దవాడై విష్ణు భక్తుడై స్వామివారికి రోజూ పువ్వులు దండలు గుచ్చి పంపించేవాడు. పరుల తోటల విరులచే సరుల నెంత పెంపుగా స్వామికే సమర్పిస్తున్న దీనిచే కూలి మాత్రం పూర్ణ ఫలము రాదని ఉపాయం ఎంచి తానే స్వయంగా ఒక తోట వేయించాడు. చుట్టు పంచాది పెట్టించి అందులో చౌకంగా మూడు చేరుల చవిక కట్టించి నియమంగా ఒక తులసివనం పెంచాడు. రోజూ పువ్వులు సమర్పించేవాడు. ఒకనాడు అతని తోట ప్రాంతాలకు దేవదేవి అనే వేశ్య తన సోదరి మధురవాణితో వచ్చింది. వాళ్లిద్దరూ చోళదేశంలోని రాజుగారిని తమ విద్యలతో మెప్పించారు. దేవదేవి శ్రీ రంగంలో రంగశాయి గుడి పాత్ర. ఆమె నాట్యం చేస్తే చోళరాజు 'హవుదప్పా. పాత్రరాయ! అహహా! భళిభళీ!' అని మెచ్చుకున్నాడు. వేయినూట పదహార్లు కృపచేసి పంపించాడు.

దేవదేవీ, మధురవాణీ ఆ తోటలో విప్రనారాయణుని చూచి నమస్కరించారు. అతడు వాళ్లను కన్నెత్తి చూడలేదు. తన దారిని తాను పోయాడు. దేవదేవి నొచ్చుకొంది. అతణ్ణి పరమవిటునిగా చేస్తానని పంతం పట్టింది.

చం. ప్రకటజితేంద్రియుల్ ధర బరాశరకాశికు లంతవారు స్త్రీ
లకు పశులంతకంటె మిగులం దృఢమై మగకచ్చ బిగ్గ గ
ట్టుకొనగ నీతడెంత శుకుడో హనుమంతుడా! భీష్ముడో వినా
యకుడై తలంచుమా సరసిజాయతలోచన! వెమ్మనంబునన్ (వైజయ, 2-16)

ఊళ్లో తిరుగుతూ ఉంటారని ఆమెవిశ్వాసం. విప్రనారాయణుని మార్చలేవని మధురవాణి సవాలు చేసింది. 'నువ్వే కాదు. ఈ ఊళ్లో ఇంకెవరూ అలా చేయలేరు. చేస్తే ఆ వేశ్యకు నేను నీళ్లు

కట్టెలూ మోస్తాను' అని మధురవాణి ప్రతిజ్ఞ చేసింది. అక్క చెల్లెళ్లు పందెం వేసుకున్నారు.

మర్నాడు దేవదేవి దాసరిసాని వేషం వేసుకొని విప్రనారాయణుని తోటకు వెళ్లింది. అతడు ఉట్టిబెట్టిన గుమ్మడికాయలా కూర్చొన్నాడు. ఆమె మ్రొక్కింది. 'మీ తిరువడిఘళ్ ఆశ్రయించడానికి వచ్చాను. ఎవరూ లేనిదానను' అంది. అతడలా ప్రశ్నించాడు.

విప్రనారాయణుడు ఆలోచించాడు. తన మనస్సు సంగతి చిత్తడా తెలుసు. దేవదేవి చిత్తశద్ధిని నమ్మాడు. రూపాన్ని బట్టి కురూపి కాదు. వారపతియై గడించు నీ వయసులో దేశం భిక్షమెత్తుకో దీని కెందుకు మనసు గట్టి విరక్తి బొందినది.

అతడు ఆశ్రయం ఇచ్చాడు. ఆమెదాస్యాన్ని అంగీకరించాడు. మ్రాని నెపం చేప చేరినగతి ఆమె ప్రవేశించింది. ఈ పరదేశిపడుచును సాకమన ఉపేక్షాపచారం అవుతుందని ఆమెపట్ల కరుణ వహించాడు. ఆదరం మెల్లా వేశ్యలు ఆశగా మారింది. వటుమావనసు క్షేత్రం–గుటిలాలక చేష్టలు గుద్దలి గొని ఇట్టటు పాదుచేసి మోహపు – పటబీజము మరుడు నాటి వర్ధిలజేసెన్.

ఎప్పుడు వేరే ఉద్దేశాలు అతని మనసులో ప్రవేశించాయో అతడు వజ్రపంజరంలాంటి అతని మనస్సు కరిగి నీరుకావడం మొదలు పెట్టింది. దేవదేవి ఈ మార్పు క్రమక్రమంగా ఎలా సంభవించిందో చాలా చక్కని పద్యం సారంగు తమ్మయ్య చెప్పాడు.

అతడు మనోజవేదనలో పడ్డాడని ఆమె గ్రహించింది. మీనులాగ తన వలకు బేరెబో దాసరని ఆమె సంతోషించింది. ఒక్క కరవు కుంభవృష్టి కురిసింది. వాన నెపంతో ఆమెను అతడు ఆశ్రమానికి ఆహ్వానించాలి. 'వనితా చలిగా ఉన్న నేల వెచ్చని తావునకు రమ్మన్నాడు. చల్లకు వచ్చి యింక దాచడ మెందుకని కోరిక చెప్పాడు. ఆమె ఆశ్చర్యం నటించింది. నొసలు భక్తుడు నోరు తోడేలు అన్నట్టుంది మీ తీరు అంది. సరే దేవర చిత్తంబులోన కర్తవ్యం బేమిటి? అని ఒప్పుకొంది. అతడు తిరువళకు ఆ ధ్యేయమన్నాడు.

ఏ పనులకైనా దీపం కావాలి. ఈ పనులకు తగదని అతడన్నాడు. 'దీపం ఆర్పడ'మెందుకు? దానికీ మనకూ మధ్య తెర కడతానంది. మీ నెపంతో ఆమె తాను కట్టిన చీర విడిచి తెర కట్టింది. తెరతోపాటు అతని అటకూడా కట్టింది. ఆమె వెంట సానివాడకు వెళ్ళాడు. ఆమె పంచ చేరాడు. వేశ్యమాతకు ఆశ్చర్యం వేసింది. ఇటువంటివాణ్ణి తన కూతురు ఎందుకు వలచి తీసుకువచ్చిందో అనుకొంది. దేవదేవి ఇలా చెప్పింది.

పొదినప్పయు నేనును బన్నిదమాడిన కోస మితని దెచ్చితి నిక నా కొదవ పని తీరే నిక నీ–కొదవయె యని పల్క తల్లి కూతున కనియెన్. తలచిన నిద్ర రాదు చలిదార్కొను మోసల బేర నెవ్వనిం బిలిచిన గుండె జల్లుమను బేర్చు మనఃపరితాపవేదనని నిలిచినచోట నిల్వ ధృతినెక్కొన దక్కట! రంగరంగ! తా వలచిన యింతి బాయువగ వద్దు సుమీ పగవానికేనియున్ విరహం భరించలేక విప్రనారాయణుడు దేవునిమీద భారం వేశాడు. వేశ్యమాతకు సొమ్ము దర్శించుకుంటేగాని దేవదేవియింట

అడుగు పెట్టడానికి ఏల్లేదు. దేవుడు తన గుడిలోని బంగారుపాత్రను తీసుకువెళ్లి విప్రనారాయణుని తరపున ఇచ్చాడు. వేశ్యమాత పుచ్చుకొంది. విప్రనారాయణుని తండ్రి లక్షాధికారి ఇలాంటిసొమ్ములు యింకెన్ని ఉన్నాయో పుచ్చుకొందామని లేని ప్రేమతో పిలిపించింది.

గుడిలోని పాత్రపోవడంతో అర్చకులు భయపడ్డారు. అధికారులకు ఫిర్యాదు చేశారు. తలవరులు చక్కని అపరాధపరిశోధన చేసి విప్రనారాయణన్ని బంధించారు. శ్రీవైష్ణవులకు తలకొట్టినట్టయింది. ఇతర మతాలవారు ఎత్తిపొడిచారు. చోరుడనంగరా దొరుల సొమ్ములు ముచ్చిలినం బ్రసన్నుని జారుడనంగరాదు పెలుచం బరకాంతలగూడ వీడనా చారు నంగగూడ దనిశంబును వేశ్యలతో రమించినం బోరన మీర అతనికి బూసుడు బ్రహ్మరథంబు వైష్ణవుల్.

వాళ్ల మాటలు నిజం చేయడానికో అన్నట్టు దేవుడు కడపట ప్రత్యక్షమైన విప్రనారాయణుని, దేవదేవిని చూపించి ఇలా అన్నాడు. లీలావినోదమునకై – యీలాగున నేను వీరి నిరువురి రతిరా ట్కేలిం గూర్చితి మద్వన– మాలిక యిత డప్పర:ప్రమదయీాసతియున్. భాగవతులు నిజంగా విప్రనారాయణునికి బ్రహ్మరథం పట్టారు.

ఈ కథను సారంగు తమ్మయ్య ఆడుతూ పాడుతూ హాయిగా వ్రాసినట్టు కనబడుతుంది. చక్కని హాస్యంతో చల్లని జాతీయాలతో మెత్తగా కథ చెప్పుకుంటూపోయాడు. ఇతడే కాకుండా ఇంకా ఎందరో ఈ విప్రనారాయణ చరిత్రను వ్రాసి మెరుగులుపెట్టారు. అందుచేత ఇతడు పాత్రలను దిద్దిన తీరు బాగా రాణించలేదని కొందరు భావించవచ్చు. అయితే నిష్పక్షపాతంగా చూస్తే తమ్మయ్య చిత్రించిన తీరు బాగులేదనలేం. ఒక క్రమోన్మీలను ఉంది. ఇతనిదృష్టిలో విప్రనారాయణుడు కేవలం తలపులు లేని కట్టె కాదు –శ్రయమిచ్చేటప్పుడే అతడు భయపడ్డాడు. అలాగే జరిగింది. ఇతరకవుల విప్రనారాయణ చరిత్రలలో నాయకుడు మనిషిలాగా ఇంత స్పష్టంగా కనబడడు తమ్మయ్య మానవస్వభావాన్ని అర్థం చేసుకొన్నదిట్ట.

వైజయంతీవిలాసం తప్ప ఇతడు తెలుగులో ఇంకే రచనా చేసినట్టు కనబడదు. 'హరిభక్తి సుధోదయం' అనే ఇరవై అధ్యాయాల గ్రంథానికి సంస్కృతంలో వ్యాఖ్యానం వ్రాశాడు. దానికి 'భక్తసంజీవిని' అని పేరుపెట్టారు.

అందులో ఒక సంస్కృతశ్లోకంలో తాను భాగీరథీపట్టణానికి మంత్రినని చెప్పుకొన్న సంగతి ఈ సంపుటి తొలిప్రకరణంలోనే తెలుసుకొన్నాము.

ఆ భాగీరథీపట్టణమే మన భాగ్యనగరంగా మారింది. తమ్మయ్య రాచకార్యాలలో ఉండి ఎక్కువగా కృతులు చేయలేదనుకోవాలి. సమకాలీక జీవితాన్ని చక్కగా చిత్రించే ఇటువంటికవులు ఒక కావ్యం వ్రాసినా చాలు.

## 2.9 జీవన విధానం

కవి ఎంత జాగరూకత వహించిన ఆ కాలం నాటి సాంఘిక జీవనాన్ని స్నానపానాదులు,

పండుగ పబ్బాలు, ఆచార వ్యవహారాలు అతని కావ్యంలో ప్రవేశిస్తాయి. ఎంత పౌరాణికమైన పాత్రలు ఎంత అలౌకికమైన సమాజ దుస్థితిని ఆ కావ్యంలో ప్రతిబింబింపజేస్తాడు. వైజయంతీ విలాసంలో ఆనాటి సంప్రదాయాలు కొన్ని కనిపిస్తున్నాయి. ఆ ప్రజలు మూడుపుటలు భోజనం చేసెవారని తెలుస్తున్నది.

సీ. దినముఁ జన్నీళ్లు మజ్జనమాడఁ జలిదాఁకు
నీకంచ వెన్నీళ్లు నెమ్మిఁగాఁచు
బుధవార శనివారములు బీరువోకుండ
శిరసంటు వెచ్చఁగాచేసి నూనెఁ
జమురు పట్టించి యంగములు మర్దనచేయు
మేదించు మేనిపై మినుపపిండి
తల నిమ్మనడ్లు జొచ్చిలఁ బిండి సీకాయఁ
బులిమి తైలపు జిడ్డువోవ దువ్వ

తే.గీ. జలకమాడించు మడుఁగు వల్వలు ధరింపఁ
జేయు శిరసార్చు ఁగ్రొమ్ముడివేయు విరుల
సడులు పై “జుట్టి తిరుమణి చాఁదుకొనిన
దాఁక నిలుచుండు నెదుట నద్దంబుపూని (వైజయంతీ,3-51)

ఉరుములతో మెఱపులతో వాన పడినపుడు ప్రజలు భయకంపితులై ‘అర్జునః ఫల్గునః పార్థ’ అని చెప్పేవారు. కవాటాలు మూసి వెల్పుల ఒక త్రాటగట్టి తాళంపెట్టి తోటవాకిలికి గడెబిగించి బయట పలుకంప నాటేవాడు. వేశ్యావాటికలో విటుల పందెం ఈ విధంగా ఉండేవి.

సీ. కచ్చించి సొగటాలు గణికలతోఁ గుక్కు
టాండముల్పణముగా నాడువారు
ద్రవిణముపై పన్నిదములొడ్డి మాత్సర్య
గతిఁ గోడిపందెముల్ గట్టువారు
వైచిత్రిగాఁ గోలఁగాచి పన్నిదమాడి
చెఱకు మోపులులీల నఱుకువారు
గుఱిచూపి యటకేఁగి పఱతెంచు నందాఁక
నొసఁగిన భక్ష్యముల్ మెసఁగువారు

తే.గీ. నాధ్యులై గోత్రశాలల నధివసించి
విటుల వేశ్యాజనముల చక్కటులు దీర్చు

వారలును గల్గి శంబరవైరి సంత
పేటయన నొప్పున వ్వేశ వాటమునను (వైజయ, 3-69)

లక్ష్మీదేవి పండుగను ఆనాటి ప్రజలు ఇలా జరుపుకునేవారు-

సీ. ప్రచురమై యొకచోటఁ బాటీర కర్పూర
కస్తూరి కాదుల కమ్మతావి
దండిగా నొకచోటఁ బిండివంటల వెంటఁ
బ్రభవించు తైలాజ్య పరిమళములు
రహి నొకచోటఁ గూరల తాళిపోఁతల
తోరంపు సంథార సౌరభములు
రమణ నొక్కొక్కచో నురభ్రాదిమస్తముల్
గమరించు మాంపంపు గములగౌలు
తే.గీ. గ్రమ్ముకొని యొక్కచో నంబికా సమర్చ
నా సముద్భూతమైరేయ వాసనలును
లంకె దోదోపు లాడంగ లక్ష్మి దేవి
పండు గేతెంచె గన్నుల పండువగుచు (వైజయ, 3-80)

ఈ విధంగా ఆనాటి ప్రజల జీవన విధానాన్ని కవి కావ్యంలో వ్యక్తీకరించాడు. కవికి ఉన్న లౌకిక పరిచయంతో నిశిత పరిశీలనా దృష్టి మనకు కనబడుతుంది.

## 2.10 కందుకూరు రుద్రకవి

కందుకూరి రుద్రకవి సుమారు క్రీ.శ. 1530 ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో కవిగా ఉండేవాడు. రాజకీయ నాయకుల అండదండలుగాని మతాచార్యుల అండగాని సాటికవులు కూడా సహకరించకపోవడంతో చాలా కాలం రాజాశ్రయాన్ని పొందలేకపోయాడు. చివరకు రాజుగారికీ గడ్డం చేసే నాయీ బ్రాహ్మణుని (మంగలి) ద్వారా రాజాశ్రయాన్ని పొందగలిగాడు.

### 2.10.1 మంగలికి కృతజ్ఞత

కం. ఎంగిలి ముచ్చు గులాములు
సంగతిగా గులముజెరుప జనుదెంచిరయా
ఇంగిత మెరిగిన ఘనుడీ
మంగలి కొండోజి మేలు మంత్రుల కన్నన్

### 2.10.2 అనుగ్రహం

ఉ. తిట్టుదునా మహోగ్రకర తీవ్రత చోవరగద్యపద్య సం
ఘట్ట ఫణీంద్ర కోటి ఘనకంఠవిషాగ్నుల రీతి మెట్టునన్

నెట్టన దాక గావలయు నిందయుజేయక పద్యమస్తినా
పట్టపురాజునీతి బహుభంగుల లెస్స సుఖింపగావలెన్

రుద్రకవి 'నిరంకుశోపాఖ్యానం' అన్న శృంగార కావ్యాన్ని రాసి నెల్లూరు జిల్లాలోని కందుకూరు గ్రామంలో వెలిసిన సోమేశ్వరస్వామికి అంకితమిచ్చాడు. ఈ కావ్యంలో రాజు ఒక మునిని కలిసి తన సందేహాన్నీవిధంగా తెలిపాడట.

### 2.10.3 రాజుగారి సందేహం

కం. వ్యసనములలోన బ్రథమ
వ్యసనము సంభోగకాంక్ష యది దోషమలీ
మసమనగ విందు నందుం
బ్రసరించినవాడు పాప బాహ్యుడు కలడే? (నిరంకుశ,1-36)

అందుకు ఆ ముని కోపగించుకోలేదు. తలలుబోడులయిన తలపులు బోడులవుతాయా? రతి విషయాలు అడగనివారంతా పెద్దమనుషులేనని చెప్పగలమా? అడిగావు కాబట్టి నీకు నిరంకుశుడి కథ చెప్తాను. దాంతో సందేహాలన్ని తీరిపోతాయి అని 'నిరంకుశోపాఖ్యానాన్ని'లా తెలిపాడు.

### 2.10.4 నిరంకుశుని భార్య

సీ. మామగారైనను గామాంధవర్తనం
బోజగాదని పల్కనుడగకున్నె?
వదినెయైనను వారవనితా ప్రసంగంబు
లర్హమా? యని పల్క సణగకున్నె?
బంధువులైనను బధముదప్పి చరించు
టే నీతి యని పల్క మానకున్నె?
మీరైన నీదురాచారపారీణత
వలదురా యని పల్క వదలకున్నె?
తే.గీ. కటకటా! చూరవిడిచి యీ కరణిధరణి
సురకులాచారి ధర్మంబు చూరపుచ్చు
సుతుని దుశ్చేష్టలూరక చూచుచున్న
బరువునకు లోటుతో నగుబాటురాదా? (నిరంకుశ,2-52)

### 2.10.5 తల్లి హితం

శా. లేరా భోగపరాయణుల్ జగతిలో లీలావినోదంబుగా
బోరా వేశ్యల యిండ్లకున్ వివిధ సంభోగార్థులై గుట్టుతో
రారా వైదిక ధర్మమార్గపథిక ప్రావీణ్యముంజూపరా

యేరా తండ్రి పరిత్యజింతురటురా యీ రీతి సత్కర్మముల్? (నిరంకుశ,2-84)

రుద్రకవి రాసిన కావ్యం 'సుగ్రీవ విజయం' ఇదొక యక్షగానం. దీనిని జనార్ధన స్వామికి అంకితమిచ్చాడు.

### 2.10.6 శ్రీరామ విరహం

నన్ను విడిచియు నిలువజాలక నాతివచ్చిన తడవి దిరుగను
నిన్ను విడి యేనెట్టు నే యెట్టు లోర్తును నీలవేణీ!
రమణీరో నినుబాసినప్పుడె రాతిరే శివరాతి రాయెను
నిముసమైనను నాదుకంటికి నిదురరాదు

### 2.10.7 రాముడే దేవుడు

దేవుడవని తెలియలేక
కావరించి వాలిసచ్చె దేవ!
నీతో నిగ్రహించిన
ఓ రామచంద్ర! రావణునకు నిదె పాటురా

ఈ కవి 'కందుకూరి జనార్ధనా' అన్న మకుటంతో ఓ శతకాన్ని కూడా వ్రాశారు. ఈ రచనలో శృంగారం, జానపదం జొప్పించి మనోహరంగా వ్రాశారు.

### 2.10.8 మధురభావాలు

సిరులు మించిన ఏసిబంగరు జిలుగు దుప్పటి జారగా
చరణ పద్మముల మీద దేహము చంద్రకాంతులు దేరగా
మురుపు జూపగ వచ్చినావో మోహనాకృతిమీరగా
గరుడవాహన దనుజమర్ధన కందుకూరి జనార్ధనా
చెల్లబో ఏసుపంటినది నీ జిలుగు దుప్పటి విప్పరా
ముల్లు మోపగ సందులేదుర మోవి కెంపులు గప్పెరా
తెల్లవారినదాక ఎక్కడ తిరుగులాడితి చెప్పరా
కల్లలాడక దనుజమర్దన కందుకూరి జనార్ధనా!

ఆనపెట్టిన రాకపోతివి ఆయెబో అటుమొన్ననూ
పూని పిలువగ వినకపోతివి పొంచిపోవదు మొన్ననూ
నేను చూడగ గడిచిపోతివి నీటు చేసుకు నిన్ననూ
కానిలేరా దనుజ మర్దన కందుకూరి జనార్ధనా!

**ఇతని రచనలు**

1. నిరంకుశోపాఖ్యానము.

2. సుగ్రీవవిజయము (యక్షగానము).

3. జనార్దనాష్టకము (అష్టకం)

7. జనార్దనాష్టకస్తోత్రము (స్తోత్రము).

9. రాష్టౌఢమహాకావ్యము (సంస్కృత కావ్యము).

**అముద్రితాలు**

4. సరసజనమనోరంజనము,

5. బలవదరీ శతకము,

6. గువ్వలచెన్నా శతకము,

8. స్మరదీపిక (సంస్కృతకామశాస్త్రము).

ముద్రితము. 'స్కందపురాన్వయేన కవినా రుద్రేణ సృష్టి' అని కలదు.

కందుకూరి రుద్రయకు ఇబ్రహీం పాదుషా అనగా మల్కిభరాముడు రెంటచింతల అనే గ్రామం దానంగా ఇచ్చాడు. శాసనకాలం 1558వ సంవత్సరం. శృంగారజనార్దనాష్టకము రచనా కాలం 1580 ప్రాంతం, సుగ్రీవవిజయము రచనా 1565 ప్రాంతం కావచ్చును. సుగ్రీవవిజయము జనార్ధనాంకితము నిరంకు శోపాఖ్యానము శివాంకితము. రెండును దైవాంకితములే నిరంకుశోపాఖ్యానములో-

"చేరి కన్నడభూమి చెఱపట్టు పాశ్చాత్య
నృపతికైన నొకింత కృష్ణ దలిర్ప"

ఇది 1564-65 నాటి రక్కసి తంగడి యుద్ధప్రభావం కాబట్టి నిరంకుశోపాఖ్యానము రచనాకాలం 1570 ప్రాంతం కావచ్చు.

జనార్దనాష్టకము కందుకూరిలోని జనార్ధనస్వామిపై చెప్పిన అష్టకం. ఎనిమిది పద్యాలు కలవు. 264 ప్రతిపద్యము శృంగారరసప్రవణము, పరమసుకుమార శైలీసుందరం. "కందుకూరిజనార్ధనా" అను మకుటము కలదు. తొలి పద్యమిది-

సిరులు మించిన పసిమి బంగరు జిలుగు దుప్పటి జారగా
చరణపద్మము మీద దేహము చంద్రకాంతులు చేరగా
మురువు చూపగ వచ్చినావో మోహనాకృతి మీరగా
గరుడవాహన దనుజమర్దన కందుకూర్ జనార్ధనా

సుగ్రీవవిజయము యక్షగానం. ఇందులో సుగ్రీవవిజయం యక్షగానాన్ని రాశారు. యక్షగానశబ్దము ప్రయుక్తం. యక్షగానం ఒక ప్రక్రియాభేదము. యక్షగాన శబ్దము ప్రథమతః శ్రీనాథుని

భీమేశ్వరపురాణమునందు ప్రయుక్తము.

"కీర్తింతు రెద్దాని కీర్తి గంధర్వులు
గాంధర్వమున యక్షగాన సరణి" (65వ.3ఆ)

తాళ్లపాక అన్నమాచార్యుల "సంకీర్తనలక్షణము"నకు తెనుగు సేత అయిన నీసము తాళ్లపాక చినతిరుమలాచార్యులు 'సంకీర్తనలక్షణము" నందు యక్షగానము కనుపలం పదకవితాప్రభేదము.

తే.గీ. యక్షగానపదంబులు నవ్విధమున
సముచితానేకవిధతాళసంగతులను
నవరసాలంక్రియాసవర్ణంబు లగుచు
నలరునని హరికీర్తనాచార్యుడనియె. (66వ,)

యక్షగాన శబ్దము "జక్కులపాట"కు సంస్కృతీకరణము కావచ్చును. అథవా. యక్షగాన శబ్దమునకు "జక్కులపాట" వికృతి కావచ్చును. యక్షులు ప్రకృతి. జక్కులు వికృతి వల్లభామాత్యుని క్రీడాభిరామమునందు జక్కుల పురంధ్రి పాడిన విధానము కలదు. అది వలపు పాట.

సీ. కోణాగ్రసంఘర్షఘుమఘుమధ్వని తార
కంఠస్వరంబుతో గారవించ
మసిబొట్టు బోనాన నసలుకొల్పిన కన్ను
కొడుపుచే దాటించు నెడప దడప
శ్రుతికి నుత్కర్షంబు జూపంగ వలయుచో
జెవి త్రాడు బిగియించు జీవగట్ట
గిల్లుగిల్లున మ్రోయు కింకిణీగుచ్ఛంబు
తాళమానంబుతో మేళవింప

తే.గీ. రాగమున నుండి లంఘించు రాగమునకు
నురుమ యూరుద్వయంబుపై నొత్తిగిల్లి
కామవల్లీమహాలక్ష్మి కైటభారీ
వలపు వాడుచు వచ్చె జక్కుల పురంధ్రి. (135)

వెల్లంకి తాతంభట్టు కవిచింతామణి అనే లక్షణగ్రంథంలో 'లక్ష్మీకల్యాణంలోని రేకులు- నీరజోదరు రాణి నీలవేణికిని' 'రేకులు' యక్షగానంలోనివి కావున లక్ష్మీకళ్యాణం యక్షగానం కావచ్చు. కవిచింతామణి రచనాకాలం 1500 ప్రాంతము, 265 కనుక లక్ష్మీకల్యాణము రచనాకాలం 1500వ సంవత్సరం కంటె పూర్వం. కనీసం 1475 ప్రాంతం కావచ్చును. చరిత్రకు అందినంతవఱకు అజ్ఞాత కర్తృకమైన.

హరిభట్టు నారసింహపురాణమునకు (ఉత్తరభాగము) అతని కుమారుడు రాఘ చమనిషి

రచించిన అవతారికయందు. కృతిభర్త ప్రోలుగంటి రంగనకు పినతండ్రి అగు ప్రోలుగంటి చెన్న శౌరీ నారసింహపురాణము, బాలభారతముతోపాటు

'సౌభరి చరితంబు జక్కుల కథ చెప్పె
లాలితనవరసాలంకృతముగ

జక్కుల కథ జక్కుల పాట కావచ్చును. 'నవరసాలంకృతముగ' అను నిర్దేశము, సంకీర్తనలక్షణములోని యక్షగానపదలక్షణమునందలి 'నవర సాలంక్రియా సవర్ణంబులగుచు" అని నిర్దేశమునకు సంవదించునది. ప్రోలుగంటి రంగన హావళి చిన ఓబళరాజు మంత్రి అని, హావళి చిన ఓబళరాజు శాసనములు 1547, 1548 సంవత్సరంలో కలవని హరిభట్టు నారసింహపురాణం కృతిసమర్పణకాలం 1550 ప్రాంతమని పూర్వోక్తము కావున రంగన పినతండ్రి చెన్నశౌరి సౌభరిచరితం రచనాకాలం 1525 ప్రాంతం కావచ్చును. సౌభరిచరితం కూడ అనుపలబ్ధం. ఇది చరిత్రకు అందిన ద్వితీయయక్షగానము. యక్షగానంలో కందుకూరి రుద్రయ యక్షగానమే ప్రప్రథమయక్షగానం.

సీతాన్వేషణమున రామలక్షణులు ఋష్యమూకపర్వతము సమీపించుట మొదలు. వాలి తోడి యుద్ధంలో జయము పొంది కిష్కింధకు ఏతెంచుట వర్షకు గల రామాయణకథ సుగ్రీవవిజయంలోని ఇతివృత్తం ఇది పాటగానే కలదు. శ్రీకారం మొదలుకుని చిట్టచివటి వఱకు పాడవచ్చును.
నిరంకుశోపాఖ్యానము కావ్యము. ధర్మశీలుడు రాజు తన కొలువునకు వచ్చిన పులహుడను మౌనిని–

కం. వ్యసనములలోన బ్రథమ
వ్యసనము సంభోగకాంక్ష యది దోషమ మలీ
మసమనగ విందు నందుం
బ్రసరించినవాడు పాపబాహ్యుడు కలడే? (నిరంకుశ, 1-36)

దీనికొక్క యితిహాసం కలదు. వినుమని పులహుడు చెప్పిన నిరంకుశుని వృత్తాంతం నిరంకుశోపాఖ్యానం. ఇది ఏ మహేతిహాసంలోని ఉపాఖ్యానం కాదు. కందుకూరి రుద్రయ స్వతంత్రకల్పనమే అవుతుంది.

నిరంకుశుడు గుణనిధికి, సుకుమారునికి, నిగమశర్మకు కాదు అంతకంటె ఘనుడు వేశ్యమాత వెళ్లగొట్టిన తర్వాత ఒక అడవిలోని పొడుగుడిలో శివలింగంతో జూదమాడి ఓడినవాడు. ఇద్దరి ఆట నిరంకుశుడే ఆడి శివుడే ఓడెనని రంభనువాడు గెలిచినవానికి ఒక లంజోరు. పలుకని శివలింగానికి ఉత్తరీయం చుట్టి లాగును. శివుడు సమస్తదేవతలు ప్రత్యక్షమైన భయభ్రాంతుడై మోక్షన్ని కోరుతాడు. కాని శివుడు రంభనే ఇచ్చును. రంభ నలకూబరుని కంటె నిరంకుశుని మెచ్చుకోవడం వల్ల ఇంద్రుడు రంభను భయంకరపాషాణమగునట్లు శపిస్తాడు. నిరంకుశుడు ఉపాయంతో రంభకు శాపవిమోచనం

కలిగిస్తాడు. ఇంద్రుడు ప్రసన్నుడై నిరంకుశునికి వరం కోరుకొమంటాడు. నిరంకుశుడు రంభనే కోరతాడు. ఇంద్రుడు రంభ వస్తూ, పోతూ ఉంటుందని వరమిస్తాడు. నిరంకుశుని తల్లిదండ్రులు సంతోషిస్తారు. నిరంకుశుడు తల్లిదండ్రులను సత్కరించి రంభ అనుమతితో భార్యను ఆదరించాడు.

గుణనిధికథలో గుణనిధి భార్యకు స్థానం లేదు. సుకుమార చరిత్రలో సుకుమారుని భార్యకు స్థానం లేదు. నిగమశర్మోపాఖ్యానంలో నిగమశర్మ భార్యకు స్థానం కలదుగాని స్వయంవ్యక్తిత్వం లేదు. మరబొమ్మ. నిగమశర్మ అక్క ఆడించినట్లు ఆడుతాడు. నిరంకుశోపాఖ్యానంలో నిరంకుశుని భార్యకు సముచితస్థానంతోపాటు స్వయంవ్యక్తిత్వం కలదు. నిరంకుశుని దుష్ప్రవర్తనకు అత్తింటి వారిని కంట తడి పెట్టిన మందలించాడు. అది విలాపమైన వీరాలాపం. పండ్రెండు పద్యాలు ఘట్టము (49-60ప. 2ఆ.) అత్తను సూటిగా ప్రశ్నించిన తొలి పద్యమిది:

ఉ॥ అత్తవు సత్త్వలక్షణసమగ్రగుణాఢ్యవు నన్ను దిట్టనున్
మొత్తనె కాని నీ కొడుకు మూఢక మానుపవేల పాడురో
తొత్తుల మారియై గృహము ద్రొక్కక యొక్కకదాని బూనికన్
గుత్తకు నందు నుంచుకొని కోకలు రూకలు జోక నీయగన్" (2-49వ)

అత్తను, మామను, ఆడపడుచును. బంధువులను హెచ్చరించిన పద్యమిది:

సీ॥ 'మామగారైనను గామాంధవర్తనం
భోజ గాదని పల్క నుడుగకున్నె
వదినెయైనను వారవనితాప్రసంగంబు
లర్హమా యని పల్క నడగకున్నె
బంధువులైనను బథము దప్పి చరించు
పే నీతి యని పల్క మానకున్నె
మీరైన నీ దురాచారపారీణత
వలదురా యని పల్క వదలకున్నె
తే.గీ. కటకటా చూఱవిడిచి యీ కరణి ధరణి
సురకులాచారధర్మంబు జూఱపుచ్చు
సుతుని దుశ్చేష్ట లూరక చూచుచున్న
బరువునకు లోటుతో నగు బాబు రాదొ (నిరంకుశ,2-52)

అందరిపై గూఢంగా ప్రకటించిన కోపం గాఢంగా సమర్థించుకొన్న రచనా ఇది.

కం॥ నను నేనె పొగడికొనగా
జన దింతియ కాని మగడు సంసారనివ

ర్తన జేసి యిట్లు తిరిగిన
మనమున గోపింప కెట్టి మగనా లుండున్? (నిరంకుశ,2-60)

ఇది మగనాలి లక్షణమే. ఈపాటి మానుషం గల పాత్ర ఇతరత్ర కావ్యంలో కనపడదు. మహాభారతంలో మహాభారతమంత స్వయంవ్యక్తిత్వం కల పాత్ర ద్రౌపది. నిరంకుశోపాఖ్యానంలో నిరంకుశోపాఖ్యానమంత స్వయం వ్యక్తిత్వం కల పాత్ర నిరంకుశుని భార్య. ఈమెకు కందుకూరి రుద్రయ పేరు పెట్టలేదు. నిగమశర్మ అక్కకు తెనాలి రామకృష్ణుడు పేరుపెట్టలేదు. నిగమశర్మ అక్క ఇంటి ఆడపడుచు. నిరంకుశుని భార్య ఇంటికోడలు. అమెకు గల చనువు ఈమెకు లేదు. అయినా అత్తమామలను అడిగినది. సజీవపాత్రయేగాక సముజ్జ్వలపాత్ర.

## 2.11 యక్షగాన వాఙ్మయ వైశిష్టత

తెలుగులో గల అనేక సాహిత్య ప్రక్రియలలో యక్షగానం ఒకటి. యక్షగానం ప్రాచీనమైన దృశ్యాత్మకమైన దేశీయ ప్రక్రియ. ఆంధ్ర దేశంలోనే కాక తమిళనాడులోని తంజావూరు ప్రాంతంలోనూ, కర్ణాటకలో మైసూర్ ప్రాంతంలోనూ యక్షగాన ప్రక్రియ విలసిల్లింది. ఈ విశిష్ట కళా ఖండానికి దక్షిణాంధ్ర యుగంలోనే ప్రాచుర్యం లభించింది. ఇది మధుర కవితా శాఖకు చెందినది.

## 2.12 నిర్వచనం

యక్షగానం అనే పదం 'యక్ష' శబ్దంనుండి పుట్టిందని అంటారు. యక్ష పదానికి జక్కు వికృతి. జక్కులు అనే పదం సాహిత్యంలోను, జానపదంలోనూ ప్రసిద్ధి గలది. యక్ష శబ్దానికి దేవత జాతి నాటకం అని అర్థం చెప్పవచ్చు. యక్షగానం కేవలం దృశ్య ప్రధానమైనదే గాక ప్రదర్శనలో నృత్త, నృత్యాత్మకమైనదిగా యుక్తమైన రచనగా మార్పు చెంది, సాహిత్య ప్రక్రియగా వెలసింది. గాన ప్రధాన వినోద క్రీడయే యక్షగానము.

## 2.13 లక్షణాలు

యక్షగానం ప్రదర్శనాత్మకమైన ప్రక్రియ. ఇది గానంతో పాటు నృత్యం, నృత్యాత్మకం, గేయధర్మం ప్రధానం. యక్షగాన రచనా సామగ్రిలో ప్రధానాంశాలు ఇవి. తాళం ప్రధానమైన దరువు, రగడ, ద్విపద, అర్థచంద్రికలు, ధవళ శోభలు, పద్యాలు, చిన్న చిన్న వచనాలు ఉంటాయి. పద్యాలు, శ్లోకాలు, చూర్ణికలు, దండకాలు రచించడం, శృంగార హాస్య రసాలకు ప్రాధాన్యం. పాత్రల ప్రవేశం, వివిధ వృత్తుల వారి ప్రవేశం, వ్యాఖ్యాన శైలి ఉండడం, వాచిక ఆహార్యాలకు ప్రాధాన్యం.

## 2.14 యక్షగానాల వ్యాప్తి

శ్రీనాథుడు భీమ ఖండంలో "గాంధర్వమయిన యక్షగాన సరణి" అన్నాడు. అన్నమాచార్యుని సంగీత లక్షణంలో 'యక్షగాన పదంచుల నవ్విధమున' అని పేర్కొనడం గమనార్హం.

## 2.15 తొలి యక్షగానం

క్రీస్తుపూర్వం 15వ శతాబ్ది నాటి ప్రోలుగంటి చెన్న శౌరి రచించిన 'సౌభరిచరితమే' మొదటి

యక్షగానంగా చెప్పవచ్చు, కానీ ఇది లభించటం లేదు. లక్ష్మీ కళ్యాణం, విప్రనారాయణ చరిత్ర కూడా ఇదే కాలానికి చెందినవని తెలుస్తోంది, కానీ లభ్యం కాలేదు. కాబట్టి లభ్యమవుతున్న యక్షగానాలలో మొట్టమొదటి యక్షగానంగా 16వ శతాబ్ది చివరి ప్రాంతం నాటి కందుకూరి రుద్రకవి రచించిన ' సుగ్రీవ విజయాన్ని' పరిశోధకులు నిర్ణయించారు. 'అక్కమహాదేవి చరిత్ర' అనే యక్షగానం రచించిన బాల పాపాంబను ప్రథమాంధ్ర యక్షగాన కవయిత్రిగా పేర్కొంటున్నారు.

17వ శతాబ్ది యక్షగానాలకు స్వర్ణయుగం. రాజకవి అయిన రఘునాథ నాయకుడు అతని కుమారుడైన విజయ రాఘవ నాయకుడు యక్షగానాలు రాశారు. యక్షగానాలను శ్రవ్య,దృశ్య, శ్రవ్య దృశ్యాత్మకాలుగా విభజించారు. మార్గ నాటకం, దేశీ నాటకం అనే మరొక వర్గీకరణ చేయబడింది. యక్షగానం తాంజావూరులో ఎక్కువగా ఉత్పత్తి అయింది. తాంజావూరు యక్షగానాలలో ఆనాటి ప్రజల జీవితం ప్రతిబింబించింది ఆధునిక కాలంలో కూడా యక్షగాన రచన కొనసాగుతోంది. దేశీ వ్మాయంలో యక్షగానం అక్షయ సాహితే సంపదగా చెప్పవచ్చు. యక్షగానం పామరులను, పండితుల్ని సమాదరించిన విశిష్ట గీత ప్రబంధం. సంగీత, నృత్యం, భాషా ఛందస్సుల సమాహార స్వరూపం యక్షగానం.

## 2.16 మరింగంటి సింగనాచార్యులు

మరిగంటి సింగరాచార్యులు నవాబుల యుగంలో కుతుబ్షాహీల పాలనలో ఆస్థానపండితునిగా ఉండేవారు. వీరు నల్గొండ మహబూబ్ నగర్ పొలిమేర్లలోని దేవరకొండలో జన్మించారు. 'దశరథరాజనందన చరిత్ర' అనే గ్రంథాన్ని రచించారు. ఇతడు అళియ రామరాయల నుండి 'కవి సార్వభౌమ' అని బిరుదును పొందినట్లు చెప్పుకున్నారు. వీరు వ్రాసిన మరో గ్రంథం 'సీతా కల్యాణం'. ఈ కావ్యంలో తాను చిన్ననాటి నుండి వ్రాసిన ఇతర రచనల్ని ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

1. వరదరాజస్తుతి 2. శ్రీరంగ శతకం 3. చక్రలాంఛన విధి 4. కవికదంబం 5. శతసంహిత ఆంధ్రీకరణ 6. రామకృష్ణ విజయం 7. నాటక శాస్త్రం 8. ధనాభిరామం 9. ప్రేమాభిరామం 10. నలయాదవ రాఘవపాండవీయం 11. సకలాలంకార సంగ్రహూ రాధా సుధా, పూరణం 12. ఆంధ్ర భాషా భూషణం 13. దశరథ రాజనందనం 14. నిరోష్ఠ్య శుద్ధాంధ్ర సీతాకల్యాణం 15. తారక బ్రహ్మనామశతకం 16. శ్రీకృష్ణ శతానందీయం 17. కృష్ణతులాభారం 18. రతీ మన్మధాభ్యుదయం

సీ. ముగురు రాజులచేత మ్రొక్కులు గన్నట్టి
భగవత్సమాను దప్పలగురుండు.
వేదవేదాంగాది వివిదార్థ సంపత్తి
నతిశయిల్లిన వేంకటాచార్య మౌళి
కవిత సౌందర్య రేఖావిలాసంబుల

జెంగలించెడి శ్రీనృహసింహవిభుడు
కుపిత మాయావాది గురుశాస్త్రహరణ పా
రగుడైన కోనేటి రాయశౌరి

తే.గీ. సరసశత పద్యలేఖ నావిరచనోక్తి
గల జగన్నాథ సూరు లగ్రజులు గాగ
నలరి రంగప్ప నరసింహగప్ప దమ్ము
లై మెరయువాడ భువి సింగరాహ్వాయుండ (దశరథ,1-30)

### 2.16.1 కృష్ణమంత్రి స్తుతి

తే.గీ. ఆంధ్రభాషా నిర్ధోష్ఠ్య మహాప్రబంధ
రాజరచనా ధురీణు కర్ణాటరాయ
లబ్దకవిసార్వభౌమ కల్యాణ బిరుద
శాలి మరిగంటి సింగరాచార్యు దలతు

### 2.16.2 నిరోష్ఠ్య కవిత

చం. తెనుగున గొన్ని గావ్యములు దెల్లముగా రచియింపువచ్చు బే
ర్కొనగ నిర్ధోష్ఠ్య కావ్యములు గొన్ని యొనర్చగవచ్చు గాక చ
క్కననివి రెండు చందములు గ్రచ్చర గూరిచి నేర్పుచేతనె
వ్వనికి రచింప శక్యమగు వాంఛ యొనర్చితి దాని సేయగన్ (సీతా-27)

### 2.16.3 సీతా కల్యాణం

కం. తొలుతటి సుకవులు ఘనులై
యిలనాంధ్ర నిరోష్ఠ్య కావ్యమేలాసేయం
దలచరొ! నాకు ప్రసిద్ధము
గలుగగ నొనరించు కొరకు గావెలనరయన్ (సీతా-29)

### 2.16.4 వంశం గూర్చి

కం. కంటిమి మిము కూరేశుల
గంటిమి మీ వెంట వచ్చు ఘనులెవరొ మరిం
గంటిమని పల్కనది మా
యింటికి పేరుంట నాషామహిన్ రహికెక్కన్

ఈ కవి 'దశరథరాజనందన చరిత్ర' అనే నిరోష్యరామాయణాన్ని రచించాడు. ఇతడు శ్రీ వైష్ణవబ్రాహ్మణుడు మౌద్గల్యగోత్రుడు వేంకటాచార్యపుత్రుడు. ఈ కవి ఆంధ్రభాషా నిరోష్ట్యా ఏకైక

ప్రబంధరచనాధురీణుడని, వింశతి ప్రబంధనిర్మాణుడని రాసుకొన్నాడు. ఇతడు రచియించిన యితర గ్రంథాలు ఏవి లభించడం లేదు. ఇతడు నూటయాబ్బై సంవత్సరాల కింద నుండి అతని వంశంవారు చెప్పుచున్నారు. ఈ కవి స్వస్థలం దేవరకొండసీమ. ఈతని కవిత్వం సలక్షణమై హృదయ గమముగా ఉంటుంది. దశరథరాజనందన చరిత్రలోని కొన్ని పద్యముల ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.

చ॥ కరిఘట లేల చిత్రగణికాచ్ఛట లేల హిరణ్యశాటికా
హరిధనధాన్యరత్నఘటితాచ్ఛదలంక్రియ లేల నల్దిశల్
స్థిరగతి నేలగా దగినతే జది యేల యనేకచర్యలన్
సిరిగలయట్టిసంతతిని జెందిన యాయెడ లెస్స లన్నిటన్ (దశరథ,1-53)

చ॥ అనఘచరిత్ర నిన్గని జయక్రియ జెందితిగాన దాచకే
కనకకిరీటహారకరకంకణచిత్రకరత్న చేలచం
దనచేటికారజతదంతిశతాంగహయాదికాంక్ష లె
ల్ల నడిగినంతనే తనియు లాలన నిచ్చెద గీర్తి హెచ్చగన్ (దశరథ,2-22)

చ॥ అని తృణలీలగా దెలియనాడి తదాజ్ఞ ధరించి తాటకా
తనయనిశాచరాగ్రణి సదాగతి ధిక్కరణాచ్ఛశీఘ్రున
ర్తన ఘటియిల్లగాగదలి దండకకాననధాత్రి చేరగా
జని ఖరహంతగాంచి దృఢసాహసహర్షరసాతిశాలియై (దశరథ,3-39)

మ॥ అగజాజాని ననేకకంధరలచే నర్చించి జన్యస్థలిన్
దిగధీశాదితినందనచ్ఛటల నర్థిన్ గెల్చి శంకించకే
తెగి కైలాసగిరిం దృణాకృతిగ నెత్తెంగాన నీతండహో
జగదారాధ్యత హెచ్చునేరడె సదాచారక్రియం జెందినన్
(దశరథ,4-43)

మ॥ గద కేలన్ ధరియించి చండతరనిర్ఘాతాట్టహాసక్రియల్
చదలంటం జరణాగ్రఘట్టనల నాశ అల్లడిల్లంగ దీ
క్షదశక దీర్ఘదృగంచలాగ్నికణసంక్రాంతిం జలించంగ నా
త్రిదశాలిం గని కీశసేన యధికార్తిన్ డాగె నాయాయెడన్ (దశరథ,5-8)

## 2.17 దశరథరాజనందన చరిత్ర కృతి వైశిష్ట్యం

సింగరాచార్యులకు పూర్వం తెనుగు సారస్వతంలో అక్కడక్కడ నిరోష్ఠ్య పద్యాలు మాత్రం

కొన్ని గలవు. కాని గ్రంథమంత నిరోష్ఠ్య రచనా సంప్రదాయంతో నిర్వహించినవారులేరు. సింగరాచార్యులే ఈ గ్రంథరచనకు ఆద్యుడు రామాయణ కథను తెనుగులో నిరోష్ఠ్యంగా చెప్పుకోవడానికి నిరోష్ఠ్య గ్రంథాలు శ్రీకారం చేసినవాడు ఈ కవి అని తెలుస్తున్నది.

## 2.18. దశరథ రాజనందన చరిత్ర గద్య పద్య వివరాలు

"దశరథరాజనందన చరిత్ర" ఈ నిరోష్ఠ్య రామాయణము తెలుగు ప్రభువులుగా కీర్తిగడించి తెనుగుసారస్వతంలో ఉద్యానవనాన్ని దివ్యకావ్య కుసుమం గుబాళింపచేసిన గోలకొండ సుల్తాను ఇబ్రాహీం కుతుబ్‌షా. నామాంతరంలో మల్కిభరాం కాలంలో వెలసినది. ఈ ప్రభువు కవి పండిత పోషకుడేగాక స్వయంగా కవి, ఉర్దూసారస్వతంలో ఈతడు ప్రముఖ కవులలో ఒకడు, మనకు తెనుగు రాజకవిగా పరిచితుడు. అన్నయైన జంషీద్ భయంతో అళియరామరాయలవద్ద కొంత కాలం ఉన్న కారణంగా ఆ సమయంలో రామరాజభూషణునితో పరిచయమై తెలుగును అభ్యసించి అనుభవశాలియై తేటతెలుగు నేర్చుకున్నాడని వాడుక. ఈ రాజు కొలువు కవిపండితులకు లోటు లేనిదని తెలిసిన విషయమేగదా! ఈ కాలపు కవులలో అదృష్టాధ్వనీను లుభయులుగలరు వారు పొన్నికంటి తెలగన్న, మన ఈ సింగరాచార్యులు. వీరిద్దరును నూతన సాహిత్యంలో అవలోకనమొనర్చి కీర్తిగాంచుటయేగాక ఆయాశాఖలకు ఆచార్యత్వం వహించినారు. తెలగన్న "యయాతి చరిత్ర" అచ్చ తెనుగు కావ్యము.

'దశరథరాజనందన చరిత్ర' మొట్టమొదటి సారిగా ఆంధ్రసాహిత్యంలో వెలువడిన తత్సమ నిరోష్ఠ్య కావ్యము. సింగరాచార్యులు దీనినేగాక శుద్ధాంధ్రంలో నిరోష్ఠ్య కావ్య రచన చేసి తెలగన్న కన్న ఒకటి రెండు మెట్లు ముందు వెళ్లినాడు.

ఇతని సమకాలపు కవులలో రచనాస్పర్థ హెచ్చుగానుండేనేమో! అద్దంకి గంగాధరకవి, తెలగన్న మరికొందరు సింగరాచార్యుల పద్ధతికి పైకి మాత్రమే కనిపిస్తున్నారు. ఈ కాలం కవులలో భారత, రామాయణ కథలను తీసుకుని కల్పనతో చేసినవే ఎక్కువగా ఉన్నాయి. తపతీసంవరణోపాఖ్యానము, భారతాంతర్గతకథ, యయాతి చరిత్ర రామాయణ కథను హెచ్చుగా చెప్పినది. అప్పటికే భాస్కరకవి ఉన్మత్తరాఘవ (సంస్కృతం) నాటకము ప్రసిద్ధంగా వచ్చును. సింగరాచార్యులు ఇలాంటి స్థితిలో రామాయణ రచనను నిరోష్ఠ్యముగా చేసినాడు. ఇది మూడునాల్గు విధంగా విశిష్టమైన గ్రంథం.

1. తెనుగులో మొట్టమొదటి నిరోష్ఠ్య గ్రంథం.
2. నరాంకితం కాదు.
3. అనవసరమైన వర్ణనలు లేని ప్రబంధం.
4. 'దశరథరాజనందన చరిత్ర' కృతిపేరు నిరోష్ఠ్యమే (కర్తృనామము గూడా నిరోష్ఠ్యమే).

సింగరాచార్యుల సమకాలపు కవులలో కొందరు ముఖ్యంగా తెలగన్న గంగాధరులు తమ

కావ్యకన్యలను మహమ్మదీయ ప్రభువులకు, అధికారులకు అంకితమిచ్చినారు.

యయాతి చరిత్ర కృతిభర్త అమీనుఖాను ఇబ్రహీం కుతుబ్షా వద్ద మీర్జుమ్లా పదవిలో ఉన్నాడు. తపతీ సంవరణోపాఖ్యానం మల్కిభరాముని అంకితం. (మహమ్మదీయ ప్రభువులు తెనుగు కావ్యకన్యల కృతిభర్తలగుటకు ప్రారంభమిచ్చుట నుండియే, ఈ ప్రభువులను హిందూ దేవతలు రక్షింతురుగాక అని వర్ణనలనో గ్రంధావతారికలు చాటువులు నాడు ఘోషించినవి), సింగరాచార్యులు మాత్రం ఈ పద్ధతికి భిన్నుడు కాబట్టే రాజాశ్రయం లేని రచన ప్రసిద్ధిలోనికి రాలేదు. దీనివల్ల సాహిత్యంలో రాజకీయాలు క్రొత్తవని భావింప వీలులేదు. పింగళి సూరనకు ముందు వేములవాడ భీమన రాఘవపాండవీయం రాసినట్లు చరిత్ర చెబుతుంది. సూరనయే ఆ శాఖకు ఆద్యుడైనాడు.

## 2.19 నిరోష్ఠ్య రచనా సంప్రదాయం

తెనుగు సాహిత్యంలో గ్రంథమంత నిరోష్ఠ్య రచనా సంప్రదాయం అనుసరించి వ్రాసిన కావ్యంలో దశరథరాజనందన చరిత్ర మొదటిది.

### ఓష్ఠ్యము

ఓష్ఠమనగా పెదవి. వర్ణ సమామ్నాయంలో పెదవుల సాహాయంతో ఉచ్చరింపబడు – ప.ఫ.బ.భ.మ–అనే ఈ ఐదు 'ప' వర్గాక్షరములు ఓష్ఠ్యములు, వీనినుచ్చరించునపుడు రెండు పెదవులు ఒకదానికొకటి తగులును. పై ఐదు అక్షరాలే గాక అంతస్థములైన య,ర,ల,వ గల వకారం ఉచ్చారణా సమయంలో పూర్తిగా పెదవులకు తగులకున్నను – ఓష్ఠ్యవర్ణంగా పరిగణితమైనది.

అచ్చులలో ఓష్ఠ్యములు కలవు ఉ, ఊ,ఒ, ఓ, ఔ – అనే ఈ ఐదు 'వ' వర్ణం వలె పెదవుల సహాయంతో ఉచ్చరించబడతాయి. వర్ణాక్షరములయందును 'ప' వర్ణమును మినహాయించి పైన చూపిన అచ్చులతో కూడిన హల్లులు– అనగా క.చ.ట.త వర్గాలకు సంబంధించిన అక్షరములును ఓష్ఠ్యములు. నిరోష్ఠ్యములు : అచ్చులలోని అ ఆ ఇ ఈ ఎ ఏ ఐ – అనేవి పెదవుల సాయంతో సన్నిహితత్వం ఉచ్చారణాసమయంలో ఆవశ్యకం లేనివి కావున వీటితోగూడిన హల్లులును నిరోష్ఠ్యములు. గ్రాంథిక వ్యవహారంలో నిరోష్ఠ్యంగానే ఉన్న నిరోష్ఠ్యంగా పరిగణితాలు. పై విషయం ఉ, ఊ, ఒ, ఓ, ఔ లును, వీనితోగూడిన హల్లులు ప, ఫ,బ,భ,మ అంతస్థమైన ఓష్ఠ్యములు.

శ్రీ కృష్ణదేవరాయలు క్రీ.శ.1516వ సంవత్సరంలో తెలుగు దేశమంతా జయించి, ఓఢ్రరాజులైన గజపతుల కుమార్తెను తాను వివాహ చేసుకోవడానికి తత్సంబంధాన్ని బట్టి రాజమహేంద్రవరం ప్రధాన నగరంగా గల ఆంధ్రదేశంలో గజపతులకిచ్చాడు. కృష్ణదేవరాయల మరణానంతరం కుతుబ్షా కొండపల్లి వద్ద జరిగిన యుద్ధంలో హిందువులను ఓడించి కృష్ణా, గోదావరీ మధ్యరాష్ట్రమంతా ఆక్రమించుకున్నారు. ఈ అంశమునే పూర్వోక్తగ్రంథములోని–

"కటకేశ్వరుని దోలి కైవసంబుగజేసె గొండంతజయముతో గొండపల్లి"

కుతుబ్ అనంతరం అతని ద్వితీయపుత్రుడైన జంషీదు రాజ్యానికి వచ్చి, క్రీ॥శ॥ మొదలుకొని

1550వ సంవత్సరము వరకు రాజ్యపాలన చేశాడు. ఇతను మహాక్రూరుడు రాజ్యంపై ఆశతో తన అన్న కళ్ళను తీయించివేసి ఆతని అంధునిగా జేసిన పాపాత్ముడు. ఈతని దుష్టస్వభావము తెలిసి భయపడి పాటిపోయి ఇభరామ్ తన అన్న మరణించేవరకు విజయనగరం శ్రీ కృష్ణదేవరాయని అల్లుడైన రామరాజు సంరక్షణలో ఉన్నాడు. ఇతడక్కడనున్న కాలంలోనే రామరాజభూషణుడు మొదలయిన కవులతో సహవాసముచేత సంస్కృతాంధ్ర సాహిత్యం సంపాదించి కవిత్వంలో అభిరుచిగలవాడైనాడు. క్రీ॥శ॥ తాను రాజ్యానికి వచ్చినప్పటి నుంచి ఆంధ్రకవులను ఆదరించి పెక్కుకృతులను అంకితం పొందాడు. ఇతడు తన రాజ్యకాలంలో హిందువులతో స్నేహంగా ఉంటూ హిందూరాజులను వారివారి కవీశ్వరులతో తరుచుగా పండితగోష్ఠిని నిర్వహించేవాడు.

ఈతడొక్కసారి తన ఆస్థానంలో పిలిపించి చెహసాని అమ్మనాయన్ని, అనంతపురపు పాండెయప్పయను, మట్లి అనంత రాజము సురారేచ నాయన్ని, పేర మల్లారెడ్డిని, పిలిపించి వారివారి కవీశ్వరులు - వారివారిని మల్లారెడ్డి ఈ క్రింది పద్యానికి రాజులందరు గోపించి యుద్ధసన్నద్ధులయినప్పుడు మల్కిభరాముడు. వారిని వారించి శాంతపరిచినట్టు పుస్తకంలో రాయబడింది.

చ॥ బల పుభోగరికృష్ణ నరపాలుని పేరకుమార మల్లనీ
కలితయశః ప్రభావములు కన్గొనలే కలకట్టు మన్నెమూ
కలు తల లొల్లరో బిరుదుగద్దియముల్చ దివించుకొందురౌ
కొలది యెరుంగజాల కలకుక్కలు చుక్కల జూచికూయవే (చాటు.మణి-204)

ఇతర రాజులకవులు చెప్పిన పద్యములు కూడ నింపుగా ఉండవచ్చు కానీ వానిని వరుసగా కింద పొందుపరచారు.

ఉ॥ చాలు గుణాలు మాళిగడిసంగడిరాజులు గొల్వరండహో
హాలహలోగ్రఫాలదహనాక్షునియంతటి ధాటివాడు నా
యేలిక వేంకటాద్రిధరణీశుని తిమ్మడు పెమ్మసాని భూ
పాలుడు హెచ్చు ధాత్రిగల పార్థివులెల్లరులొచ్చు వానికిన్ (చాటు.మణి-200)

ఉ॥ మట్టక రాడు బెట్టుటికి మన్నెకుమారులసీమ ధూళిగా
గొట్టక మానడే కద యకుంఠితసింహతలాటరాయ డీ
పెట్టినదండు దీడు రణభీష్ముడు హండియయప్ప శౌరికిన్
బెట్టుడు వేగ దండములు బింకము లేటికి శత్రుభూపతుల్
(చాటు.మణి-201)

ఉ॥ కొద్దిని రాదు దిండుటికి కోటలుకొమ్మలు గొన్నశూరుడా
గద్దఱి గబ్బిరాచపులి గండరబాలుడు మట్లనంతుడే
ప్రొద్దును వైరిభూభుజులపొంకమడంపనె పుట్టినాడు మీ
పెద్దఱికాలు సాగవిక బ్రేలకుడీ గడిమన్నెభూపతుల్! (చాటు.మణి-202)

ఉ॥ టెక్కున గొండతో దగరు డీకొని తాకినజోకగాక యీ
బిక్కపకీరుమన్నె సరిబేసిదొరల్ మొనలందు నిల్వనా!
నిక్కము బంగరేచనృప! నీవు రణస్థలి మోహరించినన్
బక్కున లోకముల్ పగిలి పాఱవె కూలవె దిగ్గజంబులున్ (చాటు.మణి-203)

ఈ ఇభరామ (ఇబ్రహీమ్ మల్కు) క్రీ.శ. 1568వ సంవత్సరం రాజమహేంద్రవరం మీద దండెత్తి వచ్చి దానిని జయించి శ్రీకాకుళం వరకు స్థల, కళింగదేశం విస్తరించాడు. ఈతని కవిత్వధోరణిని తెల్పుటకు తపతీ సంవరణంలో నుండి రెండు సంవత్సరం మొదలుకొని రాజ్యం చేసిన తపతీసంవరణం సరసమైన మంచి కల్పన గలిగి దాదాపుగా వసుచరిత్రలోని విద్యలను ఇందులో చూపుతున్నాడు. ఈ కవికృతములోని-

ఉ॥ అక్కమలాక్షిహస్తములయందము నేమని విన్నవింతు నే
నొక్కొకవేళ నక్కిసలయోష్ఠి సమీపమునందు నున్నచో
చొక్కపుదమ్మిపూవులనుచుం దరుణభ్రమరాళి వ్రాలు బెం
పెక్కిన పల్లవంబులను నిచ్చనుడాయును గండుగోయిలల్ (చాటు.మణి-221)

మ॥ చివురుందామరపాకులన్ సలలితశ్రీఖండపంకంబులన్
నవనీహార జలాభిషేచనములన్ నాళీకఫాళీ మృణా
ళవితానంబుల మౌక్తిక గ్రథితమాల్య శ్రేణులనే బాలప
ల్లవ తల్పంబుల శీతలక్రియలు చాలంజేసిరయ్యింతికిన్ (చాటు.మణి-223)

తెలుగు కవులు కుతుబ్‌షాహీల ఆస్థానంలో ఉంటూ అనేక కవితా వస్తువులను రచించారు. ప్రయోగాత్మకమైన రచనలు చేశారు. వస్తువును చాలా విపులంగా వివరిస్తూ ఆనాటి కాలంలోని సంఘటనలను మన కళ్ళముందు ఉంచారు.

# మూడవ అధ్యాయం

# మూడవ అధ్యాయనం

# కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు - వస్తు రూప పరిశీలన

## 3.1 పరిచయం

కవులు కావ్యాలు వ్రాసేటప్పుడు ఏదేని ఒక కథావస్తువుగా తీసుకుంటారు. ఈ కథా వసస్తువుతో కథను చెబుతూ కావ్యాన్ని రచిస్తారు. కొందరు ఈ కావ్య వస్తువుకు వివిధ నిర్వచనాలు ఇచ్చారు. పూర్వ లాక్షిణికులు కావ్యాన్ని కాంతతో పోల్చారు. మనిషికి దేహం, ఆత్మ, గుణం, అలంకారం ఉన్నట్టే కావ్యానికి ఉండాలని ప్రతిపాదించారు.

సాహిత్య రచన గురించి చర్చించేప్పుడు రెండు అంశాలు ప్రధానంగా ముందుకు వస్తాయి. ఈ రచన ఏం చెబుతోంది దానిని వ్యక్తీకరించడానికి అనుసరించిన పద్ధతి ఏమిటీ? అనేవి. వాటిలో రచన ఏం చెబుతుందీ అనేదే ఆ రచన వస్తువు అవుతుంది. రచనలో ఉండే ప్రధాన కథా స్వభావం ఆ రచన వస్తువు. ప్రత్యేకంగా వస్తువూ, రూపమూ అంటూ పూర్తిగా విడిగా ఏమీ ఉండదనీ ఒక వస్తువును తీసుకుని చెపుతున్నప్పుడు ప్రయత్నపూర్వకంగా చెయ్యాల్సిందేమీ లేకుండానే దానికదే ఒక రూపం వచ్చేస్తుందనీ ఒక అభిప్రాయం. విమర్శనాత్మకంగా పరిశీలించినప్పుడు మాత్రమే వస్తువు ఇదీ, ఎన్నుకున్న రూపం ఇదీ – అనీ రెండింటికీ పొత్తు కుదిరిందా లోపం ఉందా? వంటి ఆలోచనలకి అవకాశం ఏర్పడుతుంది. తీసుకున్న వస్తువుకు తగ్గ రూపాన్ని ఎన్నుకున్నప్పుడు రచన విజయవంతం అవుతుందనేది విమర్శకుల అభిప్రాయం. రెండింటిలో వస్తువు ప్రధానమైనదనీ వస్తువే రూపాన్ని ఎంపిక చేస్తుందనీ కొందరు విమర్శకుల అభిప్రాయం. మరికొంతమంది వస్తువు ఎలాంటిదయినా దాన్ని అందించే పద్ధతీ రూపమే ప్రధానమని అంటారు. సాహిత్య ప్రయోజనం ఆనందమే కానీ సందేశాలివ్వడంకాదనీ ఆసక్తికరంగా చదివించగలిగే రూపాన్ని కలిగి ఉండాలేగానీ వస్తువు ప్రధానం కాదనీ వీరి ఉద్దేశ్యం. అయితే వస్తువూ, రూపమూ రెండూ ఒకదానికొకటి తగినదిగా ఉండాలనీ, అలా ఉంటేనే సాహిత్య రచన కళా ప్రయోజనాన్నీ, సామాజిక ప్రయోజనాన్ని సాధించ గలుగుతుందిఅనిమరికొందరంటారు.

## 3.2 వస్తు స్థానభ్రంశం

ప్రకృతిలోని జంతువులకూ నిర్జీవ వస్తువులకూ మనుషుల్లో కనిపించే భావాలనూ, వారి చేష్టలనూ ఆపాదించి రాయడం. వస్తువు మామూలు స్వభావానికీ, దాని స్థానానికి భిన్నమైన పరిస్థితులను స్వభావాలనూ అన్వయించి రాయడం దీని ద్వారా కవి తను చెప్పదలచుకున్న అంశాన్ని మరింత ప్రభావవంతంగా పాఠకులకు కవి ఉద్దేశ్యం పూర్తిగా, తేలిగ్గా అర్థమయ్యేలా చెప్పగలుగుతాం. (సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ– ఎస్.ఎస్.నళిని (పుట:153).

వస్తువును ఆంగ్లంలో Content అంటారు. రచయిత ఉద్దేశించిన మూల భావం వస్తువు. "సాహిత్యంలో వ్యక్తమయ్యే ప్రధాన భావాన్ని వస్తువు అనవచ్చు. రచయిత సాహిత్యంలో వివరించిన ఆశయాన్ని వస్తువుగా చెప్పవచ్చు.

వస్తువు– ఉరువు, క్రయ్యము, క్రేయము, దినుసు(స్సు), పదము, పదార్థము, ప్రతి. వస్తువుకి నిఘంటువులలో ఉన్న అర్థాలను పరిశీలించి చూస్తే "వస్తువు" అనే పదానికి శబ్దరత్నాకరంలో పదార్థం, బండము అనే అర్థాలు ఉన్నాయి. (సీతారామాచార్యులు, బహుజనపల్లి, శబ్దరత్నాకరం పుట: 977) "వస్తువు" అనే పదానికి ఆంగ్లంలో Content అంటారు. ఈ Content అనే పదానికి బ్రౌణ్య ఇంగ్లీషు – తెలుగు నిఘంటువులో తృప్తి పొందిన, సంతుష్టి పొందిన, సమ్మతించిన, ఒప్పిన, అంగీకారముఅనే అర్థాలు కనిపిస్తున్నాయి. (బ్రౌణ్య ఇంగ్లీషు – తెలుగు నిఘంటువు, పుట: 219) జి.ఎన్. రెడ్డి పర్యాయపద నిఘంటువులో "వస్తువు" అనే పదానికి ఉరువు, క్రయ్యము, క్రేయము, దిను(సు)(స్సు), పదము, పదార్థము, ప్రతి అనే అర్థాలున్నాయి.

అలాగే తెలుగు అకాడమీ వాళ్ళు ప్రచురించిన తెలుగు– తెలుగు నిఘంటువులో "వస్తువు" అనే పదానికి పదార్థం, ఇతివృత్తం, కథాంశం, విషయం అనే అర్థాలు కనిపిస్తాయి. శంకర నారాయణతెలుగు – ఇంగ్లీషు నిఘంటువులో "వస్తువు"కు Any really existing or abidingsubstance or essence; a thing, an object, an article, substance,commodity; matter, material, essence; essential property; the main plot or subject of a poem or play; (dialectic) (పుట:522)అర్థాలు బట్టి Content అంటే విషయం, వస్తువు, ఇతివృత్తం అనే పర్యాయ పదాలుగా ప్రస్తుతం వ్యవహారంలో ఉన్నట్లు కనిపిస్తున్నాయి.

### 3.3 వస్తువు నిర్వచనాలు

సాహిత్యంలో రచయితలు చేసే రచనల్లో ఉన్న వస్తువు గురించి కొన్ని నిర్వచనాలను పేర్కొన్నారు. అలా వస్తువు గూర్చి ఇచ్చిన కొన్ని నిర్వచనాలను

1. పింగళి లక్ష్మీకాంతం సాహిత్యంలో వస్తువు గురించి ఇలా పేర్కొన్నారు. "ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా నియమబద్ధంగా ఉన్న మూలకాల, క్రమ విధానాల మొత్తమే వస్తువు. మనిషి, మానవ సంబంధాలు, సామాజిక జీవితం దానిలోని సమస్త వైరుధ్యాలు వీటన్నింటి యొక్క కళాత్మక ప్రతిఫలనం సాహిత్యంలో వస్తువు". (లక్ష్మీకాంతం, పింగళి. సాహిత్య శిల్ప సమీక్ష, పుట: 39)

2. త్రిపురనేని మధుసూదనరావు "సాహిత్యంలో వ్యక్తమయ్యే ప్రధాన భాగాన్ని వస్తువు" అనవచ్చు. రచయిత సాహిత్యంలో వివరించిన ఆశయాన్ని వస్తువుగా చెప్పవచ్చు. (మధుసూదనరావు, త్రిపురనేని. సాహిత్యంలో వస్తు శిల్పాలు, పుట: 11)

3. పోరంకి దక్షిణామూర్తి "నిగూఢ బీజ స్థితి నుంచి వెలికి వచ్చిన విషయాంకురం కథా

వస్తువు" అని వస్తువు గూర్చి వివరించారు. (దక్షిణామూర్తి, పోరంకి, కథానిక స్వరూప స్వభావాలు, పుట: 239)

4. "కథా వస్తువు రచయిత జీవితంలో నుంచి కానీ లేదా రచయితకు తెలిసిన ఇతరుల జీవితంలో నుంచి కానీ పుట్టవచ్చు" అని వెంకట సుబ్బయ్య వస్తువు గూర్చి తెలిపారు. (వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. కథా శిల్పం పుట: 21) సూక్ష్మంగా చెప్పాలంటే రచన దేని మీద ప్రధానంగా దృష్టి సాగించి నిర్మాణం చేస్తామో అది వస్తువని నిర్వచించుకోవచ్చు.

### 3.4 వస్తువు లక్షణాలు

రచయిత సాహిత్యంలో ఏ వస్తువునైతే ప్రధానంగా చేసుకొని రచన సాగిస్తాడో అదే కథలో వస్తువు అవుతుంది. కథలో అభివ్యక్తమయ్యే వస్తు లక్షణాలు

1. ఒక భావనను తీసుకోవటం ప్రధానం. దీన్నే కొంత మంది "ఇతివృత్తం" అంటారు.
2. తీసుకున్న భావన లౌకిక, అలౌకికమైన దానిలో ఏదైనా కావచ్చు.
3. వస్తువు కళాత్మకత పొందటానికి ఆధారమవటం.
4. కవి చెప్పదలచుకున్న ఆశయం ఉండటం.
5. కవి చెప్పదలచుకున్న ఆశయం అనేక భావనలతో చెప్పగలగటం.
6. ఒకే భావన తీసుకున్న కవికి, కవికి మధ్య భేదం కనిపిస్తుంది.
7. చలన శీలమై కాలంతోపాటు కొత్త కొత్త వస్తువులు తయారవుతుండటం.
8. వస్తువుని రూపం, రూపాన్ని వస్తువు అధిగమించే స్థితి కవి అభివ్యక్తిని బట్టి కలుగుతుంటుంది.
9. వస్తువు, రూపంతో కలిసి ఉంటుంది. వీటి మధ్య వైరుధ్యం లక్షణమై పరస్పర విరుద్ధమైన రెండూ విడదీయరానివిగా ఉంటాయి.
10. వస్తువు సరిగ్గా వ్యక్తం కావాలంటే సరైన 'రూపం' ఉంటేనే సాధ్యమవుతుంది.

(శరత్ జ్యోత్స్నారాణి, ఎస్. స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత వస్తువు, రూపం, శిల్పం పుట: 25) పై నిర్వచనాలను, లక్షణాలను పరిశీలించినప్పుడు కవి చెప్పవలసిన అంశాన్ని పాఠకుడికి అందించేది వస్తువు అవుతుంది. అది కథ, నవల, నాటకం వంటి ప్రక్రియలో ఒక ఆవృత్తిలో వివిధ సన్నివేశాలతో వర్ణితమవుతుంది. పై నిర్వచనాలన్నీ పరిశీలించిన తర్వాత వస్తువు అనగా'రచయిత చెప్పదలచుకున్న విషయాన్ని' వస్తువుగా చెప్పవచ్చు. ఆ వస్తువును 'కథగా మలిచే క్రమంలో రచయిత ఏర్పాటు చేసుకున్న ప్రణాళికను' ఇతివృత్తం అంటారు. కథలోఒక్కొక్క సన్నివేశం ఒక్కొక్క విధంగా ఒక్కొక్క ఆలోచనలతో కూడిఉన్నప్పుడు ఆ కథను రాసి ఉండొచ్చు. కథని వర్ణించడానికి కావాల్సిన ఇతివృత్తం అనగా సన్నివేశ కల్పనలు మొదలైనవి ఉంటాయి. కానీ ఆధునిక సాహిత్య ప్రక్రియ అయిన కథలో వస్తువు చక్కగా, స్పష్టంగా ప్రవర్తిల్లుతుంది.

సాహిత్య రచన గురించి చర్చించేప్పుడు రెండు అంశాలు ప్రధానంగా ముందుకు వస్తాయి.

ఈ రచన ఏం చెబుతోంది దానిని వ్యక్తీకరించడానికి అనుసరించిన పద్ధతి ఏమిటీ అనేవి. రచన ఏం చెబుతుందీ అనేదే ఆ రచన వస్తువు అవుతుంది. రచనలో ఉండే ప్రధాన కథా స్వభావం ఆ రచన వస్తువు. ప్రత్యేకంగా వస్తువూ, రూపమూ అంటూ. పూర్తిగా విడిగా ఏమీ ఉండదనీ ఒక వస్తువును తీసుకుని చెపుతున్నప్పుడు ప్రయత్నపూర్వకంగా చెయ్యాల్సిందేమీ లేకుండానే దానికదే ఒక రూపం వచ్చేస్తుందనీ ఒక అభిప్రాయం.విమర్శనాత్మకంగా పరిశీలించినప్పుడు మాత్రమే వస్తువు ఇదీ ఎన్నుకున్న రూపం ఇదీ – అనీ రెండింటికీ పొత్తు కుదిరిందా లోపం ఉందా? వంటి ఆలోచనలకి అవకాశం ఏర్పడుతుంది. తీసుకున్న వస్తువుకు తగ్గ రూపాన్ని ఎన్నుకున్నప్పుడు రచన విజయవంతం అవుతుంది అనేది విమర్శకుల అభిప్రాయం. రెండింటిలో వస్తువు ప్రధానమైనదనీ, వస్తువే రూపాన్ని ఎంపిక చేస్తుందనీ కొందరు విమర్శకుల అభిప్రాయం. మరికొంతమంది వస్తువు ఎలాంటిదయినా, దాన్ని అందించే పద్ధతీ, రూపమే ప్రధానమని అంటారు. సాహిత్య ప్రయోజనం ఆనందమే కానీ సందేశాలివ్వడంకాదనీ, కాబట్టి, ఆసక్తికరంగా, చదివించగలిగే రూపాన్ని కలిగి ఉండాలేగానీ వస్తువు ప్రధానం కాదనీ వీరి ఉద్దేశ్యం. అయితే వస్తువూ, రూపమూ రెండూ ఒకదానికొకటితగినదిగా ఉండాలనీ, అలా ఉంటేనే సాహిత్య రచన కళా ప్రయోజనాన్నీ, సామాజిక ప్రయోజనాన్ని సాధించ గలుగుతుందిఅనిమరికొందరంటారు.

## 3.5 వస్తు సమన్వయం

inference, it is the rationale of the images and symbols not their quantity.....However, the term is sensitive and useful precisely because itadmits of degrees of abstract reference; it is neither possible nor desirable to restrict all quantitative usages, because theme implies the linear- ity or extension of a work in a way that other subject matter terms do not.... Thus critics may use theme to refer to those repeated parts of a subject which control aspects of a work which he perceives as formal as well as conceptual. (83)

వస్తు సమన్వయం సంస్కృతాంధ్రాలలో వస్తువు అంటే నాటకానికి కవిత్వానికి సంబంధించి ఉన్న విషయమని ఒక అర్థం ఉంది. వస్తువు అంటే సాహిత్య సృష్టికున్నకథాంశంఅని స్పష్టం. వస్తువు అంటే ఇతివృత్తమని ఇతివృత్తమంటే వస్తువని పొరపాటుపడడం స్పష్టంగా కనిపిస్తూ ఉంది. వస్తువు అంటే సంస్కృతాంధ్రాలలో నిఘంటుకారులు ఇతివృత్తమనే భావించారు. ఒక పరికరానికున్న సారాంశమన్న సందర్భంలో వస్తుతత్త్వంగోచరమయ్యే స్థితి ఉంది.

సాహిత్య వస్తువులో ఇతివృత్తం ఆశయం అనే ప్రధానాంశాలు ఉంటాయని గుర్తించినప్పుడు, వస్తువు ఇతివృత్తం కంటే విశాలమన్న భావం స్పష్టం అవుతుంది. నవలకు, కథ శరీరం వంటిదయితే వస్తువు ప్రాణం వంటిదనిగుర్తించినపుడు వస్తు ప్రాముఖ్యం అవగతమవుతుంది. వస్తువు బీజమయితే ఇతివృత్తం అంకురమని, భావించినప్పుడు వస్తుతత్త్వంలో మౌలిక లక్షణం స్పష్టమవుతుంది. ఆంగ్లంలో వస్తువు అంటే కేంద్ర భావమని, దాని కథకాదని చెప్తూ ఒథెల్లో నాటకంలోని వస్తువు అసూయ అని

వివరించటం గమనార్హం. మిల్టన్ పారడైజ్ లాస్ట్‌ను గురించి దైవాంశ సంరక్షణ వస్తువని పేర్కోవటమూగమనింపవచ్చు. వస్తువు చెట్టు అయితే శాఖలు ఇతివృత్తాలుగా గుర్తించినప్పుడు వస్తువు విషయం కాగలదు కాని విషయం అన్ని సందర్భాలలో వస్తువు eternal providence కాదని తెలిసి వస్తుంది.

సంస్కృతాంధ్రాంగ్ల నిఘంటు విమర్శ పరిశోధనల వల్ల వస్తువు మూల సూత్రమని, ఇతివృత్తం దానిని ఆధారం చేసుకొని రూపొందే ఆకృతి అని స్పష్టమవుతుంది. వస్తువు కేంద్రం, వస్తువు ఆలోచన. వస్తువు మూలభావం, దీనిని ఆశ్రయించి ఇతివృత్తం విస్తరణ పొందుతుంది. ఈ నేపథ్యం వస్తువు ఇతివృత్తం ఒకటే అన్న అపోహను తొలగించాలి. దానికి, వస్తువు ఇతివృత్తం పట్ల వాటి సంబంధం పట్ల స్పష్టమయిన అవగాహన అవసరం. ఈ అవగాహన ప్రాచ్య పాశ్చాత్య పరిశోధక విమర్శక అభిప్రాయాల వల్ల కలుగుతూ ఉంది. ముఖ్యంగా పాశ్చాత్యాభిప్రాయాలు వస్తువు ఇతివృత్తం ఒకటి కాదని ప్రాథమికమైన తేడాను స్పష్టపరచడమే కాదు, వస్తుతత్త్వాన్ని కూడా తెలుపుతున్నాయి. ఈ వస్తుతత్త్వం మరింత విస్తృతంగా గ్రహించటం అవసరం.

### 3.6 వస్తుతత్త్వం

వస్తువుకు సాహిత్యంలో ప్రాధాన్యముంది. ఇతివృత్తానికి ప్రాముఖ్యముంది. ఇతివృత్తానికి వస్తువుకు ఉన్న సంబంధం స్పష్టమయితే సాహిత్య పరిశీలనంలో ఇతివృత్తావసరం, వస్తు ప్రాముఖ్యం అవగతమవుతుంది అందువల్ల ఈ రెండింటికి ఉన్న సంబంధ బాంధవ్యాలు పరికించి వస్తుతత్త్వం గుర్తించాలి. వస్తువు ప్రాధాన్యం ఇతివృత్తం ద్వారా బహిర్గమవుతుంది. వస్తువు ఆధారంగా అల్లుకొనే ఇతివృత్తం వస్తువు ప్రాధాన్యం వ్యక్తం చేస్తుంది. ఈ వస్తువు స్థూలంగా ఉన్న విషయమైతే, ఇతివృత్తం సూక్ష్మ విషయం అవుతుంది. స్థూలమైన వస్తువు సూక్ష్మమయినవిషయాన్ని గ్రహించి ఇతివృత్తం ఏర్పడుతుంది. ఈ స్థూలత అనేకానేక ఇతివృత్తాలకుదోహదమవుతుంది. ఉదాహరణకు దైవత్వం. ఇది వస్తువుగా గ్రహించి రచింపబడే ఇతివృత్తాలు అనేకం, తెలుగు సాహిత్యాన్ని గ్రహిస్తే దైవాన్ని అనేక వస్తు ఖండాలుగాచేసే ఇతివృత్తాలను గ్రహించారు. దేవుడి మహిమను చెప్పేది ఒక వృత్తాంతం అయితే దైవశక్తిని తెలిపే కథాంశం మరొకటి. దేవుడి లీలలను చెప్పేది ఒకటైతే దైవభక్తిని చెప్పేది. మరొక కథ. భక్తిపరుడు శక్తిని వివరించేది ఒకటైతే దేవుడు నిల్చిన ప్రదేశాలను గూర్చిచెప్పే కథలు కొన్ని. దేవుణ్ణి స్తుతించే రచనలు కొన్ని, దేవుళ్ళను సంతానంగా పొందిముక్తిని పొందిన జీవితాలను గూర్చి కొన్ని. వీటన్నిటిలో కనిపించే అంశం దైవత్వం.

విభిన్న ఇతివృత్తాలుగా దేవతలు, మానవులు, పశుపక్ష్యాదులను గ్రహించి దీనిని అల్లడంకనిపిస్తుంది. కాబట్టి వస్తువు స్థూలమయితే ఇతివృత్తం సూక్ష్మంగా ఉంటుందని విస్పష్టంగాగుర్తింపవచ్చు. వస్తువు అపరిమితం కాగా ఇతివృత్తం తదంశ రచన దానిలో ఒక భాగాన్ని గ్రహించి ఇతివృత్తం పెరుగుతుంది. అపరిమిత వస్తువు నుంచి పరిమిత ఇతివృత్తాన్ని గ్రహించటం

ఇక్కడ జరిగిన పని, చరిత్రను ఉదాహరణంగా గ్రహిస్తే ఇది పరిమితం, విభన్న వంశాలు, వంశాను చరిత్రల కూర్పు చరిత్ర. అయితే ఏ ఒక్క వంశాన్నోవంశానుచరితనో గ్రహించి రచన జరుగుతుంది. ఏ ఒక్క రాజు విజయాలనే ఇతివృత్తంగా గ్రహింపవచ్చు. ఏ ఒక్క ఘటనో ఇతివృత్త ప్రాధాన్యమో కలిగి ఉంటుంది. కాలగతిని మార్చిన ఒక్క యుద్ధం మాత్రమే ఇతివృత్తం కావచ్చు. ఈ పరిమిత ఇతివృత్తానికి ఒక పరిమితాంశాన్ని వస్తువు అనుగ్రహిస్తుంది.

వస్తువు విశాలమైతే సంక్షిప్తాలశం ఇతివృత్తం. వస్తువపువిశాలత లోని ఒక చిన్న కోణాన్ని తీసుకొని చేసిన రచన ఇతివృత్తం. ఒక సంక్షిప్త ఇతివృత్తానికి విశాలమైన వస్తువు దోహదం చేస్తుంది. ఉదాహరణకు మానవీయ వస్తువు. మన సాహితీ పరిణామంలో కనిపించే మరో ప్రధాన వస్తువు. ఈ విశాలమైన వస్తువు నుంచి ఒక సంక్షిప్త అంశం ఇతివృత్తం అవుతుంది. మానవీయ వస్తువు తెలుగులో విశాల వాతావరణం కలిగి ఉంది. దీనిని ప్రాణంగా గ్రహించి వచ్చిన ఇతివృత్తాలు ఆధునిక సాహిత్యంలో కోకొల్లలు. సంఘ సంస్కరణాంశాలన్నీ ఈ వస్తువు ఆధారంగా ఏర్పడిన ఇతివృత్తాలు, జాతీయతా భావం.(తెలుగు సాహితీ వస్తు పరిణామం – డా. కొలకలూరి మధుజ్యోతి, పుట–55)

## 3.7 వస్తురూపాలు

సాహిత్య వస్తువులో ఇతివృత్తం, ఆశయం అనే ప్రధానాంశాలు; ఇతివృత్తం అంటే ఒక రచనలో వ్యాఖ్యానించబడే ప్రత్యేక ప్రాపంచిక జీవిత సంఘటనల విస్తృతి. అది ప్రపంచం నుంచి సేకరించిన సాధారణ పదార్థం కాదు. పరిశీలన కవసరమైన ప్రత్యేక పదార్థం. ఆ పదార్థం రచనలో వివేచించబడుతుంది. కవి లేదా రచయిత తనకు, భౌతిక వాస్తవికతకు జరిగే సంఘర్షణ నుంచి జీవితానుభవాన్నిపొందుతాడు. ఆ జీవితానుభవం నుంచి సాహిత్యేతివృత్తం సేకరిస్తాడు. సేకరణ దశలో కలగాపులగంగా అపరిష్కృతంగా ఉన్న ఇతివృత్తం రచనా క్రమంలో విశ్లేషించబడుతుంది. తీర్చిదిద్దబడుతుంది. ఆశయం అనేది ప్రాపంచిక సంఘటనల, జీవిత పరిణామాల సారాంశాన్ని వ్యక్తీకరిస్తుంది. దానిని కళాత్మక దృక్పథం నుంచి విలువకడుతుంది. తద్వారా కొన్ని నైతిక, రాజకీయ, రసాత్మక నిర్ధారణలకు దారితీస్తుంది. సాహిత్యంలో ఈ ఆశయం, ఆలోచనావేశాల సమ్మేళన రూపంలో వ్యక్తీకరించబడుతుంది. అంటే ప్రేమ, ద్వేషం, సంతోషం, దుఃఖం, అసహ్యం, అసంతృప్తి, సానుభూతి వగైరా భావావేశాల మొత్తం ద్వారా రచయిత ఆశయం వ్యక్తీకరించబడుతుంది. ఇందులోనే రచయిత సందేశమూ ఇమిడివుంటుంది. నిశాంత –(సాహిత్య తాత్విక వ్యాసాలు – కవిత్వంలో వస్తూరూపాలు), డా. పాపినేని శివశంకర్, (పుట: 64).

“వస్తువు అను నిత్యము మనరాసక్తిజనరమైన విశాల విశ్వమానవ జీవిత గమనమున గల సుఖదుఃఖములు, నరనారీ సాధన మార్గములు అందులో వారు పడు యాతనలు మున్నగు వాని పాదు నుండి బాహిరిల్లిన వస్తువులను కలిగియుండునది. గొప్ప నవలనిపించుకొనును’. వస్తువు

ఏక కృతిగా కాని సంకీర్ణంగా కాని ఉండవచ్చు. కాని కథకీ కథనం మాత్రం సమర్థవంతముగా ఉండాలి. మనిషి వ్యక్తిత్వానికి, అస్తిత్వానికి అర్థం అన్వేషించటం, హేతుయుత మానవుడు, శాస్త్ర మానవుడు దైవత్వాన్ని గుర్తించటం చాలా వరకు మానివేశాడు. రాజు మీద మనిషి తిరగబడి రాజరికం అంతరింప చేసి, ప్రజాస్వామ్యం ప్రతిష్ఠించాడు. ఈ దశల్ని అల్పంగా ప్రాచీన సాహిత్యం అధికంగా ఆధునిక సాహిత్యం ప్రతిబింబించింది. ఆధునిక సాహిత్యంలో సాహిత్యంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యం సమానత్వం నూత్నమైన విలువలుగా రూపుదిద్దుకొన్నాయి. ఈ విలువలు వెలువరించే సాహిత్యంలో మానవత్వం ప్రముఖ వస్తువుగా గోచరమవుతూ ఉంది. తెలుగు సాహితీ వస్తువు దైవత్వానికి ప్రాధాన్యమంత ఉన్నాయి. చారిత్రకత నుంచి దైవత్వం, అద్భుతత్వం మీదుగా మానవత్వం వైపు ప్రయాణం చేసింది. ఈ స్థితే అన్ని సాహిత్యాలకు స్థూలంగా వస్తుతత్త్వం కావచ్చు. అయితే ఈ వస్తు విభజన చాలా స్థూల అవగాహనం ఆధారంగా రూపొందించుకొందిగా గ్రహించటం అవసరం, మానసత్వం మనిషి ప్రాధాన్యాన్ని చెబుతున్నప్పుడు దీన్ని వస్తువుగా గుర్తించటం సహజమే.

ఈ వస్తువు అంతర్గతంగా మరిన్ని భిన్న వస్తువులు ఉండవచ్చు. మానవ స్వేచ్ఛ మానవ స్వాతంత్ర్యం, మానవ సమానత్వం వస్తువులుగా ఇతివృత్తాలు రూపొందవచ్చు. మళ్ళీ మానవ స్వాతంత్ర్యమే ఆర్థిక స్వాతంత్ర్య రాజకీయ స్వాతంత్ర్యం, సాంఘిక స్వాతంత్ర్యం వస్తువులై ఇతివృత్తాలు కథాంశాలు రూపొందవచ్చు. స్వాతంత్ర్యం ఆరాచకం, బోపిడీ తిరుగుబాటు విప్లవం వస్తువులుగా కథా ప్రణాళికలై భిన్న ప్రక్రియలతో సాహిత్యం అవతరించవచ్చు. విప్లవ వస్తువులో నుంచి మత విప్లవం కులం విప్లవం ఆర్థిక విప్లవం సాయుధ విప్లవం వంటి అనేక వస్తువులు.

సారాంశం ఏమిటంటే చాలా వస్తువుల సమాహారంగా ఈ చతుర్విధ వస్తువులు గుర్తింపవచ్చు. కొన్ని వస్తువులు కలిపితే ఒక వస్తు రూపం ఏర్పడవచ్చు. అట్లాంటి రూపాలు మళ్ళీ ఏకం అయి ఒక విశేష వస్తురూపం సిద్ధింపవచ్చు. ఈ వస్తురూపం సాధనంలో ఇక ఏ వస్తువును ఏ ఇతర వస్తువుతోనూ అంతర్భాగంగా భావించటానికి వీలు లేనంత స్పష్టమయిన తత్త్వంతో మౌలికగుణం దర్శించే ప్రయత్నిమిది. ఈ చతుర్విధ వస్తువులు ఒకదానితో ఒకటి అలసిపోయి దేనికది విశిష్టంగా ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇప్పుడు ప్రతి వస్తువు అనేక అవాంతర వస్తువుల్ని కలుపుకొన్నదిగా గుర్తించాలి. వస్తువులు మదల అనేక వస్తువులుగా పునర్విభాజనం పొందే స్థితి ఉంది. అంటే అనేక వస్తువులు ఈ నాలుగు వస్తు దృక్పథంతో విలీనమయ్యాయి. అవసరం అయితే ఈ నాల్గింటిలోని ప్రతి వస్తువు అనేక వస్తువులుగా విశ్లేషణ పొందే సామర్థ్యం కలిగి ఉంది.

ఇతివృత్తాన్ని గూర్చి అస్పష్టంగా ప్రాచ్య సాహిత్యం, కొంత స్పష్టంగా పాశ్చాత్య సాహిత్యం తెలిపిన విషయం వాస్తవమే కాని వస్తువును గూర్చి ఉండవలసినంత వివరంగా లేదు. అందువల్ల అన్వేషణ జరగవలసి ఉంది. సంస్కృతాంగ్లాంధ్రాలలోని నిఘంటువులు విజ్ఞాన సర్వస్వాలు విమర్శ గ్రంధాలు పరిశోధన సాహిత్యం ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రకటించిన అభిప్రాయాలు క్రోడీకరించి

వస్తుతత్త్వం ఇతివృత్త గుణం వస్తు అతివృత్త సంబంధం సమీక్షించి వస్తువును గూర్చి స్పష్టమయిన వివరణం విపులంగా వ్యాఖ్యానించుకొంటే, ఆ వస్తువు తెలుగు సాహిత్యంలో పొందిన పరిణామం పరికింపవచ్చు.

## 3.8 వస్తువు - ఇతివృత్తం

కావ్యకథ, విషయం, కథాంశం, ఇతివృత్తం వస్తువు అనేక పదాలను చాలా సందర్భాలలో సమానార్థకాలుగా వాడటం కనబడుతూ ఉంది. ఏ కొందరోతప్ప వస్తువు ఇతివృత్తం వేరు వేరు అంశాలని, అయినా పరస్పర సంబంధం ఉన్నవని ఆధార ఆధేయ ధర్మం కలవని గుర్తించక పోవటం గమన్నారం. ఇవి వేరు వేరు అంశాలని స్పష్టంగా ప్రతిపాదించిన విమర్శ సాహిత్యం కూడా మృగ్యం, స్థూలంగా చూస్తే వాటి అద్వైతం సహజమే కాని, సూక్ష్మంగా పరికిస్తే వాటిద్వై స్పష్టమే. ఈ చూపు సాహిత్యంలో సాధ్యమే కాని స్థిరం కాదు. సాధించటానికి ప్రసిద్ధమైన ఆధారాలు లభించనిమాటవాస్తమే కాని అంత నిరాధారం కాదు. అక్కడొక మాట ఇక్కడొక మాట వెతికి వాటి ఉనికిని స్పష్టం చేయాలి.

## 3.9 వస్తువు - తెలుగు సాహిత్యం

తెలుగు సాహిత్యం ఆరంభం నుంచి ఆధునిక కాలం దాకా భిన్న ప్రభావాలు విలసిల్లిన స్థితిని దర్శించటం వల్ల వస్తువు పొందిన వ్యాప్తి స్పష్టమవుతుంది. తెలుగు సాహిత్యం స్థూలంగా పొందిన పరిణామం వస్తు పరిణామం–గుర్తించటానికి వీలు కల్పిస్తుంది. సంస్కృతాంగ్ల సాహిత్యాల ప్రభావం తెలుగు సాహిత్యంలో పెరిగిన వస్తు దృష్టి విశాలమవుతుంది. అందువల్ల వస్తు వివేచన కోసం తెలుగు సాహిత్యం పరిణామం, దారిత్రక భూమిక ఆధారంగా, పరిశీలించటం అవసరం. (తెలుగు సాహితీ వస్తు పరిణామం - డా. కొలకలూరి మధుజ్యోతి, పుట- 42)

## 3.10 నిర్వచనాలు

**భరతుడు:** "ఇతివృత్తంతు కావ్యస్య శరీరం పరికీర్తితం" కావ్యానికి శరీరం ఇతివృత్తం అన్నాడు.

**విశ్వనాథుడు:** "వాక్యం రసాత్మకం కావ్యం" అన్నాడు.

**జగన్నాథ పండితరాయలు:** "రమణీయార్థ ప్రతిపాదక శబ్దం కావ్యం" అని నిర్వచించాడు.

## 3.11 వస్తువును బట్టి కావ్యాలు

వసస్తువును బట్టి కావ్యాలు మూడు రకాలు అవి అ) ప్రఖ్యాతం, ఆ) కల్పితం, ఇ) మిశ్రమం

**అ) ప్రఖ్యాతం:** పురాణాలు, ఇతిహాసాల నుండి కథను స్వీకరించి రచిస్తే అది ప్రఖ్యాతం.

ఉదా॥ మనుచరిత్ర, శృంగార నైషధం, పారిజాతాపహరణం.

**ఆ) కల్పితం:** కవి మనోజన్యమైన ఇతివృత్తం గల కావ్యాన్నే కల్పితం అంటారు. కవి స్వయంగా ఊహించి రాసిన ఇతివృత్తం.

ఉదా॥ కళాపూర్ణోదయం

**ఇ) మిశ్రమం:** కొంత ప్రఖ్యాతం కొంత కల్పితం కలిపి రాసిన కథయే మిశ్రమం.

ఉదా॥ వసుచరిత్ర, రాజశేఖర చరిత్ర

ఈ విధంగా కుతుబ్‌షాహిల ఆసస్థానంలో ఉన్న కవులు ప్రఖ్యాతం, కల్పితం, మిశ్రమంగా కావ్య వస్తువులుగా తీసుకుని రచనలు చేశారు.

## 3.12 అద్దంకి గంగాధరుడు – తపతీసంవరణోపాఖ్యానం

అద్దంకి గంగాధర కవి రచించిన తపతీసంవరణోపాఖ్యానం రచించాడు. దానికి మూలం ఆంధ్ర మహాభారతంలో ఆదిపర్వంలో ఉంది.

ఈ ప్రబంధంలోని వస్తువుకు మూలం మహాభారతం ఆదిపర్వంలో గలదు. నన్నయ ఈ కథను ఆదిపర్వంలో సప్తమాశ్వాసం 68 మొదలు 90 వరకు గల 23 గద్యపద్యములతో చిత్రించాడు. దానిని గంగాధరకవి సుమారు 500 గద్య పద్యాలలో ఐదు ఆశ్వాసాల ప్రబంధంగా రచించాడు.

## 3.13 మూలకథ

సూర్యునికి సావిత్రి, తపతి అనే ఇద్దరు కూతుర్లు గలరు. తపతి సంపూర్ణ యౌవనవతి కాగా ఆమెకు తగినభర్త ఎలా వెదకాలోయని సూర్యుడు ఆలోచిస్తూ ఉండేవాడు. ఆ సమయంలో సంవరణుడు భరత వంశపురాజు సూర్యునిగూర్చి తపస్సు చేస్తుండెను. ఆకాశంలో తాను వెలుగుతున్నట్లు భూమి మీద వెలుగుతున్న సంవరణుడే తపతికి సరైన భర్తయని సూర్యుడు నిశ్చయించుకొన్నాడు.

ఒకనాడు సంవరణుడు వేటకు వనంలో తిరుగుతున్నాడు. అడవంతా నడిచి నడిచి అలసిపోయి ఒక పర్వత ప్రదేశానికి చేరాడు. అక్కడ ఒక కన్యనుచూసి ఆమె సౌందర్యానికి పరవశుడై మన్మథావస్థుడై నీవెవ్వరు? ఒంటరిగా ఇక్కడికి ఎలా వచ్చినావని ప్రశ్నించాడు. ఆమె సమాధానం చెప్పకుండా అదృశ్యమయ్యింది. సంవరణుడు ఆమెను చూడక నేలపైబడి ఏడ్చాడు. అలాంటి అవస్థలో ఆతన్ని చూచి తపతి కూడ మదనావస్థ ఆతనికి ప్రత్యక్షమై అతడెవడో తెలుసుకోవాలని కోరింది. సంవరణుడు తన వృత్తాంతం చెప్పి గాంధర్వవిధంగా తనను వరించమని ఆమెను కోరాడు. తపతి తన వృత్తాంతం చెప్పి తాను తనతండ్రిని ఆరాధించి తన్ను పొందుమనిచెప్పి సూర్యమండలానికి వెళ్ళింది. సంవరణుడు మూర్ఛితుడయ్యాడు. ఇంతలో ఆతని అమాత్యుడు వచ్చి శీతలోపచారంతో మూర్ఛతేర్చాడు.

రాజును ఆ పర్వతంలో ఉండి సూర్యుడిని ఆరాధించుకుంటూ తన పురోహితుడైన వసిష్ఠుని స్మరించాడు. పండ్రెండవనాటికి వసిష్ఠుడువచ్చి కృశించి ఉన్న రాజును చూచి ఆతడు సూర్యసుతయైన తపతియందు బద్ధానురాగుడై ఉండుట యోగదృష్టిచే తెలుసుకున్నాడు. వెంటనే సూర్యలోకానికి పోయి సూర్యుని స్తుతించి తపతిని సంవరణునికి భార్యగా ఇమ్మనికోరాడు. సూర్యుడు సంతోషించి తపతిని వసిష్ఠునివెంట పంపాడు. వసిష్ఠుడు సూర్యరథంలో తపతిని భూలోకంలో తీసుకువచ్చి సంవరణునకిచ్చి పెండ్లిచేశాడు. రాజకార్యాలు విడిచి పండ్రెండు సంవత్సరాలు శైలారణ్యంలో గడపాడు. అందువలన రాజ్యంలో అనావృష్టి కలిగింది. వసిష్ఠుడు శాంతి పౌష్టిక పనులు చేస్తూ

సంవరణుని హస్తినాపురంలో తీసుకుని వచ్చాడు. సంవరణుడు మరల రాజ్యకార్యంలో ఆసక్తుడయ్యాడు. ఆతనికి తపతిలో వంశకరుడైన కురువు జన్మించాడు.

ఈ కథ అంగారవర్ణుడు గంధర్వుడు అర్జునికి చెప్పాడు. ఈ కథను గంగాధరకవి పెంచి వ్రాసినతీరు హస్తినాపురంలో సంవరణుడు అనే రాజు పాలిస్తూ ఉండేవాడు. అతడొక వసంతకాలంలో హితపరివార పరివృతుడై ప్రమదవనంలో తిరిగాడు. అతని సహకార భూరుహం క్రిందనున్న చంద్రకాంత శిలాతలంపై కూర్చున్న సమయంలో ఒక చిలుకవచ్చి ఆతని మణిబంధంపై వ్రాలింది, దాని సౌందర్యంలో కలరి రాజు దానిని తన మిత్రులకు చూపుతుండగా అది మనుష్య భాషణంతో సూర్యసుతమైన తపతి సర్వాంగములను వర్ణించి చెప్పాడు.

అది తన చరిత్ర చెప్పుతూ ఆ తపతికి తగిన రాకుమారుని వెదకుతూ తాన అఖిలదేశంలో తిరిగి అలసి ఆ సహకార భూజంపైపడి సేదదీరింది. తపతికి ఆతడే తగినవాడని తెలిపి ఆ రాజు సౌందర్యం పొగిడాడు. సంవరణుడు మాటవిని మోహపరవశుడై ఆ చిలుక సౌందర్యాన్ని దాని మాటల వైభవంతో ప్రశంసించాడు. తరువాత ఆతడు తపతి దేవకన్య కావడం తాను మనిషి కావడం దెలిపి, ఆమెను పొందటం అందని పండని అర్రులు చాచడం ఎందుకని విరక్తిగా అనుకున్నాడు. ఈ పలుక చిలుక దైవయోగం ఉంటే ఎలాంటి దుర్ఘటనలైన జరుగవచ్చని ఆతన్ని ఊరడించి "మీరు ఆమెను వరించిన పూవ్వును తావి కూడినట్లలరారున"ని ఉత్సాహ వచనాలు పలికి వారిరువురిని కలపడానికి తాను ప్రయత్నిస్తానని పలికింది. సంవరుణ్ణి తల్లిదండ్రుల అభిప్రాయం తెలుసుకోవడానికి దుర్ఘటమని బలికి ఎట్టైన తనకు తపతితో పొందుగూర్చి కాపాడుమని వేడుకొన్నాడు.

చిలుక ఆతని ఆభిజాత్యాన్ని పొగడి సూర్యుడు మనసారపెంచిన కన్యను కురూపి పాలు చేయడని ఆతనికివ్వడానికై అంగీకరించునని పలికి ఆతనికి విశ్వాసం కల్గించింది. రాజంత ఆ చిలుకను బహుమాన పురస్సరంగా ఉపలాలించి సత్వరమే వెళ్ళి తిరిగిరమ్మని దాని ఎట్టకేలకు వీడ్కొలు పలికాడు. చిలుక నీకు శుభం కలుగుతుందని దీవించి వెళ్ళాడు. రాజు తపతి సౌందర్యాన్ని నిరంతరం ధ్యానించి మన్మథావస్థలను పొందుతున్నాడు. అదిచూసి జనులు శిశిరోపచారాలు చేశారు. వానివలన తాపం రాజు పట్టణం ప్రవేశించాడు. తపతి తల్లిదండ్రుల ఆజ్ఞ తిరస్కరింపదు కదా అని సంవరణుడు సూర్యోపాస్తి ఆరంభించాడు. అతడు గాయత్రిని జపించి సూర్యుని ధ్యానం చేస్తూ అతని అనేక విధాలుగా స్తోత్రం కావించాడు. అతని భక్తికి సంప్రీతుడై సూర్యుడు తనకూతుర్ని ఆతనికివ్వడానికి సమ్మతించాడు.

చిలుక ఆకాశానికి ఎగిరి తపతి చేతిమీదవ్రాలింది. ఇంతకాలం ఎక్కడకు వెళ్ళావని అడుగగా తాను ఆమెకు తగినవరుడిని అన్వేషించి అనేక దేశాలు తిరిగి హస్తినాపురం వెళ్ళానని అక్కడ సంవరణున్ని చూసిన సంగతిచెప్పి అతని సౌందర్యాన్ని వర్ణించింది. ఆ మాటలు విని తపతి అంత సుందరుడు తన్ను వరిస్తాడా అని సందేహిస్తూ ఉండగ చిలుక ఆమె సౌందర్యాన్ని వర్ణించినంతనే

ఆతడు విస్మితుడై మోహపరవశుడయ్యాడని తెలిపింది. తపతి ఆ రాజు రూపు తలచి తలచి సంతాపం పొందసాగింది. చిలుక హస్తినాపురానికి వెళ్ళి కార్యం ఫలించిందని రాజు దగ్గర వెళ్ళి నిజస్థానంలో కలిసింది. తపతి విరహాతిశయంలో దశమావస్థను ప్రాప్తించింది. చెలికత్తెలామెను అన్ని చోట్లు వెదకి వెదకి ఆమెను ఒక్కచోట చూచి నీ తాపంలో కారణమేమని అడిగారు. ఆమె చెప్పుటకు శంకిస్తుండగ ఒక నేర్పుకత్తె చెలికత్తెలు అందరు అటనుండి పొమ్మని ఏకాంతంగా తపతిని నీ మనసున చూరలాడిన వాడెవ్వడని అడిగింది. తపతి చిలుక చెప్పిన వృత్తాంతమంత తెలిపింది. అంతనామె ఈ మాత్రం వంతపొందగానే ఆ రాజు ఇటుదెచ్చి ఆతడు నీ కనుసన్నల మెలగునట్లు చేస్తానని ఊరడించింది. అంతలో సాయంకాలమయింది. చీకటి దిశల వ్యాపించింది. తరువాత కొంతసేపటికి చంద్రోదయం అయింది. వెన్నెల జగమెల్ల ఆవరించింది. మదనుడు విజృంభించాడు.

చంద్రకరాల బాధ తాళలేక తపతి చంద్రుని బహువిధాల ఉపాలంభించింది. తరువాత ఆమె మన్మథునికూడ ఉపాలంభించి విరహవేదనను ఆతిశయంగా శయ్యపై దొరలింది. చెలికత్తెలు శిశిరోపచారాలు వేగుచుక్క పొడిచె వరకు చేశారు. సూర్యుడు ఉదయించాడు. అంత చెలికత్తెలు తపతికి ఎట్లైన కాలయాపనం చెద్దామని ఆమెతో కలిసి భూలోకంలో వెళ్ళారు. వసంతం కూడా వచ్చింది. చెలికత్తెలు పుష్పా పాన్పులను ఏర్పరిచారు. తపతిమాత్రం మనసు మనసులో లేదు. తరువాత వారు జలక్రీడలు ఆడారు. అలంకారాలు ధరించి మాధవీమండలంలో చంద్రకాంత శిలాతలంలో ప్రవేశించారు. అక్కడ మదనుని ఆవాహనం చేసి బహువిధంగా ప్రార్థించారు. సంవరణుడు సూర్యోదయమే లేచి పరివారంతో వేటకేళ్ళాడు. కొంతసేపు వేటాడి ఆ వనం అంత తిరిగాడు. అప్పుడు ఆమిష భక్షణార్థియై ఒక నెమలి ఇటు వైపురాగా దానిని పట్టుకోవడానికై సంవరణుడు ఒక సాళువం పంపాడు. నెమలి తప్పించుకొని పారిపోగా సాళువం దానివెంటనే ఉంది. రాజును గుఱ్ఱంపై దాని అనుసరించాడు. చాలా దూరం వెళ్ళిన తరువాత అతడు ఆ నెమలిని శ్యేనం ఎక్కడ కనిపించక తన గుఱ్ఱం అలసిన వాడిగా పాదచారిగా అయ్యాడు.

తపతి, చెలికత్తెలు ఉన్న వనంలో వెళ్ళాడు. రాజాదివ్యకాంతల సౌందర్యం చూచి వాని నడుమ నవరత్నంలో వజ్రంలా చెన్నారు తపతి అవలోకించి నిజరూపం చూపిన వారదృశ్యలగుదురేమో అని సందియంగా ఒక తరుస్కంధమూలంలో ఒదిగి ఉండి వారి తను సౌందర్యంలో విలోకించసాగింది. అతడు తపతిని చూసి చిలుకచెప్పిన ఆ సుందరాంగి ఆమెయే ఐయిండునని వితర్కించి కామాంధుడై ఆ కాంతను చూడవచ్చాడు. అతని చూచినంతనే చెలికత్తెలందరు మాయమైపోయారు. తపతి ఆతని చూచి చిలుక చెప్పిన రాకుమారుడాతడే ఐయుండునని అనుకుని అక్కడనే ఒక్క యోగమాయచే ఒదిగి ఉండింది. సంవరణుడు ఆమెను గూర్చి విలపించాడు. చాలాచోట్ల వెదకి తీవ్రమైన సంతాపంతో నేలకూలిపోయాడు. తపతి అతని దీనస్థితి చూచి జాలిపడి ఆతని సమీపంలో చేరువ వచ్చింది. సంవరణుడామెను చూసినంతనే నవ్వులు ముఖారవిందుడైయుండి తపతి నీవిట్లేల సంతాపం

పొందుతున్నానని అడిగాడు. సంవరణుడు నిజం తెలుసుకుని గాంధర్వ పద్ధతిని తన్ను వివాహం చేసుకోమని చెప్పాడు. తపతి తండ్రి ఆజ్ఞ దాటనని, యుక్తం కాదని పలికి ఆ కొండ గుహాంతరంలో నివసించి జపోపవాసాది వ్రతంతో సూర్యుడిని ఆరాదించుమని పలికి వెళ్ళింది. మూర్ఛిల్లిన సంవరణుడు శీతలోపచారంతో సేదదీరి సేనలను నగరానికి పంపించి రత్నకూటంలో ఆరంభించాడు.

అంత అక్కడ అరుంధతీసహితుడై వసిష్ఠుడు వచ్చాడు. ఇట్లా జపం చేయడం దేనికని ప్రశ్నించాడు. ఈ వనంలో ఇలా ఇడుములు పడుటకు కారణమేమని అడిగాడు. రాజు సిగ్గుపడి యోగమార్గంలో చూసి మీకు అంత విదితమైతుందని చెప్పాడు.

ఆ సూర్యసుతను అవలీలగా తీసుకువచ్చి నీకు సమర్పిస్తానని తెలిపి మహావేగంతో భానుమండలంలో వెళ్ళాడు. సూరుడు అతనిని చూసి కుశల సంప్రశ్నమాచరించి వచ్చిన కారణం వసిష్ఠుడు తనపని తెలిపాడు. సూర్యుఁడు తపతిని తీసుకుని వచ్చి వసిష్ఠుడికి అప్పగించాడు. మునిదంపతులామెను భూమికి తీసుకు వచ్చారు. శౌనకుడు శిష్యునితో ఆ వృత్తాంతాన్ని రాజు దగ్గరికి వచ్చాడు. రాజు తపసి వేషంలో మాని రాజసుత వేషం దాల్చాడు.

నగరమంత అలంకరింపబడింది. మంత్రులెదుర్కొని రాజును హస్తినాపురలో తీసుకుని వచ్చారు. వసిష్ఠుడు పెండ్లిలగ్నం నిశ్చయించి రాజులందరికి ఆహ్వానం పంపాడు. చెలికత్తెలు వధువును స్నానమాడించి అలంకరించారు. రాజుకూడ అందంగా అలంకరించుకొని వివాహ మందిరంలో వెళ్ళాడు. తరువాత వివాహం వైభవంగా జరిగింది. వసిష్ఠుడు తపతిని సంవరణుడికి అప్పగించి పెండ్లి కొడుకుకు చాలా బహుమానాలు ఇచ్చారు. రాజు తపతిని తీసికొనిపోయి నిజభవనంలో వెళ్ళాడు. రాజామెతో కలిసి వివిధ భోగాలు అనుభవించారు. మేరుమందరాది కొండలలో విహరించారు. ఒకనాడు మలయపర్వతం వెళ్ళి దాని ఆమెకు వర్ణించి చెప్పాడు. రాజిట్లు ప్రజలను పాలించక మలయంలోనే ఉండిపోయేను. లోకంలో అనావృష్టి దోషం ముప్పతిప్పలు పెట్టింది. భువనంలో సంక్షోభం కలిగింది. వసిష్ఠుడు ఆ రాజు దగ్గరికి వెళ్ళి సదుపదేశమిచ్చి మరల ఆ నగరానికి తిరిగి తెచ్చాడు. సంవరుణుడు ఇట్లా రాజ్యంలో సుభిక్షంగా పాలించాడు. తపతి గర్భం ధరించి శుభలగ్నంలో కుమారుడు జన్మించాడు. అతడు యౌవనం పొందినంతనే సంవరణుడు అతనికి రాజ్య పట్టాభిషేకం చేశారు.

## 3.14 గంగాధరకవి చేసిన కల్పనలు

1. చిలుక రాయబారం 2. డేగ, నెమలి పోరాటం 3. తపతి చెలికత్తెలు 4. అరుంధతి ప్రవేశం 5. అనేక ప్రకృతి వర్ణనలు.

ఈతని కృతి తపతీసంవరణం లేక తపతీసంవరణోపాఖ్యానం. గోల్కొండసుల్తాను–మల్కిభరాముడని ప్రసిద్ధి గాంచిన –ఇబ్రహీం కుతుబ్షాకు అంకితం. అతడు 1564–65 నాటి రాక్షస తంగడి యుద్ధంలో మిత్రద్రోహం పాల్పడి. అళియరామరాయలను చంపాడు. విజయనగరం

విధ్వంసం చేయించిన వ్యక్తి. ఇది తపతీసంవరణోపాఖ్యానంలోని 'సత్కృపారామ యక్షయప్రభవా! రాయపక్షిసాళువా!" అను సంబుద్ధిని కలదు. ఇట్టి ఇబ్రహీంకుతుబ్షా మల్కిభరాముడని ప్రసిద్ధి. తాళికోటయుద్ధం తర్వాత కొంతకాలం అతని రాజ్యకాలం 1550 -1580. కాబట్టి తపతీసంవరణోపాఖ్యానం రచనాకాలం 1575 ప్రాంతం కావచ్చు.

మహాభారతంలోని తపతీసంవరణోపాఖ్యానమే తపతీసంవరణ శృంగార ప్రబంధం. అది నన్నయ భారతంలో 22 పద్యగద్యాలు కలవు. గంగాధరకవి శృంగారప్రబంధంలో నాలుగువందల పదునాలుగు పద్యగద్యాల గ్రంథం. తపతీసంవరణోపాఖ్యానం "మహాత్ముల జన పురోహితులు రాజులకు అభీష్టమైన శుభం అగుట నిశ్చయంబ.

ఇబ్రహీంకుతుబ్షా భాగీరథి అను హిందూయువతిని వివాహం చేసుకున్న తపతీసంవరణ శృంగార ప్రబంధానికి నిమిత్తం. సంవరణుడు అనే రాజు, తపతి అనే సురకన్య ప్రేమను వివాహమాడిన భారతకథ. వినుకలి ప్రేమను వివాహమాడిన ప్రబంధ కథ అయినది. అందుకు చిలుక రాయబారం గంగాధరకవి స్వతంత్రకల్పనం. అది నలోపాఖ్యానంలోని హంస రాయబారానికి అనుకరణం. కనుకలిప్రేమ కంటె, వినుకలి ప్రేమ విశిష్టమని కవి అభిప్రాయం.

కం॥ వినుకలి కనుకలి లోపల
వినుకలియే మిగుల మదనవేదన జేయున్
వినుకలి వలపుల గాదా
ననువుగ మఱి మరులుకొనిరి నలదమయంతుల్ (తపతీ,3-41)

ఇది నలోపాఖ్యానప్రభావమునకు ప్రబలనిదర్శనం. ప్రబంధవిస్తృతి వర్ణనా మూలం.

అది భట్టుమూర్తి వసుచరిత్రంలో అనుసరణం. అందువలన అద్దంకి గంగాధరకవి తపతీసంవరణోపాఖ్యానం పిల్ల వసుచరిత్ర అను వ్యవహార మేర్పడినది.
దానిమ్మపండ్ల వర్ణన బాగున్నది.

గీ॥ మదుర బండిన దానిమ్మ మ్రానిపండ్లు
శుక్తి కైవడి విరిసిన జూచి విభుడు
పద్మరాగంబు లపరంజి పాత్ర నునుచి
యారతిచ్చెను వనలక్ష్మి యనుచు బొంగె (తపతీ,1-88)

పూర్వోదాహృతమైన "కరిచి చిప్పల పట్టుకత లెఱుంగముగాక" అను సంకుసాల నృసింహకవి పద్యమునకు అనుకరణమైన పద్యము కలదు.

సీ॥ దీని జిప్పల బెట్టు తెఱ గెఱంగము గాక
వసనంబులకు నీలరసము గాదె?
దీని గరాటాల బూన నేరము గాక
తలప గన్నులకు గజ్జలము గాదె?
దీని గుచ్ఛములుగా దీర్పనేరము గాక

సవరాలు గావె కైశ్యంబులకును?
దీని దైలంబున దీవియ నోపము గాక
రతిరేఖలకు మషీరసము గాదె?

గీ॥ యనగ నెమ్మొగ మడచిన గను గొనంగ
రాని చట్టంపు జీకటి రాసి గవియ
నిధులు సరియయ్యె, వలనేని మరులు దలరె
దమక మాటు హెచ్చె గడు జారదంపతులకు (తపతీ,3-73)

తపతిని అరుంధతీవసిష్ఠులకు అప్పగించునప్పుడు సూర్యుడు "అంతర్గతబాష్పాకుల యుగళుండై" ఇట్లా ఉన్నది.

కం॥ ఉన్నూరు విడిచి పడతుక
బొన్నూరికి నియ్యలేక పొగిలెడిచో, నే
దన్నరలో కంబెక్కడ
నున్నతసురలోక మేడ యురవందుటకున్ (తపతీ,5-24)

గీ॥ బాలమిక్కిలి గోల: యీా పాల పాప
చెక్కు మీటిన వసవల్చు సెలవు లందు
గన్నియకు జూడ నొవ్వక కనిన యట్టి
తల్లిదండ్రులు నుండరుంధతీయు మీరు (తపతీ,5-25)

ఇది శ్లోకజనకం కంటె ఇతిహాసజనకం. గంగాధరకవి "వాక్యపదగుంభనముల్"
గంగాధరమౌళినటర్గంగా తటినీ తరంగసంభీరంబుల్" 16ప.1ఆ

అయినను కాకపోయినను ''భారతాఖ్యానమందు? గలుగు తాపత్యచరితంబు? వివిధశృంగారమహిమల విస్తరించి "నదియే (తపతీ,1-19)

### 3.15 పొన్నగంటి తెలగన్న - యయాతి చరిత్ర మూలకథ

జనమేజయుడు వైశంపాయనునితో ఇలా అంటాడు. మహర్షీ! యయాతి కూతురును ఎలా వివాహమాడాడు? ఆ సంగతి వివరంగా చెప్పండి.

జనమేజయుడు ఆసక్తితో అడిగిన ప్రశ్నకు బదులుగా వైశంపాయనుడు ఇలా చెప్పాడు.

"పూర్వం దేవదానవులకు తరచుగా యుద్ధాలు జరిగేవి. శుక్రుడు మరణించిన రాక్షసులను సంజీవనీ విద్యతో బ్రతికించేవాడు. దేవతలు ఆ విద్వరాక మరణించేవారు. సంజీవనిని ఎలాగైనా సాధించాలని ఆలోచించారు. అన్ని విధాల యోగ్యుడైన కచుని పలిచి ఉపాయంతో విద్య నేర్చుకొని రమ్మని చెప్పారు. శీలదాక్షిణ్యాదులతో వ్యవహరిస్తూ దేవయానిని ఆనందింపజేసి ఆమె ద్వారా

శుక్రుని వద్ద నున్న విద్యను నేర్చుకోవచ్చునని మార్గాన్ని సూచించారు.

కచుడు శుక్రుని వద్ద శిష్యుడుగా చేరాడు. దేవయానిని సంతృప్తి పరచసాగాడు. ఇలా ఐదువందల సంవత్సరాలు గడిచాయి. ఒకరోజు గోవులను మేప వెళ్ళిన కచుని రాక్షసులు చంపి శవాన్ని నక్కలకు వేశారు. సాయంత్రమైనా ఇంటికి రాని కచుని తలచుకొని దేవయాని దుఃఖించింది. చనిపోయి ఉండవచ్చునని భావించి తండ్రిని ప్రార్థించింది. శుక్రుడు సంజీవని ద్వారా కచుని బ్రతికించాడు. మరోసారి రాక్షసులు కచుని చంపి అతని బూడిదని శుక్రుని సురలో మిశ్రితం చేసి తాగించారు. దేవయాని ప్రార్థనతో తన కడుపులో ఉన్న కచునికి సంజీవని విద్యను బోధించి మళ్ళీ బ్రతికిస్తాడు. కడుపులోనుండి వెలువడిన కచుడు శుక్రుని బ్రతికించ తన లక్ష్యం నెరవేరిందని చిరికి స్వర్గం వెళతానంటాడు. దేవయాని బాధపడతుంది. తాను ప్రేమించిన కచుడు తనను కాకుండా పోతున్నాడన్న దుఃఖంతో, కోపంతో కచుడు నేర్చుకున్న విద్య కచునికి పనికి రాకుండా అవుతుందని శపిస్తుంది. కచుడు దేవయానికి ప్రతిలోమ వివాహం జరుగుతుందని ప్రతిశాపమిస్తాడు.

కొంత కాలానికి దేవయాని, శర్మిష్ఠ, చెలికత్తెలు సరస్సులో స్నానం చేసి పొరపాటున ఒకరి బట్టలు ఒకరు తీసుకుంటారు. దేవయాని కోపంతో శర్మిష్ఠను నిందిస్తుంది. శర్మిష్ఠ ఇది సహించలేక దేవయానిని దగ్గరలోనే ఉన్న బావిలోకి నెట్టి వెళ్ళిపోతుంది.

వేటకు వచ్చిన యయాతి బావిలో ఉన్న దేవయాని ఉద్ధరిస్తాడు. దక్షిణపాణితో ఉద్ధరించిన మీరే నా భర్తయని దేవయాని అంటుంది. యయాతి ఇది ధర్మసమ్మతం కాదని మీ తండ్రితో ఒప్పిస్తే ఈ వివాహాన్ని అంగీకరిస్తానని చెబుతాడు. కూతురి కోరికను శుక్రుడు ఒప్పుకుంటాడు. ఒక్క సందర్భంలో దోషం లేకుండా వరం ఇస్తాడు. దేవయానిని, శుక్రుని ఆదేశంవల్ల ఆమెకు శర్మిష్ఠనూ చెలికత్తెలనూ తీసుకొని బయలుదేరతాడు. శుక్రుడు శర్మిష్ఠతో మాత్రం శారీరిక సంబంధాన్ని పెట్టుకోవద్దని ఆదేశించి యయాతిని రాజ్యానికి పంపుతాడు.

యయాతి దేనయానులు చాలా సంతోషంగా కాలం గడుపుతారు. దేవయాని తుర్వసుడనే ఇద్దరు కుమారులను కంటుంది. కొంతకాలానికి అనుకోకుండా శర్మిష్ఠను చూస్తాడు ఆమె అప్పుడు ఋతుమతి. తనకు పుత్ర భిక్ష పెట్టమని అడగుతుంది. శుక్రునికిచ్చిన మాటను తెల్పుతాడు. ఋతుమతిమైన భార్య కోరిక తీర్చకుంటే భ్రూణహత్యతో సమానమని యయాతిని ఒప్పించి సంతానాన్ని జన్మనిస్తుంది. ఇది తెలిసిన దేవయాని కోపంతో వెళ్ళుతుంది. తరువాత శర్మిష్ఠ మళ్ళీ గర్భవతియై ముహ్యుడు, అనుడు, పూరుడు అనే ముగ్గురికి తల్లియై సుఖంగా కాలం గడుపుతుంది.

ఈ సంగతి విన్న శుక్రుడు యయాతిని జరాభార పీడితుడవు కమ్మని శపిస్తాడు. యయాతి తాను ఇంకా విషయోపభోగతృప్తి పొందలేదని ప్రార్థిస్తాడు. శుక్రుడు శాంతించి 'నీ కుమారులలో ఎవరైనా అంగీకరించి వారి యవ్వనాన్ని గ్రహించవచ్చునని తెలుపుతాడు. యయాతి తుర్వసులను,

దుహ్యుని అడిగితే వారు తిరస్కరిస్తారు. పూరుడు మాత్రం తండ్రికి తన యవ్వనాన్ని ఇచ్చి తండ్రి వార్ధక్యాన్ని తాను తీసుకొంటాడు. వేయి సంవత్సరాలు కామసుఖాన్ని ఆస్వాదించి సుభిక్షంగా రాజ్యపాలన చేసి తిరిగి పూరుని పిలిచి అతని యౌవనాన్ని ఇచ్చివేస్తాడు. పూరుడు సకల భూమండలాన్ని పరిపాలిస్తాడు.

## 3.16 యయాతి చరిత్ర

వృషపర్వుని కూతురు శర్మిష్ఠ. ఆమెకు వేయిమంది సఖులు. ఒకనాడు శర్మిష్ఠ దేవయానులు జలక్రీడలకు వెళ్ళినారు. వారు బట్టలు విడిచినారు. ఒడ్డున పెట్టినారు. సరస్సులోనికి దిగినారు. వారు జలక్రీడలాడుచున్నారు. అప్పుడు పెనుగాలి వీచింది. ఆ గాలికి ఒడ్డున ఉన్నబట్టలు కలిసిపోయాయి. దేవయానీ, శర్మిష్ఠలు సరస్సు నుంచి బయటికి వచ్చారు. బట్టలు కలసిపోయాయి. శర్మిష్ట గుర్తించలేదు. దేవయాని బట్టలు తీసుకున్నది. కట్టుకున్నది. దేవయాని కోపగించుకున్నది. శర్మిష్ఠ బట్టలు తాను కట్టుకోను అన్నది.

“నా తండ్రి సమస్త లోకపూజ్యుడు. నేను అతని కూతురును. నీకు పూజనీయను. నీ బట్టలు నేను కట్టను” అని దేవయాని అలిగినది. “నీ తండ్రి నా తండ్రికి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. అలాంటి దానికా ఇంత గర్వం. నా బట్టలు కట్టవులే” అని దేవయానిని ఒక బావిలో తోసేసిది శర్మిష్ఠ. వేయిమంది చెలికత్తెలతో ఇంటికి వెళ్లిపోయింది.

యయాతి అనే రాజు ఆ వైపు వచ్చాడు. అతడు వేటకు వచ్చాడు. అలసిపోయాడు. దాహం కావడం వల్ల దాహం తీర్చుకోవడానికి బావికి వచ్చాడు. లోపలికి చూశాడు. బావిలో మొలచిన చెట్టుకొమ్మ పట్టుకొని దేవయాని వ్రేలాడుచున్నది. యయాతి చేయి అందించాడు. దేవయాని యయాతి చేతిని అందుకున్నది. బయటికి వచ్చింది. యయాతి వెళ్లిపోయాడు. దేవయాని అలిగింది. నగరంలో అడుగు పెట్టలేదు, దుఃఖించింది. నగరంలో వెళ్ళలేదు. ఆ విషయం శుక్రునికి తెలిసింది. అతడు పరుగు పరుగున అక్కడికి వచ్చాడు. జరిగిన సంగతి తెలుసుకున్నాడు. దేవయానితో అన్నాడు “యజ్ఞాలు చేసేవారి కన్న కోపంలేని వాడు మిన్న. ధర్మం తెలిసినవారు ఇతరుల అలుకకు కోపించరు. ఇతరులకు కీడు కల్పించిన వారికి కీడు చేయాలనుకోరు. పరులు తిట్టిన తిరిగి తిట్టరు. విననట్లుంటారు. అవమానాలను సహిస్తారు”. శర్మిష్ట ఈ విషయంలో విరోధ భావం విడువాలి. నగరానికి రమ్మని పిలిచాడు. నగరానికి పిలిచిన తండ్రి మాటలు దేవయానికి నచ్చలేదు. ఆమె ఇలా అన్నది ఒకచోట ఉండడానికి ఇష్టం, స్నేహభావం, భక్తి, ఆసక్తిగల వారుండాలి. ఆసక్తి లేక నిందించు స్వభావంగల జ్ఞానశూన్యుల వద్ద నివసించడం వ్యర్థం. అది ఆపదలు తెస్తుంది. కాబట్టి నేను ఆ నగరానికి రాను. వేరుచోటికి పోదామని చెప్పింది. శుక్రునికి ఉన్నది ఒకే ఒక్క కూతురు. ఆమెను విడిచి ఉండలేడు. తాను కూడ దేవయానితో వస్తానన్నాడు.

శుక్రుడు వృషపర్వుని పట్నం వదిలిపోతున్నాడనే విషయం వృషపర్వునికి తెలిసింది. అతడు

పరుగు పరుగున శుక్రాచార్యుల దగ్గరికి వచ్చాడు. "మీరు వెళ్లిన మరునాడు దేవతలు ఈ నగరాన్ని, రాక్షసులను నాశనం చేస్తారు. మమ్మల్ని రక్షించండి" అని వేడుకున్నాడు.

అందుకు దేవయాని "వృషపర్వా! నీ కూతురు శర్మిష్ఠ తన వేయిమంది చెలికత్తెలతో నాకు దాసికావాలి" అన్నది. వృషపర్వుడు అందుకు అంగీకరించినాడు. శర్మిష్ఠ దేవయానికి దాసి అయింది. ఒకనాడు దేవయాని వన విహారానికి వెళ్లింది. శర్మిష్ఠ దాసిగా ఆమెను అనుసరించింది. అడవి అందాలు ఎంతో ఆకర్షించాయి. వారు పూలు తెంపుచు విహారం చేస్తున్నారు. యయాతి వేట కొరకు అటువచ్చాడు. వారిని చూశాడు. దేవయానిని సమీపించాడు. వారందరు ఎవరు అని అడిగాడు.

దేవయాని యయాతితో ఇలా అంది. "రాజా! ఒకరోజు నీవు నన్ను బావినుండి ఉద్ధరించినావు. అప్పుడే పాణిగ్రహణం చేసినావు. అందుకు సూర్యకిరణాలు సాక్షులు. నీవు నన్ను పెండ్లాడు, శర్మిష్ఠ వేయిమంది కన్యలతో నీకు దాసి అయితుంది" అందుకు యయాతి ఒప్పుకోలేదు. అనుమానం వ్యక్తపరిచాడు. "దేవయానీ! నీవు బ్రాహ్మణులు బిడ్డవి పెండ్లాడ వచ్చునా? రాజులు బ్రాహ్మణ కన్యను వివాహం చేసుకోవడం ధర్మ విరుద్ధం ఇది లోకాచారానికి విరుద్ధం".

అందుకు దేవయాని "నా తండ్రి సర్వలోక పూజ్యుడు. ధర్మాధర్మములు తెలిసినవాడు. అతడు చెప్పిన దానిని ఒప్పుకుంటావా?" అని అడిగింది. యయాతి దానికి అంగీకరించాడు. దేవయాని తండ్రిని పిలిపించింది. "తండ్రీ! ఈతడు యయాతి. నన్ను బావినుండి బయటకి తీశాడు. అప్పుడు నా కుడిచేతిని పట్టుకున్నాడు. పాణిగ్రహణం చేసినాడు. నాకు ఇతడే భర్త కావాలి. ధర్మహాని కలుగకుండ మా వివాహం జరిపించాలి" అన్నది. శుక్రుడికి దేవయాని అంటే ఎనలేని ప్రేమ. ఈ వివాహం ధర్మహాని లేకుండా వరమిచ్చాడు. యయాతి దేవయానుల వివాహం జరిపించాడు. కూతురును యయాతికి అప్పగించాడు, అప్పుడు ఇట్లా అన్నాడు–

"యయాతీ! ఈమె శర్మిష్ఠ. వృషపర్వుని కూతురు. ఈమెకు అన్న వస్త్రాలు, మాల్యాలంకరణాలు సమకూర్చు, కాని ఎన్నడు ఈమెతో సంభోగించరాదు" అనే నియమం విధించాడు. యయాతి దేవయాని సుఖంగా ఉన్నారు. తుర్వసుడు అనే కుమారుడు కలిగారు. వారికి యదువు, శర్మిష్ట యౌవనంలో ఉన్నది. పొందుకోరి ఉన్నది. ఆమె వనంలో ఉన్నది. యయాతి వచ్చాడు. ఆమె ప్రార్థించినది.:– ఒకనాడు యయాతిని "రాజా! నేను దేవయానికి దాసిని. నన్ను ఏలుదానికి నీవు పతివి. అందువలన నీవు నాకు భర్త అవుతావు. భార్య, దాసి, పుత్రుడు మనుజునికి సమాన ధనాలు. ఇది లోకధర్మం. కాబట్టి నన్నుపొంది నాకు పుత్రులను ప్రసాదించు". అందుకు యయాతి శుక్రుడు విధించిన నియమానికి వివరించాడు "నేను అందుకు ఒప్పుకున్నాను. ఇప్పుడు ధర్మ విరుద్ధంగా ప్రవర్తించాను" అన్నాడు. అందుకు శర్మిష్ఠ మరొక నీతి చెప్పినది.

"న నర్మయుక్తం వచనం హినస్తి నస్త్రీషు రాజన్!" స్త్రీల విషయంలో, వివాహకాలంలో,

ప్రాణం ప్రమాదం ఏర్పడినపుడు, సర్వధనం దొంగిలించినప్పుడు ఈ పంచానృతాలు పాతకాలుకావు. యయాతి శర్మిష్ఠ మాటలకు సంతసించాడు. ఆమెతో సంభోగించాడు. ఆమెకు ముగ్గురు కుమారులు కలిగారు. వారు ద్రుహ్యి, అనుడు, పూరుడు. వారిని చూసి దేవయానికి అనుమానం కలిగి అడిగింది. ఒక ముని దయవల్ల కలిగినారని శర్మిష్ట చెప్పింది. దేవయాని అనుమానం తీరలేదు. యయాతిని అడిగింది. అతడు బదులు చెప్పలేక ఉండిపోయాడు. దేవయాని అనుమానం పెరిగింది. ఒకనాటి మాట అందరు తోటలో ఉన్నారు. శర్మిష్ట పుత్రులు దూరంగా ఉండి, ఆడుకొంటున్నారు. దేవయాని వారి దగ్గరికి వెళ్లింది. వారు యయాతి రూపాన్ని పుణికి పుచ్చుకున్నారు. దేవయాని వారిని “మీతల్లిదండ్రులు ఎవరు?” అని అడిగింది.– వారు శర్మిష్ఠను యయాతిని చూపినారు. దేవయాని మండిపోయింది. అగ్గి మీద బుగ్గి అయింది. బయలుదేరి తండ్రి దగ్గరికి వెళ్లిపోయింది. రాజు శంకించి దేవయాని వెంటవెళ్లినాడు. అక్కడ ప్రమాదంగా దేవయాని భోరుభోరున ఏడ్చింది. కన్నీరు జలజల రాల్చింది. తండ్రికి జరిగింది వివరించింది. తనను తిట్టుకున్నది. తండ్రిని నిందించింది. శుక్రుడు దేవయాని మాటలు విని, మండిపడ్డాడు. యయాతిని శపించాడు. “రాజా! యౌవన గర్వంతో నా కుమార్తెకు అన్యాయం చేశావు. నీవు ముసలివాడవు అవుదువుగాక” యయాతి శుక్రుని పాదాల మీద పడ్డాడు. దాసి సహితం భార్య అవుతుందని నీతిని వివరించాడు. దేవయాని వల్ల తనకు విషయవాంఛలు తీరలేదు అన్నాడు. అనుగ్రహించవలసిందని ప్రార్థించాడు. శుక్రుడు గ్రహించి అనుగ్రహించాడు. “రాజా! నీవార్ధక్యాన్ని నీకుమారులలో ఒకరికి ఇమ్ము. అతని నుండి యౌవనాన్ని గ్రహించు, విషయ వాంఛలు తీర్చుకో, యౌవనాన్ని మరల అతనికిమ్ము. అట్లా నీకు యౌవనం ఇచ్చినవాడే. రాజ్యానికి అర్హుడు అవుతాడు. అతడే వంశకర్త అవుతాడు”.

యయాతి సంతృప్తి చెందాడు. శుక్రుని అనుమతి పొందినాడు. దేవయాని సహితంగా బయలుదేరాడు. స్వస్థలానికి చేరాడు. యయాతి కొడుకులను పిలిచాడు. తన కోరిక వ్యక్తపరచినాడు. యదు, తుర్వస, ద్రుహ్యి, అనువు అందుకు అంగీకరించలేదు. “యౌవ్వనం, వార్ధక్యం భగవంతుని ప్రసాదాలు. అవి ఉన్నవారు అనుభవించవలసిందే” అన్నారు. యయాతి కొడుకుల మాటలు విన్నాడు. కోపగించుకున్నాడు. “యదు వంశంవారు రాజ్యానికి అర్హులుకారు. తుర్వసులు కిరాతక రాజ్యానికి ఏలుతారు. ద్రుహ్య వంశంవారు నీటి ఆధారంలేని చోటికి రాజవుతారు. అనువునికి ముసలితనం ప్రాప్తించును”. యయాతి అట్లా శపించాడు. పూరుని పిలిపించాడు. తన కోరిక చెప్పాడు. రాజ్యం ఇస్తానన్నాడు. పూరుడు అందుకు అంగీకరించాడు. తండ్రి ముసలితనం గ్రహించాడు. తన యౌవనం తండ్రికి ఇచ్చాడు. యయాతి వేయేండ్లు కామ సుఖాలు అనుభవించాడు. తిరిగి తన యౌవనంలో పూరునికి ఇచ్చాడు. పూరునికి పట్టం కట్టాడు. యయాతి అడవులకు వెళ్లినాడు. వానప్రస్థం అవలంభించాడు.

## 3.17 కందుకూరి రుద్రకవి

ఇతను కుతుబ్‌షాహీల ఆస్థానంలో ఉన్నాడు. ఇతనికి సుల్తానులు గ్రామాన్ని బహుమనంగా ఇచ్చారు.

### 3.17.1 సుగ్రీవ విజయం

"సుగ్రీవ విజయం" అనే ఈ యక్షగానాన్ని కందుకూరులోని జనార్ధన స్వామికి అంకితంగా కవి రచించాడు. ఇది బాగా ప్రాచుర్యం పొంది, తెలుగులో లభ్యమౌతున్న మొట్టమొదటి యక్షగానాలలో ఒకటి. సుగ్రీవ విజయం 1565 ప్రాంతంలో వ్రాయబడింది. వీరరస ప్రధానమైన ఈ యక్షగానానికి రుద్రకవి రామాయణంలోని కిష్కింద కాండలోని పూర్వభాగాన్ని ఇతివృత్తంగా ఎన్నుకున్నాడు. రామలక్ష్మణులు పంపాసరోవర ప్రాంతంలో తిరగడంతో మొదలై వాలివధ తర్వాత సుగ్రీవ పట్టాభిషేకంతో అంతమవుతుంది. సుగ్రీవ విజయం అనే ఈ యక్షగానాన్ని కందుకూరులోని జనార్ధన స్వామికి అంకితంగా కవి రచించాడు. రుద్రకవి రామాయణంలోని కిష్కింద కాండలోని పూర్వభాగాన్ని ఇతివృత్తంగా ఎన్నుకున్నాడు. రామలక్ష్మణులు పంపాసరోవర ప్రాంతంలో తిరగడంతో మొదలై వాలివధ తర్వాత సుగ్రీవ పట్టాభిషేకంతో అంతమవుతుంది. సుగ్రీవ విజయాన్ని 1930లో తొలిసారిగా మద్రాసులో ప్రచురించబడింది. ఆ తర్వాత 1939లో కపిలేశ్వరం జమీందారు బలుసు బుచ్చిసర్వారాయుడు, వేటూరి ప్రభాకరశాస్త్రిచే విశ్లేషణాత్మక ప్రవేశిక వ్రాయించి, కాకినాడలో ప్రచురించాడు.

### 3.17.2 సుగ్రీవ విజయం కథాంశం

రామాయణకథలో చెప్పుకోదగ్గ నాయకుడు సుగ్రీవుడు. స్వీయకార్యం సాధించడానికి నాయకుడు కార్యసాధనంలో తోడ్పడే నాయకుడు. ప్రధాన ఇతివృత్తానికి సమాంతరంగా నడిచే వృత్తంగా మహాకావ్యంలో రసవంతంగా ఉంటుంది. అలాంటి వస్తువు సామాన్యంగా ఒక ప్రత్యేక లఘుకృతి. సుగ్రీవుని వృత్తాంతం కండపుష్టికల కథ. రావణుని ఓడించిన వాలితో సుగ్రీవునికి వైరాభావం, యుద్ధం వీరరస ప్రధానాలు, తారాశోకం కరుణ రస ప్రధానమైంది. ధర్మసంస్థాపనకై రామునితో చేసిన స్నేహం ధర్మవీర పరిపోషకం. హనుమంతుని నీతి చాతుర్యం కథాసంవిధాన సమర్థం. ఇలాంటి సహజవస్తు సంపద నిండిన వస్తువును తీసుకుని యక్షగానంగా రచించించాడు కవి.

సుగ్రీవ విజయంలో వస్తువును బట్టి అది ప్రఖ్యాతం, పౌరాణికం రామాయణంలో కిష్కింధకాండనుండి ఈ కావ్యవృత్తం తీసుకున్నారు. సహజరస సన్నివేశబంధురమై ఉండడంతో రుద్రకవి మూలకథలో ఎలాంటి మార్పులు చేయకుండా తన కావ్యంలో పొందుపర్చారు.

సుగ్రీవ విజయం మంగళారంభసూచకంతో శ్రీకారం మొదట నిలిచిన ఉత్పలమాలా వృత్తంతో ఆరంభమయింది. అది నాందీపద్యంగా కనిపిస్తుంది. అందులో రుద్రకవి త్రిమూర్తులను త్రిశక్తులను,

వినాయకుడిని, గురువులను నమస్కరించి, కావ్యవిద్యావిదులను స్తుతించాడు. కవితా జడులైన కుకవులను నిరసించాడు. ఆపై కవీశ్వరుడు, కృతీశ్వరుడు జనార్ధన స్వామిని (త్రిపుటలో) స్తుతించాడు. దశావతారసుత్యాత్మకమైన షష్ఠ్యంతాలను అర్ధచంద్రికలలో తరువాత రచించి కథాక్రమాన్ని వివరించాడు. ఈ రచనా విధానం శ్రవ్యకావ్యోచిత రచనా ప్రక్రియతో ఆరంభించి ప్రాచీనాంధ్రయక్షగాన సంప్రదాయాన్ని తెలిపాడు.

కావ్యారంభంలో కథను అందరి కవులలాగే శ్రీకారంతో ఆరంభించాడు. రుద్రకవి కథాకథనం సంగ్రహంగా సూటిగ సాగించి, రసభావపోషకాలను, సంభాషణాలను ప్రకరణోచితంగా విస్తరించి రచించాడు. అతని కావ్యంలో రచనావిశేషంగా కనిపిస్తుంది.

సీతాన్వేషణపరులైన రామలక్ష్మణులు తాపస వేషంలో ధనుస్సు ధరించి ఉండడంతో సుగ్రీవుడు వారిని చూసి వాలి పంపించాడని భయపడ్డారు. హనుమంతుడు వారి రూపసంపదను వర్ణించి, తేజోధనులకు దుష్టగుణాలు ఉండడం వివరించి, వారి దగ్గర వెళ్ళి వారిని గుర్తించి వారు ఎవరో తెలుసుకుని వస్తానని చెప్పి పోయాడు. వాలి దానికి అంగీకరిచాడు. హనుమంతుడు రామ లక్ష్మణుల దగ్గర వెళ్ళి, నమస్కరించి వారి పనులను గురించి ప్రశ్నించాడు. లక్ష్మణుడు తమ వృత్తాంతం తెలుసుకుని హనుమంతుని వర్తమానాన్ని ప్రశంసించి అతని వివరాలను గురించి ప్రశ్నించాడు. హనుమంతుడు సుగ్రీవుని గుణగణాలను తెలిపాడు. అతని మంత్రి అని వారికి సుగ్రీవుని బంటుగా ఉన్నానని విన్నవించుకున్నాడు. రామ లక్ష్మణుడు రాముడు జగదేకవీరుడు రాజుల యుద్ధంలో వెళ్ళడం న్యాయం కాదని సుగ్రీవుని తోడుగా తీసుకుని అనుకుని ఉంటానని తెలిపాడు. హనుమంతుడు సుగ్రీవుని దగ్గర వెళ్ళి దానికి ఒప్పించి రామలక్ష్మణులతో అతని అగ్నిసాక్షిగా స్నేహాన్ని కూర్చాడు. సుగ్రీవుడు సీత ఋష్యమూకపర్వతంపై జారవిడిచిన ఆభరణాల మూటను రామునికి చూపించాడు. రాముడు ఆభరణాలను చూసి సీతను గుర్తుకు తెచ్చుకుని దుఃఖానికి లోనయ్యాడు. కొంత సమయం తరువాత తేరుకొని రాముడు వాలిని చంపి కిష్కింధ సుగ్రీవునికి  ఇస్తానని ప్రతిజ్ఞ చేసి వాలిసుగ్రీవుల వైరానికి కారణ వృత్తాంతం ఆతడు చెప్పగా విన్నాడు. దుందుభిని తన కొనగోటితో మీటి, సప్తతాళాలను పడగొట్టి తన పరాక్రమాన్ని ప్రదర్శించి సుగ్రీవునికి ధైర్యం తెప్పించాడు. సుగ్రీవుడు రాముని పరాక్రమాన్ని కీర్తించి శరణు వేడమన్నాడు. రాముడు సుగ్రీవుని వాలితో యుద్ధం చేయాడానికి పురికొల్పి తాను చెట్టు చాటున నిలిచి బాణాన్ని సందించి సమయం కోసం వేచి చూస్తున్నాడు. వాలి సుగ్రీవుల ద్వంద్వయుద్ధాన్ని సుగ్రీవుడు వాలితో తలబడ్డాడు. రాముడు వారి రూప సాదృశ్యాన్ని చూసి సుగ్రీవుని గుర్తించలేక శరసంధానంగా విఫలమయ్యాడు. రాముడు ఖిన్నుడైన సుగ్రీవునికి ధైర్యం చెప్పి, గజపుష్పమాల ఆతని మెడలో అలంకరించి మరల వాలితో యుద్ధం చేయమని పురిగొల్పాడు తార వద్దని వారించిన వినక బలోన్మత్తుడైన వాలి సుగ్రీవుని అధిక్షేపించాడు. కలిసి పోరాడడు శ్రీరాముడు చెట్టుచాటు నుండి బాణాన్ని సంధించి వాలిని కూల్చాడు.

వాలి రాముని వర్తనం అధిక్షేపించాడు. రాముడు తనచర్య ధర్మ బద్ధమే అని సమర్థించుకున్నాడు. మూర్ఛాగతుడైన వాలిని చూసి తార హృదయ విదారకంగా శోకించింది. రాము ఎత్తిపొడుపు మాటలతో అధిక్షేపించాడు. సుగ్రీవుని వక్రోక్తులతో నిందించాడు. వాలి మూర్ఛదెలిసి తమ్ముని దగ్గర పిలిచి రాజులను మదిలోన నమ్మవద్దని బోధించి అంగదుని అతని అప్పగించి కంఠమాలిక అతనికి అర్పించాడు. అంగదుడు తండ్రితో పాటు వెక్కివెక్కి ఏడ్చుతున్నాడు. అతనిని కరుణారస ముట్టిపడునట్లు లాలించి పినతండ్రిని సేవింపుమని ఆదేశించి రామబాణాన్ని హతుడవుతున్నందుకు సంతసించి ప్రాణాలు పోకముందు బాణాలను పెకలింపుమని రాముని ప్రార్థించాడు. రాముడు బాణం తీయుడంతో అతని ప్రాణాలు కూడా వెళ్తుంది. అంగదుడు సుగ్రీవతారాదుల శోకం మిన్నంటుంది. పురజనులు ఇతివృత్తాంతం విని బహువిధాలుగా తలుస్తారు. చివరకు వాలికంటె సుగ్రీవుడే ఉత్తమని సమాధానపడ్డాడు. రామునానతి చొప్పున సుగ్రీవునికి కిష్కింధా రాజ్యపట్టాభిషేకం జరుగుతుంది. పుణ్యాంగనలు ధవళములు, చెంచెతల ఏలలు, పాడి రాముని కీర్తించారు. సుగ్రీవుడు రామునికి కానుకలువెట్టి కిష్కింధకు ఆహ్వానించాడు. కాని మునివృత్తి జరించుతున్న రామలక్ష్మణులు పట్టణవాసం సుజ్జగించి వానకాలం వెడలు నంతవఱకు మాల్యవంతంగా ఉండటానికి నిశ్చయించుకున్నారు. కిష్కింధలో సుగ్రీవుడు తారాసమేతుడై వేడ్కగా కాలం గడుపుతున్నాడు.

## 3.17.3 నిరంకుశోపాఖ్యానం

నిరంకుశోపాఖ్యానం నాలుగు ఆశ్వాసాల ప్రబంధ కావ్యం. ఇందులో తల్లితండ్రులు ఎంతగా వారించిన విలాస భోగజీవితానికి అలవాటు పడి తన పద్ధతి మార్చుకోని ఒక ప్రజ్ఞావంతుడైన యువకుడి జీవితం వర్ణిస్తుంది. చివరకు దైవహస్తంతో సన్మార్గం చేరటమే ఈ కావ్యపు కథావస్తువు.

రుద్రకవి నిరంకుశోపాఖ్యానాన్ని సోమేశ్వరస్వామికి అంకితమిచ్చాడు. నిరంకుశోపాఖ్యానంలోని నాయకుడు సకలశాస్త్ర పారంగతుడైనా వ్యసనాలకులోనై తల్లిదండ్రులను లెక్క చేయకుండా నిరంకుశంగా ప్రవర్తిస్తుంటాడు. తండ్రి ఎంత ప్రయత్నించినా ఎన్ని హితోక్తులు చెప్పినా కొడుకు ప్రవర్తనలో మార్పు రాకపోవటంతో–

తే.గీ. చాలునింక నా పాలికి జచ్చినాడు
కొడుకు గుణనిధి యనువాడు కులవిషంబు అని తీర్మానించాడు.

తే.గీ. తిలలు దర్భయు నుదకంబుదెత్తుగాక
యేనివాపాంజలులు వానికిత్తు నిపుడు అంటాడు.

నిరంకుశోపాఖ్యానం కావ్యానికి ఎంతో విపులమైన పీఠిక రాసి (శ్రీ స్వర్ణసుబ్రహ్మణ్య కవి వ్యాఖ్యానంతో) ఆంధ్ర శిల్ప కళాపరిషత్ తరఫున దర్శనాచార్య కొండూరు వీరరాఘవాచార్యులు ప్రకటించారు.

## 3.17.4 కథాసంగ్రహం

### ప్రథమాశ్వాసం

ద్వాపరయుగంలో భూలోకంలో మాణిక్యపురం అనే పట్టణం ఉండేది. ఆ పట్టణంలో బుద్ధిగలవాడైన బ్రహ్మను పోలిన వాడు సురశర్మ అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు నాలుగు వేదాలను, ఆరు శాస్త్రాలను చదివి కావ్యాన్ని రచించడల సమర్థుడు, విష్ణుసేవా పరతంత్రుడై ఉండేవాడు. అనుకూలవతి అతని భార్య ప్రతిరోజు పంచభక్ష్యభోజనాలతో అతిథులకు అన్నం పెట్టేది. భర్త కూడా ఆ అతిథుల ఆశీస్సులు అందుకుంటూ ఉండేవాడు. ఎంత ఐశ్వర్యం ఉన్న వారికి సంతానం లేకపోవడం సురశర్మ సంసారం హంసలేని సరస్సుగా మారింది. ఎప్పుడు పిల్లల కోసం బాధపడుతూ ఉండేవారు. అతడు బిడ్డలకోసం విష్ణుదేవుని ప్రార్థిస్తూ ఉండేవాడు. ఒకరోజు వేకువజాములో శ్రీమహావిష్ణువు సురశర్మకు కలలో కనపడి నీకొక కొడుకును ప్రసాదిస్తానని ఒక పండు అతనికి ఇచ్చాడు. ఆ కల విషయాన్ని సుకశర్మ భార్యకు చెప్పగా ఆమె కూడా చాలా సంతోషించింది. ఇట్లా ఉండగా కొన్నాళ్లకు తన భార్యకు గర్భవతి అయింది. ఒక శుభసందర్భంలో కుమారుని కన్నది. ఆతనికి నిరంకుశుడని పేరుపెట్టారు. అన్నప్రాసలో ఉపనయనాలు చేసి వేదశాస్త్రాలు చదివించారు. సంగీతం, కవిత్వం కూడ నేర్పించారు. వైదికకులావిర్భూత, చక్కనిది, గుణవంతురాలు అగు ఒక్క అమ్మాయిని తెచ్చి పెళ్ళి చేశారు.

### ద్వితీయాశ్వాసం

నిరంకుశుడు విద్యాప్రభావంతో తనకీర్తి అన్ని దిక్కులకు వ్యాపించింది. ఇంతలో ఆతనికి వనం అంకురించింది. మన్మథుని సైతం తిరస్కరించునట్లు అతని అందచందాలు విజృంభించాయి. అలాంటి పడుచుప్రాయం ఆతడు వైదికాచారాలను కట్టిపెట్టి విటచర్యలో నిమగ్నమయ్యాడు. వాని వైదిక వేషం మారి శృంగార వేషంగా పరిణమించింది. వాడు బ్రాహ్మణ స్నేహం వదిలి కాముకులతో సాంగత్యం సాగించాడు. వింత వింత విలాసాలతో సాయంత్ర సమయంలో, రాత్రులు వేశ్యా వీథుల మధ్య సంచరిస్తూ ఉండేవాడు. వేశ్యాలోలుడు. ఆతనికి గ్రామంలో గురు జనంలో, సంధ్యావందనాలు వైదికాచారాలలో ఏవగించుకుంటూ ఉండేవాడు. అది చూసి తన మనసులో వికారం జనించింది. వారవనితల కోసం ఇంట్లో ఉన్న ధనధాన్యాలు, సొమ్ములను ఆతడు దొంగిలించడం మొదలు పెట్టాడు. నిగమశర్మకు వేశ్యాంగనల అందరిలో చంపకగంధి ఒకత్తె బాగా నచ్చింది. ఆమె సంగీత, సాహిత్యాలలో సాటిలేనిది. విలాస విభ్రమంలో దేవవేశ్యలనే ధిక్కరించగల నేర్పరి. ఈ చంపకగంధి తల్లి విటుల ప్రాణాలను తీసే రాక్షసి. నిరంకుశుడు చంపకగంధి చూట్టూ తిరిగి తిరిగి ఆమెతో కాలం గడుపుతూ చాలా సంవత్సరాలు దుర్వ్యాపార పరాయణుడై ఉండగా ఆతని భార్య ఓపిక పట్టలేక కొడుకునుమందలించమని అత్తగారిని ప్రేరేపిస్తుంది. ఆ తల్లి ఒకనాటి అర్ధరాత్రి ఇంటికి వచ్చిన కొడుకును నీతులు ఉపదేశించి చతికిలపడింది. మంచి మాటలు చెప్పి అలంకరించిన

కోడలి పడకటింటిలోకి పంపింది. నిరంకుశుని భార్య తన అదృష్టం పండిందని భావించి మడుగులు ధరించి నగలు పెట్టుకొని పూవ్వులుదాల్చి ఆతనిని సమీపించింది. భర్త మాటాడలేదు. అయినప్పటికి ఆమె తాంబూలం ఇయ్యడానిక దగ్గరకి పోయింది. ఆతడు తాంబూలం కూడ తీసుకోకుండా నిట్టూర్పుపు విడిచి ముఖం చాటుకున్నాడు. ఆ ఇల్లాలు తన దురదృష్టాన్ని నిందించుకుని కొంగుపరచుకొని ఆ గదిలోనే పండుకొంది. వేకువజామునే నిరంకుశుడు మేల్కొని భార్యపై ఉన్న నగలు నల్లపూసలను అన్నీ తీసుకుని మూట కట్టుకుని వేశ్యావాటికకు వెళ్ళిపోయాడు. ఇట్లా ఈ నిరంకుశుడు క్రమక్రమంగా ఉన్న సొమ్మునంత చంపకగంధికి సమర్పించి దరిద్రుడయ్యాడు. ఇంతలో చంపకగంధికి గర్భం కూడ వస్తుంది. ఈ చంద్రునెట్టులైన ఇంటికి తీసుకెళ్ళమని చెప్పి వేశ్యమాత కాఋలు ప్రేలి ఆతనిపై విజృంభించింది. కూతురును మందలించి చివరికి ఆమెను కట్టెతో కొట్టపోయింది. ఇంతలో నిరంకుశుడు దానిని చూసి నాకు ఇట్లా కావలసిందేనని అనుకుని ఎక్కడికో పోయాడు.

## తృతీయాశ్వాసం

ఆతడు తన దగ్గర ఉన్న డబ్బు పోయింది. చివరికి పోయిపోయి ఒక భయంకమైన అరణ్యంలో పాడుపడి ఉన్న గుడిని అందులో స్వచ్ఛంగా వెలుగుతున్న లింగాన్ని చూసి ఆ శివునితో సొగటాలాడాలనుకున్నాడు. ఇద్దరి పందెంలోను నిరంకుశుడే ఆడుట. ఓడినవారు గెలుచినవారికి లంజను పణంగా ఇవ్వాలని అనుకున్నాడు. ఈ జూదంలో శివుడే ఓడిపోయాడు. నిరంకుశుడు లంజగా రంభను తనకీవ్వాలని పట్టుపట్టాడు. తాయి అయిన శివుడు ఉలుకు పలుకు లేకుండా ఉన్నాడు. అంతలో నిరంకుశుడు తన ఉత్తరీయాన్ని లింగానికి చుట్టి పన్ను ఇవ్వమని లాగసాగాడు. సత్యవాక్కగు శివుడు వాని తెగువకు మెచ్చి వృషభవాహనుడై ప్రత్యక్షమయ్యాడు. ఆయన మెటబ్రహ్మ విస్వేంద్రాదులు వచ్చారు. నిరంకుశుడు వీరిని అందరిని చూచి భయభ్రాంతుడై మోక్షమిమ్మని శివుని కోరాడు. శివుడు నీవు కోరిన రంభనే ఇస్తానని ఇంద్రునితో నిరంకుశునికి రంభనిమ్మని చెప్పాడు. ఆ ఇంద్రుడు రంభను చూసి నిరంకుశునికి కౌగిలి ఇచ్చిరమ్మని ఆజ్ఞాపించాడు. తరువాత రంభా నిరంకుశులు ఆకాశాంతారంలో నభిమత సురతక్రీడాపరులై ఉన్నారు. రంభ ఆతని సుంతకౌశంలో తన్మయురాలై మన్మథ కేళికి "నీతో నలకూబరాదులు కూడ సాటి రారా"ని నిరంకుశని మెచ్చుకో సాగారు. ఇట్లా వారొకరినొకరు పొగడి కొంతదూరం పోయినప్పటికి అక్కడ ఒక నగరం కనిపించింది. వారు ఆ పట్టణంలో ఇంద్రభోగాలలో తేలుతూ సుఖంగా ఉన్నారు.

## చతుర్థాశ్వాసం

ఒకనాడు రంభా నిరంకుశులు ఇద్దరు ఆ పట్టణం బయట ఉన్న సుందరోద్యానంలో వెళ్ళి రతిక్రీడా పరాయణులై ఉన్నారు. ఆ సమయంలో రంభ నిరంకుశుని తన పయ్యెద కొంగుతో వీచుచు ఆతని సురతకళాపాండిత్యాన్ని మెచ్చుకో సాగింది. అప్పుడే ఆకాశ మార్గంలో పోయే నారదుడు

చూసి నిరంకుశుడీతడెవ్వడని రంభను ప్రశ్నించాడు. రంభ నారదుడు తన్ను గుర్తించునేమో అని నిరంకుశుని కన్నుగీటింది. అంతలో నారదుడు వీరిని చూసి రంభా నిరంకుశులను గుర్తించి తనకు నమస్కరించనందుకు కోపగించుకున్నాడు. ఈ సంగతి ఇంద్రునితో చెప్పి రంభ గర్వం కణంపంగా చూసి స్వర్గానికి వెళ్ళాడు. రంభ నిరంకుశుని చూసి "నీ తెలివి ఏమయ్యో! నాలుకమీద నువుగింజ నాసని తగవులమారిగదా ఆతడు. ఆ నారదుడు ఇట్ల నన్ను గుర్తుపట్టేట్టు పిలవవచ్చునా?
ఈ విషయ ఇంద్రుడువిన్న మనకు చేటుకలుగుతుంది" అని మందలించాడు. స్వర్గంలో వెళ్ళి నారదుడు ఇంద్రుని చూసి రంభ నిరంకుశునిపై గాఢానురాగం కలిగి ఉన్నదని అంతబోక సురతనయుల సంభోగాలను సైతమాపెసి నిరసన తెలుపుతుందని చెప్పి ఇంద్రుడికి కోపం కలిగించాడు. ఇంతలో కథ అడ్డం తిరిగింది. ఊహించని రంభ అశ్చర్యంగా ఇంద్రుడి దగ్గరికి వచ్చి నమస్కరించి సిగ్గుపెంపున దూరంలో నిలిచి ఉంది. నారదుని చూసి ఆమె మనసు అటుఇటు అయ్యింది. అంతలో ఇంద్రుడు రంభం చూసి ఈ సాహసకార్యం ఫలంగా నిరంకుశుడున్న పట్టణం భయంకర పాపాణమవుతుందని శపించాడు. ఆ శాపంతో అంత శిలగా తుమ్మురైపోవుట ఇట్ల భయంకర శాపం పొందిన రంభ నిరంకుశుని దగ్గర వచ్చి ఏడ్వసాగింది. నిరంకుశుడు ఆమెను ఊరడించి శాపమోక్షం చేసే అభయం ఇచ్చాడు. రంభ శాపప్రకారంగా శత తాళప్రమాణమైన శిలయై పోయింది. ఆలాంటి మహాశిలను చూసి పౌరులాశ్చర్యపడి అదియొక దుర్నిమిత్తమని భావించారు. ఆ పట్టణాన్ని పరిపాలిస్తున్న సరిందముడనే మంత్రి సామంతులతో నా పెనుశీలను చూడడానికి వచ్చాడు. అద్దాన్ని చూసినంతనే రాజుకు జడుపుదయించింది. ఈ సందుగని పెట్టి అక్కడి రావిచెట్టుపై ఉన్న బ్రహ్మరాక్షసుడు సరనాధుడిని ఆవహించాడు. బ్రహ్మరాక్షసుడు వేసించిన రాజు ఒనర్చి పిచ్చి కళలిన్నిన్ని కావు కార్యం తప్పివచ్చినదని మంత్రులు అతని ఇంటికి చేర్చారు. చికిత్సలు ప్రారంభమైనవి. భూతవైద్యులు, మంత్రగాంఢ్రు పలువురువచ్చి తమ సామర్థ్యం ప్రకటించి చూస్తున్నారు. కాని భూతం మాత్రం ఎవ్వరికి లొంగుడం లేదు. ఈ వార్త తెలిసిన నిరంకుశుడు రంభ శాపమోక్షం చేయడానికి ఇదే సరైన సమయం అనుకుని మంత్రుల వద్ద వెళ్ళి తనకొక దైవశక్తి ఉన్నదని చెప్పి ఆవులించి దేవత ఆవేశించిన వాడిలాగ నాటకం మొదలు పెట్టాడు. "ఇపుడు పుట్టిన పాపాణాన్ని పగులగొట్టి పొడిపొడి చేసిన రాజు పట్టిన బ్రహ్మరాక్షస్సు వదలు"యని చెప్పాడు. ఆ పన్నులగు మంత్రులు ఆ విషయాన్ని ఆలోచించి ఆ జాతిని చూర్ణం చేయించారు. అందులో నుండి రంభ బయటకి వచ్చి నిరంకుశుని చూసి కౌగిలించుకొని ఆతని పలుంభగుల పొగడి స్వర్గానికి తిరిగి వచ్చేసింది. ఇంద్రుడు ఈ వృత్తాంతం తెలుసుకుని రంభను చూసి శాపం అనుభవించకుండా ఇక్కడికి ఎలా వచ్చావని కోపగించుకున్నాడు. ఆమె నిరంకుశునిచే శాపమోక్షమైన విషయాన్ని చెప్పింది. ఇంద్రుఁడు నిరంకుశుని ఉపాయశాలిత్వాన్ని ఆశ్చర్యపడి ఎంతవాడు కాకున్న శివునిపై గెలుచునా! అని సరిపుచ్చుకొని ఐరావతం ఎక్కి నిరంకుశునికి చూడడానికి బయలుదేరాడు. ఆయన వెంట తమతమ వాహనాలతో దేవుళ్ళు అందరు వచ్చారు. అట్ల తనకు ప్రసన్నుడైన ఇంద్రుని నిరంకుశుడు అనేక

విధాలుగా స్తుతించి సద్దేవతాసార్వభౌముడభీష్టవరం కోరుకొమ్మని చెప్పాడు. అంత ఆతను రాజును గ్రహ విముక్తునిచేయమని ప్రార్థించాడు. ఇంద్రుడు అలాగే చేసి ఇంకో వరం గోరుకొమ్మని చెప్పాడు. నిరంకుశుడు "దివిజ నాయకా! రంభపై నాకింక మక్కువ తగ్గలేదు. కాబట్టి రంభను ఇవ్వమని ప్రార్థించాడు. ఇంద్రుడు దివిజ కాంతలు భూలోకంలో ఉండరాదు. అయిన నీ కోరిక తీర్చుతాను అని చెప్పి దిక్పాలకులతో స్వర్గానికి బయలుదేరాడు. ఆ రాజు గ్రహ నిర్ముక్తుఁడై నిరంకుశుని సన్మానించాడు. రంభ నిరంకుశునికి అనేక విధంబులుగా పొగడి భూమికి వస్తూ పోతూ ఉంటానని చెప్పి దేవలోకానికి వెళ్ళింది. ఈ సంగతి అంత తెలుసుకున్న నిరంకుశుని తల్లిదండ్రులు సంతోషించి, కొడుకును కౌగిలించుకొని అనేక రీతులుగా ఆతని సామర్థ్యాన్ని మెచ్చుకున్నారు. నిరంకుశుడు తల్లిదండ్రులను సత్కరించి రంభ అనుమతితో నిజభార్యతో నీతియుతులైన సుతులచూసి ధన్యుడయ్యాడు.

### 3.17.5 జనార్ధనాష్టకం

రుద్రకవి రచనలలో అన్నిటికన్నా ప్రసిద్ధి పొందిన రచన జనార్దనాష్టకం. "కందుకూరి జనార్దనా" అనే మకుటంతో ఉన్న ఎనిమిది పద్యాలు అష్టవిధ నాయికలను వర్ణిస్తుంది. అందమైన మధురమైన శృంగార రసవంతమైన పద్యాలివి. ఇవన్నీ మాత్రా ఛందస్సులో సొగసైన నడకతో సాగే పద్యాలు. యతిప్రాసలు వీటికి అదనపు నిగనిగలు. మత్తకోకిల నడకలా సాగే ఈ పద్యాలు పాడుకోడానికి కూడా బావుంటాయి. ఈ జనార్దనాష్టకంలోని పద్యాలకు రాగం కట్టి పూర్వం దేవదాసీలు నృత్యం చేసేవారట. ఇవి కొన్నాళ్ళ క్రితం అందమైన బాపూ బొమ్మలతో ఒక పత్రికలో ప్రచురింపబడ్డాయి. ఆ తర్వాత పుస్తకంగా కూడా వచ్చాయి.

కృష్ణదేవరాయలవారి ఆస్థానంలో ఉండే అష్టదిగ్గజాలలో ఎవరెవరు ఏయే దిక్కులలో కూర్చొనేవారో తెలియదుగాని కందుకూరి రుద్రకవి మాత్రం ఈశాన్య దిశలో ఉండే సింహాసనంపై కూర్చునేవాడని ప్రతీతి. ఇతడు ఈ స్థానంలో పన్నెండేళ్ళు ఉన్నాడని కూడ జనం చెప్పుకుంటారు. ఇతడు మంగలి కొండోజి సహాయంతో కృష్ణదేవరాయ ఆస్థానంలో స్థానం సంపాదించాడని ఒక పద్యం ద్వారా తెలియవస్తుంది.

కందం. ఎంగిలి ముచ్చు గులాములు
సంగతిగా గులముజెరుప జనుదెంచిరయా
యింగిత మెరిగిన ఘనుడీ
మంగలి కొండోజి మేలు మంత్రుల కన్నన్

ఈ కందుకూరి రుద్రకవి పేరుతో చాలా మంది ఉన్నారట. కృష్ణదేవరాయలనాటి వాడు ప్రథమ రుద్రకవి. ఇబ్రహీం నాటివాడు ద్వితీయ రుద్రకవి. వారికి తరువాత కూడ కవిత నేర్చిన రుద్రకవులున్నారు" అని అరుద్ర అభిప్రాయపడ్డారు.

## 3.18 సారంగు తమ్మయ్య – వైజయంతీ విలాసం

ఇష్ట దేవతా ప్రార్థనాదికము, షష్ఠ్యంతములు ముగిసిన తరువాత వైజయంతీ విలాసంలో వస్తునిర్దేశం శ్రీరంగపుర వర్ణనతో ప్రారంభమైనది. పదునొకండు పద్యాలలో పురవర్ణనలు గావించి కవి మండగుడ అనే కావేరీ తీరాగ్రహారమున నారాయణు తను వైష్ణవ బ్రాహ్మణుడు. లక్ష్మి అనే ఆయన ధర్మపత్ని కాపుర మున్నారన్నాడు. ఆ పుణ్యదంపతులకు సంతానవం లేదు. ఒకనాడు మధ్యాహ్న సమయాన ఒకానొక యతివరుడు మాధుకరవత్తిచే జీవించువాడు– వారి ఇంటికి చేరాడు. ఇల్లాలు భిక్షం తెచ్చి సమర్పించడానికి, అనపత్యుల కడనుండ భిక్షము స్వీకరింపనని పలికాడు. ఆమె ఈషద్విచారముతో "మహాత్మా! శ్రీవైష్ణవ గృహంలో దేవపూజానంతరం అతిథి భాగంగా నేను విభజించి ముంచిన ఈ విష్ణు ప్రసాదంలో మీరు ప్రాకృతాన్నం వలె నిరాకరింపదగునా? తాము అన్ని ధర్మాలు తెలిసినవారే!" అని విన్నవించెను. అతి కొంచెం యోచించి మాధుకరం స్వీకరించి వెడలిపోయాడు.

### 3.18.1 కావ్య నామ సార్ధకం

అప్పుడు ఇంటికి వచ్చిన భర్తకు ఇల్లాలీ వృత్తాంతం నివేదించాడు. ఆతడు ధర్మపత్ని ఊరడించాడు. ఆ తెల్లవారు జామున వైష్ణవుడు కలలో చూశాడు. అందు శ్రీమహా విష్ణువు పసుపు, తెలుపు రంగుల పూలదండ తెచ్చి గృహిణికిచ్చాడు. ఆ మాలిక వైజయంతి విష్ణు కంఠంలో అలంకరించునది. ఆ మలికాంశ ప్రభావంతో ఆ ఇల్లాలు త్వరలోనే గర్భము దాల్చి కాలక్రమమున పుంశిశువు కన్నారు. నామకరణ సమయంలో అతనికి విప్రనారాయణుడని పేరు పెట్టారు. వైజయంతీ మాలికాంశంలో కథానాయకుడు జన్మించిన వాడగుటచే ఈ కావ్యానికి వైజయంతీ విలాసమని కవి పేరు పెట్టాడు. బాలుడు సామాన్యుడు కాడు. ఉపనయనంతర ఇతడు గురువులకడ వేద వేదాంగములు, శాస్త్రాదులు అభ్యసించి సహజంగా విష్ణు భక్తి గలవాడగుటచే వైష్ణవులు కానబడినప్పుడు వారికి సాష్టాంగ దండ ప్రణామమాచరించి "నేను తొండరడిప్పొడి" ననెడివాడు. నారాయణుడు ద్రావిడు అడగుటచే ద్రవిడ భాషలో ఇతనిని "తొండరడిప్పొడి" అనేవారు. ఇతడు పెరిగి పెద్దవాడై సద్గుణగరిష్ఠుడై శ్రీ వైష్ణవాచార ప్రకారం నడచుకొనుచు అష్టాక్షరీమంత్ర జప పరాయణుడయ్యెను. తాను మాలికాంశంలో జన్మించిన వాడగుటచే ఆలయంలోని భగవానునకు మాలిక అర్పించాలని బుద్ధి పొడమగా అతడు తోమాలెలు కట్టి శ్రీరంగనాథస్వామి వారికి సమర్పించుతున్నాడు.

### 3.18.2 విప్రనారాయణుని ఆరామం

ఇట్లు కొంతకాలం గడవగా ఒకనాడతనికి "వీరివారి తోటలనుండవి పూలు కోసికొని వచ్చుట కూలి మాత్రం అవుతుంది. పూర్ణ ఫలం భావం కలుగగా శ్రీరంగనాథాలయంలో పశ్చిమ దిక్కున కావేరీ తీరం శ్రీమకుట ద్వీపంలో పూదోట వేయాలని ఆతడు అనుకున్నాడు. అక్కడ బ్రాహ్మణ గృహస్థుల దగ్గర భూమి కొని, దానిని చక్కగా దున్నించి, విత్తనాలుచల్లి, ఎరువులు వేసి, కావేరీ నీరు

ఏతంలో ఎత్తి తోట తడుపుతున్నాడు. జాజి, చేమంతి, విరవాది, కురువేరు. కుందము, వాసంతిక, గేదంగి, కరవీరం మొదలగు పుష్పాలు ఆ భూమిలో పూచేవి. తోట చుట్టు కంచె వేయించి ఆ మధ్య భాగంలో తులసితోట నిర్మించి పుష్పవాటికను వృద్ధిచేస్తున్నాడు.

నారాయణుడు ఉదయాన్నే సంధ్యా ద్యనుష్ఠానాలు చేసి, స్వాధ్యాయం చదివి, దేవతలకు హెూమం పేర్చి, తోమాలెలు కట్టి శ్రీరంగనాథస్వామికి సమర్పించి, మధ్యాహ్న సమయంలో సేవ చేసి, భోజనం చేసేవాడు. ఇట్లా కాలం గడుపుతున్న అతని భూమిలో చూడగానే వసంత ఋతువు వచ్చింది. వసంతం క్రమక్రమంగా గ్రీష్మంగా మారింది. కవి కొన్ని పద్యములతో ఈ ఋతువులను వర్ణించాడు.

ఆ సమయంలో శ్రీరంగధామంలో దేవదేవి అనే వారకాంత ఉండేది. ఈ చక్కనిచుక్కకు పురుషాకర్షణ శక్తి ఎక్కువ. ఆమె అక్క మధురవాణి నృత్య, గీత, వాద్య కళలలో ప్రసిద్ధి కెక్కింది. ఇద్దరు కూడా మేళం సమకూర్చుకొని, చోళవిధుడైన విచుళాధిపతిని సందర్శించాలనే కోరికతో, మధురకు బయలుదేరి, క్రమముగా ఆ మహానగరం చేరి వేశ్యవాటికలో విడిది చేశారు. మరునాడు వారు రాజాస్థానానికి పోయి. ప్రభువుకు సేవచేసి, నిర్దిష్ట ప్రదేశంలో కూర్చుండి వీణా వాద్యము చేశారు. రాజు దానికి ప్రసన్నుడై వారికి బహుమతు ఇచ్చాడు. మధురవాణి దేవదేవిని చూపుతూ, “మహాప్రభూ, ఈమె శ్రీరంగనాథ స్వామివారి మహాభక్తురాలు. ఈరోజు సాయంత్రం నాట్యం చేయడానికి ఆజ్ఞ ఇచ్చి, రావలసిందిగా మనవి” అని విన్నవించుకున్నది. రాజు అనుమతింపగా, వారు అనుకూలమైన మేళంతో ప్రదోషానంతరం ఆలయానికి పోయి వివిధ గతుల నృత్యాలు చేశారు. చోళరాజు సంతోషపడి అమూల్యాభరణాలు. 1,116 దీనారాలు బహూకరించాడు. ఈ ఘట్టంలో పద్యాలు అన్ని రమణీయాలు.

వారు రాజసన్నిధిలో సెలవు తీసికొని ప్రయాణం చేసి శ్రీరంగం చేరి ఎండవేళ విశాలవటవృక్షం నీడలో కొంత తడవు విశ్రమించి పొద్దు చల్లబడిన తరువాత మేళాన్ని పంపించి సమీపంలో కనిపించిన ఆలయంలో ప్రవేశించారు.

### 3.18.3 విప్రనారాయణ వర్ణనం

నడువీథిలో నిలిచి పేరు పట్టెలు శోభితమైన తిరుచూర్ణ రేఖ పెన్నూ తాట గీల్కొన్న కౌపీనంబు వితతము వేష్టుపులుసు కలిగి పద్మాసనస్థుడై కన్ను మూసి భగవదారాధన తత్పరతతో శ్రీమదష్టాక్షరీ మంత్ర చింతన పారాయణం చేస్తున్నాడు విప్రనారాయణుడు. అనుష్టానం ముగించుకుని బయలుదేరునప్పటికీ ఈ అక్కచెల్లెళ్ళు ఎదురుగా కొంత దూరంలో నిలిచి ఆయనకు సమస్కారం చేశారు. నారాయణుడు వారిని గమనించకుండ తలవంచుకుని వెళ్ళిపోయాడు.

### 3.18.4 దేవదేవి నిరసన భావం

క్షాత్రము కల దేవదేవికి కోపం వచ్చింది. ఆమె మధురవాణితో మొక్కిన ఎవ్వరేమని చూడడు.

ముఖం అటు పెట్టుకుని వెళ్ళిపోయాడు. ఈ దిక్కు చూడడు. ఒక దీవనమాట చెప్పడు. వీడెక్కడి వైష్ణవుండు! మనం ఎందుకు మొక్కితిమని అడుగడు. వెర్రిబుద్ధితో నిద్దుర పోయినవాని కాళ్ళకు అంటూ మధురవాణి పలికినది. "ఆయన నిన్ను చూసిన చూడకున్న ఏమవుతుంది? పెద్దలకు నమస్కరించడం మన విధి. అది శ్రేయస్కరం. దేవునికి నీవు మ్రొక్కినపుడు ఆయన పలుకుతాడా? అదేవిధంగా ఈ బ్రహ్మణుడు కూడ. బ్రహ్మచర్యం, జపం, అధ్యయనం, హరి దినోపవాసం, విష్ణుచింతన ఇతనికి ముఖ్యము. ఈయన మహా విరక్తుడు."

దేవదేవి చిరునవ్వుతో "జితేంద్రియులైన పరాశరుడు, కౌశికుడు మొదలగు ఋషులు స్త్రీలకు వశవర్తులైనారు. వారికన్న ఈతడు మొనగాడా? ఈతడేమి శుకుడా?హనుమంతుడా? వినాయకుడా?" ఇటువంటి వారే విటులుగా మారుతారు. "ఇతడు శ్రీరంగేశుడికి పూలచేరులు సమర్పించడం భోజనార్ధం. ఏదో కూలికి చేస్తున్నట్లు కనబడుతు"న్నాడు.

## 3.18.5 అక్క చెల్లెల పందెం

మధురవాణి బ్రాహ్మణుని మహిమ వర్ణించింది. దేవదేవి ఉత్తేజితయై "జితేంద్రియుడు. నిష్ఠాగరిష్ఠుడని తెగ పొగుడుతున్నా ఇతనిని, వ్రతభంగం చేసి విటునిగా ఇంటికి తీసుకుని వస్తాను. పందెం వేస్తావా?" అని పలికింది. "నీవు కాదు. ఈ పట్టణానికి ఏ వేశ్యాపుత్రి అయినా ఈ మహానుభావుని విటుని చేసి తెచ్చిన దానికి నేను నీళ్ళు. కట్టెలు మోస్తాను." "అక్కా! నీకు నేను నీరు, కట్టెలు మోసిన తప్పులేదు. నీవు నాకు పరిచారిక అవ్వడం మంచిది కాదు. వేరొక పందెం చెప్పు." "ఈ వైష్ణవోత్తముని నీవు విటునిగా చేసిన నేను ఈ వేశ్యావృత్తి మానుకొంటాను. నీవు ఓడిపోయవునుకో నీవు వేశ్యావృత్తి మానుకోవాలి." ఇరువురు ఒప్పందానికి వచ్చి ఒప్పుకున్నారు. సూర్యాస్తమయమైన తరువాత వారు పట్టణంలో వారి గృహానికి పోయారు. ఇక్కడ సూర్యాస్తమయ వర్ణన, వేశ్యావాటికా వర్ణన వారకాంతల వర్ణన చాలా సరసంగా ఉన్నవి.

## 3.18.6 దేవదేవి దాసరి వేషం

మరుసటిరోజు దేవదేవి తన ఆభరణాలను తొలగించి దాసరి వేషం వేసింది. నుదురుపై సన్నని నామం నడుమ మంజిడికావి విడుదురేఖ అలతివీనుల విచ్చుటాకుల దుద్దులు సిగవేసి ముడిచిన చిన్న తురుము చనుదోయి గట్టిగా చుట్టుపయ్యెద కొత్త తోమిన దంత కోరకాలు త్రికముపై ఎగగట్టుకుని తువ్వల నేలపై తాకుతున్నట్లు వేలు గచ్చ కంఠపార్శ్వంలో సగం కన్పించేటట్లు తులసి తామరపూసల వలుదసరులు వేసుకుని నిక్కపు దాసరిసానిలాగ విప్రనారాయణ నివసిస్తున్న వీథిలో వెళ్ళింది. మధ్యప్రదేశంలో పట్టెనామాలు పెట్టి ఉట్టిలో పెట్టిన గుమ్మడి కాయలాగ కూరుచుండి మాలికలు అల్లుతున్న నారాయణుని చూసి భూమికి నుదురు సాకిమ్రొక్కి ఆమె కైమోడ్పుతో నిలువగా చూసి నారాయణుడు నీవెవరని, పేరేమని, ఏ పనిమీద వచ్చినావని అడిగాడు. శూద్రకులానికి చెందినదానని. ఒక రెంటి దాసినికాను. ఒకని మగనాలిని కాను. అన్యవర్ణాల వారికి బ్రాహ్మణులు

గురువులు. మీవంటి హరిభక్తులకు, విజితేంద్రియుల పాదసేవ చేయడానికి వచ్చానని చెప్పింది. నాకెవ్వరును లేరని ఆమె చెప్పుకోవచ్చింది. తల్లి, తండ్రి, అన్నదమ్ములెవరు లేక ఆకాశం నుంచి ఊడిపడ్డావా? ఇన్నాళ్లు ఎక్కడ ఉన్నావు? ఈ విరక్తికి కారణమేమని అడిగాడు.

### 3.18.7 వేశ్యాపుత్రి కపటవైరాగ్యం

"స్వామీ, నా జన్మ నికృష్టమైనది. నేను పడ్డపాట్లు ఇనన్ని చెప్పలేను. కాంచీనగరంలో ఒకానొక వేశ్యాపుత్రిక. నా పేరు దేవదేవి అంటారు. చిన్నతనంలో నృత్య, వాద్య సంగీత విద్యలను అభ్యసించాను. నేను వేశ్యావృత్తిని చేస్తున్నా ధనికులు, ప్రభువులు మా వాకిళ్ళలో పడిగాపులు పడేవారు. ఆ రోజులలో మా ఇల్లు డబ్బులతో నిండి ఉండేది. అలాంటి గణనమాని భిక్షావృత్తిని ఎందుకు స్వీకరించావని అడుతారేమో"యని దేవదేవి వేశ్యవృత్తిలోని మాయలను, మర్మాలను, ఉపాయమార్గాలను, వేశ్యమాత స్వభావాలను విపులంగా వర్ణించి "ఒకరోజు వైష్ణవోత్తముడు ఏకాదశిరాత్రి శ్రీమద్భాగవత పురాణం చెప్పుతున్నాడు పింగళోపాఖ్యానం విన్నాను. అప్పటినుండి పింగళను గురుస్థానంలో ఉంచుకుని వృత్తిమాని విష్ణుసేవ చేస్తున్నాను. పుణ్యక్షేత్రాలు దర్శిస్తూ శూద్రాన్నం విసర్జించి మాధుకరవృత్తి చేస్తూ, బ్రాహ్మణాన్నం తింటూ, ఒక్కొక్కప్పుడు సజ్జనుల యింట స్వయంపాకం చేసుకుని కాలం గడిపాను. నాలుగక్షరాలు నేర్చుకున్నాను పడుపుకూడు పడక ఇట్లా ఈ దిక్కు వచ్చాను." "శ్రీ వైష్ణవులకు వేశ్యాసహవాసం తగదు. మమ్ము లోకులు ఆవలనే మంటారో, పడుపుకూటిమీద రోత పుట్టి గుండె రాయిచేసుకుని వచ్చాను. భోగేచ్ఛయ ఉన్న ఇంటనే ఉండేదానిని గదా! ఎవరైన మనసు దిటవు చేసుకొన్న సానియింటిలో కాపురముండవచ్చును అను సామెత మీరు వినలేదా?"

### 3.18.8 బ్రాహ్మణుని అంగీకారం

అప్పటికి బ్రాహ్మణుడు మెత్తపడి తనలో "ఈమె రూపం కలది. తలచుకున్న సంపాదింప కలదు. నిజంగా గాఢవిరక్తి పొంది ఈ భిక్షావృత్తి స్వీకరించింది. ఇలా సేవ చేసే భాగ్యం కలిగిస్తే తోట పనిలో ఈమె చేదోడువాదోడుగా ఉండగలదని అనుకున్నాడు. ఒకరికంటె ఇద్దరున్న శ్రీరంగస్వామి కైంకర్యము నిర్విచారంగా సాగుతుంది కదా" అని అనుకొని ఆమెతో "నీ శరీరం సుకుమారమైనది. తోటపని చేసేటప్పుడు నీకు శ్రమ కలుగదు గదా? నీకు మాధుకన్నం తెచ్చిపెట్టగలను. దానితో తృప్తి పడగలవా?". "జాత్యాభిమానం, దేహాభిమానం పోయినవి. మాధుకరాన్నం అలవాటే. మీ వంటి పెద్దల చెప్పు చేతలలో ఉండి పనులు చేయడం మంచిది. పూవులు కోసి చక్కని దండలు కట్టగలను. మడులకు నీరు పెట్టగలను. ఇంటిలో పనులన్నీ చేయగలను. మీరు నన్ను సరిదిద్దుకున్న అన్నీ నేర్వగలను. మీరు నా పాలిట శ్రీరంగనాథులు. ఆచార్య సేవ దేవతా సేవ. భూదేవ సేవకన్న మిన్న. ఇల్లు తీర్చిదిద్దుతాను. స్నానం చేయిస్తాను. మీ బట్టలు పెడతాను. సేవలన్నీ చేస్తాను."

### 3.18.9 దేవదేవి ఆకర్షణం

బ్రహ్మచారి విశ్వసించి, సంతోషించి ఆమె సేవ అంగీకరించాడు. దేవదేవి చెప్పినట్లే అన్నీ

పనులు చేసి ఆతనికి విశ్వాసం కలిగించింది. ఆమె చాటుగా చేసే కొన్ని పనులు బ్రాహ్మణునికి తెలియవు. అతడామెను మెచ్చుకొని "పనికోసం నీవు ఎక్కడికి పోకూడదు. పెరుమాళ్ళ కోవెల ప్రసాదం నాకు వస్తుంది. దానిని నీకు పెడతాను"నని ప్రసాదమామె ఇచ్చి మాధుకరం తాను పొట్ట పోషిస్తున్నాడు. ఆమె సదా అతని సమీపం మెలగుతూ ఆతని మనసు స్వాధీనం చేసికొనుటకై వేషం మార్చుతూ సరసోక్తులాడుతూ సంగీతం పాడుతూ క్రమక్రమంగా బ్రహ్మచారి హృదయ క్షేత్రంలో మోహబీజం నాటింది. కాలక్రమంలో హావభావాలతో శృంగార చేస్థాదులతో ఆతని మనస్సు ఆక్రమించుకున్నది.

"ఆ విప్రోత్తం వజ్రపంజరనిభంబై నిశ్చలంబైన సద్భావం బంగన సాహచర్య గుణసంపర్కంబునన్ లోహమై, గ్రావంబై, దృఢదారువై. తరుణవృక్షంబై. ఫలప్రాయమై. పూవై, తన్మకరందమై కరగె బోబో నీళ్ళకుంబల్చనై!" ఆతడు మదనావస్థ పాలయినట్టు గ్రహించిన పిదప "బోడి దాసరి తన వలలో చిక్కుకున్నా"డని ఆమె లోలోన సంతోషించుకున్నాడు.

## 3.18.10 వర్ష ఋతువు వర్ణన

ఇంతలో వర్షర్తువు వచ్చింది. కవి వర్షాకాలంలో పది పద్యాలు ప్రౌఢిమతో వర్ణించాడు. ఒక రాత్రి అఖండ వర్షం కురిసింది. నారాయణుడు కుటీరం లోపల చిన్ని అరుగుపై పడుకుంది, మీద చినుకులుపడగా లేచి, తలుపు తెరచి బయట తిన్నెపై పడుకున్న దేవదేవిని లోనికి పిలిచి తన మనసులోని మాట ఆమెకు తెలుపదలచాడు. కాని ఏమనునో అని సంశయించాడు "వాకిట చలిలో పడుకున్నవేమి లోపల వెచ్చగా ఉన్నది. రమ్మనాడు" అని ఆమె ఆహ్వానించాడు. "ఇంతకాలం ఈయన నన్ను దగ్గరకు రమ్మనిగాని, స్పృశించిగాని చెప్పడు. ఈనాడు లోనికి రమ్మని చెప్పుతున్నాడు. నన్ను పరీక్షించుటకేమో' అని ఆమె మనసులో అనుకుంటుండంగా బ్రాహ్మణుడు తన వాంఛను వ్యక్తీకరించాడు. ఆమె అతనికి వెర్రి ఎత్తింపనెంచి "స్వామీ, నేను మీ పాదాలను ఆశ్రయించినపుడే నా మాన ప్రాణాలు మీకు అధీనమైనవి. మీరు బ్రహ్మచారులు, అందులో వైష్ణవులు. ఆంధ్రభవులు నన్ను స్పృశించడం దోషం కాదా?" అన్నది. అతడు ఏవేవో నిదర్శనాలు చూపెట్టాడు.

## 3.18.11 విపుని పతనం

ఆమె "నన్ను తాకిన మీకు నష్టంలేదు. మీరు నన్ను తాకిన మీ బ్రహ్మ చర్యానికి ఆయాతపతన దోషం సంభవిస్తుంది. నేను వైష్ణవచారాలను మలినం చేయలేను" అన్నది. "అపచారం కాదు. ఉపచారమే అవుతుంది. భగవత్సేవకంటే భాగపత సేవ, భామల కైంకర్యాన్ని చేసిన శ్రీరంగేశ్వరునికి సేవ చేసినట్టు అవుతుంది" ఆమె మందహాసంతో అంగీకారం చూపుతుంది.

ప్రథమచారం యోగ్యుడెట్ల భ్రష్టుడగునో దానిని కవి సవివరంగా, సతసంగా ఈ పద్యాలను వర్ణించాడు. ఇట్లు కొన్నిదినాలు గడవగానే వచ్చిన పని సఫలమైంది. ఇక ఇక్కడ నుండినేల? ఇతడు వైష్ఠిక ప్రవర్తన మానీ నిరంతరం పరిచర్యలకు దిగినాడు. ఇక ఇతనిని మా ఇంటికి

తీసుకునిపోవచ్చునని దేవదేవి ఒకనాడు అనుకున్నది. బహిరంగంగా బ్రాహ్మణునితో "స్వామీ, నేను మీ తిరువడి ఘళ ఆశ్రయించి ఉన్నానని తెలిసి నా తల్లి కంచినుండి ఇక్కడికి నన్ను చూడ వచ్చినదట. మా అక్కగారింట ఉన్నదట. పోయి ఆమెను చూసి రేపు ఇక్కడికి మరల వస్తాను".

### 3.18.12 వేశ్యవాటికావృత్తం

ఆ మాటలు అతనిగుండె ఝల్లుమన్నది. కాళ్లు చల్లబడ్డాయి. ఒడలు చల్లపడ్డాయి. నారాయణుడు జాలిగా ఆమెతో 'నేడు పోయి రేపు వస్తాను అన్నావు. నాలుగు జాములు గడచుటెట్లు? నిన్ను విడిచి ఉండగలను, నీ వెంటనే మీ యింటికి వస్తాను' అని చెప్పగా ఆమె సమ్మతించింది. అంతలో బ్రహ్మచారి తోట పెండెం కట్టి ఆమె వెంట పోయాడు. వేశ్యవాటికా వివరాలు జుగుప్సాకరాలు బహుశః దాని యెడ ప్రియభావం కలిగించుకోవడానికి కాబోలు కవి అక్కడ వృత్తం విశదంగా వర్ణించాడు. అక్కడి వృత్తంలో గమనించి నారాయణుడు దేవదేవి ఇంటిలో వెళ్ళింది. వేశ్యకు బలం పడకటిల్లు. ఆ కాలపు ఉన్నత వారకాంత శయనాగారం వర్ణించబడ్డాయి. వారు భోగాలలో తేలియాడుతుండగా కొంతకాలం శరదృతువు వచ్చింది. దేవదేవి వైష్ణవుని జయించి విటుని చేసి తీసుకువచ్చిన వార్త విని ఆమె సోదరి మధురవాణి వేశ్యావృత్తి విడిచింది. పందెం వల్ల ఈమె బాగుపడడం ప్రశంసదగింది.

### 3.18.13 పండుగ తగవు

శరదృతువులో పండుగ తగవులు. తమతమ ప్రియురాంధ్రకు విటులు తగవులు పంపే పండుగ వచ్చింది. అందరికి కానుకలు అందాయి. దేవదేవికి మాత్రం ఎలాంటి 'పండుగ తగవు' రాలేదు. వేశ్యమాత కుమార్తెను మందలించింది. "మనము తామరపాకులా, కుమ్మరిపురుగులా ఉండవచ్చు. వలపుకు లోనుకారాదు. నీ విటుని చేత గుడ్డగవ్వ లేదు. నీ విటుడు బికారి అని తెలసిన మనకు తలవంపులగుంది. వీనిని వేగమే గెంటివేయండి" అని బోధింపగా కూతురు నీయిష్ట మని అన్నది. "చూడు నా ప్రతాపమని వేశ్యమాత వైష్ణవుని దగ్గరికి పోయింది. ఇక్కడ వేశ్యమాత వర్ణన నవ్వుపుట్టిస్తుంది. ఆమె నారాయణుని వివిధవిధాలుగా తిట్టిపోసింది. ఆమెతో తగవు పెట్టుకోకూడదని నిర్ణయించుకుని బ్రాహ్మణుడు తన తోటకు వదిలిపోయి వృక్షాన్ని ఆనుకుని గడచిన జీవితాన్ని పర్యాలోచించాడు. కర్మక్షయానికి శ్రీరంగనాథుడే తన జీవితం అని మలిపినాడని బ్రాహ్మణుడు భావించి, పశ్చాత్తప్తుడై, ఆపదనుండి తన్నుద్ధరింపుమని గాఢభక్తితో స్వామిని ప్రార్థించాడు.

### 3.18.14 బంగరు పాత్రతో రంగని రాక

భక్తుని పరితాపం తొలగించ భగవానునికి కరుణ కలిగింది. ఆయన వామనునిలాగ వటురూపం ధరించి ఆలయంలోని మణిఖచితమైన సువర్ణ పాత్రను తీసుకుని దేవదేవి ఇంటికిపోయాడు. వేశ్యమాత ఆతనిని చూసి వివిధ ప్రశ్నము అడిగింది. తాను విప్రనారాయణుని శిష్యుడనని, పేరు రంగడని, స్వామి ఈ కనక పాత్రను ఇమ్మని పంపినాడని చెప్పి ఆతడు గిన్నెను ఆమెకు ఇచ్చాడు. వానిని ఆమె

లోనికి తీసుకుపోయి రత్నకంబళాసనం మీద సుఖాసీముని చేసి గంధాక్షతలు, కప్పురం విడెము. పసిడి చెరగుల దుప్పటి వాని ఎదుటపెట్టింది. “నేను నిత్యబ్రహ్మచారిని. మాకివి ఎందుకు?, మీకు అక్కరలేకున్న మీ అయ్యగారికి ఇవ్వండి. మా అయ్యవారు బ్రహ్మచారులు. వారికి ఈ పదార్థాలనిచ్చి అపచారం.” “మీ అయ్యగారు తొందరపడి కోపంతో చెప్పకుండ ఇక్కడనుండి వెళ్ళిపోయాడు. అలకలు చాలు తనను రమ్మని చెప్పవయ్యా!” “నేను రమ్మని చెప్పిన ఆయన వస్తాడా? మీరే మీ అల్లుడిని వార్త పంపండి” అని అతడు కనబడకుండ పోయాడు.

### 3.18.15 స్వర్ణకారుని రాక

తల్లి కూతుళ్లు పసిడి గిన్నెను చూసి విశ్వసించక స్వర్ణకారుని పిలువడానికి పంపి దానిని చూపినారు. అతడు దానిపై శంఖచక్రాంకనాలు కనుగొని, దేవస్వనం అని తెలిసి తెలియనట్లు నటించి “ఇది పదునారువన్నె పసిడి, మేలైన గిన్నె, ధనం కూడబెట్టి మీరు చేయించుకొన్నాం? ఎవరైన ఇచ్చినారా?” అన్నాడు. “మా దేవదేవి సోదరితో చోళ సన్నిధిలో గీతం వినిపించునపుడు ఓడబేహారి ప్రభువుకు ఈ గిన్నె కానుకగా ఇచ్చినాడు. ఉచితజ్ఞుడైన ఆ ప్రభువు పసిడి గిన్నె మా బిడ్డకిచ్చినాడు” అని ఆమె పలికింది. వేశ్యమాత మాటలు నమ్మినట్లు నటించి, తాంబూలం గైకొని స్వర్ణకారుడు వెడలిపోయింది. ఆవల ముసలిది యోచించి, వైష్ణవుని దగ్గరికి ఇంకను బంగరు వస్తువులుండవచ్చును, వానిని తాము హరింపవచ్చు, తనని తలచి, నారాయణుని మరల రప్పించడానికి నిశ్చయించి, కావేరి అనే దానిని ఆతని దగ్గరికి పంపింది.

### 3.18.16 విటుని పునరాగమనం

కావేరి చమత్కార సంభాషణలతో బ్రాహ్మణుని సంశయాలు తొలగించి, దేవదేవి యింటికాతని తీసుకుని పోయింది. దేవదేవి అతని మనస్తాపం పోగొట్టి ఊరడించింది. వేశ్యమాత అతనిని శాంతపరిచింది. అభ్యంజనాదికమై, వస్త్రమాల్యాదులు ధరించి, బ్రాహ్మణుడు దేవదేవితో సుఖంగా కాలం గడిపాడు. మరునాడు దేవాలయంలో మధ్యాహ్న నైవేద్య సమయంలో పసిడి గిన్నె కనబడడం లేదు. అర్చకులు దేవాలయాధికారి జియ్యరుకు విన్నవించారు. అతడు కొంత విచారణ చేసి తలవరి మంటపంలో ఉండు దండనాయకుని దగ్గరపోయారు. అతడు లేచి నమస్కరించి, తీర్థప్రసాదాలు అందుకొని, అభియోగం విని, భటులను పంపి, ఊరులోని స్వర్ణకారులను, పంచాణమువారిని రావించి ప్రశ్నించి, కాంచన పాత్రికను జూచిన స్వర్ణకారుని వలన రహస్యం తెలిసికొని, వేశ్యా గృహం భటులను పంపాడు.

వారు ఇల్లు గాలించి గిన్నె కనుగొని దేవదేవిని. విప్రనారాయణుని జియ్యరు సముఖంగా తీసుకొని పోయారు.

### 3.18.17 విప్రనారాయణుని విచారణ

విచారణలో నారాయణుడు ‘నిర్దోషి’నని చెప్పిన సభవారు వినలేదు. అందులో కొందరతనిని

గెలిచేసి, దొంగ అని నిర్ణయించారు. దీనికి శిక్ష ఏమని జియ్యరడుగగా విజ్ఞానేశ్వరీయ ధర్మ నిర్ణయ ప్రకారం జరిమానా, శిరోముండనం, పురనిష్కాసం అన్నవి శిక్షయని వారు చెప్పారు. విప్రుని చంపుటకు వీలులేదు. ధనము, శిరసుపై కేశములు ఇదివరకే లేవు. ఇక ఊరి నుంచి వెలివెద్దామని కుత్రపన్నారు. నిర్దోషి యగుటచే నారాయణుడు మిగులు దుఃఖించి, అవమానంకన్న మరణమే మేలని నిశ్చయించుకొని, ఇష్టదైవతయైన రంగనాథుని ధ్యానించాడు. అందర కాశ్చర్యమగునట్లు శ్రీరంగనాథుడు సభలో ఆవిర్భవించాయి. నారాయణుడు సాష్టాంగదండ ప్రణామ మాచరించి స్వామిని స్తుతించాడు. భగవానుడు జియ్యరుతో “లీలా వినోదార్థం నేనే వీరిరువురిని జతగూర్చినారు. ఇతడు 26 వనమాలికాంశ సంభూతుడు. ఈమె అప్సరాంగన, గిన్నె ఇచ్చినవాడను నేనె ఇచ్చినది మరల పుచ్చుకోరాదు” అని నారాయణుని శరీరంలో లీనమయ్యెను.

### 3.18.18 స్వామి వరం

అందరు ఆశ్చర్యచకితులైనారు. అక్కడ వారు విప్రనారాయణునికి బ్రహ్మరథం పెట్టి, అతని నూరేగించి ఆలయంలో రంగనాథస్వామి సన్నిధికి తీసుకుని పోయారు. నారాయణుడు భగవానుని సన్నుతింపగా స్వామి ప్రసన్నుడై “నీకు ఆ సామీప్యపదవి నిచ్చినాను. లోకంలో నీకు తొండరడిప్పొడి ఆళ్వారు అని ప్రసిద్ధి కలుగును” అని వరమిచ్చాడు. జియ్యరు దేవదేవికి ఆ పసిడి గిన్నెను, తగిన వస్త్రాభరణాదులనిచ్చి పంపాడు. ఆమె ఆవల ఆ కనక పాత్రను, రెట్టింపు బంగరు కానుకలను స్వామివారికి సమర్పించడానికి పంపినది. ఆమె విరక్తురాలై భక్తితో రంగనాథస్వామి ఆరాధించి జీవితం గడిపాడు. విప్రనారాయణుడు సమస్తం త్యజించి, కేవలం రంగనాథ సేవలో జీవితం గడిపి ధన్యుడయ్యాడు. విప్రనారాయణుడు 45 పద్యాలలో ప్రాచీన తమిళ భాషలో ‘తిరుమాలై’ అనే స్తోత్రం రచించాడు. అందులో 23-40 పద్యాలలో తన చరిత్ర సూక్ష్మంగా సూచించాడు. ఈ స్తుతియేగాక ‘తిరుప్పళ్లియెళుచ్చి’ అనే రచనకూడ చేశాడు. అందులో పదిగీతికలు కలవు. శ్రీవైష్ణవ క్షేత్రంలో గర్భాలయ ద్వారాలు తెరవక పూర్వం ఈ సుప్రభాత గీతికలు పాడుతారు.

ఈతడు భక్తుడే గాక కవి కూడా. లోకంలో కవికి వేశ్యాసంగమం సంభవించుతున్న నానుడి కలదు. అది ఈతనిపట్ల సంపూర్ణంగా వర్తించింది.

## 3.19 వైజయంతీవిలాసం - కావ్య విశ్లేషణ

వైజయంతీ విలాసము నాలుగాశ్వాసాల కావ్యం. శ్రీరంగక్షేత్ర మహిమను వర్ణించటంతో మొదటి ఆశ్వాసం ప్రారంభం అవుతుంది. శ్రీరంగంలో కావేరి నదిని ఆనుకొని మండగుడి అనే బ్రాహ్మణ అగ్రహారం వున్నది. అక్కడ నారాయణుడు అనే వైష్ణవ బ్రాహ్మణుడున్నాడు. ఆయన భార్య లక్ష్మి ఆమె పతిసేవారనురక్తి కలిగిన సాధ్వీమణి. వారిది అనుకూల దాంపత్యం. సంతానం లేదన్నది ఒకటే వారికి కొరత.

ఒక రోజు ఒక యతి భిక్షకై నారాయణుని ఇంటికి వచ్చాడు. భిక్ష తీసుకొచ్చిన లక్ష్మీదేవిని

చూచి "నేను సంతాన హీనులయందు భిక్ష తీసుకొనని" అని తిరస్కరించాడు. ఆమె అతనిని భిక్ష స్వీకరించమని, విష్ణువుకు నైవేద్యం పెట్టిన భోజ్య పదార్థాన్ని భిక్షగా స్వీకరించమని బ్రతిమిలాడింది. దానికతడు సమ్మతించి భిక్ష స్వీకరించి వెళ్ళాడు. యతి తిరస్కారం లక్ష్మీదేవిని అశాంతికి లోను చేసింది. సంపదలెన్ని వున్నా గొడ్రాలైన స్త్రీకి జీవితం ఈ ధరణిలో నిష్ఫలమే అవుతుందని ఆవేదన పడింది. పుత్రుడు కలిగితేనే కదా సద్గతులు పొందగలమని చింతించింది. దేవుడికి ఏమి అన్యాయం చేసుకున్నామో ఇట్లా సంతానహీనుల మయ్యామని దుఃఖపడింది. కారణం లేకుండా ఆపదలు రావు అంటూ నారాయణుడు భార్యను ఊరడించాడు.

ఇట్లా ఉండగా ఒకరోజు లక్ష్మీదేవికి కలలో విష్ణుదేవుడు కనిపించి నలుపు, తెలుపు రంగుల పూల మాలను ఆమెకిచ్చాడు. ఆ వైజయంతీ అంశంతో గర్భం ధరించింది. నవమాసాలకు ఒక కొడుకును కన్నది. అతనికి విప్రనారాయణుడు అని పేరు పెట్టి పెంచుకోసాగారు. అతడు పెరిగి పెద్దవాడై వేదవేదాంగాది శాస్త్ర విద్యలన్నీ నేర్చుకున్నాడు. భాగవతోత్తముడైనాడు. విష్ణు భక్తులను మీ పాదరేణువునంటూ సేవించేవాడు. అతడు ప్రతి దినము పూలమాలలు కట్టి విష్ణువుకు సమర్పించేవాడు. కొన్నాళ్ళ తర్వాత భగవంతుడికి అర్పించాల్సిన పూలకోసం కొంత సాగుభూమిని కొని చక్కగా దున్ని పూల మొక్కలు నాటి కావేరి నదీ జలం పోసి నుంచి పూదోటను పెంచసాగాడు. ఆతోటలోని పూలతో మాలను కట్టి ప్రతి నిత్యం విష్ణువుకు సమర్పించే వాడు. ఇట్లా కొంత కాలం జరిగింది. కాల చక్రంలో వసంత ఋతువు, గ్రీష్మఋతువు వచ్చి వెళ్ళాయి.

శ్రీరంగంలోనే దేవదేవి, మధురవాణి అనే ఇద్దరు అక్కా చెల్లెళ్ళున్నారు. వాళ్ళు వారాంగనలు. చోళాధిపతి కొలువులో తమ నృత్య, గీత, వాద్య ప్రతిభను ప్రదర్శించుటకై మధురానగరికి వెళ్ళారు. అక్కడ వేశ్యలుండు ప్రదేశంలో విడిది చేసుకొని మరుసటి రోజు చోళరాజాధిపతి ఆస్థానంలో మధురవాణి తన వీణా వాదనముతో వీనుల విందుకావించింది. రాజుచే బహుమతులను పొందింది. అనంతరం మధురవాణి తన సోదరి దేవదేవిని చూపి రాజా! ఈమె బాలిక రంగశాయిగుడికి పాత్ర అయినది. మీరే మాపాలిటి శ్రీరంగనాధులు సాయంత్రం పూట ఆమె నృత్య ప్రదర్శనకు అనుమతివ్వగలరని వేడుకున్నది. ఆ సాయంత్రం దేవదేవి నృత్య ప్రదర్శనతో సభాసదులు చిత్తరువులయ్యారు. స్వయంగా చోళరాజే మైమరిచి 'బాపురే' అంటూ ఆమెపై బహుమతులు కుమ్మరించాడు. అనంతరం భూరి సన్మానం చేసి వెయ్యి నూటపదహార్లుతో సత్కరించగా సంతసించి వారిద్దరు తిరిగి ప్రయాణమైనారు. ఇంతటితో మొదటి ఆశ్వాసం కథ ఒక ఘట్టాన్ని చేరుకొంటుంది. ప్రధాన పాత్రలన్నీ ఈ ఆశ్వాసంలోనే పరిచయం చేయబడినాయి.

రెండవ ఆశ్వాసం విప్రనారాయణుని తోట వర్ణనతో మొదలవుతుంది. మధురానగరం నుండి శ్రీరంగ పట్టణానికి తిరిగి వస్తున్న మధురవాణి, దేవదేవి మార్గమధ్యంలో ఆ తోటను చూసి ఆగారు. అక్కడ అప్పుడు పూజముగించుకొని వెళుతున్న విప్రనారాయణునికి ఎదురెళ్ళి దూరం నుండే మ్రొక్కారు.

అతడు ఎడముఖం పెట్టి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. తమ నమస్కారంతో ప్రతి స్పందించని విప్రనారాయణుడి వైఖరికి నిరసిస్తూ మ్రొక్కితే దీవెనెలియ్యని ఇతనేమి వైష్ణవుడు అని దేవదేవి ధిక్కరించి మాట్లాడింది. దానికి మధురవాణి చూస్తే ఏమి? చూడక పోతే ఏమి? ఈతడు బ్రాహ్మణుడు, ధాత్రిలో బ్రాహ్మణుడే దేవుడు. దేవుని మనము చూసి మొక్కుతాం కాని అతడు మనకు పలుకడు. అట్లే ఇతను కూడా అని చెల్లెలిని మందలిస్తూ చెప్పింది. అతని బ్రహ్మ చర్యవ్రత దీక్షను, స్త్రీలను అతడెంత దూరంగా వుంచుతాడో చెప్పింది. స్త్రీల దోహదక్రియల వల్లగాని పెరగని అశోకం, పొగడ మొదలైన చెట్లను అతను స్త్రీలరాకను పరిహరించటం కోసమే తన తోటలో పెంచటం లేదని గొప్ప చేసి చెప్పింది. మధురవాణి మాటలకు ప్రతి స్పందిస్తూ దేవదేవి అక్కా! గొప్ప జితేంద్రులైన పరాశరుడు విశ్వామిత్రుడు మొదలగువారు స్త్రీలవశమైనవారే, ఇతడేమన్న శుకుడు, భీష్ముడు, హనుమంతుడు కాడు కదా. స్త్రీలు తారసపడేంత వరకే వీరి భింకము. ఇంత పొగడుచున్నావు ఇతనికి వ్రతభంగం కావించి ఇంటికి తీసుకొని వస్తానని పంతం పట్టి మాట్లాడింది. దాని మీద ఇద్దరు సందెం వేసుకున్నారు. విప్రనారాయణుడిని విటుడిగా మార్చగలిగితే తాను ఆమె ఇంటికి కట్టెలు, నీళ్ళు మోస్తానని మధురవాణి అన్నది. ఈ ప్రయత్నంలో తాను ఓడిపోతే వేశ్యావృత్తినే మానుకొంటానని దేవదేవి అన్నది.

మరునాడు దేవదేవి దాసరి వేషంలో విప్రనారాయణుడి దగ్గరకు వెళ్ళింది. మాలలల్లుతున్న విప్రుని చేరి నుదురపుడమి సోక మ్రొక్కింది. నీవెవరు? నీపేరేమి? ఏపని మీద వచ్చావు అని విప్రనారాయణుడు ఆమెను అడిగాడు. తనకెవ్వరులేరని బ్రాహ్మణులైన విప్రనారాయణునికి పాదసేవ చేయుటకై వచ్చితినని ఆమె చెప్పింది. విప్రనారాయణుడు ఆమె కుటుంబ వివరాలను అడిగాడు. అప్పుడామె తాను వేశ్యపుత్రికను అని చెప్పి ఈ వృత్తిలో నున్నపుడు కనక వర్షం తన మందిరంలో కురిసేది కానీ ఇప్పుడు తనకు ఆ వృత్తి మీద ఏహ్యాభావం కలిగిందని విష్ణుసేవకే తనను తాను అంకితం చేసుకొన్నానని చెప్పింది. తీర్థయాత్రలు చేస్తూ ఇలా వచ్చానని చెప్పింది.

విప్రనారాయణుడు ఆమెకు ఆశ్రయమియ్యడానికి సందేహించాడు. మనసును అదుపు చేసుకోగలిగితే సాని ఇంట్లోనే కాపురముండ వచ్చునని ఆమె సవాలు చేసింది. దానితో అతను ఆమెను తోటపనిలో తనకు తోడ్పడగలదని భావించి ఆమె అక్కడ వుండటానికి అంగీకరించాడు. నీ శరీరం సుకుమారమైనది శ్రమ చేయగలవా నేను తెచ్చే మాధుకరాన్నముతో తృప్తిపడగలవా అని ప్రశ్నించాడు. మీవంటి పెద్దల చెప్పు చేతలలో వుండి పనిచేయుట మంచిదని ఆమె తన అంగీకారాన్ని తెలిపింది. పూవులు కోసి దండలు కట్టగలను, మడులకు నీరు పెట్టగలను. మీరు సరిదిద్దినా అన్నీ నేర్చుకోగలను. మీరు నాపాలి రంగశాయి. మీ వస్త్రములు ఉతికి సేవలన్నీ చేస్తానని దేవదేవి వాగ్దానం చేసింది. దానితో విప్రుడు ఆమె దాస్యానికి అంగీకరించాడు.

దేవదేవి విప్రనారాయణుడు చెప్పినట్లు అన్ని పనులు చేయుచు అతనికి విశ్వాసం కలిగించింది.

అతడామెను మెచ్చుకొని దగ్గర తీసుకుని నీవెక్కడకు పోవద్దు. పెరుమాళ్ళ కోవెల ప్రసాదం నాకు వస్తున్నది. దానిని నీకు పెడతానని ప్రసాదం అమెకిస్తూ మాధుకరంతో తాను పొట్టపోసుకోసాగాడు. కాలక్రమమున దేవదేని తన హావభావాలతో శృంగార చేష్టలతో అతని మనసును ఆక్రమించుకున్నది. ఈ లోక సుఖాలను వదిలి మోహరహితుడైన ఆ బ్రహ్మచారి వైష్ణవునికి ఆ దేవదేవితో దాస్యంతో స్నేహమై, అతి పరిచయమై, మోహమై బుద్ధి చాంచల్యము కలిగేంత వరకు పోయింది. వర్షాకాలం వర్ణనలో ద్వితీయాశ్వాసం ముగుస్తుంది.

తృతీయాశ్వాసం కథ ఒక వర్షాకాలపు రాత్రితో ప్రారంభమైనది. వర్షానికి, చలికి బాధపడుతూ దేవదేవి కుటీరం బయట అరుగుమీద వుండటం చూసి విప్రనారాయణుడు ఆమెను లోనికి రమ్మని ఆహ్వానించాడు. విప్రనారాయణుని ఆశ్రమానికి వచ్చి చాలా రోజులైనా ఏనాడు లోపలికి రమ్మనని అతడు తనను పరీక్షించడానికే రమ్మంటున్నాడని ఆమె అతనినే ప్రశ్నించింది. అందుకు విప్రనారాయణుడు ఆమెను పరీక్షించే అవసరం లేదని తన మనస్సే మన్మథసేవ కోరుతున్నదని చెప్పాడు. అతడు తనకు చిక్కాడని లోలోపల సంతోషించిన దేవదేవి అతనిని ఆశ్రయించిననాడే తన దేహం, జీవం, ధనం అన్నీ అతని ఆధీనమయినదని చెప్పింది. కానీ విప్రనారాయణునివంటి భక్తులు స్త్రీవ్యామోహంలో పడటం ఎంతవరకు తగినదని ప్రశ్నించింది. అయితే దాసీలతో కలసిన వ్యాసుణ్ణి, గురుపత్నిని కామించిన చంద్రుణ్ణి, వేశ్యతో సంబంధం ఏర్పరచుకున్న కౌశికుణ్ణి, శూద్రకన్యను కోరిన పరాశరుణ్ణి ఎవ్వరు వెలిపెట్టలేదని కనుక దేవదేవి సంగమం వల్ల తనకి ఎటువంటి హాని రాదని చెప్పి తన వాంఛను తీర్చమని విప్రనారాయణుడు ఆమెను వేడుకొన్నాడు. తాను వైష్ణవాపచారం చేయ్యలేనని దేవదేవి అభ్యంతరం పెడితే దానిని అతడు త్రోసిపుచ్చాడు. భాగవత సేవకూడా భగవంతుని సేవే అవుతుందని ఆమెను ఒప్పించాడు, తన కోర్కె తీర్చుకున్నాడు.

ఇట్లా ఉండగా ఒకరోజు దేవదేవి తాను వచ్చిన పని పూర్తియైంది కనుక తల్లి తనను వెదుక్కుంటూ ముప్పయి ఆమడ దూరం నుంచి వచ్చి తన అక్క ఇంట్లో వున్నదని, తానామెను చూచి మర్నాడు వస్తానని అనుమతి అడిగింది. దానికి విప్రనారాయణుడు తానామెను ఎడబాసి వుండలేనని ఆమెతో వస్తానని చెప్పాడు. మిమ్మల్ని రమ్మనడానికి భయపడుతున్నాను కాని మీరు వస్తే అంతకంటే నాకు వేరొక భాగ్యం వున్నదా అని దేవదేవి అతను తనతో రావటానికి అంగీకరించింది. సాటి వైష్ణవులు ఏమనుకుంటారోనన్న జంకు లేకుండా, బంధువులు తనను చేరనీరన్న విచారం లేకుండా, రాజులు తనని గౌరవించరన్న దిగులు కూడా లేకుండా బ్రాహ్మణ్యాన్ని మంట గలిపి విప్రనారాయణుడు వేశ్యవెంట వెళ్ళి ఆమెతో కలిసి వున్నాడు. అంతలో శరదృతువు వచ్చింది.

లక్ష్మీదేవి పండుగ వచ్చింది. ఆ పండుగకు వేశ్యలకు విటులు కానుకలు సమర్పించటం రివాజు. ధనమేమి లేని విప్రనారాయణుడుతోటి సంబంధం ఏమిటని దేవదేవి తల్లి ఆమెను హెచ్చరించింది. అక్కతో వేసిన పందెం ప్రకారం తాను అతనితో సంబంధం పెట్టుకున్నానని,

ఇప్పుడు అతనితో తనకు పనిలేదని దేవదేవి చెప్పింది. అతనిని ఇల్లు వదిలి వెళ్ళేట్లు చేస్తానని వేశ్యమాత కూతురికి చెప్పి అందరూ పండుగ తగవులిస్తుంటే దాని గురించే ఆలోచించని విప్రనారాయణుని తూలనాడింది. నగలు, చీరలు ఇవ్వగలిగితే అక్కడ ఉండమన్నది లేక పోతే వెళ్ళిపొమ్మన్నది. ఆమె మాటలకు సిగ్గుపడి విప్రనారాయణుడు తన తోటకు తిరిగి వచ్చాడు. తల్లి తనను అవమానపరచటం తెలిసి దేవదేవి తన కోసం చెలికత్తెనే పంపిస్తుందో స్వయంగా తానే వస్తుందో అని ఎదురు చూడసాగాడు ఆమెను వదిలి వుండలేని బాధతో ఆమె సౌందర్యాన్ని, విజ్ఞానాన్ని పదేపదే తలుచుకున్నాడు. ఆమెకు తనకు మధ్య ఎడబాటును కలిగించిన ధనలేమిని గురించి బాధపడ్డాడు. వేశ్యమాతను నిందించాడు. ఆ ఎడబాటును సహించలేక ఆ దేవదేవితో తనకు ఐక్యం కల్పించమని రంగనాధుని వేడుకున్నాడు. భక్తుని పరితాపము తొలిగింపదలిచి రంగనాధుడు బ్రాహ్మణ బాల వటుడి రూపం ధరించి ఆలయంలోని మణిఖచితమైన సువర్ణపాత్ర తీసుకొని దేవదేవి ఇంటికి వెళ్ళాడు. దీనితో మూడవ ఆశ్వాసంలోని కథ ముగిసింది.

నాలుగవ ఆశ్వాసం వటుడు దేవదేవి ఇంటికి వెళ్ళడంతో మొదలవుతుంది. తాను విప్రనారాయణుని ప్రియశిష్యుడనని, తన పేరు రంగడని వాళ్ళకు కానుకగా ఇమ్మని అమూల్య వస్తువు తనకిచ్చి పంపాడని చెప్పి ఆవటువు తాను తెచ్చిన బంగారు గిన్నెను వేశ్యమాతకిచ్చాడు. ఆగిన్నె చూచి వేశ్యమాత సంతోషించి ఆవటువుకు తాంబూలం ఇచ్చి గౌరవించదలచింది. వటువులు తాంబూలం స్వీరించరాదని అతను దానిని నిరాకరించాడు. మీకు అక్కర లేకపోతే మీ అయ్యగారికిమ్మని ఆమె చెప్పింది. దానికతడు ఆయన కూడా బ్రహ్మచారే కనుక ఆయనకు కూడా ఇవ్వటానికి వీలులేదని చెప్పాడు. అందుకు వేశ్యమాత ఆయనేమి బ్రహ్మచారి! మా ఇంట్లో ఉండి అతను తాంబూలం వేసుకోలేదా అన్నది. దానికా వటుడు అయితే ఆ తాంబూలం అయ్యగారికి మీ ఇంట్లోనే ఇవ్వండి అదే నాకు ఆనందకారణం అని చెప్తాడు. అతడు తన కూతురి మీద అలిగివెళ్ళాడని అలుకమాని రమ్మని చెప్పమని ఆమె అన్నది. అందుకా బ్రహ్మచారి, విప్రనారాయణుడు తాను పిలిస్తే రాడని తగినవారిని పంపి పిలుపించుకోమని చెప్పి వెళ్ళాడు. వేశ్య మాత, దేవదేవి బాల వటువు తెచ్చిఇచ్చిన ఆ గిన్నె బంగారపుదవునో కాదో తెలుసుకొనదలచి స్వర్ణకారుడికి చూపించారు. అది గుడి సొమ్మని తెలిసికూడా అతను తెలియనట్లే అది పదహారువన్నెల పసిడి గిన్నె అని చెప్పి ఎక్కడ నుండి లభించిందని అడిగాడు. దేవదేవి అమె సోదరి చోళరాజును దర్శించినప్పుడు వాళ్ళ సంగీత, నృత్య పరిజ్ఞానానికి మెచ్చి, తనకొక ఓడ వర్తకుడిచ్చిన గిన్నెను వాళ్ళకు కానుకగా ఇచ్చాడని ఆమె చెప్పింది. ఇంత మంచి గిన్నెకు జోడైన బంగారు వస్తువులు విప్రనారాయణుని దగ్గర ఇంకెన్ని వున్నాయో వాటి నన్నిటిని అతని దగ్గర నుంచి సంగ్రహించదలచి అతనిని తిరిగి తమ ఇంటికి పిలువ దలుచుకున్నారు. వాళ్ళు ఆ పని మీద కావేరి అనే చెలికత్తెను పంపించినారు. కావేరి ఆహ్వానానికి సంతోషించి విప్రనారాయణుడు దేవదేవి ఇంటికి వెళ్ళాడు. దేవదేవి ఆమె తల్లి అతనిని సగౌరవంగా ఆహ్వానించారు.

ఇక మధ్యాహ్నమప్పటి నైవేద్యవేళలో రంగనాథాలయంలో బంగారు గిన్నె మాయమైందన్న విషయం బయట పడింది. దేవాలయ అధికారి దానికొరకు వెదికి విఫలుడై తలవరి సహాయం కోరారు. ఊళ్ళో వున్న కంసాలి వారందర్ని పిలిపించి ఆచూకీ తీయగా అది దేవదేవి ఇంట్లో వున్నట్లు బయటపడింది. తలవరి గిన్నెతో సహా దేవదేవిని ఆమె తల్లిని దేవాలయాధికారుల ముందు ప్రవేశపెట్టాడు. వాళ్ళు తమ దగ్గరకాగిన్నె వచ్చిన వైనం తెలియజేశారు. ఆమె మాట మీద పడకటింటిలో ఉన్న విప్రనారాయణుడిని పట్టి తెచ్చాడు తలవరి. ఏడాది నుండి దేవదేవికి విటుడైవున్న అతనే బాల బ్రహ్మచారి చేత తమకాగిన్నె పంపాడని వేశ్యమాత చెప్పింది. తనకు శిష్యులే లేరని తాను ఏకాకినని విప్రనారాయణుడు వాఙ్మూలం ఇచ్చాడు. చెప్పిన దానిని బట్టి విషయ నిర్ధారణ కోసం దేవాలయాధికారి సభ ఏర్పాటు చేశాడు. సొమ్ము దొరికినప్పటికి దొంగను శిక్షించకుండా వదలటం సరియైన పద్ధతి కాదని కనుక నేరస్తుడెవరో నిరూపించటం అవసరం అని ఆదేవాలయాధికారి (జియ్యరు) వేశ్యమాత మాటలు, విప్రుని ఆఙ్మూలం అన్నీ తెలియజేసి ధర్మం నిర్ణయించమని సభాసదులను కోరాడు. ఏడాది నుండి విప్రుడు వేశ్య ఇంట్లో వున్నాడు కనుక ఒకసారి వెళ్ళగొట్టిన వాణ్ణి బంగారు గిన్నె చూచికాక మరెందుకు పిలిచారన్న అనుమానంతోటి, విప్రనారాయణుడు ఇయ్యక పోతే ఆ గిన్నె వాళ్ళకెలా వచ్చిందన్న తర్కంతోటి విప్రనారాయణుడే అసలు దొంగ అయివుంటాడని సభాసదులందరూ ఏకగ్రీవంగా అభిప్రాయ పడ్డారు. సభాసదులంతా బ్రాహ్మణుని చంపకూడదు కనుక ఊరినుండి వెడలగొట్టడమే శిక్ష అని తీర్మానించారు.

దానికి విప్రనారాయణుడు దొంగగా ఒకసారి ముద్రపడ్డ తనను, ఇక ఎవరు గౌరవిస్తారని చింతించాడు. ఈ శరీరం ఎందుకని విరక్తిపడ్డాడు. శ్రీహరికి ప్రీతిగా దేహత్యాగానికి నిర్ణయించుకున్నాడు. ఆ సమయంలో రంగనాధుడు ప్రత్యక్షమై లీలా వినోదార్థం తానే ఇదంతా కల్పించానని చెప్పాడు. తన మెడలోని హారమే విప్రనారాయణుడుగా జన్మించాడని, విప్రనారాయణుడు తొండరడిప్పొడి ఆళ్వారు అనే పేరుతో ప్రఖ్యాతి చెందుతాడని అనుగ్రహ వాక్యం పలికాడు. దేవదేవి అప్సరస స్త్రీ అని ఆమెకు ఆ గిన్నె తానే ఇచ్చానని దానిని మళ్ళీ తీసుకోడానికి వీలులేదని చెప్పి ఆదినారాయణుడు విప్రనారాయణుని శరీరంలో ప్రవేశించాడు. వైష్ణవోత్తములందరూ విప్రనారాయణునికి బ్రహ్మరథంపట్టారు. దేవదేవి వైరాగ్యభావంతో ఆ స్వర్ణపాత్రతో సహా అనేక కానుకలు రంగనాధునికి సమర్పించి అతనిని సేవిస్తూ ఉన్నదని చెప్పటంతో "వైజయంతీ విలాసము" కావ్యం ముగుస్తుంది

### 3.20 మరింగంటి సింగరాచార్యులు

శ్రీమద్రామ కథను నారద మహర్షి ద్వారా వాల్మీకి తెలిసికొని దానిని శ్రీరాముని దివ్యమంగళ చరిత్రగా శ్రీమద్రామాయణం పేరుతో రచించాడు. వాల్మీకి మహర్షి రచన ప్రపంచంలో ప్రతి భాషలోనికి అనువందిపబడింది. అక్షర జ్ఞానం గల ప్రతివారితో భేదం లేని భక్తితో పఠింపబడుతున్న

రామాయణం సకల జన ప్రీతి పాత్రం. లౌకిక జీవనంలో కాలుష్యం చెందిన మనస్సు కావ్య రసానందం వల్ల పరిశుద్ధమై సంస్కారవంతమైంది. కావున సర్వరస నిలయం, వేదోప బృంహితం అయిన రామాయణ కావ్యం భక్తికి జాతి సంస్కారానికి ఉపాదేయంగా నిల్చింది.

ఇక తెనుగు వారికి శ్రీరాముడభిమాన దైవం. సీతమ్మ తల్లిగా, శ్రీరాముడు తండ్రిగా వీరి హృదయాలలో నిల్చి ఉన్నారు. అందుకే శ్రీరామాలయం లేనిపల్లె పట్టు అరుదు. జనులయందు రామ నామము బహువ్యాప్తము. అరచేత వైకుంఠ మబ్బినను, అరకాల ముల్లు గుచ్చుకున్న తెలుగు వారి నాలుకపై శ్రీరామ నామమే ఉండడం సర్వ సాధారణం. సాహిత్యపరంగా ఇతర భాషల విషయమటుండ సంస్కృతాంధ్ర భాషా దురంధరులైన ఆంధ్ర మహాకవుల చేతిలో క్రీడాను కథ అనేక ప్రక్రియలలో వృద్ధి చెందింది. తెనుగు సాహిత్యంలో చిత్ర కవితా పద్ధతికి చెందిన 'నిరోష్ఠ్యము'లో ప్రప్రథమ కృతి నిర్మాణ మొనర్చి రామకథను చెప్పిన ఘనత 'శత ఘంటావధాన' సింగరాచార్యులచే ఈయన బహువిధ గ్రంథ నిర్మాత. వానిలో మూడు రచనలు మాత్రమే నేటికి లభిస్తున్నవి. అవి 'దశరథ రాజ నందన చరిత్ర', 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతా కల్యాణం', 'తారక బ్రహ్మ రామ శతకం', వీటిలో శతకం అముద్రితం.

## 3.20.1 దశరథ రాజనందన చరిత్ర

దశరథ రాజ నందన చరిత్ర నిరోష్ఠ్యకృతి మొత్తము 5 ఆశ్వాసాలు. 929 గద్య పద్యాలు ఈ గ్రంథం నేటికి మూడు పర్యాయాలు ముద్రితమైంది. సింగరాచార్యుల వరకు తెనుగులో నిరోష్ఠ్య గ్రంథ రచన లేదు కాని అక్కడక్కడ కొన్ని నిరోష్ఠ పద్యాలున్నవి. సంస్కృతం శాకల్య మల్లన నిరోష్ఠ్య రామాయణాన్ని రచించినట్లు సింగరాచార్యులు చెప్పారు.

మ. మును రామాయణము న్నిరోష్ఠ్యముగ నింపుల్ మీఱ శాకల్య మ
ల్లన దా సంస్కృత భాష చేసె నన నాలాగున్ చెవుల్ నిండుఁగా
వినుటే గాని, ధరిత్రిలో నిజముగా వీక్షింపలే దట్టి దే
దెనుఁగుంజేసెద భూమిపై కవి జనాధ్యక్షుల్ ప్రశంసింపఁగన్' (1-32)

భీమన రాఘవ పాండవీయంలాగా మల్లన రామాయణం కాల గర్భంలో కలిసిపోయింది. కవి యిష్టదైవమైన కర్పరాచలస్వామి కలలో కనపడి నిరోష్ఠ్య గ్రంథరచన చేయమని ఆదేశించగా తాను దీనిని రచిస్తున్నానని ఇట్లా తెల్పుకున్నాడు.

మ. సముదీర్ఘ స్థితి వేంకటేశ్వరుఁడు నా స్వప్నంబునన్ షోడశా
బ్దములన్ మాణవకాకృతి న్నిలిచి, 'వత్సా! యాంధ్ర భాషా నిరో
ష్ఠ్యమహా కావ్య మొనర్చుమీ!" యనిన సత్యారూఢి మేల్కాంచి మో
దమునం జెప్పితి భూమిపై కవి జనాధ్యక్షుల్ ప్రశంసింపఁగన్' (1-31)

'దశరథ రాజ నందన చరిత్ర' కథా భాగంలో మాత్రమే నిరోష్ఠ్య నియమం కలదు. వాల్మీకి రామాయణం, ఆధ్యాత్మ రామాయణాల అనువాదమైన దీనిలో కథా ప్రణాళిక ఇట్లుంది.

### ప్రథమాశ్వాసం

సంస్కృత బాలకాండలోని 29వ సర్గల వరకు గల విషయంతో ముగుస్తుంది. దశరథుని పుత్రకామేష్టి, దాశరథుల జననం విశ్వామిత్రాగమనం ముని వెంట రామలక్ష్మణుల పయనం, తాటకాను సంవరించడం.

### ద్వితీయాశ్వాసం

బాలకాండలోని 32వ సర్గ నుండి ఆరంభం (119వ పద్యాల వరకు) 120-158 పద్యాలలో అయోధ్యాకాండ పూర్తిఅయింది. జనకుని యాగం, విశ్వామిత్రుడు గంగానదిని గురించి మున్యాశ్రమాల గురించి రామ లక్ష్మణులకు తెల్పడం, అహల్యా శాప విమోచనం, శివధనుర్భంగం, సీతా కల్యాణం, పరశురామ గర్వభంగం, కైక వరాలు, శ్రీరాముని అరణ్యావాసం. భరతుడు రాముని వద్దకు రావడం.

### తృతీయాశ్వాసం

అరణ్యకాండ కథతో ప్రారంభం. 69వ పద్య నుండి కిష్కింధకాండ మొదలైంది. శూర్పణఖ కర్ణనాసికాచ్ఛేదనం, ఖర దూషణ వధ, మారీచ వధ, రావణుడు సీత ఆపహరించడం, సీతకై రామ లక్ష్మణుల ఆన్వేషించడం. జటాయు సందర్శనం, హనుమత్సుగ్రీవులతో మైత్రి వాలివధ, సీతాన్వేషణానికి హనుమంతుని ప్రయాణం. వివిధ దిక్కులకు కపి సైన్యం వెళ్ళడం లంకలో సీతను చూసివచ్చినట్లు, లంకా దహనం జరిపినట్లు వాయుసూతి రామునికి తెల్పుడం, రావణాసురుని ఆలోచన, మంత్రుల హితబోధ.

### చతుర్థాశ్వాసం

సుందరకాండ 139-44 పద్యాలలో, 145-154 పద్యాలలో యుద్ధకాండ విషయాన్ని కలిగి ఉన్నవి. విభీషణుని హితబోధ, విభీషణుడు రాముని శరణుజొచ్చుట, సముద్ర బంధనం, రామునికి రాక్షస వీరులతో సమరం, కొందరి మరణం, రావణునితో యుద్ధం.

### పంచమాశ్వాసం

యుద్ధంలో కుంభకర్ణుని మరణం, లక్ష్మణ మూర్ఛ, రావణుని ద్వితీయ సమరం, అగస్త్యుడు రామునికి దివ్యాస్త్రాలు ఇచ్చి అదిత్య హృదయాన్ని ఉపదేశించడం, రావణ మరణం, విభీషణ పట్టాభిషేకం, రాముడు సీతాయుక్తుడై బయలుదేరి అమెకు దండకం చూపుతూ అయోధ్యా నగరం చేరి పట్టాభిషిక్తుడవడం.

సింగరాచార్యుల తరువాత మరికొన్ని కఠిన నియమాలతో నిరోష్ఠ్య గ్రంథాలు వచ్చినవి. ఒకరు వేసిన మార్గంపై పయనించుడం సులభం. కాని ప్రథమంగా మార్గ నిర్మాణం చేయడం

శ్రమ. తర్వాత ఆ బాటలో ఎన్నో మార్పులు తేవచ్చు నగిషీలు చెక్కవచ్చు. ఇదేవిధంగా నిరోష్ఠ్య రచనకు దారి వేసిన శిల్పి సింగరాచార్యులు.

### 3.20.2 శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకల్యాణం

నిరోష్ఠ్య గ్రంథ రచనమే సాహస కార్యం. దానికితోడు అచ్చతెనుగు నిరోష్ఠ్యం ఇలాంటి నియమపూర్వక రచన కవికి కత్తిమీది సాముకంటిది.

సింగరాచార్యుల సంక్షేపంగా కలదు. ఈ కృతి 3 ఆశ్వాసాలు 301 గద్య పద్యాలలో రామకథ ఇప్పటికి ఈ గ్రంథం రెండు పర్యాయాలు ముద్రితమైన వ్యాప్తిలో ఉన్నది.

తే.గీ. చెప్పరానట్టి కావ్యంబు చెప్పఁ బూని
నాఁడ నుద్ధత గతి చేత నడచి నడవ
ములు విచారింపకే యర్ణవముల దాటఁ
జేరు సాహసి దొడ్డ కొంచెంబు లనునె?' (1-34)

కం. తొలుతటి సుకవులు ఘనులై
యిల నంధ్ర నిరోష్ఠ్య కావ్య మేలా చేయం
దలఁచరొకొ నాఁ బ్రసిద్ధముఁ
గలుగఁగ నొనరించు కొఱకు గావలె నరయన్!" (1-35)

అచ్చ తెనుగు నిరోష్ఠ్యం తనదే ప్రథమకృతి అని, అప్పటి వరకు ఎవ్వరు అట్టి రచన మొనర్పకపోవుడం వల్ల సాహసించి తాను ఆ పని చేస్తున్నానని తెల్పినాడు.

చం. ఇల కవితా ప్రయాస మగు నెన్నికమై యుభయార్థ కావ్యముల్
గల విపు డట్ల విన్నయది గద్దిక ముందర గల్గ నేర్చునే?
దెలుఁగు నిరోష్ఠ్యపుం గృతి యిదే మఱి తక్కఁగ నిప్పటందులన్
గలుగదు వింట లేదే! యిఁక కాఁగల జాడల నెన్న నేటికిన్' (1-36)

అప్పటికి ప్రచారమైన ఉభయార్థ కావ్యాలున్నా (రాఘవ పాండవీయం, హరిశ్చంద్రనలోపాఖ్యానములు) అచ్చతెలుగులో నిరోష్ఠ్యంలో తనదే ప్రథమ రచన అని తెల్పినాడు.

కవి దీని అచ్చ తెలుగులో రచించిన కొన్ని పేళ్ళను మాత్రం 'తెలియు కొఱకై' 'సురభాషల నిలిపితి' నన్నాడు. అందు వల్లనే గ్రంథంలో 'దశరథ, గాధేయర్షి, ఋష్యశృంగ, అహల్య, తాటక, జనక' ఇలాంటి 60 సంస్కృత పదాలున్నవి.

సింగరాచార్యుల వరకు తెలుగులో శ్రీరామాయణాలు వచ్చాయి. రామకథా ప్రబంధంలో ప్రచారంలో ఉంది. దానిని పరిశీలించి తనదైన ప్రత్యేక రీతిలో కథనమే ముఖ్యంగా భావించి, నియమ యుక్తరచనగా శ్రీరామకథ ఇట్లా సంక్షేపించాడు.

**ప్రథమాశ్వాసం**

సాకేత నగిరి, దశరథవర్ణన, నారదుని యాజ్ఞంతో ఋష్య శృంగర్షిని రప్పించి శాంతనిచ్చి వివాహం చేసి, దశరథుడు సుతేష్ఠిని చేర్చుట.

**ద్వితీయాశ్వాసం**

విష్ణువు వర్ణన, దేవతలు రావణు దుశ్చర్యల గురించి విష్ణుమూర్తికి విన్నవించుట, శ్రీరామాదుల జననం, వీరు పెద్దవారై విశ్వామిత్రుని వెంట అడవికి వెళ్ళి, అహల్యా శాపవిమోచనం చేసి, తాటాకా సంహరణం.

**తృతీయాశ్వాసం**

సీతా స్వయంవరం, రాముడు సీతను తీసుకుని వస్తుండగా పరశురామ గర్వ భంగం, శ్రీరామ వనవాసం, సీతాపహరణ, రావణవధ. సీతాయుక్తుడై రాముడు సాకేతంగా చేర్చారు.

కథ అంత మిక్కిలి సంక్షిప్తం చేయబడిన, ప్రజలలో వ్యాప్తమై ఉన్న ఋష్యశృంగ కథ, అహల్యా వృత్తాంతం అధికంగా వర్ణించి సాంఘికాచారాలను తెల్పినాడు. ముఖ్యకథ వనవాసం, సీతాపహరణం, రామ రావణ యుద్ధం, శ్రీరామ పట్టాభిషేకం ఒకటి రెండు పద్యాలలోనే కలదు. మరికొన్ని సన్నివేశాలు పదాల ద్వారానే తెల్పబడినవి. ఉదా:- శూర్పణఖా వృతాంతం 'అక్కెస శాస్తి', శబరీ ప్రసక్తిని 'చెంచత' అనడం.

### 3.20.3 కవితా శైలి

ఋష్యశృంగుడు వేశ్యల హావ భావ విలాసాలకు వశుడైన తరువాత ఇట్లన్నాడు.

చం. తెలియక లెస్స సందె తఱి దీర్చఁగ నేఱక ఆకలాన నా
కలి యడిగించ నేఱ గెద గాడిన కాకల నాలి జాలిచే
నిలిచిన దారి నిల్చి గననేఱక నల్కత లింత లేక చెం
తలఁ దిరగాడ సాగె జడదారియ గారెసరేగి డిందఁగన్ (1-105)

దీనిలో మునికుమారుని చింత చిత్రించబడింది. అహల్య శాపవిముక్తయై రాముని ఎదుట నిల్చినప్పుడు-

మ. జిగి చన్గట్టసియాడ, తీఱయిన లేచెక్కిళ్ళ చక్కి న్నిగ
న్నిగ లీనంగ, కడాని కంటి సిరి డాల్నిండంగ, కై చిన్నియల్
తెగలై నల్దిస లాని చక్కఁగ చికిల్సేయ, న్నెరా సిగ్గెదం
దగలన్ రానెలఁ జేరి కాళ్ళకడ చెంతన్ సాగిలె న్నాతి దాన్! (2-69)

.

# నాల్గవ అధ్యాయం

# నాలుగవ అధ్యాయనం

# కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు - సాహితీసేవ

## 4.1 పరిచయం

తెలుగుసాహిత్యం నన్నయ నుంచి కుతుబ్‌షాహీలదాకా చక్కని ఆదరణకు నోచుకుంది. 11వ శతాబ్దం నుంచి శాఖోపశాఖలుగా పెరుగుతూ అనేక కావ్య ఫలాలను అందించింది. పరదేశీ రాజులైన తెలుగుపై మక్కువ పెంచుకున్నారు. ఇంకా అనేక రచనలు రావడానికి కారణమయ్యారు.

కుతుబ్‌షాహీలు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. వీరు 'కారాకునీల్' తెగకు చెందినవారు. మధ్య ఆసియాలో రాజకీయ ప్రాబల్యం కోసం క్రీ.శ. 1463కి ముందే వీరు మరో తెగ 'ఆకునేవ్'తో పోరాడారు. ఆసియాలోని తబ్రీజ్, హందం నగరాలను పాలించి శత్రువులచేత పరాజితులైన కులీవంశస్తులు జీవనోపాధి కోసం క్రీ.శ. 15వ శతాబ్దం చివర్లో భారతదేశానికి వలసవచ్చారు. ఓటమిపాలైన కులీ–కుతుబ్–ఉల్–ముల్క్ ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి వచ్చారు. గోల్కొండను రాజ్యస్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. ఇందులో చెప్పుకోదగ్గవాడు 'ఇబ్రహీం కులీ'.

విజయనగరంలో తెలుగుసాహిత్యంపై మక్కువ ఏర్పడింది. అక్కడే తెలుగు, సంస్కృతం నేర్చుకొన్నాడు. కవులను పోషించడం కూడా అక్కడి సాంప్రదాయాన్నే అనుసరించాడు. ఇతని ఆస్థానంలో తెలుగు, సంస్కృతం, ఉర్దూకవులు తబయా, జుహరీ, నుస్రతీ మొదలగువారు ఉండేవారు. అద్దంకి గంగాధరుడు (*తపతీసంవరణోపాఖ్యానం),* పొన్నగంటి తెలగన్న *(యయాతి చరిత్ర),* కందుకూరి రుద్రకవి *(సుగ్రీవ విజయం, నిరంకుశోపాఖ్యానం, జనార్దనాష్టకం),* సారంగు తమ్మయ్య *(వైజయంతి విలాసం),* మరింగంటి సింగరాచార్యులు *(దశరథరాజనందన చరిత్ర, సీతాకల్యాణం)* కనిపిస్తాయి.

ఈ కాలంలో కుతుబ్‌షాహీలు పాలిస్తున్నప్పుడు వచ్చిన రచనలు మాత్రం ఇతిహాసాలకు సంబంధించినవి. ఆదికావ్యమైన రామాయణం కథతో వచ్చిన కావ్యాలు– ***సుగ్రీవ విజయం, దశరథ రాజనందన చరిత్ర, సీతకల్యాణం.*** ఆంధ్రమహాభారతం కథతో వచ్చిన కావ్యాలు– ***తపతీ సంవరణోపాఖ్యానం, యయాతి చరిత్ర.***

గోల్కొండ సుల్తానులు పరిపాలన సాగిస్తున్నప్పుడు తెలుగుకవుల రచనలపై సహజంగా ఉర్దూ, పారశీక భాషల ప్రభావం ఉంటుందని అభిప్రాయపడే అవకాశం ఉంది. కానీ ఈ కాలంలోనే తొలి అచ్చ తెలుగు కావ్యం రావడం. తెలుగుకవుల రచనల్లో ఉర్దూ పారశీక పదప్రయోగాలు ఎక్కువగా లేకపోవడంవంటి అంశాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. కవులు కావ్య రచనలో కొత్త కొత్త మార్గాలపై దృష్టి సారించడం ఇందుకు నిదర్శనం కావచ్చు. "యయాతి చరిత్ర", "దశరథరాజనందన

చరిత్ర", "సుగ్రీవ విజయం" మొదలగు కావ్యాలు కనిపిస్తాయి. ఈ యుగంలో వచ్చిన కావ్యాలను పరిశీలిస్తే అవి ప్రబంధ లక్షణాలను కలిగి ఉన్నాయి. దుర్గయ్య, పల్లా. ప్రబంధ వాఙ్మయ వికాసము, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2012.

## 4.2 ప్రబంధ లక్షణాలు

తెలుగు సాహిత్యంలో ప్రబంధ శబ్దం నన్నెచోడుని కాలం నుంచి ప్రచారంలోకి వచ్చింది. ప్రకృష్టమైన బంధం కలిగినది ప్రబంధమని అర్థం. రచనా సంవిధానంలోనూ, కథాగమనంలోను శ్రేష్ఠమైన కూర్పు, బిగువు కలిగి ఉండడం. ప్రబంధాల ప్రధాన లక్షణాలు అష్టాదశ వర్ణనలు, వస్త్వైకత, శృంగారరస ప్రధానం, ఏక నాయకాశ్రయం మొదలగునవి.

ఇందులో ఇతివృత్తం పురాణేతిహాసాల నుంచి గ్రహించాలి. ప్రబంధం అనువాదం కాకుడదు. స్వతంత్ర రచనయై ఉండాలి. ఆలంకారిక శైలి ఉండాలి.

దండి ప్రబంధాన్ని సర్గబంధం అన్నాడు–

శ్లో॥ నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనైః
ఉద్యాన సలిల క్రీడా మధుపాన రథోత్సవ
విప్రలం భైర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనైః
మంత్ర ద్యూత ప్రయాణా నాయకాభ్యుదయైరపి

నన్నెచోడుడు చెప్పిన అష్టాదశ వర్ణనలు–

కం. వనజలకేళీ రవిశశి
తనయోదయ, మంత్ర, గీతి, రతి క్షితిప, రణం
బునిధి, మధు, ఋతు, పూరోద్వా
హ నగ, విరహ, దూత్య, వర్ణానాష్టాదశమున్

భట్టుమూర్తి చెప్పిన అష్టాదశ వర్ణనలు–

కం. పురసింధు నగరి వనశశి
సరసీవన మధురతి ప్రసంగ విరహముల్
పరిణయ తనయోదయనయ
విరచన యాత్రాజి దౌత్య మధువర్ణనముల్

భారతంలో బీజప్రాయంగా, ఎఱ్రనలో అంకుర ప్రాయంగా, శ్రీనాధుని కాలంలో చిగిర్చి మారాకు తొడిగినది. అది ఫలపుష్పాదులనివ్వటం రాయల యుగంలోనే ప్రారంభమైందని పింగళి లక్ష్మీకాంతంగారు అభిప్రాయపడ్డారు.

## 4.3 తపతీ సంవరణోపాఖ్యానంపై ప్రబంధాల ప్రభావం

కుతుబ్‌షాహీలకాలంలోని తెలుగు సాహిత్యంపై ప్రబంధయుగ ప్రభావం కనిపిస్తుంది.

'వైజయంతీ విలాసం'పై 'ఆముక్తమాల్యద', 'నిరంకుశోపాఖ్యానం'పై 'పాండురంగ మహాత్మ్యం', 'తపతీసంవరణోపాఖ్యానం'పై 'పారిజాతాపహరణం', 'వసుచరిత్ర', 'నలోపాఖ్యానం'ల ప్రభావం కనిపిస్తుంది. తపతీసంవరణోపాఖ్యానంపైగల ప్రబంధ ప్రభావాన్ని తెలియజేస్తున్నాను.

తపతీసంవరణోపాఖ్యానం కుతుబ్‌షాహీల కాలంలో వచ్చిన అత్యుత్తమ రచన. దీనిని రాసినది అద్దంకి గంగాధర కవి. ఈ కావ్యంలోనే ఇబ్రహీంకుతుబ్‌షాహీని "ఇభరాముడు" అని పేర్కొన్నాడు. ఇభరాముడు (ఇబ్రహీం కులీకుతుబ్‌షా) ఒకనాడు సభలో కొలువైన ఉన్న సమయంలో గంగాధరునితో ఇలా అన్నాడు-

ఉ॥ పెక్కుకృతుల్ చమత్కృతులు పెంపుగనందితి గాని నీదు స
మ్యక్కృతి కన్యపై గల మమత్వము వర్తిలదందు; లెక్కకుం
బెక్కువగాగ గోపికలు మించివసించిన నేమి రాధపై
మక్కువ యెక్కువై మిగుల మన్నన సేయడె శౌరి వేడుకన్ (తపతీ, 1-18)

తే.గీ. అట్లు గావున భారతాఖ్యానమందు
గలుగు తాపత్య చరితంబు ఘనత నరసి
వివిధ శృంగార మహిమల విస్తరించి
కబ్బమొనరింపు నాపేర గవివరేణ్య (తపతీ, 1-19)

కర్పూరపు తాంబూలం పెట్టి కావ్యం రాయమని ప్రోత్సహించాడు. ఈ తపతీసంవరణం తప్ప ఇభరాముడికి అంకితం చేయబడినట్టు మరో రచనలేదు. అతడు "పెంపుగ నందితి" అన్న పెక్కుకృతులు చమత్కృతులు కేవలం చాటుపద్యాలే కావచ్చు. ఆ చాటుపద్యాలు లెక్కకు ఎక్కువగా గోపికల వంటివి. గంగాధరుని కృతి రాధవంటిది. మహాభారతంలో సుధాధారలవంటి పుణ్యకథలు ఎక్కువగా ఉన్నాయి. వాటిలోని తపతీసంవరణుల వృత్తాంతం లలితమైన పుణ్యకథ. దానిని వివిధ శృంగార మహిమలతో విస్తరించి ఒక మహాకావ్యంగా నిర్మించుమని గంగాధర కవిని కోరాడు. తపతీ సంవరణుల శృంగార గాథకు, తనకు భాగీరథీకి మధ్య నడచిన ప్రేమగాథకు ఏదో కొంత సంబంధం ఉన్నందుకే ఈ విధంగా అడిగాడు. భారతంలో మూల కథను తీసుకుని శృంగార ప్రబంధంగా నిర్మించుమని అడిగాడు.

## 4.4 తపతీసంవరణోపాఖ్యానంపై పారిజాతాపహరణ ప్రబంధ ప్రభావం

ఈ "తపతీ సంవరణోపాఖ్యానం" అనే రచనను నిశితంగా గమనిస్తే కొన్ని విషయాలు గమనంలోకి వస్తాయి. ఇబ్రహీం కుతుబ్‌షా విజయనగరంలో ఉండి, అక్కడి సాహిత్యానికి, కవితా వస్తువులకు అలవాటుపడి ఉంటాడు. అందుకే తన ఆస్థానంలో ఉన్న కవులను ఆ వస్తువులనే తీసుకుని రచనలు చేయమని ప్రోత్సహించమని అదేశించి ఉంటాడు. అందుకే ఈ యుగంలోనూ ప్రబంధాలు వచ్చాయి. అందులో అష్టాదశ వర్ణనలు కూడా వర్ణించబడ్డాయి.

'పారిజాతపహరణం' విరచించింది నంది తిమ్మన్న. శ్రీకృష్ణదేవరాయల భార్య తిరుమలదేవికి అరణంగా విజయనగరానికి వచ్చిన కవి. ఈ 'పారిజాతాపహరణం' ప్రబంధం రాయడానికి ఒక ఐతిహ్యం ఉంది. శ్రీకృష్ణదేవరాయల వారికి తిరుమలదేవి పాదం తాకుతుంది. దానితో రాయలవారు కోపంతో తిరుమలదేవితో మాట్లాడడం మానేస్తాడు. నందితిమ్మన ఈ గొడవను మరిచిపోవడానికి స్వయంగా శ్రీకృష్ణుడంతటివాడే తన్నించుకున్నారు మానవ మాత్రులం మనమెంత అని చెప్పడానికి ఈ ప్రబంధం రాశాడు. ఆ కావ్యాన్ని రాయల వారికే అంకితం ఇచ్చి వారిరువురు కలవడానికి కారణమయ్యాడు. ఈ ప్రబంధంలో కృష్ణుడు నాయకుడు, సత్యభామ నాయిక. పారిజాతమనే పువ్వు కోసం సత్యభామ అలిగినట్లు, సత్యభామ కోసం స్వర్గంనుంచి పారిజాత వృక్షాన్నే తెచ్చినట్లు ఈ ప్రబంధం చెబుతుంది.

ఈ కోవలోనే 'తపతీసంవరణోపాఖ్యానం' రచించబడింది. ఈ కావ్యంలో ప్రబంధ లక్షణాలు ఉన్నాయి. ఈ ప్రబంధంలో నాయకుడు సంవరణుడు, నాయిక తపతి. ఈమె సూర్యుని కూతురు. తపతిని పొందడానికి సంవరణుడు చేసిన ప్రయత్నం, తపస్సు కనిపిస్తుంది. ఈ ప్రబంధంలో ఇబ్రహీం కుతుబ్‌షా, భాగీరథీల ప్రేమకు గుర్తుగా ఈ కావ్యం రచించినట్లు తెలుస్తుంది. ఈ ప్రబంధాన్ని ఇబ్రహీం కుతుబ్‌షా అంకితం పుచ్చుకున్నాడు. తెలుగు కావ్యానికి అంకితం తీసుకున్న రాజులలో మొదటివాడు కుతుబ్‌షాహీలే.

ప్రథమాశ్వాసాంతంలో ఒక కళావతి ఇభరాముడికి ప్రియురాలైనట్లు సూచించాడు. ఆమెనే భాగీరథీయై ఉండవచ్చు. ఇబ్రహీం కుతుబ్‌షా భాగీరథీ అనే హిందూ యువతిని పెండ్లాడి గోలకొండకు ఆమె పేరు పెట్టినాడని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. గులామ్ హుస్సేన్‌ఖాన్ జోహర్ అనే చరిత్రకారుడు రచించిన "మహ్‌నామా" అనే ఫారసీ గ్రంథంలో ఇబ్రహీం భార్య భాగీరథి అని, ఆమెకు జన్మించినవాడు మహ్మమద్ కులీకుతుబ్‌షా అని రాయబడిందని డా॥ బిరుదురాజుగారు రాశారు (కుతుబ్షాహీ సుల్తానులు – ఆంధ్ర సంస్కృతి. పుట 75).

పారిజాతాపహరణంలో అలకమాన్పడానికి, కోపం తగ్గించడానికి పారిజాత పూవ్వుకోసం వెళ్ళి పారిజాత చెట్టునే కృష్ణుడు, సత్యభామ పెకలించి రావడం, సంవరణుడు తపతి ప్రేమను పొందడానికి సూర్యుని కోసం దీక్షతో, నిష్ఠతో, తపస్సు దేవలోకంలో ఉన్న తపతి ప్రేమను పొందడం కనిపిస్తుంది. హిందు వనిత అయినా భాగీరథి ప్రేమను పొందడానికి ఇబ్రహీం కులీకుతుబ్‌షా ఎంతటి కష్టాన్ని ఎదుర్కొన్నాడో ఈ ప్రబంధం ద్వారా తెలుసుకోవచ్చు.

### 4.5 తపతీసంవరణోపాఖ్యానంపై వసుచరిత్ర ప్రభావం

ప్రబంధయుగంలో సంగీతసాహిత్యకళానిధి అని పిలవబడినవారు రామరాజభూషనుడు. ఇతని రచనలు *'వసుచరిత్ర', 'హరిశ్చంద్రనలోపాఖ్యానం', 'కావ్యాలంకారసంగ్రహం'.* వసుచరిత్ర ప్రబంధంలో శ్లేషను మధురంగా ఉపయోగించాడు. ఈ వసుచరిత్ర మహాభారతంలోని ఉపరిచర

వసువు కథ. ఈ వసుచరిత్రను అనుకరణగా అనేక పిల్లవసుచరిత్రలు వెలువడ్డాయి. ఇందులో నాయకుడు వసురాజు, నాయిక గిరిక.

కోలాహలుడు అనే పర్వతం, శుక్తిమతి అనే నది ప్రేమలో పడతారు. వీరికి పుట్టిన కూతురు గిరిక. వసురాజు వేటకు వస్తాడు. అడవిలో గిరికను చూసి మనసుపడి గాంధర్వ వివాహం చేసుకుంటాడు ఇది కథ.

ఇదే మాదిరి తపతీసంవరణోపాఖ్యానంలో కూడా సంవరణుడు వేటకు వెళ్తాడు. అక్కడ తపతిని చూసి తనను తాను మరచిపోతాడు.

తే.గీ. తళుకు జూపుల జిఱునవ్వు దొలకరింప
దొలుకరి మెఱుంగుదీగల దొలచు నిట్టి
వనితను వరించినంగదా తనకు నపుడు
సంవరణనామధేయంబు సఫలమగుట (తపతీ, 4-57)

తళుకు చూపులతో చిరునవ్వు విసిరినది. ఈ మెరుపులను విసిరిన వనితను పొందకుంటే తన పేరుకు అర్థం లేదని అనుకున్నాడు. తపతిని చూసి మనసులో గట్టిగా కోరుకున్నాడు. ఇలాంటి వనితను పొందితే కదా తన పేరు సార్థకమని తలచాడు. ఇంతకు ముందు చిలుక వర్ణించిన తపతి అందచందాలు అతని మనసులో గట్టిగా నాటుకున్నాయి. కనులమందు ఉన్న వనిత అతన్ని అతిగా ఆకర్షిస్తుంది. మనసులో ఉన్న తపతిని ఈ వనితను చూసి పోల్చుకున్నాడు. చిలుక వర్ణించిన వనిత ఈమెనే అయితే బాగుంటుంది కదా అనుకున్నాడు. అంతలోనే తన మనసు ఉవ్విళ్ళూరింది-

సీ. కనుసన్నగావించి కలికి రమ్మందునో
రాకున్న సిగ్గుచే రట్టుగాదె?
నెలత దగ్గరనేగి నిలిచి వీక్షింతునో
వడి నదృశ్యంబైన వగపుగాదె?
యతివ నీపేరెవ్వరని విమర్శింతునో
మరుమాటయీకున్న బరుసగాదె?
పడతికి నా విన్నపము చెప్పి చూతునో
వినకున్న గార్యంబు వెగటుగాదె? (తపతీ,4-64)

ఆమెను చూసి చూడగానే తన మనసులో ఏవేవో ఆలోచనలు మొలిచాయి. కనుసైగతో తన దగ్గరికి రమ్మని చెబితే సిగ్గుపడి రాకుంటే ఏలా? ఆమె దగ్గరికి వెళ్ళి చూస్తే తొందరగా అక్కడి నుండి వెళ్ళిపోతే ఎలా? కాబట్టి దూరం నుంచి చూచిన ఎక్కువగా చూడవచ్చు. ఆమె పేరేమని అడిగితే మాట్లాడకుంటే ఎలా? కాబట్టి మాట్లాడకుండా చూపులతో మాట్లాడుతాను. మనసులోని మాట చెప్పి చూస్తే ఎలా ఉంటుంది? ఒకవేళ వినకుంటే మొదటికే మోసం వస్తుంది కదా అని తనకుతానే

ఒకసారి ప్రశ్న, జవాబుగా ఎదురుకాసాగాడు. భరతుడు చెప్పినట్టు "విభావానుభావ వ్యభిచారీ సంయోగాద్రస నిష్పత్తిః" విభావాలు, అనుభవాలు, వ్యభిచారీ భావాల సంయోగం వల్ల ఉద్భవించేదే రసం. సాత్విక భావాలు కూడా ఉద్భవించాయి. ఇవన్నీ సంవరణుడి మనసులో ఒక్కొక్కటిగా జన్మించాయి.

నేటికాలంలో కూడా యువ ప్రేమికులకు ఈ విధమైన మదనావస్థలు ఉంటాయి. విరహవేదనకు గురికావడం. నేటి సమాజానికి కూడా ఈ ప్రబంధాన్ని అన్వయించి చూడవచ్చు.

వసుచరిత్రలో వసురాజు వేటకు వెళ్ళి గిరికను చూసి మనసు పడినట్లు సంవరణుడు కూడా వేటకు వెళ్ళి తపతిపై మనసు పడ్డాడు. గిరిక తల్లిదండ్రులతో మాట్లాడమని చెప్పినట్టే తపతి తండ్రి చాటు పిల్లని తన తండ్రిని ఒప్పిస్తే వివాహం చేసుకుంటానని చెబుతుంది. గిరికను చెలికత్తెలు ఆటపట్టిస్తారు. విరహవేదన తగ్గించడానికి ఎన్నో ఉపచర్యలు చేస్తారు. తపతికి సైతం చెలికత్తెలు ఉపచర్యలు చేస్తారు.

ఇది భట్టుమూర్తి వసుచరిత్రంలో అనుసరణం. అందువలన అద్దంకి గంగాధరకవి తపతీసంవరణోపాఖ్యానం పిల్లవసుచరిత్ర అని వ్యవహారంలో ఏర్పడింది.

## 4.6 తపతీసంవరణోపాఖ్యానంపై హరిచంద్రనలోపాఖ్యాన ప్రభావం

రామరాజభూషనుడు రచించిన రెండవ కావ్యం "హరిచంద్రనలోపాఖ్యానం". ఇందులో సత్యహరిచంద్ర, నలదమయంతి కథలు ఉంటాయి. నలదమయంతి కథ వరకు చూసినట్లయితే ఇందులో హంస రాయబారం ఉంటుంది. ఈ హంస నలుని రూపురేఖలను దమయంతికి చెప్పడం. దమయంతి అందచందాలను నలునికి వినిపించడం చేస్తుంది. చివరికి నలదమయంతులను కలుపుతుంది.

దీని మాదిరిగానే ఈ 'తపతీసంవరణోపాఖ్యానం'లో చిలుక రాయబారం ఉంటుంది. ఇది తపతి, సంవరణులను కలుపుతుంది. ఈ చిలుక తపతికి సరైన వరుడిని వెదకడానికి దివి నుంచి భువికి వస్తుంది. సంవరణుడిని చూసి తపతికి తగినవాడని అనుకుంటుంది. సంవరణుడి భుజంపై వాలుతుంది. తపతి గుణగణాలను ఒక్కొక్కటిగా చెబుతుంది. తపతిపై మనసు లగ్నం అయ్యేట్టు చేస్తుంది. ఈ చిలుక పలుకులు విని సంవరుడికి ఇంకా వినాలనే ఆశ కలుగుతుంది.

కం. చిలుకల పలుకులు రసములు
చిలుకును భువి నెట్టివారి చెవులకు జవులై
చిలుకల కొలికి ప్రసంగము
చిలుక ప్రశంసించెనేని జెప్పగనేలా (తపతీ.2-51)

రాజు గంభీరుడు, మనస్సెంత చలించిన వెంటనే బయటపడలేదు. చిలుక తపతి సౌందర్యాన్ని ఒక్కొక్కటి చెబుతూ రాజు హృదయంపై చిన్నగా ముద్రవేస్తుంది. ఆ చిలుక మాటలు వింటూ ఉంటే

చెవులకు ఇంకా వినాలనే కోరికను కలిగిస్తుంది. చెప్పిన అందగత్తెను, సౌందర్యవతిని పొందాలనే ఆశ పెరిగింది. పంచ వర్ణాలున్న ఆ చిలుకను చూసి, అమృత మధురాక్షరములైన పలుకులు విని రాజు దానిని చాలా ప్రశంసించాడు.

కం॥ వినుకలి కనుకలి లోపల
వినుకలియే మిగుల మదనవేదన జేయున్
వినుకలి వలపుల గాదా
ననువుగ మఱి మరులుకొనిరి నలదమయంతుల్ (తపతీ,3-41)

ఈ కల్పన వల్ల తపతిసంవరణుల ప్రణయానికి దారితీసింది. ఒకరి సౌందర్యాది గుణాన్ని ఒకరికి వర్ణించి చెప్పి చిలుక తపతీ సంవరణులకు పరస్పరం వలపు పుట్టించింది. ఆ వర్ణన వల్ల అడవిలో కలిసి ఒకరికొకరు గుర్తుపట్టగలిగారు.

వినుకలి ప్రేమను వివాహమాడిన ప్రబంధ కథ అయింది. అందుకు చిలుక రాయబారం గంగాధరకవి స్వతంత్రకల్పనం. ఇది నలోపాఖ్యానంలోని హంస రాయబారానికి అనుకరణం. కనుకలిప్రేమ కంటె, వినుకలి ప్రేమ విశిష్టమని కవి అభిప్రాయం.

ఇది నలోపాఖ్యానప్రభావమునకు ప్రబలనిదర్శనం. ప్రబంధవిస్తృతి వర్ణనా మూలం.

కం. వచ్చిన పచ్చని పులుగున్
మచ్చిక మీఱంగ జూచి మణిబంధముపై
నచ్చుగ నిడి ముద్దాడుచు
నచ్చంచలనేత్ర పలికె నాదరమొప్పన్ (తపతీ, 3-21)

ఆ తపతి భూమిపై వెళ్ళి వచ్చిన చిలుకను ప్రేమగా మణికట్టుపై తీసుకుని ముద్దాడింది. అక్కడి విషయాలను తెలుసుకుంది. చిలుక ఆ భూమిపై గల విషయాలను, సంవరణుడి గుణగణాల గురించి తెలుపుతుంది.

అప్పుడు తపతిసంవరణుడి గురించి విని,

తే.గీ. అతని రూపంబు గనుగొన్న యబ్జముఖులు
కడక నీతని వరియించు కన్య ధన్య
యనుచు దమలోనవరియింప నవ్విభునకు
సంవరణ నామధేయంబు సఫలమయ్యె (తపతీ, 3-27)

చిలుక వల్ల విన్న రూపురేఖలను అడవిలో కనిపించిన సంవరణుడిలో చూసుకుంది. అతన్ని రూపాన్ని చూడగానే మనసులో ప్రేమించిన సంవరణుడే అయితే వరించి జీవితం ధన్యం చేసుకోవాలని అనుకుంది.

ఈ విధంగా కుతుబ్‌షాహీల యుగాన్ని నిశితంగా పరిశీలించినట్లయితే ప్రబంధయుగ ప్రభావం

స్పష్టంగా కనిపిస్తుంది. ప్రబంధాలలో తీసుకున్న అష్టాదశ వర్ణనలు కనిపిస్తున్నాయి. అద్దంకి గంగాధర కవి ఈ పూర్వ రచనలు చదివి తనలో కలిగిన భావాన్ని, ఇబ్రహీం కుతుబ్‌షా కోరిన విధంగా భారతంలోని చిన్న కథను తీసుకుని రాశాడు. ఈ రచనపై అనేక రచనల ప్రభావం కనబడుతుంది.

తెలుగు సాహిత్యం అన్ని వస్తువులలో ఇమిడిపోతుంది. ఏ కవిత వస్తువును చూసిన ఆయా కాలలతో పాటు భూత, భవిష్యత్తును కూడా చూడవచ్చు.

ఇక ప్రబంధ కవుల విషయాన్ని పరిశీలిస్తే, వారు సంస్కృత గ్రంథాలను పూర్తిగా గ్రహించక, కేవలం కథా వస్తువు కోసం పూర్వగ్రంథాలపై ఆధారపడి, తత్కథావస్తువును మాత్రం గ్రహించడం గమనార్హం. అలా గ్రహించిన ఇతివృత్తానికి సంకవోల కల్పనలు, వర్ణనలు మనోహరంగా జోడించి, నవ్యతను, రమ్యతను సంతరించారు. ప్రబంధ కవులు విస్తృత పరిధిలో తమతమ రచనలను విస్తరించడం చూస్తే, విస్మయం కలగక మానదు. వీరి ప్రబంధ రచనకు గల సమగ్ర సామగ్రిని సమకూర్చిన నన్నెచోడుని వివరణ గమనిస్తే, అనుమానానికి ఆస్కారమే ఉండదు.

వన జలకేళీ రవి శశి
తనయోదయ మంత్ర గతి రతి క్షితి పరణాం
బునిధి మధు ఋతు పురోదాః
హన వివాహ దౌత్యవర్ధ నాష్టా దశమై

అని పదెనిమిది మనోహరమైన వర్ణనలతో కూడి ఉండేదే ప్రబంధమని నన్నెచోడుని నిర్వచనం– అంతేకాక ప్రబంధరచనలో అలంకార, ప్రయోగ, స్వతంత్ర్య రచనావకాశము కూడా ఉన్నాయి. అందుకే ప్రబంధ రచనకు పూనుకున్న కవులు తాము గ్రహించింది స్వల్పేతివృత్తమయినా, ఈ రాజకవి విశ్లేషించిన అష్టాదశ వర్ణనలతో, అనేకాలంకార ప్రయోగంతో, కల్పన రచనా సామర్థ్యంతో తమ తమ ప్రబంధాలకు సమగ్రతను సంతరించగలిగారు.

శృంగారం అంగిరసంగా, ధీరోదాత్తాదులతో గూడి ఏక నాయకాశ్రయంగా, రవి– శశి– గిరి–నగరాదులైన ఆష్టాదశ వర్ణనాయుతంగా, సుమధుర సంభాషణాభరితంగా ప్రబంధాన్ని తీర్చిదిద్ది, కథావస్తు, స్వరూప, వర్ణనాదులలోనే కాక రచనా సంవిధానంలోనూ పురాణయుగ కవులకన్న వైవిధ్యాన్ని ప్రదర్శించారు ప్రబంధ కవులు. ఈ విభిన్న రచనా దృక్పథమే ప్రబంధ రచనలను కావ్యయుగంలో కలిసిపోయి నాయక ప్రత్యేకమైన ప్రబంధయుగంగా రూపుదిద్దుకొనేటట్లు చేసింది. ప్రబంధయుగమనగానే మనదృష్టిలో మెదిలేది రాయలు, అతని అష్ట దిగ్గజాలు. శ్రీ కృష్ణరాయలు ఆంధ్ర వాఙ్మయంలో ప్రబంధయుగకర్తగా కీర్తింపబడడం చేతనే ప్రబంధయుగానికి రాయలయుగమనే రూఢి ఏర్పడింది.

పెద్దన తన మను చరిత్ర రచనంతో ప్రబంధ యుగానికి శ్రీకారం చుడితే, రాయల ఆస్మానంలోని తక్కిన కవులు ఆ యుగాన్ని తమ తమ రచనలతో ప్రతిష్ఠించారు. ప్రబంధయుగం

రాయల యుగంగా సుస్థిరమ్మైనప్పటికీ, ఆ కృష్ణరాయుల ఆస్థానంలో వెలువడని కొన్ని ప్రసిద్ధ రచనలు ప్రబంధయుగంలో సుస్థానం సంపాదించుకోవడం కనబడుతుంది. కుతుబ్షాహల పరిపాలనలో తెలంగాణలో రూపుదిదుకొన్న ప్రబంధాలకే ఈ అదృష్టం లభించింది. ప్రబంధయుగంలో మను చరిత్రాది ప్రబంధాలు, రాఘవపాండవది ద్వర్థి కావ్యాలు, వసుచరిత్రాది శేషగ్రంథాలు విశేషంగా వెలువడి రాయుల కాలాన్ని స్వర్ణయుగంగా ప్రతిష్ఠించాయి. ఈ ప్రసిద్ధ ప్రబంధ కవులతోపాటుగా, తెలంగాణ కవులు కూడా ప్రబంధయుగాన్ని స్వర్ణ పూరితం చేసిన ఘనతను దక్కించుకున్నారు. కుతుబ్షా రాజుల కాలంలో తెలంగాణ సీమ సాహిత్య నిలయమై భాసించి తపతిసంవరణ ప్రబంధ రచనలకు అలవాలమైంది.

### 4.6.1 కాలనిర్ణయం

కందుకూరి వారు తమ 'కవుల చరిత్రలో అద్దంకి గంగాధరుడు ప్రబంధ యుగ మధ్యకాలంలో జీవించినట్లు వివరించారు. కనుక ఈ కవి వసుచరిత్రకారుడైన భట్టుమూర్తికి సమకాలికుడని చెప్పవచ్చు. గంగాధర, రామరాజ భూషణులు వారి తరువాతి కాలం నిర్ధారించవచ్చు. కాని ఈ కాలంలో ఎవరి ముందు రచనమన్న సందేహం కలగడం సహజం.

ఇక్కడ ఆధునిక ఉన్నత సత్కవులనగా రాయలకాలమున వర్మిలిన పెద్దనాదులన్నది కవి భావనని పాటిబండ మాధవ శర్మగారి వివరణ. గంగాధరుడు చిలుకరాయబార ప్రవేశ పెట్టడంలో పింగళి సూరన హంసి రాయబారం అనుకరించినట్లు చెప్పారు.

కం. వినుకలి కనుకలి లోపల
వినుకలి యే మిగుల మదన వేదన జేయున్
వినుకలి వలపున గాదా
ననుపుగ మ మరులు కొనిరి నల దమయంతుల్ (తపతీ, 3-41)

మహాభారతంలో నలోపాఖ్యానం దృష్టిలో ఉంచుకొని గంగాధరకవి తన కావ్యంలో చిలుక పాత్రకు రూపకల్పన చేసినట్టు వివరించుచున్నది. నలదమయంతుల నడుమసాగిన హంసరాయ బారం సృష్టించినట్లు స్పష్ట పరచుచున్నది కనుక సూరన్న హంస రాయబారము గంగాధరుని ఏమాత్రము ప్రభావితం చేయలేదు.

ఒక కవి కావ్య రచన ప్రారంభించినప్పుడు ఆ కావ్య ప్రక్రియ లక్షణాలు ఒక్కొక్క చోట ఆ కవిని ఆటంక పరచవచ్చు. అందుకు కారణం కేవలం సమన్వయం సరిపోయిందో లేదో చూసుకుంటే, రచనా సౌందర్యం కుంటుపడే అవకాశం ఏర్పడడమే. రచనా పాటవంతో ఆ ఆటంకాన్ని అధిగమించ గలిగాడు గంగాధరుడు. తన కావ్యంలో సౌందర్య శోభకెంత ప్రాధాన్యత నిచ్చాడో, సర్వలక్షణ సమన్వయానికి అంతే ప్రాముఖ్యతనిచ్చాడు.

ఇతివృత్త ఇష్టదేవతా ప్రార్థనలో కథాకథనంలో కావ్య గమనంలో పాత్ర పోషణలో కల్పనా

సామర్థ్యంలో వర్ణనా వైవిధ్యం, సన్నివేశ చిత్రణలో – సంభాషణా చతురతలో శైలి రమణీయత ఆలంకార సరసతలో రమ్యరచనా నవ్య కవితా నైపుణ్యంలో ఒక్కటేమిటి ప్రతి అంశంలోనూ సాహిత్య సౌందర్యం, కథా సమన్వయం వలె అల్లుకుని అంతటా దర్శనమిస్తాయి. అందుకే తపతీ సంవరణ అంత రసవంతంగా మృదుమధురంగా మలచబడింది. పరిపూర్ణ ప్రబంధంగా రూపుదిద్దుకో గలిగింది. ప్రతిక్షణం నవ్యంగా ప్రతీయమానం కావడమే సౌందర్యమన్నది మహాకవి భావన. ఇటువంటి సౌందర్యమే మహాకావ్యాలలో గోచరమవుతుంది. ఈ సౌందర్య ప్రబంధ కవులు తమ కల్పనా కౌశల్యంతో కైవసం చేసుకున్నారు. పురాణ ఇతిహాసాలలోని వృత్తాలకు సమగ్రతను సంతరించిందో వారి కల్పనా సామర్థ్యమే. ఇటువంటి కమనీయ కల్పనల వల్లనే ప్రబంధకవులు తమ కవితా శక్తిని సుజనారుకతను సంపూర్ణంగా ప్రదర్శించగలిగారు. ప్రబంధ కవులచే పరికల్పిక ఈ కల్పనలు ఆ అందాలను పొందుపరచుకుని వారివారి రచనలను సుప్రతిష్ఠించగలిగాయి. స్వేచ్ఛానువాద, యుధానువాదాలతో కవిత్రయ, శ్రీనాథాదులు రచనలు కావిస్తే అనువాద విధానానికి స్వస్తిచెప్పి స్వతంత్ర రచనలతో సరికొత్త బాటనువేసి తెలుగు సాహిత్య రంగాన్ని మరింత సంపన్నం చేశారు ప్రబంధ కవులు. పురాణాంతర్గతమైన కల్పగాధలను మూలంగా చేసుకొని మార్పులను మనోహరంగా జోడించి ప్రబంధరచన గావించారు. ప్రబంధ కవులు సృష్టించిన కల్పనలు వారి కవితా నైపుణ్యానికి నిదర్శనాలైనాయి. పాఠక జనహృదయాకరకాలుగా నిలువగలిగాయి.

### 4.6.2 చిలుక రాయబారం

గంగాధరుని కల్పనా కల్హారంలో సువాసనగా గుబాళించి సర్వత్రా ప్రత్యేకతతో మూలభూమికగా నిలిచిన కమనీయ కల్పన చిలుక రాయబారం– వినుకలి వలపుతో నాయికా నాయకుల నడుమ ప్రేమ జనించడానికి కారణభూతంగా నిలిచింది ఈ శుకరాయబారమే.

కం. వినుకలి కనుకలి లోపల
వినుకలియే మిగుల మదన వేదన జేయున్
వినుకలి వలపుల గాదా
ననువుగ మణి మరులుకొని నలదమయంతుల్ (తపతీ, 3–41)

నైషధేతివృత్తంలో ప్రాముఖ్యతను సంతరించుకున్న హంసరాయబారానికి ప్రభావితుడైన గంగాధరుడు తన ప్రబంధ రచనలో చిలుకరాయబారాన్ని సృష్టి చేశాడు. ఈ చిలుక సాధారణమైంది.

తే.గీ. విశద పత్రంబు లొక్కచో విస్తరించి
చక్క జందురు మిసి మిని ధిక్కరించు
దివ్యమగు రాజకరంబు ------ (తపతీ, 1–93)

– అందుకే అంతటి సొబగుల పులుగుచే రాయబారం సాగింపచేశాడు గంగాధరుడు.

నవ్యవసంతుడైన సంవరణుని తపతికి వరుసగా నిర్ణయిస్తుంది ఆ మదన వాహనం. ఇది

ఏనాడో తీసుకున్నది కాదు. సంవరణుని గాంచిన ప్రథమ వకక్షణంలోనే తీసుకున్న నిర్ణయం. తపతి వర నిర్ణయార్థం బయలుదేరి ఫలమని భ్రమించి, మణిమయమైన సంవరణుని మణిబంధం మీదనే సేదతీరుతుంది. తపతీ సంవరణుల సాంగత్యమే కనుక చిలుక అన్వేషణ ఫలించి సంవరణుని చేరడం సంభమవుతుంది. ఇక దూతకార్యం నడపడంలో తన చాతుర్యాన్ని చూపించాలి– రాయబారం నడపడానికి ముందు సంవరణుని తపతికి తగిన వరుడిగా నిశ్చయించుకోవాలి. ఆ పని ముందే జరిగిపోయింది. సంవరణుని రూపసౌందర్యం మొదటి చూపులోనే గ్రహించింది. తనను సేదతీర్చి, ఆదరించడంతో ఆ రాజు సుగుణశీల సువ్యక్తమయ్యింది. ఈ అంశాలు చాలు సంవరణుని తపతికి పతిగా నిర్ణయించడానికి అందుకే నిర్ణయం తీసుకోవడం. అది అమలు పరచడం ఒకదానివెంట ఒకటి వేగంగా జరిగిపోయాయి.

రాయబారిగా వచ్చినవాడు ముందుగా నిర్వర్తించాల్సింది ఎవరు పంపగా ఏ కార్యనిరుపణార్థమై వచ్చాడో వివరించడం నిజానికి ఆశుకరాజం ఎవరి తరుపునా సంవరణుని దగ్గరకు రాలేదు. కాని వచ్చిన తరువాత దౌత్యం నిర్వహించి సూర్యసుతపట్ల వలపు కలిగేటట్లు చెయ్యాలని నిశ్చయించుకుంది. అందుకే తపతి తనను పంపకపోయినా తనకు చదువు నేర్పిన ఆ తరుణికి గురుదక్షిణగా తగిన వరుడి నిర్ణయించి సమర్పించదలచింది. తపతి జన్మ విశేషాన్ని సౌందర్యాతిశయాన్ని ముందుగా వివరించింది. నభోమణికి ప్రభవించిన ఆ కన్యకామణీ రత్నమునుండి పుట్టిన మరొక రత్నము వలె ఉన్నదట అంటే సూర్యదేవుని తేజోవెలాసాదులన్నిటినే పుణికి పుచ్చుకుని పుట్టిందని కవి వివరణ. గంగాధరుని ఈ వర్ణన శకుంతలోపాఖ్యానంలోని నన్నయ రచనను గుర్తుకు తెస్తుంది. దేవతా స్త్రీ అయినందువల్ల తపతి సౌందర్యాన్ని శిఖనఖ పర్యంతంగా వర్ణించి ఆగణమైన లావణ్యంతో విలసిల్లుతున్నదని వివరించి సంవరణుని మదిలో వలపు మొలకల్ని అంకురింపచేసింది. ఆ శు కశేషం. తపతి తనూవిధవాన్ని వివరిస్తూ 'పులుగడిగిన ముత్తియంబు పిలుపు దలిర్చన్' అని ఉపమించి, తన తెలుగు నుడికార ప్రయోగ ప్రతిభని ప్రదర్శించాడు గంగాధరకవి.

తన రాకకు కారణం ఆ సౌందర్యరాశి వరాన్వేషణమేనని రాజుకు తెలిపింది. కాని కేరళ, కొంకణాది రాజ్యాలెన్ని తిరిగినా, ఆ చిలుక కొరిక నెరవేరలేదుట? తరుణంలో అనుపమ రూపలావణ్య శోభితుడైన సంవరణుని సందర్శనంతో తన మనోరథం సిద్ధించిందని వివరించింది. దైవ నిర్ణయంకూడా అదేనని తెలియజేసి తపతికి కాదగినపతి అతడేనని అన్యాపదేశంగా తెలియబరచింది. 'రాజుని 'అంకపు జింకలేసి అముతాంశుని'గా అభివర్ణించింది. సంవరణుని సౌందర్యం చూసిన ముల్లోకాలలోని ఏ ముద్దు గుమ్మకైనా మదిలో మదన శరాలు నాటక మానవట అంటే అతని అందం కేవలం భూలోకానికే పరిమితం కాదు. సంవరణుని మించిన అందగాడు దేవలోకంలోనూ లేడని ఆ శుకరాజు అభిప్రాయం. అందుకే అమరలోకంలో సైతం దొరకని వరునికోసం భూలోకానికే దిగివచ్చింది. తపతి రూపవర్ణనకు ముగ్ధుడైన రాజుకు అతడే తపతి సౌందర్యానికి సరిజోడను

భావాన్ని స్వయంగా తన కార్యం నెరవేర్చుకుంది. దీనితో ఆ రాజకర రాయబారం సగం ముగిసినట్లే. ఇక మిగిలింది సంవరణుని నుంచి సమాధానం గ్రహించడం అది తపతికి నివేదించడం. అందుకే అంతటితో తన వాక్చాతురిని నిలిపివేసి, నిర్ణయాన్ని రాజుకు వదిలేసింది.

కం. చిలుకల పలుకులు రసములు
చిలుకును భువినేటి వారి చెవులకు జవులై
చిలుకలకొలికి ప్రసంగము
చిలుక ప్రశంసించెనేని చెప్పగనేలో (తపతీ,2-51)

చిలుకల కొలికి ప్రసంగం తేనెలొలికే చిలుక మాటల్లో వింటేనే మరింత చవి కలిగిస్తుందట! ఇది సంవరణుని భావన. అటువంటి చిలుక పలుకులతో అతడు తపతి గతచిత్తుడు కావడంలో ఆశ్చర్యం లేదు. అందుకే అంతటి ప్రతాపవంతుడు అతివేశల మనస్కుడైనాడు.

ఈ భావాన్ని చక్కటి ఆర్యాంగరన్యాసంతో అలంకరించి అందించడం గంగాధరునిక చెల్లింది. అమర కన్యల పొందు మర్త్యులు కసాధ్యమన్నది సంవరణుని సందేహం. గగనంలో విహరించే జాటల్తో పుడమిని కలువకు మైత్రీ సంభవించి నప్పుడు అదెందుకు సాధ్యంకాదని కవి సమర్థన. ఇంకా సంవరణునిలో ఏలేశమ్మోనా అనుమానం ఉందేమోననుకున్న చెలుక ఒక్కముక్కలో 'అంగన నీకు, నీవు మ యంగనకుందగు' నని వారిరువురి గుణసౌందర్యాదులలోని లక్షణ సామ్యాన్ని విశదపరచి రాజులో పూర్తి నమ్మకాన్ని కలిగిస్తుంది. కామిత సంసిద్ధి ఒనకూడుతుందని దేవించి తపతి దగ్గరకు తిరిగివెళ్తుంది. దేవచక్రం కనుక రాజుకు దీవెనలిచ్చింది. అయినా అంతటితో తన రాయబారం ముగిసినట్లు భావించలేదు. అందుకు కారణం అది ఎవరి పంపునా రాకపోవడమే. రాయబార కార్య నిర్వహణాన్ని కావాలనే సంకరించింది. దానిని పూర్తి చేయాల్సిన బాధ్యతా తనవెనే వేసుకుంది. రాజుకు తపతికి వలపుకలిగించడంతోపాటు, తపతి మనసును అతని వైపుకు మరలించడం కూడా తన బాధ్యతే అనుకుంది. అందుకే వెంటనే సప్తాశ్వుని సమ చేరుకుంది.

ఆ.వె. మేఘ మార్గమెక్కి మేరుశ్శైలము దాటి
మింటివాగునొరసి మిగుల మెజసి
తరతరంబయెగిరి తపతలతా తన్ని
చతికిమీద వ్రాలె శిలుకరాజు (తపతీ,3-20)

సద్విమర్శకులు కవి హృదయ దర్పణంలోకి తొంగిచూసి, అందులోంచి భావపరంపరలను తెలుసుకోగలిగి ఉంటారు. పాటిబండవారి ఉద్యేశం అదే. సంవరణుని చేతిమీద వాలిన చిలుక తపతి మణిబంధంమైన చేరడంతో, వారిరువురి కలయికకు ఆ చిలుకకారణ భూతమైందన్న మనోహరార్థాన్ని మేళవించి గంగాధరకవి హృదయాన్ని ఆవిస్కరించారు మాధవశర్మగారు.

కం. వచ్చిన పచ్చని పులుగున్
మచ్చిక మీఱంగ జూచి మణిబంధముపై
నచ్చుగ నిడి ముద్దాడుచు
నచ్చంచలనేత్ర పలికె నాదరమొప్పన్ (తపతీ, 3-21)

తపతి- సంవరణుని దగ్గర తపతి ప్రశంస చేసినట్టుగానే, తపతి చెంత సంవరణుని ప్రసంగం ప్రారంభించింది ఆ మదన వారువం కరిపురమేలే రాజుగా అతని నభివరించి-

తే.గీ. అతని రూపంబు గనుకొన్న యుక్తముఖులు
కడక నేతని వరియించు కన్యధన్య
యనుచు దమలోని వరియింప నవ్విభునకు
సంవరణ నామధేయంబు సఫలమయ్యె (తపతీ, 2-52)

ఆ రాజును వరించే కన్యధన్య అని, అంత జయంతాదులే అతని సౌందర్యశోభకు సాటిరారని తెలియజేసింది. మనోహరమైన చిత్తరువులెన్ని చిత్రించినా అతని ముగ్ధ మోహన రూపవిలాసాదులలో అవి సహస్రాంశాలుగా కనబడడం అసత్యం కాదని తెలిపి, ఆ తరుణి మదిలో మదన బీజాలు నాటింది. చివరగా 'పలుకులు వేయునేమిటికి? బంకరుహాయత చారునేత్ర యింపులను జగదుశకరణ మోహన దోహల రూపరేఖలన్ వలనుగ నకు నడనగ వచ్చును భారతవంశ రతుమున్, జలజనిభాస? యాతనికి సాబి దలంపగ నీవ చూడగన్' అంటుంది. రమణీయమైన రూపురేఖా విలసనాదులలో మోరిరువురు ఒకరికొకరు సాటి వస్తారని చెప్పి, తపతిని పూర్తిగా మన్మథ బాణాలకు గురిచేసింది. సంవరణుడు సంశయించినటుగానే తపత సందేహించింది. అంతటి మనోహరా కారునితో తనకు సాంగత్యం కూర్చమని ప్రాధేయపడుతుంది. ఆ నిరహంకార పూరితమైన పలుకులకు పరవశించిన ఆ చిలుక -

కం. నీ రూపం బెఱుగవుగా
కే రూపసి యెన నీకు నెనవచ్చునటే
వారాశి రాజకన్యా,
గౌర రమణి శతముఖ కాంతలలోనన్ (తపతీ, 3-39)

అని అభివర్ణిస్తుంది. దేవకాంతల తనూవిభవాన్ని తిరస్కరించే రూపని ఆ తపతి. మరి ఆ భూకాంతుడు రంభా ఊర్వశులను సైతం కన్నెత్తి చూడనివాడు ఆమె సౌందర్యానికి ముగ్ధుడై, ఆమెనే వరించాడని చిలుక వివరించడంతో అనుమానం అంతరించి, ఆ స్థానంలో అనురాగం అంకురిస్తుంది. ఈ అనురాగమే మదన వేదనకు దారితీసి, తపతిని విరహ బాధకు గురిచేస్తుంది. "తపతీ సంవరణుల నడుమ వలపు సంకురింప చేయుడంతో ముగిసిన చిలుక రాయబారం వారి వివాహపర్యంతం నేపధ్యంగా నిలిచి వారిని ముందుకు నడిపిస్తుంది. నాయికా నాయకులు వనంలో కలిసి ఒకరి

నౌకరు గుర్తించుకోవడం, దానితో వారిలో వలపు పెంపొందడం, అది సంవరణుని సూర్యోపాసనకు దారితీసి తపతీ సంవరణులు ఏకం కావడం – ఇవన్నీ ఒకదాని వెంట ఒకటి వెంట వెంటనే కార్యరూపం పొందడానికి మూలంగా రూపుదిద్దబడిందే ఈ రాజకర రాయబారం. అంతకు పూర్వం పరస్పరం తెలియని నాయికా నాయకుల మధ్య సయోధ్య సాగించి, వారిలో ఒకరి కోసం ఒకరు జన్మించారన్న భావమునేర్పరచి, ఆ మనోధైర్యంతో, ఆ ప్రచురశక్తితో వారు ముందుకు నడిచేటట్లుగా చేసి, కావ్యఫల సాఫల్యానికి సర్వశక్తులా సాయపడిన కల్పనమే శుక సందేశం. ఇది గంగాధరుని కల్పనానేకంలో నాయకమణిలాంటిదనడం న్యాయనిర్ణయమే అవుతుంది.

### 4.6.3 ఇతర కల్పనలు

గంగాధరుడు కల్పించిన ఇతర కల్పనలన శుక రాయబారాన్ని కేంద్రంగా చేసుకొని, దానిననుసరించినవే. వాటిలో శ్వేన మయూరముల ప్రస్తావన, తపతి చెలికత్తెల ప్రసక్తి, అరుంధతి దేవ ప్రవేశం మొదలైన వాటితోపాటుగా సంవరణుని వనవిహారం, నాయికా నాయకుల విరహవర్ణనలు, తపతి సంవరణుల వివాహవర్ణన అనేవి ప్రముఖమైనవి. తేన మయూరముల పోరాటాన్ని గంగాధరకవి గావించిన కల్పనగా అభివర్ణించారు పాటిబండ మాధవశర్మగారు! కాని తపతి సంవరణంలో రెండు పక్కుల మధ్య జరిగిన యుద్ధం వర్తితం కాలేదు.

కం. ఆ సాళువంబు గనుగొను
గాసముపై యాసమాని కడునుద్భవిడిన్
వేసరక నెమలి వలచిన
నాసాళ్యము వెంట నంటెనతి రోషమునన్ (తపతీ,4-41)

వెంట నంటిన సాళువాన్ని తప్పించుకోవడానికి నెమలి వేగంగా ఎగిరిపోయి, కనుమరుగు కావడం మాత్రమే వర్తించబడింది. దీనిలో వాటిని వెంబడిస్తూ వెళ్లిన సంవరణుడు తపతిని చూడడం తటస్థిస్తుంది. తపతి చెంతకు చేర్చడానికే. అంతటితో ఆ కల్పనోద్దేశం ముగుస్తుంది. నాయికావారుకుల సమాగమానికి తోడ్పడి, సాళ్య మయూరాల మధ్య పోరాటం ఇది. తపతి సంవరణులకు ఏకంచేయడమే ఈ కవి ముఖ్యోద్దేశం అనిపిస్తుంది.

### 4.6.4 చెలికత్తెల ప్రసక్తి

వన విహారానికి తపతిని వెనంటి వచ్చిన చెలికత్తెల ప్రసక్తి, మూలంలో గోచరించదు. తపతి సంవరణుల కలయిక సంభవించేవరకూ వారామెకు తోడుగా ఉన్నట్లు కనిపిస్తుంది. చెలికత్తెలతో కూడి తపతి విహరించేటపుడే వసంత ఋతు, జలక్రీడాదీ వర్షనలను కవి ప్రయోగించడం గమనార్హం– ప్రబంధ కవిత్వ లక్షణాలలో ప్రముఖమైంది. గంగాధరుడు చెలికత్తెలను ప్రవేశపెట్టడంలో ప్రబంధోచిత వర్ణనలు నిర్మించడమనే ఔచిత్యంగా కనిపిస్తుంది.

శా. ఓ కాంతామణి! నీవు వెమ్మనములో సూపించు
వేకారముల్ మాకుందెల,కయుండ, వెఱ్ఱెరవుగా మమ్మాను భావంతురే?
రాకాచంద్రుసిస్య! కాంక్రcబడి హరాశంపు నిటూము
కో కాంతంబున గుందనేమిటికి? నియిష్టం బెకింగింపవే (తపతీ,3-59)

చిలుక పలుకులతో తపతికి సంవరణుని వలపు కలిగింది. అది తరువాత విరహంగా మారింది. దానితో వ్యధచెందే చెలిని ఓదార్చడంలో చెలికత్తెల పాత్ర కనబడుతుంది.
తపతిని అనేక విధాల ఊరడించి, ఆమె ఇష్టాన్ని ఆమె మాటల్లోనే తెలుసుకొని

కం. లలనా! యింతటి పనికై
కలగంగా నేల వద్దు కనుసన్నలనే
మెలగం జేసెద నవ్విభు
తిలకుసినని యూరడించి తెచ్చిన యుంతన్ (తపతీ,3-64)

అని రాకుమారి వరించిన విభుడెంతటివాడైనా తెచ్చి ముందుంచుతామని తమ అభిమానాన్ని వ్యక్త పరుస్తారు. ఈ విధంగా వివిధ వర్ణనా ప్రయోగం కోసము నాయికా విరహ శమనం కోసము చెలికత్తెల పాత్ర చిత్రించబడింది. అటు ప్రబంధ లక్షణాలను ఇటు కథాగమనం –ఈ రెండింటికి ఏకకాలంలో తోడ్పడడానికై సృష్టించబడిన కల్పనగా దీనిని అభివర్ణించవచ్చు.

### 4.6.5 వర్ణనా వైదుష్యం

పుణ్యవస్తు వర్ణనా ప్రబంధ వర్ణనా ప్రాముఖ్యాన్ని వివరించాడు ప్రబంధకవి పింగళి సూరన. ప్రబంధం అనగానే స్మరించే ముఖ్యాంశాలు రెండు. ఒకటి వర్ణనా ప్రాముఖ్యమైతే' రెండవది రసప్రాధాన్యం.

తే.గీ. నగర ముఖ్యాష్ట దశ వర్ణనముల చేత
బరగునదియును భవ్య ప్రబంధమనగ

అష్టాదశ వర్ణనాత్మకమైనది ప్రబంధమని ఆలంకారికాభిప్రాయం. వర్ణన అంటే ఒక సన్నివేశం వివరించడం గాని ఒక సంఘటన విశ్లేషించడం గాని ఒక భావం ప్రకటించడం గాని కావచ్చు. ఇది వివిధాలుగా కనబడుతుంది. ఆది కథారూపం కావచ్చు. సన్నివేశ రూపం కావచ్చు. ప్రసంగ రూపం కావచ్చు. వస్తురూపం కావచ్చు. ఇన్ని ప్రయోగాలలోను వస్తు స్వరూప వర్ణనే ప్రబంధాలలో అధికంగా కనబడుతుంది. అందుకే గిరి నగరాది వర్ణనలు మాత్రమే వర్ణనలకు రూఢి ఏర్పడింది. కాని కేవల వస్తు వర్ణన మాత్రమే వర్ణన కాదనీ వాటిని లౌకిక దృష్టితో చూడక అంతర దృష్టితో చూసి పరిశీలించాలనే విశ్వనాథవారి మాట. అంటే ఏ విషయాన్నైనా విపులంగా రమణీయంగా వివరించడం వర్ణన అవుతుందని వారి అభిప్రాయం. కాని ప్రబంధ కవులు వర్ణనలు ప్రయోగించిన ఉద్దేశం భిన్నంగా కనబడుతుంది.

### 4.6.6 గంగాధరుని వర్ణనలు

ప్రబంధోచితమైన వర్ణనలు చేయడంలో గంగాధరునిది అందెవేసిన చేయి. ఈతని వర్ణనలు సుందరానుగుణంగా ప్రయోగింపబడడమేకాక దేనికది ప్రత్యేకతను సంతరించుకొన్నటువంటిది. ఈ కవి వివరించిన వాటిలో ఆలంకారికులు నిర్దేశించిన అష్టాదశ వర్ణనలలోనివేకాక అనేక ఇతర వర్ణనలు చోటు చేసుకోవడం విశేషం. ఇతని వర్ణనలన్ని తెలుగు నుడికారముల సొబగు కూర్చుకొని మనోహరంగా తిర్చిదిద్దబడినాయి.

### 4.6.7 ఉద్యానవన వర్ణనలు

ధీర లలిత నాయకులు సంగీతాది కళల పట్ల ఆసక్తితోపాటు, ప్రకృతి సౌందర్యారాధనను కలిగి ఉంటారు. ప్రబంధనాయకుడైన సంవరణుడు ధీరలలితుడు. అందుకే అతనికి అందంపట్ల ఆకర్షణ ఎక్కువ. అతని వనవిహారానికి కూడా కారణం అదే.

సీ. మాకంద మందార మల్లికామాలూర
మాతులుంగ మధూక మండితంబు
కర్పూర కదళికా కరవర కౌశిక
కందరాళ కదంబకాంతిదంబు
వాసంతికావలి వకుళ వంజుల దివ్య
వరవరిన వార వైభవంబు
రాజవృక్ష రసాల రాజాదనస్యల
రాజీవ రాజే విరాజితంబు
తే.గీ. నైన యాకేశివన విధికాంతరంబు
జొచ్చి కిసలిత ముకుళిత సుమితఫలిత
తరులతా విభ్రమంబుల సరయు నిలిచి
చాల జూపట్టే నవ్య వసంతుఁడనఁగ (తపతీ,1-84)

సహజకవి పోతనను తలపింప చేసే శబ్దాలంకార ప్రయోగం- వనవైభవాన్ని వర్ణించడానికి శబ్ద వైచిత్రిని సాధనంగా ఎన్నుకున్నాడు గంగాధరుడు. అందుకే వృత్యానుప్రాసలో వనశోభను వర్ణిస్తున్నాడు.

నాయకుని మనసు రంజింపచేస్తూ వింతసోయగాలులతో వెల్లివిరిసింది వనలక్ష్మి. ఆ ప్రకృతి సౌందర్యాన్ని చూసి మైమరచిపోయాడు సంవరణుడు. విరజాజి నవ్వులకు పరవశించాడు. మొల్ల పల్లవముల గిలిగింతలకు ముచ్చట పడ్డాడు. ఎండమావుల పులకింపులతో తాను పులకించాడు. రసాలవృక్షచ్ఛాయలో సేదతీరాడు. తరువాత ఆ చెట్టు నీడనే చిలుకరాజు తపతి విషయం రాజుకు వివరిస్తుంది. అందుకే గంగాధరుడు ఆ అమ్రవృక్ష వర్ణన కూడా విస్తృతంగా చేసి, తపతి సంవరణుల

విస్తృతంగా చేసి, తపతి సంవరణుల ప్రేమను దానిని రంగస్థలం చేశాడు. దానికి ప్రాధాన్యతనివ్వడానికి అన్నట్లు వనవర్ణననే "మాకందమందార" మని మావి తరువుతోనే ప్రారంభిస్తాడు.

నాయికానాయకుల పరిచయానికి రాచిలుక నేపథ్యంగా నిలిస్తే, నాయకునికి నాయిక ముచ్చట తెలియుచేయడానికి సుందరవనం ముఖ్య భూమికగా మలచబడింది.

### 4.6.8 ఋతువర్ణన

ప్రమోద జననారంభై రుపభోగెరధక్ విధిః
వసంతసఖినేతవ్యః నానా పుష్పప్రదర్శనాత్

వేరు వేరు విధాలుగా ఆనందం కలిగించే ఉపభోగ వస్తువులతో, నానా పుష్పప్రదర్శనలతో వసంత ఋతువు వర్ణించబడాలన్నది ఆద్యలంకారికుడైన భరతుని వివరణ – అష్టా దశ వర్ణనలలోనే ఋతువర్ణన ప్రబంధకవుల చేతిలో ప్రముఖంగా వసంత ఋతువర్ణనగా తీర్చిదిద్దబడింది. ఆదే విధంగా గంగాధరుడు తను గావించిన వసంత ఋతువర్ణనలో, భరతుడు వివరించిన విధానాన్ని అనుసరించాడు.

ఉ. అంత వసుంధరం గల వనావళిఁదోరణ గట్టి ఘుగ్నమే
మంతము, సుప్తా రుచిమంతము సంతత పాంథలోక హృ
చ్చింతము, మానినిజన విశేష దురంతము, దర్శితాఖిల
స్వాంతము, దీప్తిమంతము, వసంతము, గంధ తరంగవంతమ్మై (తపతీ,4-4)

శ్రవణ సుభగమైన శబ్దాలంకారంతో తన ఋతువర్ణనను ప్రారంభించాడు. రుచిమంతం, దీప్తిమంతం అయినదని ఆ వసంతకాలాన్ని మనోహరంగా వర్ణించాడు.

మలయమారుత మధుర వీచికలు, విరియబూచిన వనతరులు, మన్మధుని రాకను మృదువుగా తెలియపరుస్తున్నాయి. ఆ వన వృక్షాలు కుసుమరసాలతో భృంగధుని మంత్రాల సాక్షిగా మదనునికి పట్టాభిషేకం చేస్తునట్టున్నాయట!

కం. విరహుల గుండియులవయం
బరువడి ఝుళిపించు మరుని పట్నములనఁగన్

'గుండియ లవియు' – ఎంత చక్కని తెలుగు నుడికారం! విరహారుల గుండెలవిసి పోయేటట్లుగా తన కరవాలం ఝుళిపిస్తాడట! ఆ కాముని మోహనలీలకు గురి కాకుండా తప్పించుకోలేని ప్రేమికులు క్షణకాలపు ఎడబాటును సైతం భరించలేరని వర్ణిస్తున్నాడు కవి. మానవులేకాక వనదేవతలు కూడా ఆ వసంత శోభను చూసి వసంత మాడాలని కుతూహల పడుతున్నారు. కుసుమపరాగాన్ని ఒకరిపైన ఒకరు చల్లుకొని ఆ ప్రదేశాన్ని మరింత రాగరంజితం చేస్తున్నారు.

అంతటితో ఆగక గంగాధరుడు గగనచారులను కూడా భూమికి దించాడు. కిన్నెరలతో స్వరవీణలు మేళవింపచేసి, మన్మధుని ఘనవిజయాన్ని గీతికలుగా పాడించాడు. హిందోళ రాగంలో

సాగిన ఈ వర్ణన కవి సంగీతానురక్తిని వెల్లడిచేస్తుంది.

ఈ వసంత ఋతు వర్ణనలో నాయిక చేత పుష్పాపరిచయం చేయించడం ప్రబంధకవులకు పరిపాటి. ఈ పుష్పాపరిచయ వర్ణన కూడా ఋతువర్ణనలో భాగంగా చెప్పబడింది. నాయిక అయిన తపతి చెలికత్తెలతో కలసి భూలోకానికి రావడంతో ప్రారంభమవుతుంది. వసంత ఋతువర్ణన భువికేతెంచిన దేవకాంతలు అక్కడి తరుశోభను, పూసొబగులను చూసి ముగ్ధులై పుష్పాపచయానికి పూనుకుంటారు. పూలకు, స్త్రీలకు ఉన్న అనుబంధం అందరికి తెలిసిందే. పూలు, స్త్రీలు కూడా సౌందర్యానికి, సౌకుమార్యానికి ప్రతీకలు. అందుకే పువ్వుల అందానికి పులకించని పూచోడులుండరంటే అది అతిశయోక్తి కాదు. ఎదురుగా వికసించి విరబూసిన వీరికన్నెలను చూసిన ఓ కన్నెకన్నూ ఊరికే ఉండగలదు! అందుకే కోయాలనిపించింది. ఇక్కడ దేవకాంత అయిన తపతిలో మానవకాంతల మనఃప్రవృత్తి, గోచరిస్తుంది. ఒక మానవుని వరించి, మానవలోకంలో స్థిరంగా మానవకాంతగా మిగిలి పోతుందన్న భావనని భావిసూచకంగా పాఠకుల కందించడమే కవి మనోభావనమని అర్థమవుతుంది. పువ్వులు కోసే పడతుల వర్ణన కవి ఎంతో మనోహరంగా వివరించాడు–

సీ. కలహంసలేలకో యెలదోఁట కరుదెంచెఁ?
గావవి మందంపుగతులు గాని
తిమిరంబు లేలకో దేవమందె పొడక
గావవి కేశపకములు గాని
యచలంబు లేలకో యుల్లాడ దొడంగె
గావవి మెఱుఁగు జనవలు గాని
కొమ్మంచు లేలకో కొమరారె మధువేల?
గావవి శితకటాకములు గాని
తే.గీ. యెలమి నెలదీగ లేలకో మెలఁగఁ దొడఁగెఁ
గావవి సురాంగనా జనాంగములు గాని
యనుచు నితరులు తముగొని యాడసతులు
మిగుల గుసుమాపచయు కేలిదగిలి రవుడు (తపతీ,4–12)

కలహంస గమనలు, నలఘన వెణులు అయిన రనుదముణుల అందానికి అక్కడి జనులు ఆశ్చర్య చకితులవుతున్నారు. వారి శోభను విలాసాదులకు విచలితులవుతున్నారు. కలహంసలను కాదన గమన సౌందర్యం, తిమిరతతిని తిరస్కరించే కురులస్తారు. పర్వతాలను పరిహసించే వక్షోజసంపద, మెరుపు తీగెలను మించే కనుల కాంతి – వీటన్నింటిని దినమించి లతల లావణ్యంతో పాటు ఉట్టిపడే మేని సొబగు ఇవి చాలు చూచేవారి కళ్ళు మిరిమిట్లు గొలిపి, మంత్ర ముగ్ధుల్ని చేయడానికి.

గంగాధరుని శబ్దాలంకార ప్రయోగ ప్రతి అతని వర్ణనలో అడుగడుగునా దర్శనమిస్తుంది. చెలికత్తెలు మంజులభాషిణి అయిన తపతితో “చూతమటుంచు దగ్గడిన చూతము సిన్నిటనెంత చేసెనే?” చూద్దామని చెంతచేరితే ఆ చూతమెంత పనిచేసిందో చూశావా? అని ఆశ్చర్యపోతారు. ఇక్కడ ప్రయోగించబడిన యమకం పాఠకుల హృదయాన్ని ఆకట్టుకోకమానదు.

ఈ ఋతువర్ణన కేవల వర్షనారమె చేయబడింది కాదు. ఈ వర్ణన ద్వారా తపతిని భూలోకానికి రప్పించి, నాయక సమాగమం సిద్ధింపచేయడమేకాక, భూలోకపు బంధాలను, తపతికి సంవరణుని పట్లగల అనురాగాన్ని, అతని కానలేక ఆమెలో కలిగిన పరీతాపాన్ని, మనోవేదనని కళ్లకు కట్టినట్లు వివరించడం కనబడుతుంది.

### 4.6.9 చంద్రోదయ వర్ణన

సీ. అంధకారంబను గంధవారణముపై
గుప్పించు సింగంపుఁ గొదమయనగ,
వచికిగె నేసిన శయ్యా గృహంబుపై
నెలవు కొల్పిన సుధాకలశమనఁగ,
లాచి పాంథుల మీద లావలనే సిన
యలరు విల్లుని సంకుటరిగె యనఁ గ
బ్రాచీ దిశా కొంత పలికిఁగానుకఁగాఁగఁ
బన్నిన కపురపు గిన్నె యనఁగ,
తే.గీ. గగన గంగా తరంగిణి కమలపండ
మందు విహరింపఁబోవు రాయంచ యనఁగ,
మహిత నవషోడశ కళా సమగ్రుడగుచు
దూర్చు గుబ్బలి పైదోఁ చెఁ దుహినకరుఁడు (తపతీ,3-76)

గంగాధరుని చేతిలో చంద్రోదయం వర్ణన వింత అందాలను సంతరించుకొంది. శశాంకుడు సౌందర్యమూర్తి. వెన్నెల వెలుగులతో జగతిని ఆనంద పారవశ్యంలో ముంచి ఓలలాడిస్తాడు. ఆ రాకాచంద్రుని మధురోదయం ఎంత మనోహరమైందో వక్షించి, ఆనందించవలసిందే. ప్రాశన షోడశ కళలతో ప్రకాశిస్తున్నాడు శశాంకుడు. తూరుపు దిక్కున దివ్యకాంతులతో శోభించే తారాప్రియుడు అంధకార గజంపైకి లంఘించే మృగరాజువలె, ఇంద్రసతి శచదేవి శయ్యా మందిరంలో నిలిపిన అమృత భాండంవలె, పాంథులపై గురి చూసి విసిరిన మదవ బాణమువలె, మందాకిని తరంగిణిలో విహరింపబోవు రాజహంసవలె కాంతులీనుతున్నాడట! అంటే మృగరాజులోని గాంభీర్యం, అమృత జలంలోని మాధుర్యం, కుసుమబాణంలోని సౌకుమార్యం, రాజహంసలోని నైర్మద్యం ఆ ఇంద్రునిలో పొందుపరచబడినాయి.

నిజకాంతితో తమసమూహాన్ని పటాపంచలు చేసి వెలుగురేఖలు నింపుతున్నాడు నిండుచందురుడు. ఇందులో ఒక విశేషం దాగి ఉంది. చంద్రునికి రాజన్న నామాంతరం ఉన్నది. లోకపు చీకటి పారద్రోలి, వెలుగు వెన్నెల ప్రసరింపచేయడంలో దుష్టశిక్షణ, శిష్టరక్షణ క్రియలను కనబరచి తన నృపధర్మాన్ని నెరవేరుస్తున్నాడు. ధర్మ వివరణ కూడా వర్ణనల ద్వారా చేయవచ్చని ఇందుమూలంగా తెలుస్తున్నది.

చం. అమృతమయ స్వరూపు డనయంబును సత్పథవర్తి, చంద్రశ
బము నన్మృతంబు జేరడొక పట్టున నంచు జనుల్ నుతింపనో
హిమకర! యా ప్రశంస మఱి యెన్నుక మిన్నక వేటఁబుచ్చి యీ
క్రమమున బాంధ సంఘములఁగాఁకల నేఁచఁగ నీకు(బాడియే (తపతీ,3–87)

సూర్యపుత్రి ఆ పాట కాకను సైతం భరించలేకపోయింది. అందుకే విరహబాధ ఎంతటి వారికైనా సహించశక్యం కాదంటే అది సత్యదూరంకాదు. అమృత రూపుడైన చంద్రుడు తన రూపానికి, నామానికి కూడా కళంకం తెచ్చుకొన్నాడని, దానికి కారణం విరహారులను తన కిరణాలతో నొప్పించడమేననే తెలుస్తుంది.

## 4.6.10 విరహ వర్ణన

ఈ విరహవర్తన నాయికపరంగాను, నాయకపరంగాను చేయబడింది. శుకసందేశంతో సంవరణుడు తపతీగత చిత్తుడై విరహాతురుడైతే, రాజకరం ద్వారా సంవరణుని సౌందర్య విశేషాలను విని తపతి విరహవేదన చెందడం వర్ణించబడింది.

## 4.6.11 నాయక విరహ వర్ణన

**కావ్య నాయకులు (48)**

**ధీరోదాత్తుడు** | **ధీరోద్ధతుడు** | **ధీరశాంతుడు** | **ధీరలలితుడు**

కావ్యనాయకులు ప్రధానంగా 4 రకాలు. వీరు కావ్యంలో ప్రధాన నాయకులుగా ఉంటారు. వీరి ద్వారా కావ్యం మొత్తం నడుస్తుంది. మన పూర్వీకులు ఈ కావ్య నాయకులు లక్షణాలు తెలియజేశారు. ఉన్నతవంశం, దానశీలత, ధర్మ పరాయణత, దేవతా స్వరూపం కలిగి ఉండడం. కావ్యం నాయకులు మొత్తం 48 రకాలు. ఇందులో అనుకూలుడు, దక్షిణుడు, శరుడు, దృష్ఠుడు, ఉత్తముడు, మధ్యముడు, అధముడు అని విభజించి మొత్తం 48 రకాలు చెప్పారు.

తపతీసంవరణోపాఖ్యానంలో నాయకుడు ధీరోదాత్తుడుగా కనిపిస్తాడు. సంవరణుడు చిలుక మాటలకు ముగ్ధుడవుతాడు. తపతీ సౌందర్యవర్ణనకు పరవశుడై, శ్రీ ఆమెపై అనురాగం పెంచుకుంటాడు. ఒకరికొకరు తగిన వారని రాచిలుక వివరించినప్పటికి సమాధానపడలేకపోతాడు.

సీ. సొబగుఁదనంబున చూడ జాలని కంతు
డింతి జేకూర్చునే యేర్చు గాక!
పేరామనియు వాని గారాపు నెచ్చెలి
చెలిజూడనిచ్చునే చెంతనైన!
నొక పక్షమున జూడ నుబ్బరి చంద్రుండు
సుందరి గూర్చుట సందియంబు
మలయమారుతమైన మెలతదెచనటన్న
గానరాదదియును గాలిమాట
తే.గీ. యిల పంగల పలుగాకు లెల్లగూడి
ప్రోదినేయంగ బెరిగిన పులుగువర
లీపికంబులు చాలలే విష్ఫలనులకు
జెలువఁ గూర్చిన మతినీకె చెల్లుగాక (తపతీ,2-80)

కంత, వసంతాదులు శశాంక మలయ మారుతాదులు వీరెవరూ తమ సమాగమానికి తోడ్పడరని, మిక్కిలి ఆటంకాలు అవుతారని వాపోతాడు సంవరణుడు. తన విరహ బాధను రెట్టింపు చేసే ఆ శరీరుని పరివారపు సహాయం తాను అవేక్షించడం లేదని తెలియజేస్తాడు. ఆ తరుణమణితోనము కూర్చే బాధ్యత నీదేనని వేడుకుంటాడు.

### 4.6.12 నాయికా విరహ వర్ణన

**కావ్య నాయికలు**

**స్వీయ** **అన్య** **సామాన్య**

కావ్య నాయికలు ప్రధానంగా 3 రకాలు. లజ్జ, పాతివ్రత్యం, సౌందర్యం కలిగి అగ్ని సాక్షిగా పెండ్లి చేసుకున్న ఉత్తమురాలు ఉన్న నాయికను స్వీయ అంటారు. అప్పుడే అంకురించిన యౌవనం రతిలో ప్రతికూలత, అధిక లజ్జ గల నాయిక ముగ్ధ. సర్వ సాధారణ స్త్రీ, ధీరురాలు, కళాకుశల ప్రకరణంలో గల నాయికను సామాన్య అంటారు. మొత్తం కావ్య నాయికలు 128.

తపతీసంవరణోపాఖ్యానంలో తపతి స్వీయ నాయికగా కనిపిస్తుంది. తనూ విలాసాదులను సంవరణునికి చేరవేసినట్లే, సంవరణుని సౌందర్య విశేషాలను తపతి చెవినవేస్తుంది గంగాధరుని గారాల చిలుక- రాజు రూపవర్ణనతోనే తపతి మదిలో మదన బాణాలు నాటుకున్నాయి.

ఆ.వె. అనెడు చిలుక పలుకు లాలించి యూలించి
ధరణి పాలు రూపుదలఁచి తలఁచి
పంచబాణ బాణ పంచకం బెదనాట

దపతి యగుచునపుడుఁదపతి పలికె (తపతీ,3-42)

దాసితో వర దక్షిణను గురు దక్షిణగా ఇమ్మంటుంది. అనుకున్న విషయం తపతికి వెన్నవించి తనదారి చూసుకుంటుంది చిలుక. అప్పుడు మొదలైంది తపతిలో మదనవేదన కుసుమాస్తుడు తన పంచ బాణాలైన అరవింద, అశోక, చూత, నవమలినా, నీలోత్పలాలను గురిచూసి సంధించడంతో తపతిలో దశమావస్త, గోచరించింది. మదనుడు విడిచిపెట్టిన ఒక్కొక్క బాణం ఒక్కొక్క ప్రదేశాన నాటుకొని విరహబాధని పదిరెట్లు చేశాయి.

### 4.6.13 వివాహ వర్ణన

వివాహమనేది స్త్రీ పురుషుల జీవితంలో ఒక మధుర ఘట్టం. ఆ మాధుర్యాన్ని వారి జీవితాలలో మిగల్చడానికే వివాహవేళలో అనేక అంశాలను ఏర్పరచుకున్నారు తెలుగు వారు. వాడిలో ఒక్కటి కూడా మరచిపోకుండా తెలుగువారి సంప్రదాయానుసారం దిన చతుష్కయంబు సాంగంబుగా తపతీ సంవరణుల వివాహం జరిపిస్తాడు గంగాధరుడు.

కం. అంగుళములు చలియింపఁగ
బొంగుచు సర్వాంగములను బులకలు మొలువన్
శృంగార నాయకుండొగి
మంగళసూత్రంబుగట్టె మదవతి యుఋతన్ (తపతీ,5-63)

శృంగార నాయకుడైన సంవరణుడు పులకాంకితుడై తపతి మెడలో మంగళ సూత్రం ముడివేశాడు. జీవితంలో మరవలేని మధురఘట్టం ఇది. ఆ తరుణంలో కలిగే తీయని భావనలను మనసుకి హత్తుకునేట్లు వివరించడానికే "అంగుళములు చలియింపగ పొంగుచు సర్వాంగములను పులకలు మొలువన్" అని తెలియచేస్తాడు. మాటల్లో వెలిబుచ్చలేని భావం శరీరాంగాల ద్వారా వ్యక్తం చేయబడుతుంది. అందుకే వధూవరుల తనువులో వారి మనోభావాలు ప్రతిబింబించే పులకలు చెలరేగాయని మనోరంజకంగా వివరిస్తాడు గంగాధరుడు.

## 4.7 పొన్నగంటి తెలగన్న

తెలుగులో వచ్చిన యయాతి చరిత్ర ఒక్క తెలుగు భాషలోనే కాదు. ఇతర భాష సాహిత్యంలో సైతం పాలుపంచుకుంది. ఈ యయాతి చరిత్రను ఇతర భాష కవులు కూడా స్వీకరించి వారి వారి కోణంలో ఆ కావ్యానికి ఆవిష్కరించారు.

**గిరీష్ కర్నాడ్** ఇతడు రచించిన "యయాతి" నాటకానికి 1998 సంవత్సరానికి "జ్ఞానపీఠ్" అవార్డు లభించింది. ఈ నాటకం కన్నడ భాషకు ఒక గర్వకారణంగా చెప్పవచ్చు.

మరాఠీ భాషలో ఖండేకర్ రచించిన నవల "యయాతి" మరాఠీ సాహిత్యంతో పరిచయమున్న ప్రతి వ్యక్తికి మదిలో మెదిలే గ్రంథం. ఈ గ్రంథానికి కూడా 1974 సంవత్సరంలో "జ్ఞానపీఠ్ అవార్డ్" లభించింది.

సంస్కృత భాషలో రుద్రదేవుడు 'యయాతి చరితం' అనే గంథాన్ని రచించాడు. ఈ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించినది రామకోటిశాస్త్రిగారు. కాకతీయరాజైన రెండవ ప్రతాప రుద్రుడే దీనిని రచించినట్టు పీఠికలో తెలియజేశారు.

సుప్రసిద్ధ మహాకవి రవీంద్రనాథ్ ఠాగుర్ బెంగాలీ భాషలో "కచ్ దేవయాని" ఏకాంకిక రచించాడు.

ఎమ్.బి.వి.ఎ.ఆర్ శర్మ హిందీ భాషలో "కచ్ దేవయాని"ని ఖండకావ్యంగా రచించాడు.

ఈ కవి రచన శైలి మొదలైనవి చాలా చక్కగా ఉన్నది.
శైలి తెలియుటకయి యయాతిచరిత్రములోని రెండు పద్యముల నిందుదాహరించుచున్నాను

ఉ॥ పిన్నవుగాన నీవు కడుబ్రేముడి ముంగిటిలోన దిమ్మరన్
నిన్నబలెం దలంపబడు నీ విటనిల్చిన పెక్కు లేండ్లు మా
కన్నును వాచు నీ మొగము గానక యెప్పుడు జూడకున్న నా
యన్న యిదేటి కీతమక మారసిచూచిన వింతవాడవే

ఉ॥ తొంగలిపువ్వుదేనియల దూకొని మత్తరి తుమ్మెదల్ పయిన్
బొంగుచు వ్రాల నా ప్పెనగ బూచినపొన్న గడంగికాంచి మున్
మ్రింగినయావిసంబు వెస మీదికి బిచ్చిలు వేడికంటియా
జంగమటంచు మ్రొక్కె నొకచాన నెలంతలు చూచి నవ్వగన్

## 4.8 తెలగన్న కవితా చిత్రణ

భాషాపరంగా కొత్త ప్రయోగం చేసి అచ్చ తెనుగులో కావ్యరచన చేయడం ద్వారా తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ఎన్నో పదాలను సంస్కృతం నుండి అచ్చతెలుగులోనికి మార్చాడు. సామాన్యులు పయోగించే అనేక పదాలను కావ్యబద్ధం చేశాడు.

## 4.9 పాత్రోచిత భాష

చెంచులు యయాతితో మాట్లాడినప్పుడు చెంచువారి వ్యావహారిక పదాలనే ఉపయోగించి ఔచిత్యాన్ని సాధించాడు.

కం. ఏటికి జెప్పగ సామీ?
మీటిన జమురొలుకునట్టి మొగములు మిగులన్
గాటమ్ములైన యమ్ములు
నాటక తిరుగాడు బొలము లన్నియు తామై (యయాతి, 1-108)

పద్యపు ఎత్తుగడలో చెంచుల యాస స్పష్టంగా తెలుస్తుంది. భాషలోనూ, భావంలోనూ చెంచుల మనోభావాన్ని కళ్ళముందుంచుతుంది ఈ పద్యం.

### 4.10 వర్ణనలు

తెలగన ఏది వర్ణించినా స్వాభాపకంగా ఉంటుంది. యయాతి వేటకు వెళ్ళినప్పుడు తీసుక పోయిన వలలను ఇలా తెలుపుతాడు –

తే.గీ. లేటి వలలును మేటి కుందేటి వలలు
న్నెక వలలును సవదండ వలలు దొడ్డ
వలలు బందిఅవలలును బలువు మకిల
వలలు మొదలుగ గలిగిన వలలు మరియు (యయాతి, 1–110)

ఆయా కాలలలో ఆయా నూతన వస్తువులకున్ను, నూతన భావములకు సంబంధించిన పదములను శిష్టవ్యవహారలను సేకరించి భాషాసేవ చెయ్యడము తెలుగువారి విధి. అవి మన జీవితాలనుంచి వస్తాయి.

తెలగన నిత్యవ్యవహారంలోని ఎన్నో వస్తువులను కావ్యబద్ధం చేసిన భాషాసేవకుడు.

### 4.11 స్త్రీ వర్ణన

శర్మిష్ఠా దేవయానులను ఎంతో మనోహరంగా వర్ణించాడు–

సీ. తమ్ములు చుక్కలు తాబేళ్ళు మరుపోడు
ల్పసిడి యనంటులు నిసుకతిప్ప
సుర చదల్ బంగారు కడవలు తీలియ
ల్చివురు చిందంబు వనందే యద్ద
ములు తలిర్వెన్నెల మొల్లమొగ్గలు నువ్వ
బువ్వ మీలు ననతూపులును విండ్లు
నరతొగదొర నోగ సిరివ్రాత చెబవముల్
రహమించు జేజేల రాచరాలు

తే.గీ. వివికదా పోలికలు చూడ నింతులందు
నొడలి మొప్పులు కొనియాడు చున్న యెడల
నవి బెడంగుగ నీ చానయందు సాటి
సేయ వచ్చిన నేరికి సిగ్గు గాదె (యయాతి, 4–33)

ప్రబంధ కవుల వలె అంగాంగ వర్ణన గావించాడ తెలగన్న.

### 4.12 రస చిత్రణ

కావ్యానికి శృంగారరసమే ప్రధానంగా ఉండాలని లాక్షణికులు తెలిపారు. అత్యంత ఆనందాన్ని కలిగించేది కావ్యం కాబట్టి దీన్ని రసరాజముగా గుర్తించారు. యయాత చరిత్రను తెలుగు కావ్యంగా తీర్చిదిద్దాలనుకొన్న తెలగన్న కూడా తన కావ్యానికి ప్రధానరసంగా శృంగారాన్నే గ్రహించాడు. దీని

బట్టి ఈ యుగంపై ప్రబంధయుగ ప్రభావం ఉందని తెలుస్తుంది. యయాతి దేవయానిల శృంగారాన్ని వర్ణిస్తూ –

చం. పనుపడ కూర్మి నొక్కొక్క నెపంబున జెక్కులు గొప్పు గుబ్బలం
గనుగవయంటి సబ్బితి దగందొలగించుచు బాన్పు జేర్చి నే
ర్పున జెలి గౌగిటం బొదివి పొందె గడంగడు సేదదీర్చుచు
న్నన విలుకాడు సంతసమునం దన పూనిక మౌట కుబ్బుచునే

(యయాతి, 5–25)

కావ్యంలో అగాంగ వర్ణన ఔచిత్యవంతంగా ఉండి రసోల్లాసం కలిగిస్తుంది. శృంగారం అంగిరసంగా, వీర కరుణాదులు అంగరసాలుగా వర్ణించబడ్డాయి. వేట వర్ణనలో వీరరసం అడుగడుగునా వర్ణించబడింది

కం. పొడిచిన నేజా వెంటనె
వడిబై కొని చౌకళించి వచ్చిన పులుల
న్మెడలెడలించెను బెడిదపు
టడిదంబున నేల కప్పి నట్టుగ నుండన్ (యయాతి, 2–29)

శాంతరస ప్రధానమైన యయాతి చరిత్రను శృంగార ప్రధానమైన కావ్యంగా మార్చాడు తెలగన్న.

### 4.13 అలంకార చిత్రణ

కావ్యశోభను కలిగించేవే అలంకారాలు అని దండి అలంకార ప్రాధాన్యతను వివరించాడు. యయాతి చరిత్రలో కావ్యమంతటా ఉత్ప్రేక్ష స్వభావోక్తులు ఇతోధిక శోభనిచ్చాయి.
దేవయాని జలకమాడుతుండగా–

తే.గీ. చల్లులాడగ నప్పుడు చదలనెగసి
మగుడ తెలినీటి తుంపరల్ తగియె చూడ
వారి నీరాటకును మెచ్చి వలపురాయ
దాని కురియించు పువ్వుల వానలనగ (యయాతి, 1–65)

నీటి తుంపురులను పూలవానగా ఉత్ప్రేక్షగా చెప్పాడు. స్వభావోక్తి తెలగన్న కావ్యాన్ని పరిపుష్టం చేసింది.

చం. చెదిరిన ముంగురుల్ నగవు చిందెడు మోములు జిట్లు గంధముల్
పెదవుల కెంపులున్ నుదుట చేరిన కపుపు సొల్పు జూపులున్
నిదురలు లేమి కన్గానల నిండిన జాజు తెలర్చుచుండగా
బొదరిలు వెళ్ళి వచ్చె వలపుల్ తగవింతియు రాచవేల్పుతోన్

(యయాతి, 5–149)

## 4.14 వివాహ వ్యవస్థ

ఎనిమిది సంవత్సరాల ఈ అమ్మాయిని కొడుకులా పెంచాను. స్నేహంతో ఆమెను చూసుకోవాలని తండ్రి అర్థించడం వేదకాలం నుండే కనిపిస్తుంది.

యయాతి చరిత్ర ద్వారా ఆనాటి సమాజం వివాహానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలుస్తుంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనే నాలుగు జాతులవారు క్రమంగా ఉన్నతులు. వీరందరి దృష్టిలో ప్రతిలోమ వివాహం నీచమైందే. కచుడు దేవయానిని శపించడంద్వారా ఆనాటి కాలపు సమాజంలో ప్రతిలోమ వివాహాన్ని ఎంత నీచంగా భావించేవారో తెలుస్తుంది. వీరి వివాహానికై శుకుడు ప్రత్యేకంగా వరం ఆనాటి సమాజం వివాహ విషయంలో భ్రష్టు పట్టకుండా ఉండేందుకై చర్య తీససుకున్నాడు.

## 4.15 ప్రధాన పాత్రలు

యయాతి, దేవయాని, శర్మిష్ఠ, శుక్రుడు, కచుడు. కథాదృష్టితో వృషపర్వునిది ప్రధానపాత్ర అయినప్పటికీ చిన్నపాత్రగా తీర్చిదిద్దబడింది. యదు, తుర్వసులు, ద్రుహ్యు, అను, పూరులు ప్రోస్తావిక పాత్రలు. దేవతలు, సహస్రకన్యలు పాత్రలుగా మనం గ్రహించవచ్చు. పరిమితమైన సాహిత్య ప్రక్రియను అనుసరించి కొందరు కవులు కొన్ని పాత్రులను పెంచగా మరికొందరు తగ్గించారు.

తెలగన్న తన గ్రంథాన్ని కావ్యంగా రాయదలచి రామాయణ కథను అంతర్గర్భితం చేసి రాముడు, సీత, లక్ష్మణుడు, రావణుడు, కుంభకర్ణుడు, విభీషణుడు, రంభ, తాటకి, గుహుడు, జాబాలి అనే పాత్రులను రామయణ కథలో ప్రస్తావించి యయాత, దేవయాని మొదలైన పాత్రులను భారతంనుండి యదాతథంగా గ్రహించాడు. శుక్రుని భార్యను కూడా సృష్టించి వైశిష్ట్యాన్ని ప్రదర్శించాడు తెలగన్న. ఇతర భాషల్లో యయాతి చరిత్రులు తెలుగులో అంత పుసిద్ధం కాకపోయిన యయాతి చరిత్ర ఇతరభాషల్లో ఉత్తమసాహితీ స్థానాన్ని సంపాదించింది.

## 4.16 తెలగన్న కథాకథనశిల్పం

పొన్నికంటి తెలగనార్యుని రచన "యయాతి చరిత్ర". మూడు భూమికలలో వ్యక్తమౌతుంది. రచయిత రచనా వైలక్షణం ఒకటి తత్కాల చైతన్యంలోని ప్రధాన లక్షీణాలన్నింటినీ ప్రస్ఫుటం చేయగల గాఢత్వం రెండోవి, మూడోరి దేశకాలాలకు అతీతంగా. మానవీయ చైతన్య లక్షణాలకు రూపు కట్టించే శక్తి ఈ రచనలో ఉంది.

తన రచనను గురించి బాగా ఆలోచించే ఆరంభించాలో మరీ మరీ ప్రారంభిస్తాడు. కావ్యాన్ని లోచించి పూనుకుంటాడు. అదే కృత్యాద్యవస్థ ఆరంభించిన తీరు, కథను నడిపిన తీరు. ఒక్కొక్క పాత్రపై తన ఇష్టాయిష్టాను కథలో ఆత్మీయతా ముద్ర దాదాపు అంతటా ఉంటుంది. కథలో చేసిన మార్పులు తెలపన్న తెలియకనే తెలిపాడు. భారతంలో ఉన్న యయాతి చరిత్రను తీసుకుని కథా వస్తువు తెలగనార్యుడు. చాలా మార్పులు చేశాడు. ఒకే కావ్యంలో రామాయణం, యయాతి చరిత్రలను

నిలబద్ధం చేసి వైశిష్ట్యాన్ని పొందాడు. ఇది కథాకథన సంవిధానం సంపూర్ణ స్వతంత్రపద్ధతి. స్థూలంగా భారతకథను గ్రహించినప్పటికీ స్వేచ్ఛను బహుముఖాలుగా ప్రదర్శించాడు.

కం. మున్నెవ్వరు నొడవని
తెన్నిడే కడు మీరి మచ్చతెనుగు కబ్బ నీ
చెన్నిక మీలిగి జెప్పిన
చిన్నం బొగడంగ గలడె నెలతాల్పయినర్ (యయాతి, 1-11)

అన్నటువంటి తెలగనార్యుని పలుకులు అక్షర సత్యాలు.

### 4.17 కావ్యప్రయోజనాలు

యశస్సు, అర్థం, వ్యవహారజ్ఞానం, అమంగళ పరిహారం, పరమానందం, ఉపదేశం ఇవన్నీ కావ్యం వల్ల కలిగే కావ్య ప్రయోజనాలు. వ్యాస రచిత భారతానికి కూడా ఈ ప్రయోజనాలు అన్వయించుకోవచ్చు. వ్యాసుని లక్ష్యం ధర్మోపదేశం. భారతాంతర్గతమైన ధర్మోపదేశమే లక్ష్యంగా యయాతి చరిత్ర కూడా జరిగింది. యయాతి చరిత్ర తాన్నే ప్రతిబింబిస్తుంది. వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తాయి. ఇందులో ప్రధాన వృత్తాంత పాత్రలు అయిన శుక్రుడు, భర్తకోసల మూర్తీభవించిన శర్మిష్ఠ, కుమార్తెను దేవయానికి దాసిగా ఆరాటపడే దేవయాని తన జాతివారి క్షేమంకోసం చేసిన వృషపర్వుడు, తండ్రి, కోరిక తీర్చడానికి యవ్వనాన్ని ధారపోసిన పూరుడు వీరందరితో పాటు రాజనీతిపరుడు నిర్మోహ మాటస్తుడు, ధర్మశీలి లోకరీతిని ప్రదర్శించే పాత్రలే.

ఈ కథలో ధర్మాధర్మ చర్చ ఎంత ఉన్నప్పటికీ కవి వైవాహిక ధర్మాన్ని ఉపదేశాన్ని ఆలంబనగా గ్రహించి గొప్పగా చాటాడు. లోకానికి స్త్రీ పురుషులు ఉండకూడదని ఎటువంటి పరిస్థితిలోనూ ధర్మకావ్యం ప్రబోధిస్తుంది. బాహ్యంగా దేవయాని, శర్మిష్ఠ ధర్మతత్రజ్ఞులే. తనను ఋతుకాలంలో సంగమించమని ఇలా అంటుంది యయాతి శర్మిష్ఠ వేడుతూ -

కం. చనుబొంకగ ప్రాణంత్యయ
మున సర్వధనాపహరణమున
చ్చిన విప్రార్థమున వధూ
జన సంగమము... వివాహసమయములందున్ (యయాతి, 3-177)

ఈ పదింటియందు అనుసరించే అసత్యదోషం లేదంటుంది. శర్మిష్ఠను పొంది సంతానం ప్రసాదిస్తాడు యయాతి దేవయానిని ధర్మం అంగీకరించదని వివాహం చేసుకోవడానికి తెలిసి ధర్మవిరోధం లేకుండునట్లు వరం పొందాకనే అంగీకరిస్తాడు. దేవయాని, శర్మిష్ఠలతో యయాతికి గల వైవాహిక గ్రహించి లోకానికి ఉదాత్తమైన బంధాన్ని ఉపదేశించాడు.

మానవజీవితంలో ముఖ్యమైన భార్యాభర్తల సంబంధాన్ని ప్రధానం చేసి వివరించడం ఈ కావ్యంలోని ప్రత్యేకత. భార్యాభర్తల మధ్య సంబంధాన్ని కథాంశంగా గ్రహించడం వలన మనుచరిత్ర,

వసుచరిత్ర మొదలైన కృతులకు మిగతా గ్రంథాలకంటే అధిక ప్రాధాన్యం లభించింది.

తెలగన్న చిత్రించిన దేవయాని ఆమెను దేవయాని తెలగనాచార్యులు అభిమానపాత్ర అనవచ్చు. అచ్చమైన తెలుగింటి ఆడపడుచుగా మార్చి వ్యాసుడు, నన్నయ, పోతనలు స్వీస్వాభావిక ఆమెను తెనుగు గడ్డపైకి తెచ్చి ధర్మాలను రంగరించి పెళ్ళి చేశాడు తెలగన్న. ఆమె వ్యక్తిత్వానికి సద్గుణాలను ఆపాదించాడు. శర్మిష్ఠ, దేవయాని జలకాలాడి ఒడ్డుకు వస్తారు. దేవయాని పొరపాటుగా శర్మిష్ఠ బట్టలను కట్టుకుంటుంది. దేవయాని శాంతమూర్తిత్వం ఇక్కడ స్పష్టమౌతుంది. తన నిర్ణయంపై ఉన్న ఆత్మవిశ్వాసం తెలుస్తుంది.

పలుమారు నిందువత్తురు
దొలుత నినుం జూచి మెరుగ దొయ్యలి నీకుం
గులమెయ్యది పేరెయ్యది
యలకొమ్మయు నీవు నేమి యగుదురు వావిన్ (యయాతి, 4-55)

అప్పుడు దేవయాని 'మీరు నన్ను ఎరుగుదురు" అని, శర్మిష్ఠను తోడి సవతిగా మౌనంగా పరిచయం చేస్తుంది. అంతేకాక ఆమెను స్వీకరించుమంటుంది. యయాతి మనసును గ్రహిస్తుంది. 'మన ఇద్దరి వివాహం అధర్మమవుతుందని భారతంలో యయాతి అనుకున్నా దేవయాని ఊహిస్తుంది. ఆ మాటలు మదిలో చింత ఉంటే ఇది సరియైనదని ఒప్పిస్తాను" అంటుంది. దేవయాని వివాహఘట్టాన్ని తెలగన్న అద్భుతంగా తీర్చిదిద్దాడు. వివాహ సనాగ్రహాన్ని వివరిస్తూ-

తమ్మి కెంపుల పంజుల కమ్మిదోయి
చేర చుక్కయు ముంగర చెవుల పువులు
బవిరలును గొప్పు వలయును బడతి యోర్తు
దిద్దె కస్తురి నామంబు తీర్చినోర్తు (యయాతి, 4-90)

తెలుగింటి పడుచు వివాహానికి ఎంతటి సన్నాహాన్ని చేస్తారో, ఏ అలంకారాలు పెడతాడో అవన్నీ చేయించాడ తెలగనాచార్యులు.

## 4.18 సామాజిక జీవన చిత్రణ

ఏ సాహిత్యమైనా రచనాకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రత్యక్షంగా అన్ని రకాల రచనలలో సహజంగా జరిగేదే. సమాజ దృష్టిగల సాహిత్యకారుల ఇంకాస్త ఎక్కువేనని చెప్పవచ్చు. చాలాకాలం వరకు తెలుగుసాహిత్యం సంస్కృత అనువాదమో, అనుసరణమో చేసి రచించలేవు చాలా కాలపు సాహిత్యానికి ప్రాచీన సంస్కృత సాహిత్యం సమాజాన్ని కూడా దర్శింపజేసినట్టా తదనుగుణంగా సాహిత్యం అనుసరణకాలీన సమాజాన్ని ప్రతిబింబించింది.

ప్రాచీన కాలంలో వెలువడ్డ సంస్కృత సాహిత్యం రాచరిక వ్యవస్థకు ముందుపీట వేసి గ్రామీణులు ఆనాటి పాలనా విధానం సమాజంలోని విస్మరించింది. తద్వారా శిక్షలు, నేరాలు,

ధర్మాలు, ఉద్యోగవ్యవస్థ మొదలైన వాటిని విభిన్న విధాలుగా ఆనాటి సాహిత్యం ద్వారా గమనించవచ్చు. అనువాద రచయితలు ముఖ్యంగా తెలుగు అను చాలావరకు గ్రామీణ జీవితాన్ని అనుభవించిన తమ రచనల్లో గ్రామాన్ని బహుకోణాల్లో వాదకారులువారే. వీరు చిత్రించగలిగారు.

అనంతరం తెలుగులో అనేక కావ్యాలు గ్రామీణ వాతావరణాన్ని సంపూర్ణంగా ఒకటి లేదు. చిత్రించే కావ్యం ఇది. దీనికి కారణం కథావస్తువు సంబంధి కావటమే అయినప్పటికీ సుసారంగా సమాజాన్ని ప్రస్తావిస్తున్న అంశాన్నే ధ్వనిస్తుంది. ఎక్కువగా పురాణ ఎన్నో చోట్ల సందర్భాన్ని చాటారు.

ఆకాశాన్ని చుంబించే భవనాలు వచ్చి వెళ్ళే భవనపు ఊర్ధ్వ ప్రకారాలను సందర్భాలలో వర్ణనలు ఉన్నట్టు మాత్రం ఎలా ఉన్నప్పటికీ తెలుస్తుంది. సాంఘిక జీవన విధానాన్నీ దారంలా గుదిగుచ్చారు. రచనలలో చంద్రుడు, చుక్కలువంటివి వర్ణించిన ఎత్తైన భవనాలు సాంస్కృతికాంశాలను, ఇమిడిన కొంత కాలానికి వర్ణనలు ఉండాలన్న నియమాన్ని కలవు. ఆ అంశాలు ప్రబలంగా తమకు నచ్చిన అంశాలను కళ్ళతో చూసిన అంశాలను కూడా విడవకుండా చోటుచేసుకున్నాయి. వర్ణిస్తూ ఇమిచ్చారు. సంస్కృతంలోని సమూలంగా కనిపిస్తాయి. దక్షిణాత్యకవులు ప్రాచీన రచనలు ఎక్కువగా ఆర్య సంప్రదాయాలే వాటిలో వాటిని అనుసరించి తమ గ్రంథాల్లో తమ సంప్రదాయాల్ని చొప్పించారు. తెలుగు కవులు ఆ గ్రంథాలలోని నాయికలను తెలుగంటి ఆడపడుచులుగా మార్చారు. వీరు నగర వర్ణనల స్థానంలో గ్రామీణ వాతావరణాన్ని చిత్రించారు. ఋతువర్ణనలు చేయాల్సి వచ్చినప్పుడ తెనుగునేలలో చెట్లను తెనుగు స్థలాలను తెనుగు ముంగిళ్ళను వర్ణించారు. ఇలా ఎన్నో సామాజికాంశాలను వర్ణించారు. గ్రామీణ వర్ణనలో సహజత్వాన్ని సాధించారు. దాని వలన ఆనాటి నాగరిక స్థితిగతులకంటే చూపిన ఆ కవులు నాటి సాహిత్యాధ్యయనం గ్రామీణస్థితిగతులను కళ్ళకు కట్టినట్టు చూపగలిగారు.

## 4.19 జలక్రీడలు

వృషపర్వుని కూతురు సహస్ర పరివృతమై వనంలోని సరోవరంలో జలకలాడినట్లు వర్ణించబడింది. పుష్పవనంలో ఆరుగుతూ బట్టలను తీరంపై ఉంచి ఒకరినొకరు నీట ముంచుతూ ఆడినట్లు వ్యాసుడు రచించాడు. ప్రాచీన కావ్యాల్లో అష్టాదశ వర్ణనలకు ప్రాధాన్యత కల్పించబడింది.

నగరాలు, సముద్రాలు, పర్వతాలు, ఋతువులు, చంద్రోదయం, సూర్యోదయాలు, ఉద్యాన క్రీడలు, జలక్రీడలు, మధుపానం, సురతోత్సవం, వియోగం, వివాహము, పుతో వృత్తి రాచకార్య విచారము, ద్యూతము, యుద్ధయాత్ర, యుద్ధము, నాయకుని అష్టాదశ వర్ణనలను ఆ కవుల కాలపు సామాజిక అంశాలు తెలుస్తాయి. ప్రాచీన కావ్యాల్లో నగర వర్ణన రూపంలో ఎంతో వివరంగా వర్ణించబడినప్పటికీ ఆనాటి నగరాలు సహజత్యానికే ఎక్కువగా ప్రాధాన్యత –

తే.గీ. ఓలలిడి పట్టనరిగిన నొయ్య నీట
మునికి దవ్వుల లేతురు ముదితలంత

వెలి మొగులు సొచ్చి వెడలుచు ఔలువు మఱు

మేలి తుఱగలి గొనియెడు మించులనగ (యయాతి, 3-66)

జలక్రీడ గురించి తెలగన్న ఎంతో మనోజ్ఞంగా రచించాడు.

ఆ.వె. ముదురు వెన్నెలగాయుచు ముత్యాల తిన్నెపై

పైడి యచ్చనగండ్లు పారవైచి మురియాడియాడి తామర కెంపు పీటపై నోముల గుంటల నుజ్జగించి పాపమే పరి పచ్చ పన్నారులోపల కులకు గుజ్జన గూళ్ళు కుడుచుట్టుడిగి తన ఈడు వారైన తలిరాకుబోంట్లతో సిరిబొమ్మ పెండ్లిండ్లు 'సేయకడీలి తోడి చెలులెల్ల వెఱగుతో కూడిరాగ గొనబు కనుదమ్ములకు నీళ్ళు గపక్కునాను. చిన్నవేనలి జారంగ చిన్నవోయి తెగువ నచటికి నేతెంచె దేవయాని తెలుగు నేల ఆడపడుల క్రీడలన్నింటిని దేవయానితో ఆపించాడ తెలగన్న.

## 4.20 వనకేళి

రాచకన్నెలు తమ చెలికత్తెలతో వెళ్ళి వనకేళ సలిపేవారు. నన్నయ వనకేళిని ప్రస్తావిస్తూ రచించిన పద్యం-

కం. వనకేవ కౌతుకమున

జనియెను శబ్దష్ఠ దొట్టి సఖులెల్ల ముదం

బున గొలిచి రాగవిభవము

దనిక మరగ బిదేవయాని తద్వనమునకుశ్ (భార. 1-3-54)

వైభవంతో శర్మిష్ఠ, దేవయాని, సఖులు వనకేళికి వెళ్ళినట్లు చెప్పబడింది. ఆనాటి అంతా కలసి కన్యలకు వనకేళిపై ఆసక్తి ఉన్నట్టుపై పద్యం ద్వారా తెలుస్తుంది. సహజంగా ఎవరికైనా అందమైన ప్రకృతిలో తిరగటం ఆనందంగా ఉంటుంది. ఆ కాలపు స్త్రీలు నిర్భయంగా అడవిలో విహరిస్తూ వినోదాన్ని పొందేవారు. యయాతి వేటకై వెళ్ళిన అడవిలోకే కన్యకలు వనకేళికై వెళ్ళారని ఈ వనం రాజభవనపు పురిసరాల్లోని మహా వనమని తెలుస్తుంది. పూదోట కాకుండా ఇక్కడ దేవయాని పుష్పాపచయం చేసింది. అందమైన సెలమేరు పారుతుంది. అశోక, తమాల సాల వృక్షాల నీడలో ఆమె విహరించింది. తెలగన్న చెలుల ఉద్యాన వన విహారాన్ని మనోహరంగా వర్ణించాడు.

కం. చెలి తేవ యుయ్యబొగగ

నలరుం జడయున్మో గంబు నలుక మెయిం జొ తగుల

నెలయున్ బిలిదిండించిన

దులదుల వెనుకకును గడీమి తోపాడు రహిన్ (యయాతి, 4-23)

వనకేళి వేటకు సంబంధించిన చేశాడు తెలపన్న. వారు ఆటవికులు అంశాలను గ్రంథస్తం ఎన్నో పద్దులను పట్టుకొనే అన్నింటిని ఒక్కసారే విడిచి ఆ దృష్యాన్ని చూసి సంతోషించేవారు. ఇదొక వినోదంగా వారు, ఆస్వాదించేవారట.

## 4.21 అలంకారాలు

నాటి స్త్రీలు బాహ్యాభ్యంతర సౌందర్యారాధ్యలు, పతులు మెచ్చేలా ప్రభుర్తించేవారు. 'పతులు మొచ్చని చెలువు నిష్ఫలమె గాదె' అనే నన్నయ మాటలలోని సారం తెలుస్తుంది. నన్నయ దేవయాని 'కన్యకలతో సహా వనకేళికి ఆ స్త్రీలు శిరస్సులపై బరువుగానున్న ధమ్మిల్లములకు సుగంధ పుష్పాలను అమర్చారు. కర్పూర తాంబూలాలను వేసికొన్నారు. ధూపం వేసిన చీరలు ధరించారని వర్ణించబడింది. ఈ కావ్యంలో చీరగురించి ప్రత్యేకంగా పుస్తావించబడింది. ఒకరి చీర ఒకరు ధరించడం కథకు ఆయువు పట్టగా నిలిచింది. దేవయానికి తెలుగునేలలో స్త్రీలు ధరించే ఆభరణాలను ఎన్నో ధరింపజేశాడు. వివాహ సందర్భంలో ఆమె అలంకరణ ఆనాటి అలంకారాలను అన్నింటినీ తెలుపుతుంది.

## 4.22 కామపు వర్ణన

ఇదొక అనుచిత ఈనాడు దీనికి సంబంధ అంశాలు ఆనాడు వర్తనగా భావించేవారు కాదు. అసభ్యతగా బాహాటంగా భావించబడుతున్న చర్చించుకొనేవారు. అలా మాట్లాడటం సిగ్గుగా అనుకునేవారు కాదు. సంబంధాలు ఆనాడు శారీరకంగా చాలా వరకు లేవనే చెప్పవచ్చు. అందుకే అంత స్వేచ్ఛగా మాట్లాడేవారు. దేవయాని శర్మిష్ఠను, కన్యకలను పరిచయం తనను వివాహం చేసికుంటె వీరితో నరలోకపు భోగాలను పొందగలవని ఆశ చూపుతుంది. రాజాశ్రితులైన పరిచారికా స్త్రీలతో శారీరిక సంబంధాన్ని అంగీకరించింది. రాజధర్మం దేవయాని వివాహానంతరం శుక్రుడు యయాతితో అన్న మాటలు. వారి స్వేచ్ఛాసంభాషణని తెలుపుతుంది.

## 4.23 గురుశిష్య సంబంధాలు

ప్రాచీనకాలంలో విద్యార్థిని పరీక్షించి కాని శిష్యునిగా స్వీకరించేవారు కాదని ఈ కథ ద్వారా తెలుస్తుంది. ఆనాటి విద్య అందరికీ అందుబాటులో ఉండేది కాదు. కేవలం గురువును మెప్పించిన శిష్యులు గురువుల చెంతనే ఉంటూ సేవలు చేస్తూ విద్యాభ్యాసం చేసేవాడు. ఇందుకు స్ఫోరకంగా 'ఉదంకోపాఖ్యానా'న్ని కూడా చూడవచ్చు. శిష్యుడు ఎంత గొప్పవాడైనా గురువు వద్ద సేవ చెయ్యవలసిన గురువు ముఖతః ఉచ్చరించబడుతూ వేదలు నేర్చుకునేవారు. కచుడు సురగురువైన బృహస్పతి పుత్రుడు. అంతటి గొప్పవాడైనప్పటికీ శుక్రుని వద్ద విధేయత ప్రదర్శించాడు. తన అర్హతను వివరించాడు. మహానియమాలు కాబట్టి తనను శిష్యునిగా అంగీకరించుమని ప్రార్థనే తప్ప మరేదీ లేదు. మనోవాక్కాయ కర్మలచే త్రికరణశుద్ధిగా శిష్యరికం చేసి సంక్షేమమైన విద్య సంపాదించాడు కచుడు.

## 4.24 సంజీవనీ విద్య

శుక్రుడు కచునికి నేర్పిన విద్య చనిపోయినవారిని దీన్నొక మంత్ర విద్యగా పేర్కొనవచ్చు. అధర్వ వేదపు ఆపావితమై యుండవచ్చు. ఇప్పటి పాశ్చాత్య యుద్ధ తంత్రుజ్ఞులు చేసే ఒక ప్రత్యేక

రహస్యోపాయం వంటిది శుక్రుని అధీనంలో ఉన్న మృతసంజీవనీ విద్య.

కం. అడవికి బువ్వులు దేరగ
వడె నరిగిన కచుని జంపి వారక దనుజుల్
పొడవు సెంగాల్చి సురతో
రడయక యబ్బాది శుకు రావించిరొగన్ ( భార. 1.3.114)

రాజేసులు కచుని చంప శుక్రుని సురలో కలిపారు. ఆ బూడేదను ససురలో కలిపి తాగించారు. శుక్రుడు సురను శపించినప్పటినుండే అంటరానిదిగా జనులు భావించారు. ఈ సురను సేవించితే పూర్వజన్మలో చేసుకున్న పుణ్యం కూడా కోల్పోతారని శపించి శుక్రుడు అమూల్యమైన మార్గ దర్శనం చేశాడు.

## 4.25 తెలుగుపై దక్కని ప్రభావం

గోలకొండ ససుల్తానుల కాలంలో జీవించిన తెలుగు కవులు అచ్చమైన ఉర్దూ పారశీక ముద్ర గలదు. తెలుగును ఉపయోగించిన ససాధారణంగా మహ్మదీయ ససుల్తానుల ఆసస్థానంలో రాజగౌరవం పొందిన కవులు, మహమ్మదీయాధికారుల ఆదర గౌరవాలకు వారి పేరుమీద రచించిన రచనలలో ఉర్దూపారశీక పదప్రయోగాలు కన్పించకపోవడం వింత. ప్రభువులతో, అధికారులతో ప్రత్యక్ష సంబంధం కలవారు కావ్యరచన రాయడానికి పూనుకుని నూత్న మార్గంపై దృష్టి వహించారు. తెలగన్న రచించిన అచ్చతెలుగుకావ్యం. ప్రభువులు దక్కనీ భాషపై మక్కువ చూపడం వారి ఆదర్శాలను పాటించి తెలుగుపై అభిమానంలో అచ్చతెలుగు కావ్యాన్ని ఆదరించారు.

శ్రీనాధుని కొన్ని కావ్యలుఖలలో అచ్చతెనుగులో అక్కడక్కడ కొన్ని పద్యాలు కన్పిస్తున్నాయి. అచ్చతెలుగు సంప్రదాయం తెలుగు కవులకు కొత్తకాదు. గోలకొండ సుల్తానుల దక్కనీ భాషాభిమానదృష్టి పరోక్షంగా తెలుగు కవులు అచ్చ తెలుగు కావ్యరచనకు పూనుకున్నాడు. తెలగనార్యుడు యయాతిచరిత్రను అంకితం ఇవ్వడానికి అమీన్‌ఖాను వంశ వృత్తాంతం వర్ణించినప్పుడు తెలగన్న ఒకటి రెండు అన్యదేశ్యాలను ప్రయోగించాడు.

వజ్జీర్లు: ఈ కవి ప్రయోగించిన “మేలువర్ణగమికొండ గోలకొండ” (యయాతి, 1–3)

పాదుషా, బీబి, హుజురు. గసగసాలు, బరాబరులు. నేజా, ఫౌజు మొదలగునవి ప్రయోగములు. జుమాయించిన: ఇది ఝుమానా అనే పదం నుండి ఏర్పడిన రూపం. త్రిప్పుట అని అర్థము. జళిపించు అని భావం.

ఉ. ఇంచుక కేల వాగె గుదియించిన సంద్రము దాఁటుచుక జుమా
యించిన నేల గ్రక్కదల నిట్టుటగా పదిఁచొక్కచున్... (యయాతి, 1–76)

నామవాచక పదాలు చాలా వాడారు. చాదుబీబి(చాంద్ బీబి), బడెమియ్యా (బడేమియా) సెమ్మెబీబి (షమాబీబి), సెక్కరబీబి (షక్కర్ బీబి), అబ్దులల్లి(అబ్దుల్‌అరీ), షేకిభరాము ( షేఖ్ ఇభరాహిమ్)

మొదలగునవి చూడవచ్చు.

అమీనుఖానుసంతానంలో గతాల్‌భాను అనేవాడు అరబీ, పారశీ, గుజరాతి, అరె, అచ్చతెనుగు, కన్నోజి భాషలను తెలిసినవాడు ఇట్లా వర్ణించాడు.

అరబి పారశీ గుజరాతి యారె మచ్చ
తెనుఁగు కన్నోజి మొదలుగా దెలిసి వ్రాయ
దారిగన్నట్టి వాడు గతాత భాను (యయాతి, 1-41)

## 4.26 సారంగు తమ్మయ్య - వైజయంతీ విలాసము

ఈ వైజయంతీవిలాసం కావ్యానికి నలుగురు వ్రాసినట్లు తెలుస్తుంది.

1. తాళ్ళపాక చిన్నన్న - పరమ యోగి విలాసం క్రీ.శ. 1545
2. సిద్ధిరాజు తిమ్మరాజు - పరమ యోగీ విలాసం క్రీ.శ. 1564.
3. చదలవాడ మల్లన - విప్రనారాయణ చరిత్ర 1580
4. సారంగు తమ్మయ - వైజయంతీ విలాసం 1580.

వారిలో మొదటి ఇద్దరి కాలం నిర్ణయించడానికి ఆధారాలున్నాయి. కానీ తరువాత ఇద్దరి కవులలో ఎవరు ముందు ఎవరు తరువాత అనే అంశాన్ని నిర్ణయించడం కష్టమని అన్నారు. తొలి ముగ్గురు కవుల కథలు యించుమించు ఒకలాగే వున్నాయి. సారంగు తమ్మయ కొన్ని మార్పులు చేశాడు.

సారంగు తమ్మయ కథలో దేవదేవి విచారించటంగాని, దేవుడు కలలో కనబడి హామీ ఇవ్వడం గానీ లేదు. తొలిముగ్గురు దైవఘటనకే ప్రాధాన్యత ఇయ్యగా తమ్మయ మానవగుణాలని చిత్రించడానికి ఎక్కువ ప్రయత్నించాడు. అని ఆరుద్ర ఆ వ్యాసాలలో పేర్కొన్నారు.

జి. నాగయ్య తెలుగు సాహిత్య సమీక్షలో ప్రధానంగా సారంగు తమ్మయ వైజయంతీ విలాసాన్ని ఇతర కవుల రచనలతో పోల్చి చేసిన మార్పులు, చేర్పులు ఔచిత్యాన్ని ప్రస్తావించారు.

సురవరం ప్రతాపరెడ్డిగారు తన 'ఆంధ్రుల చరిత్ర' గ్రంథంలో విజయనగర సామ్రాజ్యం (1530-1600) కాలపు సంస్కృతి గురించి వివరిస్తూ సారంగు తమ్మయ వైజయంతీ విలాసం, చదలవాడ మల్లన విప్రనారాయణ చరిత్ర గ్రంథాలను ప్రస్తావించారు. అందులో ప్రధానంగా ప్రజల సాంఘీక జీవనం - సంస్కృతిని గురించి తెలిపారు. (స్నానం, వంటలు, పాత్రలు, పంచాయతీ, ఆట-పాటలు, వాయిద్యాలు, ఆయుధాలు, కానుకలు, భిక్షాటన వేషధారణ) మొదలైన వాటి గురించి వివరించారు. మొత్తం మీద జన జీవన విధానం గురించి చెప్పటానికి ఈ గ్రంథాలను, ముఖ్యంగా వైజయంతీ విలాసాన్ని ప్రస్తావించారు.

కంభంపాటి సత్యనారాయణ 'ఆంధ్రుల సంస్కృతి చరిత్ర' అనే గ్రంథంలో గోల్కొండ కరణం సారంగు తమ్మయ వ్రాసిన "వైజయంతీ విలాసం"లోని కథను ప్రస్తావిస్తూ ఇందులో ముఖ్యంగా కవి

దేవదేవి చేతనే వేశ్యల జీవితంలోని దైన్య స్థితిని చెప్పిస్తాడని పేర్కొన్నారు.

శ్రీరామదుగు శర్మగారు సారంగు తమ్మయ కవితా 'వైజయంతీ విలాసం' అనే వ్యాసంలో కవి ప్రతిభని భావనాత్మక, వర్ణనాత్మక ప్రతిభని గురించి ఎక్కువ శ్రద్ధతో చర్చ చేశారు.

'ఆ విప్రోత్తమ పంజరనిభం' అనే పద్యం మానవ మానసిక పరిణామ గతులకు అద్దం పట్టిన అక్షర నైవేద్యం అని విప్రనారాయణుని పతనావస్థను సారంగు తమ్మయవలె మరెవ్వరూ నిరూపించలేరని అన్నారు.

కవి జుగుప్సాకరంగా వృద్ధ వేశ్యా జన వర్ణన చేశాడని చెప్తూ, అయినా ఈ వర్ణలు చేసింది వేశ్యా వృత్తిపై హేయభావం కలిగించడానికేనని అభిప్రాయపడ్డారు. వేశ్యావృత్తి వర్ణన దానిపై హేయభావం కలిగించడానికే అని పైకి కనిపించే వర్ణనను బట్టి చెప్పారు. ఈ జీవిత విధానం వెనుక వుండే వేదన గురించి, వృత్తిగా మారిన స్త్రీ శరీర వ్యాపారం గురించి వారి దైన్యస్థితిని గురించి విశ్లేషించలేదు.

పి.వి. ఉమా శశి – 'తెలంగాణంలో ప్రబంధ సాహిత్యం' అనే వ్యాసంలో 'వైజయంతీ విలాసం' కవి సారంగుతమ్మయ రచన, వర్ణనలు బాగున్నాయని, ఈ కథలో దేవదేవి కోసం నిందలపాలైన విప్రనారాయణుని రక్షించడానికి విష్ణువు తానే స్వయంగా ప్రత్యక్షమై ఆ నిందలను బాపుతాడని ఈ విధంగా కొసమెఱుపులో తమ్మయ బాగా రచించాడని అన్నారు.

కవి మానవ స్వభావాన్ని బాగా అర్థం చేసుకొని మనిషి పరిస్థితులకు అనుగుణంగా ఏ విధంగా చలిస్తాడో చక్కగా వర్ణించడాన్ని తెలిపారు.

ఉనూ శశిగారు ఇందులో అనాటి సమాజం వేశ్యా సాంగత్యం వల్ల చెడిపోయిందని అభిప్రాయ పడ్డారు. కానీ అసలు వేశ్య మనిషిగా తానేమనుకొంటున్నదో ఈ వేశ్యా వ్యవస్థ ఎందుకు తయారైందో, ఆ సమాజంలో స్త్రీ జీవితం ఏవిధంగా వున్నదో విచారించే పని చేయలేదు.

'హైదరాబాదు నాలుగు శతాబ్దాల సాహిత్య వికాసం' అనే గ్రంథంలో కె. విద్యావతి కుతుబ్ షాహి ప్రబంధాలు అనే వ్యాసంలో తమ్మయ తన కావ్యంలో నామౌచిత్యాన్ని పాటించి ప్రబంధరచనా పటిమను వ్యక్తం చేశాడని తమ్మయ వైజయంతీ విలాసం శృంగార రసాత్మకంగా కనిపించినా భక్తి అంతర్వాహినిగా వుందని తెలిపారు. వైజయంతీ విలాసంలో సమాజం సృష్టించిన దేవదాసీ వ్యవస్థే వేశ్యావృత్తికి మూల కారణమని దీని ద్వారా నీతి బాహ్యమైన ప్రవృత్తి ప్రబలిందని పేర్కొన్నారు.

వైజయంతీ విలాసాన్ని సారంగు తమ్మయ అవతారికలోని షష్ఠ్యంతాలలో మహాప్రబంధంగా పేర్కొన్నాడు. ఆశ్వాసాంత గద్యంలో కూడా మహాప్రబంధంగానే ఇది పేర్కొనబడింది. కృష్ణదేవరాయల యుగం నుండి ఒక విశిష్ట ప్రక్రియగా ప్రసిద్ధి కొచ్చినదీ ప్రబంధం. ఇది ప్రధానంగా వర్ణనాత్మకం, శృంగార రసప్రధానమైనది. అందువల్లనే శ్రీరంగక్షేత్ర మహిమ వర్ణనం, మండ గుడి అగ్రహార ప్రశస్తి, మధురానగర ప్రశస్తి, తులసి వన వర్ణన, ఋతువర్ణనలు చోటుచేసుకున్నాయి.

విప్రనారాయణునికి దేవదేవికి మధ్య ఉద్భవించిన ఆకర్షణ, మోహసాన్నిహిత్యాలు, విరహము, ఇవన్నీ శృంగారపర వర్ణనలే.

విప్రనారాయణుడు పుట్టి పెరిగి శ్రీధర సేవారతుడై జీవిక సాగించేవరకు కథ మొదటి ఆశ్వాసం 50 పద్యాలతో పూర్తియైంది. మిగిలిన కథంతా దేవదేవి విప్రనారాయణుల యౌవన విలాస విశేషాలకు సంబంధించినది, వసంత, గ్రీష్మ ఋతువులు ప్రస్తావనలంతా దేవదేవి విప్రనారాయణుడు ఒకరినొకరు చూచుకోవటం, తెలుసుకోవటం తటస్థిస్తుంది. దేవదేవి విప్రనారాయణుని వంచించడటానికి దాసరి సానియై అతని ఆశ్రమాన్ని చేరిన తర్వాత వర్షఋతువు ప్రవేశించింది. అప్పుడే వాళ్ళిద్దరి మద్యా సాన్నిహిత్యం ఏర్పడింది. ఆ తర్వత కొన్ని రోజులకు ఆ ఇద్దరు దేవదేవి ఇంటికి చేరారు. అక్కడ కొంత కాలం గడిపిన తర్వాత శరదృతువు ప్రవేశించింది. చతుర్థాశ్వాసంలో దేవాలయాధికారులు ముందర వేశ్యమాత.

ఈ దాసరయ్య తానేడాది నుండి మా దేవదేవికి విటుడై నివసించక తోటలో బికిరమెత్తుచు ప్రసాదపడుచున్న వాని ఇంటికి తెచ్చె వలపుతో ఎదురుపెట్టునుగాని ఇతనివంకపడె బియ్యం స్వయంపాకం, నేను ఏమి చెప్పకున్న కోపంతో ఇంటికి పోయాడు–

తే.గీ. పొమ్మనినఁ బోయి, యొకచిన్న బమ్మచారి
చేత గిన్నియఁ బుత్తెంచె, నాతడితని
శిష్యు డనియెఁ, బరామరసించుఁ డనిన
విప్రనారాయణుడు సభావితతి కనియె (యయాతి, 4–89)

సాక్ష్యం చెప్పింది. దానిని బట్టి విప్రనారాయణుడు, దేవదేవి వర్షాకాల సమాగమానంతరం, శరధృతువు వరకు అక్కడుండి, ఆ తర్వాత దేవదేవి ఇంటికి వెళ్ళినట్లు, 'అక్కడ దాదాపు ఏడాది ఉన్న తర్వాత వచ్చిన శరధృతువు పండగ సందర్భంగా వేశ్యమాత విప్రనారాయణుని పట్ల ముఖ్యం కలిగినట్లు అర్థం చేసుకోవచ్చు. ఆ రకంగా చూస్తే వైజయంతీ విలాసములోని ప్రధాన కథ దాదాపు సంవత్సరంన్నర కాలం వ్యాపించింది అని స్పష్టపడింది.

ఈ విధంగా వ్యాపించిన కథలో భాగంగా కుటుంబ వ్యవస్థ, మత వ్యవస్థ, రాజ్య వ్యవస్థ, వేశ్యావ్యవస్థ చోటు చేసుకొని కనబడతాయి.

### 4.26.1 వైజయంతీ విలాసము కుటుంబ వ్యవస్థ

వైష్ణవ భక్తి మహాత్యం ప్రధానమైన వైజయంతీవిలాస కథేతి వృత్తంలో కుటుంబ వ్యవస్థ చిత్రణ అంత ప్రముఖంకాదు. కుటుంబ నిర్మాణం, కుటుంబ సంబంధాలు ప్రధాన కథకు అవసరం లేనివే అయినా ఇందులో కూడా కుటుంబ వ్యవస్థ స్వభావాన్ని నిరూపించే సన్నివేశం, సందర్భం కధా ప్రారంభంలోనే కనబడుతుంది. కథానాయకుడైన విప్రనారాయణుని పుట్టుక గురించి చెప్పటానికి

ఈ కథకు ఒక కుటుంబం అవసరం అయింది. ఈ కావ్యం మొత్తంలో కనబడే కుటుంబం ఇదొక్కటే. కుటుంబం పురుషుడిది. ఈ కావ్యంలో కనబడే కుటుంబం కూడా నారాయణుడు అనే వేద విద్యాపారంగతుడైన వైష్ణవోత్తముడిది. కుటుంబం అంటే జీవితకాల సంబంధంలోకి వచ్చిన ఒక స్త్రీ, ఒక పురుషుడు వాళ్ళ సంతానం. స్త్రీకి పురుషుడికి మధ్య ఉండే స్వేచ్ఛాయుత సహజ లైంగిక సంబంధాలు అనేక సామాజిక పరిణామాల వల్ల దంపతీ సంబంధాలుగా స్థిరపడ్డాయి. ఈ స్థిర సంబంధాలతో పాటు ఉనికిలోకి వచ్చింది గృహం. గృహస్థులు నిర్వహించాల్సిన ధర్మాలు కుడా క్రమబద్ధీకరింప బడుతూ వచ్చాయి. వర్ణాశ్రమ ధర్మాలననుసరించి గృహస్థులకు వేరు వేరు ధర్మాలు చెప్పబడుతూ సూత్రగ్రంథాలు రూపొందాయి. వర్ణధర్మాలకు లోబడి గృహధర్మాలను నిర్వర్తించటాన్ని ఈ గ్రంధాలన్నీ చెప్పాయి.

"వైజయంతీ విలాసము"లో నారాయణుడు వేదవేదంగాది విద్యలు నేర్చిన బ్రాహ్మణ వైష్ణవ గృహస్థు., యజ్ఞయాగాది కర్మకాండల నిర్వహణ వైదిక బ్రాహ్మణులు అనుసరించాల్సిన ధర్మమైతే, భాగవతులను అర్చించటం, ఏకాదశీవ్రతాన్నిపాటించటం, ద్వాదశీ పారణ చేయడం వంశపారంపర్యంగా లభించిన పంచ సంస్కారాలను ధరించటం వైష్ణవ గృహస్థు ధర్మం. ఈ ధర్మాన్ని తప్పకుండా పాటిస్తున్న గృహస్థు నారాయణుడు. గృహిణి లేకుండా గృహస్థులేడు స్త్రీ పురుషులిద్దరూ దాంపత్య సంబంధాలలోకి రాకుండా అసలు గృహమే లేదు. నారాయణుడు అనే గృహస్థువున్నప్పుడు అతనికి గృహిణి వుండటం అతి సహజం. ఆ గృహిణి లక్ష్మీదేవి.

శా. ఆనారాయణు ధర్మపత్ని పతిసేవాలోల సుశీలతా
నూనప్రోద్యద గణ్యపుణ్య యసమానోదార శృంగార లీ
లా నిస్సాసిత విశ్వలోక మహిళాలావణ్య విప్రాన్వయ
శ్రీనీరాకరలక్ష్మి యెన్నదగు లక్ష్మీనామధేయంబునన్ (వైజయంతీ, 1-57)

పద్యంలో ఆమె పరిచయం అవుతుంది. ఇందులో ముఖ్యాంశాలు మూడు. మెదటిది నారాయణుని "ధర్మపత్ని" ఈ మాటకు వివరణ చెప్పుకోవాలి, ధర్మపత్ని అంటే ధర్మనిర్వాహణ కోసమైన పత్నిగా స్వీరించాడన్నమాట. నారాయణుడు నిర్వహించాల్సింది, గృహస్థ ధర్మం. ఆధర్మ నిర్వహణకు ఆమె చేదోడుకావాలి. గృహస్థ ధర్మంలో వైష్ణవ భక్తుల అర్చన, ఏకాదశీ వ్రత నిర్వహణ, ద్వాదశీ వాసరోత్సవం ఇవన్నీ వున్నాయి. ఈ కార్యకలాపాలన్నీ ఇంటి పనిని మించి పోయినవి. ఇంటికి భాగవతులు వస్తున్నారంటే వాళ్ళకు అన్నపానాదులను ఏర్పాటు చేయటం గృహిణి కర్తవ్యం అని పితృస్వామ్య సమాజం చెప్పింది. కాబట్టి ఈ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తిస్తేనే ఆమె ధర్మపత్ని.

ఈ సమాజంలో భాగవతార్చన, భగవదారాధన ఇవి మాత్రమే కాక వంశ వారసులను కని పితృదేవతలకు సద్గతులు కల్పించటం కూడా గృహస్థ ధర్మాలలో అతి ముఖ్యమైనది. అసలు పురుషుడు పెళ్ళాడేది తన సంపదలకు వారసులైన వారిని స్త్రీ కని ఇస్తుందని, అందుకోసం ఎవరినైతే అతను

వివాహమాడతాడో ఆమె మాత్రమే ధర్మపత్ని. వంశవార సత్వానికి బాధ్యత లేకుండా పురుషుడు ఎంతమంది స్త్రీలతోనైనా సంబంధం పెట్టుకోవచ్చు కానీ వాళ్ళందరూ ధర్మపత్నులు కారు. నారాయణుడు గృహస్థ ధర్మం కోసం లక్ష్మీదేవిని పెళ్ళాడాడు కనుక ఆమె ధర్మపత్ని.

ఇక ఈ పద్యంలో రెండవ ముఖ్యాంశం లక్ష్మీదేవికున్న విశేషగుణం. ఆమె పతిసేవా లోల కావటం. అంటే ఆమె పతిసేవయందు ఆసక్తి ఉత్సాహం కలిగినది అని అర్థం. ఈ సమాజంలో స్త్రీలందరికి పతిసేవయందు ఆసక్తి కలిగివుండుట తప్పని సరి ధర్మం. స్త్రీ భార్య అయిందంటే తప్పని సరి పతిసేవాసక్తురాలు కావాలి. భర్తకు స్నానం, భోజనాది అవసరాలకు కావలసిన పనులను దగ్గరుండి చూచుకోవటం, భర్తదైన ఇంటినీ సంసారాన్ని చక్కదిద్దడం. అతని లైంగికాసక్తులు తీర్చడానికి ఎప్పుడు సంసిద్ధంగావుండం, ఇవన్నీ పతిసేవలో భాగాలు. భర్త అవసరాలు చూడటమే కాకుండా, భర్త నిర్వహించే కౌటుంబిక సామాజిక ధర్మ నిర్వహణకు తోడ్పాటుగా వుండటం కూడా పతిసేవలో భాగమే. వైష్ణవ భక్తుడైన నారాయణుడు నిత్యము తన ఇంట్లో భాగవతులను అర్చిస్తుంటే. ధర్మ నిర్వహణలో తోడ్పడుతుంది కాబట్టి భర్త ఆరాధించే భాగవతుల పట్ల సేవా భావంతో ప్రవర్తిస్తుంది. కాబట్టి లక్ష్మీదేవి పతిసేవలోలగా కీర్తించబడింది.

నారాయణుని భార్యగా లక్ష్మీదేవి గురించి చెప్పబడిన ఈ స్థితి స్వభావాలలో అన్నీ ఆమెలో సంపూర్ణంగా ఉన్నవే. కానీ ధర్మ పత్నిగా ఆమె భర్త దేవతార్చన విధులకు తోడ్పడగలుగుతున్నదే కానీ సంతానం లేక పోవుట వలన పితృదేవతలకు సద్గతులు కల్పించటం అన్న ధర్మ నిర్వహణ పరి పూర్తికి మాత్రం ఉపయోగ పడలేకపోయంది. ఆకారణంగానే ఇంటికి భిక్షకు వచ్చినయతి ఆమె భిక్ష స్వీకరించనన్నాడు. ఆ యతీంద్రుడు తను గృహస్థ ధర్మాన్ని త్యజించి యతి అయినాడు. గృహస్థ ధర్మాన్ని ఆచరిస్తూ సితృదేవతలకు సద్గతులు కల్పించే సంతానాన్ని పొందుతున్న గృహస్థుల నుండి మాధూకరము స్వీకరించి జీవితం గడుపుతున్న యతి అతను. ఏభిక్షవలన అతని జీవిత యాత్ర నడుస్తున్నదో ఆభిక్షను లక్ష్మీ 'దేవి పెడితే సంతానం లేని కారణంగా గృహస్థ ధర్మమైన పితృదేవతలకు సద్గతులు కల్పించే ధర్మాన్ని ఆమె ఆచరించనట్లే. ప్రజాతంతువును అవిచ్ఛిన్నంగా కొనసాగించవలసిన

ఈ ధర్మానికి ఆమె వలన అంతరాయం కలిగింది. దీనివలన అనంతంగా సాగివస్తున్న గృహవ్యవస్థ ఆగిపోతుంది. గృహవ్యవస్థ ఆగిపోయిందంటే-

తే.గీ. బధిర పగ్వంధ భిక్షుక బ్రహ్మచారి,
జటిల పరివ్రాజకాతిధిక్షపణ కావ,
దూత కాపాలి కాత్యనాధులకుకగును

ఆశ్రయం లేనట్లే ముఖ్యంగా పురుషుని ఆస్తికి వారసులుండరు. వారసులను కనే బాధ్యత (ధర్మం) స్త్రీ పైనే వున్నది. ఆ బాధ్యత ఆమె నిర్వర్తించలేదు ఆరకంగా స్త్రీ ధర్మాన్ని నిర్వర్తించని ఆమె తన చేతి నుండి భిక్ష స్వీకరించటం ధర్మహానిగా అతను తలచాడు.

తే.గీ. దాన ధర్మము లెన్ని చందములనైన
దగనొనర్చినఁ గల్గునే సుగతి జగతి?
పారలౌకిక వైదికాచార నియమ
కలనగల పుత్ర తిలకంబు వలనఁ గాక. (వైజయంతీ, 1-24)

దాన ధర్మాలు ఎన్ని రకాలుగా ఎన్ని చేసినా జతిలో మంచి గతి కలుగదు. లౌకిక వైదికాచార నియనుసంపద గల శ్రేష్టుడైన కుమారుడి వల్లనే జగతిలో సద్గతులు కలుగుతాయి అని ఆమె తనలో తాను తర్కించుకున్నది. లౌకిక జీవితంలో మానవులు ఎన్ని పనులు చేసినా సద్గతుల నాశించే చేస్తారు. సద్గతి అంటే ఉత్తమ లోక ప్రాప్తి, ఊర్ధ్వ లోకాలవైపు పయనం. ఈ పారలౌకిక ప్రయోజన సాధనకు లౌకికాధారం సంతానం.

గృహస్థ ధర్మాలలో ప్రధానమైనవి రెండు. ఒకటి వంశవారసులను కని పితృదేవతలకు సద్గతులు కల్పించుట. రెండవది ఇంటికి వచ్చిన అతిధిని సత్కరించుట. అతిధిని సత్కరించాలంటే పై ధర్మమైన సంతానం వుంటేనే అతిధి అంగీకరిస్తాడు. ఒక్క సంతానం లేని కారణంగ గృహస్థ ధర్మాలలో ఈ రెండూ ఆచరించనట్లే అవుతుంది.

విప్రనారాయణుడు కుటుంబాన్ని పరలోక సుఖాలకు అడ్డుగా భావించాడు. కనుకనే దాన్ని త్యజించి బ్రహ్మచారిగా కుటుంబపు కట్టుబాట్లకు దూరంగా జీవించాడు. తాను, శ్రీమహా విష్ణువు తప్ప లోకంలో మరొక జీవి లేదు అతని దృష్టిలో. అతడు పురుషుడు, భక్తుడు, బ్రహ్మచారి కావటం వల్ల కుటుంబ పెత్తనానికి లోబడి అతను బతకాల్సిన అవసరం లేకపోయింది. సంతానం లేదని కుటుంబంలో లక్ష్మీదేవిని అనుమానించిన యతి వంటి వారెవరు కూడా విప్రనారాయణుని పెళ్ళి చేసుకొని, పిల్లల్ని కని కుటుంబాన్ని నిలబెట్టమని ప్రబోధించకపోవటం ఇక్కడ గమనించవలసిన విషయం.

### 4.26.2 మతం

వైదిక మతంలో కర్మజ్ఞాన మార్గాలు ప్రధానమైనవి. ఇవి అగ్రవర్ణాలైన బ్రాహ్మణ వర్ణానికి మాత్రమే అనుష్టించడానికి వీలైనవి. కాగా చాతుర్వర్ణ సామాజికి వ్యవస్థలో మిగిలిన మూడు వర్ణాల ఆధ్యాత్మిక ఆకాంక్షలు తీర్చుట కోసం విగ్రహారాధన, దేవాలయ నిర్మాణం క్రమంగా ఉనికిలోకి వచ్చాయి. ఆ తరువాత కాలంలో భక్తి మత శాఖలు విస్తరించాయి. మధ్యయుగం నాటికి శైవం, వైష్ణవం భక్తి ఉద్యమాలకు మూలమైనవి. వైష్ణవ భక్తి ప్రభోదానికి ప్రచారానికి వచ్చిన సాహిత్యంలో వైజయంతీ విలాసము ఒకటి. దైవారాధన, దైవమహాత్యం, దైవం నెలకొన్న క్షేత్రమహాత్యం దేవుణ్ణి ఆశ్రయించి అభివృద్ధి చెందిన దేవాలయ వ్యవస్థ భక్తి మత విషయాల సంబంధంలో స్త్రీల గురించి భావనలు ఇతివృత్తంలో భాగమై కనిపిస్తాయి.

### 4.26.3 దైవారాధన

అసహాయులైన వారు సాధారణంగా ఆపదల నుండి రక్షించమని, కష్టాలు తొలగించమని, ఇంకా కొంతమంది ఇహలోక సంబంధాల నుండి మోక్షం కలగించమని దేవుని తమకు తోచిన రీతిలో, చేతనైనట్లుగా ఆరాధిస్తుంటారు. ఆక్రమంలో దైవారాధన ఒక జీవిత ధర్మం అయింది. అట్లా దైవారాధనను జీవిత ధర్మంగా చేస్తున్నావాడు వైజయంతీ విలాసంలో నారాయణుడు. విష్ణువు అతని పరమ దైవం. వేదవేదాంగది విద్యాప్రవీణుండు పరతత్వ విజ్ఞానపారంగుండు నిత్య భాగవతార్చనా త్యుత్సుకత స్వాంతు డఖిల జీవదయా పరైక బుద్ధి యతులితైకాదశీవ్రత నిత్య శీలుండు ద్వాదశీ వాసరోత్సవ విధాయి యగణిత శమ దమాది గుణసంపన్నుండు త్రిభువన స్తుత్య నిర్నిద్ర యశుడు–

వంశపారంపరీ లబ్ధవైష్ణవాంక<br>
పంచ సంస్కార విభవ విభ్రాజమాను<br>
డాత్మసన్నిహితాదినారాయణాంఘ్రి<br>
యుండు, నారాయ ణాహ్వలయుండొక గృహ (వైజయంతీ, 1–16)

వేద విద్యాప్రవీణుడైన నారాయణుడు పరతత్వజ్ఞానం కలిగివుండి, నిత్యం పూజలు ఏకాదశీ వ్రతాచరణలు, మరుసటి రోజు ద్వాదశీపారణ చేయడం, భాగవతులను సేవిస్తూ వంశానుగతంగా వస్తున్న పంచసంస్కారాలు కలిగివుండుట అతని దైనందిన దైవారాధనలో భాగం అయ్యాయి. కథానాయకుడైన విప్రనారాయణుడు తల్లీదండ్రికి భిన్నంగా అనాదిగా వస్తున్న గృహ ధర్మాన్ని విడిచి బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ భగవధారాదన చేశాడు.

తే.గీ. భక్తులకు దొండ, రంఘ్రి శబ్దమున కడియు<br>
రేణునకు బొడియనియు నీరీతి ద్రవిడ<br>
భాష బరగుట జేసి, తద్భాషజనము<br>
లతని 'దొండరడిప్పొడి' యండ్రు భువిని (వైజయంతీ, 1–35)

విష్ణువును ఆరాధిస్తూ, విష్ణు భక్తులను కూడా దైవపూజలో భాగంగా పూజించి తనను తాను వాళ్ళ పాదరేణువుగా చెప్పుకున్నాడు. వైష్ణవాచార పవిత్రతకు తగినట్లుగా అష్టాక్షరి మంత్రజపం అనునిత్యం చేస్తుంటాడు. దైవ ఆరాధనలో పుష్పం, పత్రం, తోయం ఈ మూడు దేవుడికి ప్రియమైనవి. అందులో మొదటిది పుష్పం కనుక పుష్పం ఎలా దేవుడికి ప్రియమైనదో అలాగే తాను దైవానుగ్రహానికి, ప్రేమకు పాత్రుడై మోక్షం పొందాలని భావించాడు. అందుకే పూలను మాలగా కట్టి పూజించాడు. ప్రతినిత్యం వనములోని పూలను కట్టి రంగడికి సమర్పించటం అతనికి ఇష్టమైన పద్ధతి. కొన్నాళ్ళకు ఇతరుల తోటలోని పూలను మాలకట్టి పూజచేసిన పూర్ణ ఫలమేమిటని భావించాడు. ఈ దైవార్చనకు కావలిసిన పూలు కోసం ప్రత్యేకంగా సాగుభూమిని కొన్నాడు. ఆభూమిని బాగా దున్ని విత్తనాలు

చల్లి అంట్లు గట్టి విసుగక ఏతమెత్తి కావేరి నీరుపోసి చేమంతులు, జాజులు మొదలగు పూలను, చెట్లను పెంచాడు.

శా. స్వాధ్యాయంబుc బఠించుసాంగకముగా, సంధ్యాద్యనుష్ఠానముల్
విధ్యుక్త క్రియనాచరించుc దఱితో, వ్రేల్చున్ బ్రపూతాత్ముc డై,
మధ్యేరంగ శయానమూర్తి కిడుసమ్యగ్భక్తితో మాలికల్,
మధ్యాహ్నంబునc గుక్షి భిక్షc దనుపున్, మాధూకరప్రక్రియన్ (వైజ, 1–49)

కం. ఈ రీతిని భైక్షము తను
ధారకముగనతడనారతము (వైజయంతీ, 1–50)

ఈ జన్మమే భగవంతుని వరమని భావించి విప్రనారాయణుడు తన తనువు మనసు దైవారాధనమునకే అంకితము చేసి మోక్షగతులనాశించి ప్రతినిత్యము, వేదపఠనం ఆచరించేవాడు. జన్మతఃవైష్ణవబ్రాహ్మణుడు కనుక వంశానుగతంగా వచ్చిన ఆధ్యాత్మిక దైవకార్యాలైన సంధ్యాది అనుష్టానాలు ఆచరించి, హెూమం చేసి భక్తితో మాలికలు శ్రీరంగడికి సమర్పిస్తుండేవాడు. మధ్యాహ్న భోజనం కూడా దేవుడి పేర భిక్షాటన చేసి ఆవిధంగా లభించిన దానిని మాత్రమే తినేవాడు. అంటే తాను చేసే ప్రతికార్యం, గడిపే ప్రతినిముషము కూడా దైవ పూజకోసమే వినియోగించేవాడు, తోటపనిలో నిరంతరం శరీరకష్టం చేసి దానిని కూడా దైవకార్యంగానే భావించాడు.

ఈ కథలోని ముగ్గురు మూడు రకాలుగా దైవార్చన చేశారు. గృహస్థుడైన నారాయణుడు గృహస్థధర్మాన్ని వంశాచారాన్ని దైవంగా ఎంచుకొని వాటిని ఆచరిస్తు విష్ణువును పూజించాడు, విష్ణుభక్తులను సేవించాడు. లక్ష్మీదేవి గృహమే దేవాలయంగా, పతియే దైవంగా ఎంచుకొని గృహిణిగా తన భాధ్యతలను నిర్వర్తించింది. ధర్మపత్నిగా తన భర్త ఆచరించే భగవతసేవకు చేదోడై మెలగింది. మగ సంతానాన్ని కని భర్త పితృదేవతలకు సద్గతులు కల్పించింది అతిధిదేవోభవ' అన్నధర్మానుసారం యతికి భిక్షి వేసి అతిధి మర్యాదలు చేస్తూ దైవార్చన చేసింది. విప్రనారాయణుడు తల్లిదండ్రుల దైవార్చనకు భిన్నంగా దైవకార్యానికి మోక్షానికి ఆలవాలమై అనాదిగా వుస్తున్న కుటుంబ వ్యవస్థా తంతువును తుంచి, త్యజించి బ్రహ్మచారిగా వుండి పూతోటను పెంచి పూల మాలలను అల్లి దేవుడికి సమర్పించటం ఆరాధనా విధానంగా ఎంచుకున్నాడు. విప్రనారాయణుని తల్లిదండ్రి కుటుంబధర్మాలు నిర్వహిస్తూ దైవార్చన చేస్తే విప్రనారాయణుడు ఆకుటుంబం మోక్షానికి 'ఆటంకం' అని త్యజించి భిక్షంఎత్తి జీవిస్తూ ఈ జీవితమే దేవుడికి అంకితం అన్నట్లుగా పూలకోసం తోటను పెంచి, దానికోసం పడేశ్రమంతా శ్రీరంగసేనని భావించాడు.

## 4.26.4 శ్రీరంగేశుని మహాత్మ్యం

దైవారాధన అన్నప్పుడు ఆరాధించటానికి నిర్దిష్టమైన దేవుడుండాలి. కాని మన భారత సాంప్రదాయంలో ముక్కోటి దేవతలున్నారు వీరిలో ఎవరిని పూజించాలి? ఎందుకు పూజించాలి

అన్న ప్రశ్న తప్పక తలెత్తుతుంది. ఏదేవుడు మహిమగలవాడో, ఏ దేవుడు భక్తుల కోర్కెలు వెంటనే లి తీరుస్తాడో ఆదేవుడినే జనులు ఆశ్రయించి పూజిస్తారు. ఆదైవం మహిమగల వాడని నిదర్శనాలు తెలిసే కొద్దీ అతన్ని ఆరాధించే భక్తుల సంఖ్య పెరుగుతుంది. అలాగే శ్రీమహా విష్ణువు మహిమగల వాడని చెప్పడానికే సారంగుతమ్మయ 'వైజయంతీవిలాసము' రచించాడు.

ఈ వైజయంతీ విలాసం కథలో శ్రీరంగ పట్టణంలో వెలసిన శ్రీరంగడు మహిమగల దేవుడని చెప్పడానికి ప్రారంభం నుండి సూచనలు వున్నాయి. విష్ణుభక్తుడైన నారాయణుని ఇల్లాలు లక్ష్మీదేవి. సంతానం లేని కారణంగా యతి చేత వేలెత్తి చూపబడింది, వేదనపడింది. ఎంతో గొప్ప బ్రాహ్మణ వంశంలో పుట్టి, అతిథి మర్యాదలు చేసి, ఎన్నోదానధర్మాలు చేసినా ఆ విష్ణువుకు నాపై కరుణ లేదాయె అని బాధపుడుతున్న సమయంలో

ఉ. నల్లని మేను, నిల్వుతిరునామము, పచ్చని పట్టు, నాభిపై
దెల్లని తమ్మియిన్, గలుగు దేవుడు కుంకుమవన్నె పుల్గురా
బొల్లనినెక్కి, నల్పుఁ దెలుపుంగల పువ్వుల దండఁ దెచ్చి, యు
త్ఫుల్ల, నిజాంజలిం జిగురు బో డి కొసంగె వెసంగృపామతిన్ (వైజ, 1-29)

బాధపడుతున్న భక్తురాలైన లక్ష్మీదేవి కలలో సాక్షాత్కరించి విష్ణువు భక్తుల దీనావస్థకు కరిగిపోయాడు. ఆమెకు వున్న ఈ లౌకిక వాంఛను తీర్చడం కోసం తనమెడలోని నలుపు, తెలుపు పూలమాలను ఎంతో దయతో ఆమెకిచ్చాడు. ఈ పూలమాల ప్రభావంతో ఆమెపుత్రుని గన్నది. దానితో ఆమెకు గొడ్రాలు అన్న పేరుపోయి మానసిక ప్రశాంతత, కుటుంబ భద్రత ఏర్పడినట్టైంది. దీనితో భర్త పితృదేవతలకు సద్గతులు దక్కాయి. ఈ విధంగా సంతానంలేని తన భక్తురాలికి సంతానం ఇచ్చి ఆదుకొన్నాడు. శ్రీమహావిష్ణువు. విష్ణుభక్తుడైన విప్రనారాయణుడు దేవదేవి తల్లితో మాటలుపడి ఆమె అన్న మాటలకు నొచ్చుకుంటూ, విరహవేదన అనుభవిస్తున్న తరుణంలో భార్య భర్తల సమానభావం లేకపోతే అంతకన్న కష్టం మరోకటి లేదు. వారిద్దరికి సమానమైన భావమున్న స్వర్గంలో లేని సుఖం లభిస్తుంది. అని తలపోస్తు ఇంకా ఓ రంగానాథ నేను మన్మధ బాధాగ్నికి తట్టుకోలేక పోతున్నాను నన్ను ఏ విధంగానైనా నా ప్రియురాలి నేత్రాలలోనో, మేనులోనో ఐక్యం చేయుమని వేడుకున్నాడు.

అనంతరం మన్మథుడు వారిని సంధించి ఐదుబాణాలు సిద్ధం చేసి మొదటిది బ్రహ్మాస్త్రాన్ని విప్రనారాయణుడిపై ప్రయోగించాడట. విప్రనారాయణుడు 'నారాయణ' నామ స్మరణం చేయడం వలన అతని ప్రాణాలు పోలేదు, మూర్ఛపోయాడంతే. ఇక్కడ మన్మధుని బాణాలకు తట్టుకొని నిలిచే వారెవ్వరూ లేరు. కాని విప్రనారాయణుడు విష్ణుభక్తుడు కావటం వలననే రక్షింపబడ్డాడు. అన్న భావన నారాయణ నామ మహాత్యాన్ని చెబుతుంది. కాబట్టి ఆర్తులైన భక్తులు నామ స్మరణ చేస్తే చాలు రక్షింపబడుతారు అన్న ఆలోచనను ఇది కలిగిస్తుంది. దేవదేవి విరహం వల్ల బాధపడుతున్న

తన భక్తుడి కష్టం చూడలేక శ్రీమహావిష్ణువు బాలవటుపై గుడిలోని బంగారు పాత్రను దేవదేవి దగ్గరకు స్వయంగా వెళ్ళి కానుకగా ఇచ్చి విప్రనారాయణుడిని పిలిపించుకొని ఆదరించమని చెప్పాడు.

ఆ విధంగా శ్రీరంగడు తన భక్తుడైన విప్రనారాయణుడికి వేశ్యాసాంగత్యాన్ని కలిగించి విరహవేదనను పోగొట్టాడు. తన భక్తులకు మోక్షప్రాప్తి కలిగించుటే కాకుండా శారీరకంగా సుఖాన్ని కూడా దేవుడు అనుగ్రహిస్తాడని కవి ఈ సంఘటన ద్వారా తెలియజేశాడు.

## 4.26.5 మోక్షం

దేవాలయ అర్చకులు ఆలయంలోని స్వర్ణ పాత్ర అపహరణ విషయంగా విప్రనారాయణుడు దోషిగా విచారణను ఎదుర్కొన వలసి వచ్చినపుడు దొంగ అన్న అపవాదుతో, అవమానం వల్ల ఆత్మత్యాగం చేసుకోవాలనుకొన్నపుడు శ్రీరంగేశుడు ప్రత్యక్షమై భక్తుడైన విప్రనారాయణునిపై బడ్డ నేరాన్ని తుడిచివేశాడు. తన భక్తుడైన నారాయణుని ఆపద నుండి రక్షించాడు. చివరకు మోక్షాన్ని కూడా ప్రసాదించాడు.

ఇలాంటి గొప్ప దైవమున్న స్థలానికి కూడా గొప్ప మహాత్యం వుంటుంది. ఆ ప్రాంతం గొప్పగా కీర్తికెక్కుతుంది. అటువంటి పేరు ప్రఖ్యాతులు, మహాత్యాలు భక్తుల నమ్మకాన్ని పెంచి దాని వైభవానికి కారణమవుతుంది. ఈ విధమైనదే ఈ శ్రీరంగపట్టణం. శ్రీరంగపట్టణం సాక్షాత్తు పాల సముద్రంపై పవళించిన మహా విష్ణువు నివాసమైన 'వైకుంఠపురం'లా నిత్యం పూజలందుకుంటున్నదని, ఓంకార స్వరూపుడైన శ్రీరంగని వైకుంఠపురమే ఇలలో వెలసి ప్రసిద్ధికెక్కినట్లుగా ఆ నగరం వుందని వర్ణించబడింది-

సీ. ఆశించునెపుడు నత్యాసక్తినమ్మహా
నటుడు నేనగరిఁ గోణంగి గాగ,
వాంఛించు వాగ్వధూ వరుఁ డతి ప్రేమనే
పట్టణంబున మూఁగఁ బాఱుఁ దనము,
కాంక్షించు నింద్రుఁడుత్కంఠ తోనే రాజ
దాని లోపల నుపాదాన పరత,
కామించు దేవర్షి గణములే పెనుబ్రోల
శ్వపచ పక్షి మృగాది జంతువృత్తి,
తే.గీ. నిరజ కావేరియై పుట్టి పరిఖగాఁగ,
బరను పద వల్లభుఁ డు రంగభర్తపేర
నాయకుఁడుఁ గాఁగ వైకుంఠ నగరితాన
యైన శ్రీరంగ పురమ శక్యంబెపొగడ? (వైజయంతీ, 1-2)

నటరాజు శివుడు అంతటివాడే పూజించె నగరం. బ్రహ్మ కోరే నగరం, మునీశ్వరులు

స్తుతించే నగరం, కనుక ఇది వైకుంఠపురమని కవి వర్ణించాడు.

### 4.26.6 దేవాలయ వ్యవస్థ

సంపదలు పెరిగే కొద్ది ప్రజల లౌకిక వాంఛలు నెరవేరే కొద్దీ దేవాలయ వ్యవస్థ బలపడుతూ వచ్చింది. కొందరు రాజులు తాము రాజ్యాలను జయించిన సంధర్భములలో తమ విజయాలకు తార్కాణంగా దేవాలయాలు కట్టించేవారు. అలాగే ధనవంతులు తమకు సంపదలు చేకూరిన కొద్దీ గుడులు కట్టించే వాళ్ళు. గుళ్ళకు కానుకలు సమర్పించే వాళ్ళు. ఈ విధంగా కట్టిన దేవాలయాలకు పూజా పునస్కారాలకు, ధూపదీపనైవేద్యాలు సమర్పించటానికి భూమిని కాని, పశువుల్నికాని, బంగారాన్ని కాని ఇలా తమకు తోచినదాన, ధర్మాలు చేసేవాళ్ళు. ఈ సంపదలను రక్షించటానికి ప్రత్యేక పాలనా వ్యవస్థలు వెలిశాయి. ఈ విధమైన వ్యవస్థే “వైజయంతీ విలాసము” లోని సువర్ణ పాత్రపోయిన సంధర్భంలో తటస్థపడుతుంది. ఈ వ్యవస్థ సమాంతర పాలన సాగిస్తూ పాలనాధికారంతో పాటు పోలీస్, న్యాయాధికారాలను కలిగివుంటుంది. మధ్యాహ్నం వేళ నైవేద్యము పెట్టుటకు వెళ్ళిన పూజారులు గుడిలోని సువర్ణ పాత్ర కనిపించక పోవుటతో ఆ విషయంలో దేవాలయాధికారి జియ్యరుకు తెలిపారు. ఆమాట విన్న జియ్యరు చిందులు వేశాడు.

కం. బడి పనుల వారి, గొల్లల,
గుడినంబుల, జంగవరుస గొని చేకొల దిన్
బడిమారు ద్రి దండ బున
నెడమకుడిన్ నారసింహమెత్తిన రీతిన్, (వైజయంతీ, 4-65)

జియ్యరు ఆధీనములో బడులలో పాఠాలు చెప్పేవారున్నారు. అంటే దేవాలయానికి అనుబంధంగా ఆధ్యాత్మిక విద్యను, వేదజ్ఞానాన్ని బోధించుటకు పాఠశాలలున్నాయని, ఆ విద్యబోధించుటకు ఉపాధ్యాయులున్నారని స్పష్టమవుతుంది. ఇంకా గొల్లలు – దేవాలయానికి కానుకగా సమర్పించిన పశువులను కాచుటకు, రక్షించుటకు ఉన్నవారు. గుడినంబులనువారు, జంగము వారు దేవుడి పేరున ఆధ్యాత్మిక భావాలను ప్రచారం చేస్తూ బిక్షాటన చేసేవారు, మొదలైనవారు దేవాలయపు అధికారి ఆదీనంలో ఇంతమంది ఉన్నారని స్పష్టనువుతుంది. ఈ విధంగా తన అధీనంలో వున్న వారిని వెంట బెట్టుకొని అధికార దండంతిప్పుతూ ఆ బంగారు గిన్నెను వెతకటానికి బయల్దేరి వెళ్ళాడు జియ్యరు. జియ్యరు దండ నాయకుడి దగ్గరకు వెళ్ళి అందరినీ రక్షించేవాడు దేవుడు, అలాంటి దేవుడిని, అతని సంపదను రక్షించే నిజదాసుడవు నీవు అలాంటి నీవుండగా గిన్నె పోయిందంటే ఎవరైనా నవ్వుతారు ఆ గిన్నె ఎక్కడికి పోయి ఉండదు. నగరంలోనే ఉంటుంది పోయి వెదకమని ఆజ్ఞాపించాడు. దండనాయకుడు విచారణ చేస్తు పట్టణంలోని స్వర్ణకారులందరిని పిలిపించి విషయం తెలుపగా అప్పుడు ఒక స్వర్ణగకారుడు తాను వేశ్య గృహంలో చూచిన స్వర్ణ పాత్ర ఆచూకి తెలిపాడు.

సీ. చలదయః పత్రికోజ్జ్వల దండకాండముల్
ఘలు ఘల్లుమనుచు ముంగలఁ జెలంగ,
నునుపారఁ జికిలి చేసిన విచ్చుకత్తులు
తపన దీప్తులఁ దళత్తళ యనంగ
హనుమదాకృతులు వ్రాసిన కంచు టరిగలు
జాళించు రవళి ఫెళాలు మనఁగ,
నదరుఁ గ్రోవుల మ్రోఁత కదిరి నల్దిక్కుల
నార్తరవముల వాయసములరుగ,
తే.గీ. ముందటను గంచుకొమ్ము మిన్నంది, మొరయ,
జార చోరుల గుండియల్ జల్లనంగ,
వెడలి కోలాహలంబుగ వేశవాటిఁ
జేరి యప్పట్టణము తలవారి గాంచె, (వైజయంతీ, 4-78)

దండనాయకుడి ఆదేశానుసారం భటులు దండకాండములు విచ్చుకత్తులు ప్రకాశవంతంగా మెరవగాడాలు, కవచములు ధరించి పెళ పెళ శబ్దము చేస్తూ కార్యసిద్ధికోసం హనుమంతునివలె విజృంబించి బయలుదేరి వెళ్ళగా మార్గమధ్యంలో వీరిని చూచి గోవులు బెదిరాయి, వాటిని చూచి కాకులు శబ్దం చేస్తూ నలుదిక్కులకు ఎగిరిపోయాయి. దండనాయకుడి సిబ్బంది ఆర్భాటం, అధికార వినియోగం ఎంత పై స్థాయిలో వున్నాయో ఈ సంఘటన నిరూపిస్తుంది. దండ నాయకుడు దొరికిన స్వర్ణ పాత్రను దొంగలించారన్న నెపంమీద దేవదేవిని వేశ్యమాతను దేవాలయాధికారి జియ్యరుకి సమర్పించటంలో అతని పని అయిపోయింది. ఆ విధంగా జియ్యరు పోలీసు అధికారాన్ని కలిగివున్నట్లు ఆ అధికారాన్ని నెరపుతున్నట్లు స్పష్టమవుతుంది. జియ్యరు సమక్షంలో వేశ్యమాత తాము ఆగిన్నె దొంగలించలేదని దీనిని మా దేవదేవి విటుడైన ఒక బాపనయ్య ఇచ్చాడని ఇప్పుడతడు మా ఇంటిలోనే వున్నాడని చెప్పగా భటులు పోయి విప్రనారాయణుని తీసుకవచ్చి జియ్యరు పీఠం ముందు ప్రవేశపెట్టారు. అప్పుడు విప్రుడు తనకా గిన్నె సంగతేమి తెలియదని చెప్పాడు. విప్రనారాయణుని, వేశ్యమాతల వాఙ్మలాలు విన్న జియ్యరు న్యాయ విచారణ కోసం విద్వజ్జనులతో ఒక ధర్మసభను ఏర్పాటు చేశాడు. ఇక్కడ విద్వజ్జనులంటే న్యాయ పండితులు, న్యాయాధికారులు అని స్పష్టపడుతుంది. ఆ ధర్మ సభలోని జనం విప్రనారాయణుడే దొంగ అని నిర్ణయించినారు. మతవ్యవస్థలో అత్యున్నతాధికారిగా జియ్యరు న్యాయాధికారాన్ని కలిగివుండటం ఇక్కడ కనబడుతుంది.

ఈ స్వర్ణ పాత్ర విషయాన్ని మొదటి నుండి తీర్పు చెప్పేవరకు పరిశీలించినట్లైతే అనాటి దేవాలయ వ్యవస్థ ప్రత్యేక అధికారాలు కలిగివున్నట్లు స్పష్టమవుతుంది. అవిపాలనాధికారం పోలీసు అధికారం, న్యాయాధికారం. ఈ అధికారాలతో దేవాలయ వ్యవస్థ రాజ్యానికి సమాంతరంగా పాలన

చేస్తున్నట్లు ఈ సంఘటనలోని అంశాలే నిదర్శనంగా కనబడతాయి. గిన్నె పోయిన సందర్భంలో విషయం తెలిసి తన అధీనంలోని వారిని వెతికే పనులకుపంపటం, పాలనాధికారానికి నిదర్శనం. దండనాయకుడు అతని సిబ్బందితో వెళ్ళి స్వర్ణపాత్ర వెదికి తీసుకరావటం పోలీసు అధికారానికి విదర్శనం. జియ్యరు సభలో న్యాయనిర్ణేతలు విప్రనారాయణుని దొంగగా నిర్ణయించి శిక్ష విధించటం న్యాయ వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ సంఘటనలను బట్టి చూచినట్లైతే దేవాలయ వ్యవస్థ పూర్తి ప్రత్యేకాధికారాలతో రాజ్యానికి సమాంతరంగా పాలన సాగిస్తున్నట్లు స్పష్టమవుతుంది. కాబట్టే ఈ విషయంలో రాజు ప్రమేయం కానీ ప్రస్తావన కాని లేకుండానే స్వయం నిర్ణయాలు తీసుకున్నట్లు కనబడుతుంది. స్వర్ణపాత్ర పోయిన విషయంలో రాజ్యానికి ఫిర్యాదు కూడా చేసినట్లు కనిపించదు.

ఆనాటి దేవాలయ వ్యవస్థ రాజ్యానికి సమాంతరంగా ప్రత్యేక అధికారాలతో సమాంతర పాలన సాగిస్తున్నది. కాబట్టే స్వర్ణపాత్ర వెదుకుటకు తన అదీనంలో వారిని పంపింది. పోలీసు అధికారం వున్నది కాబట్టే వెంటనే దండనాయకుడు భటులతో వెళ్ళి గిన్నెను, నిందితులను పట్టుకొచ్చారు. అలాగే న్యాయ నిర్ణయాధికారం వుంది కాబట్టే అప్పటి కప్పుడు ప్రజల సమక్షంలో శిక్ష విధించబడింది. పై సంఘటనలను బట్టి దేవాలయ వ్యవస్థ రాజ్యప్రమేయం లేకుండానే సమాంతర పాలన సాగించింది. అని స్పష్టమవుతుంది. ఆర్థికంగా బలమైన వ్యవస్థ వున్నప్పుడే రాజకీయాధికారం సాధ్యమవుతుంది. ఆరకంగా మతం రాజకీయార్థిక సంబంధంలో వున్న బలమైన శక్తి అని 'వైజయంతీ విలాసము" ఇతి వృత్త నిర్మాణం నిరూపిస్తుంది. మతం ప్రకృతిని గురించి భయాందోళలనుండి, సందేహాల నుండి పుట్టింది. ప్రకృతిలో మనిషి చేసే నిరంతర పోరాటంలో ప్రతిక్షణం పెంచుకోవలసిన విశ్వాసం నుండి జీవిత భద్రత కోసమైన ఆరాటం నుండి రూపొందింది. ఇది మధ్యయుగాల నాటికి చాలా సంక్లిష్టంగా తయారైంది. ఇహలోక, పరలోక జీవిత ప్రయోజనాలను గురించి విస్తృతమైన భావజాలం మతంతో ముడిపడి అభివృద్ధి చెందింది. ఈ రెండు ప్రయోజనాలు సాధనకు మతం కేంద్ర బిందువు కావటం వల్ల పరస్పర విరుద్ధాంశాలు కూడా ఇందులో చోటుచేసుకున్నాయి. విప్రనారాయణుని తండ్రి గృహస్థుగా వుండి వైష్ణవ మత ధర్మాలను ఆచరిస్తున్నాడు కనుక అతని భార్య అతనికి సంతానాన్ని ఇచ్చి అతని ధర్మ నిర్వహణకు తోడ్పడ వలసి వచ్చింది. విప్రనారాయణుడు గృహస్థ ధర్మాన్ని తిరస్కరించి వైష్ణవ భక్తి మార్గంలో పయనిస్తున్నాడు. కనుక అతనికి స్త్రీ వైష్ణవదీక్షా నిర్వహణకు ఆటంకం అనిపించింది. స్త్రీని వైవాహిక సుఖాలన్నిటికి కేంద్రమని మతం వల్ల ప్రచారం అయిన ఒక విశ్వాసం. ఆవిశ్వాసంతోనే విప్రనారాయణుడు స్త్రీ పట్ల వైరాగ్యాన్ని ప్రయత్నపూర్వగంగానే పెంచుకొన్నాడు. స్త్రీ మోహకారకురాలు కనుక తాను ఆమోహపు ప్రవాహంలో పడిపోకుండా వుండాలని నిర్మలమైన మనసుతో శ్రీరంగ నాధుణ్ణి సేవించి మోక్షం పొందాలని ఆశించాడు" అందుకోసమే అతను తన పూదోటలో స్త్రీల దోహదక్రియలు వల్ల పెరిగే చెట్లను పెంచలేదు. అని మధురవాణి చేత కవి చెప్పించాడు.

మ. లలనా! యాతడ శోక వృక్షము, రసాలంబున్, బ్రియాళంబు, వా
విలియున్, బొన్నయు, బొట్టుగున్, బొగడ, గ్రోనిస్, గోఁగు, సంపెంగ నిం
దులఁ బోషింపఁడు దోహదంబునకు నింతుల్వత్తురంచమ్మ! ని
ర్మల మింతిం తనవచ్చునే యితని వైరాగ్యంబు భావింపఁ గన్ ( వై, 2–14)

చెట్లు పెంచాలంటే నేలను బాగదుక్కిదున్నాలి, విత్తనాలు చల్లాలి, అంట్లు కట్టాలి, మొక్కను జాగ్రత్తగా కాపాడాలి, నీళ్ళు పోస్తు ఎరువు వేసి పెంచాలి. ఇలాంటి పనులన్నీ చేయాలి ఇదిలోకవ్యవహారం. అశోకం, పొన్న, పొగడ, సంపెంగ మొదలైన చెట్లు స్త్రీల హస్తస్పర్శ చేతనో, పాదస్పర్శ చేతనో కౌగిలింతల వల్లనో పెరుగుతాయనేది కవి సమయం, దీనిని వైజయంతీవిలాసకర్త సారంగుతమ్మయ విప్రనారాయణుని చక్కగా వుపయోగించుకున్నాడు. అశోకం మొదలైన చెట్లు పెడితే అవి చిగురించటానికి, పుష్పించటానికి దోహదక్రియలు చేసే నెపంతో స్త్రీలు తన తోటలోకి వస్తారేమోనన్న భయం. ఆ స్త్రీలను చూచి తనలో మోహం పుడుతుందేమోనన్న సందేహం అతనికున్నాయి కనుకనే తనతోటలో ఆ చేట్లే పెంచలేదు. స్త్రీల పట్ల ఇంత విరక్తుడైన విప్రనారాయణుడు వేశ్యల పట్ల మరింత విముఖత ప్రదర్శించటంసహజమే. వేశ్య సహవాసములు శ్రీవైష్ణవులకు తగినవి కావని అతను ఆ ఉద్దేశ్యంతోనే చెప్పాడు. రంగాశాయి గుడి పాత్రగా చెప్పబడినది. దేవదేవి శ్రీరంగడి భక్తుడైన విప్రనారాయణునికి దూరంగా వుంచే వ్యక్తి కావటం ఒక వైరుధ్యం.

ఉ. కాకులు రానీపండ్లుదిని క్రక్క, శిలామయదేవమందిరా
నీకములందు రావులు జనించును, సజ్జన చిత్తవృత్తియ
వ్యాకుల లీల జాతి గుడివంటిది, లోకములోన వేశ్యలున్
గాకుల వంటి వార్త,లటుగాన బ్రమాదము చేరనిచ్చినన్ (వైజయ, 2–98)

విప్రనారాయణుడు స్పష్టంగా చెప్పనే చెప్పాడు– విష్ణుభక్తులంతా సజ్జనులని వేశ్యలు కాకులవంటి వారని ప్రకృతి పోలిక చెప్పబడింది. ఈ పద్యంలో వైష్ణవులంతా పవిత్రమైన దేవాలయంవంటివారని, శిలలా దృఢమైన చిత్తం కలిగిన వారని, రాతి దేవాలయాలను కాకులు కక్కిన రానిగింజలు మొలకలై, మహావృక్షమై ఊడలు దిగి పునాదుల నుండి కదిలిస్తున్నట్లే, వేశ్యలను చేరనిస్తే పవిత్రమైన వైష్ణవులను చెడగొడతారని విప్రనారాయణుని అభిప్రాయం. సజ్జనులను మోహంలోకి ఈడ్చి దుర్జనులుగా మార్చేది స్త్రీలు, వృత్తిపరంగా ఆపని మరింత పకడ్బందీగా చేసేది వేశ్యలు. సంసారాన్ని త్యజించి స్త్రీకి దూరంగా వుంటున్న విప్రనారాయణుడు వేశ్యనుండి కూడా తాను చెడిపోగల అవకాశం కలగనంత దూరంలో వుండాలని తలచాడు.

వేశ్యా సహవాసం వినాశహేతువని భావించిన విప్రనారాయణుడే చివరికి ఆమెను దాస్య వృత్తికి స్వీకరించాడు. ఆమె తనకు “యదృచ్ఛాను లాభమైయొదవె” అని అనుకున్నాడు. తనకు

తోటపనిలో చేదోడు వాదోడుగా వుండి పని చేయకలిగిన శక్తి ఆమెకుందని గ్రహించాడు కనుకనే అతన అనుకున్నాడు. భక్తి మార్గంలో ప్రయాణానికి వేశ్య సహవాసం అవరోధం అవుతుందని నమ్మిన విప్రనారాయణుడే, భక్తి మార్గ సాధనలో రంగేశ్వరుడి కైంకర్యానికి తోడై వుంటుందని దేవదేవికి ఆశ్రయం ఇవ్వడం ఒక వైరుధ్యం తనమత ప్రయోజనాలకు అనుకూలము, లాభము అనుకున్నపుడే అతను దేవదేవి సేవలను స్వీకరించడానికి సిద్ధపడ్డాడనేది గమనించదగిన విషయం. ఇంత నిష్టాపరుడైన విప్రనారాయణునికి దేవదేవిపట్ల మోహంకలగనే కలిగింది. తనకోరికను ఎంతోకాలం దాచులేకపోయాడు.

శైవ, వైష్ణవ భక్తి ఉద్యమాలు అభివృద్ధి చెందిన క్రమంలో భక్తుడు భగవంతుడంతటి గౌరవాన్ని, ప్రాధాన్యాన్ని పొందటం జరిగింది. భగవత్ భక్తులపట్ల చేసే అపచారం భగవంతుడిపట్ల చేసే అపచారంగానే భావింపబడేది. అంబరీషుడివంటి భక్తుల పట్ల అహంకారంతో ప్రవర్తించిన దుర్వాసుణ్ణి సాక్షాత్తు మహావిష్ణువే క్షమించలేకపోవటం. అటు వైష్ణవం, ఇటు శైవం రెండు కూడా జాతి వర్ణభేధాలతో నిమిత్తం లేకుండా భక్తులను భగవంతుడి ప్రతి రూపాలుగా భావించి సేవించాలని చెప్పాయి.

ఈ విధమైన భక్తి సంప్రదాయానికే వారసుడు విప్రనారాయణుడు అందువల్లనే భగవంతుడి సేవ అంటే భాగవతుల సేవేనని భక్తులకు సేవచేస్తే అది రంగేశ్వరునికి సేవచేసినట్లే అవుతుందని అంత స్పష్టంగా చెప్పగలిగాడు. మతం కూడా స్త్రీల జీవితాన్ని పురుషప్రయోజనాలకు అనుకూలంగా వ్యాఖ్యానించటం జరిగింది. ఇక్కడ మరొకసారి ఋజువైంది. భాగవత సేవే భగవంతుడి సేవ అని చెప్పటంలో భగవంతుడికి భక్తుడికి మధ్య అబేధం చెప్పబడింది. అట్లాగే "నావిష్ణుఃపృధ్వీపతిః" అని విష్ణువు కానివాడు రాజు కాలేడని చెప్పి, రాజైన వాణి విష్ణువుగా స్థాపించటం జరిగింది. ఆ రకంగా రాజుకి దైవానికి మద్య కూడా ఆబేధమే. మధుర వాణి మధురానగరి రాజును "మాపాలిటి రంగశాయివి" అని చెప్పటం రాజును దైవంతో అబేధంగా భావించటమే కనబడుతుంది. ' రంగశాయి గుడి పాత్ర'గా దేవదేవి తన నృత్య గానాలతో దేవుణ్ణి ఎంతగా అలరించిందో రాజునుకూడా అంతగా అలరించింది.

## 4.26.7 వర్ణ వ్యవస్థ

భారతీయ సమాజము వర్ణ సమాజము. ఇది అనాదిగా సాగివస్తున్న అఖండిత వ్యవస్థ. ఈ సమాజంలో నాలుగు వర్ణాలున్నాయి. అవి బ్రాహ్మణ, క్షత్రీయ, వైశ్య, శూద్ర వర్ణాలు. కాలగతిలో అనేక అసమానతలకు లోనైన ఈ సమాజంలో ఈ నాలుగు వర్ణాలే కాక పంచమ వర్ణం ఒకటి పుట్టింది. ఈ పంచమ వర్ణంలోని వారే మాల, మాదిగలు. వీరు హీన జాతిగా చూడబడ్డవాళ్ళు. వీళ్ళనే ఈనాడు దళితులు అంటున్నారు. ఈ విధంగా ఏర్పడ్డ అంతస్తులు వారి వర్ణ సమాజంలో బ్రాహ్మణులుపై స్థాయిలోను, పంచములు అట్టడుగు స్థాయిలోను వున్నారు. ప్రతి వర్గం తమకు నిధించబడిన ధర్మం తప్పనిసరిగా సక్రమంగా ఆచరించేట్లు చూడటమే రాజ్యం యొక్క ప్రధాన

బాధ్యత. మనిషి ఏ వర్గంలో పుట్టినా ఆ వర్గానికి, వ్యవస్థ విధించిన ధర్మాన్ని తాను గతించేంత వరకు ఆచరించేటట్లు సమాజం, రాజ్యం, మతం, కుటుంబం ధర్మసూత్రాలు, నీతి శాస్త్రాలు తగిన శిక్షణ ఇస్తాయి. ఈ విధానం వల్ల వర్ణ అసమానతలు ఏ విధమైన చర్చాలేకుండా మన నిత్య జీవితంలో భాగమై ఆమోదించబడతాయి, అనుసరించబడతాయి. 'వైజయంతీ విలాసము' కథ నుద్యయుగం నాటి సమాజపు సాంఘీక జీవితాన్ని ప్రతిఫలిస్తుంది. కథా నాయకుడైన విప్రనారాయణుడు బ్రాహ్మణుడు అతని వైష్ణవ ధర్మ భక్తి దీక్షను భగ్నం చేయడానికి వచ్చిన దేవదేవి శూద్ర కులస్తురాలు వీళ్ళిద్దరి చుట్టూ తిరిగిన కథలో పంచమ వర్ణ ప్రస్తావన అనుకోకుండా భాగమైంది. వీటిని పరిశీలించినట్లైతే వైజయంతీ విలాసము లోని వర్ణ వ్యవస్థ స్వభావం అర్థం అవుతుంది.

మానవులు సన్నిహితులు కావటానికి, వర్ణ సమాజంలో సామాజిక సంబంధాలు ఏర్పరుచుకొనటానికి కులమే ప్రాతిపదిక. కులాన్ని బట్టే వ్యవస్థలో గుర్తింపు, ఆధరణ వుంటాయి. విప్రనారాయణుడు తాను బ్రాహ్మణుడు కనుక అన్యకులాలను చేరదీయను అన్న నియమం కలవాడు. కాబట్టి తన ఆశ్రమానికి వచ్చిన ఆమె ఏ వర్ణమో తెలిస్తేనే ఆమెను చేరదీయాలా వద్దా అని నిర్ణయించుకోగలుగుతాడు. తన అక్క పై పందెం వేసి దాసరి వేషంలో వచ్చిన దేవదేవిని తాను మొదట చూడగానే అతను వేసిన ప్రశ్న నీ కులమేది? అని.

సాధారణంగా కొత్త వ్యక్తిని పరిచయం చేసుకోడానికి పేరేమిటి? ఎక్కడ నుండి వచ్చావు ఇక్కడ కెందుకొచ్చావు అని అడిగితే సరిపోతుంది. వర్త వ్యవస్థలో పుట్టి పెరిగి, వ్యవస్థ సంస్కృతిని జీర్ణించుకున్న మనుషులకు ముందుగా గుర్తొచ్చేది కులమే అందుకే విప్రనారాయణుడు దేవదేవిని చూచిన మరుక్షణం నీకులమేది? అని నిక్కచ్చిగా, నిష్కర్షగా అడిగాడు. ఆ మాట విని విప్రనారాయణుని పరిస్థితిని, ఆందోళనను అర్థం చేసుకొని అతడు ఎంత బలంగా కులానికి ప్రాధాన్యత నిచ్చి ప్రశ్నించాడో, సమాధానంగా దేవదేవి అంత బలంగా కులం గురించి ప్రస్తావించింది.

చం. అకలుషమైన తావక వనాశ్రమ భూమికి శంకలేక హీ
నకులులకెట్లు రాదగు? మనంబున నుంచకుడట్టి, దేను శూ
ద్రకులముదాన నందును వితంతువుగా నొకరింట దాసిగా
నొకమగనాలి గాను దగు లొండెద లేదు తనంతమానిసిన్ (వైజయ, 2-59)

వర్ణ ధర్మం ప్రకారం పంచములను అంటరాని వాళ్ళుగా చూస్తుంది సమాజం. కాబట్టి అంటరాని వాళ్ళు ప్రవేశిస్తే తన పవిత్ర ఆశ్రమం మైలపడిపోతుందన్న విప్రనారాయణుడు లోలోపల పడిన భయాందోళలను పసిగట్టి నట్లుగా హీనకులముదానను కాను, భయపడవద్దని దేవదేవి సమాధానం చెప్పింది. దానవర్ణ ధర్మం హీనకులస్తులు అస్పృశ్యులని సమాజంలో ఐదవ వర్గం వారిని ఇంటిలోకి రానీయకుండా బయటి పాలం పనులు, నీచంగా భావించే పనులు చెప్పి చేయించుకొనటానికి అవకాశం ఇచ్చింది. అదే శూద్రులను ఇంటి చాకిరి కోసం ఇంట్లోకి రానిస్తారు.

తాను శూద్ర కులస్తురాలు కనుక విప్రనారాయణుడి వంటి బ్రాహ్మణుడికి సేవలు చేయడానికి, దాసిగా పని చేయడానికి అర్హురాలునే అని. ఆ విధంగా తన సేవలు స్వీకరించటానికి అభ్యంతరం ఏమీ వుండటానికి వీల్లేదని ఆమె చెప్పుకున్నట్లు అయింది. ఆ విధంగా దేవదేవి సామాజిక వర్ణ అసమానతలను గుర్తించినట్లు, ఆమోదించినట్లు కూడా కనిపిస్తుంది. ఈ సందర్భం మధ్యయుగాల నుండి వర్ణ వ్యవస్థా స్వభావం శూద్రులు, పంచముల సాంఘీక స్థాయిని తక్కువ తనాన్ని నిరూపిస్తూ అసలు ధర్మం మీద నిలబడిన వర్ణ వ్యవస్థ స్వభావాన్ని స్పష్టం చేస్తున్నది.

ఉ. చూచిననేమి, నీవలను చూడక యుండిననేమి, పూజ్యులం
జూచిన భక్తి మ్రొక్కుటయె శోభన, మీతఁడు బ్రాహ్మణుండు, ధా
త్రీ చరులందు బ్రాహ్మణుఁడు దేవుఁడు, దేవుఁడు నీవు మ్రొక్కినన్
జాచునో? పల్కునో? యటుల సుమ్మితఁ డున్ సరసీరుహాననా!

(వైజయంతీ, 2-12)

వర్ణ ధర్మాన్ని నిత్యం ఆచరిస్తూ అది ఒక కష్టంగా భావించలేదు కాబట్టి మధురవాణి వర్ణ ధర్మం ప్రకారం బ్రాహ్మణుని మిగతా వర్ణాల వారు గౌరవించాలి, పూజించాలి అన్న భావంతో వున్నది కనుక వారి నమస్కారం విప్రనారాయణుడు స్వీకరించకపోయినా బాధపడ్డట్లు కనిపించదు. ఇదే భావాన్ని దేవదేవికి తెలిపింది. ఈ భూమిపై, చరించే వారందరికి అంటే మనుష్యులే కాక సర్వ ప్రాణులకు బ్రాహ్మణుడు దేవుడు. కాబట్టి మనం నిత్యం మొక్కే దేవుడు స్పందిస్తున్నాడా? ఏమిటి అలాగే ఇతడు. పూజ్యులైన ఇటువంటి బ్రాహ్మణునికి మ్రొక్కాలి అంతే కాని చూస్తే మన కెందుకు చూడకుంటే మనకెందుకు అని దేవదేవిని సమాధాన పరచిన మధుర వాణి మాటల్లో ఈ బ్రాహ్మణాధిక్యతను కవి చెప్పించాడు. అక్క చెప్పిన లోక వాక్యాన్ని నమ్మి ప్రవర్తించినట్లుగా దేవదేవి పవిప్రనారాయణుడు తనతో సంపర్కాన్ని కోరినప్పుడు పరస్త్రీతో సంబంధం దోషం అంతేకాక శూద్రజాతి స్త్రీ అయిన తాను వైష్ణవ బ్రాహ్మణుడైన విప్రనారాయణుని తాకకూడదని చెప్పింది. అపవిత్రురాలైన తాను సాక్షాత్తు విష్ణుస్వరూపుడైన విప్రనారాయణుని ఎట్ల స్పృశించగలను అని ప్రశ్నించింది. అందుకు విప్రనారాయణుడు. "విప్రుల పొందిరేని పవిత్రులు పూజ్యులు" (వైజయంతీ, 3-15) అని సమాధానం చెప్పాడు. తమ అవసరాలు తీర్చుకోవటం, ఆధిక్యతను నిలుపుకోవటం, ఏకకాలంలో బ్రాహ్మణ వర్గం ఎలా సాధించుకోగలగిందో ఈ సందర్భంలో గ్రహించవచ్చు. ఈ విధమైన బ్రాహ్మణాధిక్యతను ధర్మశాస్త్రాలు ప్రచారం చేశాయి అందులో భాగంగా న్యాయ శాస్త్రం వర్ణ ధర్మ ప్రాతిపదిక మీద రూపొందింది కనుక శిక్షా స్మృతుల్లో బ్రాహ్మణ పక్షపాతం అనివార్యంగా చోటు చేసుకొంది. నేరానికి శిక్ష తప్పక వుండాలి, నేరాన్ని బట్టి శిక్ష స్థాయి వుండాలి. ఆ శిక్ష నేరస్తులైన వారందరికి సమానంగా పక్షపాతం లేకుండా వుండాలి. కాని ఇక్కడ కథలో వ్యక్తిని బట్టి, వర్ణాన్ని బట్టి శిక్ష వుండటం సమాజంలోని ద్వంద్వ విలువలని నిరూపిస్తుంది. దేవాలయంసొత్తు

విప్రనారాయణుడు అపహరించాడని నమ్మిన ధర్మసభ అతనికి ఏ శిక్ష విధించాలో అని విచారించేటప్పుడు అతడు బ్రాహ్మణుడన్న విషయాన్ని గుర్తుకుపెట్టుకొని శిక్షను నిర్ణయించింది.

ధనముఁ గొనుట యొండెం, తలగొఱుగుట యొండె,
నాలయంబు వెడల నడుచు టొండెఁ,
గాని చంపఁ దగిన కార్యంబుఁ జేసినఁ
జంప దగదు విప్రజాతి బతికి (వైజయంతీ, 4-110)

బ్రాహ్మణుడు ఎంత చంపదగిన నేరం చేసినా చంపకూడదు. ఆ నేరానికి శిక్షగా ధనమన్నా తీసుకోవాలి, లేదా తలన్నా గొఱగాలి, బ్రాహ్మణుడు కాబట్టి ఆలయ బహిష్కరణ చేయాలి. అంతే గాని బ్రాహ్మణుల్ని చంపకూడదు. అన్న విజ్ఞానేశ్వరుని ధర్మ శాస్త్ర విషయాన్ని ఉటంకిస్తూ ఆలయ బహిష్కారం అతనికి శిక్షగా విధించింది.

### 4.26.8 దేవదేవి

చం. అకలుషమైన తావక వనాశ్రమ భూమికి శంక లేకహీ
నకులులకెట్లు రాదగు? మనంబున నుంచకు దట్టిదేను శూ
ద్రకులము దాన, నందునా వితంతునుగా, నొకరింట దాసి గా,
నొక మగనాలి గాను, దిగులొందెదలేదు, తనంతమానిసిన్ (వైజయ,2-59)

దేవదేవి తనను తాను శూద్రకులము దానను అని విప్రనారాయణునికి పరిచయం చేసుకున్నది. వితంతువును కాను, ఒకరింట దాసిని కాను, మగనాలిని కాను వేరొక బంధమేమి మనసున పట్టిలేదు. నా అంతటి నేనొక మనిషిని అని తనను గురించి చెప్పుకున్నది. దేవదేవి వ్యక్తిత్వం ఏమిటో పాఠకులు తెలుసుకోడానికి, ఆలోచించడానికి కీలకమైన విషయాలు దీనిలో వున్నాయి. ఒక విషయాన్ని చెప్పేటప్పుడు అనుకూల ముఖంగా చెప్పే పద్దతి ఒకటి. ప్రతికూల ముఖంగా చెప్పే పద్ధతి ఒకటి వుంటాయి. ఇక్కడ దేవదేవితాను శూద్రకులము దానను అని అనుకూల ముఖంగా చెప్పింది. వితంతువును కాను, దాసిని కాను మగనాలిని కాను అని వ్యతిరేకముఖం నుండి చెప్పింది. చివరకు మళ్ళీ మనిషిని అని అనుకూలముఖంగా చెప్పింది. ఎవరికైనా తానేమిటో స్పష్టంగా తెలిస్తేనే, అవగాహన వుంటేనే తాను ఏది కాదో చెప్పగలిగే శక్తి వుంటుంది. అలాగే అట్లా తాను ఏది కాదో తేట పడుతూ వచ్చే క్రమంలోనే తానేమిటో స్పష్టం అవుతుంది. 1 ఇట్లా ఈ రెండు ఒకదానితో ఒకటి సంబంధంలో వున్న విషయాలు. దేవదేవికి తాను ఎవరు కాదో తెల

### 4.26.9 రాజకీయార్థిక సామాజిక పరిస్థితులు

సారంగు తమ్మయ గోలుకొండ నవాబు మహ్మదు కులీకుతుబ్షా కాలంలో జీవించిన కవి. గోల్కొండ సామ్రాజ్యం క్రీ.శ. 1512 సంవత్సరంలో తెలుగు ప్రాంతంలో ఏర్పడిన ముస్లిం రాజ్యం, క్రీ.శ. 1687 సంవత్సరంలో ఔరంగజేబు దాడుల వల్ల స్వతంత్రాన్ని కోల్పోయి మొగల్ సామ్రాజ్యంలో

ఒక భాగం అయింది. క్రీ.శ. 1512 సంవత్సరం నుండి 1687 సంవత్సరం వరకు 175 సంవత్సరాలు తన అస్తిత్వాన్ని నిలుపుకుంటూ వచ్చింది గోల్కొండ సామ్రాజ్యం బీదరు, బీజాపూరు, అహ్మదునగర్ మొదలైన ముస్లిం దేశాలతో ఒకవైపు, విజయనగర రాజ్యంలో మరొక వైపు గోల్కొండ రాజ్యం నిరంతరం యుద్ధాలతో మునిగితేలవలసి వచ్చేది. రాజ్య విస్తరణ కాంక్షతో అధికారం ఆధిపత్యాలకై అర్రులు చాచటం అందుకోసం మోసానికి, దగాకి సిద్ధపడటం దానికి హింసను ఒక సాధనం చేసుకొనటం. ఈ పరిస్థితులలో మధ్య యుగ రాజ్యాలన్నింటిలోలాగానే గోల్కొండ రాజ్యంలో కూడా నిరంకుశ రాజ్య వ్యవస్థ, రాజ్య హింస కొనసాగింది. రాజు దేవుని ప్రతి రూపమే అన్న హిందూ రాజ్య ధర్మ సూత్రమే ఇక్కడ మరొక రూపంలో ప్రత్యక్షమైంది. 'సుల్తాను' జిలుల్లా (దేవుని ప్రతిబింబం)గా ప్రకటించబడ్డాడు. 2 తత్ఫలితంగా రాజుని, రాజ్యాధికారాన్ని ప్రశ్నిస్తే అది రాజ్య ధిక్కారమే అవుతుంది.

ఈ విధమైన నిరంకుశ రాచరిక వ్యవస్థ మనుగడ సామంత భూస్వామ్యం మీద ఆధార పడింది. గోల్కొండ నవాబుల పాలనలోని భూభాగాలను పన్ను వసూలు గుత్తాధిపత్యం అమలు చేయబడింది. ఇది అనేక మంది చిల్లర దేవుళ్ళను తయారు చేసి సామాన్య ప్రజానీకాన్ని హింసకు గురి చేసింది. ఈ గుత్తాధిపతులకి సివిల్, క్రిమినల్ అధికారాలు రెండూ వుండుట వలన ప్రజలలోని తిరుగు బాట్లను అణచడానికి, శాంతి భద్రతలను కాపాడడానికి ప్రత్యేక సైన్యాన్ని పోషించుకొనే అధికారం కలిగి వుంటారు. ఈ సైన్యంతో వీరు రాజుకు యుద్ధ సమయాలలో సహాయపడేవారు.

ప్రభువులు చెఱువులు, కాలువలు తవ్వించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడినప్పటికి, ఖనిజ పరిశ్రమలు, నేత, తివాసీ, చర్మ పరిశ్రమలు, ఉచ్ఛదశలో వున్నప్పటికి నిరంకుశ రాచరిక విధానం వలన, జమిందారు, జాగిర్దారు విధానం వల్ల సంపద పంపిణిలో అసమానతలు వుండుటతో తత్ఫలితంగా సమాజంలో అసమానతలు తీవ్రరూపంలోనే వుండేవి. రాజకీయ ఆర్థిక రంగాలలోని ఈ అసమానత్వం సామాజిక సాంస్కృతిక జీవితంలో అనివార్యంగా ప్రతి ఫలించింది. పాలకులు ముస్లింలు, పాలితులు హిందువులు కనుక రాజ్యంలో ఈ రెండు మలాలు సమాంతరంగా కొనసాగాయి. ముస్లిం పాలకులు మత సహనంతో హిందూ మతాన్ని ఆదరించి గౌరవించారు. అయితే హిందూ వ్యవస్థలో కులాన్ని వర్ణ వ్యవస్థను, కట్టుబాట్లను వున్నవి వున్నట్లుగా ఆమోదించారన్నది గుర్తుంచుకోవలసిన అంశం. 3 అందువల్లనే సతీసహగమనాన్ని నిషేధించే సంస్కరణ విధానాలు వున్నా అవి విజయవంతం కాలేదు. అట్లాగే మతము దాని వెంట వచ్చే పూర్వ జన్మ ఫలానుభవం మొదలైన భావజాలం అంతా సామాజిక, ఆర్థిక అసమానతలను, దోపిడి పీడనలను, రాజ్య హింసను ప్రశ్నించకుండా అనుభవించేందుకు ప్రజలను సంసిద్ధులను చేసింది అనేది వాస్తవం.

ఈ విధమైన రాచరిక భూస్వామ్య రాజకీయార్థిక మత వ్యవస్థలో పితృస్వామిక సంస్కృతి స్త్రీల జీవితాన్ని నిర్దేశించేదిగా కుటుంబాన్ని తయారు చేసేది. స్త్రీకి వైవాహిక జీవితమే ప్రధానమైనది కావటం, భర్తలేని స్త్రీ, వితంతువు గా దుర్భరమైన జీవితాన్ని జీవించాల్సిరావటం ఆ జీవితం నుండి

విముక్తికి 'సతీసహగమనం' (చనిపోయిన భర్తతోపాటు భార్య చనిపోవుట) ఆచారం ప్రోత్సహించబటం ఈ కాలంలో విరివిగా కనబడుతుందని విదేశీయుడైన పిట్రోరాతలవల్ల తెలుస్తుంది. కుటుంబేతర లైంగిక సంబంధాలు విషయంలో స్త్రీలనే శిక్షించే ఏకపక్షన్యాయం స్త్రీల లైంగికత మీద సమాజం, రాజ్యం యొక్క అదుపుని సూచిస్తుంది. హిందూ మత వ్యవస్థలో భాగమైన శైవ, వైష్ణవ భక్తి సంప్రదాయాలు దేవదాసి, వేశ్యా వ్యవస్థను సృష్టించి స్త్రీని పురుషుడి కామవాంచకు 'సమిధగా' చేశాయి. కొంతమంది పూజారులు దేవుడి పేరు చెప్పి గుడులలోనే అమాయకులైన స్త్రీలతో తమ కామ వాంఛ తీర్చుకొనేవాళ్ళు.

ఈ యుగంలోని పితృస్వామిక వ్యవస్థలో పురుషుడికి భోగ వస్తువుగా చేయబడిన స్త్రీ భవవంతుడికి కూడా భోగవస్తువే అయింది. శివుడి పేరు మీద స్త్రీలను బసివినులుగా, జోగినులుగా చేసి దేవభోగానికి, భక్తుల భోగానికి కేటాయించటం శైవమంతంలో జరిగితే, విష్ణువు పేరు మీద స్త్రీని దేవదాసిగా చేసి నృత్య గానాలతో, సౌందర్య విలాసాలతో విష్ణువుని, విష్ణు భక్తుని అలరించే బాధ్యతలను స్త్రీల భుజాలపై పెట్టింది వైష్ణవం. గోల్కొండ నవాబుల కాలం నాటికే శైవం వెనుక బడి వైష్ణనం కొంత ప్రాబల్యంలో వుంది. అందుకే ఆ కాలంలో దేవదాసీలు ఎక్కువగానే వున్నారు. హింసాయుతమైన కుటుంబ జీవితం కారణంగా భర్త అనే అధికారి లేని జీవితమే సుఖమయంగా వుందని దేవదాసీలు భావించినట్లు విదేశీయుల రాతల వల్ల తెలుస్తుంది. పురుషుల అనుభవానికి కుటుంబంలోని భార్యలు సరిపోక కుటుంబానికి సమాంతరంగా వేశ్యా వ్యవస్థ అభివృద్ధి చెందింది. వేశ్యా కులమే కాక సమాజంలోని అష్టాధివర్ణం వారు తమ జీవితంలో సంభవించే వివిధ సంఘటనలు, ఎత్తుపల్లాల వల్ల ఈ సాలే గూటి వృత్తికి ఆకర్షింపబడేవారు. 8 గోల్కొండ రాజ్యంలో 20 వేల మంది వేశ్యలున్నట్లు చరిత్రకారుల అంచనా. వేశ్యావ్యవస్థను గోల్కొండ రాజ్యం పెంచి పోషించింది. ఈ వృత్తి చేసుకోనిచ్చినందుకు ప్రతిఫలంగా దర్బారులో ప్రతి శుక్రవారం వేశ్యలు నృత్యం చేయాలని నిర్దేశించటం జరిగింది. వేశ్యలు తమ ఇళ్ళ ముందు దుకాణాలు పెట్టి చేసే కల్లు అమ్మకాలు వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం చాలా ఎక్కువగా వుండేది. ఆ రకంగా వేశ్యా వ్యవస్థ అటు పురుషులకు వినోద విలాస వ్యవస్థగా ఇటు ప్రభుత్వానికి ఆర్థిక వనరుగా రెండు ప్రయోజనాలను నిర్వహించింది గోల్కొండ రాజ్యంలో.

ఈ విధంగా భూస్వామ్య, పితృస్వామ్య, మత, సామాజిక అవసరాల నుండి అత్యాశలు (కోరిక) నుండి దేవదాసీ వ్యవస్థ, వేశ్యావ్యవస్థ పుట్టి పెరిగాయి. కానీ పురుషులను సుఖభోగాల మోహంలోకి లాగే వాళ్ళు వేశ్యలే అని పితృస్వామ్యం ప్రచారం చెయ్యటం ఈ వ్యవస్థనీతిలోని వైరుధ్యం. మోహకారులుగా, కుటిల వర్తనులుగా, మాయావులుగా, ధనాశపరులుగా ద్వంద్వ విలువల సమాజంలో నిందకు గురయ్యే వేశ్యల అంతరంగ కల్లోలాన్ని లోలోపల అణిచి వుంచుకునే క్రమంలో రూపొందించుకునే వ్యక్తిత్వాన్ని, ప్రవృత్తిని, హృదయ స్పందనలను అర్థం చేసుకోడానికి వైజయంతీ

విలాసము అధ్యయనం పనికి వస్తుంది. అందుకు స్త్రీ వాద దృక్పథ విమర్శ పద్ధతి చక్కగా ఉపకరిస్తుంది.

కవి అనుకున్నట్లు కావ్య పరమార్థం కంటే భిన్నంగా విశాలమైన, విశిష్టమైన మరొక అర్థాన్ని ఇవ్వగలిగే శక్తి కథలో, కథ నిర్మించబడిన మానవ సంబంధాలలోను, మానవ సంబంధాలను వ్యక్తీకరించేందుకువారు ప్రయోగించిన భాషలోను ఉండటం సహజం. కథను ఇట్లాగే అర్థం చేసుకోవాలని ఎక్కడ చెప్పలేదు. కథలోని భాష, సంభాషణ, సన్నివేశం, మౌనం ఇవన్నీ కథను అర్థం చేసుకొనటానికి సునిశిత బుద్ధి జీవులైన పాఠకులకు ఉపకరిస్తాయి. రచన ఏ కాలం నాటిదైతే ఆ కాలపు ధర్మాన్ని ప్రతిఫలిస్తుంది, ప్రబోధిస్తుంది. ఆ ధర్మాన్ని విమర్శిస్తుందన్నది కూడా అంతే వాస్తవం. అయితే ఆ విమర్శ బలహీనంగా ఉండవచ్చు, ప్రచారంలోకి రాకపోవచ్చు. బలహీనంగా ఉన్న సామాజిక విమర్శను వ్యక్తిగత నిరసనను గుర్తించటానికి, బహిర్గతపరచడానికి స్త్రీవాద దృక్పథం వంటి ఆధునిక విమర్శ పద్ధతులు ఉపయోగపడతాయి.

పురాణ కవుల నుండి కావ్యకర్తల వరకు ప్రతి ఒక్కరు సంస్కృత గ్రంథాలపై ఆధారపడినవారే. ఆయా కవివతంసుల రచనలు అనువాదాలు కాకపోయినా, అనుసరణలుగా గోచరిస్తాయి. కవిత్రయం వారికి స్వేచ్ఛానువాదమైతే, శ్రీనాధాదుల రచన యుధానువాదం– అయినా వారి కావ్యాలలో వారివారి ఆత్మయుతాలు కనబడకపోవు. వీరు సంస్కృత గ్రంథాలను మూలంగా చేసికొని తెలుగులో కావ్యరచన చేశారు. సంస్కృత కావ్యాలలో లేని కల్పనలు తెలుగులో చేర్చబడినా, అవి ప్రశస్తిని పొందినా వాటి పరిధి తక్కువ– అయినా ఈ రచనలలో మార్పులకు, చేర్పులకు ఉన్న అవకాశమూ తక్కువగానే కనబడుతుంది.

## 4.27 కందుకూరి రుద్రకవి – సుగ్రీవ విజయం

తెలుగులో తొలి యక్షగానం సుగ్రీవ విజయం. ఈ యక్షగానం రాగ, తాళాలతో సంబంధం కలిగి ఉంది. ఇందులో త్రిపుట, జంపె, ఆట తాళాలు ఉపయోగించారు. ఇది జానపదులకు తెలిసిన తాళాలు, జానపద గేయాలు ఎక్కువగా ఈ తాళాలలో ఉంటాయి. గేయం పాడుకోవడానికి అనువైనది.

### 4.27.1 తాళం

సంగీతకచేరీలో ఎవరైనా పాటపాడుతూ ఉంటే మిగిలినవారు దానిని విని ఆనందిస్తుంటారు. పాటతో పాటు, పాటకి తగినట్టుగా చేతిని కూడా కదుపుతూ ఉంటారు. పాటకి తగినట్లు చేతిని కదవడాన్నే తాళం అంటారు. అస్సలు సంగీతం రాని వాళ్ళుకూడా, పాట వింటుంటే, వాళ్ళకీ తెలియకుండానే తమ చేతిని కదుపుతూ తాళం వేస్తూంటారు.

**తాళం అంటే**

వాహనాల వేగాన్ని కొలవడానికి 'స్పీడో మీటరు' అనే మీటరు ఉంటుంది. ఈ మీటరుని చూసి తెలుసుకోవచ్చు. అలాగే పాట వేగాన్ని కొలవడానికి ఏర్పాటు చేసిందే ఈ తాళం. పాటని కొలవడం ఏమిటి అని మీకు సందేహం వచ్చి ఉండవచ్చు. పాటని కొలవడం అంటే పాటల్లో అక్షరాలు ఒక క్రమపద్ధతిలో ఉంటాయి. మామూలు మాటల్లో అలా ఉండవు. క్రమపద్ధతి అంటే నియమిత కాలంలో, నియమిత అక్షరాన్ని పాడతాం లేదా వాయిస్తాం.

ఉదా॥ దేశ|మును ప్రే|మించు|మన్నా

మంచి|యన్నది|పంచు|మన్నా

ఈ పాటకి కొన్ని అక్షరాలు తరువాత గీతలు ఉన్నాయి. ప్రతీపాదంలో 3+4, 3+4 అక్షరాల తరువాత గీతలు ఉన్నాయి. **దేశ** అంటే మూడు మాత్రలు, **మును ప్రే** అంటే నాలుగు మాత్రలు. వీటిని మిశ్రగతి అంటారు. 3+4, 4+3గా మాత్రలు వసస్తే దానిని మిశ్రగతి అంటారు. ఇది చాపుతాళంపై పాడవచ్చు. ఇలా పాటని అంతా మనం నాలుగు భాగాలుగా విభజించవచ్చు. మిగిలిన పాటను అంతా ఇలాగే విడదీయండి. అన్ని అక్షరాలకీ కూడా అంతే కాలం తీసుకొంటాం. మొదటి మూడు అక్షరాలకి ఒక సెకను పట్టిందనుకోండి, తరువాత మళ్ళీ నాల్గు అక్షరాలకి ఒక సెకనే పడుతుంది. అంటే ప్రతీ ఒక సెకనుకి నాలుగు అక్షరాలే వస్తాయి. అంటే ఒక నియమిత కాలంలో నియమిత అక్షరాలు వస్తున్నట్లే అని అర్థం అవుతుంది. ఈ విధంగా, పాటల్లో అక్షరాలు క్రమ పద్ధతిలో ఉండడంచేతనే, పాటవింటుంటే అప్రయత్నంగా చేతులు కదుపుతూ తాళం వేస్తాం. పాటలో ఉన్న అక్షరాల్ని చూపించడానికి తాళం వేస్తాం.

అక్షరాలను సూచించడానికి చిటికలు వేయడమో, కుడిచేతితో, కుడితొడమీద దెబ్బలు వేయడమో చేస్తుంటారు. చిటికెలు వేయడం, దెబ్బవేయడం ఇటువంటి వాటిని క్రియలు అంటారు. క్రియలు చాలా ఉన్నాయి. చేతితో దెబ్బవేయడం ఒక క్రియ. అలాగే దెబ్బవేసిన చేతిని తిరగవేయడం ఒకక్రియ. అదే విధంగా అక్షరాలను సూచించడానికి వేళ్ళను వేయడం కూడా క్రియలే. ఇలాంటి కొన్ని క్రియలు కలిస్తే ఒక 'అంగం' ఏర్పడుతుంది. కొన్ని అంగాలు కలిస్తే ఒక 'తాళం' ఏర్పడుతుంది. పాటలకి తాళం ఉండదు. పాటలకి కేవలం చిటికలో, చేతితో దెబ్బవేస్తేనోచాలు. అంటే పాటల్ని ఒక క్రియతో కొలుస్తారన్న మాట. కొన్ని అంగాలను కలిపి తాళాల్ని రూపొందించి, ఈ తాళాలతో కీర్తనల వేగాన్ని కొలుస్తారు. తాళాన్ని కుడి చేతితో, కుడితొడపైన వేస్తారు.

కొన్ని క్రియలు కలిస్తే 'అంగాలు' ఏర్పడతాయి. కొన్ని అంగాలు కలిస్తే తాళం ఏర్పడుతుంది. అసలు 'తాళము' అన్న శబ్దం శివుడు చేసే నృత్యాన్ని 'తాండవం' అంటారు. పార్వతి చేసే నృత్యాన్ని 'లాస్యం' అన్నారు. తాండవంలో 'తా'ను. 'లాస్యాం'లో 'లా' తీసుకొని తాలము అని పిలిచారు. ఈ 'తాలము' అన్నదే క్రమంగా 'తాళము' అయ్యింది.

## 4.27.2 క్రియలు రకాలు

క్రియలు చిటికెలు వేయడం– కుడిచేతితో ఎడమచేతిమీద గట్టిగా దెబ్బ వేయడం. కుడి చేతితో కుడితొడపైన దెబ్బవేయడం, కుడిచేతిని బోర్లించి కుడితొడవైన దెబ్బవేయడం, వేళ్లు వేయడం ఇవన్నీ కూడా క్రియలే. వేళ్ళని వేయడం కూడా క్రియే. వేళ్ళువేసేటప్పుడు చిటికెన వేలుతో మొదలుపెట్టాలి. ఆ తరువాత ఉంగరం వేలు, మధ్యవేలు, చూపుడు వేలు బొటనవేలు ఆ తరువాత మళ్ళీ చిటికెనవేలు ఇలా అవసరాన్ని బట్టి కావలసిన వేళ్ళు వేస్తూంటారు. వేళ్ళని వేసేటప్పుడు ఎప్పుడూ చిటికెన వేలుతోనే మొదలుపెట్టాలి.

క్రియలు కొన్ని కలిస్తే ఒక అంగం ఏర్పడుతుంది. అంగాలు చాలా రకాలున్నాయి. అయితే ప్రస్తుతం మూడు రకాల అంగాలే వాడుకలో ఉన్నాయి. అవి 1. లఘువు 2. ధృతం 3. అనుధృతం.

అనుధృతం అంటే ఒక దెబ్బవేయడం. కుడిచేతితో కుడితొడమీద ఒక దెబ్బవేయడం అనుధృతం అవుతుంది. లేదా కుడిచేతితో ఎడమచేతి పైన దెబ్బవేయడం కూడా అనుధృతం అవుతుంది. అంటే అనుధృతంకి ఒకటే క్రియ ఉంది.

లెక్కల్లో మనం కూడికకి '+' తీసివేతకు '–' సమానం అని రాయడాని '=' గుర్తులు ఉపయోగిస్తాం కదా! అంగాలను సూచించేందుకు కూడా గుర్తులు వాడతారు.

U అనుధృతానికి గుర్తు. ధృతం అంటే కుడిచేతితో, కుడితొడవైన దెబ్బవేసి; మళ్ళీ ఆ చేతిని, వెనక్కి తిప్పి, తొడపైన ఇంకొకదెబ్బవేయడం అరచెయ్యపైకి కనిపించేలా ఉంచి, దెబ్బవేయడం. చేతితో తొడపైన దెబ్బవేయడం ఒక క్రియ, అరచెయ్యి పైకి కనిపించేలా ఉంచి దెబ్బవేయడం ఇంకొక క్రియ ధృతానికి రెండుక్రియలు. అరచేతిని పైకి కనిపించేలా ఉంచి దెబ్బవేయడాన్నే 'ఉసి' అంటారు. ఒక దెబ్బ, ఒక ఉసి కలిసి ఒక ధృతం అవుతుంది.

ధృతానికి గుర్తు O (సున్న) లఘువు అంటే ఒక దెబ్బవేసి, వేళ్ళు వేయడం. వేళ్ళు వేసేటప్పుడు చిటికెన వేలుతో మొదలుపెట్టాలి.

లఘువుకు గుర్తు 'I' (ఒక నిలువుగీత) అనుధృతానికి ఒక క్రియ ఉంటుందని, ధృతానికి రెండు క్రియలు ఉంటాయి. అయితే ఒక లఘువుకు ఎన్ని క్రియలు ఉంటాయి? కొన్ని లఘువులకి మూడు క్రియలు, కొన్నింటికి నాలుగు క్రియలు, మరికొన్నింటికి ఐదు క్రియలు, ఏడు క్రియలు, తొమ్మిది క్రియలు ఉంటాయి. మూడు క్రియలున్న లఘువు కుడి చేతితో, కుడి తొడపైన దెబ్బవేసి, ముందు చిటికెనవేలు, తరువాత ఉంగరం వేలు వేయాలి. కుడి చేతితో కుడి తొడవైన ఒక దెబ్బవేసి, ఆ చేతిని పైకి ఎత్తకుండా అలాగే ఉంచి, చిటికెన వేలుతో చిన్నదెబ్బ. ఆ తరువాత ఉంగరం వేలు (అనామిక వేలు) తో మరో చిన్నదెబ్బవేయాలి. వేళ్ళతో తొడవైన ఇలా చిన్న దెబ్బలు వేయడాన్నే వేళ్ళువేయడం.

ఒక దెబ్బ, రెండు వేళ్ళువేశాం. అంటే మొత్తం మూడు క్రియలు. ఇలా మూడు క్రియలున్న

ఈ లఘువునే **త్రిశ్రజాతి లఘువు** అంటారు.

నాలుగు క్రియలు ఉన్న లఘువును **చతురస్రజాతి లఘువు** అంటారు. కుడిచేతితో కుడితొడపైన దెబ్బవేసి, ఆ చేతిని పైకి ఎత్తకుండా అలాగే ఉంచి, చిటికెన వేలుతో ఒక చిన్న దెబ్బ, ఉంగరం వేలితో ఒక చిన్నదెబ్బ, ఆ తరువాత మధ్యవేలుతో ఒక చిన్న దెబ్బవేయాలి. అంటే ఒక దెబ్బ, మూడు వేళ్ళు.

ఐదు క్రియలు ఉన్న లఘువునే **ఖండజాతి లఘు**వంటారు. కుడి చేతితో, కుడితొడ వైన ఒక దెబ్బవేయాలి. ఆ చేతిని అలాగే ఉంచి, చిటికెన వేలుతో ఒక చిన్న దెబ్బ, ఉంగరం వేలుతో ఒక చిన్న దెబ్బ, మధ్యవేలుతో ఒకదెబ్బ చూపుడు వేలితో చిన్నదెబ్బవేయాలి. అంటే ఇప్పుడు ఒక దెబ్బ, నాలుగు వేళ్ళు వేశాం. మొత్తం ఐదు క్రియలు అయ్యాయి కదా! ఈ లఘువునే ఖండజాతి లఘువుఅంటారు.

తొమ్మిది క్రియలు ఉన్న లఘువును **సంకీర్ణజాతి లఘువు** అంటారు. ఇది ఎలా వెయ్యాలో చూద్దాం. కుడిచేతితో కుడితొడ వైన ఒక దెబ్బ వేస్తారు. తరువాత చిటికెనవేలుతో, తరువాత ఉంగరం వేలుతో, ఆ తరువాత మధ్యవేలుతో, తరువాత చూపుడువేలుతో, బొటన వ్రేలుతో చిన్నదెబ్బలు తొడవైన వేసి, తిరిగి చిటికెన వేలుతోను, ఉంగరం వేలుతోను, మధ్యవేలుతోను తొడవైన చిన్న దెబ్బలువేస్తే, సంకీర్ణ జాతి లఘువు పూర్తి అవుతుంది.

ఏడు క్రియలున్న లఘువును కుడిచేతితో కుడితొడపైన దెబ్బవేసి, ఆ చేతిని అలాగే ఉంచి ముందు చిటికెనవేలుతోను, ఆ తరువాత ఉంగరం వేలుతో, మధ్యవేలుతో, చూపుడు వేలుతో, బొటన వేలుతో, తిరిగి చిటికెన వేలుతో, చిన్న చిన్న దెబ్బలు వేయాలి. మొత్తం ఏడు. ఈ విధంగా ఏడు క్రియలున్న లఘువునే **మిశ్రజాతి లఘువు** అంటారు.

లఘువులో 1 త్రిశ్రజాతి 2. మిశ్రజాతి 3. అండజాతి 4. సంకీర్ణజాతి అనే 5. చతురస్ర జాతి 5 ఐదుజాతి లఘువులు ఉన్నాయి.

**తాళాలు**

క్రియలు కొన్ని కలిస్తే అంగం ఏర్పడుతుంది. కొన్ని అంగాలు కలిస్తే 'తాళం' అవుతుంది. తాళాలు ఎన్నెన్నో రకాలు ఉన్నాయి. పూర్వం 108 తాళాలున్నాయని చెప్పారు. ఈ 108 తాళాలు లఘువు, ధృతం, అనుధృతమే కాకుండా ఇంకా ఇతర అంగాలతో ఏర్పడ్డాయి. ప్రస్తుతం ఈ 108 తాళాలు అమల్లో లేవు. ప్రస్తుతం ఏడు ముఖ్యమైన తాళాల్ని సంగీతంలో వాడుతున్నారు. సంస్కృతంలో సప్త అంటే ఏడు. ఈ ఏడుతాళాలనే **సప్తతాళాలు** అంటారు.

**సప్తతాళాలు**

1. ధృవతాళం, 2. మఠ్యతాళం, 3. రూపకతాళం, 4. ఝంపెతాళం, 5. త్రిపుటతాళం, 6. అటతాళం, 7. ఏకతాళం.

సప్తతాళాలలో ఒకొక్క తాళం నుంచి ఐదు తాళాలు పుడతాయి. అంటే 7 × 5 = 35 రకాల తాళాలు సప్తతాళాలనుంచి ఏర్పడతాయి. ఈ 35 తాళాలని సంగీతంలో ప్రస్తుతం ఎక్కువగా వాడుతున్నారు. మనకు కావలసిన ఝంపె, త్రిపుట, అటతాళాల గురించి చర్చించుకుందాం.

### 4.27.3 ఝంపె తాళం

ఏ తాళంలోనూ రాని అంగం, ఈ ఝంపె తాళంలో వస్తుంది. అది అనుధృతం. ఒక దెబ్బని కుడిచేతితో కుడితొడమీద వెయ్యాలి. ఝంపె తాళంలో వచ్చే అంగాలు ఒక లఘువు, తరువాత అనుధృతం, ఒక ధృతం. దీనిని గుర్తుల రూపంలో చూపిస్తే IUO అవుతుంది. మిగిలిన తాళాలలాగే ఈ ఝంపె తాళంలో లఘువుల జాతుల్ని మార్చితే 5 రకాల తాళాలు వస్తాయి.
అవి

సీ. ఇదియొక్క యోజనము హెచ్చుగా జిమ్ము నీ
పదపద్మయుగమునకు బలిమి గలదేనిన్
వాలికంటెను నిన్ను వరబలాధికుడనుచు
జాల నమ్మగవచ్చు జనపాలతిలక!
చెలువొంద నిటుసేయ జేరు ధైర్యము నాకు
బలకాంక్ష చేకూరు భక్తిచే నిపుడు
తే.గీ. అనినవిని రాఘవేశ్వరుడలతి నవ్వు
నెమ్మొగంబున జిగురొత్త నిలిచి పాద
వనరుహాంగుష్ఠమున జిమ్మె దనుజవరునీ
సముదితాంగంబు పదియోజనముల బడగ (సుగ్రీవవిజయం –39)

### 4.27.4 త్రిపుటతాళం

ఒక లఘువు, రెండు ధృతాలు కలిస్తే అది త్రిపుటతాళం అవుతుంది. దీనిని గుర్తుల్లో చూపిస్తే 100 త్రిపుట తాళంలో లఘువు జాతులు మార్చితే కూడా ఐదు రకాల తాళాలు వస్తాయి.
అవి:

1. త్రిశ్రజాతి త్రిపుటతాళం
2. చతురస్రజాతి త్రిపుటతాళం
3. ఖండజాతి త్రిపుటతాళం
4. సంకీర్ణజాతి త్రిపుటతాళం
5. మిశ్రజాతి త్రిపుటతాళం

ఈ 5 తాళాల్లో చతురస్రజాతి త్రిపుటతాళాన్ని 'ఆదితాళం' అని కూడా పిలుస్తారు. ఈ 'ఆదితాళం' బాగా ప్రచారంలో ఉంది. ఎన్నో కీర్తనలు ఈ ఆదితాళంలోనే ఉన్నాయి. ఆదితాళానికి

ఒక చతురస్రజాతి లఘువు, రెండు ధృతాలు ఉంటాయి. కుడిచేతితో కుడి తొడమీద దెబ్బవేసి, ఆ చేతిని అలాగే ఉంచి, చిటికెన వేలుతో ఒక చిన్న దెబ్బ. ఉంగరం వేలుతో చిన్నదెబ్బ. 'ఆ' తరువాత మధ్యవేలుతో ఒక దెబ్బ వేస్తే చతురస్రజాతి లఘువు తరువాత ఒక దెబ్బ. ఉసి వేస్తే ఒక ధృతం అవుతుంది. మళ్ళీ ఒక దెబ్బ. ఉసి వేస్తే ఇంకొక ధృతం పూర్తి అవుతుంది. దీనితో ఆదితాళం కూడా పూర్తి అవుతుంది. ఆదితాళానికి లఘువు నాలుగు క్రియలు, ధృతం రెండు, మళ్ళీ ఇంకోధృతం రెండు క్రియలు మొత్తం ఆదితాళానికి ఎనిమిది క్రియలు.

**త్రిపుట**

దేవ! నీ మహిమంబు తెలిససియు దెలియనైతి మనంబులో బ్ర
జ్ఞా విహీనుడనైతి మిక్కిలి జడుడనైతిన్
నీకె యీ శరలాఘవము దగు నీకె తగు నీ చిత్ర మహిమము
లోకులకు లే దఱయగా నేలోకములను
కరుణతో నానేరమంతయు గాచి యాపదలెల్ల దీర్చియు
బరమపావన! యేలు నను నీ బంటుగాను
శరణు జొచ్చిన వాని గాచుట జానకీపతి! యుత్తమంబయి
వఱలుగావున నన్ను గావుము వాలి యెదురన్
నిన్ను సమ్మితి నన్ను గావుము నిక్క మిల నాదైవమైతివి
సన్నుతింపగ నెంతవాడను సరసిజాక్షా!

పైది త్రిపుట తాళంలో నడుస్తుంది. త్రిపుట అంటే దేశీచ్ఛందస్సులో మూడు మాత్రల చొప్పున నడుస్తుంది. దానినే తిశ్రగతి అంటారు.

### 4.27.5 అటతాళం

అటతాళానికి అంగాలు రెండు లఘువులు, రెండు ధృతాలు. దీన్ని గుర్తులో IIOOఅని చూచిస్తారు. ఈ తాళంలో లఘువుల జాతుల్ని మార్చితే 5 తాళాలు వస్తాయి.

చంప జాలక విడిచిపెట్టిన సరకు గొనక, వీడొక
తెంపుగల మగవాని వలెనే తిరిగివచ్చెన్
వీని నిక మఱి ప్రాణములతో విడిచిపెట్టం, జెల్లదు
పూని చంపెద నంచు నంత: పురము వెడలెన్
తార యడ్డమువచ్చి నయ మరుదార బలికెన్, విజయో
దార! యేటికి బోయెదవు రవితనయు మీదన్
నిన్న నీచే భంగపడి చెడి నేడు వచ్చునె పోరికిన్, తిరిగియు
పన్నతనమున నొక్క బలియుని ప్రాపులేక

అసఘ! యంగదుచేత నొకకార్యంబు వింటిన్, దశరథు
పనుపునను రాఘవుడు కాననమునకు వచ్చెన్
వనిత గోల్పడి పోయి యల దశవదనుచేతన్, దినకర
తనయు గైకొని బాసలిడెనట నిను వధింపన్
ఆ మహాత్ముడు మనుజమాత్రుండనగరాదు, త్రిభువన
ధాముడచ్చుతుడతని గెలువగ దరముగాదు
రమణతో సుగ్రీవునకు గపిరాజ్యమిచ్చి, గొబ్బున
సమరభీకరుడైన రాఘవ శరణుసొరము (సుగ్రీవ–57)

ఈ అటతాళం దేశీచ్ఛందస్సులో మిశ్రగతి అని చెప్పవచ్చు. పాదాలు 3+4 లెక్కన నడక సాగుతుంది.

### 4.27.6 ఏకతాళం

ఇది చాలా సరళమైన తాళం. ఒకే ఒక్క అంగం ఉంటుంది ఈ ఏకతాళానికి. అందుకనే ఈ తాళాన్ని ఏకతాళం అంటారు.

ముక్కులు చెక్కులు మూపులు వీపుల్
ప్రక్కలు పిక్కలు బరులును దరులున్
స్వరములు శిరములు జానులు వీనుల్
కరములు నురములు కాళ్ళను వ్రేళ్ళున్
ఎక్కువ తక్కువలింతయు లేకన్
ఒక్కరూపమున నున్నవి చూడన్ (సుగ్రీవ విజయం–52)

ఇందులో గమనిస్తే రెండు రెండు పాదాలు ప్రాసనియమం పాటించింది. పాదం మధ్యలో కూడా ప్రాస అక్షరం ఒకేలా ఉంది. చివరికి మాత్రం గురువు ఉండాలి. ఇది ఛందస్సు ప్రకారం చూసినట్లయితే చతురస్రగతిలో నడుస్తుంది.

### 4.27.7 అర్ధచంద్రికలు

కన్నుల నశ్రులు గ్రమ్మగ వగచున్
ఔరా విధివశమని తల యూచున్
ఏటికి ప్రాణము లికనని తలచున్
క్రమ్మఱ ససొమ్ములు రొమ్మున నొత్తున్
ఏగతి నోరుతు నికనని పలుకున్
బాపురె విధియని ఫాలము ముట్టున్ (సుగ్రీవ విజయం–23)

### 4.27.8 ఏలలు

భానువంశయున బుట్టి
దానవకామిని గొట్టి
పూని ముఖము నిర్వహింపవా ఓ రామచంద్ర!

మౌనివరులు సన్నుతింపంగాన్
రాతి నాతి జేసి పురా
రాతి చేతివిల్లు విఱిచి ఓ రామచంద్ర!

సీతను వివాహమాడవా
పరశురాము భంగపఱచి
భరతునకు రాజ్యమిచ్చి ఓ రామచంద్ర!

సురలు భూసురులు మెచ్చగా
పాపజాతి సుప్పనాతి
గోపగించి ముక్కు చెక్కి
యేపునను ఖరుని ద్రుంచవా ఓ రామచంద్ర!

చూపు నిల్చి మృగము నేయవా
దేవుడని తెలియలేక
కావరించి వాలి సచ్చె
దేవ! నీతో నిగ్రహించిన ఓ రామచంద్ర! (సుగ్రీవ విజయం- 91)

### 4.28 దశరథరాజనందనచరిత్ర - కృతి వైశిష్ట్యం

సింగరాచార్యులకు పూర్వం తెలుగు సారస్వతంలో అక్కడక్కడ నిరోష్ఠ్యపద్యాలు మాత్రముకొన్ని కనబడుతున్నాయి. కాని గ్రంథమంతయును నిరోష్ఠ్య రచనా సంప్రదాయముతో నిర్వహించిన వారులేరు. సింగరాచార్యులే ఇలాంటి గ్రంథరచనకు ఆద్యుడు. రామాయణ కథను నిరోష్ఠ్యంగా చెప్పడానికి నిరోష్ఠ్య గ్రంథానికి శ్రీకారం చుట్టిననాడు.

**దశరథరాజనందన చరిత్ర గద్య పద్య వివరాలు**

ప్రథమాశ్వాసం - 119

| | | |
|---|---|---|
| ద్వితీయా | - | 163 |
| తృతీయా | - | 157 |
| చతుర్థా | - | 179 |
| పంచమా | - | 811 |
| | మొత్తము | 929 గద్యపద్యములు |

దశరథరాజనందన చరిత్రలో నిరోష్ఠ్యరామాయణం తెలుగు ప్రభువులుగా కీర్తిగడించి తెనుగుసారస్వతంలో గొప్పకావ్యకుసుమంగా గుబాళింపచేసిన గోలకొండ సుల్తాను ఇబ్రాహీం కుతుబ్‌షా అనే పేరుగల మల్కిభరాం కాలంలో వెలసింది. ఈ ప్రభువు కవి పండిత పోషకుడేగాక తెలుగు రాజకవిగా చెపుతారు. అళియరామరాయల వద్ద కొంత కాలం ఉన్నాడు. ఆ కారణంగా రామరాజభూషణునితో పరిచయమై తెలుగునభ్యసించి భవశాలియైనాడు. తెనుగు తేటను గ్రహించినాడని వాడుక. ఈ రాజు కొలువు కవిపండితులకు లోటులేనిదని తెలిసిన విషయమేగదా! మల్కిభరాం ఆస్థానములో అష్టదిగ్గజములుండెడివారట. వారెవరో ఏమివ్రాసిరో? తెలియదు కాని తెలగన్న, అద్దంకి గంగాధరుడు, గణేశుఁడను సంస్కృతకవి, సింగరాచార్యులు వారిలో ఉండవచ్చును. గోలకొండ సామ్రాజ్యం విజయనగర సామ్రాజ్యం రాజకీయంగా అప్పటికే (1550 తరువాత) కొంతకొంత ఎడ మొగము పెడ మొగముగా మారుతున్న సాహిత్య విషయంలో మాత్రం కవులు పరస్పరంగా కలుసుకొగలరేమో!

1. తెనుగులో మొట్ట మొదటి నిరోష్ఠ్య గ్రంథము
2. నరాంకితం కాదు
3. అనవసరమైన వర్ణనలులేక ప్రబంధము లేదా కావ్యమునకు బరువును తప్పించినది.
4. 'దశరథరాజనందన చరిత్ర' అనే కృతిపేరు నిరోష్ఠ్యమే (కర్తృనామము గూడా నిరోష్ఠ్యమే).

సింగరాచార్యుల సమకాలపు కవులలో కొందరు ముఖ్యంగా తెలగన్న, గంగాధరులు తమ కావ్యకన్యలను మహమ్మదీయ ప్రభువులకు, అధికారులకు అంకితమిచ్చినారు.

చం. చనిచని కాంచెనంత ఋషి సంహతి సారసకేసరాంతరా
సన సరసాళి సంగఁదట చందనశాఖి చలత్తరంగ కాం
చననరసీ జలార్ద్రయతి సంచిత సైకతలింగ గంగనం
జనగిరిగాఢ గంధ గజ సంగతళ్ళంగరథాంగ నత్తరిన్ (1-108)

ఇలాంటి వాటిని చూసి విన్నకోట పెద్దన తన కావ్యాలంకార చూడామణిలో నిరోష్ఠ్యలక్షణముల నిట్లు తెల్పినాడు.

## 4.29 దశరథరాజనందన చరిత్రలో నిరోష్ఠ్యనియమం

తెలుగుసాహిత్యంలో లభించినంతవరకు ప్రప్రథమ నిరోష్ఠ్య గ్రంథమైన దశరథరాజనందన

చరిత్రలో సింగరాచార్యుల నిరోష్ఠ్యనియమం తెలిసికొని అనంతర నిరోష్ఠ్యరచనలు–సింగరాచార్యుని ఆచార్యత్వం.

దశరథరాజనందన చరిత్ర – కృత్యాది– కృత్యంతములయందు నిరోష్ఠ్య నియమములేదు కథాభాగమునందు మాత్రమే యిట్టి నియమమున్నది. ఓష్ఠ్యవర్ణ ములైన ప.ఫ.బ భ.మ యను నక్షరములను కవి కథాభాగములో ఎక్కట ఉపయోగింపలేదు. నేడు మన పద్ధతి ఎట్లున్నదంటే – ప్రాచీనకావ్యంలో ప్రదర్శితమైన కవితాకళలో విశిష్టమైన సాహిత్య సంప్రదాయంలో అభినివేశం లేదు. ఈ విధమైన సాహిత్య ప్రక్రియమాత్రం అవసరమని గ్రహించాలి.

## 4.30 తెలుగు సాహిత్యంలో నిరోష్ఠ్యరచన

తెలుగులాక్షణికులు–ఆశు మధుర–చిత్ర–విస్తరములని తెలుగు కవితను నాలుగు భాగములుగా విభజించినారు. వీనినే చతుర్విధ కవితలంటారు. వీనిలో చిత్రకవితలో నిరోష్ఠ్యరచన శబ్దచిత్రకవితగా పేర్కొనబడింది.

లక్షణదీపికయను గ్రంథంలో పొత్తపి వెంకటరమణ కవి విధంగా వ్రాసినాడు–

చిత్రకవిత్వంబన్నది పాదగోపనంబును, పాద భ్రమకంబును,
నామగోపనంబును, అనులోమవిలోమ గతిపద్యంబులు
కండగీతిగర్భిత వృత్తములు. ....ఓష్ఠ్యనిరోష్ఠ్య సంకర, జిహ్వా,
అచల జిహ్వావృత్తంబులును. ....కంకణబంధ సర్వతో భద్ర
కవికల్పితకల్పవల్లివి యాదిగా గల్గుబహువిధ చమత్కా
రంబులు రచియించుటంజేసిన చిత్రకవిత్వంబు 1

ఈ పై విభాగంలో అప్పకవి అంతస్పష్టంగా చెప్పకున్న–నిరోష్ఠ్య రచనలను చిత్రకవితగా చెప్పినాడు–నిరోష్ఠ్య గ్రంథకర్తలును–కొన్ని నిరోష్ఠ్య భాగాలు చూసి గ్రంథ రచన చేసినారు. నిరోష్ఠ్య భాగాలుగల రచనలు.

**1. కొఅవి గోపరాజు** : 'సింహాసన ద్వాత్రింశిక' 'బొమ్మకథ–యందు ఒక నిరోష్ఠ్య దండకం వ్రాశాడు – అందులో కొంతభాగము–

'జయకృష్ణ! జయకృష్ణ! కృష్ణ! స్థిరాస్యందనస్థాన, నానాదిన ధ్యాన,
నానాసితానేక సేనారజోనీకరథ్యాతి, రథ్యాళి సన్నాహసన్నద్ధ, రాజన్య
గతానన్య, సాదృశ్యదృశ్యాంగ, హృష్యజ్జరాసంధ సంధానయంత్రాది
యత్నమయాదాయ నీతిశ్రితాసారసారాంతర జ్ఞాన దాసాహితధ్యాన.........
గణ్యాకృతిచ్ఛాయ రాధానిరంత స్తనాద్రి స్థలక్రీడనాయత్తచిత్త, స్థిరాసక్తి
లీలానటిరంగరంగస్థ లీసాధనాహృష్ట ... ధారాళ ధారాధరాకాశ
నీలాంజనేందింది రానీల సచ్ఛికరగ్రాహకాళిందిహేలా. కాంతి

చ్ఛటా కాంత సంధానితాలీల, లీలాలసచ్చారిణీ, గీతనీరేజసచ్చారిణీ రాజ

ఇది పెద్ద దండకం - ఇందులో ముక్తపద గ్రస్తం కలదు.

**2. ముడుంబ లక్ష్మణాచార్యులు :** బేతవోలు సంస్థానంలో ఉండేవాడు. నందనందన విలాసము- లక్షణా కల్యాణంలో - (చతుర్థాశ్వాసమున 101) నిరోష్ఠ్యగణసమ దండకం వ్రాసినాడు

"జయజయ జలారాశి కన్యాస్తనాగ్రస్తలీన్యస్త కస్తూరికాచిహ్నా తోరస్థలా, కుండలాలంకృతాదర్శగండస్థలా రాజితశ్రీ యశో దాయకా శత్రుసంసద్ధరత్నాయకారాధికానాయకా ధీరతా నిందితాధి కాంచీధరా, కంజరాగాధరా, రక్షిత శ్రీధరా శ్రీధరచుంది............"

**3. గోవర్ధనం వేంకట నరసింహాచార్యులు** : ఈ కవి మిర్యాలగూడెం తాలూకా విభురాముపేట వాస్తవ్యుడు (1856-1935). సారంగశైల మాహాత్మ్యం అనే ఐదాశ్వాసాల ప్రబంధం (అముద్రితం) నందు నిరోష్ఠ్య దండకం రాశాడు. రచనలలో నిరోష్ఠ్య పద్యాలను తెల్పిన కవులు-

**4. మూర్తికవి:** విన్నకోట పెద్దన తరువాత ఈ మూర్తికవి తన కావ్యాలంకార సంగ్రహంలో ఓష్ఠ్య - నిరోష్ఠ్య వర్ణములు గల పద్యాలు వ్రాసినాడు.

ఓష్ఠ్యము- కం. భూమిసుమనోమర ద్రుమ
భామాప్రద్యుమ్న! భానువంశోద్భవ! పౌ
లోమీవిభుశుభ వైభవ!
భీమోపమ! భీమ! భీమ! పృథుదోర్విభవా! (కావ్యాలంకార, 2-175)

ఈ పద్యములో మూర్తికవి ఉత్వ వర్ణముల వాడినాడు- సంస్కృతంలో దండి ప్రకారమని ఓష్ఠ్యములు-మొదటి పాదంలో 'మరద్రుమ' అని గలదు. 'ర' నిరోష్ఠ్యము-అది 'మరుద్దుమ' గావచ్చునేమో!

**5. గణపవరపు వేంకటకవి:** ప్రబంధ వేంకటేశ్వర విజయవిలాసము- అప్పకవికి దాదాపు సమకాలీనుడు మహాలాక్షణికుడైన గణపవరపు వేంకట కవి తన ఈ రచనలో-నిరోష్ఠ్యరచన చూపినాడు. ఈ గ్రంథం ఈ విధంగా చిత్రకవితా సర్వస్వమని చెప్పవచ్చును. ఏకాశ్వాసం అయినా ఒక పద్యములో ఎన్ని పద్యములిముడ్చబడినవి.

'...........గర్భిత నిరోష్ఠ్యాచలజ్జిహ్వా స్రగ్విణీవృత్తము.'
నారదారాధనా నారతాహ్లాదితా
నీరదాళిల సన్నీల తేజః శిత్రా!
సార దైత్యచ్ఛి దాచండ చక్రాంచితా
శ్రీరసాలంకృతా శేషశై లస్థితా. (221పుట పూండ్ల)

"అచుంబితరచిత చతుర్దళయమ కాన్త్యనియమ భరణగరిష్ఠ నిరోష్ఠ్య విరాజిత రగడ రాజము"

కలికి కలికితనాన నానది గట్టిగట్టిగ నంటినంటిని

కలికి కలిక చ నిన్ననిన్ననగాక గాకడకంటిగంటిని
జాలిజాలిచె నంతనంతట జాలజాలక నీతినీతిగ
నేలనేలకి లతికలతికన నీకనీకడ జాతిజాతిగ
సారసారస రాజిరాజిల సరససరసత చల్లచల్లఁగ

## 4.31 నిరోష్ఠ్య జానకి కల్యాణం

శివరామాభ్యుదయ అనే ద్వ్యర్థి కావ్యం రాసిన పోడూరు పెద రామకవి సోదరుడు రామకవి ఈ గ్రంథం వ్రాసినట్లుగా తెలుస్తుంది.

సీ. నీ తమ్ముఁ డసముఁడందె నిరోష్ఠ్య జానకీ
కల్యాణ కృతి రామకవివరుండు

అని శివరామాభ్యుదయ కృతిభర్త – కృతికర్తతో అన్నాడట. నిరోష్ఠ్య ప్రబంధం రచించినట్లు అంబరీషోపాఖ్యానం ద్వారా తెలుస్తున్నది.

## 4.32 నిరోష్ఠ్య చరిత్ర

ధరాత్మజా పరిణయ అనే ద్వ్యర్థి కావ్యంలో బృహన్నారదీయ అనే పురాణకథాకావ్యం రచించిన క్రొత్తలంక మృత్యుంజయకవి 5 ఆశ్వాసముల పరిమితిగల యీ నిరోష్ఠ్యనల చరిత్రను వ్రాసినాడు. గోదావరి మండలంలోని కొమరగిరి కవినివాసము'. ఒక పద్యం–

ఉ. చంచలరీతిగా నధిక చంచలతంగని నట్టియిందిరా
చంచలనేత్ర నెల్లెడ నచంచలగా నెడఁదందలంచి యా
చించిన యర్థిరాజి నిరసించిన నిర్గతకీర్తికెంత చిం
తించిన నక్కటా! తగిననిష్కృతి కల్గగ నేరదేగదా. (3ఆ)

ఈ విధముగా తత్సమ నిరోష్ఠ్య కావ్యరచన చేసినవారు గలరు. ఈ నియమమే అచ్ఛాంధ్రము– నిరోష్ఠ్యములో మరికొన్ని నియమములతో బయలు దేరిన రచనలుగలవు.

## 4.33 శుద్ధాంధ్ర నిరోష్ఠ్య రచనలు

మరింగంటిసింగరాచార్యులు దశరథ రాజనందన చరిత్రయేగాక శుద్ధాంధ్రంలో నిరోష్ఠ్యకావ్య రచన చేసినాడని తెలుస్తున్నది. ఈ రెండు పద్ధతులకు అతడే ఆద్యుడు.
శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకల్యాణము మొత్తముమూడాశ్వాసాలు– సుమారు 800 పద్యాలుంటాయి.

## 4.34 కల్యాణంలో పాటించిన నియమం

తే.గీ. అరయకగ చజటడతదనాయలసహ
రద్వయమెగాని యెండక్షరములు చొఱవు

మఱియు నౌత్వోత్వములుకొమ్ముమా ముడియును
వలవదామీద సుర భాష నిలుపరాదు. (1-84)

ప ఫ బ భ మ వ లాగా గుడికొమ్ము ఔత్వం సైతం నిరోష్ఠ్యంగా పాటించినాడు. ఇష్టదేవతా ప్రార్థన, కృత్యాదికృత్యంతంలో ఓష్ఠ్యమే కలదు. సీతాకల్యాణంలో ధారాలోపం మాత్రం లేదు. నామవాచకంలో మాత్రం సంస్కృత నామములనే గైకొన్నట్లు కవితెల్పినాడు (1-35).

సింగరాచార్యులు నిరోష్ఠ్య సీతాకల్యాణం 20 ఏండ్ల ప్రాయంలో రచించినానని తెల్పాడు. కాని రాజాస్థానంలో ఉన్నవాడు పైగా తెలగన్నతో సన్నిహితంగా ఉన్నవాడుగావున మారుమూలపల్లెలో తమ్ముని (సింగరాచార్యుల) కృతినిగూర్చి తెలగన్నకు యుండును.

దరశథ రాజనందన చరిత్రలో తనకుముందు శాకల్యమల్లన నిరోష్ఠ్య రచన (సంస్కృతము) చేసినట్లు, రాఘవపాండవీయము ద్వ్యర్థిగా సూరన రచించినట్లును సింగరాచార్యులు కృతజ్ఞతా పూర్వకముగా తెల్పినాడు. సింగరాచార్యులు శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకల్యాణంలో మూడా శ్వాసాలగనే రచించినను రామాయణకథ పూర్తిగా సంక్షిప్తంగా తెల్పినాడు.

జిగిచన్గ ట్లనియాడఁదీఱయిన లేచెక్కిళ్లచక్కిన్నిగ
న్నిగ లీనంగఁ గడారికంటి సిరిడాల్ నిండంగఁ గై చిన్నియల్
తెగలై నస్త్రసలాని చక్కఁగఁ జికిల్ సేయన్ నెఁసిగ్గెదన్
దగలన్ రానెలఁజేరి కాళ్లకడ చెంతన్ సాగిలెనానాతి దాన్. (2.68)

సింగరాచార్యుల శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకల్యాణం తరువాత మరికొన్ని నియమాలతో ఇలాంటి రచనలచ్చాంధ్రంలో బయలుదేరినవి.

1. నిర్వచనం 2. ఓష్ఠ్యవర్గములతో నామవాచకాలు. తత్సమ భాషా నిరోష్ఠ్య రచనల్లో అచ్చతెలుగు పద్ధతి రచనలలో మొదటిది.

**సింగరాచార్యుల కవిత్వం**

తే.గీ. ఆంధ్రభాషా నిరోష్ఠ్యమహా ప్రబంధ
రాజి రచనా ధురీణు కర్ణాటరాయ
లబ్ధకవిసార్వభౌమ కల్యాణ బిరుద
శాలి మరుకంటి సింగరాచార్యుదలను

పంచతంత్రకథలను వైష్ణవప్రబంధంగా తీర్చిన నేబతి కృష్ణ యామాత్యుడు (1580-1612) సింగరాచార్యులను స్తుతించినాడు. పై పద్యంలో నిరోష్ఠ్యమహాప్రబంధరచనా విషయమేగాక సింగరాచార్యులకు 'కర్ణాటరాయలబ్ధ కవిసార్వభౌమ' బిరుదున్నట్లు తెలుస్తున్నది. "కృష్ణ యా మాత్యుడు మహమ్మద్ అని పిలువబడు కుతుబ్షాహీ సుల్తానులందై దవ వాడగు మహమ్మదు ఖులీకుతుబ్షా (1580-1612) దర్బారులో ప్రధానిగా హితుడుగా కవివరుడుగానున్నాడు." అని రామరాజుగారు

వ్రాసినారు. మరింగంటి సింగరాచార్యులు ప్రబంధ కవులలాగా వర్ణనలు చేశాడు.

కరకాచ్ఛిన్న దిగంత శాఖయయి – 'వర్షావర్ణన' (3–103)

ఆది దిక్కాంత గలసినయ ట్టిసంతసాన – 'సంధ్యావ ర్ణన' (5–298)

ఘనతరక రినాంధకారదిక్కరిరక్త శరధినీరాడిన హరియనంగ – 'సూర్య వర్ణన' (5–297).

సింగరాచార్యుల కవిత్వం గూర్చి కవి వ్రాసుకొన్న పద్యం డా॥ రామరాజుగారు ఉదాహరించినారు (30–9–1960 ఆంధ్రభూమి) –

చం. అరువ తెచన్నులంబలె బయల్పడనీయక ఘూర్జరాంగనా
గురుకుచయుగ్మముల్వలె నిగూఢముగాక తెనుంగు దేశపుం
గరిత చనుంగవంబలె నొకానొకయించుక గానుపించగా
సరసులు మెచ్చ చెప్పెదను సత్కవిశబ్ద పటుత్వవైఖరిన్

ఈ పద్యము ఎక్కడున్నదో వారు తెల్పలేదు. లభించినంతవరకు సింగరాచార్యుల రచనలలో లేదు. ఇది అయ్యలరాజు రామభద్రుని 'సకలకథాసార సంగ్రహమ' ను (అము.) గ్రంథములో కలదు. (ప్రా. లి. వు. భాం. – 850).

తెలుగు కవులు, అందులో ముఖ్యంగా తెలంగాణలోని కవులు సంస్కృత రామాయణం, సంస్కృతాంధ్రలో అనేక విధాలుగా రచించినారు. సింగరాచార్యులనాడు కవితాస్పర్ధ బాగా ఉండేది. రామాయణ రచనచేసిన వారు అప్పుడు, అనగా సింగరాచార్యుల సమకాలములో లేరు. ఏటికి ఎదురీదినట్లుగా ఉన్నను 'భూమిపై కవిజనాధ్యక్షుప్రశంసించునట్లు చేసినాడు. ' మోదంతో ఈ రచనను సింగరాచార్యులు చేసినారు.

### దశరథరాజనందనచరిత్ర అనువాదం

సంస్కృత రామాయణం తెలుగులో పరివర్తనగావించిన వారిలో ఒకరిద్దరు తప్ప అందరు విపులంగానో, కొంత సంక్షిప్తంగానో, మరికొన్ని చిన్నచిన్న ఉపాఖ్యానాలను చేర్చి రచనసాగించిన వారే! సింగరాచార్యులు నిరోష్ఠ్యనియమం వల్ల ఈ రచనను మిక్కిలి సంక్షిప్తముచేసినాడు. మూలంలోగల రసవంతమైన కొన్ని కథలను వదలి పెట్టినాడు. ఎంత సంక్షిప్తమనగా సుమారు 68 సర్గలుగల సుందరకాండను 10 పద్యములలో చెప్పినాడు. శ్రీమద్రామాయణయ ప్రాణము వంటిదేగాక మంత్రాక్షరయుక్తమైనదిగా సుందరకాండకు ప్రసిద్ధి. దశరథ రాజనందనచరిత్రలో మిగతా కాండలకన్న ఇది మిక్కిలి సంక్షిప్తము చేయబడింది. కొందరు అనువాదకులు మూలంలో లేని విషయాలను కొన్నింటిని తెల్పినారు. ఇలాంటి మూలరహితాలైన కథలు జనులవాడుకలో బాగుగా నిల్చినవి. ఆయా అనువాదకుల నాటి సంఘంలో ఇలాంటి కథలుండుటవల్లనే తెల్పినారేమో! మచ్చునకు

1. అహల్యను శిలగాగమ్మని శపించినట్లు మూలములో లేదు. కాని తెనుగువారందరు శిలావృత్తాంతము తెల్పినారు. బహుళః ఇది అధ్యాత్మ రామాయణ ప్రసాదం కావచ్చును.

2. రామరావణ యుద్ధంలో రావణుడు మరణించకపోవడానికి కారణం అతని ఉదరంలో అమృతభాండమున్నందున అని భాస్కర రంగనాథాదులు వ్రాసినారు. సింగరాచార్యులు (5–175)ను వారి మార్గమనుసరించినాడు. మూలంలో ఈ విషయం లేదు. ఆధునికులలో విశ్వనాథ సత్యనారాయణగారు దీనిని వదలినట్లున్నారు. సింగరాచార్యులు ఈ విషయాన్ని తెల్పిన మరికొన్నిటిని వదిలినాడు. దశరధుడికి గల మునిశాపం, మరణానంతరం దశరధుని తైలభాండంలో ఉంచడం మూలంలో ఈ విషయాలు విపులంగానున్నవి.

**అనుకరణలు**

సింగరాచార్యులు తననాటికే మిక్కిలి ప్రసిద్ధిగాంచినకొన్ని రచనలను అనుకరించినట్లుగా తెలుస్తున్నది.

వసు చరిత్రములో (3–174).

"కొండటవిల్లు వేదలలి కుండలి రాజటనారి యమ్మనంతుండట. . . ."

దశరథరాజనందన చరిత్ర (2–88)లో–

ఉ. ఆరయకాంచనాద్రియె శరాసనయష్టిగ శేష చక్రియే నారిగ నంచ తేజిగల..."

అనే పద్యంలో కవితపుట్టిల్లు మరింగంటి వారియిల్లు. సంస్కృతాంధ్రభాషారమణి గళా భరణాలుగా ఎన్నికృతులనో సంస్కృతాంధ్రంలో వీరు రచించారు.

ఈ ఐదు మంది కవులు కుతుబ్‌షాహీల ఆస్థానంలో ఉంటూనే పూర్వ కవుల ప్రబంధం మాదిరిగా, కొత్త వస్తువులు తీసుకుని రచనలు చేశారు. ఆనాటి కాలంలో అచ్చ తెలుగు కావ్యం, మొదటి యక్షగానం, నిరోష్ఠ్య రామాయణంతో పాటు చిత్రకవిత్వం, బంధ కవిత్వాలు వెలువడ్డాయి.

# ఐదవ అధ్యాయం

## ఐదవ అధ్యాయనం

# కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు - ఛందోరీతులు

### 5.1 పరిచయం

కుతుబ్‌షాహీల ఆస్థానంలో ఉన్న తెలుగు కవులు వారి రచనలతో అందరిని మెప్పించారు. తెలుగు భాషరాని సుల్తానులను వారి రచనతో ఒప్పించారు. ఈ తెలుగు కవులపై పూర్వ కవుల, రచనల ప్రభావం ఉంది. ఈ కవుల రచనలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఆ సుల్తానుల మాతృభాష పారశీకం. ఆ పారశీక భాష ప్రభావానికి లోనుకాకుండా చాలా జాగ్రత్తపడ్డారు. పూర్వ కవులను ఏ మాత్రం తీసిపోకుండా వీరి రచనలో అనేక ప్రత్యేకతలను పొందుపరిచారు. వర్ణనలలో, వస్తువును ఎంచుకోవడంలో వారి ప్రతిభ కనబడుతుంది. వీరి రచనలో అలంకారాలు, ఛందస్సుల్లో విన్యాశాలు చూపారు. వర్ణన నైపుణ్యం కనబడుతుంది.

### 5.2 అద్దంకి గంగాధరుడు

గంగాధరుడు మహాభారతంలోని ఆదిపర్వంలో వచ్చే తపతీసంవరణుల కథను ఇతివృత్తంగా తీసుకుని, విస్తరించి తపతీసంవరణోపాఖ్యానంగా రాశాడు. దాన్ని ఇబ్రహీం కుతుబ్‌షాకి అంకితం ఇచ్చాడు. నిజానికి భారతంలోని తపతీ సంవరణుల కథ చాలా చిన్నది. అలాంటి చిన్న కథను తీసుకుని విస్తరించి శృంగారభరితమైన ప్రబంధంగా రాశాడు. ధారాళమైన శైలి, రమ్యమైన కల్పనలు, చక్కని శబ్దాలంకారాలు వాడి రాశాడు.

### 5.3 పొన్నగంటి తెలగన్న

జాను తెనుగు పేర ముందుగా అచ్చ తెలుగుపై అభిమానం ప్రకటించిన మొదటి కవి నన్నెచోడుడు దానికి అనుసరించి పద్యాలు రాసినవాడు పాల్కురికి సోమనాధుడు. అచ్చ తెలుగు పద్యానికి మొదటి కావ్యము స్థానం కల్పించినవాడు నాచన సోమనాధుడు. వీరి పరంపరలోనే కొనసాగింపుగా మహమ్మదీయుల కాలంలో అచ్చతెలుగు కావ్యం రచించి ఆహా! అనిపించాడు తెలగన్న.

### 5.4 వైచిత్యం

'మీటగానే చము రొలికే జింకలు' అనటంలో వాటి సున్నితత్వం, నునుపుదనం అవగాహన అవుతాయి. వాగర్థాల మైత్రి సాధించి తెలగన చాతుర్యాన్ని ప్రదర్శించాడు.

దేవయాని జలకాలాటను వర్ణిస్తూ –

కం. తమ్ములు న క్కామ్మలకును
దమ్ములు కనుగొనుచు నన్నదమ్ములటంచున్
జుమ్మని మ్రోయుచు తుమ్మెద
దిమ్ములు వడి మూగమునిగి తేలురురతివల్ (యయాతి, 3-68)

తుమ్మెద ఝుమ్మని శబ్దం చేస్తుంది. మ కార ద్విత్వాన్ని ప్రాసగా చేసి తుమ్మెదశబ్దాన్ని పద్యంలో సాఖించాడు. ఈ విధమైన వైచిత్రిని తెలుగు కవులు ఎందరో పుదర్శిచారు.

### 5.5 కందుకూరి - జనార్దనాష్టకము

రుద్రకవి రచనలలో అన్నిటికన్నా ప్రసిద్ధి పొందిన రచన జనార్దనాష్టకము. "కందుకూరి జనార్దనా" అనే మకుటంతో ఉన్న ఎనిమిది పద్యాలు అష్టవిధ నాయికలను వర్ణిస్తుంది. అందమైన మధురమైన శృంగార రసవంతమైన పద్యాలివి. ఇవన్నీ మాత్రా ఛందస్సులో సొగసైన నడకతో సాగే పద్యాలు. యతి ప్రాసలు వీటికి అదనపు నిగనిగలు. మత్తకోకిల నడకలా సాగే ఈ పద్యాలు పాడుకోడానికి కూడా బావుంటాయి. ఈ జనార్దనాష్టకంలోని పద్యాలకు రాగం కట్టి పూర్వం దేవదాసీలు నృత్యం చేసేవారట. ఇవి కొన్నాళ్ళ క్రితం అందమైన బాపూ బొమ్మలతో ఒక పత్రికలో ప్రచురింపబడ్డాయి. ఆ తర్వాత పుస్తకంగా కూడా వచ్చాయి.

సిరులు మించిన పసిడి బంగరు జిలుగు దుప్పటి జారగా
చరణ పద్మము మీద దేహము చంద్రకాంతులు దేరగా
మురువు జూపుచు వచ్చినావో మోహనాకృతి మీరగా
గరుడవాహన దనుజమర్దన కందుకూరి జనార్దనా 1

ఆన బెట్టిన రాకపోతివి అప్పుడే అటు మొన్నను
పూని బిలువగ వినకపోతివి పొద్దు మాపై మొన్నను
నేను జూడగ గడిచిపోతివి నీటు చేసుక నిన్నను
కాని లేరా దనుజమర్దన కందుకూరి జనార్దనా 2

బిత్తరంబుగ మొలక కెంపులు పెదవి నెవ్వతె నుంచెరా
గుత్తమైన మిటారి గుబ్బల గుమ్మ యెవ్వతె మెచ్చెరా
చిత్తగించక జీరువారను చెక్కి లెవ్వతె నొక్కెరా
కత్తిగోరుల దనుజమర్దన కందుకూరి జనార్దనా 3

నిన్న రాతిరి చవికలోపల నీవు చెలి కూడుంటిరా
ఉన్న మార్గము లన్నియును నేనొకతె చేతను వింటిరా
విన్న మాత్రము గాదురా నిను వీధిలో గనుగొంటిరా
కన్నులారా దనుజమర్దన కందుకూరి జనార్దనా 4

చెల్లెబో పసుపంటినది నీ జిలుగు దుప్పటి విప్పరా
ముల్లు మోపగ సందు లేదుర మోవికెంపులు గప్పరా
తెల్లవారినదాక యెక్కడ తిరుగులాడితి చెప్పరా
కల్లలాడక దనుజమర్దన కందుకూరి జనార్దనా 5

దబ్బులన్నియు తెలుసుకొంటిని తప్పు బాసలు సేయకు
మబ్బు దేరెడి కన్నుగవతో మాటిమాటికి డాయకు
ఉబ్బు చేసుక తత్తరంబున నొడలిపై చెయి వేయకు
గబ్బితనమున దనుజమర్దన కందుకూరి జనార్దనా 6

అండబాయక కూడియుంటిమి ఆయెబోయెను నాటికి
ఖండి మండిపడంగ నేటికి కదలు మెప్పటి చోటికి
ఉండరా నీ మాటలకు నే నోర్వజాలను మాటికి
గండి దొంగవు దనుజమర్దన కందుకూరి జనార్దనా 7

కొదవలన్నియు దీర్చుకొంటివి నా గుణము లెరిగీ శయ్యను
అద నెరింగీ యేలితివి విరవాది పూవుల శయ్యను
మదనకేళికి నీవె జాణవు మారు నేమిటి చెయ్యను
కదియ రారా దనుజమర్దన కందుకూరి జనార్దనా 8

అలుకలన్నియు దీరగా నా అండ కెప్పుడు వస్తివి
పిలిచి నవరత్నాల సొమ్ములు ప్రేమతో నెపుడిస్తివి
వలచి వలపించియును గూరిమి వదల కెప్పుడు మెస్తివి
కలసి వేడుక దనుజమర్దన కందుకూరి జనార్దనా 9

జంట నేత్రము లంటి చూచితె జాజిపూవులు పూసెరా
మింటి త్రోవను జూచుచుండగ మేఘవర్ణము గప్పెరా
కంటిలో నొక పండువెన్నెల కాయుచున్నది యేమిరా
కంటిలేరా దనుజమర్దన కందుకూరి జనార్దనా

**5.6 సుగ్రీవ విజయం - యక్షగానం**

సుగ్రీవవిజయంలో పద్యాలు, వచనాలు, అర్థచంద్రికలు, త్రిపుటలు, ద్విపదలు, జంపెలు, కుఋచజంపె, ఆటతాళం, ఏకతాళం, ధవళం, ఏల, మంగళం కలవు. త్రిపుటలు తొమ్మిది కలవు. త్రిపుటలోని రెండు పాదాల సంపుటి ఆధునికంలో ముత్యాలసరాలకు ఆద్యప్రకృతిలాగా కలదు.

అయ్య! మీరలు రాజసుతులో
యతులో తెలియ గరాదు సందియ
మయ్యె ముని వేషములు నృపచి
హ్నములు గలుగన్"

ఇందు "కలుగన్" తర్వాత నాలుగు మాత్రలు కలవేని సరిగా ముత్యాలసరమే అవుతుంది.

**యక్షప్రశంస**

యక్షప్రశంస వేదవాఙ్మయం నుండి వినిపిస్తుంది.

యేన కర్మాణ్యపసో మనీషిణో
యజ్ఞే కృణ్వంతి విదథేషు ధీరాః
యదపూర్వం యక్షమంతః ప్రజానాం
త న్మేమనః శివసంకల్ప మస్తు

ఇవన్నీ వేదమంత్రంలో ప్రమాణాలు, తరువాత బ్రాహ్మణ, బౌద్ధ, జైన సారస్వతంలో యక్షప్రశస్తి కలదు. జైమిని బ్రాహ్మణంలో విచిత్రమైన వస్తువు అర్థంలో యక్షశబ్దం వాడబడిందని, సూత్రంలో భూతాదులతోపాటు యక్షావాహనం కూడ కలదు. వారు రోగ గ్రహావేశ శక్తులుగా పేర్కొనబడ్డారు. బౌద్ధసారస్వతంలో యక్షులు నీతిప్రవర్తకులుగా, రక్షకశక్తులుగా కీర్తించబడ్డారు. బౌద్ధశిల్పంలో యక్షయక్షిణీ ద్వారపాలక ప్రతిమలుగా కనపడుతున్నవి.జైన సారస్వతంలో వారు కామరూపులుగా, దయాళువులుగా రక్షణచణులైన రణశూరులుగా ప్రశంసింపబడ్డారు. వాల్మీకి రామాయణంలో యక్షత్వ మమరత్వంలాగా దివ్యపదంగా, భారతంలో యక్షులు ధర్మపరాయణులని, జిజ్ఞాసువులని, శైలజలవనదేవత లని సూచింపబడ్డారు. భట్టి కావ్యంలో యక్షులు స్తోత్రపాఠకులని, కాళిదాసుని మేఘసందేశంలో నృత్యగీత సంగీత ప్రియులని, బ్రాహ్మణబౌద్ధజైన సారస్వతంలో వారు మహిమాన్వితులుగా, దేవయోనులుగా, మాయావిద్యా నిపుణులుగా, రాక్షస కల్పులైన రాజస శక్తులుగా, కుబేరానుయాయులుగా పేర్కొనబడ్డారని విమర్శకులు తెలియజేశారు.

'రామాయణంలో దక్షిణహిందూదేశ' అనే వ్యాసంలో శ్రీ వి.ఆర్.ఆర్. దీక్షితారుగారు యక్షులు పూర్వం సింహళ రాజ్యం ఏలుతున్నారని, బలి చక్రవర్తి సేనాని సుమాలి వారిని ఓడించి అక్కడ రాక్షసరాజ్యం స్థాపించాడని, రాక్షసరాజ్యం అంతరించిన తరువాత యక్షులు సింహళ రాజ్యాన్ని స్థాపించుకొని క్రీ.పూ. 5వ శతాబ్ది వరకు అక్కడ పరిపాలన సాగించారని 'మహావంశ' అనే గ్రంథం వలన తెలుస్తుంది. వారు రాక్షస వంశశాఖకు చెందినవారని వ్రాసినారు. మఱికొన్ని గ్రంథాలలో వలన యక్షప్రభువు కుబేరుడని లంకాధిపతి అని అతనిని ఓడించి రావణుడు రాజ్యాన్ని ఆక్రమించుకున్నాడని తెలుస్తున్నది.

**యక్షులు – జక్కులు**

విద్యాధరో ప్సరో యక్షో రక్షో గంధర్వకిన్నరాః
పిశాచో గుహ్యక స్సిద్ధో భూతో మీ దేవయోనయ!

యక్షులు విద్యాధరాదులాగా దేవయోనులే కాక గానగంధర్వులు.

'యక్షా శ్చ నాగా పి కిన్నరాశ్చ
గాంధర్వముఖ్యా పిగానలోలా

గానలోలుపత్వముతో పాటు కామరూపత్వం వారి ప్రత్యేకలక్షణం. ఇలాంటి దేవయోనులు భౌమజీవులై ఉన్నారనడానికి తార్కాణం వెనుక చూపబడి ఉన్నది. భౌమజీవులైన యక్షులు క్షాత్రధర్మం నెరపినట్లు కనబడుతున్నది. మానవ రాజవంశంలో యక్షరాజవంశాలను ప్రత్యేక ప్రసిద్ధి కలిగింది. యక్షగాన ప్రవర్తకులైన యక్షులెవరు అనే ప్రశ్న కలుగుతుంది.

నృత్యగానలోలులై బహురూపప్రక్రియను జీవికకై స్వీకరించి జీవిస్తున్న జాతివారికి యక్షులు అని పేరు ప్రసిద్ధమై అన్వర్థంగా నిలచింది. ఆ జాతులు కర్ణాటాంధ్రదేశంలో ఉన్నట్లు నిదర్శనాలు కనిపిస్తున్నావి. 'యక్ష' శబ్దానికి వికృతులుగా కన్నడలో 'ఎక్క', తెలుగులో 'జక్క'గా కనబడుతున్నవి. కన్నడ కవులలో అభినవపంపడు. అగ్గళుడు 'ఎక్కలు' 'ఎక్కలగాణలు' అనే శబ్దం, రత్నాకరవర్ణి 'ఎక్కడిగలు' అనే శబ్దంలో వాడినారు. ఆంధ్రకవులు యక్షశబ్దానికి మారుగా, జక్కులు, జక్కిణి శబ్దాలు వాడినారు. 'జక్కువీడు' (జక్కులజాతివాఁడు), 'జక్కులఖేడు' (కుబేరుఁడు) మొదలగునవి. 'జక్కి' శబ్ద ప్రయోగ చేశారని శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు వ్రాశారు.

“జక్కి శబ్దానికి గుఱ్ఱం అని 'కట్టుపడిపోవటం' అనీ అర్థాలున్నాయి. చివరికి 'జక్కిమోర' అన్నశబ్దం తెలుగులో (అశ్వముఖులకు) కిన్నరులకు ఉపయోగించారు పూర్వులు. 'జక్కిఒడలు' వంటిపదాలను రూపొందిస్తే కింపురుషులు (నరముఖం. అశ్వశరీరం కలవారు) అని కూడా అర్థం వస్తుంది. జక్కులు బహు వచనరూపం చూస్తే దాని ఏకవచనరూపం విస్తృత వ్యవహారంలో లేకపోయినా 'జక్కి' ఉన్నదని స్పష్టపడుతుంది. అసలు 'యక్ష' శబ్దమే యక్షిఅయి 'జక్కి'గా మారిందని స్పష్టంగా అర్థమవుతున్నది యక్షిణీవిద్య అని 'యక్షిణి' అని కనికట్టు విద్యపట్ల, ఇంద్రజాలంపట్ల ఉపయోగిస్తాం.

లేనిదానిని ఉన్నట్లు చూపడం కనికట్టు విద్యలక్షణం. యక్షుల కామరూపత్వం ఇటువంటి విద్యలన్నింటికీ మూలమనడంలో సందేహంలేదు. 'జక్కి' 'అంటే 'కట్టువడిపోవటం' అని తెలుగులో అర్థం ఉన్నదని పేర్కొన్నాను. దానికి మూలరూపమైన 'యక్ష' శబ్దానికి కూడా 'కట్టి వేసేవాడు' అని అర్థం ఉన్నది. వివిధ విద్యలలతోపాటు నృత్యగానాది విద్యలతో కూడా కట్టివేయగలవారు– తన్మయాంబుధిలో ముంచగలవారు కాబట్టే వారికి 'యక్షు'లన్న పేరు వచ్చి ఉండవచ్చు.

'యక్ష' శబ్దవాచ్యులైన దేవయోనులలో ప్రకటితాలకు నృత్యగానాది లక్షణ విశేషములు వృత్తులుగా గలిగిన మానవులలో నొకజాతిని యక్షులని ఎక్కులని, జక్కులని పిలవడం పరిపాటియైంది. పైశబ్దవిచారం వల్ల సులభంగా గ్రహింపవచ్చును. కన్నడ 'ఎక్కడిగలు, ఎక్కడిగాణలు' అని పిలువబడే ఈ తెగవారు నేడు కనిపించడం లేదు. కాని ఆంధ్రదేశంలో గుంటూరు గోదావరి మండలాల్లో 'జక్కులజాతి' వారు కనిపిస్తున్నారు.

'జక్కులు–జక్కిణి' శబ్దం జాతిపరంగా అన్వయించడానికి తగిన ప్రమాణాలను చూపించి ఆచార్య యస్వీ జోగారావు గారు వ్రాసినారు.

"వీరిగుణించిని ఇథర్స్టన్ E.Thurston వ్రాసిన Casts and Tribes of South India అనే గ్రంథంలో ద్వితీయభాగము 438వ పుటలో ఇట్లున్నది.

Jakkula-Discribed as an inferior Caste of prostitutes, mostly of Balija Caste; and as wizards and a dancing and theatrical caste. At Tenali in Kristna District, it was customary for each family to give up one girl for prostitution etc.,

దీనినిబట్టి జక్కులవారికి నాట్యకళతో సంబంధ ముండినట్లు విశదమగుచున్నది. కళావంతులనిపించుకొను వారికి ఇలాంటి సంబంధం సహజం, వారికొలం బిరుదు సార్థకం. మార్వారు గంధర్వుల సామ్యమున ఈ జక్కులవారు తొల్లిమత ప్రచాన నిమిత్తం లేక మణియొక ప్రధానవృత్తిగా అవలంభించి యక్షగాన ప్రవర్తకులైన వారు కాలక్రమంలో కలసి ఏర్పడిన జాతియని, వారి వృత్తికి సంబంధించిన యక్ష (జక్క) శబ్దం తరువాతివారికి జాతివాచకంగా పరిణమించి ఉంటుందని ఊహింపవచ్చును.

**ప్రథమాంధ్ర యక్షగానం**

తెలుగులో లభిస్తున్న యక్షగానంలో కందుకూరి రుద్రకవి రచించిన సుగ్రీవవిజయం ప్రప్రథమ యక్షగానమని పండితులు భావిస్తున్నారు. తెలుగులో ఇప్పటికి దొరకుతున్న యక్షగాన వాఙ్మయాన్ని పరిశీలించి క్రీ.శ. 15వ శతాబ్ది ఉత్తరార్థంలో ఉండిన ప్రోలుగంటి చెన్నశౌరి రచించిన 'సౌరభిచరిత' అనే జక్కుల కథయే ప్రప్రథమ యక్షగానమని, క్రీ.శ. 1500 ప్రాంతంలో ఉన్న వెల్లంకి తాతంభట్టు కవిచింతామణీయం ఉదాహరించిన 'లక్ష్మీకల్యాణము రేకు'లకు ఆకరమైన యక్షగానం రెండవది అని చక్రపురి రాఘవాచార్యుడనే కవి 16వ శతాబ్దంలో రచించిన విప్రనారాయణ చరిత్రం మూడవదియని, కందుకూరి రుద్రకవి విరచితమైన 'సుగ్రీవ విజయము' నాల్గవది అని డా॥ యస్వీ

జోగారావుగారు తమ సిద్ధాంత వ్యాసంలో పేర్కొని ఉన్నారు. అందులో మొదటి రెండు లభించడంలేదు. విప్రనారాయణ చరిత్ర మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారంలో కలదు. సుగ్రీవ విజయం ప్రకటితం.

**యక్షగాన లక్షణము**

పదునైదవ శతాబ్ది చివరిలో వెలువడిన యక్షగానం కొన్ని లభిస్తున్నవి. అంతకు ముందు యక్షగాన రచన సాగియుండలేదని భావించుట పొరపాటు, 15వ శతాబ్ది పూర్వార్ధంలో వెలసిన తాళ్ళపాక అన్నమాచార్యుని సంకీర్తన లక్షణంలో పేర్కొనబడింది 'యక్షగాన పదము'ల ప్రశంస అందుకు సాక్ష్యం. క్రీ.శ. 1385-1445 సం॥ల నడుమ ఉన్న గౌరన మహాకవి తన లక్షణ దీపికలో మధుర కవిత్వ స్వరూపం "యక్షగానంబున వెలయు పదంబులు, దరువులు, నెలలు, ధవళంబులు, మంగళహారతులు, శోభనంబులు, సుయ్యాలజోలలు, జక్కులరేకుపదంబులు, చందమామ సుద్దులు, అష్టకంబులు, ఏకపద ద్విపద చతుష్పదాష్టపదులు నివియాదిగా గల్గు" నన్నింటిని పేర్కొని

సీ. వృషభగతి త్రిపుట రే కంఘ్రియుగ మగుఁ
దుద నేఁడు లఘువులు తొలఁగఁజేయ,
జంపెరేకునకు లక్షణము ద్విరదగతి
యగుఁగొన నొక లఘు వందు మాన,
రచ్చరే కగును దురగవల్గనము గతి,
మఱి యేకతాళియౌ మధురగతిని
ఆటతాళమున మాత్ర లంఘ్రీ కిర్వదినాల్గు
నాల్గిట విరతి పద్మాలు గింట
తే. నిలుచు నర్దంపు నర్ధచంద్రికలు దీన
యక్షగానాది కృతులతో నార్య లిడిన
రగడభేదంబు లవి యౌను రమ్యచర్య
యవిత నిజవాససముదాయ! యాంజనేయ!

ఇందు పెద్దన త్రిపుటరేకు, జంపెరేకు, రచ్చరేకు, అర్ధచంద్రికల తాళగతులకు రగడగతులకు గల సామ్యభేదాను తెలియపరచాడు. ఇలాంటి విధానాన్నే అనుసరించి యక్షగానంలో ఉండేది. రగడభేదాలకు అప్పకవి క్రీ.శ. 1650 ప్రాంతంలో పేర్కొన్నాడు.

యక్షగాన ప్రక్రియతో సన్నిహిత సంబంధం పెంచుకొని వెలువడినవి కలాపం, బుఱ్ఱకథ, హరికథ, వీధినాటకం, కూచిపూడి భాగవతాలు మొదలగు దేశిరూపక ప్రకియలు. ఇటీవలి వీధినాటకములలో సమకాలీన రాజకీయాలకు సంబంధించిన యితివృత్తం గ్రహింపబడినవి. తెలుగులో నాటకరచన అభివృద్ధి చెందుటచే యక్షగాన రచనాప్రక్రియ వెనుకంజ వేసిన, అంతరించిపోలేదు.

**5.8 అలంకారాలు**

శబ్దాలంకారాలు
- వృత్త్యనుప్రాస
- ఛేకాను ప్రాస
- యమకం
- లాటాను ప్రాస
- ముక్తపదగ్రస్తం
- అంత్యాను ప్రాస

అర్థాలంకారాలు
- ఉపమాలంకారం
- రూపకం
- ఉత్ప్రేక్షాలంకారం
- ఉల్లేకం
- సారాలంకారం

సౌందర్యాన్ని పెంచెవి అలంకారాలు కావ్యశోభను పెంచెవి అలంకారాలు. భాషా వ్యవహారంలో పల్లెటూళ్ళలో అలంకారాలని తెలియకుండానే అనేకంగా మాటలో ప్రయోగిస్తారు. అలంకారాలు ప్రధానంగా రెండు రకాలు- 1. శబ్దాలంకారం, 2. అర్థాలంకారం

**శబ్దాలంకారం** శ్రవణానికి హాయిగా ఉంటుంది. విన్నవెంటనే ఆహా! అనిపిస్తుంది. **అర్థాలంకారం** హృదయాహ్లాదకారం కలిగిస్తుంది. శబ్దాలంకారంలో ఎక్కువగా ప్రాముఖ్యం పొందింది వృత్త్యనుప్రాస.

**5.9 వృత్త్యనుప్రాస**

హల్లులు పద్యంలో పునరావృత్తం కావడం దానినే వృత్త్యనుప్రాసాలంకారం అంటారు. ఒకే హల్లు పెక్కుమార్లు అక్కడక్కడ పునరావృతమైన అది వీనులవిందుగా అనిపిస్తుంది.

కం. చిలుకల పలుకులు రసములు
చిలుకును భువినెట్టివారి చెవులకు జవులై
చిలుకల కొలికి ప్రసంగము
చిలుక ప్రశంసించెనేని జెప్పగనేలా? (తపతీ, 2-51)

కం. వలిగాలి నెఱుకు బిడ్డలు
నెలవులకడ కెంపురాలు నిప్పుకలను చుం
జలి గ్రాగగ వత్తురు త
ల్లుల చంకలు డిగ్గి నిచ్చలుం దగ నచటన్ (యయాతి, 2-38)

కం. లోల సమీర కిశోరక
లాల స విహృతి క్రియాచలాచలదీప

జ్వాలిక పోలిక నిలిచెన్
బాలిక నృత్యాదిఁ దత్స భాగారమునన్ (వైజయంతీ 1-126)

ఈ పై మూడు పద్యాలలో 'ల'కారం ఎక్కువ సార్లు ఆవృత్తం అయింది. కాబట్టి ఇది వృత్త్యానుప్రాసగా చెప్పవచ్చు.

సీ. కఠినకాకోలూకికావిలోకనసాధ్వ
సాకీర్ణ కోకిలా కోకిలంబు
కాద్ర వేయమయూరి కాసమత్కటకంఠ
ఘోషార్త మూషికా మూషకంబు
కరటికంఠీ రవికాకర్కశ స్వ
రవ్యాకులసూకరీ సూకరంబు
కరివైరి భేరుండి కాకఠోరాక్రంద
కాతర కాసరీకాసరంబు
తే.గీ. కురువకాశోక వకుళతక్కోలకేత
కీకురంటక కుటజకంకేశికతక
కాకతిందుకకింశుకక్రముకతిలక
కాంచన కదంబకలిత మక్కాననంబు (నిరంకుశోపాఖ్యానం,3-5)

ఈ పద్యంలో 'క'కారం ఎక్కువ సార్లు అవృత్తం అయింది.

కం. కాలానల చండశిఖా
జాలిక, సచ్ఛత్రికల దిశల్ తలకంగా
లీలన్ గిరిచర నేతల
నేలన్ ద్రెళ్లంగ నేసె నిశిత క్రియలన్ (ద.రా.నం.చ. 4-103)

ఈ పై పద్యాలలో 'ల' కారం పలుమార్లు పునరావృతం అయింది. దీని వల్ల చెవులకు వినసొంపుగా ఉన్నది.

మాలిని. దశరథులదీపా తథ్యవథ్యానులాపా
విశదగుణకలాపా వేద వేద్యస్వరూపా
యశరణగణగోపా హవ్యవాహప్రతాపా
సశర శరధిచాపా సాగరోత్పన్న కోపా (వైజయంతీ 1-36)

వృత్యనుప్రాసాలంకార శోభితంగా ఈ పద్యంలో 'ర' 'ధ'లు, శసలు, 'పా' మొదలగునవి పునరుక్తం కావడంతో వీనులకు విందైంది.

**5.10 లాటాన ప్రాస**

వర్ణల గుంపు రెండుగాని, అంతకంటె ఎక్కువగాని పునరావృత్తం కావడం. విభిన్నార్థంలో ఉంటుంది. ఇందొక వాక్యంలో లాటానుప్రాస కలదు. 'కొమ్మా! యీలోకులెంచుకొమ్మా దీనిన్'. తెలుగు పదాలతో చక్కని లాటానుప్రాస ఆటవెలది.

సీ. కొమ్మయల్లాడిన గొమ్మయల్లదెయని
తరువనాంతరముల **దగిలి తగిలి**
యళులు మూగిననైన నలివేణి యది యని
యరవిరి జొంపంబు**లరసి యరసి**
మీను తళుక్కన్న మీనాక్షి యనిచేరి
కొలకు పట్టులజాడ **నిలచి నిలచి**
చిల్కపల్కిననైన జిలుకల కొల్కి య
యల్లదె యని యెల్లచో **వెదకి వెదకి**
ఆ.వె. నెమకినట్టి యెడనె నెమక నుద్యోగించి,
చూచి యున్న కడనె **చూచి చూచి**
కాననాంతరంబు గలయ ద్రిమ్మరుచుండె
నావ ద్రావినట్ల భూవరుండు (తపతీ, 4-76)

ఈ పద్యం చివరలో ఒకే పదం రెండు మార్లు వచ్చింది. ఇది లాటాను ప్రాస.

సీ. రమణీయ తేజో**విరాజులు రాజులు**
పటు పరాక్రమసము**ద్భటులు భటులు**
నిజ బలాధరిత**దిగ్గజములు గజములు**
హరిణ వేగజి**తార్కహరులు హరులు**
వివిధక్రతు **ప్రీతివిబుధులు విబుధులు**
కవితాభినుత **మరుత్కవులు కవులు**
**రతిరాజకంఠహారమణులు రమణులు**
పరధర్మ**వర్తకుల్ వర్తకులును** (వైజయంతీ,1-48)

ఈ పద్యం చివరలో ఒకే పదం రెండు మార్లు వచ్చింది. ఇది లాటాను ప్రాస.

సీ. అటువంటి వాడు గాడతడంచు బరులెంచ
నెఱుగరాకుండగ **దిరిగితిరిగి**
వినగలడీమాట యనుచు సందేహింప
గడల సంవయముగా **నడచి నడచి**

కాబోలు నని విన్నకన్నవారెన్న నే
ర్పునగని యానలు **వోయి వోయి**
తప్ప దాతడు విటధర్మంబువాడన
జతురకాముకవృత్తి **జరపి జరపి** (నిరంకుశోపాఖ్యానం, 2-17)

ఈ పద్యం చివరలో ఒకే పదం రెండు మార్లు వచ్చింది. ఇది లాటాను ప్రాస.

సీ. ఆ గ్రద్ద యెఱిగించ నట్టి జాడల్ నిద
ర్శన సిద్ది జక్కన **జరిగి జరిగి**
ఘనదీర్ఘ హస్తరాక్షసకర్త దెగటార్చి
కాననాంతస్థులి **గడచి కడచి**
జేరియర్చించిన చెంచెత నిజదాసి
గా దయాదృష్టిచే **గాచి కాచి**
యధర సంఘట్టన నైన రెండక్కరాల్
గల సరస్థులి నీట **నలరి యలరి** (ద.రా.నం.చ. 3-66)

**5.11 ఛేకానుప్రాస**

ఆలంకారాలలో హల్లుల జంటలు అవ్యవహితంగా పునరావృతం కావడం. ఈ అలంకారం మనోజ్ఞమైనది. లాటానుప్రాసలాగా ఇందులో పదాలు లేక వ్యంజనాక్షరాల జంటలు భిన్నార్థ బోధకాలుగ నుండవచ్చును.

తే.గీ. తరుణ కల**కంఠ కంఠి** కంధరముతోడ
జెలిమి చేసిన జలజంజు చులకనగునె?
**పోరి పోరి** కథా తమవారికెడసె
బల్లిదుని వైరిగూర్తురే బంధులైన (తపతీ, 2-22)

ఈ పద్యంలో 'కంఠ, కంఠ, పోరి పోరి' అనే పదాలు అర్థభేదంతో వచ్చాయి. ఇది ఛేకాను ప్రాస.

సుగంధి. చాలు జాలు నెంతకైన జాలు నున్నగన్నెరుల్
రేలపూల కేల గోల, రేయ నిందులోన బో
నెల తాళు, మన్న నన్ను నెట్టు దిట్టెనక్కటా
**మేలు మేలు** ముద్దరాల, మెచ్చువచ్చు నా మదిన్ (యయాతి, 4-21)

ఈ పద్యంలో 'మేలుమేలు' అనే పదాలు అర్థభేదంతో వచ్చాయి. ఇది ఛేకాను ప్రాస.

చం. తరణి**కులీన! లీన** వసుధాసురనందన జీవమారుతో
ద్ధరణ**ధురీణ! రీణ** సురధామపున: పరిపూరణోదితా

పరిమిత**పుణ్య! పుణ్య** జనభంజన భంజన బద్ధకంకణ
స్ఫురిత**భుజాగ్ర! జాగ్ర**దన బోధసుఖామృతసింధుబాంధవా (వైజయంతీ1-134)

ఈ పద్యంలోని పదాలు అర్థభేదంతో వచ్చాయి. ఇది ఛేకాను ప్రాస.

పంచచామరం. **చరాచరా**ద రానుషక్త సాధులోక వ్రజపం
**జరా జరా**ని రాసిదేహ సత్యనిత్య వాక్ప్రియం
**కరా కరా**ళ రాక్షసాపకార కాహన క్రియా
**పరా పరా**ళరాది మౌని భక్తియుక్తితత్పరా (నిరంకు, 1-99)

కం. **హరిహరి**గలసిన జాడల
**కరటి కరటి** దార నిలిన కరణిం జాలా
**గిరిగిరి** నెనసినగతి దా
శరధి ఖగారాతి యెదరి జగడించిరటన్ (ద.రా.నం.చ. 5-160)

చం. **ఘన ఘన** సారక్రముక గంధపుపూత సహస్ర పత్రమై (శు.ని.సీ-2)

ఈ పద్యంలో అనే పదాలు జంట అర్థభేదంతో వెంటవెంటనే వచ్చాయి. ఇది ఛేకాను ప్రాస.

## 5.12 యమకాలంకారం

శబ్దాలంకారాలన్నింటిలో యమక అధిక చమత్కారామైనది. ఒక పదంగాని అనేకార్థాలుగల అక్షరాలుగాని స్థాననియంతో పునరావృతం కావడమే యమకాలంకారం ప్రాధాన్యత. వైజయంతీ విలాసంలోని ఒక పద్యం-

కం. **మాన**సభవు చెలువంబు న
**మాను**షముగ గెలిచియున్న మహిపతి గనిరో
**మాన**వితతు లుడివోవున్
**మాన**వ సతులకును ధరని మండలమందున్ (తపతీ, 1-78)

ఈ పద్యంలో పదాలు అర్థ భేదంతో కలిగి, కొంత వ్యవధిలో వచ్చాయి. ఇది యమకం.

కం. **తమ్ముల** బూవిల్తుని క్రొ
**తమ్ముల** జీరికిని గొనక యడకించు గడుం
గొమ్మ విడువాలు గన్నులు
గ్రొమ్మించులు గలిగి పొలుపు గుతికెడు చూపుల్ (యయాతి, 4-37)

ఈ పద్యంలో తమ్ముల అనే పదాలు అర్థ భేదంతో కలిగి, కొంత వ్యవధిలో వచ్చాయి. ఇది యమకం.

కం. **మాసంబు**ల లోపల నే
**మాసము** దాననియె మున్ను మధుసూదనుఁ డ

**మ్మాసము**న నింద్రదార ర
**మాసమ** యప్పుణ్యవతి కుమారుం గనియెన్ (వైజయంతీ, 172)

ఈ పద్యంలో పద్యపాదాదిలో 'మాసము' అనేది వచ్చింది. ఇది యమకానికి ఉదాహరణ.

ఉ. **ఎంత** కృపానిపాకభర **మెంత**నిరంతర ధైర్య మాదరం
**బెంత** వివేక మెంత భయ**మెంత** ససమ్మదభావ**మెంత** యా
**శాంత**మనస్కమౌళికి ని**శాంత**మునం ధరణీ సుపర్వుల
**శ్రాంత**ము భోజనోత్సవము సల్పుతఱిన్ గణనాధికంబుగన్
(నిరంకుశోపాఖ్యానం, 1–61)

ఈ పద్యంలో పదాలు అర్థ భేదంతో కలిగి, కొంత వ్యవధిలో వచ్చాయి. ఇది యమకం.

కం. ఈ **నేల**కన్న కన్నియ
దే**నేల** దిశల్ చలించ ధృతి హరి సేనల్
రా**నేల** లేని యలజడి
గా**నేల** నిరర్థనింద గానేలనయా (ద.రా.నం.చ. 4–164)

ఈ పద్యంలో నేల అనే పదం అర్థ భేదంతో కలిగి, కొంత వ్యవధిలో వచ్చాయి. ఇది యమకం.

**5.13 ఉపమాలంకారం**

ఉపమాలంకారం అన్నిటికీ బీజభూతమైంది. ఉపమాలంకారాలు భాషావ్యవహారంలో పండితులకేకాకుండా పల్లెజనుకు మాటలో దొర్లుతుంటుంది. ఉపమలేని కావ్యం ప్రపంచ సాహిత్యంలోనే లేదు. ఉపమానానికి ఉపమేయం ఒకే వాక్యంలో వస్తుంది.

సీ. కోకిలని కరంబు వాకట్టు కట్టనే
కలికి వేణీఘనాఘనము చేత!
బొలయు తెమ్మరలకు బుద్ధి చెప్పించనే
పొలతి రోమావళీ భుజగిచేత!
రోలంబ జాలంబు! దూలిపో జేయనే
మదిరాక్షి ఘ్రాణచంపకముచేత!
తూటసింగిణి విల్లు తునియలు సేయనే
తరణి యూరుగజేంద్ర కరముచేత!
తే.గీ. సుందరీమణి యొనపరి చూపువలల
దగుల దివియింపనే ఝషధ్వజము బట్టి
యహహా! మత్ర్పాణ వల్లభయైన యట్టి
చెలువ **యంతటనంతట** సొలసెనేని (తపతీ, 2–92)

కం. వడి బుడమితేడు **వలె** వా
టిడు కొన్న పసిండి వ్రాత నెసగెడు వలువ
న్నడుము బిగియించుకొని మఱి
యడుగులపై వ్రాలిలేచి యతడును దానున్ (యయాతి, 4-66)

ఈ పద్యంలో వలె అని పోలిక చెప్పబడింది. ఇది ఉపమాలంకారం.

తే.గీ. ధాత్రి దినరాజు విడిచి పాతాళమును
జనుచు వేలంబు తెలుఁగఁ జేసినవెలుంగు
చాయ నెఱసంజ యొప్పెఁ దదీయ ధూమ
**పటలమునుబోలె**ఁ జిమ్మ చీఁకటులుమించె (వైజయంతీ, 2-33)

వెలుగుచాయవలె నెఱసంజ, తదీయ ధూమమువలె చిమ్మచీఁకటులు మించింది. ఈ పద్యంలో ఉపమాలంకారం ఉంది.

ఉ. కోరికి దీరగా గుడిచి కుంకుమసంకుమదాంకగంధ మొ
య్యారముగా నలందుకొని యాకులు బోకలు **జాలునట్లు** దు
ర్వారతరేచ్ఛ బుచ్చుకొని వారలతాంగులయిండ్ల కేగగా
నూరక చూచుచుండెదరయో యదలింపక మీరు మామయున్
(నిరంకుశోపాఖ్యానం, 2-51)

ఈ పద్యంలో చాలును అట్లు అని పోలిక చెప్పబడింది. ఇది ఉపమాలంకారం.

కం. అనియాడి హేతి**రీతిన్**
తన కట్టెద గాఢనధిక ధైర్య స్థితి జా
రిన జారనీక చంద్రన
యన యలజడియడగజేసి నయగతి దేరన్ ((ద.రా.నం.చ. 4-130)

ఈ పద్యంలో పోలిక చెప్పబడింది.

## 5.14 రూపకాలంకారం

ఉపమానోపమేయాలకు అభేదం చెప్పడమే రూపకాలంకారం.

కం. బంగారువంటి మేనును
శృంగారము గురియు మోము జిగియునుగల రా
సింగముతో నన్నెనయని
సాంగత్యమొనర్ప నీకు సంగతియగునే (తపతీ, 3-37)

ఇందులో ఉపమాన, ఉపమేయాలకు అభేదం చెప్పబడింది.

మ. జిగిమై ససొంపును దమ్మిమై మఱుగు రాచెంగల్వ చేకత్తియున్
ససిగపూ మొగ్గల తాయెతుల్ చిగురుకాససెం జెక్కినం జాల బొ
ల్పగునున్ గేదగిరేకు వంకియును, జాయల్ మీఱగా బువ్వు దీ
గెగుదెందా వలరాచ యొంటరి కడుం గేడింపుచుంజిమ్మనన్
(యయాతి చరిత్ర, 5-74)

ఈ పద్యంలో ఉపమానానికి, ఉపమేయానికి అభేదం చెప్పబడింది. ఇది రూపకాలంకారం.

కం. వటు మానస సుక్షేత్రముఁ
గుటిలాలక చేష్టితముల గుద్దలిఁగొని యి
ట్టటు పొదుచేసి మోహపు
వటబీజము మరుఁడు నాటి వర్ధిలఁ జేసెన్ (వైజయంతీ, 2-186)

పై పద్యంలో మానసు సుక్షేత్రం, చేష్టితం అనేది గుద్దలి, మోహం అనేది వటబీజమని మూడు రూపకాలున్నవి.

కం. కానంగా నీగె తెరల్
తేనియతట్టాగినట్టి తేటన్ ధీతి లం
కానగర స్థలి నిండిరి
యా నగచరసేన లెల్ల నాశ్చర్యగతిన్ (ద.రా.నం.చ. 4-137)

ఈ పద్యంలో ఉపమానానికి, ఉపమేయానికి అభేదం చెప్పబడింది. ఇది రూపకాలంకారం.

**5.15 ఉల్లేఖ**

ఒక వస్తువుకు అనేకానేక విధాలుగా చెప్పిన ఒకడే ఒకవస్తువు అనేక విధాలుగా కనబడుతుంది. దేవదేవి విప్రనారాయణుని చూసి తన అక్కతో ఇతడేమైన శుకుడో, హనుమంతుడో, భీష్ముడో అని అనేక విధాలుగా పేర్కొంది దీనినే ఉల్లేఖమని అంటారు.

సీ. ఆ పల్లవాధరి యధర సంగతమున
దొరికెనో నీకు మాధుర్య గరిమ!
యా రాజబింబాస్య యాస్య సన్నిధిచేత
నబ్బెనో నీకు నాహ్లాదమహిమ
యా కోకిలాలాప యాలాప కలనచే
జెందెనో నీకు విశేష ఫణితి!
యా సరోజదళాక్షి యక్షిసంసక్తిచే
గలిగెనో నీకు లోకైకవశత!

తే.గీ. నిన్ను బేర్కొన్న గనుగొన్న నిఖిలజనుల
దుర్దశలు వాయు, మాయును దుఃఖ సమితి
మున్ను జేసిన నా తపంబులు ఫలించె
జిత్రవర్ణ గరుత్తేజ! చిలుకరాజ! (తపతీ,2-57)

ఈ పద్యంలో ఉల్లేఖాలంకారం ఉంది.

చం. ప్రకట జితేంద్రియుల్ ధరఁ బరాశర కౌశ్ని అంతవారు స్త్రీ
లకు వశులంతకంటె మిగులం దృఢమై మగకచ్చ బిగ్గఁగ
ట్టుకొనఁగ నీఁతడెంత కుటుఁడో! హనుమంతుడొ! భీష్ముడో! వినా
యకుడొ తలంచుమా సరసిజాయతలోచన నెమ్మనంయినన్ (వైజయ2-16)

ఈ పద్యంలో ఉల్లేఖాలంకారం ఉంది.

ఉ. చక్కని వాడునై మిగుల సన్నుతికెక్కిన యౌవనంబునై
దిక్కుల బిక్కటిల్లు జగతీసురతేజము నై తలంపనే
యక్కఱలేని కాపురమునై నధరాసురసూను డెంచగా
జక్కెరవింటివాని నెకసక్కెము లాడడె భూవరాగ్రణీ
(నిరంకుశోపాఖ్యానం, 2-12)

**5.16 ఉత్ప్రేక్షాలంకారం**

ధర్మములు విషయంలో ఉండడంతో తాదాత్మ్యం చెందడం ఉత్ప్రేక్ష అవుతుంది.

తే.గీ. భారతీదేవి వీణతో బలుకు చిలుక
యిదియ కాబోలు లేకున్న నీ ధరిత్రి
నమృత మధురాక్షరములైన యట్టి పలుకు
లితర కానన శుకరాజి కేల గలుగురుఋ (తపతీ, 2-4)

ఈ పద్యంలో చిలుకను భారతీదేవి వీణతో ఉహించి చెప్పాడు.

తే.గీ. సన్నగరువలి దొడిమల సారె సడలి
పొగడ క్రిందట రాలిన పువ్వులమరె
దెరువరుల మీది కినుక వేగిరమె రాగ
దొరుగు మరుతేజి సెలవుల నురువుల నగ (యయాతి, 5-57)

ఇందులో పువ్వులను గుర్రపు నురగతో ఊహించి చెప్పాడు కవి.

తే.గీ. పాటలాది సుగంధ పుష్ప ప్రకరము
లామని సృజించె శ్రీరంగధామమునను

హేమ పుష్పంబు లలరింతు నేనటంచు
వచ్చెనో యన వేసవి వచ్చెనంత (వైజయంతీ, 3-34)

అప్పుడే ఆమని వచ్చి వేసవిని పిల్చిందో అన్నట్లు కవి ఊహా.

సీ. జాతిన వెంద్రుకల్ సవరించికట్టిన,
పసిడివా తరుమాలు దుసికిలంగ
నిదురచాలమి మాంద్యమొదవ జూచెడుకన్ను
లరవిరికెందమ్మి విరులు దాల్ప
వాడు జూపిన లేతవాతెఱ పలుదాకి
జిలుగుటెండల జిమచిమయనంగ
వలిపెదుప్పటి వల్లెవాటు జాఱి యొయారి
చిటులుగందపు బూత చెలువమమర

తే.గీ. మారశాస్త్రాధికార దుర్వారవార
వారిజాస్యాతి సారస్యవచన రచన
కృతపరీరంభ సంభోగకేళి దేలి
వీథి కేతెంచు ఱేపటి వేళ నతడు (నిరంకుశోపాఖ్యానం, 2-21)

వేశ్యకాంతను వివిధ వస్తువులతో ఊహించి చెప్పడం.

కం. దాశరథి నింగి యంటిన
నా శరనిధి కెగసి కరశరాన యష్టిం
దాశరథి శస్త్రి దిగిచి ది
గీశరథిక లేఖ లెన్న నెద సంధించెన్ (ద.రా.నం.చ. 4-22)

**5.17 ముక్త పదగ్రస్తం**

విడవబడిన పదాన్నిగానీ, అక్షరాన్ని గాని తీసుకుని అదే పదంతో పద్య పాదం మొదలు పెడితే అది ముక్త పదగ్రస్తం.

సీ. చిఱువేరు చాయతో జెలిమి ససేయునుగాని
తొలు ససంజ **మసలక నిలువలేదు**
**మసలని వన్నెచే** మహిమ గాంచునుగాని
పవడంబు భరిత **మార్దవముగాదు**
**మార్దవభరితమై** మలయుచుండునుగాని
తలిరాకు **మాధుర్య ధర్మిగాదు**
**మాధుర్య ధర్మియై** మహిని రంజిలుగాని

బింబంబు గంధ బంధంబుగాదు

తే.గీ. పలుక బాఱని కెంజాయ బరిఢవిల్లి,
మార్దవసమంజసంబయి, మధుర మగుచు
వదనపంకజ వాసనావళితమైన
తరుణి కెమ్మోవి తలప జక్కెరలదీవి (తపతీ, 2-20)

వదిలిన పదాన్ని మళ్ళీ ప్రయోగించినాడు కవి. దీనిని ముక్తపదగ్రస్తం అంటారు.

సీ. ఐతిహాసిక మౌళి యనిపించు **నొకవేళ**,
**నొకవేళ** శుష్కతార్కికత నెఱపు
బాణినీయపు ఫక్కి వాదించు **నొకవేళ**,
**నొకవేళ** వేదాంతముపచరించు
శ్రోత్రియాగ్రియ వృత్తి జూపించు **నొకవేళ**,
**నొకవేళ** గడుజ్యౌతిషికత దనరు
సంగీతమాధురి చవిదేల్చు **నొకవేళ**,
**నొకవేళ** సుకవితాయుక్తి వరలు (నిరంకుశోపాఖ్యానం, 4-74)

వదిలిన పదాన్ని మళ్ళీ ప్రయోగించినాడు కవి. దీనిని ముక్తపదగ్రస్తం అంటారు.

### 5.18 సారాలంకారం

ఒకదానికంటే మరొకటి శ్రేష్ఠమని చెప్పడం. 'ఉత్తరోత్తర బలీయసి' అన్నట్లు వర్ణించుట సారాలంకారం.

సీ. కలహంస లేలకో యెలదోట కరుదెంచె?
గావవి మందంపు గతులు గాని
తిమిరంబు లేలకో దివమందె పొడకట్టె?
గావవి కేశపక్షములు గాని,
యచలంబు లేలకో యల్లలాడ దొడంగె?
గవవి మెఱుగు జన్గవలుగాని,
క్రొమ్మించు లేలకో కొమరారె మధువేళ
గావవి శితకటాక్షములుగాని

తే.గీ. యెలమి నెలదీగలేలకో మెలగ దొడగె
గావవి సురాంగనా జనాంగములు గాని,
యనుచు నితరులు తము గొనియాడ సతులు
మిగుల గుసుమాపచయకేలి దగిలి రపుడు (తపతీ, 4-12)

సీ. అట్టి బ్రాహ్మణులందు హరిభక్తులు త్రిలోక
పావనులును హరిభక్తులందు
వైష్ణవుల్ఘనులు శ్రీవైష్ణవ జనులందు
విజితేంద్రియుండు శ్రీవిష్ణుమూర్తి (వైజయంతీ, 2-60)

మ. చదివించెంద్రయివాక్యముల్ గఱపె శాస్త్రంబుల్ పఠింపించె సా
మ్యదవిష్ఠ ప్రతిభంగవిత్వము రచింపంజేసె గానక్రియా
విదురుంగా నొనరించె వైదిక కులావిర్భూత నాకారసం
పదుపేతం గుణధన్య గన్య గరమొప్పం జేసె నుద్వాహమున్
(నిరంకుశోపాఖ్యానం, 1-94)

### 5.19 జాతీయాలు

వైజయంతీ విలాసం సరళమైన శైలిలో రచించారు. ఇందులో జాతీయాలు, లోకొక్తులు చాలా తక్కువగా ప్రయుక్తములైనవి ఆ ఉన్న కొద్ది జాతీయాలు సందర్భోచితంగా కావ్యానికి శోభ కలిగిస్తాయి. ఈ కావ్యంలో జాతీయాలు, లోకోక్తులు, నానుడులు ఉన్నాయి.

1. కన్నుల పండువ
2. ఎండవడి శాంతమగుదాఁక
3. వీటికి మ్రొక్కి తిమమ్మ యక్కటా నెక్కొని వెజ్జిబుద్ధిమెయి నిద్దురవోయిన వాని కాళ్ళకున్
4. ఇంతింతన వచ్చునే యితని వైరాగ్యంబు
5. ఘోటక బ్రహ్మచర్యంబు
6. పింగలా జపంబు
7. పిల్లి శీలము
8. అజగరోవాసం
9. ఐక ధ్యానంబు
10. నక్క వినయము
11. జగ బిరుదు ముండమొల్లయు

### 5.20 ఛందో విన్యాసం

సారంగు తమ్మయ రచించిన “వైజయంతీ విలాసం”లో నాలుగాశ్వాసాలు కలవు. విప్రనారాయణుడు వైజయంతీ మాలాంశ సంభూతుడు కావడంతో కవి కావ్యం ఉత్పలమాలతో ఆరంభించి మాలాసాదృశ్యమును వ్యక్తపరిచినాడు. తెలుగు కావ్యంలాగా ఈ కావ్యాన్ని శ్రీకారంతో ప్రారంభించాడు. కంద పద్యాలన్ని శ్రీకారంతో మొదలవుతుండగ విశేషాంశం.

ప్రథమాశ్వాసాంతంలో - చంపకమాల - కందము - మాలిని

ద్వితీయాశ్వాసాంతంలో - శార్దూలము - కందము - మాలిని

తృతీయాశ్వాసాంతంలో - శార్దూలము - కందము - మాలిని

చతుర్థాశ్వాసాంతంలో - ఉత్పలమాల - కందము - సుగంధి

వైజయంతీమాల మనసున మెదిలినదేమో తమ్మయ్య మొదటి మూడు ఆశ్వాసాంతంలో చివరి పద్యాలను మాలిని వృత్తాలుగా కూర్చినాడు. నాల్గవ ఆశ్వాసాంత పద్యాలు సుగంది వృత్తంలో సంతరించి ఒక సామ్యాన్ని ప్రదర్శించాడు. తెలుగు కావ్యరచనా సంప్రదాయంలాగా కనిపిస్తుంది.

వావిళ్ళ రామస్వామివారు ప్రకటించిన వైజయంతీ విలాసంలో 568 పద్యగద్యాలున్నవి. ఈ కావ్యంలో పద్యగద్యాల ప్రదర్శితం.

ఈ కావ్యంలో కందపద్య రచన పేర్కొనదగినది. 'పందిని చంపినవాడే బంటు, కందము వ్రాసినవాడే కవి' అని తెలుగువారి నానుడి. సీస పద్యంలో 80 తేటగీతులే కాక కావ్యంలో 75 తేటగీతి పద్యాలు ప్రత్యేకంగా కలవు.

సారంగు తమ్మయకు దేశీయమైన ఛందంపై మక్కువ ఎక్కువ సంస్కృతవృత్తాలను తక్కువ వాడాడు.

**5.21 యతులు**

పాదంలో మొదటి అక్షరాన్ని వళి అంటారు. సరళంగా పద్యం అనుసరించి నియతస్థానంలో కూర్చడమే యతి అంటారు. సంస్కృతంలో యతి విచ్ఛేదక సంజ్ఞకం కాని తెలుగులో యతి అక్షరమైత్రి కలదని లక్షణకర్తలు అన్నారు. సంస్కృతవృత్తాలకు ఆ భాషలో ఎక్కడ యతి చెప్పబడినదో అక్కడ పాదాద్యక్షరంగా తన్మిత్రులకు అక్షరంగా తెలుగులో నిలుపవలయునని అనంతామాత్యుడు చెప్పినాడు.

యతికి గల పర్యాయ పదాలు అప్పకవి- విరతి, విశ్రాంతి, విశ్రామం, శ్రాంతి, విరమణం, విరమం, విరామం యతి అని తొమ్మిది చెప్పినాడు. ఇదే కాకుండా వడి అనే పర్యాయ పదం ఉంది.

**5.21.1 బిందుయతి**

వర్గానునాసికం ఆయా వర్గాక్షరాలు పూర్ణబిందు పూర్వకమైన యతి చెల్లును బిందయతిగా అప్పకవి పేర్కొన్నాడు.

1. సంద్రనుల శౌర్యసింహు నారసింహు
2. నాటి కారీషరజము సాంద్రముగఁజల్లి

**5.21.2 అనునాసికయతి**

పూర్ణబిందు పూర్వకాలైన ట ఠ డ ఢ లకు నకారముతోను అలాగే పూర్ణబిందు పూర్వకాలైన త థ ద ధ లకు ణకారంతో యతి చెల్లిన అదియే అనునాసికాక్షరయతి అంటారు.

### 5.21.3 భిన్నయతి

ధరియించు, హరియించు, అనేవి రూపాలున్నపుడు దానిలో 'యి' కారంతో యతి వేసిన అది భిన్నయతి అవుతుంది.

1. ఏటిదియంచు గౌరి చలియింపగఁ దన్మృగడింభమున్జటా
2. ముగి యించి యరుగునట్టి వేళ నెదుట నిలిచి యా

### 5.21.4 అభేదవిరతి

'వబయోరభేదః' అను వ్యాకరణ సూత్రంతో వబలక భేదం చెప్పబడినందుకు వ-బలకు పరస్పరం యతి చెల్లునట అభేదసూత్ర కారణంగా ఈ యతికి అభేద విరతియని పేరు వచ్చినది. వ-బలకు చెల్లినట్లే ల-డలకు, ల-శలకు కూడ యతి చెల్లుతుంది.

1. విలయ సన్న్యగ్రోధ దళశాయి శాంబరీ
2. పి సా ంచు కిఱ్ఱుపాగాలు మెట్టి
3. వెళ్ల లేదటంచు మెల్లన ముదుగులు
4. లాల నముఁజేసి మన్మథ కేళి నేఁడు

### 5.21.5 నిత్యసమాస యతి

సర్వ సాధారణంగా పదవిభాగం కనబడని సమాసములను నిత్య సమాసం అంటారు. రెండు పదాలు స్వరాలకు సంధి ఏర్పడగా అవి ఏక శబ్దంగా కనబడుతాయి.

1. ఆత్మ సన్నిహితాది నారాయణాంఘ్రీ

## 5.22 ప్రాస

ఒక పద్యంలోని ప్రతి పాదంలోని రెండవ అక్షరాన్ని ప్రాస అంటారు. మొదటి పాదంలో రెండవ అక్షరం ఏ విధంగా ఉంటుందో తక్కిన పాదాలన్నింటిలో రెండవ అక్షరం ఆ విధంగానే ఉండాలి. దీనినే ప్రాస మైత్రి అంటారు.

**నియమాలు**

మొదటి పాదంలో ద్వితీయాక్షరం ఏ హల్లుంటుందో మిగిలిన పాదంలో ఆ హల్లే ఉండాలి. ప్రాసాక్షరం ద్విత్వమైన, అన్ని పాదాలలో అదే అక్షరం ద్విత్వంగా, సంయుక్తమైన అన్ని పాదంలో అదే హల్లు సముదాయం సంయుక్తంగా ఉండాలి. ప్రాస పూర్వాక్షరం గురువైతే, అన్ని పాదంలో ప్రాస పూర్వాక్షరం గురువై ఉండాలి. ప్రాస పూర్వాక్షరం లఘువైతే, అన్ని పాదాలలో ప్రాస పూర్వాక్షరం లఘువుగా ఉండాలి. ప్రాస పూర్వాక్షరం పూర్ణబిందువుతో ఉంటే, అన్ని పాదాలలో పూర్వాక్షరం పూర్ణబిందువుతో ఉండాలి.

ద-ధ, ధ-థ, ఱ-ర, న-ణ, ల-ళ లకు ప్రాస కుదురుతుంది.

### 5.22.1 ద్వంద్వప్రాస

ప్రాసాక్షరానికే కాక తర్వాత అక్షరానికి ప్రాస వేసిన అది ద్వంద్వ ప్రాస అంటారు. ఇలాంటి ప్రాస వినడానికి సొంపుగా ఉంటుంది.

సీ. **తన** పదాబ్దములపై దరుణి నిశ్చలమైన
చూపులు తేటులై వ్యావరింప
**తన** శరీరచ్ఛాయ వనజాక్షి గండద
ర్పణమండలంబుల బ్రతిఫలింప
**తన** రోమ హర్షణంబున కింతి కుచచూచు
క స్పర్శ దోహద క్రమముగాగ
**తన** పథశ్రాంతికి వనిత పాలిండ్ల ప
య్యెదగాలి పశ్యతోహరుడుగాగ (తపతీ, 5-17)

ఈ పద్యంలో 'తన' అనే పదాలను ప్రాసగా తీసుకున్నాడు కవి.

కం. మ**గువా,** యిచ్చో నిట్టిది
న**గువా,** ససెగపాలు చేససి నను నేచంగా
ద**గువా,** యొఱపున నీకుం
ద**గువా**డను గానె, యనుచు దహతహజనుచోన్ (యయాతి, 5-122)

ఈ పద్యంలో గ,వ అనే రెండక్షరాలను ప్రాసగా వాడడు కవి.

కం. **ధన** మూలము జగమంతయు
**ధన**వంతుని గాని వేశ్య తల్లి దరిద్రున్
**దన** కూతు జేరనీయదు
**ధన** మేడది దాని కొసగ దరతరమైనన్ (వైజయంతీ, 3-120)

ఈ పద్యంలో 'ధన' అనే పదాన్ని ప్రాసగా వాడాడు కవి.

ఉ. **దండ**కు నేగుదెంచి విరిదండకు నిల్వయొసంగి పుష్పకో
**దండ**నిశాతమార్గణ విదారిత భావము జెందలేమయో
**దండ**కు నీకు నోయబల దండము దండము దండ మంచు దో
**ర్దండ**ము లెత్తి మ్రొక్కుదురు ప్రక్కరి గన్గొని పౌరపల్లవుల్ (నిరంకు,1-52)

ఈ పద్యంలో దండ అనే పదాన్ని ప్రాసగా వాడాడు కవి.

కం॥ **కంటిన్** సాక్షాదిందిర
**గంటిన్** జనక క్షితీశ కన్యన్ ధన్యన్
**గంటిన్** సత్యగ్రేసర

**గంటి** జగజ్జనని సీత గంటిన్ గంటిన్ (ద.రా.నం.చ, 3-138)

ఈ పద్యంలో కంటి అనే పదాలను ప్రాసగా వాడుకున్నాడు కవి.

### 5.22.2 త్ర్యక్షరప్రాస

ప్రాసాక్షరానికే కాక తరువాతనున్న రెండక్షరాలకు అంటే మొత్తం మూడక్షరాలలో ఈ ప్రాస కనిపిస్తుంది. దీన్నే త్ర్యక్షర పాస అంటారు.

కం. **నెత్తము**ల నత్తమిల్లిన
**నెత్తమ్ము**లు గ్రిందుపడిన, నిర్భరభీతిన్
**లత్తుక** యా చెలి చరణము
**లత్తుక** కొలువం దొడంగె ననవరతంబున్ (తపతీ, 2-32)

ఈ పద్యంలో ఎత్తము, లత్తక అనే పదాలను ప్రాసగా వాడుకున్నాడు కవి.

కం. వ**లరాయా!** వేడిన నీ
తల**రాయా, యి**ంచుకైన దలపవు మదిలో
గ**లరా యీ**రాజున కెన
కొ**లరా యే**లయ్య తిట్టు కుడువగ నీకున్ (యయాతి, 5-107)

ఈ పద్యంలో 'ల,ర,య' అక్షరాలను తీసుకుని ప్రాసను ప్రయోగించాడు కవి.

కం. **దీపము** మన్మథ రాగో
**ద్దీపము**, లక్ష్మీ కరము, మదిన్ భయ హరమున్
**దీపము**, లేని రతుల్ సుఖ
లోపములవి చీకటింటిలో వెకిరింతల్ (వైజయంతీ, 3-26)

ఈ పద్యంలో దీపము అనే పదాన్ని ప్రాసగా వాడదు కవి. ఇందులో 3 అక్షరాలు ఉంటాయి.

శా. పా**యంజొచ్చె** విలాసినీ ససురత ససౌభాగ్యంబుచే దారకల్
మే**యంజొచ్చె** జకోరపంక్తులు గడుం బ్రేమన్ శరచ్చంద్రికల్
దూ**యంజొచ్చె** మరుండు లేజిగురుగుత్తుల్ జంక నింకింపుచున్
గూ**యంజొచ్చె** దృతీయ యామకృక వాకుల్ కొక్కొరొకో ధ్వనిన్
(నిరంకుశోపాఖ్యానం, 2-103)

కం॥ **ఏటికి** జానకి దెచ్చితి
**యేటికి** యారాక్షసారి కెడ జేసితి హా!
**యేటికి** కలిగిన యలజడి
**యేటికి** యంతరల జేర నిద్ధ చరిత్రా! (ద.రా.నం.చ 4-125)

### 5.22.3 చతురక్షర ప్రాస

ప్రాస అక్షరంతో పాటు మిగిలిన అక్షరాలు నాలుగు కలిస్తే దానిని చతురక్షర ప్రాస అంటారు.

కం. **వినుకలి** కనుకలి లోపల
**వినుకలి**యే మిగుల మదన వేదన జేయున్
**వినుకలి** వలపుల గాదా
ననువుగమటి మరులు కొనిరి నలదమయంతుల్ (తపతీ, 3-41)

ఈ పద్యంలో నాలుగు అక్షరాలను ప్రాసగా వాడాడు కవి.

కం. కటకట పెట తొట రాలెడు
**పొట పొట** చినుకుల ధరిత్రి పొడ నట్టువడన్
**సొటసొట** నాటక సోలుచు
**తట తట** పడు చాతకముల దైన్యము వాసెన్ (వైజయంతీ, 2-146)

ఈ పద్యంలో నాలుగు అక్షరాలను ప్రాసగా వాడాడు కవి.

కం॥ నీ **చరణ** దర్శన స్థితి
నీ **చరణ** క్షాలనాది నియతఖ్యాతిన్
నీ **చరణా**రాధనగతి
యా చరణశ్రీ ఘటల్లెనయ్య నరేంద్రా! (ద.రా.నం.చ 4-27)

ఈ పద్యంలో నాలుగు అక్షరాలను ప్రాసగా వాడాడు కవి.

### 5.22.4 పంచాక్షర ప్రాస

కం. **గురుదక్షిణ** భావంబున
**గురుదక్షిణ** మున్నెయీయ గోరితి; విపుడా
**వరదక్షిణ** యిమ్మదియే
**వరదక్షిణ** మాకు మదన వాహవతంసా! (తపతీ, 3-43)

ఈ పద్యంలో ఐదు అక్షరాలను తీసుకుని ప్రాసగా వాడాడు కవి.

కం. **గురుతరము** తత్పురాంతర
ధరణీ సురశాస్త్రకోవిదత్వం బాహా
**గురుతరము** గాదు నారద
**గురుతరము** గాదు వారి గూడి వచింపన్ (నిరంకు, 1-46)

ఈ పద్యంలో ఐదు అక్షరాలను ప్రాసగా వాడాడు కవి.

### 5.22.5 మధ్యప్రాస

ఉ. ఒక్కొక వాడకన్న **మఱియొండొక** వాడ విలాసవంతమై
యొక్కొక మేడకన్న **మఱియొండొక** మేడ విచిత్ర వర్ణమై
యొక్కొక యింటికన్న **మఱియొండొక** యిల్లు వినోదయుక్తమై(తపతీ, 5–30)

పద్యం మధ్యలో వాడే ప్రాసను మధ్య ప్రాస అంటారు. కవి ఇందులో వాడాడు.

సీ. సిద్ధాంజనము **వేఱె** సిద్ధింపవలయునే
పుత్రుండు **గల్గిన** భూవరేణ్య
సుర మహీజము **వేఱె** దొరకంగ వలయునే
తనయుండు **గల్గిన** మనుజ నాథ
యమర రత్నము **వేఱె** సమకూఱవలయునే
తనయుండు **గల్గిన** ధారుణీశ
దైవధేనువు **వేఱె** దక్కంగ వలయునే
సూనుండు **గల్గిన** మానవేంద్ర

తే.గీ. సుతుడు **గల్గిన** బరలోక సుఖము గాంచు
నాత్మజుడు **గల్గి** గుల మెల్ల నతిశయిల్లు
గొడుకు **గల్గిన** ఋణశుద్ధి బడయవచ్చు
బరమ సుఖ కారణము తనూభవుడు సువ్వె (యయాతి, 3–34)

ఈ పద్యం మధ్యలో వాడే ప్రాసను మధ్య ప్రాస అంటారు. కవి ఇందులో వాడాడు.

### 5.22.6 అంత్యప్రాస

పాదం చివరి అక్షరం గురువైతే ఆ ఒక్క అక్షరమే ప్రాస అవుతుంది. లఘువైతే దానికి ముందున్న అక్షరం కూడ ప్రాస స్వర సామ్యంలో కూర్పవలయునని అప్పకవి చెప్పాడు. ఇలాంటి అప్పకవి పాదం చివరి అక్షరం లఘువైతే ఆ తత్పూర్వాక్షరం ప్రాసను వేయాలి.

సీ. ఉక్షిప్త శుండా ముఖోద్ధృత స్వర్ణ దీ
పానీయ కల్పిత పా**రణములు**
బహుళ ఘనీభూత బహుళ పక్షక్షపా
చటులాంధకార విస్మా**రణములు**
జంగమ వైఖరీ సంగత ధౌరేయ
ధరణీ ధరౌఘ సాధా**రణములు**
భరిత కోపావేశ బలనిషూదన ఘన

కఠిన వజ్రోద్యమా కా**రణములు**

తే.గీ. స్వైర సంచార మండలీ సాహసిక్య

ధారణ ప్రౌఢిమా క్షమా ధో**రణములు**

విమత నరనాథ సైనిక వీరదర్ప

హోరణంబులు, తత్పురీ వా**రణములు** (తపతీ, 1-57)

ఈ పద్యంలో 'రణములు' అనే పదం చివరలో ఆవృత్తం అయింది. కాబట్టి ఇది అంత్యాను ప్రాసగా భావించవచ్చు.

సీ. ఉబ్బు బుగ్గలు గబ్బిగుబ్బలు గాగ, బి

త్తరమైన తరగలు తరులు **గాగ**

జాలగు తొగలు ముత్యాల పేరులు **గాగ**

మురువగు వెలిదమ్మి మోము **గాగ**

దోరంపు దామర తూండ్లు చేతులు **గాగ**

నలతేటి చాల్పు నూగారు **గాగ**

బలులోతు నుడియె పొక్కిలిగాగ, మిక్కిలి

కొమరైన చిందంబు కుతిక **గాగ**

తే.గీ. గప్పుగల నాచు గొప్పైన కొప్పు**గాగ**

మేతలిడు నంచ లిరువంక మూతి గఱవ

రాణ దిలకించు పూదీగె వీణె**గాగ**

బలుకుటెల నాగయును బోలె నలరి, మఱియు (యయాతి, 2-42)

ఈ పద్యంలో 'గాగ' అనే పదం చివరలో ఆవృత్తం అయింది. ఇది గంగానది వర్ణన. ఇది అంత్యానుప్రాసగా చెప్పవచ్చు.

సీ. కార్తిక చంద్ర విస్ఫూర్తి వక్తము **తోడ**

జంద్రికా మందహాసంబుత **తోడ**

హరి దంతరాచ్ఛ విస్ఫురణాంబరము **తోడ**

విమల కహ్లార నేత్రముల **తోడ**

దారావళీ స్వచ్ఛహారావళుల **తోడ**

నతుల రాజ మరాళ గతుల **తోడ**

నభ్ర విభ్రమ కళాదభ్ర మధ్యము **తోడ**

విమల కోమల పదాబ్జముల **తోడ** (వైజయంతీ, 3-78)

ఈ పద్యంలో 'తోడ' అని చివరలో వచ్చింది కాబట్టి ఇది అంత్యానుప్రాస.

సీ. కమనీయమై యొప్పుకలిమికి రా**రాజు**
గాంభీర్య గరిమకు కంధి**రాజు**
రూప సౌందర్యాదిరూఢికి రతి**రాజు**
కడు ధైర్యలక్ష్మికి గట్ల**రాజు**
ఘనతర సత్కాంతి కళలకు ద్విజ**రాజు**
తధ్యవాక్యములకు ధర్మ**రాజు**
విరివిగ సద్యోగవితతకి సుర**రాజు**
ఘన భాగ్యగరిమకు కమల**రాజు**

తే.గీ. పరమ ద్రావిడయాసూరి వంశ**రాజు**
గురుతరంబైన మౌద్గల్య గోత్ర**రాజు**
చతుర మటిగంటి వేంగళాచార్య**రాజు**
రాజరాజాధి దేశిక రాజ**రాజు** (శు.ని.సీ-49)

ఈ పద్యంలో 'రాజు' అని చివరలో వచ్చింది. కాబట్టి ఇది అంత్యానుప్రాస.

**5.22.7 వాక్యప్రాస**

పద్యంలో ఒక వాక్యం నాలుగు పాదాలలో ఉంటే అది వాక్య ప్రాస అనవచ్చు.

సీ. **సీతగాదిది దైత్య శేఖర** నీకేల
నల్లిన యట్టి నీలాహిగాని
**సీతగాదిది దైత్య శేఖర** నీనెత్తి
కట్టె జారిన యట్టి యశనిగాని
**సీతగాదిది దైత్య శేఖర** నీశాటి
నంటిన యట్టి చండాగ్ని గాని
**సీతగాదిది దైత్య శేఖర** నీ యింట
నట నిల్చినట్టి రక్తాస్యగాని (ద.రా.నం.చ, 4-16)

ఈ పద్యంలో వాక్యం వాక్యం మొత్తం ప్రాసగా వాడడం చూడవచ్చు.

సీ. **కమాకరము లౌట గమలాకరము లౌట**
జలజాత విస్ఫూర్తి తెలియబడక
**రాజమండల మౌట రాజమండలమౌట**
కువలయ ప్రియవృత్తి వివరపడక
**మాణిక్యచయ మౌట మాణిక్యచయ మౌట**

గ్రొత్తడాలుసెలంగ గుఱుతుపడక
**యమర దీర్ఘిక లౌట నమర దీర్ఘిక లౌట**
ఘనను వర్ణాబ్జత గానబడక

(నిరంకుశోపాఖ్యానం, 1-43)

ఈ పద్యంలో ఒక వాక్యం రెండుమార్లు రావడం కనిపిస్తుంది. ఒకే పదం రెండు సార్లు రావడం కనిపిస్తుంది.

## 5.23 ప్రత్యేక పద్యపాదాలు

చం. వనరుహనేత్ర తోడుత నవశ్యము నిన్నిట గూర్చెనేని న
మ్మనసిజుడే ధనుర్ధరుడు, మాధవుడే చెలికాడు వానికిన్
వనరుహనేత్ర తోడుత నవశ్యము నిన్నిట గూర్పకుండినన్
మ్మనసిజుడే ధనుర్ధరుడు, మాధవుడే చెలికాడు వానికిన్ (తపతీ, 2-70)

ఈ పద్యంలో 1,3 పాదాలు ఒక విధంగా, 2,4 పాదాలు ఒక విధంగా ఉన్నాయి. పదాలను విడదీసి చదివితే ఒక అర్థం, కలిపి చదివితే ఒక అర్థం వస్తుంది. ఇది ఈ తపతీసంవరణోపాఖ్యానంలో ప్రత్యేకంగా కనిపిస్తుంది.

సీ. **సరసీరు**హన వీన **తర సీధు**ర సపాన
**భసల సుం**దర గాన భాసమాన
**మసమాన** సహకారల**సమాన** ఫలవార
**ససమాద**రకుమార సమద కీర
**మవనాద**రణదార **పవనాల**సవిహార
**భవనాగ విస్ఫార** భవ్యహార
**మవమాన**ల వదూర **పవమాన** సంచార
**భవమాంద్య** విస్తార ఫణివిహార
తే.గీ. **మంచిత** విహంగమము **రాజహం**సచంచు
**దళిత ఫల**సార జలపూరమిళిత ఫలిత
**కలిత ఘన**శాలి నవ**శాలి ఖండ** మండ
**లావరణ** దీవ్యమాన**ము ద్యాన** మొకటి (తపతీ, )

ఈ పద్యంలో మొత్తం 'సల' గణంతో నడుస్తుంది. ఖండగతిలో నడుస్తుంది.

సీ. **మున్నీటి** రాణి యౌ **విన్నేటి** యేవేల్పు
**నడుగు** గెందామర న**లరు తేనె**
**బాస వాల్గ**ము లెన్ను **ప్రామిన్కు** లేవేల్పు

**చెలువంపు** బావాల గి**లుక రవలు**
**కడిది రక్క**సి మూక **మెడ చాల్పు** లేవేల్పు
**చేనున్న** సుడివాలు చి**కిలి కళుకు**
**గమ్మ** దెమ్మెర పూప **దిమ్ము దా** నేవేల్పు
**మంచు మిం**చుల పాను పంచదూది

తే.గీ. **యతడు దానైన కర్తారు డెలమి** కూర్మి
**బ్రోవ సత్య** చింతా**మణి పొట్ల** చెఱువు
**నందు దెందే**పలుగ **సిరుల్** గ్రం**దు** కొనగ
**బడమి వెల**సె హుమామి**యా పుడమి** ఱేడు (యయాతి, 1-16)

ఈ పద్యంలో ప్రతి పాదం 'సల' గణంతో నడుస్తుంది. దేశీచ్ఛందస్సు చూసినట్లయితే 'ఖండగతి'లో నడుస్తుంది.

సీ. **నరసింహము జపింప నరసింహము జపింప**
నాదిభైరవమున కదియె నుడువు
**శతరుద్రియము బూన శతరుద్రియము బూన**
హనుమజ్జపంబున కదియె చేయు
**నీలకంఠము బల్క నీలకంఠము బల్క**
నంబా స్తనంబున కదియె నెఱపు
**శ్రీ రామము బఠింప శ్రీ రామము బఠింప**
నష్టాక్షరిని నెన్న నదియె యెన్ను

ఆ.వె. **వీరభద్ర మెన్న వీరభద్రమె** తెచ్చు
శరభమన్న నదియె సంగ్రహించు
మనుజ నాథ కడమమంత్రంబులా బ్రహ్మ
రాక్షసునకు నీళ్ళు త్రాగినట్లు (నిరంకుశోపాఖ్యానం, 4-72)

ఈ పద్యంలో పాదం మొత్తం ఒక వాక్యంతో ఉండడం గమనించవచ్చు. ఇది వాక్య ఛేకాను ప్రాసగా కూడా చెప్పవచ్చు.

## 5.24 నిరోష్ఠ్య

తెలుగు సాహిత్యంలో నిరోష్ఠ్య రచనా సంప్రదాయం అనుసరించి వ్రాసిన కావ్యరచనలో దశరథ రాజనందన చరిత్ర ప్రథమమైంది. ఈ రచనకు సింగరాచార్యుడు ఆద్యుడై అగ్రతాంబూలం అందుకున్నాడు. నిరోష్ఠ్యశాఖకు చార్యత్వం వహించాడు. ఇది సింగరాచార్యుల

దశరథరాజ నందన చరిత్ర విశిష్టత. ఇక ఇతని నిరోష్ఠ్య నియమాలను తెలుసుకుందాం.

తెలుగు సాహిత్యంలో గ్రంథమంత నిరోష్ఠ్య రచనా సంప్రదాయాన్ని అనుసరించి వ్రాసిన కావ్యంలో దశరథరాజనందన చరిత్ర ప్రథమమైనది.

**5.24.1 ఓష్ఠ్యములు**

ఓష్ఠమంటే పెదవి. వర్ణ సమామ్నాయంలో పెదవుల సాహాయంతో ఉచ్చరింపబడు ప.ఫ.బ.భ. మ అను ఈ ఐదు 'ప' వర్గాక్షరాలు ఓష్ఠ్యాలు, వీటిని ఉచ్చరించినపుడు రెండు పెదవులు ఒకదాని కొకటి తగులుతాయి. ఈ ఐదక్షరాలే కాక అంతస్థములైన య.ర.ల. వలలో గల వకారమును - ఉచ్చారణా సమయములో పూర్తిగా పెదవులకు తగులకున్నను ఓష్ఠ్యవర్ణముగా పరిగణితమైనది.

అచ్చులలో ఓష్ఠ్యములు గలవు - ఉ.ఊ.ఒ. ఓ. ఔ - అనే ఈ ఐదు 'వ' వర్ణంలాగా పెదవుల సహాయంతో ఉచ్చరించబడతాయి. వర్ణాక్షరాలలో 'ప' వర్ణాన్ని మినహాయించి పైన చూపిన అచ్చులతో కూడిన హల్లులు- క.చ.ట.త వర్గాలకు సంబంధించిన అక్షరాలు ఓష్ఠ్యము అవుతాయి.

**5.24.2 నిరోష్ఠ్యములు**

అచ్చులలోని అ ఆ ఇ ఈ ఎ ఏ ఐ - అనేవి పెదవుల సాయం, సన్నిహితత్వం ఉచ్చారణాసమయంలో ఆవశ్యకం లేనివి కావున వీటిని కూడిన హల్లులను నిరోష్ఠ్యములు అంటారు. ఱి.ఱీ.ళి.ళీలు గ్రాంథిక వ్యవహారంలో నిరోష్ఠ్యములుగా ఉన్నవి. అందువల్ల నివియును నిరోష్ఠ్యములుగా పరిగణించబడతాయి.

అ ఆ ఇ ఈ ఏ ఏ ఐ అనేవి వీటినితో కూడిన హల్లులు-ర వర్గాది పంచమాక్షరాలు, ఙ,ఞ మరియు అనుస్వారం. సింగరాచార్యులకు పూర్వం అక్కడక్కడ నిరోష్ఠ్యరచన గ్రంథాలలో చూపినవారు కొందరుగలరు. వారిలో నాచనసోముడు ప్రథముడు, ఉత్తర హరివంశములో-

చం. చని చని కాంచెనంత ఋషి సంహతి సారసకేసరాంత రా
సన సరసాళి సంగఁదట చందన శాఖి చలత్తరంగ కారి
చననరసీ జలార్ధయతి సంచిత సైకతలింగ గంగనం
జనగిరిగాఢ గంధ గజ సంగతశృంగరథాంగ నత్తరిన్ (1-106).

ఇలాంటి వాటిని చూసి -విన్నకోట పెద్దన తన కావ్యాలంకార చూడామణిలో నిరోష్ఠ్యలక్షణాలు ఇలా తెలిపాడు.

**లక్షణము**

కం. పంచమవర్ణాక్షరములు
వంచించి హితోచితార్ధవంతంబులు గా
వించిన కబ్బము వీనుల
కంచితమై యది నిరోష్ఠ్యమన నొప్పారున్ (6-44)

**లక్ష్యము**

శా. చాళుక్యక్షితినాథు సూర్జితయశస్సంక్రాంతికేందలు లో
కాలోకాద్రిఁదనర్చు చీఁకటులు కైలాసోల్లు సద్దీధితుల్
సాలం దెల్లని చాయలందనరు నాశాదంతులంతంతకున్
గాలా కారత నుజ్జగించుననుచుంగాక్షింతురత్యుక్తులన్ (6-45)

పెద్దన దీనిని నిరోష్ఠ్యంగా ఉదాహరించినాడు.

అప్పకవీయంలో నిరోష్ఠ్యములను లక్ష్యలక్షణాలు ఇలా తెలిపాడు.

**లక్షణం**

కం. పావనపాపాబాభా
మా వాయను నాఱులిపులు మణిఁ బద్యములో
భావింపదొరలకుండిన
భూవలయమున న్నిరోష్ఠ్యము పిసాళించున్

**లక్ష్యం**

కం. నరహర్యక్షదయాకర
కరిరక్షణ చక్రహస్త కాంచనచేలా
గరుడ తురంగ జనార్దన
ఖర దైత్య నికృంతన హరి కంజదళాక్షా (4-552, 558)

అప్పకవి లక్షణంలో అచ్చుల గూర్చి లేదు.

**తెనుగు సాహిత్యంలో నిరోష్ఠ్యరచన**

తెనుగులాక్షణికులు-ఆశు-మధుర-చిత్ర-విస్తరాలని తెలుగు కవితను నాలుగు భాగాలుగా విభజించారు. వీటినే చతుర్విధ కవిత లంటారు. వీటిలో చిత్ర కవితలో నిరోష్ఠ్యరచన శబ్ద చిత్రకవితగా పేర్కొనబడింది. లక్షణదీపిక అనే గ్రంథంలో పొత్తపి వెంకటరమణ కవి ఈ విధంగా వ్రాసినాడు-

చిత్రకవిత్వంబన్నది పాదగోపనంబును, పాదభ్రమకంబును,
నామగోపనంబును, అనులోమ విలోమ గతిపద్యంబులు,
కందగీతిగర్భిత వృత్తములు......ఓష్ఠ్యనిరోష్ఠ్య సంకర, జిహ్వా,
అచల జిహ్వావృత్తంబులును..... కంకణబంధ సర్వతో భద్ర
కవి కల్పితకల్పవల్లి నివి యాదిగా గల్గుబహువిధ చమత్కా
రంబులు రచియించుటం జేసిన చిత్రకవిత్వంబు

ఈ విభాగాన్ని అప్పకవి అంతస్పష్టమగునట్లు చెప్పకున్నాడు-నిరోష్ఠ్య రచనలను చిత్రకవితగా చెప్పాడు.

సీ. అనులోమమును విలోమమును, నిరోష్ఠ్యమునుదల
కట్టు గుడులు శృంగములు నక్ష
ర లోపమును.......................

తే. క్షితిని చిత్ర కవిత్వ ప్రసిద్ధ నామ
ధేయములచేతఁ బెంపొంది తెలివి మీరు (అప్ప. 4-549)

తెనుగు ప్రబంధ కావ్యకర్తలు ఏదో ఒక సందర్భంగా ఈ చిత్రకవితా ప్రస్తావన చేసినారు. వారిలో నన్నయ భారతం, శ్రీనాథుడు - శృంగార నైషధం, తరువాత వెన్నెలకంటి అన్నయ్య తాళ్లపాక చిన్నన్న - పింగళి సూరన - గణపవరపు వేంకటకవి - శేషము వేంకటపతి ముద్దుపళని- మొదలైనవారు. ఈ చిత్ర కవితాను ప్రసస్తావన చేశారు.

రామాయణం రాసేటప్పుడు 'ప, ఫ, బ, భ, మ' అనే అక్షరాలు వాడకుండా మరింగంటి సింగరాచార్యులు 'దశరథ రాజనందన చరిత్ర' అని రాశాడు. ఇందులో ఈ పై అక్షరాలతో వచ్చిన అక్షరాలను నిరోష్ఠ్యముగా మార్చబడినవి.

## 5.25 నిరోష్ఠ్యంగా మార్చిన పేర్లు

**రామ, రాముడు** - చిల్కల జీఱెడి చేరిక రెండక్కరాలు, ధరణీకన్యానాయకుడు

కం. ఆరాచిన్నం జటి తా
నారసి దశరథన్ను నేత యానతిచే నిం
డారంజిల్కల **జీఱెడి**
**చేరిక రెండక్కరాల జీరంగ నయ్యెన్** (1-81)

**లక్ష్మణుడు** - అహిరాడంశజస్థరాజాగ్రణి

**భరతుడు** - చక్రకళాజని రాజహెూళి

**భరద్వాజుడు** - అండజాఖ్యజటి

చం. చనిచని కాంచె చెంగట నిశాచరహంత, సతీసహాయతన్
ఘనతర కేతకీకదళికా హరిచందన కందరాళ కాం
చనఘనసార తాళగణ సంచిత కానన ధాత్రి **నండజా**
**ఖ్య**నతిశయిల్లి నట్టి జటి నంచిత శిష్య జనచ్ఛటాతతిన్ (2-133)

**గౌతముడు** - అక్షుచరణజటి, అరికాలికంటి జడదారి

కం. ఇక్కాననాంతరస్థలి
జక్కన**నరికాలి కంటిజడ దారి** దీ
రెక్కిన గేహిని యయిధర
నక్కఱ గననయ్యె దానహల్యాఖ్యతగన్ (2-35)

కం. దారిననేతెంచిన శై
లారింగని **యక్షచరణ** యతిదృగ్జ్ఞాతాం
గారకతతిరాల దృణా
కారక్రియ దెరల జలదగర్జలచేతన్ (2-41)

**పరుశురాముడు** – క్షత్రియహంత

**విభీషణుడు** – కైకసీ కనిష్ఠ తనయఖగారాతి

సీ. నాక నాథజిదాది నంద నాహంకార
కలిత గాథల కిచ్చనలరియలరి
హితదండ నాయకా హీననీతినిధాన
చిత్రగాథల కిచ్చ జెలగి చెలగి
ఘనఖడ్గహస్త రాక్షసరాజ సాహస
హృద్యగాథల కెల్ల హెచ్చి హెచ్చి
సకల శాస్త్రజ్ఞాన చణకళాధరజాల
గణితగాథల కర్థి గరగి కరగి

తే.గీ. హర్షియై నిక్కినట్టి దశాసస్యనిర్జ
రారి నీక్షించి రహితాగ్రహాగ్ని శాంతి
కాంతి సంసక్తి జల్లార్చి **కైకసీక**
**నిష్టతనయ ఖగారాతి** నిష్ఠనియె (4-3)

**కుంభకర్ణుడు** – ఘటకర్ణుడు, కలశకర్ణఖచరారి

చం. అలయక రాక్షసారి కలహాంగణధాత్రి ననేక శస్త్రధా
కల **ఘటకర్ణ** రాత్రి చరకర్త గదాంచిత దీర్ఘహస్త శా
ఖల దృణలీలలన్ బెరకి కాళ్ళ దరట్టగ ద్రెంచియానన
స్థలిజితికించి నాల్క దెగజాచిన గండ్రిక జేసియల్కచేన్ (5-16)

**కాలనేమి** – తాటక తనయ నిశాటకర్త

వ. ఇట్లా **తాటకాతనయ నిశాటకర్త** చనిచని యాంజనేయహరికంటె యతి శీఘ్రుతగదలి తదగ్రస్థలి సకల చేతన గ్రాహియైన నక్రాగ్రణిగల సరసి కడ కృతక శృంగార కాంతార ధరణి జట్యాకృతి నధిష్టించెనంత (5-88)

**గుహుడు** – కందరాఖ్యచే కానగనైన దాస జనకర్త

ఉ. శ్రీనిధియైన దారశథి చేరగ నేగిన, **గందరాఖ్యచే**
**గానగనైన దాసజనకర్త** దృఢార్చన లాచరించి గం

గానది దాటజేసి హితకాండ సహాయత సాగనిచ్చినన్
దానికి సంతసిల్లె దన దాసజనాగ్రణి గాగ రాజిలెన్ (2-132)

**అమృతము** - చారనీహార రసము

కం. క్షితినాథ! సంశయించక
యతని జఠరధాత్రి **చారణాహారరస**
స్థితి తనరె న్గనక సదా
గతిహిత శరధార నేయగ లెస్స యనన్ (5-175)

**ఇరువది చేతులు** - సెలగకేలు

కం. తెలియంగ **సెలగ కే లర**
సెలగ దలలచేత దనర రత్నశిలా
కలితాలంకార స్థితి
నలరెన్ లంకాధినేత నల్లన గంటే (4-38)

**పదునాల్గేండ్లు** - రెట్టియేడేండ్లు

తే. **రెట్టి యేడేండ్ల** దనుకనీ దిట్ట రాక్ష
సారిగానల కనిచిన యదియ నీతి
యన్ని నాళ్ళైన దిరిగి ధరణిని గాంచి
జక్కగా నేలరాదె యే శంకలేక (2-127)

**పర్ణశాల** - దళశాల

తే.గీ. అక్కడి యతీంద్ర సంతతి యర్థినాద
రించగా **దళశాల**లన్ రచించ దాట
కేయదైత్యారి నిలిచె నాక్షితజ గలసి
సరసగాథల హర్షాతిశయత నంత (2-136)

కం. శరజాస్త్ర శస్త్ర సంఖ్యా
సరసక్షీర ధరణీశ శాఖాకలితాం
తర ధాత్రీ **దళశాల**ల
జెంత దక్షిణ గంగదా జేరియంత (3-4)

**పంపాసరస్సు** - అధర సంఘట్టననైన రెండక్కరాల్ గల సరస్థలి

సీ. ఆ గ్రద్ద యెఱింగించినట్టి జాడల్ నిద
ర్శన సిద్ధి జక్కన జరిగి జరిగి

ఘనదీర్ఘహస్తరాక్షసకర్త దెగటార్చి
కాననాంతస్థ్సలి గడచి కడచి
జేరియర్చించిన చెంచెత నిజదాసి
గా దయాదృష్టిచే గాచి కాచి
**యధర సంఘట్టన నైన రెండక్కరాల్**
**గల సరస్థ్సలి** నీట నలరి యలరి

తే.గీ. తాళ హింతాళ కదళీ రసాల కంద
రాల సంతాన కేతకీసాలకరక
జాల శాఖల నీడల జాలనలసి
చింతచే రాచనెల లధిష్టించినంత (3-66)

**వాలి** – ఘనశైలారాతిజాతహరి

కం. సారతరశక్తి నిన్నా
కారాగృహధాత్రి నడ్డకట్టిన **ఘనశై**
**లారాతి జాతహరి** దా
నారయ నా తండ్రి యంగదాఖ్యనలరితిన్ (4-70)

**దుందుభి** – ఆనకాఖ్యకలిగినట్టిఖగారాతి

ఆ.వె. **ఆనకాఖ్యగలిగినట్టి ఖగారాతి**
సంహరించి యంఘ్రి సంహరించి
నికటశిఖరి దాటనేసె నాశాక్రిచే
శక్తి గణన సేయ జాలననఘ (3-84)

**సంపాతి** – దినకరసారథినందన నీడజనేత

కం. అనిహరి సేనల్ జాలిం
గనలగ నాయింద్రశిఖరి కందఱ శయనిం
చిన **దినకర సారథినం**
**దన నీడజ నేత** తెలిసి తహతహచేతన్ (3-128)

**జటాయువు** – హరిసారథి సంతతిగ్రధ్ధ

చం. అలజడి రాక్షసారిచన నా సరణిన్ ధరణీధరాంగణ
స్థలనని ద్రెళ్ళినట్టి **హరిసారథి సంతతి గ్రద్ద**గాంచి చెం
తలకరుగంగ కన్దెరచి ధైర్యరస స్థితిచే ననేక చ
ర్యల గణియించి సీత తెలగార్తి నెరుంగగ జేసి యయ్యెడన్ (3-60)

**దాసకరి** – దాసుడు

ఉ. నిన్నని గెల్చి తెచ్చి చెఱనించిన క్షత్రియకర్త జేరి కే
లన్నిటి జెండిరాల్చిన ధరాదితి జాగ్రణి, యడ్డకట్టనన్
జెన్నడ గించినట్టి జగజెట్టి, రసాతనయాధి నేతచే
నెన్నిక గన్న దాసకరినే నెఱిగించెద నాలకించరా (4–69)

**చాఱల్ జెల్లల్** – మత్స్య విశేషం

కం. హరిలంక కెలంఘించిన
సరణిగణించంగ నేల **చాఱల్ జెల్లల్**
శరనిధి కీతల కాతల
యరయగ నీదెననరాదె యంగదకీశా (4–88)

## 5.26 బంధకవిత్వం

మరింగంటి సింగరాచార్యులు ఈ కావ్యాలతో పాటు బంధ కావ్యాలు కూడా రచించాడు. ఇందులో నాగబంధం, వజ్రబంధ పద్యాలు కనిపిస్తున్నాయి. అన్నీ ప్రక్రియలో ప్రయోగాత్మకంగా సాగిన ఈ యుగం సాహిత్యానికి స్వర్ణయుగమని చెప్పవచ్చు.

ఆత్మ అక్షరం, శరీరం ఒక చిత్తరువు/బొమ్మ. ఇలాంటి అక్షర చిత్రబంధాలను భగవానుడు విశ్వ మహా చిత్రకావ్యంలో అసంఖ్యాకంగా రచించాడు.

విశ్వమంతటా వ్యాపించినవాడు విష్ణువు(సర్వంవ్యాప్నోతీతి విష్ణుః). అందునే 'సహస్రనామం'లో విశ్వం – విష్ణుః అనే నామాలు మొట్టమొదట చోటు చేసుకున్నాయి. అంతటా వ్యాపించిన వానికి ప్రత్యేకించి ఒక ఆకారం లేదన్నమాట. నిరాకారమైన. దైవాన్నికూడ భక్తితో సుందరాకారంగా "బంధించడం" భారతీయులకు బాగాతెలుసు. ఖేదాలన్నిటికీ కారణం భవ"బంధాలే". అయితే సాహిత్యంలో మాత్రం విద్వాంసులకు అద్భుతరసాన్ని ఆవిష్కరించి మోదాన్ని కూర్చేది "చిత్రబంధాలే". "చిత్రబంధ కవిత్వం".

పూర్వాలంకారికులు చిత్రబంధాలను గురించి తమ సంస్కృత గ్రంథాలలో చాలామంది చెప్పినారు.వాటిలోకొందరుచెప్పినకొన్నివాక్యాలు ఆచార్య రుయ్యకః – ' వర్ణానాం ఖడ్గాద్యాకృతి హేతుత్వే చిత్రమ్' (అలంకార సర్వస్వం –10)

ఆచార్యజయదేవః–'కావ్యవిత్ ప్రవరైచ్చిత్రం ఖడ్గబంధాదిలక్ష్యతే' (చంద్రాలోకః –5–9)
ఆచార్యవిద్యానాదః–'వర్ణానామథ పద్మాద్యాకృతి హేతుత్వముచ్యతే చిత్రమ్' (ఏకావలీ)
ఆచార్యవిశ్వనాథః–'పద్మాద్యాకార హేతుత్వే వర్ణానాం చిత్రముచ్యతే'
(సాహిత్యదర్పణం 10–13)

## - నాగబంధం -



**చంపకమాలావృత్తము**

నరహరి ధీర ససూరి వర నారద వర్ణిత గానలోల శ్రీ
వర కరుణా విచార కరివైరిహరి స్థిర భోగపావనా!
నిరత నవీన హారధర నీరజ పద్మవిహార ధూరతా!
హరినగజాత సారసుత యాతతత లంఘన చారు వాససా!

## - ఖడ్గ బంధం -



**ఉత్సహ.**

శౌరి శౌరి సూరివంద్య శాప తాపకోపనా
సూరిభూరివైరి హంససోమసోమ లోచనా
నారి దుర్విచారికర్ణ నాసకా విఖండ నా
వారితోగ్ర దైత్యగర్వ వన కృశానుపావనా

## కవుల పట్టిక

| తెలుగు కవులు | పేరు | రచన |
|---|---|---|
| | అద్దంకి గంగాధరుడు | తపతీసంవరణోపాఖ్యానం |
| | పొన్నగంటి తెలగన్న | యయాతి చరిత్ర |
| | సారంగు తమ్మయ్య | వైజయంతీ విలాసం |
| | కందుకూరి రుద్రకవి | సుగ్రీవ విజయం,<br>నిరంకుశోపాఖ్యానం, జనార్ధనాష్టకం |
| ఉర్దూ కవులు | అలీచిన్ తైపూర్ | హద్దై ఖుల్ సలాతిన్ |
| | ఖుర్షా | తారీఖ్ ఎల్చి నిజాంషా |
| | ఇబ్నె నిషాతి | పూల్ బన్ |
| | గవాసీ | తూత్నామా |
| | వజ్ | కుతుబ్-ఎ-ముస్తరి, లైలామజ్నూ |
| | ఆలీపుర్సీస | సనల్ నామా కుతుబ్షాహే |
| | ఫిరోజ్ | తేసల్ నామా |
| సంస్కృత కవులు | గణేశన్ | |
| పర్షియన్ కవులు | హకీం తకీఉద్దీన్ | మిజనతుల్ తబాయ్ కుతుబ్‌షాహీ |
| | హుసస్సేన్ బిన్ అల్బుర్సీ | మాథీర్-ఎ-కుతుబ్షాహీ |
| | ఇబ్నె ఖాతున్ | జామియే అబ్బాసి |
| అరబ్బీ కవులు | మహమ్మద్ ఆలీ కర్బలాయ్ | హదీయ కుతుబ్‌షాహీ |
| | మజాహరుద్దీన్ అహమ్మద్ | తుఫ్సిర్-ఉల్-ఖురాన్ |

# సింహావలోకనం

# సింహావలోకనం

ప్రాచీనకాలం నుండి తెలుగు సాహిత్యంలో ఎన్నో విలక్షణమైన ప్రక్రియలు కన్పిస్తున్నాయి. పురాణాలు, ఇతిహాసాలు, మహాకావ్యాలు, ప్రబంధాలు, శతక ప్రక్రియలన్నింటి ద్వారా తెలుగు సాహిత్యం పరిపుష్టం అవుతునే ఉంది. ఈ ప్రక్రియలన్నింటికీ పద్యకవిత్వమే ప్రధాన భూమిక వహించింది. పూర్వ కవుల రచనాశైలిలోనూ, అలంకార ప్రతిభలోనూ, రసపుష్టిలోనూ, వర్ణనలోనూ ఈ పద్యమే అగ్రగణ్యం. ఇటువంటి పద్యకావ్య ప్రక్రియను అనుసరిస్తూ ఆధునిక కాలంలో అనేక మంది కవులు తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేశారు.

అదే విధంగా ఈ కుతుబ్‌షాహీల యుగంలో కూడా తెలుగు సాహిత్యం విరాజిల్లింది. వీరు విజయనగరం రాజులలాగా తమ ఆస్థానంలో కవులను పోషించారు. వారితో పాటు వారి ఆస్థానంలో తెలుగు కవులను పోషించారు. వారి ఆస్థానంలో ఉంటూ తెలుగు కవులు చేసిన సాహితీ సేవను ప్రధానంగా ఐదు అధ్యాయాలుగా విభజించాను.

మొదటి అధ్యాయం **"కుతుబ్‌షాహీల ఆస్థాన చారిత్రక ప్రస్తావన"**లో భాగంగా కుతుబ్‌షాహీలు హందం నుంచి దక్షిణ భారతదేశానికి వలస వచ్చారు. బహమని సుల్తాన్‌ల దగ్గర తలదాచుకున్నారు. వారి దగ్గర ఉన్నత పదవులు పొందారు. అలా గోల్కొండను రాజధానిగా చేసుకుని గోల్కొండ వరకు ఉన్న ప్రాంతాన్ని రాజమండ్రి వరకు విస్తరించారు. ఈ గోల్కొండను ఏడు మంది సుల్తాన చక్రవర్తులు పాలించారు. వారిలో కొందరు కవి రాజులు కూడా ఉన్నారు. స్వయంగా కవితలు రాశారు. కుతుబ్‌షాహీల ఆస్థానంలో ఉన్న తెలుగు కవులు, ఉర్దూ కవులు, చారిత్రక అంశాలను గురించి ప్రస్తావించాను. సాహిత్యం వికాసం, కుతుబ్‌షాహీ రాజులపై వచ్చిన చాటుపద్యాలను తెలియజేశాను.

రెండవ అధ్యాయం **"కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – పరిచయం"**లో భాగంగా కుతుబ్‌షాహీ చక్రవర్తి అయినా ఇబ్రహీం కుతుబ్‌షా తన అన్న జంషీద్‌కు భయపడి ఏడు సంవత్సరాలు విజయనగర రాజు అళియరామరాయల దగ్గర తలదాచుకున్నాడు. అక్కడ రామరాజభూషణుడితో పరిచయం ఏర్పడి తెలుగు సాహిత్యం నేర్చుకున్నాడని చరిత్రకారులు చెబుతున్నారు. విజయనగర రాజుల మాదిరిగానే ఇబ్రహీం కుతుబ్‌షా తన ఆస్థానంలో కవులను పోషించడం, వారి రచనలను అంకితం తీసుకోవడం కనిపిస్తుంది.

కుతుబ్‌షాహీల ఆస్థానంలో ఉన్న కవులను, వారి రచనలనుమహమ్మదీయులకు అంకితం ఇచ్చిన విధానం, ఆనాటి జీవన విధానాలను వివరించాను. ఈ అధ్యాయంలో పేర్కొన్నాను. ఈ కాలంలో ఉన్న తెలుగు కవుల రచనలను వివరించాను.

మూడవ అధ్యాయం **"కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవుల – వస్తు రూప పరిశీలన"**లో భాగంగా ఈ అధ్యాయంలో కవులు ఎంచుకున్న కవితా వస్తువులను పేర్కొన్నాను. వస్తువు నిర్వచనం,

వస్తురూపాలను పేర్కొన్నాను. కవులు చేససిన రచనలకు మూలకథను వివరించాను. అద్దంకి గంగాధరుడు 'తపతీసంవరణోపాఖ్యానం' రచించాడు. ఇందులో తపతి సూర్యుని కుమార్తె, సంవరణుడు భూలోకపు రాజు. తపతికి, సంవరణుడికి పరిణయం జరగడమే కథ. అద్దంకి గంగాధరుడు ఈ కథను తీసుకోవడానికి కారణం చూస్తే చరిత్రలో ఒక విషయం స్పష్టమవుతుంది. ఇబ్రహీం కుతుబ్‌షా, భాగమతి అనే హిందూ స్త్రీని ప్రేమిస్తాడు. ఆమెను పెళ్ళి చేసుకుంటాడు. వారి ఇద్దరిని వస్తువులుగా తీసుకుని కావ్యం రాయమంటాడు రాజు. ఇబ్రహీం సుల్తాను రాజు, భాగమతి హిందూ యువతి. వీరి పెళ్ళి జరగడం అసాధ్యం ఎలాగంటే సూర్యలోకంలో ఉన్న తపతి, భూలోకంలో ఉన్న సంరణుడికి ఎలా పరిణయం అయ్యిందో వీరికి అదేవిధంగా అయిందని చెప్పడానికి ఈ వస్తువును తీసుకున్నాడు. దానికోసం అద్దంకి గంగాధరుడు ఈ వస్తువులను తీసుకున్నాడు.

ఈ కుతుబ్‌షాహీల కాలంలో వచ్చిన రచనలు ప్రయోగాత్మకమైనవి. వీరి కాలంలో వచ్చిన రచనలు పొన్నగంటి తెలగన్న రచించిన యయాతి చరిత్ర. ఇది అచ్చ తెలుగు కావ్యం. ఒక మిశ్ర కావ్యం. ఇందులో రామాయణం, మహాభారతం రెండు కలిసి ఉన్నాయి. కందుకూరి రుద్రకవి రచించిన సుగ్రీవ విజయం. ఇది తొలియక్షగానం. సారంగు తమ్మయ్య రచించిన వైజయంతీ విలాసం. మరింగంటి సింగరాచార్యులు రచించిన దశరథరాజనందన చరిత్ర. ఇది నిరోష్ఠ్య కావ్యం. వాటిలో తీసుకున్న వస్తురూపాలను వివరించడం జరిగింది.

నాలుగవ అధ్యాయం **"కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవులు – సాహితీసేవ"**లో భాగంగా కుతుబ్‌షాహీల కాలంలోని రాజ భాషగా ఉర్దూ, పారశీక భాషలు ఉన్నాయి. ఆ భాషల ప్రభావం తెలుగు భాషపై పడకుండా తెలుగు కవులు జాగ్రత్తపడ్డారు. తెలుగు సాహిత్యంలో అన్యదేశ్యాలు రాకుండా ప్రయోగాల పేరుతో కావ్యాలు రచించి కాపాడుకున్నారు.

తెలుగు సాహిత్యాన్ని పరిపూర్ణం చేయడానికి ఈ కాలం కవులు తమ వంతు కృషి చేశారు. ఈ కవులు కుతుబ్‌షాహీల కాలంలో రామాయణం, మహాభారతాలకు సంబంధించిన రచనలే ఎక్కువగా చేశారు. వివిధ ప్రక్రియలను ప్రయోగాత్మకంగా ప్రయోగించారు. వారి రచనలో సామాజిక వ్యవస్థ, సాంస్కృతిక అంశాలను విశదీకరించారు.

వీరి రచనలపై పూర్వకవుల ప్రభావం కూడా కనిపిస్తుంది. విజయనగరంలో ఉన్న అష్టదిగ్గజాల కవుల ప్రభావం కనిపిస్తుంది. అద్దంకి గంగాధరుడు రచించిన తపతీసంవరణోపాఖ్యానం పైన అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్ర, నందితిమ్మన రచించిన పారిజాతాపహరణం, రామరాజభూషణుడు రచించిన వసుచరిత్రల ప్రభావం వర్ణనలో, పాత్ర చిత్రణలో, రసపోషణలో కనిపిస్తుంది. సారంగు తమ్మయ్య రచించిన వైజయంతీ విలాసం పైన ఆముక్తమాల్యద ప్రభావం ఉంది. కందుకూరి రుద్రకవి రచించిన నిరంకుశోపాఖ్యానంపైన కాశీఖండం, పాండురంగమహాత్మ్యం కావ్యాల ప్రభావం కనిపిస్తుంది. తెలుగు సాహిత్యంపై అన్యభాషలు కలవకుండా, తెలుగు భాషను

కాపాడుకున్నాడరు. వారు చేసిన సాహితీ సేవను, ఆ రచనలపై ప్రభావం చూపిన విషయాలను తెలిపాను.

కవులు తీర్చిదిద్దిన పాత్ర చిత్రణలు, వర్ణనలు, అలంకారాలు వీటిని ప్రస్తావించాను.

ఐదవ అధ్యాయం **"కుతుబ్‌షాహీల ఆస్థాన తెలుగు కవుల – ఛందోరీతులు"**లో భాగంగా కుతుబ్‌షాహీల కాలంలో వచ్చిన తెలుగు రచనలు, వాటిలో పద్యాల రమ్యతను, వాటిన ఛందస్సును, యక్షగాన లక్షణాలు, నిరోష్ఠ్య సంప్రదాయం, ప్రాసలు వాడిన విధానం. ఈ ప్రాసలో ద్వంద్వ ప్రాస, త్ర్యక్షర ప్రాస, చతురాక్షర ప్రాస, పంచాక్షర ప్రాస, వాక్య ప్రాసలు ఉన్నాయి. యతులు బిందుయతి, వర్గయతి, అనునాససిక యతి, అభేద యతులున్నాయి.

అలంకారాలు ఈ తెలుగు కవులు రాసిన పద్యాలలో వాడిన అలంకారాలు, జాతీయాలను ఉన్నాయి. ఇందులో ఆనాటి కవులు వర్ణించిన వర్ణనలు, తీర్చిదిద్దిన పాత్రలు, ఉపయోగించిన ఛందోవైవిధ్యం, అలంకారాలు తెలియజేశాను. ఈ విధంగా కుతుబ్‌షాహీల కాలంలో జరిగిన తెలుగు సాహిత్యాన్ని విశ్లేషించి, విశదీకరించాను.

## ఉపయుక్త గ్రంథసూచి


1. అచ్చుతరామశాస్త్రి, ఓగేటి. హైదరాబాదు నగర తెలుగు భాషా సాహిత్య వికాస చరిత్ర, హైదరాబాద్, 1985.
2. అనంతకుమార శర్మ, మేడవరపు. దోమకొండ సంస్థాన కవులు – వారి రచనలు, హితసాహితి, కామారెడ్డి, 1989.
3. అరుణకుమారి,జి. గంగాప్రసాద్, మల్లెగోడ (సంపా). కాకతీయుల నుండి అసఫ్ జాహిల వరకు తెలంగాణ, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్, 2018.
4. ఆరుద్ర, సమగ్రాంధ్ర సాహిత్యం (సంపుటి 6), ప్రజాశక్తి బుక్ హౌస్, విజయవాడ, 1990.
5. ఆదిరాజు వీరభద్రరావుగారు 'కుతుబ్‌షషాహీ సుల్తానులు – ఆంధ్ర సంస్కృతి" వ్యాసం.
6. గోపాలకృష్ణారావు,కే. తెలుగుపై ఉర్దూ పారశీకముల ప్రభావము, వేంకటరమణ ముద్రణాలయం, వరంగల్, 1968.
7. గోపాలకృష్ణారావు, కె. గోలకొండ నవాబులు, తెలుగు వాణి, పుట.45. ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక 1975.
8. చక్రపాణి, కాకాని. హైదరాబాద్ నగర నిర్మాతలు కుతుబ్‌షాహీలు, ఎమెస్కో బుక్స్, 2011.
9. జోగారావు, యస్వీ. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర, ఆంధ్ర విశ్వకళా పరిషత్, ఆంధ్రప్రదేశ్, 1961.
10. తమ్మయ, సారంగు. వైజయంతీవిలాసము, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్, 1924.
11. దుర్గయ్య, పల్లా. ప్రబంధ వాఙ్మయ వికాసము, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2012.
12. దొణప్ప, తూమాటి. ఆంధ్ర సంస్థానములు: సాహిత్య పోషణము, ఆంధ్ర విశ్వకళా పరిషత్, ఆంధ్రప్రదేశ్, 1969.
13. నరసింహాచార్యులు, తిరుమల పెద్దింటి. వైజయంతీ విలాసము ఒక పరిశీలన, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, 1990.
14. నరసింహశాస్త్రి, నోరి. సారస్వత వ్యాసములు, ఎమెస్కో బుక్స్, హైదరాబాద్, 2019.
15. నాగేశ్వరరావు పంతులు, దేశోద్ధారణ. భారతి మాసపత్రిక, నవంబరు,1968.
16. ప్రభాకర శాస్త్రీ, వేటూరి. చాటు పద్య మణి మంజరి, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రీ వాఙ్మయ పీఠం, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2013.
17. బలరామమూర్తి, ఏటుకూరు. ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1953.
18. మధుజ్యోతి, కొలకలూరి. తెలుగు సాహితీ వస్తు పరిణామం, జ్యోతిగ్రంథమాల, తిరుపతి, 2001.
19. రంగాచార్యులు, మాడభూషిణి. ఆసూరి మరింగంటి వేంకటనరసింహాచార్యుల రచనల సమగ్ర పరిశీలన, శ్రీరామకృష్ణ ప్రింటర్స్, మిర్యాలగూడ, 1988.
20. రంగాచార్య. మరింగంటి కవుల సాహిత్య సేవ, ఠాకూర్ పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1990.
21. రామరాజు, బిరుదురాజు. చరిత్రకెక్కని చరితార్థులు, పుష్పా ప్రింటర్స్, హైదరాబాద్, 1985.

22. రుద్రకవి, కందుకూరి. నిరంకుశోపాఖ్యానము, ఆంధ్రశిల్పకళా పరిషత్తు, నాగార్జున ప్రెస్, నిడుబ్రోలు, 1951.
23. లలిత, జి. ప్రసంగా వ్యాసాలు, ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్, 1983.
24. లక్ష్మణరావు, కొమఱ్ఱాజు. మహమ్మదీయుల చరిత్ర, చెన్నపట్టణము, 1908.
25. లక్ష్మణరావు, గంద్ర. తెలంగాణ పద్య కవితా వైభవం, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్, 2017.
26. లక్ష్మీకాంతం, పింగళి. ఆంధ్ర సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1974.
27. లక్ష్మీకాంతం, పింగళి. సాహిత్య శిల్ప సమీక్ష, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1991.
28. విజయలక్ష్మి, చల్లా. ఆంధ్రదేశ సంస్థానాలు సంగీత వాఙ్మయం, హైదరాబాద్, కావ్యశ్రీ గ్రాఫిక్స్, 2000.
29. విజయలక్ష్మి, సి. ఆంధ్రదేశ సంస్థానాలు సంగీత వాఙ్మయం, శ్రీసాయి ప్రాసెస్, హైదరాబాద్, 2000.
30. విజయలక్ష్మీ, సి. 15, 16 శతాబ్దాల తెలుగు సాహిత్యంలో సంగీత గద్య ప్రబంధాలు, పద్మావతి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్, 1992.
31. వీరభద్రయ్య, ముదిగొండ. విమర్శ, కళాతత్త్వ శాస్త్రాలు, తెలుగు అకాడమి, హైదరాబాద్, 2012.
32. వీరేశలింగం, కందుకూరి. ఆంధ్ర కవుల చరిత్రము, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1917.
33. శాస్త్రి, బి.ఎన్. గోలకొండ చరిత్ర – సంస్కృతి శాసనములు, మూసీ పబ్లికేషన్స్, హైదరాబాద్,1989.
34. శివారెడ్డి, ఎల్లూరి (సంపా). కుతుబ్‌షాహీల తెలుగు సాహిత్య సేవ, తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్, 2015.
35. శ్రీరామమూర్తి, కొర్లపాటి. తెలుగు సాహిత్య చరిత్ర, రమణశ్రీ ప్రచురణ, విశాఖపట్టణము, 1994.
36. శ్రీనివాస రాజారావు, ఆకొండి. సంగీత విద్యా ప్రకాశిక, రోహిణి పబ్లికేషన్స్ రాజమండ్రి, 1995.
37. శ్రీనివాస్, బొమ్మకంటి. నళినీకాంతరావు, బాలాంత్రపు. తెలుగు చాటువు పుట్టుపూర్వోత్తరాలు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2006.
38. సింగరాచార్య, మరింగంటి. దశరథ రాజనందన చరిత్ర, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాద్, 1969.
39. సోమశేఖరశర్మ, మల్లంపల్లి (సంపా). విజ్ఞాన సర్వస్వము, తెలుగు భాషా సమితి, హైదరాబాద్, 1959.
40. హనుమంతరావు, దండా. వైజయంతీ విలాసము కావ్యానుశీలనము, నరసరావుపేట, 1986.
41. హనుమంతరావు, వి.యన్.యల్. ఆంధ్రులచరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1994.
42. రామరావు, మారేమండ. గద్వాల సంస్థానం, కాకతీయ సంచిక, పుటలు 261–272.
43. వీరభద్రరావు, ఆదిరాజు. తాళపత్ర గ్రంథాలు, దేశొద్ధారక గ్రంథమాల, సికింద్రబాద్–1956.
44. లూథర్, నరేంద్ర. హైదరాబాద్ జీవిత చరిత్ర, ఎమెస్కో బుక్స్, హైదరాబాద్, 2012.
45. లోకేశ్వర్, పరవస్తు. సలాం హైదరాబాద్, గాంధీప్రచురణలు, హైదరాబాద్, 2005.
46. శివారెడ్డి, ఎల్లూరి. తెలుగు వాగ్గేయకారులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాద్, 2006.
47. శ్రీనివాసమూర్తి, గుమ్మనగారి. ఆత్మకథల్లో ఆనాటి తెలంగాణ, ప్రసన్న శివాపంద ప్రచురణ, హైదరాబాద్, 2008.
48. సుధారాణి, ఇ. తెలంగాణ చరిత్ర– సంసస్కృతి, తెలుగు అకాడమి, హైదరాబాద్, 2015.

## అంతర్జాల ఆకరాలు


1. https://te.wikipedia.org/wiki/%E0%B0%95%E0%B0%82%E0%B0%A6%E0%B1%81%E0%B0%95%E0%B1%82%E0%B0%B0%E0%B0%BF_%E0%B0%B0%E0%B1%81%E0%B0%A6%E0%B1%8D%E0%B0%B0%E0%B0%95%E0%B0%B5%E0%B0%BF
2. https://archive.org/details/in.ernet.dli.2015.497724.
3. https://archive.org/details/tapatisamvaranamu_202102/page/n3/mode/2up?q=%E0%B0%A4%E0%B0%AA%E0%B0%A4%E0%B0%BF+%E0%B0%B8%E0%B0%82%E0%B0%B5%E0%B0%B0%E0%B0%A3%E0%B0%82.
4. https://archive.org/details/telangana-sahitya-akademi-books/027-Tapatee-Book/page/n7/mode 2up?q=%E0%B0%A4%E0%B0%AA%E0%B0%A4%E0%B0%BF+%E0%B0%B8%E0%B0%82%E0%B0%B5%E0%B0%B0%E0%B0%A3%E0%B0%82
5. https://archive.org/details/asurimaringantiv018267mbp.
6. https://archive.org/details/asurimaringantiv018267mbp.
7. https://archive.org/details/Telugu-Chatuvu-PuttuPurvottaralu/mode/2up?q=%E0%B0%A4%E0%B1%86%E0%B0%B2%E0%B1%81%E0%B0%97%E0%B1%81%E0%B0%B2%E0%B1%8B+%E0%B0%9A%E0%B0%BE%E0%B0%9F%E0%B1%81+%E0%B0%95%E0%B0%B5%E0%B0%BF%E0%B0%A4%E0%B1%8D%E0%B0%B5%E0%B0%82
8. https://archive.org/details/dli.language.2027/page/5/mode/2up?q=%E0%B0%A4%E0%B1%86%E0%B0%B2%E0%B1%81%E0%B0%97%E0%B1%81%E0%B0%B2%E0%B1%8B+%E0%B0%9A%E0%B0%BE%E0%B0%9F%E0%B1%81+%E0%B0%95%E0%B0%B5%E0%B0%BF%E0%B0%A4%E0%B1%8D%E0%B0%B5%E0%B0%82
9. https://archive.org/details/BudarajuRadhakrisha/%E0%B0%A4%E0%B1%86%E0%B0%B2%E0%B1%81%E0%B0%97%E0%B1%81%20%E0%B0%9C%E0%B0%BE%E0%B0%A4%E0%B1%80%E0%B0%AF%E0%B0%BE%E0%B0%B2%E0%B1%81%20-%20%E0%B0%AC%E0%B1%82%E0%B0%A6%E0%B0%B0%E0%B0%BE%E0%B0%9C%E0%B1%81%20%E0%B0%B0%E0%B0%BE%E0%

10. https://archive.org/details/bharathi19691101/page/n1/mode

# అనుబంధం – 1

అనుబంధం-I


- కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవులు
- శ్రీమద్భగవద్గీత - కర్మనిష్ఠ (యోగశాస్త్రం) విశేషాలు
- బహుముఖ ప్రతిభాశాలి 'ఆదిరాజు వీరభద్ర రావు'
- ఆధునిక తత్త్వగీతాల అలుపెరుగని వాగ్గేయకారుడు - గోరటి వెంకన్న
- శేషాద్రి రమణకవులు పరిశోధన వ్యాసమంజరి
- కుమార భారతి దర్శనంలో అగ్ని రాయబారం
- తెలుగు వాఙ్మయవికాసము - పునరుద్ధరణ
- తెలంగాణ గిరిజన తెగల కథలు - సామాజిక చిత్రణ


# మూసీ
# MUSI


◆ Samputi : 27 ◆ Sanchika : 02 ◆ Pages : 64 ◆ Rs. 20
◆ December 2023

UGC Care List
Approved Journal




మూసీ వ్యవస్థాపకులు :

**కీ॥ శే॥ భిన్నూరి నరసింహ శాస్త్రిగారి 91వ జయంతి**

244



వ్యవస్థాపకులు
**శ్రీ బి.ఎన్.శాస్త్రి**

సంపుటి : 27 సంచిక : 2
డిసెంబర్ - 2023
'శోభకృత్' కార్తీక, మార్గశిర మాసాలు
సంపాదకులు (EDITOR)
సాగి కమలాకర శర్మ
SAGI KAMALAKARA SHARMA
సహ సంపాదకులు (ASSOCIATE EDITOR)
డా. దత్తయ్య అట్టెం
Dr. DATTAIAH ATTEM

Printed and Published by
**B. Anantha Laxmi**
*Type Setting at :*
**Kavyasree Graphics**
Ph: 934 797 1177
Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ మాసపత్రిక, 2-2-1109/బికె - ఎల్ఐజి-10, బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్ - 500 013
ఫోన్ : 934 797 1177
email : editormusi@gmail.com

INTERNATIONAL STANDARD SERIAL NUMBER
ISSN 2457-0796
UGC APPROVED JOURNAL

# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

## ఈ సంచికలో ...

### వ్యాసాలు

కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవులు - సాహితీ సేవ ... బట్టు విజయ్‌కుమార్ 7
శ్రీమద్భగవద్గీత - కర్మనిష్ఠ (యోగశాస్త్రం) విశేషాలు ... డా. వీపూరి వెంకటేశ్వర్లు 11
గట్టి మనిషి మెరుపు (బందారం కథలు -23) ... డా. నందిని సిధారెడ్డి 15
పద్యమనోహరం- 47 ... గన్నవరం గిరిజామనోహర్ బాబు 20
బహుముఖ ప్రతిభాశాలి 'ఆదిరాజు వీరభద్ర రావు' - వైద్యం గార్గేయి 21
భారతీయీకరణ 17 : ఆంగ్లమూలం : బలరాజ్ మధోక్, తెలుగు : కోవెల సంపత్కుమార 23
ఆధునిక తత్త్వగీతాల అలుపెరుగని వాగ్గేయకారుడు-గోరటి వెంకన్న...బానోతు వెంకటేశ్వర్లు 25
శేషాద్రి రమణకవుల పరిశోధన వ్యాసమంజరి (గ్రంథాంతరంగం-29) ... ఘట్టమరాజు 27
పరిశోధక వరేణ్యులు 'వైద్యం వేంకటేశ్వరాచార్యులు'...మూసీ ముచ్చట... డా. అట్టెం దత్తయ్య 31
జానపద బాణీ పాటల్లో స్త్రీ మనోభావాలు - సోషల్ మీడియా పాత్ర ... డా. కె.రామస్వామి 37
కుమార భారతి దర్శనంలో అగ్ని రాయబారం ... డా. సుద అంకమ్మ 41
తెలుగు వాఙ్మయవికాసము - పునరుద్ధరణ ... కీ.శే. బి.ఎన్.శాస్త్రి 44
ఒగ్గు-మందెచ్చు కథాగానాలు - సాహిత్యాంశాలు ... కావటి సతీష్ కుమార్ 45
తెలంగాణ గిరిజన తెగల కథలు - సామాజిక చిత్రణ ... అజ్మీరా సుజాత 49
డి.కె. చదువుల బాబు బాలకథాసాహిత్యం - బాలవికాసాంశాలు ... జి.అశోక్‌కుమార్ 53

### కవితలు

శ్రీ నృసింహశాస్త్రీ! విజ్ఞతానిధాన!! ... డా. వేముగంటి నరసింహాచార్య - 5; రాతిరి జాగారం ... అరుణ ధూళిపాళ - 6; తుకారాం అభంగం ... డా. మంత్రి శ్రీనివాస్ - 6; జీవన సాఫల్యత ... డా. గన్నోజు శ్రీనివాసాచార్య - 29 ; మీకు తెలుసా..? ... మల్యాల మనోహర రావు - 40; ప్రాణ ధాతువులు ... డా. గంద్ర లక్ష్మణ రావు - 60; జయహొ 2024 ... అవుసుల భానుప్రకాశాచార్య - 62.

### సమీక్షలు

మౌనస్వామి పీ.వీ. అంతరంగ వివేచనం ... డా. వెలుదండ నిత్యానందరావు 55
శ్రీరంగస్వామి 'కావ్యావలోకనం' ... డా. గుమ్మా సాంబశివరావు 57
పలు భావాలు! పసందైన కవితలు!! ఎన్నో వర్ణాలు!!! ... దేవకాటమరాజు నరసింహులు 58
స్వీకృతి ... 61

**ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.**

*Printed, Published and Owned by* : **B. Anantha Laxmi**, 3-4-245/1, Lingampally, Kachiguda, Hyderbad - 500 027. Telangana.
*Office* : 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor* : **Dr. Sagi Kamalakara Sharma. RNI No. 37723/80**

245

ISSN 2457-0796 UGC Care List Approved Journal
మూసీ మాసపత్రిక సంపుటి -27 : సంచిక - 2 (7) హైదరాబాద్ డిసెంబర్ : 2023

# కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవులు – సాహితీ సేవ

**బట్టు విజయ్ కుమార్,** తెలుగు పరిశోధక విద్యార్థి, హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం. ఫోన్ : 9505520097



తెలుగు భాష ఎంతో పురాతనమైనది. ఈ తెలుగు భాషను ఎంతో మంది పరదేశీయులు పొగిడారు. శ్రీకృష్ణదేవరాయలు **"దేశభాషలందు తెలుగు లెస్స"** అని, ఇటలీ దేశ రాయబారి అయిన నికోలోకాంటే **"ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్"** అని తెలుగు భాషను కొనియాడారు.

ఈ తెలుగు దేశంపై ఎంతో మంది విదేశీయులు దండయాత్రలు చేశారు. ఈ దేశాన్ని హిందూ, ముస్లిం, తెల్లదొరలు పరిపాలించారు. కానీ, తెలుగు భాషలో ఉన్న సంస్కృతి- సంప్రదాయాలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యానికి ఆకర్షితులైనారు. తెలుగు సాహిత్యానికి ఆదరించి, అభ్యసించారు. తెలుగు దేశాన్ని పరిపాలించేవారు పరమతస్థులైన తెలుగును అత్యంత ప్రేమాభిమానంతో ఆదరించి, తెలుగు సాహిత్యపోషణ గావించారు.

కాకతీయులు, బహమని సుల్తానుల రాజ్య పతనానంతరం కుతుబ్‌షాహీలు రాజ్యానికి వచ్చారు. వీరు స్వతంత్రం ప్రకటించుకుని గోల్కొండను రాజధానిగా చేసుకుని పరిపాలించారు. కానీ, తెలుగు భాషను విస్మరించలేదు. ఈ వంశీయులు పార్శీతో పాటు తెలుగు సాహిత్యాన్ని, తెలుగు కవులను పోషించినవారు.

కుతుబ్‌షాహీ రాజ్యస్థాపకుడు సుల్తాన్ కులీ. ఇతనికి 'బడేమాలిక్', 'కుతుబ్-ఉల్-ముల్క్'. అతడు తురుష్క తెగ ఖారాకునీల్‌కు చెందినవాడు.

ఈ కుతుబ్‌షాహీలు గోల్కొండను కేంద్ర బిందువుగా చేసుకుని పాలించారు. వీరు గోల్కొండను క్రీ.శ. 1512 నుంచి క్రీ.శ. 1687 వరకు పాలించారు. వారు ...

1. కులీ – కుతుబ్ – ఉల్ – ముల్క్ (క్రీ.శ. 1518 – 1543)
2. జంషీద్ – కులీ (క్రీ.శ. 1543 – 1550)
3. సుభాన్ – కులీ (క్రీ.శ.1550 – 1550)
4. ఇబ్రహీం – కులీ – కుతుబ్‌షా (క్రీ.శ. 1550 – 1580)
5. మహమ్మద్ – కులీ – కుతుబ్‌షా (క్రీ.శ. 1580 – 1612)
6. మహమ్మద్ – కుతుబ్‌షా (క్రీ.శ. 1612 – 1626)
7. అబ్దుల్లా – కుతుబ్‌షా (క్రీ.శ. 1626 – 1676)
8. అబుల్‌హసన్ తానీషా (క్రీ.శ. 1672 – 1687)

(ఆంధ్రదేశ చరిత్ర – సంస్కృతి. పుట: 3)

గోల్కొండను స్వతంత్రగా ప్రకటించి రాజ్యస్థాపన చేశాడు సుల్తాన్‌కులీ-కుతుబ్-ఉల్-ముల్క్. ఇతడు మొఘల్ వంశస్థాపకుడైన బాబర్‌కు, చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీంలోడికి, శ్రీకృష్ణదేవ రాయలకు, మహమ్మద్‌షాకు, యూసఫ్ ఆదిల్‌షాకి సమకాలీకుడు.

ఇతని పూర్వీకులు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. ఇతడు క్రీ.శ. 1451లో హందంలో జన్మించాడు. తల్లి మాలిక్ స్వాలె, తండ్రి షేక్‌కులీ. వీరు మధ్య ఆసియాలో రాజకీయ ప్రాబల్యం కోసం క్రీ.శ. 1463కి ముందే వీరికి మరో తెగ 'ఆకునేవ్'తో పోరాడారు. ఓటమిపాలైన ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి యువకుడైన కులీ-కుతుబ్-ఉల్-ముల్క్ భారతదేశానికి వచ్చారు.

ఈయన తన పినతండ్రితో కలిసి దక్కన్‌లోని బహమనీ రాజ్య కేంద్రమైన గుల్బర్గాకు చేరుకున్నారు. వేటలో అతని ప్రావీణ్యాన్ని గమనించిన సుల్తాన్ సంతోషంతో అతని ఖర్చులకోసం కురంగల్ జాగీరును ప్రసాదించాడు. (తారీఖె మహమ్మద్ కుతుబ్ షా చరిత్ర గ్రంథం).

బహమనీ సుల్తానులు వీరిని ఆశ్రయం కల్పించారు. క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని, కుతుబ్-ఉల్-ముల్క్ అనే బిరుదు ఇచ్చి, తెలుగు దేశంపైన అధికారిగా నియమించాడు. గోల్కొండ 'తరఫ్‌దార్'గా సుల్తాన్ కులీ పరిపాలించాడు. క్రీ.శ. 1518లో బహమనీ ప్రభువు మహమ్మద్‌షా మరణించేవరకు సామంతుడుగానే పరిపాలించాడు. ఆ తరువాత 'కుతుబ్‌షా' అనే బిరుదును పొంది స్వతంత్రుడయ్యాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు వరకే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ. 1543 నాటికి మచిలీపట్నం దాకా విస్తరించాడు. గోల్కొండను కేంద్ర బిందువుగా చేసుకున్నాడు.

గోల్కొండకు పూర్వం కొంత చరిత్ర కనిపిస్తుంది. అది గొల్లల కొండ. పాతకాలంలో గొల్లలు తమ గొర్రెలను, మేకలను ఆ పర్వత

సానువుల్లో మేపుకునేవారు. అందుకే ఆ గొల్లలకొండ జన వ్యవహారంలో గోల్కొండగా రూపెత్తిందని చరిత్ర చెబుతుంది. తన రాజ్యంలోని ప్రజలు ఎక్కువ శాతం హిందువులే ఉండటం చూశాడు. వాళ్ళ హృదయాలను గెలుచుకుంటే కానీ, తెలుగు దేశంలో తన రాజ్యాన్ని సుస్థిరం చేయలేనని సుల్తాన్ కులీ తెలుసుకున్నాడు. తాను పరదేశీయుడనీ, ఇతర మతం వాడనే భేదాభిప్రాయాలు రాకుండా ప్రజలను అనురాగంతో చూసుకున్నాడు.

గోల్కొండ రాజ్యస్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. వీరు హైదర్ అలీ, కుతుబుద్దీన్, జంషీద్ కులీ, అబ్దుల్ కరీం, దౌలత్‌కులీ, ఇబ్రహీం కులీ కుతుబ్‌షా. వీరిలో ముఖ్యుడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

**ఇబ్రహీం కులీ కుతుబ్‌షా :**

తెలంగాణ చరిత్రలో ఇబ్రహీం కుతుబ్‌షా పాలన చాలా విషయాల్లో అద్వితీయమైంది. ఇబ్రహీం క్రీ.శ.1530 మే 29న జన్మించాడు. సుల్తాన్ కులీ సంతానంలో చివరివాడు. అన్న జంషీద్‌కు భయపడి విజయనగరం పారిపోయినప్పుడు అతని వయసు సుమారు పద్నాలుగు సంవత్సరాలు. అళియరామరాయల దగ్గర ఏడు సంవత్సరాలు తలదాచుకున్నాడు. అక్కడే తెలుగు కవులను పోషించడం చూశాడు. తెలుగులోని మాధుర్యాన్ని గ్రహించాడు. అప్పుడే, అక్కడే సాహిత్య బీజాలుపడ్డాయి.

ఇబ్రహీం తిరిగి క్రీ.శ.1550 జూలై 27న గోల్కొండలో కాలు పెట్టాడు. అళియరామరాయల మద్దతుతో గోల్కొండ చేరి, శత్రువులను ఓడించి సింహాసనాన్ని అధిష్టించాడు. గోల్కొండ కేంద్రంగా తెలుగు ప్రజలను సుమారుగా రెండు శతాబ్దాలపాటు పరిపాలించిన కుతుబ్‌షాహీ సుల్తానులు స్థానిక ప్రజల మాతృభాష తెలుగును ఆదరించారు. వీరిలో కొందరు తెలుగు భాషలో పట్టుసాధించారు. వీరి పోషణలో రాజ్య ఆదరణ పర్షియన్, అరబిక్, ఉర్దూ భాషలకు లభించింది. అనేక తెలుగు కవులను, పండితులను వీరు ఆదరించారు. కాకతీయ, విజయనగర రాజుల మాదిరిగా కుతుబ్ షాహీలు పరమతస్థులైనప్పటికీ తెలుగు భాషా వికాసానికి కృషిచేశారు.

**కుతుబ్‌షాహీల తెలుగుభాషా పోషణ :**

గోల్కొండ సుల్తానుల కాలంలో పార్సీ రాజభాషగా ఉండేది. అయినా స్థానిక భాషయైన తెలుగును గౌరవించి తగిన ప్రతిపత్తిని కుతుబ్‌షాహీలు ఇచ్చారు. వీరి ఆస్థానంలో ప్రధానంగా అద్దంకి గంగాధరకవి, పొన్నగంటి తెలగన్న, కందుకూరు రుద్రకవి, సారంగ తమ్మయ్య, మరింగంటి సింగరాచార్యులు కనిపిస్తారు.

ఇబ్రహీం కుతుబ్‌షాకు అద్దంకి గంగాధరకవి తన రచన 'తపతీ సంవరణోపాఖ్యానాన్ని' సుల్తాన్‌కు అంకితమిచ్చాడు. కందుకూరు రుద్రకవి పాండిత్యం వల్ల ప్రభావితుడైన సుల్తాన్ అగ్రహారాన్ని దానంగా ఇచ్చాడు. 'పఠాన్ చెరువు' ప్రాంతానికి అధికారిగా ఉన్న అమీన్‌ఖాన్ పొన్నగంటి తెలగనార్యుణ్ణి ఆదరించారు. తన గ్రంథం 'యయాతి చరిత్ర'ను అంకితం పుచ్చుకున్నాడు. అచ్చ తెలుగులో రాసిన మొట్టమొదటి తెలుగు గ్రంథం యయాతి చరిత్ర. ఇబ్రహీం-కులీ-కుతుబ్‌షా ఔదార్యాన్ని, పాండిత్యాన్ని పొగుడుతూ అనేక మంది కవులు చాటువులు రాశారు.

ఇబ్రహీం కులీ కుతుబ్‌షా వారసుడైన మహమ్మద్ కులీ కుతుబ్‌షా కాలంలో తెలుగు భాష మరింత వికాసం పొందింది. ఇతని ఆస్థానకవి గణేశ పండితుడు. సారంగతమ్మయ్య మహమ్మద్-కులీ-కుతుబ్‌షా ఆస్థానానికి చెందిన మరో తెలుగు కవి. ఇతని రచన 'వైజయంతీ విలాసం'. సారంగతమ్మయ్య గోల్కొండ రెవిన్యూ అధికారిగా (కరణం) పనిచేశాడు. ఇదే యుగానికి చెందిన క్షేత్రయ్య గొప్ప తెలుగు పదకవిత కర్త. ఇతడు అబ్దుల్లా-కుతుబ్‌షాకు సమకాలీకుడు. సుల్తాన్ ఆస్థానాన్ని సందర్శించిన క్షేత్రయ్య అతనిపై వేయ్యికి పైగా పదకీర్తనలు పాడాడని చరిత్రకారులు చెబుతారు.

**తెలుగు కవులు - సాహితీ సేవ :**

కుతుబ్‌షాహీలలో తెలుగు సాహిత్య రుచినాస్వాదించి, తెలుగు కవుల సాంగత్యంతో సాహిత్య పోషణ చేశాడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

**అద్దంకి గంగాధరకవి**

కుతుబ్‌షాహీల ఆస్థాన కవులలో అద్దంకి గంగాధరకవి అగ్రగణ్యుడు. ఈయన ప్రసిద్ధ రచన "తపతీ సంవరణోపాఖ్యానం". ఇది ఐదాశ్వాసాల ప్రబంధము. దీనిని ఇబ్రహీం కుతుబ్‌షా అంకితం ఇమ్మని అడిగిన పద్యం-

పెక్కుకృతుల్ చమత్కృతులు పెంపుగ నందితిగాని నీదు స
మ్యక్కృతి కన్యపైగల మమత్వము వర్తిలదెందు లెక్క కుం
బెక్కువగాగ గోపికలు మించి వసించిననేమి రాధపై
మక్కువ యెక్కువై మిగుల మన్నన సేయడె శౌరివేడుకన్
(పీఠిక: పుట-14.)

తే.గీ. అట్లుగావున భారతాఖ్యానమందు
గలుగు తాపత్య చరితంబు ఘనత నరసి
వివిధ శృంగార మహిమల విస్తరించి
కబ్బమొనరింపు నాపేర గవివరేణ్య (పీఠిక: పుట-14.)

గోపికలు ఎంతమంది ఉన్న కృష్ణునికి రాధపైనే మక్కువ ఎక్కువ. కుతుబ్‌షాహీ ఎన్ని గ్రంథాలు అంకితమందుకున్న గంగాధర తపతీసంవరణోపాఖ్యానంపై ఇష్టం ఉందని చెబుతాడు. తపతీసంవరణుల గాథను కుతుబ్‌షాహీ, భాగీరథికి నడుమ నడచిన శృంగార గాథగా మలిచమని కోరాడు.

తపతీసంవరణోపాఖ్యానం అనే ఉపాఖ్యానం మహాభారతంలో ఆదిపర్వంలో ఉంది. ఇందులో ఏడు ఆశ్వాసాలు 23 పద్యగద్యాలతో

నన్నయ రచించారు. దానిని గంగాధరకవి సుమారు 500 పద్యగద్యాలతో ఐదు అశ్వాసాలతో, వివిధ వర్ణనలతో, కల్పనతో శృంగార ప్రబంధంగా చిత్రీకరించాడు.

చ॥ వలపుల పూత పూసి, తలవంకను వెన్నెలపూవుదాల్చి, చెం
గలువ మెఱుంగురంగు గలకంబు ధరించి మిటారిజంగమై
వెలదిని జట్టుకూతుమది వెన్నవలెం గరగించు దేవుడి
మ్మలికిభరాము శాహికి సమంచిత సంపద లిచ్చుగావుతన్
(ప్రథమా.పుట:67)

తెలుగు కవులు అతన్ని 'ఇభరాముడు, మల్కిభరాముడు' అనే పేర్లతో కీర్తించారు.

**పొన్నగంటి తెలగన**

ఈయన అచ్చ తెలుగు కావ్యానికి ప్రాణం పోశాడు. ఈయన రచన "యయాతి చరిత్ర". తెలుగు సాహిత్యంలోనే మొదటి అచ్చ తెలుగు కావ్యానికి గోల్కొండ వేదిక అయ్యింది. ఆంధ్రమహాభారతం ఆదిపర్వంలోని ఉపాఖ్యానం యయాతి కథ, దీనినే తెలగన తన పాండిత్యప్రకర్షతో 775 గద్యపద్యాలతో ఐదు ఆశ్వాసాల ప్రబంధంగా తీర్చిదిద్దారు. గోల్కొండ రాజ్యంలోని పొట్లచెర్వు (నేటి పటాన్ చెరువు) అధికారి అయినా అమీన్‌ఖాన్‌కు ఈ రచనను అంకితం చేశాడు. ఇదే తెలుగులో మొట్టమొదటి అచ్చతెనుగు కావ్యం.

సంస్కృత భాషా పదాలను వాడకుండా దేశి తద్భవ పదాలను మాత్రమే వాడి కవి ఈ కావ్యాన్ని రచించాడు. కొన్ని సంస్కృత పదాలను కవే స్వయంగా అనువదించి దేశీపదాలను తయారు చేసుకున్నాడు కూడా. ఉదా॥ పంచవదనుడు = ఐదు మోముల వేల్పు. హిరణ్యగర్భుడు = కడుపు బంగారు బొక్కసము చేసిన మేటి. వాల్మీకి = కనువినుకలి తావు చూలి. బ్రహ్మ = నీటి పుట్టుగు పట్టి, పక్కడాల్ వేలువు, పొక్కిలి పసిబిడ్డ. హిమవంతుడు = మరుమేపుకందొౕక మామగారు. కవి అష్టాదశ వర్ణనలు చేశాడు. అచ్చతెనుగులో ఒక్క పద్యం వ్రాయటమే కష్టం. అటువంటిది మొత్తం కావ్యాన్ని వ్రాయటం అద్భుత కార్యమే. కవి దాన్ని ఇట్లా చెప్పుకున్నాడు.

ఉ॥ అచ్చతెనుంగుపద్యమొకటైనను గబ్బములోన నుండినన్
హెచ్చుని యాడుచుందురది యెన్నుచు నేర్పున బొత్తమెల్లని;
ట్లచ్చ తెనుంగునన్నొడువ నందుల చందమెఱుంగువారునిన్,
మెచ్చరొయబ్బురం బనరొమేలనరో కొనియాడరో నినున్
(పుట:11)

కావ్యంలో ఒక్క అచ్చతెలుగు పదం వస్తేనే ఎంతో మెచ్చుకుంటారు. అదే కావ్యం మొత్తం అచ్చతెలుగులో ఉంటే అందులోని అందచందలను చూసి అబ్బురమని, మేలని కొనియాడుతారని ఈ పద్యంలో చెప్పుకున్నాడు.

**సారంగు తమ్మయ**

సారంగ తమ్మయ్య 'వైజయంతి విలాస'మనే శృంగార ప్రబంధాన్ని వ్రాసాడు. దీనికి 'విప్రనారాయణ చరిత్ర' అని కూడా పేరు. ఇది 4 ఆశ్వాసాల ప్రబంధం. తెలంగాణ తెలుగు సాహిత్య చరిత్ర గోల్కొండ సుల్తాను మహమ్మదు కుతుబ్ షా (క్రీ.శ. 1581-1611) కాలంలో గోల్కొండ కరణంగా పనిచేసాడు. ఈ కవి తన కావ్యాన్ని తన ఇష్టదైవం శ్రీరాముని అంకితంగా ఇయ్యడం విశేషం. తమ్మయ సంస్కృతంలో ఉన్న దివ్యసూరి చరితము అనుసరించి విప్రనారాయణుని కథను వ్రాసాడు. ఇతని కవిత్వం సరసంగా ఉంటుంది. అక్కడక్కడ ఔచిత్యాన్ని మించిన శృంగార వర్ణనలున్నాయి. పాత్రచిత్రణలను కవి సహజంగా చేసాడు. తమ్మయ్య విశిష్టాద్వైత మతానుయాయి. వైష్ణవ సంప్రదాయాలను అక్కడక్కడ వర్ణించాడు.

ఉ॥ కాకులు రావిపండ్లు దిని క్రక్క శిలామయ దేవ మందిరా
నీకములందు రావులు జనించును సజ్జన చిత్తవృత్తియ
వ్యాకుల లీలఱాతిగుడి వంటిది లోకములోన వేశ్యలున్
గాకుల వంటి వారలటుగాన బ్రమాదము చేర నిచ్చినన్
(ద్వితీయా. పుట:50)

ఆనాటి కాలంలో వేశ్యావృత్తి బలంగా ఉండేది. ఎంతవారలైన వేశ్యలు దిగజార్చిన సంఘటనలున్నాయి. రాతిగుడి వలె గట్టితనం పవిత్రత కలిగిన సజ్జనుల మనసులో రాగివృక్షం అనే రాగాన్ని ఉదయింపచేయగల నీచజాతి పక్షులైన కాకుల వంటివారని వివరించాడు.

**మరింగంటి సింగరాచార్యులు**

మరింగంటి సింగరాచార్యుల కుటుంబీకులు సంస్కృతాంధ్ర పండితకవులు. ఇభరాముని యాశ్రితులే. సింగరాచార్యులు ఇబ్రహీం ద్వారా మణిమాణిక్యాలను పొందినట్లు ప్రతీతి. ఈయన 'దశరథ రాజనందన చరిత్ర', 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకల్యాణము సుప్రసిద్ధ గ్రంథాలు. వైష్ణవ సంప్రదాయానికి అంకితమైన వంశం వీరిది.

చ. యువతి వసంత, సంతత సముజ్జ్వల నీతివిధాన, దానవై
భవగుణ దక్ష, దక్షరిపుభావ సరోరుహ సంగ, సంగర
ప్రవిమల సత్వ, సత్వరిత పక్షినృపాలక కాండ, కాండస
ద్భువన నివాస, వాసవ సభోగమునిస్తుత విక్రమక్రమా
(ద్వితీయ. పుట:123)

ఈ పద్యం చూస్తే సింగరాచార్యుల శైలీ, పాండిత్యం కనిపిస్తుంది. ఇందులో ఛేకానుప్రాస అలంకారం కనిపిస్తుంది. ఈ పద్యం చక్కగా, సరళంగా నడిచింది.

**కందుకూరి రుద్రకవి**

కందుకూరి రుద్రకవి విశ్వబ్రాహ్మణుడని చాటుపద్యాల వల్ల తెలుస్తున్నది. గోల్కొండ రాజు మల్కిభరాముడు రుద్రకవికి నల్లగొండ జిల్లాలోని చింతలపాళెంను అగ్రహారంగా దానమిచ్చినట్లు ఒక

శాసనం (క్రీ.శ.1558) వల్ల తెలుస్తున్నది. కందుకూరి రుద్రకవి 'జనార్దనాష్టకము', 'సుగ్రీవ విజయమ'నే యక్షగానం, 'నిరంకుశో పాఖ్యాన' కావ్యం రచించాడు. జనార్దనాష్టకములో "కందుకూరి జనార్దనా" మకుటంతో ఎనిమిది పద్యాలున్నాయి. ఇది శృంగార రసభరితం. వర్ణనలు రమ్యంగా ఉన్నాయి. "దనుజ మర్దన కందుకూరి జనార్దన" మకుటంతో ఉంది. మాత్రా ఛందస్సులో వ్రాయబడింది. ఆ తర్వాత తెలుగులో అష్టకాల రచన జరిగింది. రుద్రకవి రచన రమణీయంగా ఉంది.

"సుగ్రీవ విజయం" తెలుగులో మొట్టమొదట యక్షగానం. సీతాన్వేషణ నుంచి సుగ్రీవుని పట్టాభిషేకం వరకు రామాయణ వృత్తాంతం ఉన్నది. కరుణాది రసాలను బాగా పోషించాడు. దీనిలో పాటలు, ఏలలు, వచనాలు, ద్విపదలు ఉన్నాయి. సంగీతబద్ధం, యక్షగానం కాబట్టి సంవాద శైలికే ప్రాధాన్యం ఉంది. దీన్ని రుద్రకవి కందుకూరి జనార్దన దేవునికి అంకితంగా ఇచ్చాడు. ఆ జనార్దనదేవుని వసంతోత్సవ సమయంలో ఈ యక్షగాన నాటకం ప్రదర్శింపబడి వుంటుంది.

నిరంకుశోపాఖ్యానంలో నాయకుడు నిరంకుశుడు. ఈ కృతిలో నిరంకుశుని భార్యను కవి వ్యక్తిత్వం గల పాత్రగా చిత్రించడం విశేషం. ఇది నాలుగు ఆశ్వాసాల కావ్యం. కందుకూరులో వెలసిన సోమేశ్వరునికి అంకితంగా ఇచ్చాడు. ఇది ప్రౌఢశైలిలో ఉంది. వర్ణనలు రమ్యంగా ఉన్నాయి. కందుకూరు నల్లగొండ జిల్లాలో ఉందని ప్రసిద్ధ చారిత్రకులు బి.ఎన్.శాస్త్రి అన్నారు.

కుతుబ్‌షాహీ కాలంలో తెలుగును అత్యంత ఆదరణ లభించింది. దానికై తెలుగు కవులు చాటువులుగా పద్యాలు చెప్పుకున్నారు. ఇబ్రహీం హఠాత్తుగా మరణించాడనే మరణవార్త విని తట్టుకోలేక ఒక కవి ఈ కింది చాటు పద్యం విధాతను నిందిస్తూ-

ఉ॥ రార విధాత యోరి వినరా! తగురా! తలకొట్టమారి! ని
స్సారపు లోభిరాజులను చంపక మల్కిభరామభూవరున్
చారు యశోధనున్ సుగుణి చంపి యవార్థులకేమి దిక్కురా!
చేరిక నింత రాజును సృజింపగ నీ తరమా! వసుంధరన్!
(చాటువు)

కవులను, సాహిత్యాన్ని పోషించిన కవిరాజు చనిపోవడం వల్ల తమ దు:ఖము ఆపుకోలేక కవులు బ్రహ్మను నిందించారు. ఇలాంటి రాజు మళ్ళీ ఈ భూమిపైన పుట్టించగలవా! అని ప్రశ్నించారు.

ఉ॥రాముడు దుక్కిముచ్చు, రఘురాముడు క్రోతుల రోజు, రేణుకా
రాముడు పోటుబంటు, పటురాగ సమంచితుడైన గోపికా
రాముడు వెర్రి గొల్ల, డిక రాష్ట్రములందు సమానులేరయా
రాముల నెంచి చూడ నిభరామ మహీధర భవ్య వైభవా!
(చాటువు)

ఈ చాటువులో మన పురాణాలలోని ఏ రాముడూ ఇతనికి సాటిరారని కీర్తిస్తూ పదిహేడవ రాజుగా కీర్తించారు.

**ముగింపు**

తెలుగు సాహిత్యంలో ఈ కుతుబ్‌షాహీల యుగం ఒక విశిష్టతను సంతరించుకుంది. పార్సి, ఉర్దూ భాషలు ఉన్న సమయంలో తెలుగు సౌందర్యాన్ని, మాధుర్యాన్ని ఆకర్షితులైనారు. తెలుగు కవులను, సాహిత్యాన్ని పోషించడమే కాకుండా అంకితం పుచ్చుకున్నారు.

వీరి కాలంలోనే అచ్చతెలుగు కావ్యం 'యయాతి చరిత్ర' పురుడు పోసుకుంది. ముస్లింల పాలనలో ఉర్దూ భాష చలామణిలో ఉన్న సమయంలో తెలుగుపై ఆ భాషల ప్రభావం పడకుండా జాగ్రత్తపడి అచ్చ తెలుగు పురుడుపోసుకోవడం అంటే గర్వించదగ్గ విషయం.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. అరుణకుమారి, జి. గంగాప్రసాద్, మల్లెగోడ. (సంపా), (2018), కాకతీయుల నుండి అసఫ్ జాహిల వరకు తెలంగాణ, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్.
2. ఆరుద్ర. (2003), సమగ్రాంధ్ర సాహిత్యం, తెలుగు అకాడమి, హైదరాబాద్.
3. గంగాధరుడు, అద్దంకి. (2018), తపతీ సంవరణము, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్.
4. చక్రపాణి, కాకాని. (2011), కుతుబ్‌షాహీలు, ఎమెస్కో బుక్స్, హైదరాబాద్.
5. చిరంజీవి, నార్ల. భాగ్యనగరము, (1965), తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్.
6. ప్రతాపరెడ్డి, సురవరం. (1949), ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హైదరాబాద్.
7. భారతి మాసపత్రిక, (1926), *గోలకొండ కుతుబ్‌షాహి వంశము*, చెన్న పట్టణము.
8. శాస్త్రి, బి.ఎన్. (1990), ఆంధ్రదేశ చరిత్ర - సంస్కృతి, మూసీ పబ్లికేషన్స్, హైదరాబాద్.
8. శ్రీకాంత్ కుమార్, ఎం. (సంపా), (2015), తెలంగాణ - గోల్కొండ తెలుగు కవుల సాహిత్య సేవ, కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్.
9. సింగరాచార్య, మరింగంటి. (2019), దశరథ రాజనందన చరిత్ర, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్.
10. సుజాతారెడ్డి, ముదిగంటి.(2015), *తెలంగాణ తెలుగు సాహిత్య చరిత్ర*, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్.

Certificate of Publication

# INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS | ISSN: 2320 - 2882

*An International Open Access, Peer-reviewed, Refereed Journal*

The Board of

International Journal of Creative Research Thoughts

Is hereby awarding this certificate to

**Battu Vijay Kumar**

In recognition of the publication of the paper entitled

**Kutub Sahila Asthanamlo Telugu Kavula Sahithaym**

Published In IJCRT ( www.ijcrt.org ) & 7.97 Impact Factor by Google Scholar

Volume 12 Issue 4 April 2024 , Date of Publication: 15-April-2024

UGC Approved Journal No: 49023 (18)

ISSN 2320-2882 IJCRT

EDITOR IN CHIEF

PAPER ID : IJCRT24A4057

Registration ID : 257087

Scholarly open access journals, Peer-reviewed, and Refereed Journals, Impact factor 7.97 (Calculate by google scholar and Semantic Scholar | AI-Powered Research Tool) , Multidisciplinary, Monthly Journal

**INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS | IJCRT**

*An International Scholarly, Open Access, Multi-disciplinary, Indexed Journal*

**Website: www.ijcrt.org | Email id: editor@ijcrt.org | ESTD: 2013**

IJCRT | ISSN: 2320-2882 | IJCRT.ORG

IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)

An International Open Access, Peer-reviewed, Refereed Journal

# కుతుబ్‌షాహీల ఆస్థానంలో తెలుగు కవుల సాహిత్యం

బట్టు విజయ్ కుమార్

పరిశోధక విద్యార్థి

తెలుగు శాఖ

సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

హైదరాబాద్

## పరిచయం

తెలుగు సాహిత్యం యుగయుగాలుగా విరాజిల్లుతునే ఉంది. ఏ రాజుల యుగంలో అయినా దాని అస్తిత్వాన్ని కోల్పోలేదు. ఎందరో రాజులు వచ్చి వారి భాషలను రుద్దిన తెలుగు భాష ఏ మాత్రం చెక్కుచెదరలేదు. ఆ సాహిత్యాన్ని మరో తరానికి ఎంతో భద్రంగా అందించింది.

గోల్కొండ కేంద్రంగా తెలుగు ప్రజలను సుమారుగా రెండు శతాబ్దాలపాటు పరిపాలించిన కుతుబ్‌షాహీ సుల్తానులు స్థానిక ప్రజల మాతృభాష తెలుగును ఆదరించారు. వీరిలో కొందరు తెలుగు భాషలో పట్టుసాధించారు. వీరి పోషణలో రాజ్య ఆదరణ పర్షియన్, అరబిక్, ఉర్దూ భాషలకు లభించింది. అనేక మంది తెలుగు కవులను, పండితులను వీరు ఆదరించి పోషించారు. పరమతస్థులైనప్పటికీ కాకతీయ, విజయనగర రాజుల మాదిరిగా కుతుబ్‌షాహీలు తెలుగు భాషా వికాసానికి కృషిచేశారు. మధ్యయుగ దక్కన్ చరిత్రలో ముస్లిం పాలకులు ఈ రకమైన ఔదార్యాన్ని ప్రదర్శించలేదు. వీరిలో ముఖ్యమైనవాడు ఇబ్రహీం` కులి ` కుతుబ్‌షా. ఇతను తన అన్న జంషీద్‌తో భయపడి, అళియరామరాయల దగ్గర 7 సంవత్సరాలు తలదాచుకున్నాడు. ఆ కాలంలో అక్కడ కవులను పోషించే



251

సంప్రదాయాన్ని చూశాడు. గోల్కొండకు రాజు అయినప్పుడు వారి మాదిరిగానే కవులను పోషించే సాంప్రదాయాన్ని కొనసాగించాడు. వారి ఆస్థానంలో తెలుగు కవులను కూడా స్థానం కలిగించాడు.

ఇబ్రహీం కాలంలో రాజభాషగా పారశీకం, ఉర్దూ ఉన్నాయి. వారి భాష ప్రభావం ఏ మాత్రం పడకుండా తెలుగు కవులు జాగ్రత్తపడ్డారు. తత్సమ, తద్భవ పదాలను ఉపయోగించుకుంటూ వారి రచనలను కొనసాగించారు. వీరి ఆసస్థానంలో ప్రధానంగా ఐదు మంది కవులు కనిపిస్తారు. అద్దంకి గంగాధరుడు, పొన్నగంటి తెలగన్న, సారంగు తమ్మయ్య, కందుకూరి రుద్రకవి, మరింగంటి సింగరాచార్యులు. ఈ తెలుగు కవులు ఇతిహాసాలకు సంబంధించిన వస్తువులనే వారి రచన వ్యాసంగంగా తీసుకున్నారు. రామాయణానికి సంబంధించినవి. కందుకూరి రుద్రకవి "సుగ్రీవ విజయం", మరింగంటి సింగరాచార్యులు "దరశథ రాజనందన చరిత్ర", "సీతాకల్యాణం". మహాభారతానికి సంబంధించినవి అద్దంకి గంగాధరుడు "తపతీ సంవరణోపాఖ్యానం", పొన్నగంటి తెలగన్న "యయాతి చరిత్ర". వీరి రచనలన్నీ ప్రయోగాత్మకమైనవే. యయాతి చరిత్ర అచ్చతెలుగు కావ్యం, "సుగ్రీవ విజయం" ఇది మొదటి యక్షగానం, దశరథ రాజనందనచరిత్ర "నిరోష్ఠ్య రామాయణం". "సీతాకల్యాణం" శుద్ధాంధ్ర నిరోష్ఠ్య కావ్యం.

**అద్దంకి గంగాధరుడు**

ఈ కవి తన రచన 'తపతీసంవరణోపాఖ్యానాన్ని' సుల్తాన్‌కు అంకితమిచ్చాడు. తన కావ్యానికి అంకితమియ్యమని ఇబ్రహీం కుతుబ్‌షా అడిగాడు.

ఉ. పెక్కు కృతుల్ చమత్కృతులు బెంపుగ నందితి గాని, నీదు స

మ్యక్కృతి కన్యపైగల మమత్వము వర్తిలదందు లెక్క కుం

బెక్కువగాగ గోపికలు మించి వసించిన నేమి, రాధపై

మక్కువ యెక్కువై మిగుల మన్నన సేయడె శౌరి వేడుకన్ (తపతీ, 1-180)

ఎన్నో కృతులు, చమత్కృతులు పొందాను కాని నీ కావ్య కన్యపై మనసు అయినది. ఎలాగంటే కృష్ణుని చుట్టూ ఎంత మంది గోపికలు ఉన్న తన మనసు మాత్రం రాధపైనే నిమగ్నమై ఉంది.

గంగాధరుడిని తన కృతిని తనకు అంకితం ఇవ్వమని అడిగాడు.

ఈ తపతీసంవరణోపాఖ్యానంలో నాయకుడు సంవరణుడు, నాయిక తపతి. ఈమె సూర్యుని కూతురు. తపతిని పొందడానికి సంవరణుడు చేసిన ప్రయత్నం, తపస్సు కనిపిస్తుంది. ఈ కావ్యంలో ఇబ్రహీం కుతుబ్‌షా, భాగీరథీల ప్రేమకు



252

గుర్తుగా ఈ కావ్యం రచించినట్లు తెలుస్తుంది. తెలుగు కావ్యానికి అంకితం తీసుకున్న రాజులలో మొదటివాడు కుతుబ్‌షాహీలే.

ప్రథమాశ్వాసాంతంలో ఒక కళావతి ఇభరాముడికి ప్రియురాలైనట్లు సూచించాడు. ఆమెనే భాగీరథీ ఉండవచ్చు. ఇబ్రహీం కుతుబ్‌షా భాగీరథీ అనే హిందూ యువతిని పెండ్లాడి గోలకొండకు ఆమె పేరు పెట్టినాడని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. గులామ్ హుస్సేన్‌ఖాన్ జోహర్ అనే చరిత్రకారుడు రచించిన ''మఫ్ంనామా'' అనే ఫారసీ గ్రంథంలో ఇబ్రహీం భార్య భాగీరథి అని, ఆమెకు జన్మించినవాడు మహ్మమద్ కులికుతుబ్‌షా అని రాయబడిరదని డా॥ బిరుదురాజుగారు రాశారు (కుతుబ్షాహీ సుల్తానులు -ఆంధ్ర సంస్కృతి. పుట 75).

**పొన్నగంటి తెలగన్న**

పొన్నగంటి తెలగన్న రచించిన యయాతి చరిత్ర ఒక ప్రయోగాత్మకమైనది. ఇది మిశ్రకావ్యం. ఈ కావ్యంలో రామాయణం, మహాభారతం రెండు కలవు. ఈ యయాతి చరిత్ర అచ్చ తెలుగు కావ్యం. తెలుగులో వచ్చిన యయాతి చరిత్ర ఒక్క తెలుగు భాషలోనే కాదు. ఇతర భాష సాహిత్యంలో సైతం పాలుపంచుకుంది. ఈ యయాతి చరిత్రను ఇతర భాష కవులు కూడా స్వీకరించి వారి వారి కోణంలో ఆ కావ్యానికి ఆవిష్కరించారు.

గిరీష్ కర్నాడ్ ఇతడు రచించిన ''యయాతి'' నాటకానికి 1998 సంవత్సరానికి ''జ్ఞానపీఠ్'' అవార్డు లభించింది. ఈ నాటకం కన్నడ భాషకు ఒక గర్వకారణంగా చెప్పవచ్చు.

మరాఠీ భాషలో ఖండేకర్ రచించిన నవల ''యయాతి'' మరాఠీ సాహిత్యంలో పరిచయమున్న ప్రతి వ్యక్తికి మదిలో మెదిలే గ్రంథం. ఈ గ్రంథానికి కూడా 1974 సంవత్సరంలో ''జ్ఞానపీఠ్ అవార్డ్'' లభించింది.

సంస్కృత భాషలో రుద్రదేవుడు 'యయాతి చరితం' అనే గంథాన్ని రచించాడు. ఈ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించినది రామకోటిశాస్త్రిగారు. కాకతీయరాజైన రెండవ ప్రతాప రుద్రుడే దీనిని రచించినట్టు పీఠికలో తెలియజేశారు.

సుప్రసిద్ధ మహాకవి రవీంద్రనాథ్ ఠాగుర్ బెంగాలీ భాషలో ''కచ్ దేవయాని'' ఏకాంకిక రచించాడు.

ఎమ్.బి.వి.ఎ.ఆర్ శర్మ హిందీ భాషలో ''కచ్ దేవయాని''ని ఖండకావ్యంగా రచించాడు.

ఈ కవి రచన శైలి మొదలైనవి చాలా చక్కగా ఉన్నది.

శైలి తెలియడానికి యయాతిచరిత్రలోని రెండు పద్యాలను ఇక్కడ ఉదాహరిస్తున్నాను

ఉ॥ పిన్నవుగాన నీవు కడుబ్రేముడి ముంగిటిలోన దిమ్మరన్

నిన్నబలెం దలంపబడు నీ విటనిల్చిన పెక్కు లేండ్లు మా

కన్నును వాచు నీ మొగము గానక యెప్పుడు జూడకున్న నా

యన్న యిదేటి కీతమక మారసిచూచిన వింతవాడవే

ఉ॥ తొంగలిపువ్వుదేనియల దూకొని మత్తరి తుమ్మెదల్ పయిన్

బొంగుచు వ్రాల నా ప్పెనగ బూచినపొన్న గడంగికాంచి మున్

మ్రింగినయావిసంబు వెస మీదికి బిచ్చిలు వేడికంటియా

జంగమటంచు మ్రొక్కె నొకచాన నెలంతలు చూచి నవ్వగన్

**సారంగు తమ్మయ్య**

ఈ కవి వైజయంతీ విలాసం రచించాడు. ఈ రచనలో విష్ణుని మహిమ తెలియజేశాడు.

పి.వి. ఉమా శశి - 'తెలంగాణంలో ప్రబంధ సాహిత్యం' అనే వ్యాసంలో 'వైజయంతీ విలాసం' కవి సారంగుతమ్మయ రచన, వర్ణనలు బాగున్నాయని, ఈ కథలో దేవదేవి కోసం నిందలపాలైన విప్రనారాయణుని రక్షించడానికి విష్ణువు తానే స్వయంగా ప్రత్యక్షమై ఆ నిందలను బాపుతాడని ఈ విధంగా కొసమెఋపులో తమ్మయ బాగా రచించాడని అన్నారు.

కవి మానవ స్వభావాన్ని బాగా అర్థం చేసుకొని మనిషి పరిస్థితులకు అనుగుణంగా ఏ విధంగా చలిస్తాడో చక్కగా వర్ణించడాన్ని తెలిపారు.

ఉమా శశిగారు ఇందులో అనాటి సమాజం వేశ్యా సాంగత్యం వల్ల చెడిపోయిందని అభిప్రాయ పడ్డారు. కాని అసలు వేశ్య మనిషిగా తానేమనుకొంటున్నదో ఈ వేశ్యా వ్యవస్థ ఎందుకు తయారైందో, ఆ సమాజంలో స్త్రీ జీవితం ఏవిధంగా వున్నదో విచారించే పని చేయలేదు.

ఈ కావ్యంలోని పద్యాలు -

రాగము నిండెనంత దిమిరంబును బర్వె వనంతరంబతా

రాగణముల్లసిల్లె నట రాజోదవెం దరువాత జంద్రికా



254

భోగము సాగె బిమ్మట బుభుక్షలు దీరె జకోర పంక్తికిన్

జోగరణంబొనర్చె బటుసాంద్ర మధూళికలై కుముద్వతుల్ (వైజయంతీ,1-109)

రాత్రివేళ వచ్చే వెన్నెల హృదయాహ్లాదముగా ఉంటుంది. ఇందులో ప్రసాద గుణములో చంద్రోదయ వర్ణన చేయుటచే ఆ హాయి మరింత పెరిగింది.

కందుకూరి రుద్రకవి

కందుకూరి రుద్రకవి సుమారు క్రీ.శ. 1530 ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో కవిగా ఉండేవాడు. రాజకీయ నాయకుల అండదండలుగాని, మతాచార్యుల అండగాని, సాటికవులు కూడా సహకరించకపోవడంతో చాలా కాలం రాజాశ్రయాన్ని పొందలేకపోయాడు. చివరకు రాజుగారికి గడ్డం చేసే నాయీ బ్రాహ్మణుని (మంగలి) ద్వారా రాజాశ్రయాన్ని పొందగలిగాడు.

కందుకూరి రుద్రకవికి ఇబ్రహీం పాదుషా అనగా మల్కిభరాముడు రెంటచింతల అనే గ్రామం దానంగా ఇచ్చాడు. శాసనకాలం 1558వ సంవత్సరం. సుగ్రీవవిజయం, జనార్ధనాంకితం, నిరంకుశోపాఖ్యానం శివాంకితం.

సీ. మామగారైనను గామాంధవర్తనం

బోజగాదని పల్కనుడగకున్నె?

వదినెనను వారవనితా ప్రసంగంబు

లర్హమా? యని పల్క సణగకున్నె?

బంధువులైనను బధముదప్పి చరించు

టే నీతి యని పల్క మానకున్నె?

మిరైన నీదురాచారపారీణత

వలదురా యని పల్క వదలకున్నె?

తే.గీ. కటకటా! చూరవిడిచి యీ కరణిధరణి

సురకులాచారి ధర్మంబు చూరపుచ్చు



255

సుతుని దుశ్చేష్టలూరక చూచుచున్న

బరువునకు లోటులో నగుబాటురాదా?

ఈ నిరంకుశుడు చేస్తున్న దురాచారాలను అడగమని నిరంకుశుడి తల్లిదండ్రులను అడగమని చెప్పుతుంది.

**మరింగంటి సింగరాచార్యులు**

'రామ' అనే శబ్దం వాడకుండా రామాయణం రచించాడు ఈ కవి. తన దశరథ రాజనందన చరిత్ర కావ్యాన్ని నిరోష్ఠ్యంగా రచించాడు. ఇందులో ప, ఫ, బ, భ, మ అనే ఓష్ఠ్యలను వాడకుండా కావ్యాన్ని రాసి భళా అనిపించుకున్నాడు.

చ. ధరణిగుణాఢ్యుడౌ దశరథ క్షితినాథునకున్ దనూజుడై

హరిహయకంటకుండగు దశాస్యుని ద్రుంచకయున్న నింకనే

కరణిని నుందురీ సురులు గ్రక్కున జచ్చెదరంచునన్ననా

సరసిజలోచనుండు సురసంతతి గన్గొని యిట్లనెన్ దయన్ (దశరథ, 1-68)

ఈ పై పద్యంలో ప ఫ బ భ మ అనే అక్షరాలు వాడలేదు. ఈ పద్యం రాముని గురించి తెలియజేస్తుంది.

ఇది కూడా ఒక ప్రయోగమే. పూర్వ కవులు కావ్యంలో ఎక్కడో ఒక పద్యం నిరోష్ఠ్య పద్యం రాసి భుజాలు ఎగిరెసేవారు. మరింగంటి సింగరాచార్యులు ఏకంగా ఒక కావ్యాన్నే రచించి శభాష్ అనిపించాడు.

ప ఫ బ భ మ అక్షరాలు వచ్చే స్థానంలో వేరే పదాలను వాడాడు.

రామ, రాముడు - చిల్కల జెటెడి చేరిక రెండక్కరాలు, ధరణీకన్యానాయకుడు

కం. ఆరాచిన్నం జటి తా

నారసి దశరథన్ప నేత యానతిచే నిం

డారంజిల్కల జెటెడి

చేరిక రెండక్కరాల జెరంగ నయ్యెన్ (1-81)



256

రాముడు అనే పదం వాడే స్థానంలో ''చిల్కల జిఱెడి చేరిక రెండక్కరాలు'' (రామ చిలుక) రామ + చిలుక అనే పదాలను రెండుగా చేస్తే వచ్చే మొదటి పదంగా చెప్పాడు. ధరణీకన్యా నాయకుడు (ధరణీకన్యా అంటే సీత. సీత భూమి కూతురు ఆమెకు నాయకుడు రాముడు)

లక్ష్మణుడు - అహిరాడంశజస్థరాజాగ్రణి

భరతుడు -చక్రకళాజని రాజహోళి

భరద్వాజుడు - అండజాఖ్యజటి

గౌతముడు - అక్షుచరణజటి, అరికాలికంటి జడదారి

కం. ఇక్కాననాంతరస్థలి

జక్కననరికాలి కంటిజడ దారి దీ

రెక్కిన గేహిని యయిధర

నక్కఱ గననయ్యె దానహల్యాఖ్యతగన్ (2-35)

ఈ విధంగా ఓష్ఠ్యలు వచ్చే స్థానంలో ఏ మాత్రం తడబడకుండా తన కావ్యాన్ని విజయవంతంగా పూర్తి చేసి తరువాతి కవులకు దారిని వేశాడు.

**ముగింపు**

కుతుబ్‌షాహీల కాలంలో కూడా తెలుగు సాహిత్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా పూసింది. ఆ భాష ప్రభావం పడకుండా తెలుగు ససాహిత్యాన్ని ముందు తరానికి అందించారు. ఏ సాహిత్యమైనా రచనాకాలిన సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రత్యక్షంగా అన్ని రకాల రచనలలో సహజంగా జరిగేదే. సమాజ దృష్టిగల సాహిత్యకారుల ఇంకాస్త ఎక్కువేనని చెప్పవచ్చు. చాలాకాలం వరకు తెలుగుసాహిత్యం సంస్కృత అనువాదమో, అనుసరణమో చేసి రచించలేవు చాలా కాలపు సాహిత్యానికి ప్రాచీన సంస్కృత సాహిత్యం సమాజాన్ని కూడా దర్శింపజేసినట్లా తదనుగుణంగా సాహిత్యం అనుసరణకాలీన సమాజాన్ని ప్రతిబింబించింది.

**ఉపయుక్త గ్రంథాలు**

1. అరుణకుమారి,జి. గంగాప్రసాద్, మల్లెగోడ (సంపా). కాకతీయుల నుండి అసఫ్ జాహిల వరకు తెలంగాణ, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్, 2018.



257

2. ఆరుద్ర, సమగ్రాంధ్ర సాహిత్యం (సంపుటి 6), ప్రజాశక్తి బుక్ హౌస్, విజయవాడ, 1990.

3. ఆదిరాజు వీరభద్రరావుగారు 'కుతుబ్‌షషాహీ సుల్తానులు ` ఆంధ్ర సంస్కృతి'' వ్యాసం.

4. గోపాలకృష్ణారావు,కే. తెలుగుపై ఉర్దూ పారశీకముల ప్రభావము, వేంకటరమణ ముద్రణాలయం, వరంగల్, 1968.

5. గోపాలకృష్ణారావు, కె. గోలకొండ నవాబులు, తెలుగు వాణి, పుట.45. ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక 1975.

6. చక్రపాణి, కాకాని. హైదరాబాద్ నగర నిర్మాతలు కుతుబ్‌షాహీలు, ఎమెస్కో బుక్స్, 2011.

7. జోగారావు, యస్వీ. ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర, ఆంధ్ర విశ్వకళా పరిషత్, ఆంధ్రప్రదేశ్, 1961.

8. తమ్మయ, సారంగు. వైజయంతివిలాసము, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్, 1924.

9. రంగాచార్య. మరింగంటి కవుల సాహిత్య సేవ, ఠాకూర్ పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1990

10. రుద్రకవి, కందుకూరి. నిరంకుశోపాఖ్యానము, ఆంధ్రశిల్పకళా పరిషత్తు, నాగార్జున ప్రెస్, నిడుబ్రోలు, 1951.



258

# అనుబంధం – 2

# అనుబంధం - 2



కులీ కుతుబ్ - ఉల్-ముల్క్



జంషీద్ కులీ కుతుబ్‌షా



ఇబ్రహీం కుతుబ్‌షా



అబ్దుల్లా కుతుబ్‌షాహీ



మహమ్మద్ కుతుబ్‌షా



మహమ్మద్ కులీ కుతుబ్‌షా



తానీషా



గోల్కొండ కోట



మక్కా మసీద్



చార్మినార్




కుతుబ్ షాహీల సమాదులు




తల్లికోట యుద్ధం



పూరానా పూల్

# అనుబంధం – 3



VII Annual Conference
**Telangana History Congress**
(Regd. No. 958/2007)
Organised by
Department of History
Maulana Azad National Urdu University, Hyderabad
24-25 January 2024

*Certificate*

This is to certify that Prof./Dr./Mr./Ms. Battu Vijay Kumar
has participated/presented a paper entitled ______________________________
______________________ in the VII Annual Conference of Telangana History Congress
organised by Department of History, Maulana Azad National Urdu University between 24-25 January 2024.

Prof. K. Arjun Rao
President, THC

Sectional President

Prof. Danish Moin
Local Secretary, THC

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటిలో జరిగిన 7వ ANNUAL CONFERENCE TELANGANA HISTORY CONGRESS లో పాల్గొన్నాను.



మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటి 7వ ANNUAL CONFERENCE TELANGANA HISTORY CONGRESS లో పాల్గొన్నాను. సర్టిఫికేట్ అందిస్తున్న కేశవగారు, ఆచార్య శ్రీనాథ్‌గారు.




మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటిలో జరిగిన సెమినార్‌లో సంస్థానాలపై పరిశోధన చేసస్తున్న కందుకూరి యాదవరాజుగారిని, ఉర్దూ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగంలో పని చేస్తున్న డా॥ షేఖ్ మహమ్మద్ బాషా గారిని కలిసి కొన్ని విషయాలు తెలుసుకున్నాను.



ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్న గ్రంథాలయంలో నా అంశంపై వచ్చిన సిద్ధాంత గ్రంథాలను పరిశీలిస్తూ...

AS PER THE UNIVERSITY POLICY, ANTI-PLAGIARISM SCREENING IS NOT REQUIRED FOR THE REGIONAL LANGUAGES

Librarian
Indira Gandhi Memorial Library
UNIVERSITY OF HYDERABAD
Central University P.O.
HYDERABAD-500 046.